సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
మంగళవారం
1-9-2020

విద్య, ఉద్యోగ సమాచారం

ఓఎన్‌జీసీలో డాక్టర్ పోస్టులు

భారత ప్రభుత్వ రంగ సంస్థ, మహారత్న కంపెనీ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 79
» **పోస్టుల వివరాలు:** ఫీల్డ్ మెడికల్ ఆఫీసర్, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్(ఆక్యుపేషనల్ హెల్త్), విజిటింగ్ స్పెషలిస్ట్, హోమియోపతి.
» **అర్హత:** ఎంబీబీఎస్, సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ డిగ్రీ(ఎండీ/ఎంఎస్), బీహెచ్‌ఎంఎస్ ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుకు చివరితేది:** 01.09.2020
» **వెబ్‌సైట్:** www.ongcindia.com

నాబ్‌కాన్స్‌లో కన్సల్టెంట్ పోస్టులు

నాబార్డ్ సబ్సిడరీ సంస్థ అయిన నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్(నాబ్ కాన్స్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
» **పోస్టుల వివరాలు:** సీనియర్ కన్సల్టెంట్-అకౌంట్స్, కన్సల్టెంట్-సివిల్ ఇంజనీర్, అసోసియేట్ కన్సల్టెంట్-హెచ్ఆర్, అసోసియేట్ కన్సల్టెంట్-ఐటీ.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, డ్రాఫ్టింగ్ స్కిల్ టెస్ట్,కంప్యూటర్ స్కిల్ టెస్ట్,పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 03.09.2020
» **వెబ్‌సైట్:** http://www.nabcons.com

నైపర్, అహ్మదాబాద్‌లో ఖాళీలు

అహ్మదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్)... వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 13
» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫైనాన్స్ అకౌంట్స్ ఆఫీసర్, సెక్యూరిటీ ఆఫీసర్,సిస్టమ్ ఇంజనీర్,సైంటిస్ట్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్, బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, ఎంఎస్సీ/ఎంఫార్మా/ఎంవీఎస్సీ, పీజీ, పీహెచ్‌డీ డిగ్రీ ఉత్తీర్ణత.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.
» **దరఖాస్తులకు చివరి తేది:** 18.09.2020
» **వెబ్‌సైట్:** www.niperahm.ac.in

సెంట్రల్ రైల్వేలో పారామెడికల్ సిబ్బంది

ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న సెంట్రల్ రైల్వేకి చెందిన భూసావల్ డివిజన్.. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 48
» **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్-26,ఫార్మసిస్ట్-03,ల్యాబ్ టెక్నీషియన్-10,ఎక్స్‌రే టెక్నీషియన్-09.
» **అర్హత:** పోస్టును అనుసరించి జీఎన్‌ఎం/బీఎస్సీ నర్సింగ్, ఇంటర్మీడియెట్, సంబంధిత స్పెషలైజేషన్లలో డిప్లొమా, బీఎస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** వాట్సప్/స్కైప్ కాన్ఫరెన్స్ కాల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 02.09.2020
» **వెబ్‌సైట్:** https://cr.indianrailways.gov.in

ఎస్‌ఈసీఎల్‌లో డంపర్ ఆపరేటర్ పోస్టులు

బిలాస్‌పూర్‌లోని సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్(ఎస్‌ఈసీఎల్)... పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 357
» **పోస్టుల వివరాలు:** డంపర్ ఆపరేటర్
» **అర్హత:** ఎనిమిదో తరగతి ఉత్తీర్ణత, హెవీ మోటార్ వెహికల్ (హెచ్‌ఎంవీ) ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఆప్టిట్యూడ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 21.09.2020
» **వెబ్‌సైట్:** http://www.secl-cil.in

ఐఐటీఆర్ లక్నో ఖాళీలు

సీఎస్‌ఐఆర్ ఆధ్వర్యంలోని లక్నోలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టాక్సికాలజీ రీసెర్చ్ (ఐఐటీఆర్)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. » **మొత్తం పోస్టుల సంఖ్య:** 34
» **పోస్టుల వివరాలు:** టెక్నికల్ అసిస్టెంట్-31, టెక్నికల్ ఆఫీసర్-03.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ (కెమిస్ట్రీ/ మ్యాథ్స్/ స్టాటిస్టిక్స్/ సైన్స్), డిప్లొమా (సివిల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్), బీఈ/బీటెక్ (సివిల్/ఎలక్ట్రికల్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష, బ్రేడ్/స్కిల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 02.09.2020
» **దరఖాస్తులకు చివరి తేది:** 05.10.2020
» **వెబ్‌సైట్:** http://iitrindia.org

ఏపీడీసీలో సోషల్ మీడియా అనలిస్ట్, డిజిటల్ కాంపెయినర్ పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార ప్రజా సంబంధాల (ఐ అండ్ పీఆర్) విభాగానికి చెందిన ఏపీ డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీడీసీ).. అవుట్‌సోర్సింగ్/ తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 72
» **పోస్టుల వివరాలు:** స్పెషల్ ఆఫీసర్, సోషల్ మీడియా-1, సోషల్ మీడియా అనలిస్ట్-46, డిజిటల్ కాంపెయినర్స్-25.
» **అర్హత:** పోస్టును అనుసరించి ఏదైనా గ్రాడ్యుయేషన్, పీజీ డిగ్రీ (బిజినెస్ అడ్మినిస్ట్రేషన్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** jobsatapdc@gmail.com
» **దరఖాస్తులకు చివరి తేది:** 02.09.2020
» **వెబ్‌సైట్:** http://ipr.ap.nic.in

సీఐటీడీ, హైదరాబాద్‌లో ఖాళీలు

హైదరాబాద్‌లోని భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్(సీఐటీడీ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
» **పోస్టుల వివరాలు:** సీనియర్ ఇంజనీర్-01, ఇంజనీర్-07, ప్రిన్సిపల్ డైరెక్టర్-01.
» **అర్హత:**పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిగ్రీ(ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్/మెకానికల్/ప్రొడక్షన్/మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 28.09.2020
» **వెబ్‌సైట్:** https://www.citdindia.org

మనూలో ఐటీఐ ప్రవేశాలు

గచ్చిబౌలీ (హైదరాబాద్)లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ)... 2020-21 విద్యాసంవత్సరానికి సంబంధించి వివిధ ట్రేడుల్లో ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **కోర్సు:** ఐటీఐ ట్రేడుల్లో ప్రవేశాలు 2020-21
» **ట్రేడుల వివరాలు:** డ్రాఫ్ట్‌మెన్ సివిల్, రిఫ్రిజరేషన్ అండ్ ఎయిర్‌కండిషనింగ్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ప్లంబర్.
» **అర్హత:** పదో తరగతి/తత్సమాన ఉత్తీర్ణత.
» **ఎంపిక విధానం:** మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రవేశాలు కల్పిస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 14.09.2020
» **వెబ్‌సైట్:** http://manuu.edu.in

ఆంధ్రప్రదేశ్ గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగాలు-2020
❖ స్టడీ మెటీరియల్, బిట్‌బ్యాంక్, జీకే, మాక్ టెస్టులు, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స్, వీడియో గైడెన్స్ మొదలైనవి.
విద్య, ఉద్యోగ సమాచారం కోసం WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

ఎంబీఏ స్పెషల్

ఐఐఎంలు.. మేనేజ్‌మెంట్ విద్యలో ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూట్‌లు! వీటిలో చేరేందుకు పురుష అభ్యర్థులే ఎక్కువగా ఆసక్తి చూపుతారనేది ఇప్పటి వరకు ఉన్న అభిప్రాయం. మహిళా విద్యార్థులు మేనేజ్‌మెంట్ కోర్సులపై పెద్దగా దృష్టిపెట్టరనే వ్యాఖ్యలు! అయితే ఇలాంటి అభిప్రాయాలన్నీ అపోహలే అని తేలిపోయింది. కారణం.. ఈ ఏడాది దేశంలోని ఐఐఎంల్లో పీజీ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌ల్లో.. ప్రవేశాలు ఖరారు చేసుకున్న మహిళల సంఖ్య గణనీయంగా పెరగడమే! మహిళలు మేనేజ్‌మెంట్ విద్యను అభ్యసించేందుకు ఆసక్తి చూపడమే కాకుండా.. పురుషులకు దీటుగా టాప్ బీ స్కూల్స్‌లో ప్రవేశాలు దక్కించుకోవడం విశేషం! తాజాగా పలు ఐఐఎంలు.. 2020-22 పీజీ మేనేజ్‌మెంట్ బ్యాచ్‌లో ప్రవేశంపొందిన మహిళల సంఖ్యను,శాతాన్ని వెల్లడించిన నేపథ్యంలో.. ఐఐఎంల్లో మహిళా విద్యార్థుల ప్రవేశాలు.. జండర్ డైవర్సిటీ.. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ప్రాధాన్యం.. లభిస్తున్న జాబ్ ప్రొఫైల్స్ గురించి విశ్లేషణ...

'మేనేజ్‌మెంట్'లో మహిళా శక్తి!

» ఐఐఎంల్లో ఏటేటా పెరుగుతున్న మహిళా విద్యార్థులు
» 2020-22 బ్యాచ్‌లో 40 శాతం మేర విద్యార్థినులే
» కార్పొరేట్ రంగం నుంచి లభిస్తున్న ప్రోత్సాహం
» క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో అధిక ప్రాధాన్యం

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎంలు)ల్లో మేనేజ్‌మెంట్ పీజీ పట్టా సొంతం చేసుకుంటే.. కార్పొరేట్ కంపెనీల్లో ఉన్నత ఉద్యోగాలు సొంతమవుతాయన్న సంగతి తెలిసిందే. అలాంటి కీలక పోస్టుల్లో పురుషులు మాత్రమే రాణించగలరనే వాదన ఉండేది. అందుకు తగ్గట్లుగానే మేనేజ్‌మెంట్ కోర్సుల ప్రవేశాల్లో పురుష అభ్యర్థులదే పైచేయి అనేది ఇప్పటి వరకు ఉన్న అభిప్రాయం. కాని ఇటీవల కాలంలో కార్పొరేట్ సంస్థల్లో కీలక హోదాల్లో తాము కూడా రాణించగలమని మహిళలు నిరూపిస్తున్నారు. ఇందుకు అనుగుణంగానే ఐఐఎంల్లో ప్రవేశాలు దక్కించుకోవడంలో పురుష అభ్యర్థులకు దీటుగా నిలుస్తున్నారు. మరోవైపు పలు ఐఐఎంలు మహిళా విద్యార్థులను ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలు కూడా సత్ఫలితాలనిస్తున్నాయి. దీంతో గత అయిదారేళ్లుగా ఐఐఎంల్లో మహిళా విద్యార్థుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది.

టాప్-6 ఐఐఎంల్లో మెరుగైన సంఖ్య

- టాప్-6 ఐఐఎంలుగా పేరొందిన క్యాంపస్‌ల్లో 2020-22 బ్యాచ్‌లో మహిళా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ టాప్-6 ఐఐఎంల్లో పీజీ ప్రోగ్రామ్‌లలో చేరిన మొత్తం విద్యార్థుల్లో 33 శాతానికిపైగా మహిళలే ఉండటం విశేషం. గతేడాది ఈ సంఖ్య 26 శాతం మాత్రమే. ఐఐఎంల్లో ఏటేటా పెరుగుతున్న మహిళా విద్యార్థుల సంఖ్యకు ఇది నిదర్శనమని చెప్పొచ్చు.
- ఐఐఎంలు అనగానే గుర్తొచ్చే ఐఐఎం, అహ్మదాబాద్‌నే పరిగణనలోకి తీసుకుంటే.. ఈ ఏడాది చేరిన మొత్తం 390 మంది విద్యార్థుల్లో 85 మంది మహిళలే.
- ఐఐఎం బెంగళూరులో 488 మంది పీజీపీ బ్యాచ్‌లో 146 మంది మహిళలు ఉన్నారు.
- ఐఐఎం-కోజికోడ్‌లో రికార్డు స్థాయిలో 52 శాతం మంది మహిళా విద్యార్థులు పీజీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలు ఖరారు చేసుకున్నారు. ఈ ఇన్‌స్టిట్యూట్‌లో మొత్తం 492 మంది విద్యార్థుల బ్యాచ్‌లో.. 148 మంది మహిళా విద్యార్థులే.
- ఐఐఎం లక్నోలో 451 మందికి ప్రవేశం లభించగా.. అందులో 148 మంది మహిళలే.
- ఐఐఎం సంబల్‌పూర్‌లో 168 మంది విద్యార్థుల్లో 68 మంది మహిళా విద్యార్థులు ఉన్నారు.
- ఐఐఎం రోహతక్‌లో మొత్తం 267 మంది విద్యార్థులకు గాను 69 శాతం మంది మహిళా విద్యార్థులు ప్రవేశాలు ఖరారు చేసుకోవడం విశేషం.
- ఐఐఎం కోల్‌కతలో కూడా 33 శాతం మంది మహిళా విద్యార్థులు ప్రవేశాలు పొందారు.
- ఐఐఎం-ఇండోర్‌లో మొత్తం 496 మంది బ్యాచ్‌లో 199 మంది మహిళలు ఉన్నారు.
- తెలుగు రాష్ట్రాల్లోని ఐఐఎం విశాఖపట్నంలో 153 మంది విద్యార్థుల్లో దాదాపు 33 మంది మహిళా విద్యార్థులే!
- ఇలా అన్ని ఐఐఎంలను పరిగణనలోకి తీసుకుంటే.. రెండేళ్ల పీజీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలు ఖరారు చేసుకున్న మొత్తం విద్యార్థుల్లో 40 శాతం మేరకు మహిళా విద్యార్థులే ఉండటం విశేషం.

సూపర్ న్యూమరరీ సీట్లు

మేనేజ్‌మెంట్ విద్యలో మహిళా విద్యార్థుల సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతో పలు ఐఐఎంలు వారికోసం ప్రత్యేకంగా సూపర్ న్యూమరరీ సీట్ల విధానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ విషయంలో ఐఐఎం-కోజికోడ్, కాశీపూర్‌లు ముందంజలో ఉన్నాయి. కాశీపూర్ మొత్తం విద్యార్థుల సంఖ్యకు అదనంగా 15 శాతం సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించింది. అలాగే ఐఐఎం కోజికోడ్ ప్రత్యేకంగా 60 సీట్లతో మహిళలకు ప్రత్యేక బ్యాచ్‌ను సైతం ప్రారంభించింది.

జండర్ డైవర్సిటీకి వెయిటేజీ

ఐఐఎంల్లో మహిళా విద్యార్థుల సంఖ్య పెరగడానికి ఆయా ఇన్‌స్టిట్యూట్‌లు జండర్ డైవర్సిటీకి ప్రత్యేక వెయిటేజీ ఇవ్వడం కూడా ఒక కారణంగా నిలుస్తోంది! దాదాపు అన్ని ఐఐఎంలు క్యాట్ స్కోర్‌తోపాటు మలి దశ ఎంపిక ప్రక్రియలో పరిగణనలోకి తీసుకునే అంశాల్లో జండర్ డైవర్సిటీని కూడా పేర్కొంటున్నాయి. ఐఐఎం-రాయపూర్, రాంచీ, కాశీపూర్, రోహతక్, త్రిచి, ఉదయ్‌పూర్, బోధ్‌గయ, సంబల్‌పూర్, సిర్మౌర్‌లు.. జండర్ డైవర్సిటీ పేరుతో మహిళా విద్యార్థులకు అయిదు శాతం వెయిటేజీ ఇస్తున్నాయి. ఐఐఎం-బెంగళూరు, కోల్‌కత రెండు శాతం; లక్నో అయిదు శాతం; విశాఖపట్నం అయిదు శాతం చొప్పున వెయిటేజీ కల్పిస్తున్నాయి.

కార్పొరేట్ ప్రోత్సాహం

ఐఐఎంల్లో మహిళా విద్యార్థులకు కార్పొరేట్ రంగం నుంచి కూడా ప్రోత్సాహం లభిస్తోంది. ప్లేస్‌మెంట్స్ విషయంలో బహుళజాతి కంపెనీలు మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ముఖ్యంగా బీఎఫ్ఎస్ఐ, కన్సల్టింగ్ రంగాలకు చెందిన సంస్థలు మహిళలకు మరింత ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయని గత రెండు మూడేళ్ల ప్లేస్‌మెంట్ గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది. ఐఐఎంలు వంటి టాప్ ఇన్‌స్టిట్యూట్‌లలో చదువుకున్న మహిళా అభ్యర్థులను నియమించుకుంటే.. పనితీరు పరంగా చురుగ్గా ఉండటంతోపాటు తమ సంస్థల్లో డైవర్సిటీ సమతుల్యత కూడా సాధించినట్లవుతుందని పలు సంస్థలు భావిస్తున్నాయి.

జాబ్ ప్రొఫైల్స్ ఇవే

ఐఐఎంల్లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్స్ నిర్వహిస్తున్న సంస్థలు.. మహిళలకు ఫైనాన్స్, ఆపరేషన్స్, కమ్యూనికేషన్స్, కన్సల్టింగ్ విభాగాల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. పే ప్యాకేజ్‌ల విషయంలోనూ పురుషులతో పోల్చితే ఎలాంటి వ్యత్యాసం కనిపించని రీతిలో ఆకర్షణీయ పే ప్యాకేజ్‌లు అందిస్తున్నాయి.

ఇతర ప్రోగ్రామ్స్‌లోనూ

ఐఐఎంల్లో పీజీ మేనేజ్‌మెంట్(ఎంబీఏ) ప్రోగ్రామ్‌లోనే కాకుండా.. ఇతర ప్రోగ్రామ్స్‌లోనూ మహిళా విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. పని అనుభవం ఉంటేనే ప్రవేశం లభించే ఎగ్జిక్యూటివ్ పీజీ ప్రోగ్రామ్‌లలో సైతం మహిళా విద్యార్థుల సంఖ్య ఇటీవల కాలంలో పెరుగుతోంది. ఈ విషయంలో అప్పటికే సదరు మహిళలు పని చేస్తున్న సంస్థలు కూడా తోడ్పాటునందిస్తున్నాయి. ఎడ్యుకేషన్ లీవ్, ఫైనాన్షియల్ స్పాన్సర్‌షిప్ వంటి విధానాలను సైతం కొన్ని సంస్థలు అమలు చేస్తున్నాయి. ఇటీవల ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా పలు ఐఐఎంలు.. బిజినెస్ అనలిటిక్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి ప్రోగ్రామ్‌లను ప్రవేశ పెడుతున్నాయి. వీటి ప్రవేశాల్లోనూ మహిళా విద్యార్థులు ముందుంటున్నారు. అకడమిక్ నేపథ్యం పరంగా చూస్తే.. ఇంజనీరింగ్ పూర్తిచేసిన మహిళల సంఖ్య ఎక్కువగా ఉంటోంది.

ఐఐఎంల్లో మహిళా విద్యార్థులు.. ముఖ్యాంశాలు

- అన్ని ఐఐఎంలలోనూ జండర్ డైవర్సిటీ విధానం అమలు.
- గత ఏడాదితో పోల్చితే పెరిగిన మహిళా విద్యార్థుల సంఖ్య.
- టాప్-6 ఐఐఎంలలో 33.5 శాతం మహిళా విద్యార్థులే
- 2015-17తో పోల్చితే 2020-22 బ్యాచ్‌లో 30 శాతం పెరుగుదల.
- మొత్తంగా అన్ని ఐఐఎంల్లో మహిళా విద్యార్థులు 40 శాతం మంది.
- ఐఐఎం-కోజికోడ్, కాశీపూర్‌లలో సూపర్ న్యూమరరీ సీట్లు.
- ప్లేస్‌మెంట్స్‌లో మహిళా విద్యార్థులకు కార్పొరేట్ సంస్థల ప్రాధాన్యం.

ఇతర బి-స్కూల్స్‌లోనూ

మేనేజ్‌మెంట్ కోర్సుల్లో మహిళల సంఖ్య పెరగడం అనేది ఐఐఎంలకే పరిమితం కాలేదు. ఇతర బి-స్కూల్స్‌లోనూ ఎంబీఏ ప్రవేశాల్లో మహిళల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఐఐటీలు ప్రవేశం కల్పిస్తున్న ఎంబీఏ కోర్సులు..అలాగే ఐఎస్‌బీ-హైదరాబాద్, ఎఫ్ఐఎస్-ఢిల్లీ వంటి ప్రముఖ క్యాంపస్‌లలోనూ మహిళా విద్యార్థుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది. ఐఎస్‌బీనే పరిగణనలోకి తీసుకుంటే.. 2019లో 38 శాతంగా ఉన్న మహిళా విద్యార్థుల ప్రవేశాలు.. 2020లో 40 శాతానికి పెరిగాయి.

మారుతున్న దృక్పథం

మేనేజ్‌మెంట్ విద్య, అందులోనూ ఐఐఎంల్లో ప్రవేశం పొందాలనే విషయంలో మహిళా విద్యార్థుల దృక్పథంలోనూ మార్పు కనిపిస్తోంది. ముఖ్యంగా బ్యాచిలర్ స్థాయిలో ఇంజనీరింగ్, సోషల్ వర్క్ వంటి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థినులు ఐఐఎంల దిశగా అడుగులు వేస్తున్నారు. గత రెండు, మూడేళ్లుగా సదరు ఐఐఎంల్లోని ఆయా విద్యార్థుల అకడమిక్ నేపథ్యాలే ఇందుకు నిదర్శనంగా చెప్పొచ్చు.

ఎన్నో ప్రోత్సాహకాలు

"మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్‌లో మహిళా విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఐఐఎంలు ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. జండర్ డైవర్సిటీ మాత్రమే కాకుండా.. ఆర్థిక ప్రోత్సాహకాలు కూడా అందిస్తూ.. మహిళల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాయి. ఎంబీఏ చదవాలని ఆసక్తి చూపే మహిళల సంఖ్య పెరుగుతుండటం ఆహ్వానించదగ్గ పరిణామం. ఇంత కాలం టెక్నికల్ డిగ్రీ నేపథ్యం ఉన్న వారే ఇటువైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. డిగ్రీ స్థాయిలో ఎలాంటి నేపథ్యం ఉన్న విద్యార్థులైనా.. క్యాట్‌కు హాజరై, ఐఐఎంల్లో ప్రవేశం పొందే ప్రయత్నం చేస్తే బాగుంటుంది.
- ప్రొఫెసర్ జి.శబరినాథన్, చైర్ ప్రొఫెసర్, ఎంబీఏ, ఐఐఎం-బెంగళూరు

మాంద్యంలోనూ మెరుపులు

కెరీర్ గైడెన్స్

» సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, రిస్క్ అనాలసిస్ విభాగాల్లో కొలువులు
» ఇంజనీరింగ్, సైన్స్, కామర్స్ విద్యార్థులకు అనుకూలం అంటున్న నిపుణులు
» మూక్స్ విధానంలో ఆయా కోర్సులు, స్కిల్స్ సొంతం చేసుకునే అవకాశం

ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా ప్రభావం ప్రైవేట్ రంగంలో కొలువులపై తీవ్రంగానే పడింది. లాక్‌డౌన్‌తో మొదలైన కష్టాలు ఇప్పట్లో తీరేలా కనిపించడం లేదు. నేటికీ అనేక రంగాల్లో నియామకాల జాడ లేదు. ఉన్న ఉపాధి కోల్పోయి చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఆశించిన ప్రాజెక్టులు రాకపోవడంతో ఖర్చులను తగ్గించుకునేందుకు కంపెనీలు కొలువుల్లో కోత వేసే పరిస్థితి. ఇలాంటి మాంద్యం పరిస్థితుల్లోనూ కొన్ని విభాగాల్లో కొలువులు మెరుస్తున్నాయి.. అవేంటో తెలుసుకుందామా..!!

సైబర్ సెక్యూరిటీ

ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్నాయి. వ్యక్తుల నుంచి మొదలు పెద్దపెద్ద సంస్థల వరకూ.. ఎంతో విలువైన సమాచారం తస్కరణకు గురవుతోంది. ఇలాంటి సైబర్ మోసాలు మరింతగా పెరిగే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దాంతో సంస్థలు ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ టీమ్స్‌ను నియమించుకునేందుకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. దాంతో ఇప్పుడు సైబర్ సెక్యూరిటీ నిపుణులకు డిమాండ్ నెలకొంది. ఇప్పటికే ఇంజనీరింగ్ పూర్తిచేసినవారు 'సైబర్ సెక్యూరిటీ' కోర్సులు నేర్చుకుంటే.. ఉద్యోగ అవకాశాలు దక్కించుకునే అవకాశం ఉంటుంది. సైబర్ సెక్యూరిటీ నిపుణులు నెట్‌వర్క్, కంప్యూటర్ల డేటా తస్కరణకు గురికాకుండా కాపాడుతుంటారు. సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో రాణించే సైబర్ ప్రమాదాలను గుర్తించడం, దాడులను నివారించడం, అత్యవసర పరిస్థితులకు వెంటనే స్పందించడం, లోపాలను సవరించడం వంటివి నేర్చుతాయి. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో సైతం చాలా రకాల సైబర్ సెక్యూరిటీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వీటిలో చాలా కోర్సులు ఉచితంగానూ, స్వల్ప మొత్తం చెల్లించి నేర్చుకోవచ్చు. » ఎథికల్ హ్యాకింగ్ » నెట్‌వర్క్ అండ్ సెక్యూరిటీ » ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ » కంప్యూటర్ ఫోరెన్సిక్ » ఐటీ సర్టిఫికేషన్ » బిజినెస్ సెక్యూరిటీ తదితర కోర్సులను కోర్సెరా, ఉడెమీ వంటి వాటి ద్వారానూ మూక్స్ విధానంలో నేర్చుకోవచ్చు. డిగ్రీ, బీఎస్సీ/బీటెక్/బీఈ వంటి అర్హతలతో సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో చేరొచ్చు.

రిస్క్ అనాలసిస్

ఎలాంటి వ్యాపారం మొదలుపెట్టినా.. ఏ స్థాయిలో ప్రారంభించినా.. ప్రతి ఒక్కరూ మొదట ఆలోచించేది 'రిస్క్' గురించే! ఎవరైనా సరే నష్ట భయం లేకుండా సంస్థను నడపాలనుకుంటారు. అందుకు రిస్క్ అనలిస్ట్‌ల సేవలు అవసరం. రిస్క్ అనాలిసిస్ నిపుణులు కీలకమైన వ్యాపార కార్యకలాపాలు లేదా ప్రాజెక్టుల్లో ఉన్న సమస్యలను గుర్తించడంతోపాటు వాటిని ఎలా అధిగమించాలో విశ్లేషిస్తారు. ఒకవేళ అప్పటికే వ్యాపారంలో ఏదైనా రిస్క్ ఉన్నట్లయితే.. దానిని తక్కువ నష్టంతో ఎలా అధిగమించాలో సూచిస్తారు. ముఖ్యంగా రిస్క్ అనాలిసిస్ అనేది బిజినెస్‌లో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి సహాయపడుతుంది.

రిస్క్ అనాలసిస్- ముఖ్య ఉపయోగాలు

- ఏదైనా బిజినెస్ ప్రాజెక్టుకు ప్లాన్ చేస్తున్న క్రమంలో ఎదురయ్యే సమస్యలను ఊహించి, వాటిని ప్రారంభంలోనే నిరోధించేందుకు ఉపయోగపడుతుంది.
- కొత్త ప్రాజెక్ట్‌తో ముందుకు వెళ్లాలా వద్దా అని నిర్ణయించాలనుకున్నప్పుడు రిస్క్ అనాలసిస్ అ

భారత హోంమంత్రిత్వ శాఖకు చెందిన సశస్త్ర సీమాబల్(ఎస్ఎస్బి) కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటనను విడుదల చేసింది. మొత్తం 1522 గ్రూప్-సి ఉద్యోగాలు ఉన్నాయి. డ్రైవర్, వెటర్నరీ, కార్పెంటర్, ప్లంబర్, పెయింటర్ పోస్టులకు భారత్‌తో పాటు, నేపాల్, భూటాన్ పౌరులు.. మిగతా విభాగాలకు సంబంధించిన ఉద్యోగాలకు కేవలం భారతీయ పౌరులు మాత్రమే అర్హులు. పోస్టును అనుసరించి మహిళా అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

సశస్త్ర సీమాబల్‌లో

1522 కానిస్టేబుల్ కొలువులు

ఖాళీల వివరాలు

డ్రైవర్(పురుషులు) - 574, లేబొరేటరీ అసిస్టెంట్ - 21, వెటర్నరీ - 161, ఆయా(మహిళలు) - 05, కార్పెంటర్ - 03, ప్లంబర్ - 01, పెయింటర్ - 12 టైలర్ - 20, కాబ్లర్ - 20, గార్డెనర్ - 09, కుక్(పురుషులు - 232, మహిళలు 26) - 258, వాషర్‌మన్(పురుషులు - 92, మహిళలు - 28) - 120, బార్బర్(పురుషులు - 75, మహిళలు - 12) - 87, సఫాయి వాలా(పురుషులు - 89, మహిళలు - 28) - 117, వాటర్ క్యారియర్(పురుషులు - 101, మహిళలు - 12) - 113, వెయిటర్ - 1.

అర్హతలు

- **డ్రైవర్:** మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన ఉత్తీర్ణతతో పాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. 21 - 27 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు అర్హులు.
- **లేబొరేటరీ అసిస్టెంట్:** మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన ఉత్తీర్ణతతో పాటు లేబొరేటరీ అసిస్టెంట్ కోర్సు చేసి ఉండాలి.
- **వెటర్నరీ:** పదో తరగతి లేదా మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత. సంబంధిత విభాగంలో ఏడాది అనుభవం ఉండాలి.
- **ఆయా:** మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన ఉత్తీర్ణతతో పాటు ఫస్ట్ ఎయిడ్ ఎగ్జామినేషన్ సర్టిఫికెట్, సంబంధిత విభాగంలో ఏడాది అనుభవం ఉండాలి.
- **కార్పెంటర్, ప్లంబర్, పెయింటర్:** పదో తరగతితో పాటు ఐటీఐ ఉత్తీర్ణత లేదా సంబంధిత ట్రేడ్‌లో రెండేళ్ల డిప్లొమా, కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి.
- **మిగిలిన పోస్టులకు:** పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు సంబంధిత ట్రేడ్‌లో ఏడాది ఐటిఐ సర్టిఫికెట్ కోర్సు లేదా రెండేళ్ల డిప్లొమా కోర్సు, రెండేళ్ల పని అనుభవం ఉండాలి. 18 - 23 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు అర్హులు.
- లేబొరేటరీ అసిస్టెంట్, వెటర్నరీ, ఆయా, కార్పెంట్, ప్లంబర్, పెయింటర్ పోస్టులకు 18 - 25 ఏళ్లలోపు వారు అర్హులు.

దరఖాస్తు ప్రక్రియ

దరఖాస్తు విధానం మూడు పార్ట్‌లుగా ఉంటుంది పార్ట్-1లో పోస్టు పేరు, వ్యక్తిగత వివరాలతో పాటు విద్యార్హతలను తెలియజేయాలి. పార్ట్-2లో అభ్యర్థి ఫొటో, సంతకాన్ని అప్‌లోడ్ చేయాలి. పార్ట్ - 3 ఫీజు చెల్లింపునకు సంబంధించింది. దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసిన తరువాత భవిష్యత్ అవసరాల కోసం అప్లికేషన్, ఫీజు చెల్లింపు రసీదును ప్రింట్ తీసుకోండి.

ఎంపిక ప్రక్రియ

ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పిఇటి)/ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్(పిఎస్‌టి) రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. రెండు గంటల వ్యవధిలో 100 మార్కులకు రాత పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలన్నీ మల్టీపుల్ చాయిస్ విధానంలో ఉం టాయి. జనరల్ నాలెడ్జ్, మేథ్స్, రీజనింగ్ అండ్ జనరల్ ఇంగ్లీష్/హిందీ విభాగాల నుంచి ప్రశ్నలు అడు గుతారు. స్కిల్ టెస్ట్, రాత పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి మెడికల్ టెస్ట్ ఉంటుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్(ఆగస్టు 29 - సెప్టెంబరు 04)లో ప్రకటన వెలువడిన 30 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలి.
- **పరీక్ష ఫీజు:** రూ.100. ఎస్సీ, ఎస్టీ, ఎక్స్ సర్వీస్‌మన్, మహిళలను ఫీజు నుంచి మినహాయించారు.

నోట్: రాతపరీక్ష తేదీ, సమయం, పరీక్ష కేంద్రం వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. కనుక అభ్యర్థి తరచుగా వెబ్‌సైట్‌ను చూస్తూ ఉండాలి.

- **వెబ్‌సైట్:** www.ssbrectt.gov.in

(పూర్తి వివరాలకు ఆగస్టు 29 - సెప్టెంబరు 4 ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడగలరు).



నవంబరులో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు ఏపీపీఎస్సీ సన్నద్ధమవుతోంది. మార్చిలో జరగాల్సిన పరీక్షలు కరోనా నేపథ్యంలో వాయిదా పడ్డాయి. తాజాగా నవంబరు 2 నుంచి 13వ తేదీ వరకు పరీక్షల షెడ్యూల్ విడుదల చేశారు. అభ్యర్థులు సమయాన్ని దృష్టిలో ఉంచుకొని సరైన ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలి. తెలుగు, ఇంగ్లీష్ క్వాలిఫయింగ్ పేపర్లే అయినా తేలిగ్గా తీసుకోకూడదు.

గ్రూప్ - 1 మెయిన్స్‌లో మెరవాలంటే

భారతదేశ చరిత్ర - ఆంధ్రప్రదేశ్ చరిత్ర - భూగోళం

- సిలబస్‌ను పక్కన ఉంచుకొని ఒక్కో అంశాన్ని చదువుతూ ముఖ్యమైన పాయింట్స్‌తో నోట్సు రాసుకుంటే మంచిది.
- ఎందుకంటే చాలా అంశాలను సిలబస్‌లో ప్రస్తావించలేదు. మార్కెట్‌లో లభించే పుస్తకాల్లో మూసధోరణి ఉన్నందున అభ్యర్థులకు అప్రమత్తత అవసరం.
- ఉదాహరణకు భారతదేశ చరిత్ర, సంస్కృతిలో అయిదు యూనిట్లు ఇచ్చారు. మొదటి యూనిట్‌లో పూర్వ ప్రాచీన చరిత్ర ప్రారంభం, సింధు నాగరికతకు దారితీసిన పరిస్థితులు, వైదిక సంస్కృతి, దాని లక్షణాలు, ఆరో శతాబ్దంలో మత విప్లవ ప్రారంభం, మత శాఖల ఆవిర్భావం, జైన, బౌద్ధ మతం తదితరాలపై అవగాహన ఉండి తీరాలి.
- మహా జనపదాల ఆవిర్భావం, మగధ మహా సామ్రాజ్య పురోగతి అంశాలను సిలబసులో ఇచ్చారు. అనేక రాజ వంశాలు పరిపాలన కొనసాగించినప్పటికీ కేవలం మౌర్యులనే ప్రస్తావించారు. అశోకుడిని ప్రముఖంగా పేర్కొన్నారు. మౌర్యుల కాలం గురించి స్పష్టమైన అవగాహన పెంచుకుంటూ అశోకునికి, బౌద్ధ మతానికి మధ్య సంబంధం; వైదిక యుగంలో సామాజిక నియంత్రణ; కర్మ సిద్ధాంతం వంటి అంశాలపై నోట్సు రాసుకోవాలి.
- మౌర్యుల తరవాత మన దేశాన్ని అనేక విదేశీ రాజ వంశాలు పాలించాయి. సిలబసులో కుషాణులను మాత్రమే ప్రస్తావించారు. అలాగే దక్షిణ భారతంలో శాతవాహనులను మాత్రమే పేర్కొన్నారు. అందుకే గత ప్రశ్నాపత్రాల్లో చరిత్రపై అడిగిన ప్రశ్నలను పరిశీలించి నోట్సు తయారు చేసుకోవడం ఉత్తమం.
- మౌర్యుల తరవాత మగధని శుంగ, కణ్వ, గుప్త వంశాలు పాలించాయి. సిలబసులో కణ్వ వంశాన్ని పేర్కొనలేదు. అలాగే ప్రాచీన భారతదేశంలో పాట లీపుత్రం, కణోజ్‌లకు ప్రత్యేక స్థానం ఉన్నప్పటికీ పాటలీపుత్రాన్ని ప్రస్తావించలేదు. అందుకే కణోజ్‌పై ప్రత్యేక అవగాహన అవసరం.

డాక్టర్ పి.వి. లక్ష్మయ్య
ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,
శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి

ఇంగ్లీష్

- దీనిలో వచ్చిన మార్కులను ర్యాంక్‌కు పరిగణించనప్పటికీ ఇందులో అర్హత సాధించడంలో చాలామంది విఫలమవుతున్నారు. అందుకే ఇంగ్లీషు పేపరును నిర్లక్ష్యం చేయకుండా గత ప్రశ్నాపత్రాలను పరిశీలించి ప్రిపరేషన్ కొనసాగించడం మంచిది.
- సిలబస్‌లో ఏ విభాగానికి ఎన్ని మార్కులు కేటాయించారో స్పష్టంగా తెలిపారు. కాబట్టి కనీస మార్కులు సాధించేందుకు అవసరమైన విభాగాలపై పట్టు సాధించడం ఉపయుక్తంగా ఉంటుంది.
- లెటర్ రైటింగ్‌కు 10, ప్రెస్ రిలీజ్‌కు 10, రిపోర్టుకు 15, రైటింగ్ ఆన్ విజువల్ ఇన్ఫర్మేషన్‌కు 15, ఫార్మల్ స్పీచ్‌కు 15, కాంప్రహెన్షన్‌కు 15, గ్రామర్‌కు 20, అనువాదానికి 15 మార్కులు కేటాయించారు.

తెలుగు

- ఈ పేపరు కూడా ఇంగ్లీషు వంటిదే. ముఖ్యంగా ఇంగ్లీషు మీడియం విద్యార్థులు దీనిపై ప్రత్యేక దృష్టి నిలపడం అవసరం. చాలామంది అభ్యర్థులు తెలుగు పేపరులో కూడా క్వాలిఫై కాలేక పోతున్నారన్న విషయాన్ని గుర్తించాలి.

అడ్మిషన్స్

ఐసర్‌లో ప్రాజెక్ట్ అసిస్టెంట్

తిరుపతిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) పక్షులకు సంబంధించిన ప్రాజెక్టుపై పనిచేసేందుకు ప్రాజెక్ట్ అసిస్టెంట్ / ఫెలో నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులు అర్హులు. ఆర్నెల్ల అనుభవం అవసరం. పక్షులపై అవగాహన ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. ఫోర్ వీలర్ డ్రైవింగ్‌లో అనుభవం ఉండాలి.
- ఫెలోషిప్: సీఎస్ఐఆర్ / యూజీసీ నెట్, గేట్ స్కోరు ఉన్న వారికి రూ.31,000; మిగిలినవారికి రూ.20,000 తోపాటు 8 శాతం హెచ్ఆర్ఏ ఇస్తారు.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
- వెబ్‌సైట్: www.iisertirupati.ac.in/

ఎన్ఐఆర్‌టీలో సైంటిస్ట్

ఐసీఎంఆర్ ఆధ్వర్యంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఇన్ ట్యూబర్‌క్యులోసిస్ (ఎన్ఐఆర్‌టీ) గ్రేడ్-సి సైంటిస్ట్ (మెడికల్) నియామకానికి స్కైప్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఖాళీ ఉంది.

- అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు నాలుగేళ్ల అనుభవం లేదా ఏదైనా మెడికల్ సబ్జెక్టులో పీజీ డిప్లొమాతోపాటు రెండేళ్ల అనుభవం లేదా మెడికల్ పీజీతో పాటు ఏడాది అనుభవం ఉండాలి. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
- ఒప్పంద వ్యవధి: ఆర్నెల్లు
- ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4
- ఈమెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 3
- ఈమెయిల్: scicnatbps@gmail.com
- వెబ్‌సైట్: www.nirt.res.in

రీసెర్చ్ ఫెలోలు

డీఆర్‌డీఓ ఆధ్వర్యంలోని డిఫెన్స్ ల్యాబొరేటరీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 10
- ఉద్యోగాలు: రీసెర్చ్ అసోసియేట్లు 2, జూనియర్ రీసెర్చ్ ఫెలోలు 8
- విభాగాలు: ఫిజిక్స్- మెటీరియల్ సైన్స్, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతోపాటు నెట్ / గేట్ అర్హత ఉండాలి.
- ఎంపిక: ఎంట్రెన్స్ టెస్ట్ లేదా ఇంటర్వ్యూ ద్వారా
- ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
- ఈ మెయిల్: director@dl.drdo.in
- వెబ్‌సైట్: www.drdo.gov.in

విబర్స్

మంచిమాట

ఎదుటి వారిని అర్థం చేసుకోవాలంటే నీకు క్షమించే గుణం ఉండాలి.

తెలుసా?

బనానా మ్యూజియం!

మీరు రకరకాల మ్యూజియాల గురించి పుస్తకాల్లో చదివే ఉంటారు. కొన్నింటిని చూసే ఉంటారు. కానీ అరటిపండు మ్యూజియం గురించి ఎప్పుడైనా విన్నారా? కాలిఫోర్నియాలోని 'బనానా మ్యూజియం' విశేషాలివి.

- ఈ మ్యూజియానికి 'ఇంటర్నేషనల్ బనానా మ్యూజియం' అని పేరు. ఇందులో ప్రత్యేకత ఏంటని అంటారా? ఇందులో ఉండే వస్తువులన్నీ అరటి పండు ఆకృతిలోనే ఉంటాయి.
- ఒకటి కాదు, రెండు కాదు ఇక్కడ ఇరవై వేల వస్తువులు అరటి పండు ఆకారంలోనే కనిపిస్తాయి. అందుకే ఇది 'బనానా మ్యూజియం'గా గుర్తింపు పొందింది.
- ఇందులో ఉన్న వస్తువులు చూసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు 1999లోనే గిన్నిస్ బుక్‌లో చోటు కల్పించారు.
- గడియారాలు, కుర్చీలు, టెలిఫోన్... ఇలా ప్రతీది అరటి పండు ఆకృతులో కనువిందు చేస్తాయి.
- ఇక్కడికొచ్చే పర్యాటకులకు కూడా అరటితో చేసిన వంటలే అందిస్తారు. మొత్తంగా ఇక్కడ అడుగుపెడితే ఒక కొత్త ప్రదేశంలో అడుగుపెట్టిన భావన కలుగుతుంది.

ఏ నీడ దేనిది?

పట్టికలో పదాలు గుర్తించండి

సరైన నీడ ఏది?

బొమ్మ గీయండి!



డైలీ సుడోకు - 472

				6		9		
			7	8			1	
9							7	6
7	3		4					
6	2						8	3
				3			4	1
3	1							8
	9			1	2			
		8		9				

సుడోకు - 471 సమాధానం

8	6	5	3	2	9	7	4	1
1	9	4	8	7	5	6	2	3
3	2	7	6	4	1	5	9	8
7	3	1	5	9	2	4	8	6
2	4	6	1	8	3	9	7	5
9	5	8	4	6	7	1	3	2
6	7	3	2	1	4	8	5	9
4	8	2	9	5	6	3	1	7
5	1	9	7	3	8	2	6	4

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

భారత హోంమంత్రిత్వ శాఖకు చెందిన సశస్త్ర సీమాబల్(ఎస్ఎస్బి) కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటనను విడుదల చేసింది. మొత్తం 1522 గ్రూప్-సి ఉద్యోగాలు ఉన్నాయి. డ్రైవర్, వెటర్నరీ, కార్పెంటర్, ప్లంబర్, పెయింటర్ పోస్టులకు భారత్‌తో పాటు, నేపాల్, భూటాన్ పౌరులు.. మిగతా విభాగాలకు సంబంధించిన ఉద్యోగాలకు కేవలం భారతీయ పౌరులు మాత్రమే అర్హులు. పోస్టును అనుసరించి మహిళా అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

సశస్త్ర సీమాబల్‌లో

1522 కానిస్టేబుల్ కొలువులు

ఖాళీల వివరాలు

డ్రైవర్(పురుషులు) - 574, లేబొరేటరీ అసిస్టెంట్ - 21, వెటర్నరీ - 161, ఆయా(మహిళలు) - 05, కార్పెంటర్ - 03, ప్లంబర్ - 01, పెయింటర్ - 12 టైలర్ - 20, కాబ్లర్ - 20, గార్డెనర్ - 09, కుక్(పురుషులు - 232, మహిళలు 26) - 258, వాషర్‌మన్(పురుషులు - 92, మహిళలు - 28) - 120, బార్బర్(పురుషులు - 75, మహిళలు - 12) - 87, సఫాయి వాలా(పురుషులు - 89, మహిళలు - 28) - 117, వాటర్ క్యారియర్(పురుషులు - 101, మహిళలు - 12) - 113, వెయిటర్ - 1.

అర్హతలు

- **డ్రైవర్:** మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన ఉత్తీర్ణతతో పాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. 21 - 27 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు అర్హులు.
- **లేబొరేటరీ అసిస్టెంట్:** మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన ఉత్తీర్ణతతో పాటు లేబొరేటరీ అసిస్టెంట్ కోర్సు చేసి ఉండాలి.
- **వెటర్నరీ:** పదో తరగతి లేదా మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత. సంబంధిత విభాగంలో ఏడాది అనుభవం ఉండాలి.
- **ఆయా:** మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన ఉత్తీర్ణతతో పాటు ఫస్ట్ ఎయిడ్ ఎగ్జామినేషన్ సర్టిఫికెట్, సంబంధిత విభాగంలో ఏడాది అనుభవం ఉండాలి.
- **కార్పెంటర్, ప్లంబర్, పెయింటర్:** పదో తరగతితో పాటు ఐటీఐ ఉత్తీర్ణత లేదా సంబంధిత ట్రేడ్‌లో రెండేళ్ల డిప్లొమా, కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి.
- **మిగిలిన పోస్టులకు:** పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు సంబంధిత ట్రేడ్‌లో ఏడాది ఐటిఐ సర్టిఫికెట్ కోర్సు లేదా రెండేళ్ల డిప్లొమా కోర్సు, రెండేళ్ల పని అనుభవం ఉండాలి. 18 - 23 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు అర్హులు.
- లేబొరేటరీ అసిస్టెంట్, వెటర్నరీ, ఆయా, కార్పెంట్, ప్లంబర్, పెయింటర్ పోస్టులకు 18 - 25 ఏళ్లలోపు వారు అర్హులు.

దరఖాస్తు ప్రక్రియ

దరఖాస్తు విధానం మూడు పార్ట్‌లుగా ఉంటుంది పార్ట్-1లో పోస్టు పేరు, వ్యక్తిగత వివరాలతో పాటు విద్యార్హతలను తెలియజేయాలి. పార్ట్-2లో అభ్యర్థి ఫొటో, సంతకాన్ని అప్‌లోడ్ చేయాలి. పార్ట్ - 3 ఫీజు చెల్లింపునకు సంబంధించింది. దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసిన తరువాత భవిష్యత్ అవసరాల కోసం అప్లికేషన్, ఫీజు చెల్లింపు రసీదును ప్రింట్ తీసుకోండి.

ఎంపిక ప్రక్రియ

ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పిఇటి)/ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్(పిఎస్‌టి) రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. రెండు గంటల వ్యవధిలో 100 మార్కులకు రాత పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలన్నీ మల్టీపుల్ చాయిస్ విధానంలో ఉం టాయి. జనరల్ నాలెడ్జ్, మేథ్స్, రీజనింగ్ అండ్ జనరల్ ఇంగ్లీష్/హిందీ విభాగాల నుంచి ప్రశ్నలు అడు గుతారు. స్కిల్ టెస్ట్, రాత పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి మెడికల్ టెస్ట్ ఉంటుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్(ఆగస్టు 29 - సెప్టెంబరు 04)లో ప్రకటన వెలువడిన 30 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలి.
- **పరీక్ష ఫీజు:** రూ.100. ఎస్సీ, ఎస్టీ, ఎక్స్ సర్వీస్‌మన్, మహిళలను ఫీజు నుంచి మినహాయించారు.

నోట్: రాతపరీక్ష తేదీ, సమయం, పరీక్ష కేంద్రం వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. కనుక అభ్యర్థి తరచుగా వెబ్‌సైట్‌ను చూస్తూ ఉండాలి.

- **వెబ్‌సైట్:** www.ssbrectt.gov.in

(పూర్తి వివరాలకు ఆగస్టు 29 - సెప్టెంబరు 4 ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడగలరు).



నవంబరులో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు ఏపీపీఎస్సీ సన్నద్ధమవుతోంది. మార్చిలో జరగాల్సిన పరీక్షలు కరోనా నేపథ్యంలో వాయిదా పడ్డాయి. తాజాగా నవంబరు 2 నుంచి 13వ తేదీ వరకు పరీక్షల షెడ్యూల్ విడుదల చేశారు. అభ్యర్థులు సమయాన్ని దృష్టిలో ఉంచుకొని సరైన ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలి. తెలుగు, ఇంగ్లీష్ క్వాలిఫయింగ్ పేపర్లే అయినా తేలిగ్గా తీసుకోకూడదు.

గ్రూప్ - 1 మెయిన్స్‌లో మెరవాలంటే

భారతదేశ చరిత్ర - ఆంధ్రప్రదేశ్ చరిత్ర - భూగోళం

- సిలబస్‌ను పక్కన ఉంచుకొని ఒక్కో అంశాన్ని చదువుతూ ముఖ్యమైన పాయింట్స్‌తో నోట్సు రాసుకుంటే మంచిది.
- ఎందుకంటే చాలా అంశాలను సిలబస్‌లో ప్రస్తావించలేదు. మార్కెట్‌లో లభించే పుస్తకాల్లో మూసధోరణి ఉన్నందున అభ్యర్థులకు అప్రమత్తత అవసరం.
- ఉదాహరణకు భారతదేశ చరిత్ర, సంస్కృతిలో అయిదు యూనిట్లు ఇచ్చారు. మొదటి యూనిట్‌లో పూర్వ ప్రాచీన చరిత్ర ప్రారంభం, సింధు నాగరికతకు దారితీసిన పరిస్థితులు, వైదిక సంస్కృతి, దాని లక్షణాలు, ఆరో శతాబ్దంలో మత విప్లవ ప్రారంభం, మత శాఖల ఆవిర్భావం, జైన, బౌద్ధ మతం తదితరాలపై అవగాహన ఉండి తీరాలి.
- మహా జనపదాల ఆవిర్భావం, మగధ మహా సామ్రాజ్య పురోగతి అంశాలను సిలబసులో ఇచ్చారు. అనేక రాజ వంశాలు పరిపాలన కొనసాగించినప్పటికీ కేవలం మౌర్యులనే ప్రస్తావించారు. అశోకుడిని ప్రముఖంగా పేర్కొన్నారు. మౌర్యుల కాలం గురించి స్పష్టమైన అవగాహన పెంచుకుంటూ అశోకునికి, బౌద్ధ మతానికి మధ్య సంబంధం; వైదిక యుగంలో సామాజిక నియంత్రణ; కర్మ సిద్ధాంతం వంటి అంశాలపై నోట్సు రాసుకోవాలి.
- మౌర్యుల తరవాత మన దేశాన్ని అనేక విదేశీ రాజ వంశాలు పాలించాయి. సిలబసులో కుషాణులను మాత్రమే ప్రస్తావించారు. అలాగే దక్షిణ భారతంలో శాతవాహనులను మాత్రమే పేర్కొన్నారు. అందుకే గత ప్రశ్నాపత్రాల్లో చరిత్రపై అడిగిన ప్రశ్నలను పరిశీలించి నోట్సు తయారు చేసుకోవడం ఉత్తమం.
- మౌర్యుల తరవాత మగధని శుంగ, కణ్వ, గుప్త వంశాలు పాలించాయి. సిలబసులో కణ్వ వంశాన్ని పేర్కొనలేదు. అలాగే ప్రాచీన భారతదేశంలో పాట లీపుత్రం, కణోజ్‌లకు ప్రత్యేక స్థానం ఉన్నప్పటికీ పాటలీపుత్రాన్ని ప్రస్తావించలేదు. అందుకే కణోజ్‌పై ప్రత్యేక అవగాహన అవసరం.

డాక్టర్ పి.వి. లక్ష్మయ్య
ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,
శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి

ఇంగ్లీష్

- దీనిలో వచ్చిన మార్కులను ర్యాంక్‌కు పరిగణించనప్పటికీ ఇందులో అర్హత సాధించడంలో చాలామంది విఫలమవుతున్నారు. అందుకే ఇంగ్లీషు పేపరును నిర్లక్ష్యం చేయకుండా గత ప్రశ్నాపత్రాలను పరిశీలించి ప్రిపరేషన్ కొనసాగించడం మంచిది.
- సిలబస్‌లో ఏ విభాగానికి ఎన్ని మార్కులు కేటాయించారో స్పష్టంగా తెలిపారు. కాబట్టి కనీస మార్కులు సాధించేందుకు అవసరమైన విభాగాలపై పట్టు సాధించడం ఉపయుక్తంగా ఉంటుంది.
- లెటర్ రైటింగ్‌కు 10, ప్రెస్ రిలీజ్‌కు 10, రిపోర్టుకు 15, రైటింగ్ ఆన్ విజువల్ ఇన్ఫర్మేషన్‌కు 15, ఫార్మల్ స్పీచ్‌కు 15, కాంప్రహెన్షన్‌కు 15, గ్రామర్‌కు 20, అనువాదానికి 15 మార్కులు కేటాయించారు.

తెలుగు

- ఈ పేపరు కూడా ఇంగ్లీషు వంటిదే. ముఖ్యంగా ఇంగ్లీషు మీడియం విద్యార్థులు దీనిపై ప్రత్యేక దృష్టి నిలపడం అవసరం. చాలామంది అభ్యర్థులు తెలుగు పేపరులో కూడా క్వాలిఫై కాలేక పోతున్నారన్న విషయాన్ని గుర్తించాలి.

అడ్మిషన్స్

ఐసర్‌లో ప్రాజెక్ట్ అసిస్టెంట్

తిరుపతిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) పక్షులకు సంబంధించిన ప్రాజెక్టుపై పనిచేసేందుకు ప్రాజెక్ట్ అసిస్టెంట్ / ఫెలో నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులు అర్హులు. ఆర్నెల్ల అనుభవం అవసరం. పక్షులపై అవగాహన ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. ఫోర్ వీలర్ డ్రైవింగ్‌లో అనుభవం ఉండాలి.
- ఫెలోషిప్: సీఎస్ఐఆర్ / యూజీసీ నెట్, గేట్ స్కోరు ఉన్న వారికి రూ.31,000; మిగిలినవారికి రూ.20,000 తోపాటు 8 శాతం హెచ్ఆర్ఏ ఇస్తారు.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
- వెబ్‌సైట్: www.iisertirupati.ac.in/

ఎన్ఐఆర్‌టీలో సైంటిస్ట్

ఐసీఎంఆర్ ఆధ్వర్యంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఇన్ ట్యూబర్‌క్యులోసిస్ (ఎన్ఐఆర్‌టీ) గ్రేడ్-సి సైంటిస్ట్ (మెడికల్) నియామకానికి స్క్రైప్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఖాళీ ఉంది.

- అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు నాలుగేళ్ల అనుభవం లేదా ఏదైనా మెడికల్ సబ్జెక్టులో పీజీ డిప్లొమాతోపాటు రెండేళ్ల అనుభవం లేదా మెడికల్ పీజీతో పాటు ఏడాది అనుభవం ఉండాలి. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
- ఒప్పంద వ్యవధి: ఆర్నెల్లు
- ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4
- ఈమెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 3
- ఈమెయిల్: scicnatbps@gmail.com
- వెబ్‌సైట్: www.nirt.res.in

రీసెర్చ్ ఫెలోలు

డీఆర్‌డీఓ ఆధ్వర్యంలోని డిఫెన్స్ ల్యాబొరేటరీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 10
- ఉద్యోగాలు: రీసెర్చ్ అసోసియేట్లు 2, జూనియర్ రీసెర్చ్ ఫెలోలు 8
- విభాగాలు: ఫిజిక్స్- మెటీరియల్ సైన్స్, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతోపాటు నెట్ / గేట్ అర్హత ఉండాలి.
- ఎంపిక: ఎంట్రెన్స్ టెస్ట్ లేదా ఇంటర్వ్యూ ద్వారా
- ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
- ఈ మెయిల్: director@dl.drdo.in
- వెబ్‌సైట్: www.drdo.gov.in

విబిన్న

మంచిమాట

ఎదుటి వారిని అర్థం చేసుకోవాలంటే నీకు క్షమించే గుణం ఉండాలి.

తెలుసా?

బనానా మ్యూజియం!

మీరు రకరకాల మ్యూజియాల గురించి పుస్తకాల్లో చదివే ఉంటారు. కొన్నింటిని చూసే ఉంటారు. కానీ అరటిపండు మ్యూజియం గురించి ఎప్పుడైనా విన్నారా? కాలిఫోర్నియాలోని 'బనానా మ్యూజియం' విశేషాలివి.

- ఈ మ్యూజియానికి 'ఇంటర్నేషనల్ బనానా మ్యూజియం' అని పేరు. ఇందులో ప్రత్యేకత ఏంటని అంటారా? ఇందులో ఉండే వస్తువులన్నీ అరటి పండు ఆకృతిలోనే ఉంటాయి.
- ఒకటి కాదు, రెండు కాదు ఇక్కడ ఇరవై వేల వస్తువులు అరటి పండు ఆకారంలోనే కనిపిస్తాయి. అందుకే ఇది 'బనానా మ్యూజియం'గా గుర్తింపు పొందింది.
- ఇందులో ఉన్న వస్తువులు చూసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు 1999లోనే గిన్నిస్ బుక్‌లో చోటు కల్పించారు.
- గడియారాలు, కుర్చీలు, టెలిఫోన్... ఇలా ప్రతీది అరటి పండు ఆకృతులో కనువిందు చేస్తాయి.
- ఇక్కడికొచ్చే పర్యాటకులకు కూడా అరటితో చేసిన వంటలే అందిస్తారు. మొత్తంగా ఇక్కడ అడుగుపెడితే ఒక కొత్త ప్రదేశంలో అడుగుపెట్టిన భావన కలుగుతుంది.

ఏ నీడ దేనిది?

పట్టికలో పదాలు గుర్తించండి

సరైన నీడ ఏది?

బొమ్మ గీయండి!



డైలీ సుడోకు - 472

				6		9		
			7	8			1	
9							7	6
7	3		4					
6	2						8	3
				3			4	1
3	1							8
	9			1	2			
		8		9				

సుడోకు - 471 సమాధానం

8	6	5	3	2	9	7	4	1
1	9	4	8	7	5	6	2	3
3	2	7	6	4	1	5	9	8
7	3	1	5	9	2	4	8	6
2	4	6	1	8	3	9	7	5
9	5	8	4	6	7	1	3	2
6	7	3	2	1	4	8	5	9
4	8	2	9	5	6	3	1	7
5	1	9	7	3	8	2	6	4

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సాక్షి భవిత
స్వర్ధయా వర్ధతే విద్య
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
బుధవారం
2-9-2020

కొవిడ్ రెజ్యూమ్

ఆర్థిక వ్యవస్థ నుంచి ఆరోగ్య రంగం వరకూ.. ప్రతి ఒక్కటీ కరోనా దెబ్బకు కుదేలవుతూనే ఉంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. ఉత్పత్తి నిలిచిపోయింది. ఆదాయ మార్గాలు లేకపోవడంతో అన్ని రంగాలు తమ ఖర్చులను తగ్గించుకునే పనిలో పడ్డాయి. కొత్త నియామకాల నిలిచిపోయాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రస్తుతమున్న కెరీర్‌లో నిలదొక్కుకునేందుకు ఏం చేయాలి.. కొత్తగా ఉద్యోగ ప్రయత్నాలు ప్రారంభించే అభ్యర్థులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. కొవిడ్ కాలంలో రెజ్యూమ్ ఎలా ఉండాలి.. తదితర విషయాల గురించి తెలుసుకుందాం...

కొత్తగా ఆలోచించండి

కొన్నిసార్లు చీకటి..కొత్త వెలుగులకు ద్వారాలు తెరుస్తుంది. ప్రస్తుత కొవిడ్-19 క్లిష్ట సమయం కూడా అలాంటిదే. మీరు ఉద్యోగంలో ఉంటే.. కెరీర్‌ను మరింత పటిష్ట పరచుకునేందుకు అవసరమైన నైపుణ్యాలపై దృష్టిపెట్టండి. ఒకవేళ ఉద్యోగం కోల్పోతే.. ఈ సమయాన్ని ఇంకా బాగా సద్వినియోగం చేసుకోవచ్చు. ఇప్పటివరకు చేసిన ఉద్యోగం సంతృప్తి ఇచ్చిందా? సదరు జాబ్‌లో ఇంతకాలం సంతోషంగా కొనసాగారా అనేది ఆలోచించాలి. సంతృప్తి, సంతోషంలేని చోట ఏ వృత్తిలోనూ రాణించడం కష్టమే! కాబట్టి ఈ సమయంలో మీకు ఇష్టమైన రంగంలోకి వెళ్లడానికి అనువైన మార్గాలను అన్వేషించొచ్చు. ఒకవేళ ఇప్పుడే గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి కొత్తగా కెరీర్ ప్రారంభించాలనుకునే వారైతే.. మీకు ఇష్టమున్న రంగాలు ఏవో గుర్తించి.. వాటి వైపు దృష్టిసారించడం మంచిది.

సరైన కెరీర్ ఎంపిక

గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన తర్వాత సరైన మార్గాన్ని నిర్ణయించుకోవడం అంత తేలికకాదు. ఉద్యోగం చేయాలా.. లేదా ఉన్నత చదువా.. ఎలాంటి కెరీర్‌ను ఎంచుకోవాలి.. అనే ప్రశ్న ఎదురవుతుంది. ఇలాంటి సమయంలో మన ఆర్థిక పరిస్థితి, ఆసక్తి, అభిరుచులకు ప్రాధాన్యం ఇస్తే సరైన నిర్ణయం తీసుకోవడం తేలికవుతుంది.

రెజ్యూమ్ కీలకం

ఉద్యోగ ప్రయత్నంలో రెజ్యూమ్ చాలా కీలక పాత్ర పోషిస్తుంది. మన వ్యక్తిగత వివరాలు, చదువు, అనుభవానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలిపేదే రెజ్యూమ్ లేదా కరిక్యులం విటే(సీవీ). ఇది ఎంత పటిష్టంగా ఉంటే ఉద్యోగం సంపాదించడం అంతా సులభం అవుతుంది. కరోనా తీవ్రత దృష్ట్యా కంపెనీలు నియామకాల పరంగా ఆన్‌లైన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. ఆన్‌లైన్‌లో రెజ్యూమ్ తీసుకోవడం, ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు నిర్వహించడం.. ఇలా ఎంపిక ప్రక్రియ అంతా ఆన్‌లైన్ విధానంలోనే జరుగుతోంది. ఇలాంటి సమయంలో భారీ సంఖ్యలో వచ్చే రెజ్యూమ్‌లను నిశితంగా పరిశీలించేంత సమయం హెచ్‌ఆర్ బృందానికి ఉండదు. కాబట్టి చూసిన వెంటనే మెప్పించేలా రెజ్యూమ్ సిద్ధం చేసుకోవాలి.

సానుకూల వైఖరి

కరోనా వైరస్ నేపథ్యంలో ఆఫీసుకు వెళ్లి పనిచేసే పరిస్థితులు లేవు. దాంతో చాలా కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోం ఆప్షన్ ఇస్తున్నాయి. మీ రెజ్యూమ్‌లో ఆ విషయం హైలెట్ చేయడం మేలు. అలాగే ఫుల్ టైమ్ జాబ్ అనే కాకుండా.. పార్ట్‌టైమ్‌గా చేసేందుకు కూడా సిద్ధమే అనే అంగీకారం తెలపాలి. ఎందుకంటే.. ఇటీవల సంస్థలు అవసరానికి తగ్గట్టు తాత్కాలికంగా ఉద్యోగులను నియమించుకునేందుకు ఆసక్తి చూపుతున్నాయి.

వీడియో రెజ్యూమ్

కరోనా సంక్షోభానికి ముందు నుంచే వీడియో రెజ్యూమ్ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది ప్రస్తుతం పరిస్థితుల్లో మరింతగా ప్రాచుర్యంలోకి వస్తోంది. అభ్యర్థి తన నైపుణ్యాలను తెలియజేయడానికి వీడియో రెజ్యూమ్ చాలా ఉపయుక్తంగా ఉంటుంది. అంతేకాకుండా బాడీ లాంగ్వేజ్, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను ప్రదర్శించడానికి వీడియో రెజ్యూమ్ చక్కగా దోహదపడుతుంది.

నిరుత్సాహపడకండి

ప్రస్తుతం కరోనా కారణంగా అరకొర నియామకాలు జరుగుతున్న సమయంలో.. ఉద్యోగ ప్రయత్నంలో ఎంతో సహనంతో వ్యవహరించాలి. వైఫల్యాలు ఎదురైనా నిరుత్సాహపడకూడదు. ధృడ సంకల్పంతో ప్రయత్నాలు కొనసాగించాలి.



కొవిడ్-19 కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న రంగాల్లో బిజినెస్ ప్రాసెస్ ఔట్‌సోర్సింగ్(బీపీవో) ఒకటి. అయితే అనేక రంగాలు తేరుకునేందుకు ఇప్పటికీ ఆపసోపాలు పడుతుండగా.. బీపీవో సెక్టార్ మాత్రం పడిలేచిన కెరటంలా దూసుకెళ్తోంది. పెద్ద సంఖ్యలో కొలువులను అందిస్తూ యువతకు ఆశాకిరణంగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో.. బీపీవో కొలువులు, అవసరమైన స్కిల్స్, కెరీర్ అవకాశాలపై ప్రత్యేక కథనం...

బీపీవో.. కొలువుల భరోసా...!

భారతీయులదే బీపీవో!

బీపీవో సేవలకు భారత్ ఎప్పటినుంచో గమ్యస్థానంగా ఉంది. ఐటీ, మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్, లీగల్, పబ్లికేషన్ రంగాల్లో అగ్రగామి సంస్థలు.. భారత ఔట్‌సోర్సింగ్ సేవలను వినియోగించుకుంటున్నాయి. దాంతో ఏటా దేశీయంగా లక్షలాది కొలువులు అందుబాటులోకి వచ్చేవి. కానీ, ప్రపంచం కొవిడ్-19 కోరల్లో చిక్కుకోవడంతో అన్ని రంగాలతో పాటు బీపీవో రంగం కుదేలైంది. వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో కొన్ని రకాల సేవలు కొనసాగినప్పటికీ.. సమాచార భద్రత, టెక్నాలజీ ప్రతికూలతల కారణంగా అధిక శాతం కార్యకలాపాలు స్తంభించాయి. దాంతో బీపీవో సెక్టార్‌లో కొలువుల కోత కొనసాగింది. తిరిగి ఆర్థిక కార్యకలాపాలను ప్రారంభించడం, అన్‌లాక్-3లో భాగంగా మరిన్ని సడలింపులు ఇవ్వడంతో బీపీవో రంగం తిరిగి గాడిలో పడింది. రిక్రూట్‌మెంట్స్ సైతం క్రమంగా ఊపందుకుంటున్నాయి.

పుంజుకున్న వృద్ధి

బీపీవో రంగ వృద్ధి జూన్ నుంచి తిరిగి క్రమేణా పుంజుకుంటోంది. ఓ తాజా సర్వే ప్రకారం-బీపీవో రంగం జూన్‌తో పోల్చితే జూలైలో పదిహేను శాతం మేర అధిక వృద్ధి నమోదు చేసినట్లు తేలింది. నగరాల పరంగా చూస్తే వడోదర(30శాతం), హైదరాబాద్/సికింద్రాబాద్ (16 శాతం) వృద్ధితో ముందు వరుసలో నిలిచాయి. అలాగే పుణే, బెంగళూరులు సైతం బీపీవో నియామకాల పరంగా ముందున్నాయి. బెంగళూరుకు చెందిన టెలిపెర్ఫార్మెన్స్ అనే బీపీవో కంపెనీ గత మూడు నెలల్లో ఏకంగా 12,000 మందికి ఉద్యోగాలు అందించడం విశేషం.

కొలువులు అనేకం

బీపీవో సెక్టార్‌లో భిన్న ప్రొఫైల్స్‌తో కొలువులు లభిస్తాయి. బీపీవో కంపెనీలు దేశవిదేశాల్లోని సంస్థలకు ఔట్‌సోర్సింగ్ సేవలను అందిస్తుంటాయి. దీనికోసం ఆయా కంపెనీలు సొంత పేరోల్స్‌పై ఉద్యోగులను నియమించుకొని.. వారితో కస్టమర్ కంపెనీ కోసం పనిచేయిస్తుంటాయి. ఈ దిశగా యువతకు డేటా ఎంట్రీ, మెడికల్ ట్రాన్స్‌క్రిప్షన్, కంటెంట్ రైటింగ్, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్, హెచ్‌ఆర్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి విభాగాల్లో కొలువులు అందిస్తాయి.

కనీస నైపుణ్యాలతోనే

బీపీవో రంగంలో ఉద్యోగం కోసం ఆయా నైపుణ్యాల్లో ఎక్స్‌పర్ట్ అవ్వాల్సిన పనిలేదు. చదువు పూర్తవ్వగానే ఓ మోస్తరు నైపుణ్యాలతోనూ బీపీవో కొలువును సాధించొచ్చు. కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న వారికి కస్టమర్ సర్వీస్ సపోర్ట్ విభాగంలో.. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై పట్టున్న వారికి టెక్నికల్ సపోర్ట్ విభాగంలో.. ఉద్యోగాలు లభిస్తాయి. రాత్రి వేళల్లో(నైట్ షిఫ్ట్) పనిచేయాల్సి రావడం.. అలాగే వేగంగా పనిచేయాల్సిన అవసరం ఉండటం బీపీవో రంగ ప్రతికూలతలుగా పేర్కొనవచ్చు.

ప్రారంభంలో రూ.20వేల వరకు

బీపీవో రంగంలో మానవవనరులకు డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది. యూకే, యూఎస్ కంపెనీలు ఔట్‌సోర్సింగ్ సేవల కోసం భారత్‌ను ఎంచుకుంటున్నాయి. డేటాఎంట్రీ ఆపరేటర్, షిప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, వెబ్ డిజైనర్, గ్రాఫిక్ డిజైనర్ కొలువులకు సంబంధించి ఆయా కంపెనీలు మల్టిమీడియాలో డిప్లొమా లేదా సర్టిఫికెట్ కోర్సులను అర్హతగా పేర్కొంటున్నాయి. కొత్తగా బీపీవో రంగంలో ప్రవేశించాలనుకొనే అభ్యర్థులు.. కస్టమర్ సర్వీస్, టెక్నికల్ సపోర్ట్, ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్ కొలువులకు ప్రయత్నించడం లాభిస్తుంది. అనుభవజ్ఞులు ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, కంటెంట్ మేనేజ్‌మెంట్, రీసెర్చ్ అండ్ అనలిటిక్స్, లీగల్ సర్వీసెస్, ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ, డేటా అనలిటిక్స్ విభాగాల్లోని ఉద్యోగాల కోసం ప్రయత్నించాలి. బీపీవోలో ప్రారంభ వేతన శ్రేణి రూ.7,000-రూ.20,000గా ఉంటుంది.

సానుకూలతలు

- పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు లభిస్తుండటం.
- ప్రెషర్స్‌కు సైతం విస్తృత అవకాశాలు.
- ఆసియా దేశాల్లో బీపీవో రంగ వృద్ధి సానుకూలంగా ఉండటం.
- సంప్రదాయ విద్యార్హతల కంటే నైపుణ్యాలకు పెద్ద పీట దక్కడం.

ప్రతికూలతలు

- పని ఒత్తిడి అధికంగా ఉంటుంది.
- పని వేళలు సౌకర్యవంతంగా ఉండవు.
- షిఫ్టుల కారణంగా నిద్ర సమయాలు తరచూ మారిపోతాయి. ఫలితంగా ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు.
- అధిక పని ఉంటుంది. తక్కువ వేతనం లభిస్తుంది.

బీపీవో జాబ్స్.. ముఖ్యాంశాలు

- బీపీవో రంగంలో రోజులో ఏ సమయంలోనైనా (పగలు లేదా రాత్రి) బాధ్యతలు నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉండాలి. అదనపు పని గంటలు పని చేసేందుకు అభ్యంతరం ఉండరాదు.
- ప్రారంభంలో కొన్నేళ్ల పాటు బృంద కార్యకలాపాలు, టీమ్ లీడ్‌పై దృష్టిపెట్టాలి. అనంతరం ఆపరేషన్స్ మేనేజర్ ప్రొఫైల్ అందుకునేందుకు ప్రయత్నించాలి.
- తొలుత రూ.9,000-రూ.12,000 ప్రారంభ వేతనంతో కూడిన జాబ్ ఆఫర్‌ను కూడా ఓకే చేయొచ్చు.
- మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న వారు అదనపు వేతనం కోసం డిమాండ్ చేయాలి.

ఐఏఆర్‌ఐ, న్యూఢిల్లీలో వివిధ ఖాళీలు

న్యూఢిల్లీలోని ఐకార్-ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఐఏఆర్‌ఐ)కి చెందిన ఎంటమాలజీ విభాగం.. ఒప్పంద ప్రాతిపదికన వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 04
- **ఖాళీల వివరాలు:** ప్రాజెక్టు అసిస్టెంట్, సీనియర్ రీసెర్చ్ ఫెలో, జేఆర్ఎఫ్/ఎస్ఆర్ఎఫ్.
- **అర్హత:** పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్, సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, యూజీసీ నెట్/సీఎస్ఐఆర్ నెట్/ఐకార్ నెట్ అర్హత ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరితేది:** 04.09.2020
- **వెబ్‌సైట్:** **https://www.iari.res.in**

ఎన్ఎఫ్ఎల్‌లో 40 ఉద్యోగాలు

భారత ప్రభుత్వ రంగ సంస్థ, మినీ రత్న కంపెనీ అయిన నోయిడా(ఉత్తరప్రదేశ్)లోని నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్ఎఫ్ఎల్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 40
- **పోస్టుల వివరాలు:** ఇంజనీర్, మేనేజర్
- **విభాగాలు:** ప్రొడక్షన్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సివిల్, ఫైర్ అండ్ సేఫ్టీ.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/బీఎస్సీ ఇంజనీరింగ్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్టు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 25.09.2020
- **వెబ్‌సైట్:** **www.nationalfertilizers.com**

బ్యాంక్స్ ప్రత్యేకం

- స్టడీ మెటీరియల్, బిట్ బ్యాంక్, ఆన్‌లైన్ టెస్టులు మోడల్ పేపర్స్, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స్ గైడెన్స్ మొదలైనవి.

విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

ఎయిమ్స్, పాట్నాలో వివిధ ఖాళీలు

పాట్నాలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 03
- **పోస్టుల వివరాలు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో, డేటా ఎంట్రీ ఆపరేటర్, యోగా ఇన్‌స్ట్రక్టర్.
- **అర్హత:** పోస్టును అనుసరించి ఇంటర్మీడియెట్, డిప్లొమా(యోగా), బ్యాచిలర్స్ డిగ్రీ, సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్,ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 08.09.2020
- **వెబ్‌సైట్:** **http://www.aiimspatna.org**

ఎన్ఐపీజీఆర్‌లో ఎస్ఆర్ఎఫ్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్(ఎన్ఐపీజీఆర్).. ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ఖాళీల వివరాలు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో(ఎస్ఆర్ఎఫ్)
- **మొత్తం ఖాళీల సంఖ్య:** 02
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ ఉత్తీర్ణత, నెట్ అర్హత, పరిశోధన అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** **jyothi.nipgr@gmail.com**
- **దరఖాస్తులకు చివరి తేది:** 08.09.2020
- **వెబ్‌సైట్:** **http://www.nipgr.ac.in/home/home.php**

సీఐఏబీ, మొహాలీలో జేఆర్ఎఫ్

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ, బయోటెక్నాలజీ విభాగానికి చెందిన సెంటర్ ఆఫ్ ఇన్నోవేటివ్ అండ్ అప్లయిడ్ బయోప్రాసెసింగ్ (సీఐఏబీ).. ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 15
- **ఖాళీల వివరాలు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో(జేఆర్ఎఫ్)-13,రీసెర్చ్ అసోసియేట్-02.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ,పీహెచ్‌డీ ఉత్తీర్ణత, నెట్/గేట్/తత్సమాన అర్హత ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** **ciabrecruitment532020@gmail.com**
- **దరఖాస్తులకు చివరి తేది:** 15.09.2020
- **వెబ్‌సైట్:** **http://www.ciab.res.in**

బెల్‌లో ట్రైనీ ఇంజనీర్‌లు

భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బెల్), పుణె యూనిట్.. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 18
- **పోస్టుల వివరాలు:** ట్రైనీ ఇంజనీర్/ఆఫీసర్-11, ప్రాజెక్ట్ ఇంజనీర్/ఆఫీసర్-07.
- **విభాగాలు:** ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్, ఫైనాన్స్, హెచ్‌ఆర్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో బీఈ /బీటెక్ /బీఎస్సీ(ఇంజనీరింగ్), ఎంబీఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** అకడమిక్ మార్కులు, గత అనుభవం, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** **contengr1@bel.co.in**
- **దరఖాస్తులకు చివరి తేది:** 15.09.2020
- **వెబ్‌సైట్:** **http://www.bel-india.in**

పీఐబీలో సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ పోస్టులు

భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన నోయిడాలోని బ్రాడ్ కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బీఈసీఐఎల్).. ఒప్పంద ప్రాతిపదికన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) ప్రాంతీయ కార్యాలయాల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ (ఎస్ఎంఈ)
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 16
- **అర్హత:** మాస్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్, ఇంటర్నెట్ అవగాహన, స్థానిక భాషలో టైపింగ్, సంబంధిత అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 14.09.2020
- **వెబ్‌సైట్:** **https://www.becil.com**

ఎన్‌బీపీజీఆర్‌లో యంగ్ ప్రొఫెషనల్ పోస్టులు

ఉమయం(మేఘాలయ)లోని ఐకార్- నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనిటిక్ రిసోర్సెస్(ఎన్‌బీపీజీఆర్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 03
- **పోస్టుల వివరాలు:** యంగ్ ప్రొఫెషనల్
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ, ఎమ్మెస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 11.02.2020 నాటికి 18-35 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** **NBPGR.Shillong@icar.gov.in**
- **దరఖాస్తుకు చివరి తేది:** 15.09.2020
- **వెబ్‌సైట్:** **http://www.nbpgr.ernet.in**

ఐఐఎఫ్‌టీలో ప్రొఫెసర్ పోస్టులు

భారత ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ).. ఒప్పంద ప్రాతిపదికన టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 16
- **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్.
- **విభాగాలు:** ఎకనామిక్స్, ఫైనాన్స్, ట్రేడ్ ఆపరేషన్స్, క్వాంటిటేటివ్ టెక్నిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మార్కెటింగ్.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ ఉత్తీర్ణత, టీచింగ్/ ఇండస్ట్రియల్/ పోస్ట్ డాక్టోరల్ అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 09.09.2020
- **వెబ్‌సైట్:** **http://tedu.iift.ac.in**

ప్రసార భారతి, న్యూఢిల్లీలో పోస్టులు

న్యూఢిల్లీలోని ప్రసార భారతికి చెందిన దూరదర్శన్ న్యూస్.. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **పోస్టుల వివరాలు:** చీఫ్ రిసెర్చర్-01, సీనియర్ రీసెర్చర్-01, జూనియర్ రీసెర్చర్-05.
- **అర్హత:** గ్రాడ్యుయేషన్/తత్సమాన ఉత్తీర్ణత, అనుభవం, హిందీ, ఇంగ్లిష్‌పై పట్టు ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 11.09.2020
- **వెబ్‌సైట్:** **http://www.prasarbharati.gov.in**

ఐఎస్ఐ, కోల్‌కతాలో ప్రాజెక్ట్ లింక్డ్ పర్సనల్ పోస్టులు

కోల్‌కతాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్(ఐఎస్ఐ)..ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ లింక్డ్ పర్సనల్
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** **rebose@isical.ac.inwith, plp.coec@gmail.com**
- **దరఖాస్తులకు చివరి తేది:** 08.09.2020
- **వెబ్‌సైట్:** **https://www.isical.ac.in**

ఆంధ్రజ్యోతి
దిక్సూచి
హైదరాబాద్ ● బుధవారం 2 సెప్టెంబరు 2020
8
diksuchi@andhrajyothy.com

జెఇఇ మెయిన్ మోడరేట్

బీఆర్క్, బీప్లానింగ్

జెఇఇ మెయిన్ మంగళవారం ఆరంభమైంది. మొదటి రోజు రెండు సెషన్లను ముందుగా నిర్దేశించిన విధంగా బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్, బ్యాచిలర్ ఆఫ్ ప్లానింగ్‌లో ప్రవేశాల కోసం జరిపారు. ఎప్పటి మాదిరిగానే సులువుగానే ఉందని మెజారిటీ విద్యార్థులు చెబుతున్నారు. సామాజిక దూరం పాటింపు మొదలుకుని మాస్క్, శానిటైజర్ల వరకు ప్రతి విషయంలోనూ నిర్వాహకులు అత్యంత జాగ్రత్తలు తీసుకున్నారని సమాచారం. ఇంజనీరింగ్‌తో పోల్చుకున్నప్పుడు ఆర్కిటెక్చర్, ప్లానింగ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన టెస్ట్ తీరు భిన్నంగా ఉంటుంది.

జెఇఇ మెయిన్ మొదటిరోజు పరీక్ష మోడరేట్‌గా ఉంది. బీఆర్క్ మొదటి పేపర్ మేథ్స్‌లో 25 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో 20 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు 5 న్యూమరికల్ బేస్డ్ ప్రశ్నలు ఉంటాయి. కరెక్ట్ సమాధానానికి 4 మార్కులు, తప్పగా గుర్తిస్తే 1 మార్క్ కట్ చేస్తారు. రెండో పేపర్ ఆప్టిట్యూడ్. ఇందులో 50 ప్రశ్నలు ఉంటాయి. అన్నీ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలే. మార్కుల కేటాయింపు మొదటి పేపర్ మాదిరిగానే ఉంటుంది. మూడోది డ్రాయింగ్ విభాగం. ఇందులో రెండు ప్రశ్నలకు కలిపి 50 మార్కులు. ఈ ఏడాది జనవరిలో జరిగిన మొదటి విడత ఎగ్జామ్‌తో పోల్చుకుంటే ఇప్పటి పేపర్ సులువుగానే ఉందని విద్యార్థులు చెబుతున్నారు. మేథ్స్ మోడరేట్ నుంచి సులువుగా ఉంది. న్యూమరికల్ బేస్డ్ ప్రశ్నలు మాత్రం నిడివి ఎక్కువే కాకుండా కాలిక్యులేషన్స్‌తో కూడి ఉన్నాయని అన్నారు. కాలిక్యులస్, కోఆర్డినేటెడ్ జామెట్రీలో దాదాపుగా చాప్టర్లన్నీ కవర్ అయ్యాయని చెప్పారు. రెండో సెషన్ మేథ్స్ విభాగం కొద్దిగా కష్టంగా ఉందని అంటున్నారు. ఇంటిగ్రేషన్, ఏరియా-బౌండెడ్, డిఫరెన్సియేషన్ టాపిక్స్ నుంచి ప్రశ్నలు అడిగారు. కొన్ని పజిల్స్ కూడా ఇచ్చారు. ఆప్టిట్యూడ్, డ్రాయింగ్ పేపర్లు సులువుగానే ఉన్నాయి. డ్రాయింగ్‌లో హైవే సీన్ లేదా ఇష్టమైన టీచర్ పోర్ట్రయిట్‌లో ఒకటి వేయండన్నారు. మరొకటి రెక్టాంగిల్స్ ఉపయోగించి ఈస్థటిక్ కంపోజిషన్‌తో బొమ్మ గీయమన్నారు.

బీ ప్లానింగ్‌కు సంబంధించి మొదటి రెండు పేపర్లు ఆర్కిటెక్చర్‌కు మాదిరిగానే ఉంటాయి. మూడోది ప్లానింగ్ పార్ట్‌లో 25 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. మేథ్స్ ఇక్కడ కూడా సులువు నుంచి మోడరేట్ స్థాయిలో ఉంది. ఆప్టిట్యూడ్, ప్లానింగ్ సులువుగా ఉన్నాయి. మొత్తమ్మీద జనవరి విడతతో పోల్చుకుంటే ఈసారి పరీక్ష సులువుగానే ఉందని విద్యార్థులు అంటున్నారు.

ఢిల్లీలో బయోమెట్రిక్‌కు బదులు నలుగురు ఇన్విజిలేటర్ల బృందం ఆరంజ్ టాబ్ సహాయంతో దూరం నుంచే విద్యార్థి ఫొటో తీసుకున్నారు. హాల్ టికెట్‌ను స్కాన్ చేశారు.

- ఫిట్జీ బృందం

మరికొన్ని జిల్లాల్లో

గ్రామ వలంటీరు పోస్టులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లాలో గ్రామ, వార్డు వాలంటీర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే తూర్పు గోదావరి, చిత్తూరు జిల్లాల్లో మరికొన్ని ఖాళీలను ప్రకటించారు. ఆయా పంచాయతీల్లో పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన స్థానిక అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. సెలెక్షన్ కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. వెబ్‌సైట్: gswsvolunteer.apcfss.in/

అర్హతల వివరాలు

- తెలుగులో అనర్గళంగా మాట్లాడడంతోపాటు చదవడం, రాయడం తెలిసి ఉండాలి. జనవరి 1 నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసున్న యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామాభివృద్ధిపై ఆసక్తితోపాటు అక్కడి ప్రజలతో సత్సంబంధాలు ఉండడం అవసరం. ప్రజలకోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ రైతు భరోసా, పేదలందరికీ ఇళ్లు వంటి నవరత్న పథకాల గురించి అవగాహన ఉండాలి. వీటి గురించి ప్రజలకు వివరించే నేర్పు ఉండాలి. కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌లో ప్రావీణ్యం అవసరం

ఇంటర్వ్యూ వివరాలు

- ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహనకు 25 మార్కులు; ప్రభుత్వ సంక్షేమ విభాగాలు, ఇతర సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న అనుభవానికి 25 మార్కులు; నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్‌కు 25 మార్కులు; సాఫ్ట్ స్కిల్స్‌కు 25 మార్కులు కేటాయించారు.

ప్రకాశం

- మొత్తం 225 ఖాళీలను ప్రకటించారు. ఈ ఖాళీలు పెరిగే అవకాశం ఉంది. అద్దంకి, చీమకుర్తి, చీరాల, కొత్తపట్నం, మద్దిపాడు, వేటపాలెం, దర్శి, దొనకొండ, గుడ్లూరు, కనిగిరి, కురిచేడు, మర్రిపూడి, పామూరు, పొన్నలూరు, దోర్నాల, గిద్దలూరు, పెద్దారవీడు, రాచెర్ల, ఒంగోలు తదితర మండల పంచాయతీల్లో ఖాళీలు ఉన్నాయి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6**

తూర్పు గోదావరి

- ఈ జిల్లాలో మరో 84 ఖాళీలు ప్రకటించారు. అమలాపురం, అనపర్తి, అంబాజీపేట, బిక్కవోలు, ముమ్మిడివరం, కోరుకొండ, తుని, ఐనవల్లి, మండపేట, కిర్లంపూడి, రాజోలు, గోకవరం, కడియం తదితర మండల పంచాయతీలు, మునిసిపాలిటీల్లో ఖాళీలు ఉన్నాయి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6**

చిత్తూరు

- ఈ జిల్లాలో అదనంగా 29 ఖాళీలు ప్రకటించారు. బంగారుపాలెం, చంద్రగిరి, గుర్రంకొండ, కలికిరి, మదనపల్లి, నగిరి, పీలేరు, పుంగనూరు, రేణిగుంట, ఏర్పేడు తదితర మండలాల్లో ఖాళీలు ఉన్నాయి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4**

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

గురువారం
3-9-2020

నేవీ జాబ్స్

**నావికా దళం.. ఇండియన్ నేవీ..
త్రివిధ దళాల్లో మరో కీలకమైన విభాగం!
సముద్ర జలాల్లో విధులు.. జలాంతర్గాముల
నుంచి.. శత్రు దేశాల నౌకలపై దాడులు.. దేశ రక్షణకు..
భద్రతకు.. మొక్కవోని ధైర్యంతో..యుద్ధ నౌకల్లో విధులు..
ఇండియన్ నేవీకున్న ప్రాధాన్యాన్ని తెలిపే అంశాలివి!
దేశ భద్రతలో ఇంతటి ప్రాధాన్యం సంతరించుకున్న..
ఇండియన్ నేవీలో.. అనేక కొలువులు అందుబాటులో ఉన్నాయి.
ఇంటర్మీడియెట్ మొదలు బీటెక్ వరకు.. పలు
అర్హతలతో నావికా దళంలో అడుగు పెట్టే అవకాశం
ఉంది. ఈ నేపథ్యంలో... ఇండియన్ నేవీలో
ఉద్యోగాలు, నియామక విధానాలు, కెరీర్
అవకాశాల గురించి
తెలుసుకుందాం...**

బ్యాచిలర్ డిగ్రీ.. డైరెక్ట్ ఎంట్రీ స్కీమ్

ఆయా కోర్సుల్లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసుకున్న వారిని డైరెక్ట్ ఎంట్రీ స్కీమ్ ద్వారా నియామకాలు చేపట్టే విధానం కూడా అమలవుతోంది. అవి..

- **జడ్జ్ అడ్వకేట్/జ్యుడీషియల్ ఆఫీసర్:** న్యాయశాస్త్రంలో డిగ్రీ ఉత్తీర్ణత. అడ్వకేట్స్ యాక్ట్-1961కింద న్యాయవాదిగా నమోదై ఉండాలి. ఎజిమలలోని ఇండియన్ నేవల్ అకాడమీలో నేవల్ ఓరియెంటేషన్ కోర్సు ఉంటుంది. అనంతరం వివిధ నేవల్ శిక్షణా కేంద్రాలు,యూనిట్లు, షిప్‌లలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నేవీలో సబ్ లెఫ్టినెంట్ హోదా లభిస్తుంది.
- **ఫిజికల్ ట్రైనింగ్ ఆఫీసర్:** అథ్లెటిక్స్/క్రాస్-కంట్రీ/ట్రైథ్లాన్/బ్యాడ్మింటన్/ టెన్నిస్/ స్క్వాష్/ ఫుట్‌బాల్/హ్యాండ్‌బాల్/హాకీ/బాస్కెట్‌బాల్/వాలీబాల్/క్రికెట్/స్విమ్మింగ్/డైవింగ్/వాటర్ పోలో/కబడ్డీ/బాక్సింగ్ విభాగాల్లో జాతీయ స్థాయి సీనియర్ లెవల్ చాంపియన్‌షిప్స్ లేదా గేమ్స్‌లో పాల్గొని ఉండాలి. వీరికి కూడా ఇండియన్ నేవల్ అకాడమీలో నేవల్ ఓరియెంటేషన్ కోర్సు ఉంటుంది. అనంతరం వివిధ నేవల్ శిక్షణా కేంద్రాలు,యూనిట్లు, షిప్‌ల్లో శిక్షణ పూర్తి చేసుకున్నవారికి నేవీలో సబ్ లెఫ్టినెంట్ హోదా లభిస్తుంది.
- **ఇంజనీరింగ్ ఆఫీసర్ :** ఇంజనీర్ ఆఫీసర్(జనరల్ సర్వీస్), సబ్‌మెరైన్ టెక్నికల్ ఆఫీసర్, నావల్ ఆర్కిటెక్ట్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ ఆఫీసర్(జనరల్ సర్వీస్), ఎలక్ట్రికల్ ఆఫీసర్(సబ్‌మెరైన్). బీటెక్‌లో సంబంధిత స్పెషలైజేషన్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- **అబ్జర్వర్ ఆఫీసర్:** అబ్జర్వర్ ఆఫీసర్లు యుద్ధ సమయాల్లో సముద్ర వాయు మార్గాలను పర్యవేక్షిస్తూ..నేవీ సిబ్బందిని సమన్వయం చేస్తారు. దీంతోపాటు సోనిక్స్, రాడార్స్, కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్‌లను ఆపరేట్ చేస్తారు. బీఈ/బీటెక్. ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ చదివుండాలి.

నావికా దళం.. కొలువులు వరం!

ఎన్‌డీఏ, ఎన్‌ఏ పరీక్ష

ఇంటర్మీడియెట్‌లో ఎంపీసీ గ్రూప్‌తో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు నేవీలో పర్మనెంట్ కమిషన్డ్ ర్యాంకు హోదాలో అడుగు పెట్టేందుకు మార్గం.. ఎన్‌డీఏ(నేషనల్ డిఫెన్స్ అకాడమీ) ఎన్‌ఏ(నేవల్ అకాడమీ) ఎగ్జామినేషన్. ఈ పరీక్షను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిఏటా రెండుసార్లు నిర్వహిస్తుంది. రాత పరీక్షలో ప్రతిభ చూపి.. ఆ తర్వాత ఎస్ఎస్‌బీ ఎంపిక ప్రక్రియలోనూ నెగ్గి తుది జాబితాలో నిలిస్తే నేవీలో అడుగు పెట్టే అవకాశం ఉంటుంది. ఈ పరీక్ష దరఖాస్తు సమయంలోనే అభ్యర్థులు మూడు దళాల్లో ఎందులో చేరాలనుకుంటున్నారనే విషయాన్ని స్పష్టం చేయాల్సి ఉంటుంది. ఎన్‌డీఏ, ఎన్‌ఏ ఎంపిక ప్రక్రియలో విజయం సాధించిన వారికి నేషనల్ డిఫెన్స్ అకాడమీలో మూడేళ్ల వ్యవధిలో శిక్షణ ఇస్తారు. తొలి రెండున్న రేళ్లు అన్ని విభాగాల అభ్యర్థులకు ఒకే విధంగా శిక్షణ ఉంటుంది. చివరి ఆరు నెలలు అభ్యర్థులు ఎంపికైన విభాగం ఆధారంగా ఫిజికల్ ట్రెయినింగ్ ఉంటుంది. ఇలా మొత్తం మూడేళ్ల శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు వారు ఎంపిక చేసుకున్న కోర్సు ఆధారంగా జేఎన్‌యూ-ఢిల్లీ నుంచి బీఏ, బీఎస్‌సీ, బీఎస్‌సీ (కంప్యూటర్ సైన్స్) డిగ్రీలను అందిస్తారు. నేవల్ విభాగాన్ని ప్రాథమ్యంగా ఎంపిక చేసుకున్న వారికి బీటెక్ చదివేందుకు కూడా అవకాశం ఉంటుంది. వీరు ఈ విషయాన్ని ముందుగానే తెలియజేయాలి.

- ఎన్‌ఏ 10+2 క్యాడెట్ ఎంట్రీ స్కీమ్‌కు ఎంపికైన వారికి నేవల్ అకాడమీ (ఎజిమల)లో నాలుగేళ్లపాటు ప్రత్యేకంగా శిక్షణనిస్తారు. ఆ తర్వాత వీరికి అప్లైడ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, నేవల్ ఆర్కిటెక్చర్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ బ్రాంచ్‌లలో ఏదో ఒక బ్రాంచ్‌తో బీటెక్ సర్టిఫికెట్ అందిస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సబ్ లెఫ్టినెంట్ హోదాతో కొలువు కల్పిస్తారు. తర్వాత వారి పనితీరు, అనుభవం, సీనియారిటీ ఆధారంగా లెఫ్టినెంట్, లెఫ్టినెంట్ కమాండర్, కమాండర్, కెప్టెన్(సెలక్షన్), కెప్టెన్(టైమ్ స్కేల్), కమడోర్, రియర్ అడ్మిరల్, వైస్ అడ్మిరల్, అడ్మిరల్ స్థాయిలకు చేరుకోవచ్చు.

యూనివర్సిటీ ఎంట్రీ స్కీమ్

నేరుగా క్యాంపస్ నుంచే నేవీలో అడుగు పెట్టేందుకు మార్గం.. యూనివర్సిటీ ఎంట్రీ స్కీమ్. యూఈఎస్ ద్వారా పర్మనెంట్ కమిషన్, షార్ట్‌సర్వీస్ కమిషన్‌లలో నియామకాలు చేపడతారు. ఏడాదికి ఒక సారి నియామకాలు జరుగుతాయి. నేవీ అధికారుల బృందాలు.. దేశంలోని అత్యుత్తమ ఇన్‌స్టిట్యూట్‌లను సందర్శించి.. క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయి. వాటిలో ప్రతిభ చూపినవారికి నియామకాలు ఖరారు చేస్తారు. మెకానికల్, మెరైన్, ఏరోనాటికల్, ఏరోస్పేస్, ఆర్కిటెక్చర్, ఆటోమొబైల్, సివిల్, నావల్ ఆర్కిటెక్చర్ తదితర 18 బ్రాంచ్‌లలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులు అర్హులు. నాలుగో సెమిస్టర్ వరకు 60శాతం మార్కులు పొంది ఉండాలి.

10+2 క్యాడెట్ ఎంట్రీ స్కీమ్

10+2(బీటెక్) క్యాడెట్ ఎంట్రీ స్కీమ్ కింద ఎజిమల(కేరళ)లోని ఇండియన్ నేవల్ అకాడమీలో నాలుగేళ్ల బీటెక్ కోర్సులో ప్రవేశాలకు ఇండియన్ నేవీ అవకాశం కల్పిస్తుంది. కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు నేవీలో ఉద్యోగాలు ఖరారవుతాయి. ఇంటర్మీడియెట్‌లో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో ఉత్తీర్ణత సాధించాలి. ఈ మూడు సబ్జెక్టుల్లో సగటున 70 శాతం మార్కులు, ఇంగ్లిష్‌లో కనీసం 50 శాతం మార్కులు తప్పనిసరి. దీంతోపాటు జేఈఈ మెయిన్‌కు హాజరైన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. జేఈఈ మెయిన్‌లో పొందిన ర్యాంకు ఆధారంగా సర్వీస్ సెలక్షన్ బోర్డు(ఎస్ఎస్‌బీ) అభ్యర్థులను ఇంటర్వ్యూకు ఆహ్వానిస్తుంది. ఆ తర్వాత మెడికల్ టెస్టులు నిర్వహించి ఖాళీలు, మెరిట్ లిస్ట్ ఆధారంగా ప్రవేశాలు ఖరారు చేస్తారు. ఎంపికైన అభ్యర్థులు నేవల్ అకాడమీలో క్యాడెట్లుగా నాలుగేళ్ల బీటెక్ కోర్సులో ప్రవేశం పొందుతారు. కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జేఎన్‌యూ) బీటెక్ పట్టా ప్రదానం చేస్తుంది. అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లలో ఏదో బ్రాంచ్‌తో బీటెక్ సర్టిఫికెట్‌తో పాటు కొలువు సాంతం చేసుకోవచ్చు.

సీడీఎస్ ఎగ్జామినేషన్

యూపీఎస్సీ నిర్వహించే కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్(సీడీఎస్) ఎగ్జామినేషన్ ద్వారా ఇండియన్ నేవల్ అకాడమీలో ఎగ్జిక్యూటివ్- జనరల్ సర్వీస్ కోర్సుకు ఎంపికయ్యే అవకాశం ఉంది. బీటెక్ ఉత్తీర్ణులు, చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులు. రాత పరీక్షలో విజయం సాధించి, ఆ తర్వాత నిర్వహించే ఎస్ఎస్‌బీ సెలక్షన్ ప్రక్రియలోనూ ఎంపికైన అభ్యర్థులకు ఇండియన్ నేవల్ అకాడమీలో 40 వారాల పాటు శిక్షణ ఉంటుంది. ఆ తర్వాత ఆఫీసర్స్ సీ ట్రైనింగ్ పేరుతో మరో ఆరు నెలలు.. అనంతరం సబ్ లెఫ్టినెంట్‌గా ఇంకో ఆరు నెలలు నేవీ షిప్స్‌లో ఫీల్డ్ ట్రైనింగ్ ఇస్తారు. ఈ రెండూ ముగిశాక సబ్ లెఫ్టినెంట్(టెక్నికల్) శిక్షణ తీసుకోవాలి. ఇలా నాలుగు శిక్షణ కార్యక్రమాల తర్వాత ఆరు నుంచి తొమ్మిది నెలల వ్యవధిలో ఫైనల్ సర్టిఫికేషన్ కోర్సు నిర్వహించి పరీక్ష పెడతారు. అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి సబ్ లెఫ్టినెంట్ హోదాతో కొలువు ఖాయం చేస్తారు. ఇలా సబ్ లెఫ్టినెంట్ హోదాతో కొలువు ప్రారంభించిన అభ్యర్థులు.. అనుభవం ఆధారంగా లెఫ్టినెంట్, కెప్టెన్, మేజర్, లెఫ్టినెంట్ కల్నల్, కల్నల్, బ్రిగేడియర్, మేజర్ జనరల్, లెఫ్టినెంట్ జనరల్, జనరల్ స్థాయికి చేరుకోవచ్చు.

ఇండియన్ నేవీ ఎంట్రన్స్ టెస్ట్ ఆధారంగా

నేరుగా గ్రాడ్యుయేట్ ఎంట్రీ స్కీమ్‌లుగా బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణతతో నియామకాలు చేపట్టే పోస్టుల భర్తీకి ఇండియన్ నేవీ ఎంట్రన్స్ టెస్ట్‌ను నిర్వహిస్తుంది. ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఆ రాత పరీక్షలో విజయం సాధించిన వారికి ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ నిర్వహించి నియామకం ఖరారు చేస్తారు. ఈ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా భర్తీ చేసే పోస్టులు.... ● పైలట్ (ఎంఆర్); ● పైలట్ (ఎఎంఆర్), ● అబ్జర్వర్, ● ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్, ● జనరల్ సర్వీస్-ఎగ్జిక్యూటివ్ (జీఎస్/ఎక్స్), ● హైడ్రో విభాగం ● నేవల్ ఆర్కిటెక్ట్, ● ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ● లాజిస్టిక్స్, ● ఎడ్యుకేషన్, ● నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్.

- **పైలెట్:** బీఈ/బీటెక్, ఇంటర్‌లో ఫిజిక్స్, మ్యాథ్స్‌ను చదివి,డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి కమర్షియల్ పైలెట్ లైసెన్స్ కలిగున్న అభ్యర్థులు ఈ పోస్ట్‌కు అర్హులు. ఎంపికైన అభ్యర్థులకు ఎజిమలలోని నావల్ అకాడమీలో 22 వారాల నావల్ ఓరియెంటేషన్ కోర్సు ఉంటుంది. దీనికి కొనసాగింపుగా ఎయిర్‌ఫోర్స్ అకాడమీ/నావల్ ఎస్టాబ్లిష్‌మెంట్/ఇందిరా గాంధీ ఉడాన్ అకాడమీ(ఐజీఆర్‌యూఏ)లలో రెండు దశల్లో శిక్షణ ఉంటుంది. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నవారికి వింగ్‌లు కేటాయిస్తారు.
- **జనరల్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ :** బీఈ/బీటెక్ ఉత్తీర్ణత అర్హతగా జనరల్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నియామకాన్ని ఖరారు చేస్తారు. ఈ నియామకం ఖరారు చేసుకున్న వారికి నావల్ అకాడమీలో 44 వారాల నావల్ ఓరియెంటేషన్ కోర్సు ఉంటుంది. దీనికి కొనసాగింపుగా వివిధ నావల్ శిక్షణా కేంద్రాలు, షిప్‌ల్లో శిక్షణ ఇస్తారు.
- **హైడ్రోగ్రఫీ ఆఫీసర్:** దీనికి బీఈ/బీటెక్ ఉత్తీర్ణులు అర్హులు. వీరికి కూడా ఎజిమలలోని నావల్ అకాడమీలో 44 వారాల నావల్ ఓరియెంటేషన్ కోర్సు ఉంటుంది. దీనికి కొనసాగింపుగా వివిధ నావల్ శిక్షణా కేంద్రాలు, షిప్‌ల్లో శిక్షణ ఉంటుంది. కోర్సు పూర్తి చేసుకున్న వారిని గోవాలోని హైడ్రోగ్రఫీ స్కూల్‌లో ఇన్‌స్ట్రక్టర్లుగా నియమిస్తారు.
- **ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆఫీసర్:** 60శాతం మార్కులతో బీఈ/బీటెక్(కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ ఇంజనీరింగ్/ఐటీ) లేదా బీఎస్సీ(ఐటీ) లేదా ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) లేదా ఎంఎస్సీ(కంప్యూటర్స్) లేదా బీసీఏ/ఎంసీఏ ఉత్తీర్ణత. ఎంపిక ఖరారు చేసుకున్న వారికి ఎజిమలలోని ఇండియన్ నేవల్ అకాడమీలో నేవల్ ఓరియెంటేషన్ కోర్సు ఉంటుంది. దీనికి కొనసాగింపుగా వివిధ నేవల్ శిక్షణా కేంద్రాలు,యూనిట్లు, షిప్‌ల్లో శిక్షణ ఇస్తారు. వీటిని విజయవంతంగా పూర్తి చేసిన వారికి నేవీలో సబ్ లెఫ్టినెంట్ హోదా లభిస్తుంది.
- **లాజిస్టిక్ ఆఫీసర్:** బీఈ/బీటెక్/ఎంబీఏ/ఎంసీఏ/ఎంఎస్సీ(ఐటీ)లలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత లేదా బీఎస్సీ /బీకామ్/బీఎస్సీ(ఐటీ)తోపాటు ఫైనాన్స్/లాజిస్టిక్స్/సప్లయ్ చైన్‌మేనేజ్‌మెంట్/ మెటీరియల్ మేనేజ్‌మెంట్‌లలో పీజీ డిప్లొమా ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు ఎజిమలలోని ఇండియన్ నేవల్ అకాడమీలో నేవల్ ఓరియెంటేషన్ కోర్సు; అనంతరం వివిధ నేవల్ శిక్షణా కేంద్రాలు, యూనిట్లు, షిప్‌ల్లో శిక్షణ ఉంటుంది. దీన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి నేవీలో సబ్ లెఫ్టినెంట్ హోదా లభిస్తుంది.
- **నేవల్ ఆర్మమెంట్ ఇన్స్‌పెక్షన్ ఆఫీసర్:** మెకానికల్/సివిల్/ఏరోనాటికల్/మెటలర్జీ/నావల్ ఆర్కిటెక్చర్ స్పెషలైజేషన్లతో బీఈ/బీటెక్‌లలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన వారు ఈ పోస్ట్‌కు అర్హులు. ఎంపికైన వారికి 44 వారాల నావల్ ఓరియెంటేషన్ కోర్సు ఉంటుంది. దీనికి కొనసాగింపుగా వివిధ నావల్ శిక్షణా కేంద్రాలు, షిప్‌ల్లో శిక్షణ ఉంటుంది.
- **ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ఆఫీసర్:** బీఈ/బీటెక్ ఉత్తీర్ణత సాధించి ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ చదివిన అభ్యర్థులు ఈ పోస్ట్‌కు అర్హులు. ఎంపికైన వారికి ఎజిమలలోని ఇండియన్ నేవల్ అకడామీలో నేవల్ ఓరియెంటేషన్ కోర్సు ఉంటుంది. దీనికి కొనసాగింపుగా వివిధ నేవల్ శిక్షణా కేంద్రాలు,యూనిట్లు, షిప్‌ల్లో శిక్షణ ఇస్తారు. వీటిని పూర్తి చేసుకున్నవారు నేవీలో సబ్ లెఫ్టినెంట్ హోదాతో చేరతారు.
- **ఎడ్యుకేషన్ ఆఫీసర్:** కనీసం ద్వితీయ శ్రేణితో పోస్ట్ గ్రాడ్యుయేషన్(మ్యాథ్స్/ఫిజిక్స్ /కెమిస్ట్రీ/ ఇంగ్లిష్/కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత లేదా ఇంజనీర్ ఇన్ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/మెకానికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఉత్తీర్ణత లేదా ఎకనామిక్స్/హిస్టరీ/పొలిటికల్ సైన్స్‌లో పీజీ ఉత్తీర్ణులై ఉండాలి.

ఇతర అవకాశాలు

నేవీలో సీనియర్ సెకండరీ రిక్రూట్(ఎస్ఎస్ఆర్); మెట్రిక్ రిక్రూట్(ఎంఆర్), మ్యూజీషియన్(ఎంయూఎస్); స్పోర్ట్స్ ఎంట్రీ; ఆర్టిఫిసర్ అప్రెంటీసెస్(ఏఏ) పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్లు డిసెంబర్/జనవరి; జూన్/జూలైలో ఎంప్లాయ్‌మెంట్‌న్యూస్, జాతీయ, రీజనల్ న్యూస్ పేపర్లలో ప్రచురితమవుతాయి. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్.. ఇలా వివిధ అర్హతలతో పలు హోదాల్లో అవకాశాలు లభిస్తున్నాయి.

- **ఆర్టిఫిసెర్ అప్రెంటీస్:** మ్యాథ్స్, ఫిజిక్స్‌తోపాటు కెమిస్ట్రీ/బయాలజీ/కంప్యూటర్ సైన్స్‌లలో ఏదైనా ఒక సబ్జెక్టుతో ఇంటర్ ఉత్తీర్ణత తప్పనిసరి. 60 శాతం మార్కులు సాధించాలి.
- **సీనియర్ సెకండరీ రిక్రూట్‌మెంట్(ఎస్ఎస్ఆర్):** మ్యాథ్స్, ఫిజిక్స్ తోపాటు కెమిస్ట్రీ/బయాలజీ/కంప్యూటర్ సైన్స్‌లలో ఏదైనా ఒక సబ్జెక్టుతో ఇంటర్ ఉత్తీర్ణత. 60 శాతం మార్కులు పొంది ఉండాలి. వయసు 17 నుంచి 21 ఏళ్ల మధ్య ఉండాలి.
- **మెట్రిక్ రిక్రూట్(ఎంఆర్):** చెఫ్, స్టీవర్డ్, శానిటరీ హైజీనిస్ట్(ఎంఆర్). పదోతరగతి ఉత్తీర్ణత. వయసు 17-21 ఏళ్ల మధ్య ఉండాలి.
- **సెయిలర్:** ఇండియన్ నేవీలో ఎంట్రీ లెవల్ పోస్టుగా సెయిలర్‌ను పేర్కొంటారు. 10+2లో మ్యాథ్స్, ఫిజిక్స్‌లతోపాటు కెమిస్ట్రీ/బయాలజీ/కంప్యూటర్ సైన్స్‌ల నుంచి ఏదైనా ఒక సబ్జెక్టును చదివుండాలి. ఎంపిక ప్రక్రియలో భాగంగా ముందుగా రాత పరీక్ష నిర్వహిస్తారు. తర్వాత ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్టు ఉంటుంది.
- **సెయిలర్-ఆర్టిఫీసర్ అప్రెంటీస్:** మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టులతో లేదా కెమిస్ట్రీ/బయాలజీ/కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులతో ఇంటర్ ఉత్తీర్ణత ఉండాలి. ఇంటర్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించాలి. రాత పరీక్ష, దేహదారుఢ్య పరీక్ష, మెడికల్ టెస్టుల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **వివరాలకు వెబ్‌సైట్:** https://www.joinindiannavy.gov.in/

ఉద్యోగాలు

ఐబీపీఎస్-1557 క్లర్క్ పోస్టులు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్(ఐబీపీఎస్).. దేశవ్యాప్తంగా ఉన్న భాగస్వామ్య బ్యాంకుల్లో క్లర్క్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది.

- **పోస్టుల వివరాలు:** క్లరికల్ కేడర్ పోస్టులు
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 1557(ఏపీ-10, తెలంగాణ -20)
- **అర్హత:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. దాంతోపాటు కంప్యూటర్ నాలెడ్జ్, సంబంధిత రాష్ట్రంలోని అధికార భాషపై పట్టు ఉండాలి.
- **వయసు:** 01.09.2020 నాటికి 20 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు గరిష్ట వయోపరిమితిలో సడలింపు లభిస్తుంది.
- **భాగస్వామ్య బ్యాంకులు:** బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా,బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, యూకో బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ప్రిలిమినరీ, ఆన్‌లైన్ మెయిన్ పరీక్ష ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 23.09.2020
- **ప్రిలిమినరీ పరీక్ష తేదీలు:** డిసెంబర్ 5, 12, 13 తేదీల్లో జరుగుతుంది.
- **ఆన్‌లైన్ మెయిన్ పరీక్ష తేదీలు:** 24.01.2021
- **వెబ్‌సైట్:** https://www.ibps.in/

ఎన్ఐఆర్‌టీలో సైంటిస్ట్ పోస్టులు

చెన్నై ప్రధాన కేంద్రంగా ఉన్న ఐసీఎంఆర్- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఇన్ట్యుబర్‌క్యులోసిస్ (ఎన్ఐఆర్‌టీ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్ సి(మెడికల్)/సైంటిస్ట్ బి(మెడికల్)/జూనియర్ మెడికల్ ఆఫీసర్.
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 11
- **అర్హత:** ఎంబీబీఎస్ డిగ్రీ/పీజీ డిగ్రీ/పీజీ డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** స్కైప్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **స్కైప్ ఇంటర్వ్యూ తేది:** 04.09.2020
- **దరఖాస్తులకు చివరి తేది:** 03.09.2020
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** http://www.nirt.res.in/

ఎన్ఈఈఆర్ఐ-నాగ్‌పూర్‌లో సైంటిస్ట్‌లు

నీఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని నాగ్‌పూర్‌లోని నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఈఈఆర్ఐ)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **పోస్టుల వివరాలు:** సీనియర్ సైంటిస్ట్-04, ప్రిన్సిపల్ సైంటిస్ట్-03.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ (ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/కెమిస్ట్రీ/సివిల్/కెమికల్ ఇంజనీరింగ్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 29.09.2020
- **వెబ్‌సైట్:** https://www.neeri.res.in/

ఎన్‌సీపీయూఎల్ న్యూఢిల్లీలో ఉద్యోగాలు

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ కౌన్సిల్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఉర్దూ లాంగ్వేజ్(ఎన్‌సీపీయూఎల్)... పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
- **పోస్టుల వివరాలు:** ప్రిన్సిపల్ పబ్లికేషన్ ఆఫీసర్, రీసెర్చ్ ఆఫీసర్, అసిస్టెంట్ ఎడిటర్, లోయర్ డివిజన్ క్లర్క్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్, మాస్టర్స్ డిగ్రీ(సైన్స్/ఆర్ట్స్/కామర్స్/ఉర్దూ/ఇంగ్లిష్), ఎంఏ (ఇంగ్లిష్), ఉర్దూను ఆప్షనల్‌గా ఎంచుకోవాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 27.09.2020
- **వెబ్‌సైట్:** https://www.urducouncil.nic.in/

కరెంట్ అఫైర్స్ (TM & EM) ప్రాక్టీస్ టెస్టులు

విద్య, ఉద్యోగ సమాచారం కోసం

WWW.SAKSHIEDUCATION.COM

SAKSHI CURRENT AFFAIRS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

కెరీర్ కౌన్సెలింగ్

ఎంఏ ఆర్కియాలజీ అండ్ హిస్టరీ పూర్తి చేశాను. యూజీసీ నెట్‌లో మొదటి ప్రయత్నంలో అర్హత సాధించాను. నాకు అందుబాటులో ఉన్న అవకాశాల గురించి చెప్పండి. సుభాహన్ అచుకట్ల.

- యూజీసీ నెట్‌లో అర్హత సాధించిన వారు దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, ఇన్‌స్టిట్యూట్స్‌లో లెక్చరర్/ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే యూజీసీ నెట్ జేఆర్ఎఫ్‌కు ఎంపికైతే పీహెచ్‌డీ చేసే అవకాశం కూడా లభిస్తుంది. అదేవిధంగా స్టేట్ ఎలిజిబిలిటీ టెస్టు(సెట్) లేదా యూజీసీ నెట్ క్వాలిపై అయిన వారు రాష్ట్ర పరిధిలోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో లెక్చరర్ కొలువులను అందుకోవచ్చు. ఎంఏ ఆర్కియాలజీ అర్హతతో ప్రధానంగా ప్రభుత్వ రంగంలో కొలువులు లభిస్తాయి. నేషనల్ హెరిటేజ్ ఏజెన్సీలు, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారిక్ రీసెర్చ్, ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, మ్యూజియంలు, కల్చరల్ గ్యాలరీలు, పర్సిటేలు, కళాశాలల్లో ఉపాధి అవకాశాలు ఉంటాయి. యూపీఎస్సీ నిర్వహించే పరీక్షలో ప్రతిభ చూపడం ద్వారా ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో కొలువులు దక్కించుకోవచ్చు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్లు సైతం ఆర్కియాలజీ గ్రాడ్యుయేట్‌లకు ఉద్యోగావకా

సాపేక్షంగా మేథ్స్ కష్టం

జేఈఈ మెయిన్ ప్రత్యేకించి బీఈ/ బీటెక్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన టెస్ట్ బుధవారం ఉదయం సెషన్‌తో ఆరంభమైంది. బి.ఆర్క్, బి.ప్లానింగ్ కోసం మంగళవారం రెండు సెషన్లూ జరిగిన విషయం విదితమే. ఈ రోజు మేథ్స్‌లో అడిగిన ప్రశ్నల నిడివి ఎక్కువగా ఉండటమే కాదు, కష్టంగా ఉన్నాయని మెజారిటీ విద్యార్థులు చెబుతున్నారు.

ఈ పేపర్ మూడు పార్టులుగా ఉంటుంది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్ సబ్జెక్టుల నుంచి చెరి 25 ప్రశ్నలు అడుగుతారు. ఒక్కో పేపర్‌కు గంటసేపు గడువు ఇస్తారు. ప్రతి సబ్జెక్టులో మొదటి 20 మల్టిపుల్ ఛాయిస్ తరహా ప్రశ్నలు అడుగుతారు. ఇచ్చిన ఆప్షన్లలో ఒక్కటి మాత్రమే కరెక్ట్. తతిమా 5 న్యూమరికల్ ఆధారిత ప్రశ్నలు. జవాబును కీబోర్డ్ సహాయంతో టైప్ చేయాల్సి ఉంటుంది. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు. నెగెటివ్ మార్కింగ్ ఉంది. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కట్ అవుతుంది. మొత్తం 75 ప్రశ్నలు కాగా మార్కులు 300.

మేథ్స్

రెండు సెషన్స్‌లో సాపేక్షంగా కష్టంగా ఉందని మెజార్టీ విద్యార్థులు అంటున్నారు. మొదటి సెషన్‌లో మేథ్స్ విభాగం మోడరేట్‌గా ఉంది. కొన్ని ప్రశ్నల నిడివి అలాగే కాలిక్యులేషన్స్ ఎక్కువ. ఆల్జీబ్రా, కోఆర్డినేట్ జామెట్రీ చాప్టర్ల నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చాయి. ఆశ్చర్యకరంగా కాలిక్యులస్‌లో తక్కువ ప్రశ్నలు అడిగారు. రెండో సెషన్ మేథ్స్‌లో వెక్టర్, ట్రిగ్నామెటరీ, డిఫరెన్షియేషన్ సిక్వెన్స్ సిరీస్ నుంచి ప్రశ్నలు వచ్చాయి.

ఫిజిక్స్

మోడరేట్‌గా ఉంది. ఇందులో అడిగిన న్యూమరికల్ ఆధారిత ప్రశ్నల నిడివి ఎక్కువగా ఉంది. ప్రశ్నలు కూడా కాన్సెప్టుల కలయికగా ఉన్నాయి. అయితే మల్టిపుల్ ఛాయిస్ కంటే న్యూమరికల్ ఆధారిత ప్రశ్నలే సులువుగా అనిపించాయి. రెండో సెషన్‌లో ఫిజిక్స్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కెమిస్ట్రీ

ప్రశ్నలు నేరుగా ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల ఆధారంగానే రెండు సెషన్స్‌లో వచ్చాయి. ఉదయం జరిగిన పరీక్షలో ఇనార్గానిక్ కెమిస్ట్రీలో అదే ధోరణి కనిపించింది. ఈ సబ్జెక్టులో పదకొండు(ఇంటర్ ఫస్టియర్)తరగతి సిలబస్ ప్రాధాన్యం ఇచ్చారని చెబుతున్నారు. కాలిక్యులేషన్స్ తక్కువ, ఫ్యాక్ట్ ఆధారిత ప్రశ్నలు అడిగారు. ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి ప్రశ్నలు తక్కువగానే అడిగారు. కష్టం కోణంలో చూసినప్పుడు మేథ్స్ టఫ్, కెమిస్ట్రీ సులువుగా ఉన్నాయి. సులువు నుంచి మోడరేట్ దిశగా పేపర్ ఉందనవచ్చని విద్యార్థులు చెబుతున్నారు. జనవరి విడతతో పోల్చుకుంటే సులువుగానే ఉందని అంటున్నారు.

- ఫిట్జీ బృందం

ఏపీ సెట్ 2020 సాధనతో సక్సెస్

రాష్ట్ర స్థాయిలోని యూనివర్సిటీలు, అనుబంధ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ లేదా లెక్చరర్‌గా కెరీర్‌ను ప్రారంభించడానికి ఉపయోగపడే పరీక్ష ఏపీ సెట్ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ ఎలిజిబిలిటీ టెస్ట్). ఏపీ సెట్ 2020 పరీక్ష డిసెంబరు 6న జరగనుంది. ఇందులో అన్ని సబ్జెక్టుల అభ్యర్థులకు ఉండే విభాగం... పేపర్ 1. అభ్యర్థి పరిశోధనాసక్తి, టీచింగ్ ఆప్టిట్యూడ్, అవగాహనా సామర్థ్యాలను ఈ పేపర్ ద్వారా అంచనా వేస్తారు. ఇందులో మంచి మార్కులు తెచ్చుకోవడానికి మెలకువలు తెలుసుకుందాం.

ఏపీసెట్ 2020 పరీక్షను ఆంధ్రా యూనివర్సిటీ నిర్వహించనుంది. సైన్సెస్, సోషల్ సైన్సెస్, లాంగ్వేజెస్ కలిపి మొత్తం 30 సబ్జెక్టుల్లో ఈ పరీక్షను నిర్వహించనున్నారు. ఈసారి కొత్తగా విజువల్ ఆర్ట్స్ సబ్జెక్ట్‌ను ప్రవేశపెట్టారు. ఏపీసెట్ వల్ల అభ్యర్థులకు ప్రధానంగా కలిగే ప్రయోజనం.. కొన్ని ప్రశ్నపత్రాలు (కామర్స్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, ఎడ్యుకేషన్) తెలుగులో కూడా ఇస్తారు. కాబట్టి గ్రామీణ ప్రాంతాల్లో తెలుగు మాధ్యమంలో చదివినవారికి ఏపీసెట్ ద్వారా భాషాపరంగా సమస్య ఉండదు.

ఆప్టిట్యూడ్ పేపర్

ఏపీసెట్‌లో అభ్యర్థులందరికీ కామన్‌గా పేపర్ 1 ఉంటుంది. ఇందులో 50 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కుల చొప్పున దీనికి 100 మార్కులు కేటాయించారు. సమాధానాలను గుర్తించడానికి 60 నిమిషాల సమయం ఇస్తారు. ఈ పేపర్‌ను తెలుగు / ఇంగ్లీష్ మాధ్యమంలో నిర్వహిస్తారు. ఇందులో బోధన, పరిశోధనలకు సంబంధించి తార్కిక సామర్థ్యం, గ్రహణ శక్తి, విశ్లేషణ, ఆలోచన విధానాన్ని పరీక్షించేలా ప్రశ్నలు అడుగుతారు. ఇందులో 10 విభాగాలు ఉంటాయి. అవి.. 1. టీచింగ్ ఆప్టిట్యూడ్ 2. రీసెర్చ్ ఆప్టిట్యూడ్ 3. కాంప్రెహెన్షన్ 4. కమ్యూనికేషన్ 5. మ్యాథమెటికల్ రీజనింగ్ అండ్ ఆప్టిట్యూడ్ 6. లాజికల్ రీజనింగ్ 7. డేటా ఇంటర్‌ప్రిటేషన్ 8. ఐసీటీ (ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ) 9. పీపుల్, డెవలప్‌మెంట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ 10. ఉన్నత విద్య, గవర్నెన్స్, పాలిటీ, అడ్మినిస్ట్రేషన్.

అన్ని విభాగాల నుంచి ప్రశ్నలు

సిలబస్‌లోని ప్రతి విభాగం నుంచి ఐదు ప్రశ్నల చొప్పున వస్తాయి. ప్రతి విభాగంలో ప్రశ్నలు అడిగే అవకాశమున్న అంశాలను ఎంచుకొని ప్రిపరేషన్ ప్రారంభించాలి. జ్ఞానాత్మక సామర్థ్యాలు, అవబోధం, విశ్లేషణ, మూల్యాంకనం, ఆగమన, నిగమన, తార్కిక, వివేచన సామర్థ్యాలు, పర్యావరణం, సహజ వనరులు, సమాచార సాంకేతిక రంగంపై మూల భావనలు, ఆధునిక జీవన విధానంపై ప్రభావం, బోధనా స్వభావం, పద్ధతులు, విలువలు, పరిశోధన వ్యాసం లక్షణాలు, కమ్యూనికేషన్, ఇంటర్నెట్, మెమొరీ, తదితర అంశాలపై మంచి అవగాహన ఉండాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి. కొత్త కోర్సుల రూపకల్పన, అధ్యాపక వృత్తికి సంబంధించిన అంశాలు, పరిశోధనలకు ప్రాధాన్యం వంటి అంశాలపై అవగాహన ఏర్పరచుకోవాలి.

ముఖ్య సూచనలు

- ఏపీసెట్ పేపర్ 1 దాదాపు యూజీసీ నెట్, సీఎస్ఐఆర్ నెట్ పరీక్షల పేపర్ 1 మాదిరిగానే ఉంటుంది. రెంటికీ సిలబస్ కూడా ఒకటే. అబ్జెక్టివ్ విధానంలో ప్రతి అంశం నుంచి ప్రశ్నలు అడగొచ్చు. కాబట్టి ఏ ఒక్క అంశాన్ని విస్మరించకుండా ప్రిపరేషన్ సాగించాలి.
- మ్యాథమెటికల్ రీజనింగ్ అండ్ ఆప్టిట్యూడ్‌లో నెంబర్ సిరీస్, కోడ్స్, రిలేషన్‌షిప్స్, లెటర్ సిరీస్, కాలం- దూరం, శాతాలు, భిన్నాలు, లాభనష్టాలు, వడ్డీ, సరాసరి వంటి గణిత ప్రక్రియలపై ప్రశ్నలు ఇస్తారు. గత ప్రశ్నపత్రాలను పరిశీలించడం ద్వారా ఈ ప్రశ్నల సరళిపై ఒక అవగాహన ఏర్పడుతుంది.
- ఇంగ్లీష్ కాంప్రహెన్షన్‌లో అడిగే ప్రశ్నలకు గత ప్రశ్నపత్రాల సాధన చాలా ఉపయోగపడుతుంది. అందువల్ల వీలైనన్ని ఎక్కువ ప్రశ్నపత్రాలు సాధన చేయడం మంచిది. యూజీసీ నెట్ వెబ్‌సైట్‌లో పాత ప్రశ్నపత్రాలు లభిస్తాయి.

ఎంపిక

రెండు దశల్లో నిర్వహించే పరీక్షల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ప్రిలిమనరీలో మూడు టాపిక్స్ ఉంటాయి. ఇంగ్లీష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), న్యూమరికల్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) ఉంటాయి. ఒక్కో టాపిక్‌కు ప్రత్యేకించి 20 నిమిషాలు చొప్పున మొత్తం ఒక గంట సమయం ఇస్తారు. ఈ టెస్ట్ నుంచి మెయిన్‌కు అభ్యర్థులను మెరిట్ ప్రకారం ఎంపిక చేస్తారు.

- మెయిన్‌లో నాలుగు టాపిక్స్ ఉంటాయి. జనరల్ / ఫైనాన్షియల్ అవేర్‌నెస్(50 ప్రశ్నలు, 50 మార్కులు, 35 నిమిషాలు), జనరల్ ఇంగ్లీష్(40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), రీజనింగ్ ఎబిలిటీ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్(50 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్(50 ప్రశ్నలు, 50 మార్కులు, 45 నిమిషాలు) ఉంటాయి. మొత్తానికి 190 ప్రశ్నలు 200 మార్కులకు గాను 160 నిమిషాలు కేటాయిస్తారు. మెయిన్‌లో సాధించిన మెరిట్ ఆధారంగానే తుది ఎంపిక ఉంటుంది.

తాత్కాలిక షెడ్యూల్

- ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబర్ 23
- ప్రిలిమినరీ: 2020 డిసెంబర్ 5, 12, 13
- ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలు: తెలంగాణ(హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్), ఆంధ్రప్రదేశ్(చీరాల, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కర్నూలు, కాకినాడ, నెల్లూరు, ఒంగోలు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్టణం, విజయనగరం)
- మెయిన్ ఎగ్జామ్: 2021 జనవరి 24
- మెయిన్ ఎగ్జామ్ కేంద్రాలు: తెలంగాణ (హైదరాబాద్), ఆంధ్రప్రదేశ్ (గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్టణం).
- వెబ్‌సైట్: http://cgrs.ibps.in/

జాతీయ బ్యాంకుల్లో 1557 పోస్టులు

జాతీయ బ్యాంకుల్లో 1557 క్లరికల్ పోస్టుల భర్తీకి బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ సంస్థ ఐబీపీఎస్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వీటిలోనే తెలంగాణలో 20, ఏపీలో 10 పోస్టులు కూడా కలిసి ఉన్నాయి. పదకొండు బ్యాంకులు పాల్గొంటున్నాయి. అయితే మెజారిటీ బ్యాంకులు ఖాళీలను ప్రకటించలేదు. ఏటా క్రమం తప్పకుండా వచ్చే ఉద్యోగ ప్రకటనల్లో బ్యాంకింగ్ రంగం ఒకటి. లక్ష్యానికి తోడు నిర్దేశిత ప్రణాళిక ప్రకారం ప్రిపరేషన్ కొనసాగిస్తే బ్యాంకింగ్ ఉద్యోగం పొందవచ్చన్నది నిపుణుల మాట. ముందుగా సంబంధిత వివరాలు చూద్దాం. ముఖ్యంగా పరీక్షించే విధానంలో ఎలాంటి మార్పులేదు.

అర్హతలు - వయసు

ఏ డిసిప్లిన్‌లోనైనా డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. కంప్యూటర్ లిట్రసీ తప్పనిసరి. కంప్యూటర్ ఆపరేషన్స్ / లాంగ్వేజ్‌లో సర్టిఫికెట్ / డిప్లొమా / డిగ్రీ ఉండాలి. లేదా కంప్యూటర్స్ / ఐటిని ఒక సబ్జెక్టుగా హైస్కూల్ / కాలేజీ/ ఇన్‌స్టిట్యూట్‌లో చదివి ఉండాలి. ఎంపిక చేసుకున్న రాష్ట్రంలోని అధికార భాష చదవడం, మాట్లాడటం, రాయడం తెలిసి ఉండాలి. ఈ ఏడాది సెప్టెంబరు 1 నాటికి అభ్యర్థి వయస్సు 20 - 28 సంవత్సరాల మధ్య ఉండాలి. 1992 సెప్టెంబరు 2కి ముందు 2000 సెప్టెంబరు 1 తరవాత జన్మించి ఉండరాదు.

విబర్స్

అవునా!

మన దగ్గర ఒక గొర్రె మహా అయితే ఇరవై వేలు ధర పలుకుతుంది. కానీ స్కాట్లాండ్‌లో జరిగిన ఒక వేలంలో ఒక గొర్రె అక్షరాలా మూడున్నర కోట్ల రికార్డు ధరకు అమ్ముడుపోయింది. ఆ గొర్రె పేరు డబుల్ డైమండ్.

సరదాగా!

మొన్నటి వరకూ ఫోన్ పట్టుకుంటే వెళ్ళి ఆడుకోమనేవారు ఇప్పుడు ఆడుకుంటుంటే ఫోన్ పట్టుకుని కుచోమంటున్నారు!

ఇట్లు
ఎప్పుడేంచెయ్యాలో తెలియని మీ బుడుత

ఆలోచన, చిత్రకల్పన: **రూప,** మహబూబ్‌నగర్

గొర్రె ఖరీదు 3.5 కోట్లు!

- చెషైర్‌కు చెందిన చార్లీ బొడెన్ అనే వ్యక్తి ఈ గొర్రెను విక్రయించాడు. ఆ గొర్రె అంత ధర పలుకుతుందని అతడు కూడా ఊహించలేదు. ఒక్కసారిగా కోట్ల రూపాయలు వచ్చి పడడంతో ఉబ్బితబ్బిబ్బయ్యాడు.
- కళ్లు, రూపం, రంగు అన్నింటిలోనూ ఈ గొర్రె ఎంతో ప్రత్యేకం. మేలుజాతి గొర్రెల ఉత్పత్తి కోసం ఈ గొర్రె పనికొస్తుంది. అందుకే రైతులు వేలంలో పోటీపడ్డారు. కొందరు రైతులు సంయుక్తంగా కలిసి వేలంలో ఎక్కువ ధరకు దక్కించుకున్నారు.
- ఈ రకం గొర్రెలు నెదర్లాండ్స్‌లోని టెక్సెల్ ద్వీపంలోనవి. వీటిని గొర్రెలలో అత్యుత్తమమైనవిగా చెబుతారు. వీటి మాంసం నాణ్యంగా, రుచిగా ఉంటుంది.







సాపేక్షంగా మేథ్స్ కష్టం

జేఈఈ మెయిన్ ప్రత్యేకించి బీఈ/ బీటెక్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన టెస్ట్ బుధవారం ఉదయం సెషన్‌తో ఆరంభమైంది. బి.ఆర్క్, బి.ప్లానింగ్ కోసం మంగళవారం రెండు సెషన్లూ జరిగిన విషయం విదితమే. ఈ రోజు మేథ్స్‌లో అడిగిన ప్రశ్నల నిడివి ఎక్కువగా ఉండటమే కాదు, కష్టంగా ఉన్నాయని మెజారిటీ విద్యార్థులు చెబుతున్నారు.

ఈ పేపర్ మూడు పార్టులుగా ఉంటుంది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్ సబ్జెక్టుల నుంచి చెరి 25 ప్రశ్నలు అడుగుతారు. ఒక్కో పేపర్‌కు గంటసేపు గడువు ఇస్తారు. ప్రతి సబ్జెక్టులో మొదటి 20 మల్టిపుల్ ఛాయిస్ తరహా ప్రశ్నలు అడుగుతారు. ఇచ్చిన ఆప్షన్లలో ఒక్కటి మాత్రమే కరెక్ట్. తదిమా 5 న్యూమరికల్ ఆధారిత ప్రశ్నలు. జవాబును కీబోర్డ్ సహాయంతో టైప్ చేయాల్సి ఉంటుంది. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు. నెగెటివ్ మార్కింగ్ ఉంది. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కట్ అవుతుంది. మొత్తం 75 ప్రశ్నలు కాగా మార్కులు 300.

మేథ్స్

రెండు సెషన్స్‌లో సాపేక్షంగా కష్టంగా ఉందని మెజార్టీ విద్యార్థులు అంటున్నారు. మొదటి సెషన్‌లో మేథ్స్ విభాగం మోడరేట్‌గా ఉంది. కొన్ని ప్రశ్నల నిడివి అలాగే కాలిక్యులేషన్స్ ఎక్కువ. ఆల్జీబ్రా, కోఆర్డినేట్ జామెట్రీ చాప్టర్ల నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చాయి. ఆశ్చర్యకరంగా కాలిక్యులస్‌లో తక్కువ ప్రశ్నలు అడిగారు. రెండో సెషన్ మేథ్స్‌లో వెక్టర్, ట్రిగ్నామెటరీ, డిఫరెన్షియేషన్ సిక్వెన్స్ సిరీస్ నుంచి ప్రశ్నలు వచ్చాయి.

ఫిజిక్స్

మోడరేట్‌గా ఉంది. ఇందులో అడిగిన న్యూమరికల్ ఆధారిత ప్రశ్నల నిడివి ఎక్కువగా ఉంది. ప్రశ్నలు కూడా కాన్సెప్టుల కలయికగా ఉన్నాయి. అయితే మల్టిపుల్ ఛాయిస్ కంటే న్యూమరికల్ ఆధారిత ప్రశ్నలే సులువుగా అనిపించాయి. రెండో సెషన్‌లో ఫిజిక్స్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కెమిస్ట్రీ

ప్రశ్నలు నేరుగా ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల ఆధారంగానే రెండు సెషన్స్‌లో వచ్చాయి. ఉదయం జరిగిన పరీక్షలో ఇనార్గానిక్ కెమిస్ట్రీలో అదే ధోరణి కనిపించింది. ఈ సబ్జెక్టులో పదకొండు(ఇంటర్ ఫస్టియర్)తరగతి సిలబస్ ప్రాధాన్యం ఇచ్చారని చెబుతున్నారు. కాలిక్యులేషన్స్ తక్కువ, ఫ్యాక్ట్ ఆధారిత ప్రశ్నలు అడిగారు. ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి ప్రశ్నలు తక్కువగానే అడిగారు. కష్టం కోణంలో చూసినప్పుడు మేథ్స్ టఫ్, కెమిస్ట్రీ సులువుగా ఉన్నాయి. సులువు నుంచి మోడరేట్ దిశగా పేపర్ ఉందనవచ్చని విద్యార్థులు చెబుతున్నారు. జనవరి విడతతో పోల్చుకుంటే సులువుగానే ఉందని అంటున్నారు.

- ఫిట్జీ బృందం

ఏపీ సెట్ 2020 సాధనతో సక్సెస్

రాష్ట్ర స్థాయిలోని యూనివర్సిటీలు, అనుబంధ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ లేదా లెక్చరర్‌గా కెరీర్‌ను ప్రారంభించడానికి ఉపయోగపడే పరీక్ష ఏపీ సెట్ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ ఎలిజిబిలిటీ టెస్ట్). ఏపీ సెట్ 2020 పరీక్ష డిసెంబరు 6న జరగనుంది. ఇందులో అన్ని సబ్జెక్టుల అభ్యర్థులకు ఉండే విభాగం... పేపర్ 1. అభ్యర్థి పరిశోధనాసక్తి, టీచింగ్ ఆప్టిట్యూడ్, అవగాహనా సామర్థ్యాలను ఈ పేపర్ ద్వారా అంచనా వేస్తారు. ఇందులో మంచి మార్కులు తెచ్చుకోవడానికి మెలకువలు తెలుసుకుందాం.

ఏపీసెట్ 2020 పరీక్షను ఆంధ్రా యూనివర్సిటీ నిర్వహించనుంది. సైన్సెస్, సోషల్ సైన్సెస్, లాంగ్వేజెస్ కలిపి మొత్తం 30 సబ్జెక్టుల్లో ఈ పరీక్షను నిర్వహించనున్నారు. ఈసారి కొత్తగా విజువల్ ఆర్ట్స్ సబ్జెక్ట్‌ను ప్రవేశపెట్టారు. ఏపీసెట్ వల్ల అభ్యర్థులకు ప్రధానంగా కలిగే ప్రయోజనం.. కొన్ని ప్రశ్నపత్రాలు (కామర్స్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, ఎడ్యుకేషన్) తెలుగులో కూడా ఇస్తారు. కాబట్టి గ్రామీణ ప్రాంతాల్లో తెలుగు మాధ్యమంలో చదివినవారికి ఏపీసెట్ ద్వారా భాషాపరంగా సమస్య ఉండదు.

ఆప్టిట్యూడ్ పేపర్

ఏపీసెట్‌లో అభ్యర్థులందరికీ కామన్‌గా పేపర్ 1 ఉంటుంది. ఇందులో 50 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కుల చొప్పున దీనికి 100 మార్కులు కేటాయించారు. సమాధానాలను గుర్తించడానికి 60 నిమిషాల సమయం ఇస్తారు. ఈ పేపర్‌ను తెలుగు / ఇంగ్లీష్ మాధ్యమంలో నిర్వహిస్తారు. ఇందులో బోధన, పరిశోధనలకు సంబంధించి తార్కిక సామర్థ్యం, గ్రహణ శక్తి, విశ్లేషణ, ఆలోచన విధానాన్ని పరీక్షించేలా ప్రశ్నలు అడుగుతారు. ఇందులో 10 విభాగాలు ఉంటాయి. అవి.. 1. టీచింగ్ ఆప్టిట్యూడ్ 2. రీసెర్చ్ ఆప్టిట్యూడ్ 3. కాంప్రెహెన్షన్ 4. కమ్యూనికేషన్ 5. మ్యాథమెటికల్ రీజనింగ్ అండ్ ఆప్టిట్యూడ్ 6. లాజికల్ రీజనింగ్ 7. డేటా ఇంటర్‌ప్రిటేషన్ 8. ఐసీటీ (ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ) 9. పీపుల్, డెవలప్‌మెంట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ 10. ఉన్నత విద్య, గవర్నెన్స్, పాలిటీ, అడ్మినిస్ట్రేషన్.

అన్ని విభాగాల నుంచి ప్రశ్నలు

సిలబస్‌లోని ప్రతి విభాగం నుంచి ఐదు ప్రశ్నల చొప్పున వస్తాయి. ప్రతి విభాగంలో ప్రశ్నలు అడిగే అవకాశమున్న అంశాలను ఎంచుకొని ప్రిపరేషన్ ప్రారంభించాలి. జ్ఞానాత్మక సామర్థ్యాలు, అవబోధం, విశ్లేషణ, మూల్యాంకనం, ఆగమన, నిగమన, తార్కిక, వివేచన సామర్థ్యాలు, పర్యావరణం, సహజ వనరులు, సమాచార సాంకేతిక రంగంపై మూల భావనలు, ఆధునిక జీవన విధానంపై ప్రభావం, బోధనా స్వభావం, పద్ధతులు, విలువలు, పరిశోధన వ్యాసం లక్షణాలు, కమ్యూనికేషన్, ఇంటర్నెట్, మెమొరీ, తదితర అంశాలపై మంచి అవగాహన ఉండాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి. కొత్త కోర్సుల రూపకల్పన, అధ్యాపక వృత్తికి సంబంధించిన అంశాలు, పరిశోధనలకు ప్రాధాన్యం వంటి అంశాలపై అవగాహన ఏర్పరచుకోవాలి.

ముఖ్య సూచనలు

- ఏపీసెట్ పేపర్ 1 దాదాపు యూజీసీ నెట్, సీఎస్ఐఆర్ నెట్ పరీక్షల పేపర్ 1 మాదిరిగానే ఉంటుంది. రెంటికీ సిలబస్ కూడా ఒకటే. అబ్జెక్టివ్ విధానంలో ప్రతి అంశం నుంచి ప్రశ్నలు అడగొచ్చు. కాబట్టి ఏ ఒక్క అంశాన్ని విస్మరించకుండా ప్రిపరేషన్ సాగించాలి.
- మ్యాథమెటికల్ రీజనింగ్ అండ్ ఆప్టిట్యూడ్‌లో నెంబర్ సిరీస్, కోడ్స్, రిలేషన్‌షిప్స్, లెటర్ సిరీస్, కాలం- దూరం, శాతాలు, భిన్నాలు, లాభనష్టాలు, వడ్డీ, సరాసరి వంటి గణిత ప్రక్రియలపై ప్రశ్నలు ఇస్తారు. గత ప్రశ్నపత్రాలను పరిశీలించడం ద్వారా ఈ ప్రశ్నల సరళిపై ఒక అవగాహన ఏర్పడుతుంది.
- ఇంగ్లీష్ కాంప్రహెన్షన్‌లో అడిగే ప్రశ్నలకు గత ప్రశ్నపత్రాల సాధన చాలా ఉపయోగపడుతుంది. అందువల్ల వీలైనన్ని ఎక్కువ ప్రశ్నపత్రాలు సాధన చేయడం మంచిది. యూజీసీ నెట్ వెబ్‌సైట్‌లో పాత ప్రశ్నపత్రాలు లభిస్తాయి.

ఎంపిక

రెండు దశల్లో నిర్వహించే పరీక్షల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ప్రిలిమనరీలో మూడు టాపిక్స్ ఉంటాయి. ఇంగ్లీష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), న్యూమరికల్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) ఉంటాయి. ఒక్కో టాపిక్‌కు ప్రత్యేకించి 20 నిమిషాలు చొప్పున మొత్తం ఒక గంట సమయం ఇస్తారు. ఈ టెస్ట్ నుంచి మెయిన్‌కు అభ్యర్థులను మెరిట్ ప్రకారం ఎంపిక చేస్తారు.

- మెయిన్‌లో నాలుగు టాపిక్స్ ఉంటాయి. జనరల్ / ఫైనాన్షియల్ అవేర్‌నెస్(50 ప్రశ్నలు, 50 మార్కులు, 35 నిమిషాలు), జనరల్ ఇంగ్లీష్(40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), రీజనింగ్ ఎబిలిటీ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్(50 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్(50 ప్రశ్నలు, 50 మార్కులు, 45 నిమిషాలు) ఉంటాయి. మొత్తానికి 190 ప్రశ్నలు 200 మార్కులకు గాను 160 నిమిషాలు కేటాయిస్తారు. మెయిన్‌లో సాధించిన మెరిట్ ఆధారంగానే తుది ఎంపిక ఉంటుంది.

తాత్కాలిక షెడ్యూల్

- ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబర్ 23
- ప్రిలిమినరీ: 2020 డిసెంబర్ 5, 12, 13
- ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలు: తెలంగాణ(హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్), ఆంధ్రప్రదేశ్(చీరాల, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కర్నూలు, కాకినాడ, నెల్లూరు, ఒంగోలు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్టణం, విజయనగరం)
- మెయిన్ ఎగ్జామ్: 2021 జనవరి 24
- మెయిన్ ఎగ్జామ్ కేంద్రాలు: తెలంగాణ (హైదరాబాద్), ఆంధ్రప్రదేశ్ (గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్టణం).
- వెబ్‌సైట్: http://cgrs.ibps.in/

జాతీయ బ్యాంకుల్లో 1557 పోస్టులు

జాతీయ బ్యాంకుల్లో 1557 క్లరికల్ పోస్టుల భర్తీకి బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ సంస్థ ఐబీపీఎస్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వీటిలోనే తెలంగాణలో 20, ఏపీలో 10 పోస్టులు కూడా కలిసి ఉన్నాయి. పదకొండు బ్యాంకులు పాల్గొంటున్నాయి. అయితే మెజారిటీ బ్యాంకులు ఖాళీలను ప్రకటించలేదు. ఏటా క్రమం తప్పకుండా వచ్చే ఉద్యోగ ప్రకటనల్లో బ్యాంకింగ్ రంగం ఒకటి. లక్ష్యానికి తోడు నిర్దేశిత ప్రణాళిక ప్రకారం ప్రిపరేషన్ కొనసాగిస్తే బ్యాంకింగ్ ఉద్యోగం పొందవచ్చన్నది నిపుణుల మాట. ముందు సంబంధిత వివరాలు చూద్దాం. ముఖ్యంగా పరీక్షించే విధానంలో ఎలాంటి మార్పులేదు.

అర్హతలు - వయసు

ఏ డిసిప్లిన్‌లోనైనా డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. కంప్యూటర్ లిట్రసీ తప్పనిసరి. కంప్యూటర్ ఆపరేషన్స్ / లాంగ్వేజ్‌లో సర్టిఫికెట్ / డిప్లొమా / డిగ్రీ ఉండాలి. లేదా కంప్యూటర్స్ / ఐటిని ఒక సబ్జెక్టుగా హైస్కూల్ / కాలేజీ/ ఇన్‌స్టిట్యూట్‌లో చదివి ఉండాలి. ఎంపిక చేసుకున్న రాష్ట్రంలోని అధికార భాష చదవడం, మాట్లాడటం, రాయడం తెలిసి ఉండాలి. ఈ ఏడాది సెప్టెంబరు 1 నాటికి అభ్యర్థి వయస్సు 20 - 28 సంవత్సరాల మధ్య ఉండాలి. 1992 సెప్టెంబరు 2కి ముందు 2000 సెప్టెంబరు 1 తరవాత జన్మించి ఉండరాదు.

విబర్స్

అవునా!

మన దగ్గర ఒక గొర్రె మహా అయితే ఇరవై వేలు ధర పలుకుతుంది. కానీ స్కాట్లాండ్‌లో జరిగిన ఒక వేలంలో ఒక గొర్రె అక్షరాలా మూడున్నర కోట్ల రికార్డు ధరకు అమ్ముడుపోయింది. ఆ గొర్రె పేరు డబుల్ డైమండ్.

సరదాగా!

మొన్నటి వరకూ ఫోన్ పట్టుకుంటే వెళ్ళి ఆడుకోమనేవారు ఇప్పుడు ఆడుకుంటుంటే ఫోన్ పట్టుకుని కుచోమంటున్నారు!

ఇట్లు
ఎప్పుడేంచెయ్యాలో తెలియని మీ బుడుత

ఆలోచన, చిత్రకల్పన: **రూప,** మహబూబ్‌నగర్

గొర్రె ఖరీదు 3.5 కోట్లు!

- చెషైర్‌కు చెందిన చార్లీ బొడెన్ అనే వ్యక్తి ఈ గొర్రెను విక్రయించాడు. ఆ గొర్రె అంత ధర పలుకుతుందని అతడు కూడా ఊహించలేదు. ఒక్కసారిగా కోట్ల రూపాయలు వచ్చి పడడంతో ఉబ్బితబ్బిబ్బయ్యాడు.
- కళ్లు, రూపం, రంగు అన్నింటిలోనూ ఈ గొర్రె ఎంతో ప్రత్యేకం. మేలుజాతి గొర్రెల ఉత్పత్తి కోసం ఈ గొర్రె పనికొస్తుంది. అందుకే రైతులు వేలంలో పోటీపడ్డారు. కొందరు రైతులు సంయుక్తంగా కలిసి వేలంలో ఎక్కువ ధరకు దక్కించుకున్నారు.
- ఈ రకం గొర్రెలు నెదర్లాండ్స్‌లోని టెక్సెల్ ద్వీపంలోనవి. వీటిని గొర్రెలలో అత్యుత్తమమైనవిగా చెబుతారు. వీటి మాంసం నాణ్యంగా, రుచిగా ఉంటుంది.



డైలీ సుడోకు - 474

					2			
6	5		8	4			7	
	3			7	6			
8	2			6	3			
9								3
			1	8			2	7
			6	3			5	
	7			5	4		8	6
			7					

సుడోకు - 473 సమాధానం

8	5	6	2	3	1	9	4	7
9	2	4	7	8	6	5	1	3
1	7	3	4	5	9	6	8	2
4	6	8	1	2	3	7	9	5
7	9	2	5	4	8	3	6	1
3	1	5	6	9	7	8	2	4
6	3	1	8	7	4	2	5	9
5	8	9	3	1	2	4	7	6
2	4	7	9	6	5	1	3	8

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
శుక్రవారం
4-9-2020

క్యాట్‌తోపాటు మరెన్నో..!

ఒక వ్యాపారాన్ని విజయవంతంగా నడిపించాలంటే.. సమర్థ నాయకత్వం అవసరం. వినూత్న ఆలోచనలు, నాయకత్వ పటిమ, దార్శనికత.. ఎప్పటికప్పుడు ఎదురయ్యే సవాళ్లకు అనుగుణంగా మారుతూ.. సృజనాత్మకతతో ముందుకు వెళ్లే నేర్పు ఉండాలి. మరి ఇలాంటి నాయకత్వ లక్షణాలు పెంపొందించే చదువు ఏదైనా ఉందా..! అంటే.. అదే ఎంబీఏ(మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్)!! మేనేజ్‌మెంట్ విద్యకు సంబంధించి ప్రవేశాలు కల్పించేందుకు ఆయా బీస్కూల్స్, యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూట్‌లు.. విభిన్న ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తున్నాయి. ప్రతిష్టాత్మక ఐఐఎంల్లో ప్రవేశాలకు వీలు కల్పించే క్యాట్ 2020కు ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నేపథ్యంలో.. క్యాట్‌తోపాటు ప్రముఖంగా నిలుస్తున్న మరికొన్ని ఎంబీఏ ఎంట్రెన్స్ టెస్టుల గురించి తెలుసుకుందాం..

విద్య, ఉద్యోగ సమాచారం

ఎన్ఎస్ఐసీ, న్యూఢిల్లీలో వివిధ కోర్సులు

భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఎంఎస్ఎంఈ)... వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **కోర్సులు:** కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్,డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్, ఎంఎస్ ఆఫీస్ అండ్ ఇంటర్నెట్, అడ్వాన్స్ ఎక్సెస్ అండ్ వీబీఏ, ట్యాలీ ఈఆర్‌పీ, సీ, సీ++, ఓప్స్, పైథాన్, కోర్‌జావా
- **అర్హత:** సంబంధిత కోర్సును అనుసరించి పదో తరగతి, ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 11.09.2020
- **వెబ్‌సైట్:** https://www.nsic.co.in/

ఎన్‌బీఈ ఎఫ్ఈటీ 2020

న్యూఢిల్లీలోని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్(ఎన్‌బీఈ)... ఫెలోషిప్ ఎంట్రెన్స్ టెస్ట్(ఎఫ్ఈటీ)-2020 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫెలోషిప్ ప్రోగ్రామ్ ఫర్ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ (ఎఫ్‌పీఐఎస్) ద్వారా ఇంటర్నేషనల్ స్టూడెంట్స్‌కు వర్తిస్తోంది.

- ఎన్‌బీఈ ఫెలోషిప్ ఎంట్రెన్స్ టెస్ట్(ఎఫ్ఈటీ)-2020
- **అర్హత:** పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ డిగ్రీ/ప్రొవిజనల్ పాస్ సర్టిఫికెట్ (ఎండీ/ఎంఎస్/డీఎం/ఎంసీహెచ్/డీఎన్‌బీ)/తత్సమాన ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **పరీక్ష తేది:** 11.10.2020
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 17.09.2020
- **వెబ్‌సైట్:** https://nbe.edu.in/

ఉద్యోగాలు

ఐఐఐఎం, జమ్మూలో ప్రాజెక్ట్ స్టాఫ్

జమ్మూకాశ్మీర్‌లోని సీఎస్ఐఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్(ఐఐఐఎం).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసోసియేట్, సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ/బీటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **ఇంటర్వ్యూ తేది:** 10.09.2020
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** recruitment-pstaff@iiim.res.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 04.09.2020
- **వెబ్‌సైట్:** https://www.iiim.res.in/

ఆంధ్రప్రదేశ్ గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగాలు-2020
స్టడీ మెటీరియల్, బిట్‌బ్యాంక్, జీకే, మాక్ టెస్టులు, కరెంట్ అఫైర్స్,ప్రీవియస్ పేపర్స్, వీడియో గైడెన్స్ మొదలైనవి.
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

ఎంబీఏ

ఆసక్తి, అభిరుచులకు తగినట్లు విభిన్న స్పెషలైజేషన్లు ఉండే కోర్సు.. మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(ఎంబీఏ). గ్రాడ్యుయేషన్ ఏ విభాగంలో పూర్తి చేసినా.. ఎంబీఏలో చేరొచ్చు. మంచి బీస్కూల్‌లో ఎంబీఏ చేయడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు మార్గం వేసుకోవచ్చు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎంబీఏ చేయాలనుకుంటే.. సంబంధిత ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించాల్సి ఉంటుంది. ప్రతి ఏటా దేశ వ్యాప్తంగా వివిధ సంస్థలు ఎంబీఏలో ప్రవేశాల కోసం విభిన్న ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నాయి.

క్యాట్ :

- దేశంలో నాణ్యమైన మేనేజ్‌మెంట్ విద్యను అందించడంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం)లకు మంచి పేరుంది. అంతటి గుర్తింపు కలిగిన ఐఐఎంల్లో ప్రవేశం పొందాలంటే.. కామన్ అడ్మిషన్ టెస్ట్(క్యాట్) రాయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే ఈ పరీక్షలో ప్రతిభ చూపిన అభ్యర్థులు ఐఐఎంలతోపాటు ఇతర బిజినెస్ స్కూళ్లలో ఎంబీఏలో చేరేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పటికే క్యాట్ 2020 నోటిఫికేషన్ విడుదలైంది. సెప్టెంబర్ 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.
- **అర్హత:** క్యాట్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకునే జనరల్ అభ్యర్థులు 50శాతం మార్కులతో ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించాలి. ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగులు 45శాతం మార్కులు సాధిస్తే సరిపోతుంది. అలాగే డిగ్రీ ఫైనల్ ఇయర్ చదివే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **పరీక్షా విధానం:** ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే క్యాట్ పరీక్ష మూడు సెక్షన్లుగా ఉంటుంది. ఇందులో డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్, వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్, క్వాంటిటేటివ్ ఎబిలిటీ అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి.
- **ఎంపిక ప్రక్రియ :** ఐఐఎంలు క్యాట్ స్కోర్ ఆధారంగా తదుపరి ఎంపిక ప్రక్రియ నిర్వహించి ప్రవేశాలు కల్పిస్తాయి. గ్రూప్ డిస్కషన్, రిటన్ ఎబిలిటీ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూల్లో అభ్యర్థులు చూపిన ప్రతిభ, పని అనుభవం, అకడెమిక్ రికార్డు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి.

వెబ్‌సైట్: https://iimcat.ac.in

మ్యాట్

జాతీయ స్థాయిలో ఉన్నత విద్యాసంస్థల్లో ఎంబీఏలో చేరడానికి అందుబాటులో ఉన్న మరో మార్గం.. మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్). ఏటా నాలుగుసార్లు నిర్వహించే ఈ పరీక్ష ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న 600 బీస్కూల్స్‌లో ప్రవేశం పొందే అవకాశం లభిస్తుంది. ఫిబ్రవరి, మే, సెప్టెంబర్, డిసెంబర్లలో మ్యాట్ నోటిఫికేషన్ విడుదలవుతుంది.

- **అర్హతలు:** ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీలో (ఏదేని గ్రూప్) ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఎలాంటి వయోపరిమితి నిబంధనలేదు.
- **పరీక్ష విధానం:** మ్యాట్ పరీక్ష ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో జరుగుతుంది. మొత్తం 5 విభాగాల నుంచి 200 ప్రశ్నలను ఆబ్జెక్టివ్ విధానంలో అడుగుతారు. లాంగ్వేజ్ కాంప్రహెన్షన్, ఇంటెలిజెన్స్ అండ్ క్రిటికల్ రీజనింగ్, డేటా అనాలసిస్ అండ్ డేటా సఫిషియెన్సీ, మ్యాథమెటికల్ స్కిల్స్, ఇండియన్ అండ్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ విభాగాల్లో పరీక్ష ఉంటుంది. ప్రతీ విభాగం నుంచి 40 ప్రశ్నలు చొప్పున, ప్రతీ ప్రశ్నకు ఒక మార్కు చొప్పున కేటాయిస్తారు. ప్రతీ తప్పు సమాధానానికి నాల్గో వంతు మార్కు కోత విధిస్తారు. పరీక్ష సమయం రెండున్నర గంటలు. మ్యాట్ సెప్టెంబర్ 2020 పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేది సెప్టెంబర్ 15. పరీక్ష తేదీ సెప్టెంబర్ 20, 2020.

వెబ్‌సైట్: https://mat.aima.in/sep20/

జీమ్యాట్

జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థల్లో మేనేజ్‌మెంట్ విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పించే పరీక్ష.. గ్రాడ్యుయేట్ మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (జీమ్యాట్). గ్రాడ్యుయేట్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ కౌన్సిల్(జీఎంఏసీ).. జీమ్యాట్ పరీక్షను నిర్వహిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లోని 2వేలకు పైగా బీస్కూల్స్‌లో ప్రవేశాల కోసం 114 దేశాల్లోని 650పైగా పరీక్షా కేంద్రాల్లో జీమ్యాట్ పరీక్ష జరుగుతుంది.

- **అర్హతలు :** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ (ఏదేని గ్రూప్) పూర్తిచేసినవారై ఉండాలి.
- **వయసు :** 18 ఏళ్ల వయసు నిండిన వారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.
- ఏడాదికి ఐదుసార్లు జీమ్యాట్ పరీక్షను రాసుకునే వెసులుబాటు ఉంది. ఒకసారి పరీక్షకు రాశాక తిరిగి 16 రోజుల తర్వాత మళ్లీ దరఖాస్తు చేసుకొని పరీక్ష రాసుకోవచ్చు.
- **పరీక్ష విధానం:** జీమ్యాట్ పరీక్షను ఆన్‌లైన్(కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) విధానంలో నిర్వహిస్తారు. మొత్తం నాలుగు సెక్షన్లుగా పరీక్ష ఉంటుంది. ఇందులో అనలిటికల్ రైటింగ్ అసెస్‌మెంట్, ఇంటిగ్రేటెడ్ రీజనింగ్, క్వాంటిటేటివ్ రీజనింగ్, వెర్బల్ రీజనింగ్ అంశాలు ఉంటాయి. రెండు ఆప్షనల్ బ్రేక్స్‌తో మూడున్నర గంటల కాలవ్యవధితో పరీక్షను నిర్వహిస్తారు.
- **ఎంపిక ప్రక్రియ:** జీమ్యాట్‌లో సాధించిన స్కోర్ ఆధారంగా ఆయా బీస్కూల్స్ అభ్యర్థులను షార్‌లిస్ట్ చేస్తాయి. షార్ట్‌లిస్ట్ చేసిన వారికి గ్రూప్ డిస్కషన్, రిటన్ ఎబిలిటీ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి ప్రవేశం కల్పిస్తారు.

వెబ్‌సైట్: https://www.mba.com/exams/gmat

ఎక్స్‌ఏటీ(గ్జాట్)

జాతీయ స్థాయిలో మంచి పేరున్న మరో ఎంబీఏ ఎంట్రెన్స్.. జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్(ఎక్స్‌ఏటీ). స్టీల్ సిటీ జంషెడ్‌పూర్‌లో ఏర్పాటైన ప్రతిష్టాత్మక బీస్కూల్.. జేవియర్ లేబర్ రిలేషన్స్ ఇన్‌స్టిట్యూట్ (ఎక్స్ఎల్ఆర్ఐ).. ఎక్స్ఏటీ పరీక్షను ప్రతి ఏటా నిర్వహిస్తుంది. ఈ పరీక్షలో సాధించిన స్కోర్ ఆధారంగా దాదాపు 150 బీస్కూల్స్‌లో ఎంబీఏలో ప్రవేశం పొందే అవకాశం లభిస్తుంది. 2021 విద్యా సంవత్సరానికి సంబంధించి గ్జాట్ నోటిఫికేషన్ ఈ నెల (సెప్టెంబర్) రెండో వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది.

- **అర్హతలు:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీలో (ఏదేని గ్రూప్) ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఎటువంటి వయోపరిమితి నిబంధనలేదు.
- **పరీక్ష విధానం :** ఈ పరీక్ష ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. ఇందులో నాలుగు విభాగాల నుంచి ప్రశ్నలు అడుగుతారు. వెర్బల్ అండ్ లాజికల్ ఎబిలిటీ, డెషిసన్ మేకింగ్, క్వాంటిటేటివ్ ఎబిలిటీ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్, జనరల్ నాలెడ్జ్ పై పరీక్ష ఉంటుంది. ప్రశ్నల సంఖ్య ప్రతిఏటా మారుతుంటుంది. నెగిటివ్ మార్కుల విధానం అమల్లో ఉంది.
- **ఎంపిక ప్రక్రియ:** ఎక్స్ఏటీ పరీక్షలో ప్రతిభ చూపిన అభ్యర్థులకు గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూలను నిర్వహించి ప్రవేశాలను కల్పిస్తారు.

వెబ్‌సైట్: https://www.xlri.ac.in/

సీమ్యాట్

దేశంలో మేనేజ్‌మెంట్ విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పించే మరో ప్రవేశ పరీక్ష.. కామన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్(సీమ్యాట్). నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రతి ఏటా ఈ పరీక్షను నిర్వహిస్తుంది. ఇందులో సాధించిన స్కోర్ ఆధారంగా దేశ వ్యాప్తంగా ఏఐసీటీఈ గుర్తింపు పొందిన దాదాపు 500కి పైగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఎంబీఏలో ప్రవేశాలు పొందొచ్చు. అక్టోబర్ చివరి వారంలో సీమ్యాట్ నోటిఫికేషన్ విడుదలవుతుంది.

- **అర్హతలు :** ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ(10+2+3)లో ఉత్తీర్ణత ఉండాలి. ఫైనల్ ఇయర్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **పరీక్షా విధానం:** కంప్యూటర్ బేస్డ్ విధానంలో సీమ్యాట్ ఉంటుంది. నాలుగు విభాగాల నుంచి మొత్తం 100 ప్రశ్నలు-400 మార్కులకు పరీక్షను నిర్వహిస్తారు. క్వాంటిటేటివ్ టెక్నిక్స్ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్,లాజికల్ రీజనింగ్, లాంగ్వేజ్ కాంప్రిహెన్షన్, జనరల్ అవేర్‌నెస్ అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు. ప్రతీ సరైన సమాధానానికి నాలుగు మార్కులు లభిస్తాయి. అలాగే ప్రతి తప్పు సమాధానానికి ఒక మార్కు చొప్పున కోత విధిస్తారు.
- **ఎంపిక విధానం :** సీమ్యాట్‌లో ప్రతిభ చూపిన అభ్యర్థులకు సంబంధిత విద్యాసంస్థలు.. గ్రూప్ డిస్కషన్(జీడీ), పర్సనల్ ఇంటర్వ్యూ(పీఐ), రిటన్ ఎబిలిటీ టెస్ట్ వంటివి నిర్వహించి ప్రవేశాలు కల్పిస్తాయి.

వెబ్‌సైట్: https://cmat.nta.nic.in/webinfo/public/homeaspx

ఐఐఎఫ్‌టీ

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ).. భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని మరో ప్రతిష్టాత్మక స్వయం ప్రతిపత్తి విద్యా సంస్థ. ఫారిన్ ట్రేడ్‌లో నాణ్యమైన మానవ వనరులను తీర్చిదిద్దేందుకు దీనిని ఏర్పాటుచేశారు. ఐఐఎఫ్‌టీకి న్యూఢిల్లీ, కోల్‌కత్తా, దారుస్సలాంల్లో క్యాంపస్‌లు ఉన్నాయి. పరీక్ష నిర్వహణ బాధ్యతలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) చూస్తోంది. సెప్టెంబర్ రెండో వారంలో పరీక్షకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. డిసెంబర్ మొదటి వారంలో పరీక్షను నిర్వహిస్తారు.

- **అర్హతలు:** ఏదైన గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం మూడేళ్ల కాలవ్యవధి కలిగిన బ్యాచిలర్ డిగ్రీ (ఏదైన విభాగం)లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి.
- **పరీక్షా విధానం:** ఐఐఎఫ్‌టీ పరీక్ష ఆన్‌లైన్(కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) విధానంలో నిర్వహిస్తారు. ఆబ్జెక్టివ్ పద్ధతిలో నాలుగు విభాగాల నుంచి ప్రశ్నలను అడుగుతారు. పరీక్ష కాల వ్యవధి 120 నిమిషాలు. డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్, రీడింగ్ కాంప్రహెన్షన్ అండ్ జనరల్ అవేర్‌నెస్, వెర్బల్ ఎబిలిటీ, క్వాంటిటేటివ్ ఎబిలిటీ విభాగాల నుంచి ప్రశ్నలు ఎదురవుతాయి. ప్రతి తప్పు సమాధానానికి మూడో వంతు(1/3) మార్కు కోతను విధిస్తారు.
- **ఎంపిక ప్రక్రియ :** ఐఐఎఫ్‌టీ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి.. గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ, రిటన్ ఎబిలిటీ టెస్ట్‌లను నిర్వహించి ప్రవేశాలు కల్పిస్తారు.

వెబ్‌సైట్: http://tedu.iift.ac.in/ iift/index.php

ఏపీ/టీఎస్ ఐసెట్

తెలుగు రాష్ట్రాల్లో ఎంబీఏ ప్రవేశాలకోసం ఏటా నిర్వహించే పరీక్ష.. ఐసెట్(ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్). ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఏపీఐసెట్.. తెలంగాణ రాష్ట్రంలోని ఎంబీఏ కాలేజీల్లో ప్రవేశాలకు టీఎస్ ఐసెట్ జరుగుతుంది. ఏదైనా డిగ్రీ అర్హతతో ఏపీ ఐసెట్, టీఎస్ ఐసెట్ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి ఏటా మార్చి/ఏప్రిల్‌లో నోటిఫికేషన్ విడుదల అవుతుంది.

డిగ్రీతో అసిస్టెంట్ కమాండెంట్

సీఏపీఎఫ్ 2020 నోటిఫికేషన్ విడుదల చేసిన యూపీఎస్సీ ● దరఖాస్తులకు చివరి తేదీ: సెప్టెంబరు 7, 2020

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ)... సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్(అసిస్టెంట్ కమాం డెంట్)ఎగ్జామినేషన్-2020 నోటిఫికేషన్‌ను వెలువ రించింది. ఇందులో ఉత్తీర్ణులైన వారికి కేంద్ర సాయుధ బలగాల్లో అసిస్టెంట్ కమాండెంట్ హోదాతో కొలు వులు లభిస్తాయి. ఈ నేపథ్యంలో.. అభ్యర్థులకు ఉప యోగపడేలా సీఏపీఎఫ్ నోటిఫికేషన్ సమాచారం, ఎంపిక ప్రక్రియ, పరీక్ష తీరుతెన్నులు, సిలబస్ విశ్లేషణ...

- **పోస్టు పేరు:** అసిస్టెంట్ కమాండెంట్
- **మొత్తం పోస్టుల సంఖ్య :** 209
- **పోస్టుల వివరాలు:** బీఎస్ఎఫ్: 78, సీఆర్‌పీఎఫ్: 13, సీఐఎస్ఎఫ్: 69, ఐటీబీపీ: 27; ఎస్ఎస్‌బీ: 22.
- **అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణత. ఎన్‌సీసీ బి, సి సర్టిఫికెట్లు ఉన్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ/పర్సనాలిటీ టెస్టుల్లో ప్రాధాన్యత ఉంటుంది.
- **వయసు:** ఆగస్టు 1, 2020 నాటికి 20-25 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక విధానం

రాత పరీక్షతోపాటు ఫిజికల్ అండ్ మెడికల్ స్టాండర్డ్ టెస్ట్, ఇంటర్వ్యూ/పర్సనాలిటీ టెస్టులు నిర్వహిస్తారు.

రాత పరీక్ష

ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. పేపర్ 1 మల్టిపుల్ ఛాయిస్, పేపర్ 2 డిస్క్రిప్టివ్ విధానంలో ఉంటుంది. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటుంది. పేపర్ 1 జనరల్ ఎబిలిటీ అండ్ ఇంటెలిజెన్స్‌పై 250 మార్కులకు ఉంటుంది. పేపర్ 2 జనరల్ స్టడీస్, ఎస్సే అండ్ కాంప్రహెన్షన్‌పై 200 మార్కులకు నిర్వహిస్తారు. పేపర్ 1 పరీక్ష వ్యవధి రెండు గంటలు.. కాగా, పేపర్ 2 పరీక్ష వ్యవధి మూడు గంటలు. రాత పరీక్షలో అర్హత సాధించిన వారిని ఫిజికల్, మెడికల్ టెస్టులకు ఎంపిక చేస్తారు.

ఇంటర్వ్యూ

ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులో ఎంపికైన అభ్యర్థులకు మెడికల్ టెస్టులు నిర్వహించి ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 150 మార్కులకు ఉంటుంది. రాత పరీక్ష, ఇంటర్వ్యూల్లో పొందిన మార్కుల ఆధారంగా తుది జాబితా రూపొందిస్తారు.

సిలబస్ ఇలా

- పేపర్ 1, జనరల్ ఎబిలిటీ, ఇంటెలిజెన్స్. ఇందులో ◆ జనరల్ ఎబిలిటీ, లాజికల్ రీజనింగ్, ◆ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ◆ న్యూమరికల్ ఎబిలిటీ,◆ డేటా ఇంటర్‌ప్రిటేషన్, జనరల్ సైన్స్, ◆ జనరల్ అవేర్‌నెస్, ◆ శాస్త్రీయ కోణం, ◆ దైనందిన అంశాలపై అవగాహన,◆ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ◆ బయోటెక్నాలజీ, ◆ ఎన్విరామ్‌మెంటల్ సైన్స్, సంస్కృతి, సంగీతం, కళలు, సాహిత్యం, క్రీడలు, పరిపాలన, ◆ సామాజిక, అభివృద్ధి అంశాలు, ◆ ఇండియా, వరల్డ్ జాగ్రఫీ, ◆ ఇండియన్ పాలిటీ, ఎకానమీ, హిస్టరీ తదితర అంశాలపై ప్రశ్నలు అడుగుతారు.
- పేపర్ 2, జనరల్ స్టడీస్, ఎస్సే అండ్ కాంప్రహెన్షన్: ఈ పేపర్‌లో పార్ట్ ఏ, పార్ట్ బీ ఉంటాయి.
- **పార్ట్ ఏ:** 80 మార్కులకు ఉంటుంది. ఇందులో భారతదేశ చరిత్రలోని స్వాతంత్ర్య సంగ్రామం, జాగ్రఫీ, పాలిటీ అండ్ ఎకానమీ, భద్రత, మానవహక్కుల సమస్యలపై అవగాహన, అనలిటికల్ ఎబిలిటీపై ప్రశ్నలు వస్తాయి.
- **పార్ట్ బీ:** 120 మార్కులకు ఉంటుంది. ఇందులో కాంప్రహెన్షన్, ప్రిసైస్ రైటింగ్, కమ్యూనికేషన్ అండ్ లాంగ్వేజ్ స్కిల్స్‌పై ప్రశ్నలు వస్తాయి. దీనికోసం అభ్యర్థులు కాంప్రహె న్షన్ ప్యాసేజెస్, ప్రిసైజ్ రైటింగ్, డెవలపింగ్ కౌంటర్ ఆర్గ్యుమెంట్స్, సింపుల్ గ్రామర్ తదితరాలను ప్రిపేరవ్వాల్సి ఉంటుంది.

ప్రిపరేషన్

- హిస్టరీ,పాలిటీ,ఎకానమీ, జాగ్రఫీకి తదితర అంశాలకు సంబంధించి ఆరో తరగతి నుంచి 12 వ తరగతి ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలను అనుసరించొచ్చు. ◆ వ్యాసరూప ప్రశ్నల కోసం అభ్యర్థులు రైటింగ్ ప్రాక్టీస్ చేయడం లాభిస్తుంది. వీటికి సంబంధించి ఎక్కువగా సమకాలీన పరిణామాల నుంచే ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. కాబట్టి అభ్యర్థులు వీటిల్లో రాణించేందుకు దినపత్రికల్లో వ్యాసాలు, రాజ్యసభ టీవీ వంటి వాటిల్లో జరిగే చర్చా కార్యక్రమాలను అనుసరించాలి.

ముఖ్యసమాచారం

- **దరఖాస్తు :** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- **దరఖాస్తుకు చివరితేదీ:** సెప్టెంబరు 7, 2020
- **దరఖాస్తు ఫీజు:** రూ.200, ఎస్సీ, ఎస్టీ, మహిళా అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది.
- **పరీక్ష తేదీ:** డిసెంబరు 20, 2020.
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in

లాకు మరో మార్గం.. ఎల్‌శాట్

అక్టోబర్‌లో ఎల్‌శాట్ ఇండియా -2020

దేశంలో లా కోర్సుల్లో చేరేవారి సంఖ్య ఏటేటా పెరుగుతోంది. జాతీయస్థాయిలోని లా కాలేజీల్లో చేరేందుకు కామన్ లా అడ్మిషన్ టెస్ట్(క్లాట్), ఆల్ ఇండియా లా ఎంట్రన్స్ టెస్ట్(ఏఐఎల్ఈటీ)ల్లో వచ్చిన ర్యాంకు ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తున్నారు. అలాగే ఆయా రాష్ట్రాల్లోని యూనివర్సిటీల పరిధిలోని లా కోర్సుల్లో అడ్మిషన్స్ కోసం ప్రత్యేకంగా లా ఎంట్రెన్స్(లాసెట్) టెస్టులు నిర్వహిస్తున్నారు. వీటికి భిన్నంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లా స్కూల్స్‌లో ప్రవేశాలు పొందేందుకు అవకాశం కల్పించేదే... ఎల్‌శాట్(లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్). ఈ ఏడాది జూలైలో జరగాల్సిన ఎల్‌శాట్ పరీక్ష కోవిడ్ నేపథ్యంలో అక్టోబర్‌కు వాయిదా పడింది. ఈ నేపథ్యంలో.. ఎల్‌శాట్ ఇండియా పరీక్ష వివరాలు..

అమెరికాకు చెందిన లా స్కూల్ అడ్మిషన్ కౌన్సిల్(ఎల్ఎస్‌ఏసీ) ఆ దేశంలోని పలు లా స్కూల్స్‌లో ప్రవేశాలు కల్పించేందుకు వీలుగా ''లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్''(ఎల్‌శాట్)ను నిర్వహిస్తోంది. ఇందులో సాధించిన స్కోర్ ఆధారంగా అమెరికాతోపాటు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయంగా పేరున్న ప్రముఖ లా స్కూల్స్‌లో ప్రవేశం పొందుతారు. ఈ పరీక్షను 'ఎల్‌శాట్-ఇండియా' పేరుతో మన దేశంలోనూ నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా 24 కేంద్రాల్లో పరీక్ష జరుగుతుంది. ఇందులో సాధించిన స్కోరుతో దేశంలోని పలు ప్రైవేటు యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూట్‌లు అడ్మిషన్ కల్పిస్తున్నాయి. వాస్తవానికి ఎల్‌శాట్ విదేశాల్లో ఏటా ఆరుసార్లు జరుగుతుండగా.. మన దేశంలో మాత్రం 'ఎల్‌శాట్ ఇండియా' పేరిట ఏడాదికి ఒక్కసారే నిర్వహిస్తున్నారు.

అర్హతలు

ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ లా ప్రోగ్రామ్‌లో ప్రవేశం పొందాలంటే..10+2/ ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన కోర్సు కనీసం 45 శాతం మార్కులతో ఉత్తీర్ణులవ్వాలి. రిజర్వేషన్ వర్గాలకు కనీస అర్హత మార్కుల్లో సడలింపు ఉంటుంది. ఎల్‌శాట్ ఇండియా ఎగ్జామ్ రాసేందుకు అభ్యర్థులకు ఎలాంటి వయోపరిమితి నిబంధన లేదు.

పరీక్ష విధానం

ఎల్

ఆంధ్రజ్యోతి

దిక్సూచి

8 diksuchi@andhrajyothy.com

విజయవాడ ● శుక్రవారం 4 సెప్టెంబరు 2020



నీట్‌ను నిర్వహించే తేదీ ఎట్టకేలకు ఖరారైంది. ప్రిపరేషన్ కోసం ఈ బ్యాచ్ విద్యార్థులకు ఎంతో సమయం చిక్కింది. అదే సమయంలో పరీక్ష అసలు జరుగుతుందా లేదా అన్న ఆందోళన కూడా రేకెత్తించింది. అయితే ఇంతవరకు చేసిన ప్రిపరేషన్ ఒకెత్తు. ఈ కొద్ది రోజుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరో ఎత్తు. సమగ్ర రివిజన్ అంతకు మించి ఇంతకుమునుపు చదువుకున్నవి పటిష్టపర్చుకోవడం చాలా ముఖ్యం.

నీట్ రూట్

ఇలా ప్లాన్ చేసుకోండి

సమగ్ర రివిజన్

కాన్సెప్ట్, కంటెంట్, గ్రాఫ్‌లు, టేబుల్స్, బొమ్మలు, ఫ్లో చార్టులు, ఫార్ములాలు, షార్ట్ నోట్స్ రూపంలో ప్రిపేరైతే ఈ తక్కువ సమయంలోనే సిలబస్ మొత్తాన్ని కవర్ చేయడమే కాదు సులువుగానూ గుర్తు పెట్టుకోవచ్చు. బయాలజీలో భాగాల గుర్తింపు సహా డయాగ్రమ్స్ ప్రాక్టీస్ చాలా ముఖ్యం. ఫిజిక్స్‌లో చాప్టర్ల వారీగా ఫార్ములాలు అన్నింటినీ ఒకే దగ్గర రాసుకుని పదే పదే రివైజ్ చేయండి. కెమిస్ట్రీలో పీరియాడిక్ టేబుల్‌ను ఒక పట్టు పట్టండి. న్యూమరికల్స్‌పై ఎక్కువ దృష్టి పెట్టండి. ఆర్గానిక్ కెమిస్ట్రీలో నేమ్డ్ రియాక్షన్స్‌ను బాగా ప్రాక్టీస్ చేయండి.

సబ్జెక్టులకు సమ ప్రాధాన్యం

నాలుగు సబ్జెక్టుల ప్రిపరేషన్‌కు సమ ప్రాధాన్యం ఇవ్వాలి. అలా కాకుండా కొంతమంది విద్యార్థులు రెండు లేదా మూడు సబ్జెక్టులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. మిగిలిన వాటికి కనీస సమయాన్ని కూడా కేటాయించకుండా వదిలేస్తుంటారు. నీట్‌లో మంచి ర్యాంకు రావాలంటే నాలుగు సబ్జెక్టులు ముఖ్యమైనవే. ప్రతి సబ్జెక్టుకు కనీసం మూడు నుంచి నాలుగు గంటలు రివిజన్‌కు కేటాయించుకోవాలి. అయితే ఒకే సబ్జెక్టును మూడు గంటల సేపు చదవకూడదు. ప్రతి గంట, గంటర్నరకు సబ్జెక్టును మార్చుకొని చదవడం బాగా ఉపయుక్తంగా ఉంటుంది. అలాగే కొంచెం సమయం విశ్రాంతి తీసుకొని తిరిగి మొదలుపెడితే ఏకాగ్రత పెరుగుతుంది.

మీ బలంపై దృష్టి పెట్టండి

ప్రతి విద్యార్థికి కొన్ని చాప్టర్లు, సబ్జెక్టుల్లో మంచి పట్టు ఉంటుంది. ముందు వాటిపై దృష్టి నిలపండి, తరవాత పట్టు తక్కువ ఉన్న వాటిపై ఎక్కువ దృష్టి పెట్టండి. కొత్త టాపిక్స్‌ను ఇప్పుడు మొదలుపెట్టవద్దు. ఈ సమయంలో కేవలం మీ నోట్స్‌పై ఆధారపడటం మంచిది. ప్రిపరేషన్ కోసం చర్చలు, కంబైండ్ స్టడీ వంటి వాటికి సాధ్యమైనంత దూరంగా ఉండండి. దీని వల్ల సమయం వృథా అవుతుంది. అనవసరంగా ఒత్తిడి పెరుగుతుంది. ఎందుకంటే ఒక్కొక్క విద్యార్థి ప్రిపరేషన్ ప్లాన్ ఒక్కోలా ఉంటుంది. ఎవరి ప్రాధాన్యాలు వారివే.

సెల్ఫ్ ఎవాల్యుయేషన్

వీలైనన్ని ఎక్కువ మాక్ టెస్టులు రాయండి. దీనితో వేగం, కచ్చితత్వం పెరుగుతుంది. దీంతోపాటు నిర్దేశిత మూడు గంటల్లో ఇచ్చిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయడం అలవాటవుతుంది. ఎక్కువ ప్రశ్న పత్రాలు ప్రాక్టీస్ చేయగలిగితే ప్రశ్నల విధానం, రకరకాల పద్ధతుల్లో ఉన్న ప్రశ్నలు అర్థం చేసుకోవచ్చు. తప్పులు పోయిన ప్రశ్నలను, సంబంధిత లెక్చరర్‌తో చర్చించి ఓ అవగాహనకు రావచ్చు. సందేహాలను నివృత్తి చేసుకోవడం మంచిది. ఈ పర్యాయం నీట్‌ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) నిర్వహిస్తున్నందున ప్రశ్నల సరళి తెలుసుకునేందుకు 'ఎన్‌టిఎ అభ్యాస్ యాప్'ను డౌన్‌లోడ్ చేసుకొని అందులోని మాక్‌టెస్ట్‌లను ప్రాక్టీస్ చేయడం మంచిది. మాక్ టెస్టులు రాసిన తరవాత మూల్యాంకనం చేసుకొని సబ్జెక్టుల వారీగా ఎన్ని ప్రశ్నలు రాశాం, ఎన్నింటికి తప్పు సమాధానాలు టిక్ చేశాం, ఎన్నింటికి కరెక్ట్ సమాధానాలు గుర్తుపెట్టాం, స్కోరు ఎంత వచ్చింది మొదలైన వాటిని నిర్ధారించుకోవాలి. ఈ రకమైన సెల్ఫ్ ఎవాల్యుయేషన్ ఉపయోగకరంగా ఉంటుంది.

ఓఎంఆర్ ప్రాక్టిస్

కరోనా లాక్‌డౌన్ వల్ల చాలా మంది విద్యార్థులు ఇళ్లకే పరిమితమయ్యారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో టెస్ట్‌లను ప్రాక్టీస్ చేసి ఉంటారు. నీట్ పరీక్ష 'పెన్ మోడ్' (ఆఫ్ లైన్)లో జరుగుతుంది. ఓఎంఆర్ షీట్‌లో ఆన్సర్ చేయడాన్ని మర్చిపోయి ఉండవచ్చు. ఇకనైనా మాక్ టెస్ట్‌లను ఓఎంఆర్ షీట్‌తో బబుల్ చేస్తూ రాస్తే, నిర్దేశిత సమయంలో పరీక్షను పూర్తి చేయవచ్చు. లేకుంటే సమస్యలు తప్పవు.

నెగెటివ్ మార్కులతో జాగ్రత్త

నీట్ పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ ఉంది. కాబట్టి సాధ్యమైనంత వరకు తప్పులను తగ్గించుకోవాలి. లేకపోతే కష్టపడి సాధించిన మార్కులను కోల్పోవాల్సి వస్తుంది. నెగెటివ్ మార్కులతో సీటు పోగొట్టుకొనే విద్యార్థుల సంఖ్య కూడా ఏటా ఎక్కువగానే ఉంటోంది. కరెక్ట్‌గా నిర్ధారణకు వచ్చి తెలిస్తేనే సమాధానం గుర్తించాలి. లేదంటే వదిలేయడం మంచిది.

ఆరోగ్యం చాలా ముఖ్యం

చాలామంది విద్యార్థులు పరీక్ష దగ్గరకొస్తున్న కొద్దీ ఎక్కువ సమయం చదవడం, సరిగా నిద్రపోకపోవడం వంటివి చేస్తారు. దానితో ఆరోగ్యం దెబ్బతింటుంది. రోజుకు కనీసం ఆరేడు గంటలు నిద్రపోవడం మర్చిపోవద్దు. సరిపడినంత నిద్రతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఒకే సమయంలో నిద్రను అలవాటు చేసుకోవాలి. నీట్ మధ్యాహ్నం జరుగుతోంది. అందుకని పగటి పూట(డే టైమ్) నిద్రపోవద్దు. దీనికి తోడు సమతుల్య (బ్యాలెన్స్‌డ్) ఆహారం తీసుకోండి.

డాక్టర్ ధూళిపాళ్ల శ్రీనివాసరావు, డైరెక్టర్,
శ్రీ వైష్ణవి విద్యా సంస్థలు, విజయవాడ

జేఈఈ మెయిన్ మూడో రోజు విశ్లేషణ

కష్టంగా ఫిజిక్స్

మూడో రోజు జేఈఈ మెయిన్ పరీక్ష సులువు నుంచి మోడరేట్‌గా ఉందని విద్యార్థులు చెబుతున్నారు. బీఈ/బీటెక్‌లో ప్రవేశానికి సంబంధించి గురువారం పరీక్ష యథాప్రకారం జరిగింది.

- జేఈఈ మెయిన్ 300 మార్కుల పేపర్. మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ఒక్కోటి వంద మార్కులకు - ఒక్కో దానిలో 25 చొప్పున ప్రశ్నలు ఉంటాయి. మేథ్స్‌లో దాదాపుగా అన్ని చాప్టర్ల నుంచి మరీముఖ్యంగా కోఆర్డినేట్ జామెట్రీ, కాలిక్యులస్, ఆల్జీబ్రా నుంచి ప్రశ్నలు అడిగారు. న్యూమరికల్ బేస్డ్ అయిదు ప్రశ్నల నిడివి ఎక్కువగా ఉంది. కాలిక్యులేషన్స్ కూడా ఎక్కువగానే ఉన్నాయి. రెండో సెషన్‌లో కొన్ని ప్రశ్నల నిడివి, అలాగే కాలిక్యులేషన్స్ ఎక్కువగా ఉన్నాయి. వెక్టార్స్ నుంచి ప్రశ్నలు అడిగారు.

- ఫిజిక్స్ మోడరేట్‌గా ఉంది. మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలతో పోల్చుకున్నప్పుడు న్యూమరికల్ బేస్డ్ కింద అడిగిన అయిదూ కష్టంగా ఉన్నాయి. ఏసీ సర్క్యూట్స్‌పై అడిగిన ప్రశ్న పెద్దగా ఉండటమే కాదు, కాలిక్యులేషన్లు కూడా ఎక్కువగానే ఉన్నాయి. రెండో సెషన్‌లో ఫిజిక్స్ కష్టంగా ఉందని, కైనమెటిక్స్‌లో అడిగిన ప్రశ్న ట్రిక్కీగా ఉందని అంటున్నారు.
- కెమిస్ట్రీ మోడరేట్‌గా ఉంది. ఫిజికల్, ఇనార్గానిక్, ఆర్గానిక్ కెమిస్ట్రీల నుంచి సమానంగా ప్రశ్నలు వచ్చాయి. ఇక్కడ కూడా న్యూమరికల్ ప్రశ్నల నిడివి ఎక్కువగా ఉంది. ఎలక్ట్రో కెమిస్ట్రీ చాప్టర్ నుంచి అడిగిన ప్రశ్న మరీ పెద్దగా ఉందని విద్యార్థులు చెబుతున్నారు. రెండు సెషన్స్‌లోనూ ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల నుంచి కొన్ని ప్రశ్నలను నేరుగా తీసుకున్నారు.
- మూడింటిలో ఫిజిక్స్ చాలా కష్టంగా ఉంది. మొత్తంగా చూసుకుంటే మోడరేట్. జనవరి విడతతో పోల్చుకుంటే మాత్రం ఈ సెషన్ పేపర్ కష్టంగా ఉందని అంటున్నారు. ప్రశ్న పత్రంలో ఎలాంటి తప్పులు దొర్లలేదు.

- ఫిట్జీ బృందం

మహిళాలోకం మహోన్నతంగా ఎదుగుతోంది. అన్ని ఉద్యోగాల్లో మహిళలు పురుషులకు దీటుగా రాణిస్తున్నారు. రాజకీయం, కార్పొరేట్ రంగాల నుంచి యుద్ధభూమి వరకూ.. తమ సత్తా చాటుతున్నారు. వాయు సేనలో చేరి ఫైటర్ జెట్స్ నడుపుతున్నారు. ఓపక్క ఇంటిని ఎంత నిబద్ధతతో చక్కదిద్దుతున్నారో.. చేస్తున్న ఉద్యోగం/ వ్యాపారంలోనూ అంతే అంకితభావంతో దూసుకుపోతున్నారు. అన్ని రంగాల్లో రాణిస్తున్నా..వివిధ కారణాల వల్ల చాలామంది మహిళలు తమకు పలు కెరీర్స్ అనుకూలమైనవిగా భావిస్తున్నారు. మహిళలు ఎక్కువగా ఆసక్తి చూపుతున్న కెరీర్స్ గురించి తెలుసుకుందాం..

- టీచింగ్, హెల్త్ కేర్, ఫైనాన్స్ రంగాల్లో రాణింపు
- ఐటీ అండ్ ఫ్యాషన్ రంగాల్లోనూ గుర్తింపు
- ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పైనా ఆసక్తి చూపుతున్న వైనం

మహిళలు మెచ్చే కెరీర్స్

బోధనా రంగం

బోధనా రంగం మహిళలకు ఉత్తమమైన ఉద్యోగాల్లో ముందు వరుసలో ఉందని చెప్పొచ్చు. ఈ వృత్తిలో ప్రతిభ గలవారికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. మంచి వేతనం పొందడంతో పాటు భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దే అవకాశం వీరి చేతుల్లో ఉంటుంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున వచ్చే దశాబ్ద కాలంలో ఉద్యోగావకాశాల సంఖ్య భారీగా పెరుగుతుంది. డిగ్రీతో పాటు బీఈడీ, ఎంఈడీ ఉన్నవారు స్కూల్/జూనియర్/డిగ్రీ కాలేజీల్లో వంచి వేతనంతో ఉద్యోగాలు పొందవచ్చు. ఇక నెట్/స్లెట్ అర్హత సాధించిన వారు యూనివర్సిటీలు, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లోనూ అవకాశాలు అందుకోవచ్చు. బోధనా రంగంలో ఉన్నవారు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసేవారు సీనియారిటీని బట్టి నెలకు రూ.35వేల నుంచి రూ.లక్ష వరకు వేతనాలు పొందుతున్నారు. ఇక ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ స్థాయిలో ఉన్నవారికి ఇంకా అధికంగానే లభిస్తుంది. కాలేజీ లేదా విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా ఉద్యోగం సాధిస్తే నెలకు రూ.55,000 నుంచి రూ.2,25,000 లేదా అంతకంటే ఎక్కువ వేతనాలు అందుకోవచ్చు. బోధనారంగం మహిళలకు నప్పే కెరీర్‌గా చెప్పవచ్చు.

హెల్త్‌కేర్/వైద్య రంగం

ఆరోగ్య సంరక్షణ (హెల్త్‌కేర్) మహిళలు అద్భుతంగా రాణించేందుకు అవకాశమున్న రంగం. ఎంతో కాలంగా ఈ రంగంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం కోవిడ్ కాలంలో అనేక రంగాల్లో నియామకాలు నిలిచిపోయినా.. హెల్త్‌కేర్ రంగంలో మాత్రం ఉద్యోగాలు అనూహ్యంగా పెరిగాయి. ముఖ్యంగా స్టాఫ్ నర్సులు, నర్సింగ్ అసిస్టెంట్ల వంటి కొలువుల్లో మహిళలకు ప్రాధాన్యం లభిస్తోంది. విద్యా అర్హతలను బట్టి ఆయా రంగాలను ఎంచుకోవచ్చు. ఆరోగ్య రంగంలో వైద్యులు, నర్సింగ్, ● మెడికల్ లాబొరేటరీ టెక్నాలజీ, ● మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీ, ● ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ టెక్నాలజీ, ● ఫార్మసీ తదితర విభాగాల్లో ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు.

హెచ్‌ఆర్/ఫైనాన్స్/ బ్యాంకింగ్

ఇటీవల కాలంలో మహిళలు ఎక్కువగా ఆసక్తి చూపుతున్న విభాగాల్లో మానవ వనరుల నిర్వహణ(హెచ్‌ఆర్) ఒకటి. విస్తరిస్తున్న కార్పొరేట్ రంగంలో కొత్త ఉద్యోగుల నియామకాలు చేపట్టడం, సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించడంలో హ్యూమన్ రిసోర్స్ (హెచ్‌ఆర్) విభాగం కీలక పాత్ర పోషిస్తుంది. ఎంబీఏ (హెచ్‌ఆర్), లేదా పీజీడీఎం కోర్సు చేసినవారు హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ స్థాయి నుంచి ఉద్యోగ జీవితం ప్రారంభించవచ్చు. ఈ విభాగంలో అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేయడం, ఇంటర్వ్యూ చేయడం, వారి నియామకం, శిక్షణ, వేతనం, డిజైన్ అప్రైసల్ సిస్టమ్స్, ప్రోత్సాహకాలు, విధానాలను రూపొందించడం వంటి విధులు నిర్వహించాలి.

✧ మహిళలకు సహజంగా ఉండే ఓర్పు, నేర్పు వల్ల వారు ఫైనాన్స్ అండ్ బ్యాంకింగ్ రంగంలో పనిచేసేందుకు అద్భుత వేదికగా చెప్పవచ్చు. ముఖ్యంగా కస్టమర్ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్స్, రిలేషన్‌షిప్ మేనేజర్స్ వంటి కొలువుల్లో మహిళలు మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయి. తమ విద్యార్హతలకు అనుగుణంగా ఫైనాన్స్ విభాగంలో చార్టర్డ్ అకౌంటెంట్, ఫైనాన్షియల్ అనలిస్ట్, రిలేషన్‌షిప్ మేనేజర్, క్యాపిటల్ మార్కెట్ కన్సల్టెంట్ వంటి కొలువులు సొంతం చేసుకోవచ్చు.

ఫ్యాషన్ డిజైన్

వస్త్రాలంకరణపై ఆసక్తి, సృజనాత్మకత గల యువతులకు ఫ్యాషన్ డిజైనింగ్ చక్కటి కెరీర్ అని చెప్పొచ్చు. అందుకు తగ్గట్టుగానే ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. టెక్స్‌టైల్ రంగంలో ఉద్యోగాలతోపాటు సొంత వ్యాపార సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా ఉండటంతో ఫ్యాషన్ డిజైనింగ్‌ను కెరీర్‌గా ఎంచుకునే మహిళల సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా 'ఫ్యాషన్ డిజైనర్, అపెరల్ డిజైనర్, ఫ్యాషన్ మర్చండైజర్, ఫ్యాషన్ టెక్నాలజీ, టెక్స్‌టైల్ టెక్నాలజీ' విభాగాల్లో అవకాశాలు లభిస్తున్నాయి.

కెరీర్ కౌన్సెలింగ్

ఇటీవల కాలంలో మహిళలు కెరీర్ కౌన్సిలర్స్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. పాఠశాలలు, విద్యాసంస్థలు, కెరీర్ కౌన్సెలింగ్ సంస్థలు, వివిధ ఎన్జీఓలు సైతం మహిళలను కెరీర్ కౌన్సిలర్ పోస్టులకు ఎంపిక చేసుకుంటున్నాయి. కెరీర్ కౌన్సిలర్‌గా వీరు విద్యార్థుల దృక్పథం, ఆసక్తులు, వ్యక్తిత్వం, అనేక ఇతర ప్రవర్తనా లక్షణాలను అంచనా వేస్తారు. విద్యార్థులకు ఎలాంటి కోర్సు, కెరీర్ సరిపోతుందో అంచనావేసి అందుకు అనుగుణంగా ప్రోత్సహించే అవకాశం ఈ కెరీర్‌లో ఉంది. డిగ్రీ తర్వాత పోస్టు గ్రాడ్యుయేషన్‌లో సైకాలజీ కోర్సు లేదా, బీఈడీ పూర్తి చేసినవారు కెరీర్ కౌన్సెలర్‌గా రాణించొచ్చు. సోషియాలజీ, మేనేజ్‌మెంట్, సోషల్ వర్క్ వంటి కోర్సులు చేసినవారు సైతం ఈ రంగంలో అవకాశాలు దక్కించుకోవచ్చు.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ) పరిశ్రమ వేగంగా విస్తరించడంతో అవసరమైన నైపుణ్యాలు కలిగిన నిపుణుల డిమాండ్ ఎప్పటికీ పెరుగుతూనే ఉంది. కంప్యూటర్లపై ఆసక్తి చూపే మహిళలకు ఇది గొప్ప అవకాశం. ఇంజనీరింగ్‌లో చేరే అమ్మాయిలు అధికంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ ఇంజనీరింగ్ కోర్సులను ఎంచుకుంటున్నారు. చక్కటి పని వాతావరణం, ప్రోత్సాహకాలు, రక్షణ ఏర్పాట్ల వల్ల ఐటీ రంగాన్ని అధికంగా ఎంచుకుంటున్నారు. ఇందులో ప్రధానంగా.. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, సైబర్ సెక్యూరిటీ అనలిస్ట్, డేటా సైంటిస్ట్, బిజినెస్ అనలిస్ట్, నెట్‌వర్క్ అడ్మిన్ వంటి ఉద్యోగాలు లభిస్తున్నాయి.

న్యాయవాద వృత్తి

న్యాయవాద కెరీర్ కూడా మహిళలకు అనుకూలమైన రంగంగా చెప్పొచ్చు. ఇందిరా జైసింగ్, మీనాక్షి లేఖి, బృందా గ్రోవర్, మేనక గురుస్వామి వంటి ఎంతోమంది మహిళలు న్యాయవాదులుగా ఎంతో పేరు తెచ్చుకున్నారు. కార్పొరేట్ లా చదివితే కార్పొరేట్ కంపెనీలకు లా కన్సల్టెంట్స్‌గా సేవలు అందిస్తున్న మహిళలు కూడా ఉన్నారు. చట్టాలపై పట్టు, కేసుల్లో విజయం, నైపుణ్యాలు వంటి అంశాలను బట్టి న్యాయవాద వృత్తిలో ఆదాయం లభిస్తుంది.

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్

గతంలో తమ చిన్నచిన్న అవసరాలకు కూడా భర్త, పిల్లలపై ఆధారపడిన మహిళలు.. ఇటీవల స్వశక్తితో వ్యాపారాలు మొదలు పెడుతున్నారు. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అనేది రిస్క్‌తో కూడిందే అయినా ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. అందుకే మహిళల ఉత్తమ కెరీర్స్‌లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కూడా ఒకటిగా ఉంది. ప్రస్తుతం ప్రభుత్వాలు మహిళలను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహించడానికి అనేక పథకాలను అమలు చేస్తున్నాయి. ఆ దిశగా కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల మంత్రిత్వ శాఖ 'ఉదయం సఖి' కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది.

మై ఇంటర్న్‌షిప్

ఇండియాలో అమ్మాయి..
జపాన్‌లో ఇంటర్న్‌షిప్

ఐఐటీ-మండి విద్యార్థి కోమల్ మహాలే ఇంటర్న్‌షిప్ అనుభవాలు

ఐఐటీ మండీలో బీటెక్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న కోమల్ మహాలే.. జపాన్‌లోని టొనిచీ ప్రింటింగ్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేశారు. సహజంగా ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థి.. కంపెనీకి వెళ్లి పని చేయాల్సి ఉంటుంది. కానీ కోవిడ్ నేపథ్యంలో.. కోమల్‌కు రిమోట్/వర్చువల్ ఇంటర్న్‌షిప్(ఉన్నచోటు నుంచే పనిచేయడం) చేయాల్సి వచ్చింది. తన ఇంటర్న్‌షిప్ అనుభవాలు కోమల్ మాటల్లోనే..

ఇది నా ఫస్ట్ ఇంటర్న్‌షిప్

ఐఐటీలో చదువుకోవడం నా కల. అందుకోసం చాలా కష్టపడి ఐఐటీ-మండిలో ఇంజనీరింగ్ సీటు తెచ్చుకున్నాను. బీటెక్‌లో భాగంగా నేను జపాన్ రాజధాని టోక్యోలోని టొనిచీ ప్రింటింగ్ లిమిటెడ్‌లో రెండు నెలల పాటు 'రిమోట్ ఇంటర్న్‌షిప్' పూర్తి చేశాను. కోవిడ్ కారణంగా వర్చువల్ విధానంలో పని చేయాల్సి వచ్చింది. ఈ సమయంలో నేను వెబ్ బేస్డ్ బిజినెస్ కార్డ్ మేనేజ్‌మెంట్ అప్లికేషన్ డెవలప్ చేశాను. ఈ ఇంటర్న్‌షిప్ చేస్తున్నప్పుడు జపాన్ కంపెనీ సిబ్బంది ఎంతో సహకరించారు. వర్చువల్ ఇంటర్న్‌షిప్ పూర్తిచేయడంలో స్నేహపూరిత వాతావరణం కల్పించి.. ఒత్తిడి లేకుండా చేశారు. రోజువారీ వర్చువల్ సమావేశాల ద్వారా కంపెనీ, కార్యాలయ వాతావరణం, జపాన్ సంస్కృతి, అక్కడి ఆహారం వంటి విషయాలు ఎన్నో తెలుసుకున్నాను. మనం ఎక్కడ పనిచేసినా వారి సంస్కృతి గురించి తెలుసుకొని గౌరవిస్తే.. మనతోపాటు మన దేశాన్ని కూడా అక్కడి వారు చాలా గౌరవిస్తారు.

సవాళ్లు ఎదుర్కొన్నా

ప్రపంచమంతా కోవిడ్-19 విజృంభిస్తున్న సమయంలో ఇంటర్న్‌షిప్ చేయాల్సి రావడం పెద్ద సవాలు. కోవిడ్ కారణంగా కంపెనీ రిమోట్ ఇంటర్న్‌షిప్‌కు అవకాశం ఇచ్చింది. దాంతో ఇంటి నుంచే పని చేయాల్సి వచ్చింది. ఇంట్లో తరచుగా విద్యుత్ కోతలు, ఇంటర్నెట్/నెట్‌వర్క్ సమస్యలు ఎదురయ్యేవి. పైగా ఇండియా, జపాన్ మధ్య టైమ్ జోన్ వ్యత్యాసం మరొక అవరోధం. ఈ సవాళ్లన్నింటినీ సహనంతో అధిగమించాను.

టెక్నాలజీలో టాప్ జపాన్

జపాన్ సాంకేతిక పరిజ్ఞానం గురించి అందరికీ తెలిసిందే. టెక్నాలజీ పరంగా వారు ఎంతో ముందుంటారు. అలాంటి దేశంలో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం రావడం వల్ల నేను ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోగలిగాను. సరికొత్త టెక్నాలజీతో పాటు డీబగ్గింగ్ స్కిల్స్, కోడ్ రాయడం, టైమ్ మేనేజ్‌మెంట్, టీమ్ వర్క్ వంటి వాటిలో జపనీస్‌కు ఎంతో నైపుణ్యం ఉంది. ఇతరులకు నేర్పించేందుకు కూడా వారు ఆసక్తి చూపుతారు. ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా కార్పొరేట్ లైఫ్, ప్రొఫెషనల్ వర్కింగ్‌పై నాకు అవగాహన వచ్చింది.

సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడతా

నేను సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విభాగంలో పనిచేయాలనుకుంటున్నాను. నేను చదివేది ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కాబట్టి సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించేందుకు నేను మరింత శ్రమించాలి. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి నైపుణ్యాలు మెరుగుపరచుకునేందుకు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ప్రాజెక్టుల్లో పనిచేయాలనుకుంటున్నాను. జపాన్ కంపెనీలో పనిచేయడం ద్వారా స్కిల్స్‌ను చాలావరకు మెరుగుపరుచుకున్నాను. టెక్నాలజీ పరంగా ఇంకా నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. ఆ దిశగా ప్రయత్నిస్తున్నాను. ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ చాలా అవసరం. ప్రస్తుత కరోనా పరిస్థితుల్లో అటు కంపెనీలు.. ఇటు విద్యార్థులు రిమోట్ ఇంటర్న్‌షిప్స్‌కే ఆసక్తి చూపిస్తున్నారు!!

ఆఫ్‌బీట్ కెరీర్స్

ఇష్టంగా.. ఉద్యోగం!

ఎక్కువ మంది ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి కోర్సుల్లో చేరుతుంటే.. మనమూ ఇష్టమున్నా లేకున్నా.. అటువైపే వెళ్లాల్సిన అవసరం లేదు. మన మనసుకు నచ్చిన మార్గం ఏదో మనం ఎంచుకోవచ్చు. మనకు ఇష్టమైన వ్యాపకాన్నే కెరీర్‌గా మలచుకోవచ్చు. ట్రావెల్ ఫోటోగ్రఫీ, వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్, వెడ్డింగ్ ప్లానర్ వంటి ఆఫ్‌బీట్ కోర్సులతో ఇప్పుడు అనేకమంది ఉపాధి సొంతం చేసుకుంటున్నారు. అవకాశాలకు వేదికగా నిలుస్తున్న ఆయా హాఫ్‌బీట్ కెరీర్స్ గురించి తెలుసుకుందాం..

ట్రావెల్ ఫొటోగ్రఫీ

ప్రకృతిని ప్రేమించేవారికి.. ప్రయాణాలంటే ఇష్టపడేవారికి చక్కగా సరిపోయే కెరీర్.. ట్రావెల్ ఫొటోగ్రఫీ. ఇటీవల కాలంలో యూట్యూబ్ చానెల్స్ పెరగడంతో చాలామంది యువత వివిధ ప్రాంతాలను సందర్శించి అక్కడి విశేషాలతో ఫోటోలు, వీడియోలను అప్‌లోడ్ చేస్తున్నారు. అక్కడి వాతావరణ పరిస్థితులు, ప్రజల జీవన విధానం, సంస్కృతి, ఆచార సంప్రదాయాలను, చరిత్రను తమ కెమెరాల్లో బంధించి ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు. సునిశిత దృష్టి, అవగాహన, ప్రెజెంటేషన్ వంటి నైపుణ్యాలుంటే.. చక్కటి ట్రావెల్ ఫొటోగ్రాఫర్‌గా రాణించొచ్చు. ఇందులో వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీని ఇష్టపడేవారు ఎక్కువ మందే ఉన్నారు. ట్రావెల్ అండ్ టూరిజం, వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీలో రెండు నెలల బేసిక్ కోర్సు నుంచి ఏడాది కాలపరిమితి గల డిప్లొమా కోర్సులు సైతం అందుబాటులో ఉన్నాయి. అనేక సంస్థలు పదోతరగతి విద్యార్హతతోనే శిక్షణనిస్తున్నాయి. ఎడెక్స్, మూక్ వంటి వేదికలు కూడా ఫొటోగ్రఫీలో ఆన్‌లైన్ కోర్సులను అందిస్తున్నాయి.

శిక్షణనిచ్చే సంస్థలు

◆ ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫిక్ కౌన్సిల్, ఢిల్లీ; ◆ త్రివేణి కళా సంఘం, ఢిల్లీ; ◆ శ్రీ అరబిందో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్స్; ◆ గ్లేవియర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కమ్యూనికేషన్స్, ముంబై; ◆ ఫొటోగ్రఫిక్ ఆసోసియేషన్ ఆఫ్ డమ్‌డమ్, కోల్‌కతా; ◆ క్రియేటివ్ హట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫొటోగ్రఫీ, కొట్టయామ్; ◆ హామ్‌టెక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ ఎడ్యుకేషన్, హైదరాబాద్; ◆ పిక్సెల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫొటోగ్రఫీ, హైదరాబాద్.

వెడ్డింగ్ ప్లానర్

ఇంట్లో వేడుక జరగాలంటే అందుకు కావాల్సిన ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలి. అది వివాహమైనా.. గృహ ప్రవేశమైనా.. పుట్టిన రోజైనా సరే ఏర్పాట్లు అదిరిపోవాలని కోరుకుంటారు. ఇంటి అలంకరణ నుంచి విందు వరకూ.. ప్రతీదీ ఎంతో చక్కగా ఉంటేనే అతిథులను ఆకట్టుకోగలం. గత కొన్నేళ్లుగా ఇలాంటి వేడుకలను ఈవెంట్ నిర్వాహకులకు అప్పగిస్తున్నారు. ఆర్థిక స్థాయిని బట్టి ఏర్పాట్లు ఉంటాయి. యజమానులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వీరే అన్నీ చూసుకుంటారు. దాంతో మధ్య తరగతి కుటుంబాల్లో సైతం తమ ఇంట్లో వేడుకలు చేసే బాధ్యతను నిర్వాహకులకే అప్పగిస్తున్నారు. ఇటీవల వివాహ వేడుకలు భారీగా నిర్వహిస్తుండటంతో వెడ్డింగ్ ప్లానర్స్ అవసరం పెరిగింది. టీమ్ లీడింగ్ ఎబిలిటీ, సంప్రదాయాలపై ఆవగాహన, సందర్భానికి, వేడుకకు తగ్గట్టు ఏర్పాట్లు చేసే నైపుణ్యం ఉంటే.. వెడ్డింగ్ ప్లానర్‌గా మారవచ్చు. ఇందుకోసం శిక్షణనిచ్చే సంస్థలు కూడా ఉన్నాయి. దీన్ని

కెరీర్‌గా మార్చుకొని అద్భుతమైన ఆదాయం పొందే అవకాశం ఉంది. ఇంటర్మీడియెట్ అర్హత ఉన్నవారు వెడ్డింగ్ ప్లానర్ కోర్సులో చేరి.. శిక్షణ పొందొచ్చు.

శిక్షణనిచ్చే సంస్థలు

◆ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఈవెంట్ మేనేజ్‌మెంట్, పుణే; ◆ వెడ్డింగ్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, ఢిల్లీ; ◆ నేషనల్ అకాడమీ ఆఫ్ ఈవెంట్ మేనేజ్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్; ◆ క్రాఫ్ట్ ఫిల్మ్‌స్కూల్, ఢిల్లీ;-ది వెడ్డింగ్ అకాడమీ, ముంబై; ◆ ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఈవెంట్ మేనేజ్‌మెంట్; ◆ రచనోత్సవ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్; ◆ గురుకుల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఈవెంట్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్.

వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్

టీవీలో ప్రకటనలు వస్తుంటే చానెల్ మార్చేద్దామనుకున్నవారు.. కొన్ని గొంతులు వినగానే అలాగే ఉండిపోతారు. ఇదంతా వారివారి కంఠస్వరాల మహిమే. తెరపై కనిపించేది ఒకరైతే.. వారికి గొంతు అరువు ఇచ్చేది ఇంకొకరు. వారినే 'వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్' అంటారు. ఇప్పుడు వీరికి ఎంతో డిమాండ్ ఉంది. చక్కటి కంఠస్వరంతో పాటు ఆయా భాషలో అద్భుతంగా మాట్లాడగలగడం, సంభాషణల్లో నవరసాలను పలికిస్తూ భావవ్యక్తీకరణ చేసేవారి కోసం ప్రకటనకర్తలు ఎదురు చూస్తున్నారు. చలనచిత్ర, టీవీ మాధ్యమాలు పెరిగాయి. ఆన్‌లైన్ చానెళ్లు కూడా అధికంగా వస్తున్నాయి. ఇక ఎఫ్ఎం రేడియోలు సరేసరి. ఈ మాధ్యమాలన్నీ చక్కగా మాట్లాడేవారికి ఆహ్వానం పలుకుతున్నాయి. వాయిస్ ఓవర్/డబ్బింగ్ ఆర్టిస్టులుగా ఈ రంగంలో ప్రవేశించాలనుకునేవారికి అర్హత.. భావాలను చక్కగా పలికించే చక్కటి కంఠస్వరం కలిగి ఉండటమే! కొద్దిపాటి శిక్షణతో అద్భుతంగా రాణించవచ్చు. భాషను బట్టి శిక్షణనిచ్చే సంస్థలు చాలానే ఉన్నాయి.

శిక్షణ ఇచ్చే ఇన్‌స్టిట్యూట్‌లు

◆ ఇండియన్ వాయిస్ ఓవర్స్, ముంబై; ◆ ఫిల్మిట్ అకాడమీ, ముంబై; ◆ వాయిస్ బజార్, ముంబై; ◆ ఎఫ్‌టీఐహెచ్, హైదరాబాద్/ విజయవాడ; ◆ సూత్రధార్, హైదరాబాద్

తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంప్రదాయ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులను దూరవిద్యావిధానంలో నిర్వహిస్తారు. ప్రవేశ పరీక్ష లేదు. యోగా కోర్సులకు తప్ప మిగతావాటికి వయోపరిమితి నిబంధనలు లేవు. విదేశీ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

సంస్కృత విశ్వవిద్యాలయంలో

దూరవిద్య కోర్సులు

ప్రాక్ - శాస్త్రి

- ఇది ప్రీ-డిగ్రీ ప్రోగ్రామ్. ఇంటర్మీడియెట్‌కు సమానం. ఈ కోర్సు వ్యవధి రెండేళ్లు.
- జూన్ 1 నాటికి 15 ఏళ్ళు నిండి ఉండాలి.

అర్హత వివరాలు:

- ఇంగ్లీషు ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి
- సీబీఎస్ఈ / ఎస్ఎస్సీ / ఓఎస్ఎస్సీతోపాటు చిత్తూరులోని సంస్కృత భాషా ప్రచార సభ వారి అభిజ్ఞ పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
- న్యూఢిల్లీలోని రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ లేదా వారణాసిలోని సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయం నుంచి పూర్వ మాధ్యమ పరీక్ష పాసైన వారూ దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించే సంస్కృత ప్రవేశ పరీక్షలో అర్హత పొందినవారు కూడా అర్హులే.
- మహర్షి సాందీపని రాష్ట్రీయ వేద విద్యా ప్రతిష్టాన్ వారి వేద భూషణ్ సర్టిఫికెట్ పొందినవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

సమ్మానిత శాస్త్రి

- ఇది బీఏ ఆనర్స్ కోర్సుకు సమానం. కోర్సు వ్యవధి మూడేళ్లు. ఇందులో ఆరు సెమిస్టర్లు ఉంటాయి.
- జూన్ 1 నాటికి 17 ఏళ్ళు నిండి ఉండాలి.

అర్హతల వివరాలు:

- దేశంలోని సంస్కృత విద్యాలయాల్లో ప్రాక్ శాస్త్రి, ఉత్తర మాధ్యమ, మాధ్యమ, వర్తితోపాధ్యాయ, ఉప శాస్త్రి, సాహిత్య తదితర కోర్సులు చేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఇంగ్లీషు ఒక సబ్జెక్టుగా సంస్కృతంలో డిప్లొమా చేసినవారు, సంస్కృతం ఒక సబ్జెక్టుగా ఇంటర్మీడియెట్ చదివినవారు కూడా అర్హులే.
- బీఏ ఆనర్స్ (సంస్కృతం) కోర్సులో ప్రవేశానికి కూడా ఇవే అర్హతలు వర్తిస్తాయి.

ఆచార్య

- ఇది పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్. ఎంఏ (సంస్కృతం) కోర్సుకు సమానం. కోర్సు వ్యవధి రెండేళ్లు. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి.
- స్పెషలైజేషన్లు: సాహిత్యం, పురాణేతిహాసాలు, ధర్మశాస్త్రం, సాంఖ్య యోగా.
- జూన్ 1 నాటికి 20 ఏళ్ళు నిండి ఉండాలి.

అర్హతల వివరాలు:

- శాస్త్రి కోర్సు ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. సంస్కృతం ద్వితీయ భాషగా డిగ్రీ కోర్సులు పూర్తిచేసినవారు కూడా అర్హులే.
- శిరోమణి మధ్యమ, శాస్త్ర భూషణ, విద్యా ప్రవీణ, విద్యాలంకార & వేదాలంకార, విద్వత్ మధ్యమ పరీక్షలు రాసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

పీజీ డిప్లొమా ఇన్ యోగా విజ్ఞాన్

- కోర్సు వ్యవధి ఏడాది. ఇది ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది.
- వయసు: జూన్ 1 నాటికి 45 ఏళ్లలోపు ఉండాలి.
- అర్హత: ఏదైనా డిగ్రీ కోర్సు ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- **దరఖాస్తు విధానం:** అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకొని పూర్తిగా నింపాలి. విద్యార్హతలు, వయసు సంబంధిత ధృవపత్రాలు, ఆధార్ కార్డు కాపీ జతచేసి కింది చిరునామాకు రిజిస్టరు పోస్టు ద్వారా పంపాలి.
- చిరునామా: ది డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి - 517507.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
- వెబ్‌సైట్: www.nsktu.ac.in

భిన్నాభిప్రాయాలు

జేఈఈ మెయిన్ నాలుగో రోజు విశ్లేషణ

జేఈఈ మెయిన్ నాలుగో రోజు రెండు షిఫ్ట్‌లపై వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కెమిస్ట్రీ మొదటి నుంచీ సులువుగానే ఉంటోంది. బీఈ / బీటెక్‌లో ప్రవేశానికి సంబంధించి మాత్రం ఇది మూడో రోజే. మొదటి రోజును బీఆర్క్, బీప్లానింగ్ కోసం ప్రత్యేకించిన విషయం తెలిసిందే. ఫిజిక్స్ కెమిస్ట్రీ, మేథ్స్ సబ్జెక్టుల్లో ఒక్కోదాని నుంచి 25 చొప్పున మొత్తం 75 ప్రశ్నలు అడుగుతారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు చొప్పున 300 మార్కుల పేపర్. కాలవ్యవధి మూడు గంటలు.

- పేపర్‌ను మొత్తంగా చూసుకుంటే బ్యాలెన్స్‌డ్, మోడరేట్‌గా ఉంది. గడచిన రోజుల్లో జరిగిన పరీక్షతో పోల్చుకుంటే మాత్రం ప్రశ్నల నిడివి ఎక్కువగా ఉంది.
- మేథ్స్‌లో కాలిక్యులేషన్ ఎక్కువగా ఉన్నాయి. ప్రశ్నలు పెద్దగానే అడిగారు. ఫలితంగా ఇచ్చిన గంట సరిపోలేదని పలువురు విద్యార్థులు అంటున్నారు. ఈ సెషన్‌లో మేథ్స్ గేమ్ ఛేంజర్‌గా అదే సమయంలో తెలివైనవారికి స్కోరింగ్ సబ్జెక్టుగా ఉందని విశ్లేషిస్తున్నారు. రెండో షిఫ్ట్‌కు సంబంధించి కొందరు మోడరేట్, మరి కొందరు సులువుగా ఉందని చెబుతున్నారు.
- ఫిజిక్స్ మోడరేట్‌గా ఉంది. మేథ్స్‌తో పోల్చుకుంటే తేడా స్పష్టంగా తెలుస్తోంది. దాదాపుగా అన్ని టాపిక్స్‌ను కవర్ చేశారు. ఎలక్ట్రోస్టాట్, మెకానిక్స్, ఆప్టిక్స్, మోడ్రన్ ఫిజిక్స్ నుంచి వచ్చాయి. ఇంటీజర్ తరహా ప్రశ్నలు క్యాలిక్యులేషన్స్‌తో ఉన్నాయి. రెండో షిఫ్ట్‌లో ఫిజిక్స్ కష్టంగా ఉందని, వివిధ ప్రశ్నలను సాల్వ్ చేసేందుకు ఎక్కువ సమయం పట్టిందని విద్యార్థులు చెబుతున్నారు. ఈ షిఫ్ట్‌లో విద్యార్థుల భవితను ఫిజిక్స్ నిర్దేశిస్తుందని అని కూడా అంటున్నారు.
- కెమిస్ట్రీ మొదటి రోజు నుంచీ సులువుగానే వస్తోంది. ఈ రోజు ఒక్క థియరీ నుంచే ఎక్కువగా అడిగారు. ఫిజికల్, ఇనార్గానిక్ కంటే ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చాయని సమాచారం. రెండో షిఫ్ట్ కూడా అదే మాదిరిగా ఉంది.

- నిపుణుల బృందం

ఈసీఐఎల్‌లో 285 ట్రేడ్ అప్రెంటిస్‌లు

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఈసీఐఎల్) ట్రేడ్ అప్రెంటిస్ షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది. వివిధ ట్రేడుల్లో మొత్తం 285 సీట్లు ఉన్నాయి. వీటిలో 12 సీట్లను దివ్యాంగులకు కేటాయించారు. తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్నవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.

ట్రేడ్‌లవారీ ఖాళీలు

ఎలక్ట్రీషియన్	38
ఎలక్ట్రానిక్ మెకానిక్	81
ఫిట్టర్	80
ఆర్‌అండ్ ఏసీ	7
ఎంఎంవీ	3
టర్నర్	9
మెషినిస్ట్	12
ఎంఎం టూల్ మెయింటెనెన్స్	4
కార్పెంటర్	7
కోపా	10
డీజిల్ మెకానిక్	5
ప్లంబర్	3
ఎస్ఎండబ్ల్యూ	3
వెల్టర్	16
పెయింటర్	7

అర్హత - ఎంపిక

సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కోర్సుకు ఎన్‌సీవీటీ గుర్తింపు ఉండాలి. అక్టోబరు 11 నాటికి 18 ఏళ్ల నిండి ఉండాలి. ఐటీఐ కోర్సులో వచ్చిన మార్కుల ఆధారంగా సీటు కేటాయిస్తారు. సెప్టెంబరు 24 నుంచి 30 వరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులు ట్రైనింగ్‌లో చేరే సమయంలో ఇద్దరు గెజిటెడ్ ఆఫీసర్లు ధ్రువీకరించిన కాండక్ట్ సర్టిఫికెట్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను సమర్పించాలి. అక్టోబరు 12 నుంచి అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్ ప్రారంభమవుతుంది. ట్రైనింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు చివర్లో నేషనల్ కౌన్సిల్ ఫర్ ట్రైనింగ్ సంబంధిత ట్రేడ్‌ల్లో టెస్ట్ నిర్వహిస్తుంది. అందులో ఉత్తీర్ణులైనవారికి నేషనల్ కౌన్సిల్ నుంచి సర్టిఫికెట్ జారీ చేస్తుంది.

స్టయిపెండ్

ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, ఫిట్టర్, ఆర్ అండ్ ఏసీ, ఎంఎంవీ, టర్నర్, మెషినిస్ట్, ఎంఎం టూల్ మెయింటెనెన్స్ ట్రేడ్ అభ్యర్థులకు శిక్షణ కాలంలో రూ.8050, మిగతా ట్రేడ్స్ వారికి రూ.7700 స్టయిపెండ్‌గా చెల్లిస్తారు. అప్రెంటిస్‌షిప్ వ్యవధి ఒక సంవత్సరం.

దరఖాస్తు విధానం

అర్హులైన అభ్యర్థులు తొలుత మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంట్రపెన్యూర్‌షిప్ (ఎంఎస్‌డీఈ) అధికారిక ఆన్‌లైన్ వెబ్ పోర్టల్ www.apprenticeshipindia.orgలో తమ వివరాలు నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ నంబర్ పొందాలి. అదే వెబ్ పోర్టల్ నుంచి ఈసీఐఎల్ అప్రెంటిస్ ట్రైనింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. లేదా ఈసీఐఎల్ అధికారిక వెబ్‌సైట్ నుంచి కూడా దరఖాస్తు ప్రక్రియను కొనసాగించవచ్చు. భవిష్యత్తు అవసరాల నిమిత్తం రిజిస్టర్డ్ ఆన్‌లైన్ అప్లికేషన్ కాపీ, సీరియల్ నంబర్‌ను భద్రపర్చుకోవడం మేలు.

ECIL RECRUITMENT

సమాచారం

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 19
వేదిక: ELECTRONICS CORPORATION OF INDIA LIMITED, Corporate Learning & Development Centre (CLDC), Nalanda Complex, TIFR Road, ECIL Hyderabad – 500 062. **Email:** hrcldc@ecil.co.in / hrclc@ecil.co.in
వెబ్‌సైట్: www.ecil.co.in

విబిన్న

ఫన్‌డామెంటల్స్



రాత్రి వింత కల వచ్చింది ఏదో..పెద్ద బిల్డింగు దాని ముందు ఓ ఆటస్థలం, పక్కనే చెట్టుకు ఓ బెల్లు, పిల్లలు లైన్లు గా నిలబడి ఏదో పాడుతున్నట్టు.. అంతా గతజన్మ స్మృతిలా అనిపించింది!

ఇట్లు
లాక్డౌన్ తో గతం మరచిన మీ బుడుత

ఆలోచన, చిత్రకల్పన: **రూప**

శభాష్ అభిజయ్!

ఏదైనా పోటీలో ప్రైజ్ మనీ గెలుచుకుంటే ఎవరైనా ఏం చేస్తారు? ఇష్టమైనవి కొనుక్కుంటారు. మిగిలితే డబ్బులు దాచుకుంటారు. కానీ ఎనిమిదేళ్ల అభిజయ్ పొట్లూరి మాత్రం అలా చేయలేదు. తాను గెలుచుకున్న డబ్బులను ఇల్లు, ఆహారం లేని పిల్లల కోసం డొనేట్ చేశాడు.

● లాక్‌డౌన్ సమయంలో అభిజయ్ కరోనా వైరస్‌పై ఒక యానిమేషన్ వీడియోను రూపొందించాడు. తనకున్న ప్రోగ్రామింగ్ స్కిల్స్‌తో ఆ వీడియోను రూపొందించి యూనిసెఫ్ నిర్వహించిన 'కొవిడ్-19 యానిమేషన్' పోటీలకు పంపాడు.

● ఆ పోటీలో ఒక లక్షా ఎనభై వేల రూపాయల నగదు బహుమతిని గెలుచుకున్నాడు. అయితే ఆ డబ్బును ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి లేకుండా బాధపడుతున్న పిల్లల కోసం ఉపయోగించమని తిరిగి యూనిసెఫ్‌కు అందించాడు.

● ఎందుకలా డొనేట్ చేశావు అని అడిగితే... "యూనిసెఫ్ రూపొందించిన కొన్ని వీడియోలు చూశాక నా గుండె తరుక్కుపోయింది. ఎంతోమంది పిల్లలు ఇల్లు లేక రోడ్లపై జీవిస్తున్నారు. తినడానికి తిండి, తాగడానికి నీళ్ల కూడా లేవు. వాళ్లకి ఎంతో కొంత సహాయం చేసిన వాణ్ణి కావాలని అనిపించింది. అందుకే డబ్బులు ఇచ్చేశా" అని అన్నాడు అభిజయ్. ఈ చిన్నారి చేసిన పనికి సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

డైలీ సుడోకు - 476

		6		2	1		5	3
2	5				7		8	
7								
3			4					
1								6
					5			7
								9
	1		9				2	4
9	4		7	8		3		

సుడోకు - 475 సమాధానం

3	4	5	9	6	8	2	7	1
6	8	7	2	1	4	5	9	3
2	1	9	3	7	5	6	8	4
5	7	3	6	8	1	4	2	9
1	2	8	4	3	9	7	6	5
4	9	6	5	2	7	1	3	8
9	6	1	8	5	2	3	4	7
7	3	4	1	9	6	8	5	2
8	5	2	7	4	3	9	1	6

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

అందరికీ విద్య

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ అడ్మిషన్ నోటిఫికేషన్

అందరికీ విద్య అన్న ఆశయంతో ఏర్పాటైన విశిష్ట సంస్థ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం. డిగ్రీ, డిప్లొమా కోర్సులతో ఆరంభమైన ఈ సంస్థ, ఇబ్బడిముబ్బడిగా కోర్సులు పెంచుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో దూరవిద్యకు తిరుగులేని చిరునామాగా మారింది. రెండు రాష్ట్రాల్లో కలపి 213 స్టడీ సెంటర్లు, 23 రీజనల్ కోఆర్డినేషన్ సెంటర్లు ఉన్నాయి. ఇంటరాక్టివ్ లెర్నింగ్‌కు అనుకూలంగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాల్లో కోర్సు మెటీరియల్‌ను రూపొందించింది. స్టడీ మెటీరియల్, కాంటాక్ట్ తరగతులు, అసైన్‌మెంట్లు, సైన్స్ కోర్సులకు ప్రాక్టికల్స్, పరీక్షలు ఆధారంగా కోర్సు మొత్తం ఉంటుంది. ప్రస్తుతం ఈ విద్యా సంస్థ వివిధ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేసింది.



యూజీ ప్రోగ్రామ్

బిఎ, బీకామ్, బీఎస్సీ కోర్సులను ఆఫర్ చేస్తోంది. రెండేళ్ళ ఇంటర్/మూడేళ్ళ పాలిటెక్నిక్ డిప్లొమా లేదా యూనివర్సిటీ నిర్వహించే ఎలిజిబిలిటీ టెస్ట్‌లో అర్హత సాధించిన వ్యక్తులు ఈ కోర్సులో చేరవచ్చు. ఏటా రూ.2000 ఫీజు కాగా సైన్స్ విద్యార్థులు ప్రాక్టికల్ ఫీజుగా సబ్జెక్టుకు రూ.1200 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

పీజీ ప్రోగ్రామ్‌లు

- **ఎంబిఎ:** కనీసం 50 శాతం, రిజర్వ్‌డ్ వర్గాలు 45 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులు కావాలి. తెలంగాణ/ ఏపీ నిర్వహించే ఐసెట్‌లో ర్యాంకు పొంది ఉండాలి.
- **ఎమ్మే:** ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్, ఇంగ్లీష్, తెలుగు, హిందీ, ఉర్దూ.
- **ఎంకామ్**
- **ఎమ్మెస్సీ:** మేథమెటిక్స్/ అప్లయిడ్ మేథమెటిక్స్, సైకాలజీ, బోటని, కెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, ఫిజిక్స్, జువాలజీ.

(మెజారిటీ కోర్సులకు సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు)

- ఎంఎల్ఐఎస్సీ
- బిఎల్ఐఎస్సీ

పీజీ డిప్లొమాలు

- మార్కెటింగ్ మేనేజ్‌మెంట్
- బిజినెస్ ఫైనాన్స్
- ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్
- రైటింగ్ ఫర్ మాస్ మీడియా ఇన్ తెలుగు
- హ్యూమన్ రైట్స్
- కల్చర్ అండ్ హెరిటేజ్ టూరిజం
- ఉమన్స్ స్టడీస్

(డిగ్రీ ఉత్తీర్ణులు ఈ డిప్లొమాలు చేయవచ్చు.)

సర్టిఫికెట్ కోర్సులు

- ఫుడ్ అండ్ న్యూట్రిషన్
- లిట్రసీ అండ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్
- ఎన్‌జీవోస్ మేనేజ్‌మెంట్
- ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్

సమాచారం

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 10
- **ట్యూషన్ ఫీజు చెల్లింపునకు చివరి తేదీ:** సెప్టెంబరు 24
- **వెబ్‌సైట్:** https://www.braouonline.in
- **హెల్ప్‌లైన్ నంబర్లు:** 7382929570/580/590/600

జేఈఈ మెయిన్ అయిదో రోజు విశ్లేషణ

జేఈఈ మెయిన్ అయిదో రోజు శనివారం మొత్తమ్మీద మోడరేట్ ఉందని విద్యార్థులు అంటున్నారు. ఈ నెల 1న బి.ఆర్క్, బి.ప్లానింగ్ కోసం, 2 నుంచి వరుసగా బీఈ/ బీటెక్‌లో ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రోజుకు రెండు విడతలుగా ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ పరీక్షలు నేటితో ముగియనున్నాయి. కొవిడ్ నేపథ్యంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ రోజూ ఎన్‌టిఎ టెస్టులను నిర్వహిస్తోందని సమాచారం.

మేథ్స్ మొదటి సెషన్‌లో మోడరేట్‌గా ఉంది. దాదాపుగా అన్ని చాప్టర్లలోని కాన్సెప్టులను అడిగారు. ఆల్జీబ్రాకు తక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. కోఆర్డినేట్ జామెట్రీ, కాలిక్యులస్‌లోని అన్ని చాప్టర్ల నుంచి ప్రశ్నలు వచ్చాయి. న్యూమరికల్ ఆధారిత ప్రశ్నల నిడివి ఎక్కువగా ఉండటమే కాకుండా కాలిక్యులేషన్స్ కూడా అధికంగా ఉన్నాయి. రెండో సెషన్‌లో మేథ్స్ కష్టంగా ఉంది. ప్రశ్నలు కూడా ట్రిక్కీగా ఉన్నాయి.

ఫిజిక్స్ కూడా మోడరేట్‌గానే ఉంది. న్యూమరికల్ ఆధారిత ప్రశ్నల్లో కొన్నింటి నిడివి అదేవిధంగా కాలిక్యులేషన్స్ ఎక్కువగా ఉన్నాయి. మెకానిక్స్, మోడ్రన్ ఫిజిక్స్ నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చాయి. రెండో సెషన్‌లో మిలిగిన రెంటితో పోల్చుకుంటే ఫిజిక్స్ బాగా కష్టంగా ఉందని విద్యార్థులు చెబుతున్నారు.

న్యూమరికల్ ప్రశ్నల నిడివి ఎక్కువ!

కెమిస్ట్రీ సులువు నుంచి మోడరేట్‌గా ఉంది. ఫిజికల్, ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి ఎక్కువ ప్రశ్నలు అడిగారు. ఎక్కువగా థియరీ ఆధారిత ప్రశ్నలు. ఎన్‌సిఇఆర్‌టి స్థాయిలోనే ప్రశ్నలు ఉన్నాయి. ఈ సబ్జెక్టులోనూ న్యూమరికల్ ఆధారిత ప్రశ్నల్లో కొన్నింటి నిడివి అదేవిధంగా కాలిక్యులేషన్స్ ఎక్కువగా ఉన్నాయి. రెండో సెషన్‌లో ఆర్గానిక్, ఇనార్గానిక్ కెమిస్ట్రీలోని యూనిట్లకు సమప్రాధాన్యం ఇచ్చారు.

టఫ్ అంటే మేథ్స్, ఫిజిక్స్ కొద్దిగా కష్టంగా ఉన్నాయి. ఆ రెంటితో పోల్చుకుంటే కెమిస్ట్రీ సులువుగా ఉంది. మొత్తంగా తీసుకున్నప్పుడు ఈ సెషన్ మోడరేట్‌గా ఉందని విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు.

- ఫిట్జీ బృందం

నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌పీసీఎల్) ట్రైనీ ఇంజనీర్లు, ఆఫీసర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంజనీరింగ్, హ్యూమన్ రిసోర్స్, ఫైనాన్స్, లా విభాగాల్లో మొత్తం 86 పోస్టులను ప్రకటించింది. ఇంజనీరింగ్ విభాగాలకి గేట్ 2020; మిగిలిన వాటికి నెట్, క్లాట్, సీఏ / సీఎంఏ స్కోర్ల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ట్రైనీ ఉద్యోగాలు

ట్రైనీ ఇంజనీర్లు

సివిల్

- ఈ విభాగంలో 30 ఖాళీలు ప్రకటించారు. వీటిలో 5 బ్యాక్‌లాగ్ ఖాళీలు ఉన్నాయి.
- ఎస్సీలకు 8, ఎస్టీలకు 1, ఓబీసీలకు 7, ఈడబ్ల్యుఎస్ వర్గానికి 2, జనరల్ అభ్యర్థులకు 12 ఖాళీలను కేటాయించారు.

మెకానికల్

- ఈ విభాగంలో 21 ఖాళీలు ప్రకటించారు. వీటిలో 1 బ్యాక్‌లాగ్ ఖాళీ ఉంది.
- ఎస్సీలకు 1, ఎస్టీలకు 1, ఓబీసీలకు 4, ఈడబ్ల్యుఎస్ వర్గానికి 2, జనరల్ అభ్యర్థులకు 13 ఖాళీలను కేటాయించారు.
- ప్రొడక్షన్, థర్మల్, మెకానికల్ అండ్ ఆటోమేషన్ ఇంజనీరింగ్ విభాగాలను కూడా దీనిలోనే కలిపారు.
- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో కనీసం 60 శాతం మార్కులతో బిఈ / బీటెక్ / బీఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. 2013 మే 31 నాటికి ఎన్‌రోల్ అయిన ఏఎంఐఈ అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

ట్రైనీ ఆఫీసర్లు

హ్యూమన్ రిసోర్స్

- ఈ విభాగంలో 5 ఖాళీలు ఉన్నాయి. ఎస్సీలకు 1, జనరల్ అభ్యర్థులకు 4 ఖాళీలను కేటాయించారు.
- **అర్హత:** హ్యూమన్ రిసోర్స్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ అండ్ లేబర్ రిలేషన్స్, ఇండస్ట్రియల్ రిలేషన్స్, పర్సనల్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో పీజీ/ పీజీ డిప్లొమా / పీజీడీఎం పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
- పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ స్పెషలైజేషన్‌తో రెండేళ్ల పీజీ (సోషల్ వర్క్) చేసినవారు కూడా అర్హులే.
- మాస్టర్స్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ అండ్ ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్ (ఎంహెచ్ఆర్ఓడీ) ఉత్తీర్ణులు, హెచ్ఆర్ స్పెషలైజేషన్‌తో ఎంబీఏ చేసినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

లా

- ఈ విభాగంలో 8 ఖాళీలు ఉన్నాయి. వీటిలో ఎస్టీలకు 1, ఓబీసీలకు 3, జనరల్ అభ్యర్థులకు 4 ఖాళీలు కేటాయించారు.
- **అర్హత:** బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి మూడేళ్ల ప్రొఫెషనల్ లా డిగ్రీ లేదా అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులు చేసినవారు అర్హులు.

ఫైనాన్స్

- ఈ విభాగంలో 22 ఖాళీలు ప్రకటించారు. వీటిలో 15 బ్యాక్‌లాగ్ ఖాళీలు ఉన్నాయి. ఎస్సీలకు 5, ఎస్టీలకు 12, జనరల్ అభ్యర్థులకు 5 ఖాళీలు కేటాయించారు.
- ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వారి సీఏ కోర్సు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా వారి ఐసీడబ్ల్యుఏ, సీఎంఏ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

ముఖ్య సమాచారం

- వయసు: అక్టోబరు 1 నాటికి 30 ఏళ్లు ఉండాలి.
- ప్రారంభ వేతనం: రూ.50,000
- దరఖాస్తు తేదీ: సెప్టెంబరు 28
- వెబ్‌సైట్: www.nhpcindia.com

కర్నూలులో కాంట్రాక్టు కొలువులు

నేషనల్ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రామ్ (ఎన్‌టీఈపీ) కోసం కర్నూలు జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంస్థ (ఐ - ఆర్ఎన్‌టీసీపీ) కాంట్రాక్టు ఉద్యోగుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 11 పోస్టులు ఉన్నాయి. ఒప్పంద వ్యవధి ఒక సంవత్సరం.

ఉద్యోగాలు: సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ (ఎస్‌టీఎస్) 1, సీనియర్ ట్రీట్‌మెంట్ ల్యాబ్ సూపర్‌వైజర్లు (ఎస్‌టీఎల్ఎస్) 3, డీఆర్ - టీబీ కౌన్సిలర్ 1, టీబీ - హెచ్‌వీలు 3, డీఆర్ - టీబీ స్టాటిస్టికల్ అసిస్టెంట్ 1, ల్యాబ్ టెక్నీషియన్లు 2.

అర్హతలు

- ఎస్‌టీఎస్‌కు సైన్స్ లేదా ఆర్ట్స్ విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. డిగ్రీ / డిప్లొమా (సోషల్ వర్క్ / మెడికల్ సోషల్ వర్క్) ఉత్తీర్ణులకు; బేసిక్ ట్రైనింగ్ కోర్స్ ఫర్ హెల్త్ వర్కర్స్; శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ కోర్సు చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- ఎస్‌టీఎల్ఎస్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు ఇంటర్‌తోపాటు డిప్లొమా (మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ) చేసి ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్స్‌లో ఆర్నెల్ల సర్టిఫికెట్ కోర్సు చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- డీఆర్ - టీబీ కౌన్సిలర్‌కు డిగ్రీ (సోషల్ వర్క్ / సోషియాలజీ / సైకాలజీ) పూర్తిచేసి ఉండాలి. ఈ విభాగాల్లో మాస్టర్స్ / పీజీ డిప్లొమా చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- టీబీ - హెచ్‌వీ పోస్టులకు ఇంటర్ (సైన్స్) పూర్తయి ఉండాలి. శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ కోర్సు చేసినవారికి ప్రాధాన్యమిస్తారు.
- స్టాటిస్టికల్ అసిస్టెంట్‌కు డిగ్రీతోపాటు టైపింగ్ పరిజ్ఞానం అవసరం.
- వయసు: జూలై 1 నాటికి 18 నుంచి 62 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక ప్రక్రియ: దీనికి 100 మార్కులు కేటాయించారు. విద్యార్థతలకు 40 మార్కులు, అదనపు అర్హతలకు 40 మార్కులు, ఆర్ఎన్‌టీసీపీ అనుభవానికి గరిష్ఠంగా 10 మార్కులు, కోర్సు వెయిటేజీకి గరిష్ఠంగా 10 మార్కులు కేటాయించారు. సెలెక్షన్ కమిటీ నిర్ణయం ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
- దరఖాస్తుల పరిశీలన: సెప్టెంబరు 8 నుంచి 14 వరకు
- తుది మెరిట్ జాబితా విడుదల: సెప్టెంబరు 19
- వెబ్‌సైట్: kurnool.ap.gov.in

విబిళ్ళు

కథ

ఆలోచన, చిత్రకల్పన: **రూప**

బీర్బల్ తెలివి

ఓకరోజు అక్బర్ చక్రవర్తి సభలో అడిగిన ప్రశ్న అందరినీ ఆశ్చర్యపరిచింది. సమాధానం ఏం చెప్పాలో తెలియక అంతా తలలు పట్టుకున్నారు. అందరూ ప్రయత్నించారు కానీ చెప్పలేకపోయారు. అప్పుడే సభకు వచ్చిన బీర్బల్ 'ఏంటి విషయం' అని అడిగితే 'ఈ పట్టణంలో మొత్తం ఎన్ని కాకులు ఉన్నాయి' అని అక్బర్ అడిగారు అని ఒకాయన చెప్పాడు. వెంటనే బీర్బల్ నవ్వి, అక్బర్ దగ్గరకు వెళ్లాడు. 'ఈ పట్టణంలో ఇరవై వేల అయిదు వందల ఇరవై మూడు కాకులు ఉన్నాయి' అని సమాధానం చెప్పాడు. 'అంత కచ్చితంగా నీకు ఎలా తెలుసు' అని అక్బర్ అడిగాడు. అప్పుడు బీర్బల్ సైనికులను చెప్పి కాకులను లెక్కించండి. ఒకవేళ నేను చెప్పిన సంఖ్య కన్నా ఎక్కువ ఉంటే అవి వాటి చుట్టాలు అయి ఉంటాయి. పక్క పట్టణం నుంచి వచ్చి ఉంటాయి. ఒకవేళ తక్కువ ఉంటే అవి తమ చుట్టాలను చూడడానికి పక్క పట్టణం వెళ్లి ఉంటాయి' అని తెలివిగా జవాబు చెప్పాడు. బీర్బల్ తెలివికి మెచ్చిన అక్బర్ ముత్యాల దండతో సన్మానించాడు.

బొమ్మ గీయండి



ఏ భాగం ఎక్కడ?

సరైన నీడ ఏది?



దారి కనుక్కోండి!

ఏవి ఎన్ని?

డైలీ సుడోకు - 477

						9	2	
			1			4		
9			2	4				7
8			7			1	5	
6	5		9		1		7	8
	7	4			8			6
3				9	5			1
	8				6			
7	9							

సుడోకు - 476 సమాధానం

4	9	6	8	2	1	7	5	3
2	5	3	6	4	7	9	8	1
7	8	1	5	3	9	4	6	2
3	7	5	4	6	2	1	9	8
1	2	9	3	7	8	5	4	6
8	6	4	1	9	5	2	3	7
5	3	8	2	1	4	6	7	9
6	1	7	9	5	3	8	2	4
9	4	2	7	8	6	3	1	5

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
సోమవారం 7-9-2020

అడ్వాన్స్‌డ్.. అలవోకగా!

జేఈఈ అడ్వాన్స్‌డ్.. ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)ల్లో.. బీటెక్, ఇంటిగ్రేటెడ్ ఎంటెక్, బీటెక్+ఎంటెక్ వంటి డ్యూయల్ డిగ్రీ కోర్సుల్లో.. ప్రవేశానికి మార్గం. ఐఐటీల్లో అడుగు పెట్టాలనుకునే లక్షల మంది విద్యార్థులు.. ఇంటర్‌లో చేరిన తొలిరోజు నుంచే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు సన్నద్ధమవుతుంటారు. కోవిడ్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. పలు మార్పులతో జేఈఈ- అడ్వాన్స్‌డ్-2020 నోటిఫికేషన్ ఇటీవల విడుదలైంది. ఈ నేపథ్యంలో.. జేఈఈ అడ్వాన్స్‌డ్ 2020లో ముఖ్యమైన మార్పులు.. పరీక్షలో విజయానికి అనుసరించాల్సిన మెలకువల గురించి తెలుసుకుందాం..

- మార్పులతో జేఈఈ అడ్వాన్స్‌డ్-2020 నోటిఫికేషన్
- మహిళలకు 20 శాతం సూపర్ న్యూమరరీ సీట్లు
- ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులంతా దరఖాస్తుకు అర్హులే
- సెప్టెంబర్ 27న ఆన్‌లైన్ విధానంలో అడ్వాన్స్‌డ్ పరీక్ష

ఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను ప్రతి ఏటా నిర్వహిస్తారు. 10+2/ఇంటర్మీడియెట్(ఎంపీసీ గ్రూప్) అర్హతతోపాటు, జేఈఈ- మెయిన్ ఫలితాల్లో నిర్దేశిత ప్రతిభ చూపిన విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ పరీక్షకు అనుమతిస్తారు. ఈ ఏడాది కరోనా పరిస్థితుల దృష్ట్యా పలు మార్పులతో తాజాగా నోటిఫికేషన్ విడుదలైంది.

ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులంతా అర్హులే

జేఈఈ అడ్వాన్స్‌డ్-2020లో కీలకమైన మార్పు.. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. గతేడాది వరకు జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు హాజరు కావాలంటే.. ఇంటర్మీడియెట్‌లో 75 శాతం మార్కులు సాధించాలనే నిబంధన ఉండేది. ఈ ఏడాది కరోనా కారణంగా అన్ని రాష్ట్రాలు ఫైనల్ పరీక్షలు నిర్వహించకుండానే ఫలితాలు ప్రకటించాయి. దాంతో 75 శాతం మార్కులు సాధించాలనే నిబంధనను తొలగించారు.

మెయిన్ నుంచి అడ్వాన్స్‌డ్‌కు

- జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినప్పటికీ.. జేఈఈ-మెయిన్ నుంచి అడ్వాన్స్‌డ్‌కు అభ్యర్థులను ఎంపిక చేసే విషయంలో మాత్రం గత నిబంధన కొనసాగనుంది.
- జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు దరఖాస్తు చేసుకోవాలంటే.. ముందుగా జేఈఈ మెయిన్‌లో స్కోర్ సాధించాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్‌లో స్కోర్ ఆధారంగా టాప్ 2.5 లక్షల మందికి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత లభిస్తుంది. అంటే.. ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించినా.. జేఈఈ-మెయిన్‌లో తప్పనిసరిగా టాప్ 2.5 లక్షల మంది జాబితాలో నిలవాల్సిందే.

మహిళా విద్యార్థుల కోసం 20 శాతం అదనపు సీట్లు

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మరో ముఖ్యమైన మార్పు.. దేశంలోని అన్ని ఐఐటీల్లో మహిళా విద్యార్థుల కోసం 20శాతం అదనపు సీట్లు(సూపర్ న్యూమరరీ సీట్లు) కేటాయించనున్నారు. ఐఐటీల్లో అందుబాటులో ఉన్న సీట్లకు అదనంగా 20 శాతం సీట్లు మహిళల కోసం పెంచనున్నారు. 2019-20 గణాంకాల ప్రకారం-జాతీయ స్థాయిలో మొత్తం 23 ఐఐటీల్లో నాలుగోళ్ల బీటెక్, అయిదోళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లలో కలిపి మొత్తం 12,463 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటికి అదనంగా 20 శాతం సీట్లు కేటాయించి.. వాటిని మహిళా విద్యార్థులతో భర్తీ చేస్తారు.

- జేఈఈ-అడ్వాన్స్‌డ్ బులెటిన్ ప్రకారం- ఈ ఏడాది ఐఐటీల్లో అందుబాటులో ఉండే సీట్ల సంఖ్య ఇంకా నిర్ధారణ కాలేదు. గతేడాది సీట్ల వివరాలను పేర్కొనడం జరిగింది.

పరీక్ష కేంద్రాల పెంపు

ఈ ఏడాది జేఈఈ-అడ్వాన్స్‌డ్ పరీక్ష కేంద్రాలను పెంచారు. కోవిడ్ పరిస్థితుల కారణంగా కరోనా వ్యాప్తి నిరోధక చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశంలో 212 నగరాలు/పట్టణాల్లోని సెంటర్లలో పరీక్ష నిర్వహించనున్నారు. గతేడాది కేవలం 171 పట్టణాల్లో మాత్రమే ఈ పరీక్ష జరిగింది. పరీక్ష కేంద్రాల విషయంలో అభ్యర్థులు దరఖాస్తు సమయంలోనే తమ ప్రాధాన్యత క్రమంలో ఎనిమిది సెంటర్లను పేర్కొనాల్సి ఉంటుంది. వచ్చిన దరఖాస్తుల సంఖ్య, మౌలిక సదుపాయాల లభ్యతను పరిగణనలోకి తీసుకొని..పరీక్ష కేంద్రాన్ని కేటాయిస్తారు. గతేడాది వరకు విదేశాల్లోనూ జేఈఈ-అడ్వాన్స్‌డ్‌ను నిర్వహించగా.. ఈ సంవత్సరం కొవిడ్ దృష్ట్యా విదేశాల్లో సెంటర్లను ఏర్పాటు చేయలేదు.

పరీక్షలో మార్పులు ఉంటాయా?

- పరీక్ష పరంగా ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చని.. గతేడాది మాదిరిగానే రెండు పేపర్లుగా పరీక్ష ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
- గతేడాది పేపర్-1, పేపర్-2గా రెండు పేపర్లలో అడ్వాన్స్‌డ్ పరీక్ష నిర్వహించారు.
- ప్రతి పేపర్ 54 ప్రశ్నలు, 186 మార్కులు చొప్పున 372 మార్కులకు జరిగింది.
- ప్రతి పేపర్‌లోనూ మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల నుంచి 18 చొప్పున ప్రశ్నలు అడిగారు. రెండు పేపర్లలోనూ ఒక్కో సబ్జెక్టుకు 62 మార్కులు కేటాయించారు.

సన్నద్ధత

అడ్వాన్స్‌డ్ పరీక్ష స్వరూపంలో ఎలాంటి మార్పులు లేవు. ఎప్పటి మాదిరిగానే ఆన్‌లైన్ విధానం(కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)లో మూడు గంటల వ్యవధిలో మూడు సబ్జెక్ట్‌ల(మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ)లో పరీక్ష నిర్వహించనున్నారు. కాబట్టి విద్యార్థులు మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల సిలబస్‌పై దృష్టిపెట్టి.. పరీక్ష కోణంలో ప్రిపరేషన్ సాగించాలని నిపుణులు సూచిస్తున్నారు.

మ్యాథమెటిక్స్

కోఆర్డినేట్ జామెట్రీ, డిఫరెన్షియల్ కాలిక్యులస్, ఇంటిగ్రల్ కాలిక్యులస్, మాట్రిక్స్ అండ్ డిటర్మినెంట్స్‌తోపాటు 3-డి జామెట్రీ; కో ఆర్డినేట్ జామెట్రీ; వెక్టార్ అల్జీబ్రా; ఇంటిగ్రేషన్; కాంప్లెక్స్ నెంబర్స్; పారాబోలా; ట్రిగ్నోమెట్రిక్ రేషియోస్; క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్; థియరీ ఆఫ్ ఈక్వేషన్స్; పెర్ముటేషన్ అండ్ కాంబినేషన్; బైనామియల్ థీరమ్; లోకస్ అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలి.

కెమిస్ట్రీ

కెమికల్ బాండింగ్, ఆల్కైల్ హలైడ్; ఆల్కహాల్స్ అండ్ ఈథర్, కార్బొనైల్ కాంపౌండ్స్, అటామిక్ స్ట్రక్చర్ అండ్ న్యూక్లియర్ కెమిస్ట్రీ, థర్మోడైనమిక్స్ అండ్ థర్మో కెమిస్ట్రీ అంశాలపై ఎక్కువ దృష్టి సారించాలి. వీటితోపాటు మోల్ కాన్సెప్ట్, కోఆర్డినేషన్ కెమిస్ట్రీ, ఫినాల్స్, పి-బ్లాక్ ఎలిమెంట్స్, అటామిక్ స్ట్రక్చర్, గ్యాసియస్ స్టేట్, ఆల్డిహైడ్స్ అండ్ కీటోన్స్, జనరల్ ఆర్గానిక్ కెమిస్ట్రీ, డీ అండ్ ఎఫ్ బ్లాక్ ఎలిమెంట్స్‌పై పట్టు సాధించాలి.

ఫిజిక్స్

ఎలక్ట్రో డైనమిక్స్, మెకానిక్స్,హీట్ అండ్ థర్మోడైనమిక్స్, మోడ్రన్ ఫిజిక్స్, ఆప్టిక్స్, ఎస్ హెచ్ఎం అండ్ వేవ్స్‌కు ప్రాధాన్యమివ్వాలి. అదే విధంగా సెంటర్ ఆఫ్ మాస్, మూమెంటమ్ అండ్ కొలిజన్; సింపుల్ హార్మోనిక్ మోషన్, వేవ్ మోషన్ అండ్ స్ట్రింగ్ వేవ్స్‌లో లోతైన అవగాహన ఏర్పరచుకుంటే.. మంచి మార్కులు సొంతం చేసుకునే అవకాశముంది.

పునశ్చరణకు ప్రాధాన్యం

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమయంలో విద్యార్థులు అధిక సమయాన్ని పునశ్చరణకే కేటాయించాలి. వాస్తవానికి ఇప్పటికే చాలా వరకు ప్రిపరేషన్ పూర్తి చేసుకొని ఉంటారు. కాబట్టి ఈ సమయంలో పునశ్చరణకు ప్రాధాన్యం ఇస్తూ.. ఆయా టాపిక్స్‌లోని ముఖ్యమైన అంశాలను పాయింటర్స్, షార్ట్ నోట్స్ రూపంలో రాసుకోవాలి. ఇది పరీక్ష ముందు రెడీ రెకనర్స్‌గా ఉపయోగపడుతుంది. ప్రస్తుత సమయంలో కొత్త టాపిక్స్ కోసం సమయం కేటాయించడం సరికాదు. దీనివల్ల ఇప్పటికే చదివిన అంశాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

మాక్ టెస్ట్‌లు, ఆన్‌లైన్ విధానం

అడ్వాన్స్‌డ్ అభ్యర్థులు ప్రస్తుత సమయంలో మాక్ టెస్ట్‌లు, మోడల్ టెస్ట్‌లకు హాజరవడం ద్వారా పరీక్ష హాల్లో మెరుగైన ప్రతిభ చూపొచ్చు. ఆన్‌లైన్ విధానంలో మాక్ టెస్ట్‌లకు హాజరవడం వల్ల కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌పై అవగాహన వస్తుంది. ఇది పరీక్ష హాల్లో అందుబాటులో ఉండే మూడు గంటల సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఉపకరిస్తుంది. కాబట్టి విద్యార్థులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమయంలో కనీసం అయిదు మాక్ టెస్ట్‌లకు హాజరవడం మేలని సబ్జెక్ట్ నిపుణులు సూచిస్తున్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ముఖ్య సమాచారం

- **అర్హత:** 2019 లేదా 2020లో ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత. జేఈఈ మెయిన్‌లో ప్రతిభ.
- **వయో పరిమితి:** అక్టోబర్ 1, 1995 తర్వాత జన్మించి ఉండాలి. ఎస్‌సీ, ఎస్‌టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు అక్టోబర్ 1, 1990 తర్వాత జన్మించి ఉండాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** సెప్టెంబర్ 12, 2020
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** సెప్టెంబర్ 17,2020
- **అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్:** సెప్టెంబర్ 21, 2020 నుంచి సెప్టెంబర్ 27, 2020
- **అడ్వాన్స్‌డ్ పరీక్ష తేది:** సెప్టెంబర్ 27, 2020
- **పేపర్-1:** ఉదయం 9 నుంచి 12 గంటల వరకు; పేపర్-2: మధ్యాహ్నం 2:30-5:30;
- **పరీక్ష ఫలితాల వెల్లడి:** అక్టోబర్ 5, 2020
- **వెబ్‌సైట్:** https://jeeadv.ac.in

ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ప్రత్యేకంగా

ఐఐటీ-ఖరగ్‌పూర్, ఐఐటీ-రూర్కీ, ఐఐటీ(బీహెచ్‌యూ) వారణాసి క్యాంపస్‌లలో అందుబాటులో ఉన్న అయిదేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి.. ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ పేరుతో మరో పరీక్ష నిర్వహిస్తారు. జేఈఈ-అడ్వాన్స్‌డ్ ఫలితాల వెల్లడి తర్వాత ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌కు ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అడ్వాన్స్‌డ్‌లో క్వాలిఫై అయిన వారికి మాత్రమే ఆర్కిటెక్చర్ టెస్ట్ రాసే అర్హత లభిస్తుంది. ఈ పరీక్ష ఒకే పేపర్‌గా మూడు గంటల వ్యవధిలో నిర్వహిస్తారు.

ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ముఖ్య తేదీలు

- **రిజిస్ట్రేషన్:** అక్టోబర్ 5, 2020 నుంచి అక్టోబర్ 6, 2020 వరకు.
- **పరీక్ష తేదీ:** అక్టోబర్ 8, 2020 (ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు)
- **ఫలితాల వెల్లడి:** అక్టోబర్ 11, 2020

రివిజన్‌కే ప్రాధాన్యం

ఇప్పుడు ఉన్న సమయంలో విద్యార్థులు వీలైనంత వరకు రివిజన్‌కే ప్రాధాన్యం ఇవ్వాలి. గత ప్రశ్న పత్రాలను పరిశీలించి.. వెయిటేజీ ఆధారంగా సంబంధిత టాపిక్స్‌పై మరింత దృష్టి పెట్టాలి. మాక్ టెస్ట్‌లు, మోడల్ టెస్ట్‌లకు హాజరు కావాలి.

-ఆర్.కె.వర్మ, డైరెక్టర్, రెసోనెన్స్ అకాడమీ

డిగ్రీ చదువులకు కొత్త రూపు

తెలంగాణ డిగ్రీ చదువుల్లో కొత్తగా బకెట్ విధానం ప్రవేశపెట్టారు. దీంతో రాష్ట్రంలోని డిగ్రీ చదువులు కొత్త రూపు సంతరించుకోన్నాయి. కాగా, ప్రస్తుతం డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించే దోస్త్(డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ) దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో.. బకెట్ విధానం, కాంబినేషన్ల వివరాలతోపాటు కొత్తగా ప్రారంభించిన బీఎస్సీ డేటా సైన్స్, బీకాం బిజినెస్ అనలిటిక్స్ కోర్సుల వివరాలు...

దోస్త్ 2020-21 షెడ్యూల్

- రూ.200 ఫీజుతో మొదటి దశ దరఖాస్తు ప్రక్రియ: సెప్టెంబరు 7 వరకు.
- వెబ్ ఆప్షన్స్: సెప్టెంబరు 8 వరకు
- మొదటి దశ సీట్లు కేటాయింపు: సెప్టెంబరు 16
- రెండో దశ రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్లు: సెప్టెంబరు 17-23
- రెండో దశ సీట్లు కేటాయింపు: సెప్టెంబరు 28
- మూడో దశ రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్లు: సెప్టెంబరు 28-అక్టోబరు 3
- మూడో దశ సీట్ల కేటాయింపు: అక్టోబరు 8
- మూడు దశలకు సంబంధించి ఆన్‌లైన్‌లో సీట్లు కన్‌ఫర్మ్ చేసుకున్న వారు కళాశాలల్లో -రిపోర్ట్ చేయాల్సిన తేదీలు: అక్టోబరు 8-12

6 వర్సిటీలు

దోస్త్ ద్వారా కాకతీయ, మహాత్మాగాంధీ, ఉస్మానియా, పాలమూరు, శాతవాహన, తెలంగాణ విశ్వవిద్యాలయాల పరిధిలోని 900కు పైగా కళాశాలల్లోని డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో 278, మహాత్మాగాంధీ వర్సిటీ పరిధిలో 90, ఉస్మానియా కింద 352, శాతవాహన పరిధిలో 105, తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం కింద ఉన్న 66 కళాశాలలు ఉన్నాయి. దోస్త్ ద్వారా ఆయా కాలేజీల్లో ప్రవేశాలు కల్పిస్తారు. దీంతోపాటు డీహెచ్ఎంసీటీ, డీఫార్మసీ కోర్సులలో 2020-21 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రక్రియ కూడా దోస్త్ ద్వారానే జరుగుతుంది.

బకెట్ విధానం

కొత్తగా ప్రవేశపెట్టిన బకెట్ విధానంతో డిగ్రీ చదువులు సమూలంగా మారనున్నాయి. ఇప్పటి వరకు బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో నిర్దిష్ట గ్రూపు సబ్జెక్టులనే ఎంచుకోవాల్సి ఉండేది. ఇతర సబ్జెక్టులను చదివేందుకు వీలుండేది కాదు. కానీ, ఈ సంవత్సరం నుంచి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం పొందే విద్యార్థులంతా సంప్రదాయ సబ్జెక్టులతోపాటు నచ్చిన వాటిని ఎలక్టివ్స్‌గా ఎంచుకొనే అవకాశం ఉంది. ఒక్కో బకెట్‌లో పలు సబ్జెక్టులు ఉంటాయి. అలాంటివి నాలుగు బకెట్‌లు ఉంటాయి. ఒక్కో బకెట్ నుంచి విద్యార్థి ఇష్టం మేరకు ఒక్కో సబ్జెక్టును ఎంచుకోవాలి. అలా ఏవైనా మూడు బకెట్‌ల నుంచి ఎంపిక చేసుకోవాలి. ఎలక్టివ్‌గా ఎంచుకున్న సబ్జెక్టు ప్రవేశం పొందిన కళాశాలల్లో లేనట్లయితే.. విద్యార్థులు ఆయా సబ్జెక్టులను స్వయం లేదా రాష్ట్రం నిర్వహణలోని వర్చువల్ క్లాస్ రూమ్ ద్వారా అభ్యసించొచ్చు. ఎలక్టివ్స్‌కు సంబంధించి యూజీసీ నిబంధనల మేరకు పరీక్ష నిర్వహించి విద్యార్థులకు క్రెడిట్స్ ఇవ్వనున్నారు.

ప్రయోజనం

నూతన బకెట్ విధానం విద్యార్థుల్లో మల్టిడిసిప్లినరీ అప్రోచ్‌ను పెంచడతోపాటు కెరీర్ పరంగానూ లాభిస్తుంది. సివిల్స్, గ్రూప్స్, ఎస్ఎస్‌సీ తదితర పోటీ పరీక్షలకు కావాల్సిన సంసిద్ధత లభిస్తుంది. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే.. హిస్టరీ, పాలిటీ, ఎకానమీ, జాగ్రఫీ, సోషల్ సైన్సెస్‌పై అవగాహన తప్పనిసరి. సైన్స్ గ్రూపులకు చెందిన విద్యార్థులు ఆయా అంశాల్లో ఇబ్బందిపడుతుంటారు. దాంతో ఆయా సబ్జెక్టుల కోసం ప్రత్యేక కోచింగ్ తీసుకుంటుంటారు. ఇక నుంచి బకెట్ విధానంలో డిగ్రీలోనే సదరు సబ్జెక్టులను చదివే అవకాశం లభించడంతో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఉపయుక్తంగా ఉంటుంది.

కొత్త కాంబినేషన్స్

ఈ సంవత్సరం నుంచి డిగ్రీ కోర్సుల్లో కొత్త కాంబినేషన్లను ప్రవేశపెట్టారు. సైన్స్ నేపథ్యం కలిగిన విద్యార్థులకు డైరీ సైన్స్, జువాలజీ, కెమిస్ట్రీ; బోటనీ, కెమిస్ట్రీ, క్రాప్ ప్రొడక్షన్ కాంబినేషన్లను అందుబాటులోకి తెచ్చారు. ఇంటర్ స్థాయిలో ఆయా సబ్జెక్టుల్లో ఒకేషనల్ విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఇది ఉపయోగపడనుంది. బీఏ మ్యాథమెటిక్స్‌ను ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్/జర్నలిజం/సైకాలజీ కాంబినేషన్స్‌లో అందించనున్నారు. అలాగే బీఎస్సీ సెరికల్చర్, బీఎస్సీ ఫిషరీస్ కోర్సు ప్రస్తుతం రెండు కళాశాలల్లో ఉండగా.. అదనంగా మరో నాలుగు కాలేజీల్లో వీటిని ప్రవేశపెట్టారు. అలాగే ఈ సంవత్సరం కొత్తగా 27 ప్రభుత్వ కళాశాలల్లో బీకాం ట్యాక్సేషన్ కోర్సును, జమ్మికుంట ప్రభుత్వ కళాశాలలో మాత్రమే ఉన్న బీఏ ఆఫీస్ మేనేజ్‌మెంట్ కోర్సును 20కి పైగా కళాశాలల్లో అందుబాటులోకి తెచ్చారు.

రెండు కొత్త కోర్సులు

రాష్ట్ర పరిధిలోని విశ్వవిద్యాలయాల్లో ఈ విద్యాసంవత్సరం నుంచి బీఎస్సీ డేటా సైన్స్, బీకాం బిజినెస్ అనలిటిక్స్ కోర్సులను ప్రారంభించారు. రాష్ట్రంలోని 26 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో బీఎస్సీ డేటా సైన్స్ కోర్సును ప్రవేశపెట్టగా.. 24 కళాశాలల్లో బీకాం బిజినెస్ అనలిటిక్స్ కోర్సును ప్రవేశపెట్టారు. ఈ జాబితాలో హైదరాబాద్‌లోని గవర్నమెంట్ సిటీ కాలేజ్, బేగంపేటలోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖైరతాబాద్ డిగ్రీ కళాశాల, కరీంనగర్ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖమ్మం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల తదితరాలు ఉన్నాయి. ఈ కోర్సుల సిలబస్‌ను ఇండస్ట్రీ సహకారంతో రూపొందించారు. ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున(కాలేజీకి) ప్రవేశాలు కల్పిస్తారు.

అనూహ్య స్పందన

దోస్త్‌కు విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ఇప్పటి వరకు లక్షా ఇరవై వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. కాగా, ఈ సంవత్సరం నుంచి డిగ్రీలో పలు కొత్త కోర్సులు, కాంబినేషన్లు, బకెట్ విధానం ప్రవేశపెట్టడం జరిగింది. కొవిడ్-19 నేపథ్యంలో ఆయా కోర్సులు అమలుపై ఎలాంటి సందేహం అవసరం లేదు.

ప్రొ.ఆర్.లింబాద్రి, కన్వీనర్, దోస్త్

ఉపాధికి ఊతం ఐటీఐ

ఐటీఐ.. ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్. చిన్న వయసులోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందాలనుకునే వారికి అద్భుతమైన అవకాశం! పదోతరగతి విద్యార్హతతో ఏడాది లేదా రెండేళ్ల కాలవ్యవధి కలిగిన ఐటీఐ కోర్సుల్లో చేరొచ్చు. కోర్సు పూర్తయ్యాక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందే వీలుంటుంది. 2020 విద్యా సంవత్సరానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఐటీఐ ఆన్‌లైన్ అడ్మిషన్స్ 2020 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో.. ఐటీఐ కోర్సుల్లో చేరేందుకు అర్హతలు, ప్రవేశ విధానం.. ఉపాధి అవకాశాలపై ప్రత్యేక కథనం...

- » టీఎస్‌లో ఐటీఐ ఆన్‌లైన్ ప్రవేశాల నోటిఫికేషన్
- » దరఖాస్తులకు చివరి తేది: 07.09.2020

30 ట్రేడులు.. 40వేల సీట్లు

ఐటీఐ విద్యకు సంబంధించి తెలంగాణలో 63 ప్రభుత్వ, 208 ప్రైవేట్ కాలేజీల్లో.. దాదాపు 40వేలకు పైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి. 23 ఇంజనీరింగ్, 7 నాన్ ఇంజనీరింగ్ ట్రేడుల్లో ఐటీఐ శిక్షణను ఇస్తున్నాయి.

అర్హతలు

- పదోతరగతి లేదా తత్సమాన విద్యార్హతలో ఉత్తీర్ణత సాధించిన వారై ఉండాలి.
- ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు పెయింటర్ జనరల్, వైర్‌మ్యాన్, కార్పెంటర్, మెటల్ వర్కర్ ట్రేడుల్లో ప్రవేశం కల్పిస్తారు.

వయసు

ఐటీఐ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులకు 14ఏళ్ల నిండి ఉండాలి. గరిష్ట వయోపరిమితి నిబంధన లేదు.

దరఖాస్తు విధానం

తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి గతేడాది నుంచే ఆన్‌లైన్ విధానంలో ప్రవేశాలకు ప్రభుత్వం అనుమతించింది. ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, ఈమెయిల్ తప్పనిసరి.

ఎంపిక ప్రక్రియ

ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకున్న అభ్యర్థులు.. ఐటీఐలు, ట్రేడ్ ఆప్షన్‌లను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించి.. మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా ఐటీఐ కాలేజీలను, ట్రేడ్లను ఖరారు చేస్తారు. అనంతరం సర్టిఫికేట్ వెరిఫికేషన్ సెంటర్‌కు హాజరై ధృవపత్రాల పరిశీలన ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉంటుంది.

వెరిఫికేషన్ ప్రక్రియ

ప్రస్తుత ఏడాది పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే సర్టిఫికేషన్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. విద్యార్హతలు సహా ఇతర సర్టిఫికేట్లు దరఖాస్తు సమయంలోనే అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇందులో ముఖ్యంగా ఎస్ఎస్‌సీ మార్కుల మెమో, క్యాస్ట్ సర్టిఫికేట్, బర్త్ సర్టిఫికేట్(టెన్త్ పాస్ కానీ వారు మాత్రమే), బోనఫైడ్ సర్టిఫికెట్, రెసిడెన్షియల్ సర్టిఫికెట్, ఇన్‌కమ్, చూపుతుంది.

మాక్ టెస్ట్‌లు, ఆన్‌లైన్ విధానం

అడ్వాన్స్‌డ్ అభ్యర్థులు ప్రస్తుత సమయంలో మాక్ టెస్ట్‌లు, మోడల్ టెస్ట్‌లకు హాజరవడం ద్వారా పరీక్ష హాల్లో మెరుగైన ప్రతిభ చూపొచ్చు. ఆన్‌లైన్ విధానంలో మాక్ టెస్ట్‌లకు హాజరవడం వల్ల కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌పై అవగాహన వస్తుంది. ఇది పరీక్ష హాల్లో అందుబాటులో ఉండే మూడు గంటల సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఉపకరిస్తుంది. కాబట్టి విద్యార్థులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమయంలో కనీసం అయిదు మాక్ టెస్ట్‌లకు హాజరవడం మేలని సబ్జెక్ట్ నిపుణులు సూచిస్తున్నారు.

ఇంజనీరింగ్ ట్రేడ్లు

తెలంగాణలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ ట్రేడ్‌లు... డ్రాఫ్ట్‌మెన్(సివిల్), డ్రాఫ్ట్స్‌మెన్(మెకానికల్), ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, ఫిట్టర్, ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్, టెక్నాలజీ, సిస్టమ్ మెయింటెనెన్స్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, లేబొరేటరీ అసిస్టెంట్(కెమికల్ ప్లాంట్), ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్(కెమికల్ ప్లాంట్), మెషినిస్టు, మెషినిస్టు(గ్రైండర్), డెంటల్ లేబొరేటరీ ఈక్విప్‌మెంట్ టెక్నీషియన్, మెకానిక్(రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండీషనింగ్), మెకానిక్ డీజిల్, ప్లాస్టిక్ ప్రాసెసింగ్ ఆపరేటర్, ప్లంబర్, కార్పెంటర్, షీట్ మెటల్ వర్కర్, వెల్డర్ మొదలైనవి.

నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్లు

కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, డ్రెస్‌మేకింగ్, హెల్త్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, హాస్పిటల్ హౌస్‌కీపింగ్, లిథో ఆఫ్ సెట్ మెషీన్ మిండర్, సీవింగ్ టెక్నాలజీ, ప్రీ స్కూల్ మేనేజ్‌మెంట్(అసిస్టెంట్), స్టెనోగ్రాఫర్/సెక్రటేరియల్ అసిస్టెంట్(ఇంగ్లిష్), డ్రైవర్ కమ్ మెకానిక్(లైట్ మోటార్ వెహికల్) తదితరాలు.

నైపుణ్య శిక్షణ

ఐటీఐ ట్రేడుల్లో శిక్షణ వ్యవధిలో 70 శాతం ప్రాక్టికల్ ట్రైనింగ్ ఉంటుంది. మిగిలిన 30 శాతం ట్రేడ్ థియరీ, వర్క్‌షాప్ క్యాలిక్యులేషన్ అండ్ సైన్స్, ఇంజనీరింగ్ డ్రాయింగ్, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్, లైబ్రరీ అండ్ ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌కు కేటాయిస్తారు.

అప్రెంటీస్‌షిప్

ఐటీఐ కోర్సును పూర్తిచేసిన విద్యార్థులు నిర్దిష్ట కాలవ్యవధిలో అప్రెంటీస్ శిక్షణను పూర్తిచేయాలి. భారత రైల్వే, బీహెచ్ఈఎల్, సింగరేణి, ఆర్

గ్రామ, వార్డు సచివాలయాల్లో 16వేలకు పైగా ఖాళీల భర్తీకి ఈనెల 20 నుంచి రాత పరీక్షలు జరగనున్నాయి. అన్ని పోస్టులకు జనరల్ స్టడీస్ విభాగం ఉంది. టెక్నికల్ పోస్టులకు కూడా జీఎస్ నుంచి 50 మార్కులకు ప్రశ్నలుంటాయి. కేటగిరీ 1 పోస్టులకు కాంప్రహెన్షన్ కూడా ఉంటుంది. ఆయా అంశాల్లో మంచి మార్కులు సాధించడానికి అవసరమైన మెలకువలు తెలుసుకుందాం...

సచివాలయ పరీక్షల్లో

మరిన్ని మార్కులకు..

కరెంట్ అఫైర్స్‌కు ప్రాధాన్యం

గత ఏడాది జరిగిన పరీక్షల్లో జనరల్ స్టడీస్‌లో కరెంట్ అఫైర్స్‌కు చాలా ప్రాధాన్యం ఇచ్చారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది జనవరి నుంచి జరిగిన రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పరీక్షలు మొదలయ్యే వరకు రోజూ కొంత సమయం కరెంట్ అఫైర్స్‌కు కేటాయించాలి. రాష్ట్ర బడ్జెట్, పథకాలకు కేటాయింపులు, కరోనా వైరస్ సంబంధిత అంశాలపై ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆయా పథకాల అమలుకు వార్షిక క్యాలెండర్‌ను రూపొందించింది. దాని ఆధారంగా ఏ పథకం ఎప్పుడు ప్రారంభమైంది, మళ్లీ ఎప్పుడు అమలు చేస్తారు వంటి అంశాలపై అవగాహన ఏర్పరచుకోవాలి.

కంప్యూటర్ నాలెడ్జ్

గ్రామీణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థులకు కంప్యూటర్స్ బేసిక్స్‌పై ఇచ్చే ప్రశ్నలు కష్టంగా అనిపించవచ్చు. కంప్యూటర్ వాడుతున్నప్పటికీ సంబంధిత పదజాలం తెలియదు. అందువల్ల కంప్యూటర్ అబ్రివేషన్స్, షార్ట్‌కట్స్, మైక్రోసాఫ్ట్ వర్డ్, ఎంఎస్ ఎక్స్‌సెల్, పవర్ పాయింట్, ఇన్‌పుట్ - అవుట్‌పుట్ డివైజెస్, స్టోరేజ్ డివైజెస్, ఆపరేటింగ్ సిస్టమ్స్, వైరస్, యాంటీ వైరస్ అప్లికేషన్స్, ఇంటర్నెట్, ఈ-మెయిల్ తదితర అంశాల గురించి నేర్చుకోవాలి.

పునశ్చరణకు సమయం

కరోనా నేపథ్యంలో అనేకసార్లు పరీక్షలు వాయిదాపడ్డాయి. తద్వారా సీరియస్ అభ్యర్థులకు మరింత సమయం లభించింది. ఇప్పుడు అందుబాటులో ఉన్న సమయాన్ని పునశ్చరణకు ఉపయోగించుకోవాలి. ముఖ్యంగా పేపర్ 2లో ప్రశ్నలు లోతుగా ఉంటాయి. దీనికి ఎక్కువ సమయం కేటాయించాలి. ప్రధానంగా 73, 74 రాజ్యాంగ సవరణలు, విభజన తరవాత రాష్ట్రం ఎదుర్కొంటున్న సవాళ్లు, రాష్ట్ర ఆర్థిక ముఖ చిత్రం, భారత్‌లో సంక్షేమ యంత్రాగం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన రాజ్యాంగ రక్షణలు వంటి అంశాలపై పట్టు సాధించాలి. జనరల్ స్టడీస్ సిలబస్‌లోని అంశాలను వర్తమాన పరిణామాలకు అనుసంధానిస్తూ ప్రిపేరైతే మరింత ప్రయోజనం ఉంటుంది.

భాషా సామర్థ్యాలు

- కొన్ని పరీక్షలకు తెలుగు, ఇంగ్లీష్ కాంప్రహెన్షన్ అంశాలు కూడా జనరల్ స్టడీస్ సిలబస్‌లో ఉన్నాయి. వీటిలో పేరాగ్రాఫ్ ఆధారిత ప్రశ్నలకు (రీడింగ్ కాంప్రహెన్షన్) సాధన అవసరం.
- ముందుగా ఇచ్చిన పేరాగ్రాఫ్‌ను బాగా చదివి దానిలోని ముఖ్యమైన విషయాన్ని గ్రహించడానికి ప్రయత్నించాలి.
- పేరాను మళ్లీ ఇంకోసారి చదవాలి. తద్వారా ముఖ్యమైన అంశాలు గుర్తుంటాయి. సమాధానాలు గుర్తించేటప్పుడు మళ్లీ పేరాను చూడాల్సిన అవసరం ఉండదు.
- పేరాలోని ముఖ్యమైన అంశాలను ఏమేరకు అర్థం చేసుకున్నారో తెలుసుకోవడానికి కొంచెం గందరగోళపరిచే విధంగా ప్రశ్నలు అడుగుతారు. అందుకే ప్రశ్నను సరిగా అర్థం చేసుకోవడం కూడా ముఖ్యం.

నల్లా నరసింహమూర్తి
సబ్జెక్టు నిపుణులు

➡ ప్రశ్నను చదివిన తర్వాత దానికి సంబంధించిన సమాధానం పేరాలో ఎక్కడ ఉందో గ్రహించాలి. అన్ని ప్రశ్నలకు జవాబులు గుర్తించిన తర్వాత మళ్లీ ఒకసారి చెక్ చేసుకోవాలి. ➡ గత పరీక్షల్లో వ్యాకరణ సంబంధిత అంశాలపై కూడా ప్రశ్నలు అడిగారు. పాత ప్రశ్నపత్రాలను సాధన చేయడం ద్వారా వీటిపై అవగాహన ఏర్పడుతుంది.

మిలిటరీ కాలేజీలో ఎనిమిదో తరగతి ప్రవేశాలు

రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో ఎనిమిదో తరగతి ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ వెలువడింది. దీని కోసం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాష్ట్రంలోని బాలుర నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- **అర్హత:** రాష్ట్రంలో గుర్తింపు పొందిన పాఠశాల నుంచి ఏడవ తరగతి చదువుతూ / ఉత్తీర్ణులై ఉండాలి.
- **వయసు:** 2021 జూలై 1 నాటికి పదకొండున్నరేళ్ల నుంచి 13 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే 2008 జూలై 2 కు ముందు, 2010 జనవరి 1 తరవాత జన్మించి ఉండరాదు.
- **ప్రవేశ పరీక్ష వివరాలు:** రాత పరీక్ష 400 మార్కులకు ఉంటుంది. ఇందులో ఇంగ్లీషుకు 125, మేథమెటిక్స్‌కు 200, జనరల్ నాలెడ్జ్‌కు 75 మార్కులు కేటాయించారు.
- ఇంగ్లీషుకు రెండు గంటలు, మేథమెటిక్స్‌కు గంటన్నర, జనరల్ నాలెడ్జ్‌కు గంట పరీక్ష సమయం ఇస్తారు.
- రాత పరీక్షలో అర్హత పొందినవారికి వైవా ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయించారు.
- వైవాలో నెగ్గినవారికి ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
- ఇంటర్వ్యూసహా అన్ని పేపర్లలో కనీసం 50 శాతం మార్కులు సాధించాలి.
- మేథ్స్, జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలకు హిందీ, ఇంగ్లీషు మాధ్యమాల్లో సమాధానాలు రాయవచ్చు.
- **ముఖ్య సమాచారం:** ✦ ఫీజు: రూ.600 ✦ పరీక్ష కేంద్రం: విజయవాడ ✦ దరఖాస్తుకు ఆఖరు తేదీ: నవంబరు 15 ✦ వెబ్‌సైట్: https://psc.ap.gov.in

SCHOLARSHIP ALERT

DRDO-DLRL Hyderabad Jr. Research Fellowship 2020

Description: Defence Electronics Research Laboratory(DLRL), Defence Research and Development Organization (DRDO) invites applications for DRDO-DLRL Hyderabad Junior Research Fellowship 2020 from graduate/postgraduate degree holders.
Eligibility: The fellowship is open for candidates below 28 years of age who hold a graduate degree in professional course (BE/BTech) in first division with NET/GATE OR hold a postgraduate degree in professional course (ME/MTech) with first division both at graduate and postgraduate level. **Prizes & Rewards:** INR 31,000 plus HRA
Last Date to Apply: 20-09-2020
Application mode: By post to The Director, Defence Electronics Research Laboratory (DLRL) - 500 005
Short Url: www.b4s.in/aj/LRL3

NSP Pre Matric Scholarships Scheme for Minorities 2020-21

Description: Ministry of Minority Affairs, Government of India invites applications from the students of Class 1 to 10 of minority communities for NSP Pre Matric Scholarships Scheme for Minorities 2020-21. The scholarship aims to encourage parents of minority communities to send their kids to school by helping them to fund the school education of their children and by supporting the efforts of educating their children. **Eligibility:** The scholarship is open for minority community students studying in Class 1 to 10. They must have secured at least 50% marks in the previous final examination. Also, they must have a family income of not more than INR 1 lakh per annum from all sources. **Prizes & Rewards:** Admission fee, tuition fee, maintenance allowance. **Last Date to Apply:** 31-10-2020. **Application mode:** Online applications only
Short Url: www.b4s.in/aj/MSS4

STFC Meritorious Scholarship Programme

Description: Shriram Transport Finance Company Limited has announced this scholarship programme to provide financial assistance to students from underprivileged families of commercial transport drivers. Under this programme, selected students will receive multi-year scholarships for professional studies after Class 10 and Class 12. **Eligibility:** Students currently enroled in Diploma/ITI/Polytechnic courses, or Graduation/Engineering (3-4 year) programmes may apply for this scholarship, if they have scored at least 60% marks in Class 10 and Class 12. Applicants must come from the family of a commercial transport driver with an overall family income of less than INR 4 Lakhs per year. **Prizes & Rewards:** Selected students will receive INR 15,000/- per year for ITI/Polytechnic/Diploma studies (max. 3 years), and up to INR 35,000/- per year (max. 4 years) for graduation/engineering studies.
Last Date to Apply: 30-09-2020. **Application mode:** Apply online.
Short Url: www.b4s.in/aj/STFC1

Courtesy: www.buddy4study.com

ఎన్ఐటీసీలో పారామెడికల్ కోర్సులు

సమాచారం
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.nitcindia.com

భారత ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వశాఖకు చెందిన న్యూఢిల్లీలోని నేషనల్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సెంటర్(ఎన్ఐటిసి) వివిధ ట్రేడుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. క్రాఫ్ట్స్‌మన్ ట్రైనింగ్ స్కీంలో భాగంగా వీటిని అందిస్తోంది. హెల్త్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, డెంటల్ ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరపీ, రేడియాలజీ టెక్నీషియన్ కోర్సుల్లో మొత్తంగా 364 సీట్లు ఉన్నాయి. కొవిడ్-19 నేపథ్యంలో ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ విధానంలో ఎంపిక ప్రక్రియ ఉంటుంది. కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్నవారికి నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్(ఎన్‌సివిటి) నుంచి నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్‌ను అందజేస్తారు.

కోర్సులు - అర్హతలు

◆ **హెల్త్ శానిటరీ ఇన్‌స్పెక్టర్:** ఇందులో 216 సీట్లు ఉన్నాయి. కోర్సు కాలవ్యవధి ఏడాది. పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఈ కోర్సు పూర్తి చేసినవారు హెల్త్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు అర్హులు.

◆ **ఫిజియోథెరపీ టెక్నీషియన్:** మొత్తం 60 సీట్లు అందుబాటులో ఉన్నాయి. కోర్సు కాలవ్యవధి ఏడాది. పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఈ కోర్సు పూర్తి చేసినవారు హాస్పిటల్స్, క్లినిక్స్, రిహబ్బిటేషన్ సెంటర్స్/హెల్త్ ఇన్‌స్టిట్యూట్స్, డిఫెన్స్ మెడికల్ సెంటర్లలో ఫిజియోథెరపీ టెక్నీషియన్‌గా కెరీర్ ప్రారంభించవచ్చు.

◆ **డెంటల్ ల్యాబ్ టెక్నీషియన్:** ఇందులో 48 సీట్లు ఉన్నాయి. కోర్సు కాల వ్యవధి రెండేళ్లు. పదో తరగతి ఉత్తీర్ణులైనవారు అర్హులు. ఈ కోర్సు పూర్తి చేసినవారు డెంటల్ సర్జన్ వద్ద ల్యాబ్ టెక్నీషియన్‌గా ఉద్యోగం పొందవచ్చు.

◆ **రేడియాలజీ టెక్నీషియన్:** మొత్తం 40 సీట్లు అందుబాటులో ఉన్నాయి. కోర్సు కాలవ్యవధి రెండేళ్లు. సైన్స్ సబ్జెక్ట్‌లతో ఇంటర్ (10+2) ఉత్తీర్ణులై ఉండాలి. ఈ కోర్సు పూర్తి చేసినవారు రేడియో థెరపీ టెక్నీషియన్‌గా కెరీర్ ప్రారంభించవచ్చు.

● కొవిడ్ ముప్పు తీరే వరకు థియరీ క్లాసులను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు.

దరఖాస్తు విధానం

అర్హత, ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్ విధానంలో సెప్టెంబరు 15లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. 2020 ఆగస్టు 1 నాటికి 14 ఏళ్ల నిండినవారు ఈ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులు.

విచిత్ర

విశేషం

రకరకాల ఉత్సవాల గురించి విని ఉంటారు. ఎన్నో పండుగలు జరుపుకొని ఉంటారు. కానీ స్విట్జర్లాండ్‌లో జరిగే ఒక ఉత్సవం మాత్రం చాలా భిన్నమైంది. ఎందుకంటే ఈ ఉత్సవంలో ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శిస్తారు.

సృష్టాదాయ!

జబ్బుకు డబ్బు సుట్టం కాదని
కరోనా వలన
తేటతెల్లమైయిందట
బామ్మ చెప్పింది !

ఇట్లు
అంగీకార మౌనంలో మీ
బుడుత

ఆలోచన, చిత్రకల్పన: **రూప**

ఉల్లిపాయల పండుగ!

- ఏటా స్విట్జర్లాండ్‌లో ఆనియన్ ఫెస్టివల్ నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఉల్లిపాయలను పోలిన దుస్తులు ధరిస్తారు. ఆట పాటలతో సందడిగా గడుపుతారు.
- ఉత్సవంలో ఎటుచూసినా రకరకాల రూపాల్లో అలంకరించిన ఉల్లిపాయలే కనిపిస్తాయి. వ్యాపారులు, రైతులు ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శనకు పెడతారు. ఈ ఫెస్టివల్‌ను చూడడానికి దేశవిదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు.
- రకరకాలుగా అలంకరించిన ఉల్లిపాయలను కొనుగోలు చేయడానికి సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. ఇక ఫెస్టివల్‌లో ఉల్లిపాయలతో చేసిన రకరకాల వంటలు నోరూరిస్తాయి.

పదాలు పట్టికలో కనిపెట్టండి



B	U	C	C	A	N	E	E	R	B
A	R	P	Y	E	N	O	M	T	I
D	I	S	W	O	R	D	A	I	N
V	A	T	E	G	R	O	H	D	O
E	S	O	A	A	B	P	O	N	C
N	R	R	P	L	T	A	O	A	U
T	O	R	I	F	E	M	K	L	L
U	C	A	H	R	E	B	A	S	A
R	S	P	S	K	U	L	L	I	R
E	E	R	U	S	A	E	R	T	S

ADVENTURE
BINOCULARS
BUCCANEER
CORSAIR
FLAG
HOOK
ISLAND
MAP
MONEY
PARROT
SABER
SAILBOAT
SEA
SHIP
SKULL
SWORD
TREASURE

చుక్కలు కలిపి రంగులు వేయండి!

సరైన నీడ ఏది?



జత లేని బొమ్మ ఏది?

డైలీ సుడోకు - 478

9			4		1		6	
	5	7	2	8				
		6						
2		4						
	8		5		3		1	
						9		4
						3		
			1	8	4	9		
	7		9		5			6

సుడోకు - 477 సమాధానం

4	1	8	6	5	7	3	9	2
2	3	7	1	8	9	6	4	5
9	6	5	2	4	3	8	1	7
8	2	9	7	6	4	1	5	3
6	5	3	9	2	1	4	7	8
1	7	4	5	3	8	9	2	6
3	4	2	8	9	5	7	6	1
5	8	1	4	7	6	2	3	9
7	9	6	3	1	2	5	8	4

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
మంగళవారం
8-9-2020

పోటీ పరీక్షలు
ప్రామాణిక సమాచారం

ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ ఎక్కువే! కానీ, ఒక్కసారి సక్సెస్ అయితే లైఫ్ సెటిలైనట్టే..! ఆర్థిక మాంద్యమే రానీ, వైరస్‌లే విజృంభించనీ ప్రభుత్వ ఉద్యోగాలకొచ్చే ముప్పేమీ ఉండదు! ఉద్యోగ భద్రత ఉంటుంది. అందుకే లక్షలాది మంది రాత్రినకా, పగలనకా సర్కారీ కొలువే లక్ష్యంగా ప్రిపేరవుతుంటారు. కరోనా నేపథ్యంలో.. ఇంట్లోనే ఉండి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారికి ఉపయోగపడేలా ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉన్న ప్రామాణిక సమాచారం గురించి తెలుసుకుందాం..

ఉద్యోగ సమాచారం

ఆర్‌బీఐ,పాట్నాలో కన్సల్టెంట్ పోస్టులు

పాట్నాలోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** మెడికల్ కన్సల్టెంట్
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **అర్హత:** ఎంబీబీఎస్, మాస్టర్స్ డిగ్రీ (జనరల్ మెడిసిన్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 09.10.2020
- **వెబ్‌సైట్:** https://www.rbi.org.in

ఐకార్-ఐఏఆర్‌ఐలో ఇంటర్న్ పోస్టులు

న్యూఢిల్లీలోని ఐకార్- ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఐఏఆర్‌ఐ).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 12
- **పోస్టుల వివరాలు:** ఇంటర్న్- రీసెర్చ్, ఇంటర్న్-కంటెంట్ రైటర్, ఇంటర్న్-కమ్యూనికేషన్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీటెక్/బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి.
- **వయసు:** 25 ఏళ్లు మించకూడదు.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **ఇంటర్వ్యూ తేది:** 16.09.2020
- **దరఖాస్తు విధానం:** ఈ మెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** zonaltech@gmail.com
- **దరఖాస్తులకు చివరి తేది:** 11.09.2020
- **వెబ్‌సైట్:** https://www.iari.res.in

వెస్టర్న్ రైల్వేలో మెడికల్ ప్రాక్టిషనర్ పోస్టులు

వెస్టర్న్ రైల్వే, ముంబయి సెంట్రల్‌కి చెందిన జగ్జీవన్ రామ్ హాస్పిటల్.. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 23
- **పోస్టుల వివరాలు:** జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ (జీడీఎంఓ)-12, స్పెషలిస్ట్(ఇంటెన్సివిస్ట్, ఫిజీషియన్, గైనకాలజిస్ట్, రేడియాలజిస్ట్, అనెస్తిటిస్ట్)-11.
- **అర్హత:** ఎంబీబీఎస్, సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **ఇంటర్వ్యూ తేది:** 10.09.2020
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 08.09.2020
- **వెబ్‌సైట్:** https://wr.indianrailways.gov.in

ఐఐటీ కాన్పూర్‌లో ప్రాజెక్ట్ అసిస్టెంట్

కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)... తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 16
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్
- **అర్హత:** గ్రాడ్యుయేషన్ (బీఏ/ బీఎస్సీ/ బీకాం/ బీబీఏ/బీసీఏ) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్,ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 10.09.2020
- **వెబ్‌సైట్:** https://www.iitk.ac.in

ఐఐటీ కాన్పూర్‌లో ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 04
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, రొటేటింగ్ ఇంటర్న్‌షిప్, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 10.09.2020
- **వెబ్‌సైట్:** https://www.iitk.ac.in

ఐఐటీ కాన్పూర్‌లో సీనియర్ ప్రాజెక్ట్ మెకానిక్

కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 08
- **పోస్టుల వివరాలు:** సీనియర్ ప్రాజెక్ట్ మెకానిక్
- **అర్హత:** మెడికల్ డిగ్రీ/డిప్లొమా(బీఎస్సీ నర్సింగ్)/బీఫార్మా/జీఎన్ఎం, ఓటీ టెక్నీషియన్ ఉత్తీర్ణత, సంబంధిత పని అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 10.09.2020
- **వెబ్‌సైట్:** https://www.iitk.ac.in

ఐఐఎం విశాఖపట్నంలో ప్రొఫెసర్ పోస్టులు

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు
- **అర్హత:** పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** స్క్రీనింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** facultyrecruit2020aug@iimv.ac.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 28.09.2020
- **వెబ్‌సైట్:** https://www.iimv.ac.in

ఆంధ్రప్రదేశ్ గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగాలు-2020
❖ స్టడీ మెటీరియల్, బిట్‌బ్యాంక్, జీకే, మాక్ టెస్టులు, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స్, వీడియో గైడెన్స్ మొదలైనవి.
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

ప్రిపరేషన్ గైడెన్స్

ఎన్‌సీఈఆర్‌టీ, ఎస్‌సీఈఆర్‌టీ

జాతీయ స్థాయిలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్(ఎన్‌సీఈఆర్‌టీ), రాష్ట్ర స్థాయిలో స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్(ఎస్‌సీఈఆర్‌టీ) పాఠ్యపుస్తకాలను ముద్రిస్తాయి. యూపీఎస్సీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్‌లు నిర్వహించే పరీక్షలకు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలు ప్రామాణిక సోర్సుగా ఉంటాయి. ఎన్‌సీఈఆర్‌టీ ఒకటి నుంచి 12వ తరగతి వరకు పుస్తకాలను ముద్రిస్తోంది. యూపీఎస్సీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులు జనరల్ సైన్స్, హిస్టరీ, పాలిటీ, జాగ్రఫీ, ఎకానమీ తదితరాల కోసం ఎన్‌సీఈఆర్‌టీ 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు పుస్తకాలు చదవడం లాభిస్తుంది. అలాగే రాష్ట్ర స్థాయిలో నిర్వహించే గ్రూప్స్, డీఎస్సీ, వీఆర్‌వో తదితర పోటీ పరీక్షల కోసం ఎస్‌సీఈఆర్‌టీ పుస్తకాలు ఉపయోగపడతాయి.

- **వెబ్‌సైట్:** https://ncert.nic.in

పీఐబీ

కేంద్ర ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు, పథకాలు, సాధించిన విజయాలను ఎలక్ట్రానిక్, ప్రింట్ వీడియాకు చేరే వేసే నోడల్ ఏజెన్సీ...ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ). పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు, ముఖ్యంగా సివిల్స్‌కు ప్రిపేరయ్యే వారికి పీఐబీ సమాచారం బాగా ఉపయోగపడుతుంది.

లభించే సమాచారం

- ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు, ఇతర తాజా పరిణామాల గురించిన ప్రామాణిక సమాచారం.
- ప్రభుత్వ పథకాల గురించిన పూర్తి సమాచారం.
- కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు
- ప్రముఖ వ్యక్తుల ఉపన్యాసాలు,
- మంత్రిత్వశాఖలు, ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన వార్షిక నివేదికలు.
- **వెబ్‌సైట్:** www.pib.gov.in

పీటీఐ

పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే.. కరెంట్ అఫైర్స్‌పై పట్టు తప్పనిసరి. గ్రామ సచివాలయం నుంచి సివిల్స్ వరకూ.. ప్రతి పరీక్షలోనూ వర్తమాన అంశాలపై ప్రశ్నలు అడుగుతారు. ఈ దిశగా పరీక్షార్థులు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా(పీటీఐ) న్యూస్ అనుసరించడం లాభిస్తుంది. కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులు పీటీఐ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి.. జాతీయ, అంతర్జాతీయ, వ్యాపార, క్రీడలు, లీగల్ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవచ్చు.

- **వెబ్‌సైట్:** www.ptinews.com

రాజ్యసభ టీవీ

రాజ్యసభ టీవీ ఎగువసభ సమావేశాలను లైవ్ ప్రసారం చేయడంతోపాటు తాజా పరిణామాలపై సమగ్ర విశ్లేషణను అందిస్తోంది. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఫోకస్ చేస్తుంది. ప్రజలకు సంబంధించిన రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను సమగ్రంగా స్పృశిస్తుంది. లైవ్ ప్రసారాలతోపాటు ఆయా అంశాలపై అభిప్రాయాలను అందిస్తోంది. సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యేవారు రాజ్యసభ ప్రసారాలను నిత్యం అనుసరించడం ద్వారా తాజా జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై మంచి పట్టు సాధించొచ్చు.

- **వెబ్‌సైట్:** rstv.nic.in

దిక్ష

దిక్ష యాప్‌లో అన్ని గ్రేడుల టెక్స్ట్ బుక్స్, మూక్స్ కోర్సులు, స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన నాణ్యమైన కంటెంట్ అందుబాటులో ఉంది. దిక్షలో పాఠశాల విద్యకు సంబంధించి 18 భాషల్లో 80,000కు పైగా కంటెంట్ భాగాలు ఉన్నాయి. దిక్ష యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా ఒకటి నుంచి ఇంటర్ వరకు పాఠ్యాంశాలను, డిజిటల్ పాఠ్యపుస్తకాలను, టీవీ తరగతుల సేవలను పొందవచ్చు. 2020, మార్చి 23- మే 17 మధ్య దిక్ష పేజీ సందర్శనలు 5.6 కోట్ల నుంచి 70.4 కోట్లకు చేరుకోవడం విశేషం.

- **వెబ్‌సైట్:** diksha.gov.in

స్వయంప్రభ

స్వయంప్రభ కింద 34 డీటీహెచ్ ఛానెళ్ల ఎన్‌పీటీఈఎల్, ఐఐటీలు, యూజీసీ, ఇగ్నో, ఎన్‌సీఈఆర్‌టీ, ఎస్ఐఓఎస్‌లు అందించే అత్యుత్తమ కంటెంట్‌ను 24 గంటల పాటు ప్రసారం చేస్తున్నాయి. పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులు ఉన్నత విద్యకు సంబంధించి సోషల్ సైన్సెస్, నేచురల్ సైన్సెస్, లీగల్ ఎడ్యుకేషన్ టాపిక్స్‌ను స్వయంప్రభ ద్వారా నేర్చుకోవచ్చు.

- **వెబ్‌సైట్:** swayamprabha.gov.in

ఈ-పాఠశాల, ఉమాంగ్

ఎంహెచ్ఆర్‌డీ, ఎన్‌సీఈఆర్‌టీ సంయుక్తంగా ఈ-పాఠశాల ఇ-లెర్నింగ్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చాయి. దీన్ని ఫోన్, ల్యాప్‌టాప్, ట్యాబ్, డెస్క్‌టాప్‌ల్లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇందులో పాఠ్యపుస్తకాలు, ఆడియో, వీడియో పాఠ్యాంశాలు, పీరియాడికల్స్ ఉన్నాయి. అలాగే ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, నేషనల్ ఈ-గవర్నెన్స్‌లు అందుబాటులోకి తెచ్చిన యూనిఫైడ్ మొబైల్ అప్లికేషన్ ఫర్ న్యూ ఏజ్ గవర్నెన్స్(ఉమాంగ్) యాప్ ద్వారా.. పోటీ పరీక్షల కోణంలో కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థలు అందిస్తున్న ఈ-గవర్నెన్స్ సేవల గురించి తెలుసుకోవచ్చు.

ఇగ్నో, బీఆర్ఏఓయూ మెటీరియల్స్

డిస్టెన్స్ విశ్వవిద్యాలయాలైన ఇగ్నో, బీఆర్ ఏఓయూలు అందించే మెటీరియల్ పోటీ పరీక్షల ప్రిపరేషన్‌కు చక్కగా ఉపయోగపడుతోంది. పోటీ పరీక్షార్థులు ఆయా వర్సిటీలు అందించే సోషల్ అండ్ పొలిటికల్ థాట్స్, ఎన్విరాన్‌మెంట్ అండ్ ఎకాలజీ, ఇండియన్ సొసైటీ, ఇండియన్ డెమొక్రసీ అండ్ డెవలప్‌మెంట్, ఎథిక్స్, సోషల్ ఎన్విరాన్‌మెంట్, గవర్నమెంట్ పాలిటిక్స్ ఇన్ ఇండియా పుస్తకాలను చదవడం లాభిస్తుంది.

- **వెబ్‌సైట్స్:** http://ignou.ac.in/, https://braou.ac.in/

ఎకానమీ-కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లు

పోటీ పరీక్షల పరంగా ఎకానమీ కీలకం. ఎకానమీ ప్రిపరేషన్‌లో భాగంగా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. పరీక్షార్థులు కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌ల్లో రంగాల వారీ వ్యయాలు, రెవెన్యూ కేటాయింపులను, ఆయా ప్రభుత్వ పథకాలను ప్రత్యేకంగా నోట్ చేసుకోవాలి. యూపీఎస్సీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులు బడ్జెట్ అంకెలను బట్టీ పట్టడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. ఆయా రంగాల వారీగా ప్రస్తుత, గత బడ్జెట్‌లను విశ్లేషించాలి. అలాగే బడ్జెట్ లక్ష్యాలు, నిర్వహణ, పరిమితులు, పునర్వ్యవస్థీకరణ, స్టాటిక్ బడ్జెట్ కాన్సెప్టుల కోసం ఎన్‌సీఈఆర్‌టీ మాక్రో ఎకనామిక్స్, ఇగ్నో, ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలను చదవాలి. వీటితోపాటు నీతి ఆయోగ్, కాగ్, నివేదికలు, యోజన మ్యాగజీన్, ఇండియన్ ఎకనామిక్ సర్వేలను అధ్యయనం చేయాలి.

కెరీర్ గైడెన్స్

ఫుడ్ ప్రాసెసింగ్
అవకాశాలు మెండు!

ప్రజల జీవన శైలి వేగంగా మారిపోతోంది. ముఖ్యంగా ఆహారపు అలవాట్లలో మార్పులు జరుగుతున్నాయి. ఒకప్పుడు కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పప్పులు, ఇతర సంప్రదాయ పదార్థాలు ఆహారంలో తీసుకునేవారు. కాని నేటి ఉరుకులు పరుగుల ఆధునిక జీవనంలో ప్రతీ ఒక్క ఆహార పదార్థం, ముడి సరకు ప్రాసెసింగ్ తర్వాతనే వినియోగదారులకు అందుబాటులోకి వస్తోంది. దాంతో వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ఉత్పత్తులకు, వాటి ప్రాసెసింగ్‌కు ప్రాధాన్యం పెరిగింది. ఫలితంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో మానవ వనరులకు అవకాశాలు మెరుగవుతున్నాయి. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పీటీ).. ఇటీవల పలు కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో.. ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులు.. కెరీర్ అవకాశాల గురించి తెలుసుకుందాం...

కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వశాఖ విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం- ఫుడ్ ప్రాసెసింగ్ సంఘటిత రంగంలో 12.8 శాతం మందికి, అసంఘటిత రంగం 13.7శాతం మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది. ఇటీవల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి. మరోవైపు దేశంలోని యువత సైతం వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సంబంధించిన కోర్సులపై ఆసక్తి చూపుతోంది.

ఫుడ్ ప్రాసెసింగ్ అంటే

- వ్యవసాయ పంటలను దీర్ఘకాలం నిలువ ఉండే వినియోగ ఉత్పత్తులుగా మార్చడమే ఫుడ్ ప్రాసెసింగ్. ఇందులో అనేక రకాలు ఉంటాయి. పరిశ్రమల్లో సాంకేతిక, యంత్రాల సాయంతో ధాన్యాన్ని పాలిష్ చేయడం, ధాన్యాన్ని గ్రైడింగ్ చేసి ముడి పిండిని తయారు చేయడం.. ముడి పిండిని ఉపయోగించి కేక్స్, బిస్కెట్స్ లాంటి అనేక రకాల ఆహార ఉత్పత్తులుగా మార్చడాన్ని ఫుడ్ ప్రాసెసింగ్ అంటారు.
- ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పనిచేయాలనుకునే వారికి బీటెక్ ఇన్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటెక్ ఇన్ ఫుడ్ టెక్నాలజీ తదితర కోర్సులు ముఖ్యమైనవిగా చెప్పొచ్చు.
- బీటెక్ ఇన్ ఫుడ్ టెక్నాలజీ కోర్సులో చేరాలనుకునే వారు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులుగా 50 శాతం మార్కులతో 10+2 లేదా తత్సమాన విద్యార్హత కలిగి ఉండాలి.
- ఎంటెక్ ఇన్ ఫుడ్ టెక్నాలజీ కోర్సులకు ఫుడ్‌సైన్స్/ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ఫుడ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్/ఫుడ్ ప్రాసెసింగ్ ఇంజనీరింగ్/ఫుడ్ ఇంజనీరింగ్/డైరీ ఇంజనీరింగ్/డైరీ టెక్నాలజీ/అగ్రికల్చర్ అండ్ ఫుడ్ ఇంజనీరింగ్/డైరీ అండ్ ఫుడ్ ఇంజనీరింగ్‌లో బీటెక్ చేయాలి.

ఉద్యోగావకాశాలు

- ఫుడ్ ప్రాసెస్ లేదా ఫుడ్ టెక్నాలజీకి సంబంధించిన యూజీ, పీజీ కోర్సులు పూర్తిచేసిన వారికి ఉజ్వల అవకాశాలు లభిస్తున్నాయి. దేశంలో ఇప్పుడిప్పుడే ఫుడ్ ప్రాసెసింగ్ రంగం విస్తరిస్తోంది. కాబట్టి భవిష్యత్తుల్లో ఫుడ్ టెక్నాలజీ కోర్సులు ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డిమాండ్ ఉంటుందని చెప్పొచ్చు.
- ఫుడ్ టెక్నాలజీ కోర్సులు పూర్తిచేసిన వారు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో బయోకెమిస్ట్స్, ఆర్గానిక్ కెమిస్ట్స్, ఫుడ్ టెక్నాలజిస్ట్స్, హోంఎకనామిస్ట్స్, రీసెర్చ్ సైంటిస్ట్స్, ఫుడ్ టెక్నాలజిస్ట్స్, న్యూట్రిషనల్ థెరపిస్ట్స్, ప్రొడక్ట్/ప్రాసెస్ డెవలప్‌మెంట్ సైంటిస్ట్స్, క్వాలిటీ మేనేజర్, రెగ్యులేటరీ అఫైర్స్ ఆఫీసర్, సైంటిఫిక్ ల్యాబొరేటరీ టెక్నీషియన్ వంటి ఉద్యోగాలు దక్కించుకోవచ్చు.

సంస్థలు

డాబర్ ఇండియా, ఐటీసీ లిమిటెడ్, ఆగ్రోటెక్ ఫుడ్, పార్లె ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, నెస్లే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పెప్సీకో ఇండియా హోల్డింగ్స్, బ్రిటానియా ఇండస్ట్రీస్ లిమిటెడ్, హిందుస్తాన్ యూనివర్సల్ లిమిటెడ్, గోద్రెజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అమూల్, క్యాడ్‌బరీ వంటి సంస్థల్లో అవకాశాల కోసం ప్రయత్నం చేయొచ్చు.

వేతనాలు

- ఫుడ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ విద్యను పూర్తిచేసిన వారికి ప్రారంభంలో ట్రెనీలుగా నియమించుకుని ఆరు నెలలపాటు శిక్షణను ఇస్తారు. శిక్షణ కాలంలో రూ.20,000 చెల్లిస్తారు. శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థుల నైపుణ్యాలు, పనితీరును బట్టి వేతనాలు, పదోన్నతులు లభిస్తాయి.

ఐఐఎఫ్‌పీటీ-2020

ఫుడ్ టెక్నాలజీ విభాగాంలో బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ(ఐఐఎఫ్‌పీటీ) తంజావూర్ (తమిళనాడు) తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఐఐఎఫ్‌పీటీ ప్రతీ ఏటా అగ్రికల్చర్ ఇంజనీరింగ్, ఫుడ్ టెక్నాలజీ విభాగాల్లో బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలను కల్పిస్తోంది.

అర్హతలు

- **బీటెక్:** ఫుడ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ డిగ్రీ చేయాలనుకునే అభ్యర్థులు ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హతలను 55శాతం మార్కులతో పూర్తిచేసి ఉండాలి. అలాగే జేఈఈ మెయిన్ 2020లో పేపర్-1 రాసిన అభ్యర్థులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.
- **ఎంటెక్:** ఎంటెక్ కోర్సులకు సంబంధించి ఫుడ్ ప్రాసెస్ ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెస్ టెక్నాలజీ, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ అస్యూరెన్స్ వంటి స్పెషలైజేషన్లు ఉన్నాయి.
- **ఫుడ్ ప్రాసెస్ ఇంజనీరింగ్:** ఈ కోర్సులో ప్రవేశాలను కోరుకునే అభ్యర్థులు ఫుడ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రికల్చర్ అండ్ ఫుడ్ ఇంజనీరింగ్, ఫుడ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ, ఫిషరీస్ ఇంజనీరింగ్ విభాగాల్లో ఏదైనా ఒక దానిలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులవ్వాలి.
- **ఫుడ్ ప్రాసెస్ టెక్నాలజీ:** హోంసైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్, ఫుడ్ సైన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ విభాగాల్లో బీటెక్ డిగ్రీని పూర్తిచేసి ఉండాలి.
- **ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ అస్యూరెన్స్:** ఇండస్ట్రియల్ హోంసైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్, ఫుడ్ సైన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్, అప్లయిడ్ మైక్రోబయాలజీ, కెమిస్ట్రీ విభాగాల్లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారు దరఖాస్తుకు అర్హులు. ఆయా విభాగాల్లో 70 శాతం మార్కులు తప్పనిసరి.

పీహెచ్‌డీ

పీహెచ్‌డీకి సంబంధించి ఫుడ్ టెక్నాలజీ కోర్సుల్లో నాలుగేళ్ల ఇంజనీరింగ్ డిగ్రీ, అలాగే రెండేళ్ల ఎంఈ/ఎంటెక్ విద్యను పూర్తిచేసి ఉండాలి

ఎంపిక ప్రక్రియ

బీటెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సులకు జేఈఈ మెయిన్ 2020లో పేపర్-1లో సాధించిన స్కోర్ ఆధారంగా జాయింట్ సీట్ అలొకేషన్ అథారిటీ ప్రవేశాలు కల్పిస్తుంది. ఎంటెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సులకు అభ్యర్థులు బీటెక్(30శాతం వెయిటేజ్)లో సాధించిన మెరిట్, అలాగే ఐఐఎఫ్‌పీటీ(70శాతం వెయిటేజీ) పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. ఐఐఎఫ్‌పీటీ పరీక్ష ఆన్‌లైన్ విధానంలో ఉంటుంది. పీహెచ్‌డీకి సంబంధించి అకడమిక్‌లో సాధించిన మెరిట్, రాతపరీక్షలో వచ్చిన స్కోర్, పర్సనల్ ఇంటర్వ్యూల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ముఖ్యమైన సమాచారం

- **బీటెక్:** ఈ ప్రోగ్రామ్‌కు సంబంధించి దరఖాస్తు ప్రక్రియ తేదీలను ఇంకా ప్రకటించలేదు.
- **ఎంటెక్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌ల దరఖాస్తులకు ఆఖరు తేదీ:** సెప్టెంబర్ 30, 2020
- **వెబ్‌సైట్:** http://www.iifpt.edu.in
- **సీఎఫ్‌టీఆర్ఐ:** మైసూర్‌లోని సెంట్రల్ ఫుడ్ టెక్నాలజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సీఎఫ్‌టీఆర్ఐ).. ఎమ్మెస్సీ ఫుడ్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో సీఎఫ్‌టీఆర్ఈ పరీక్షలను నిర్వహిస్తుంది.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** https://www.cftri.res.in

ఆచార్య రంగా అగ్రికల్చర్ వర్సిటీ ఆధ్వర్యంలోని డా. ఎన్‌టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (బాపట్ల) తాత్కాలిక ప్రాతిపదికన కొన్ని ఉద్యోగాల భర్తీని చేపట్టింది. ప్రస్తుతం సంస్థలో పనిచేస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

టీచింగ్ అసోసియేట్లు

- ఉద్యోగాలు: టీచింగ్ అసోసియేట్లు - 3
  పార్ట్‌టైం టీచర్ - 1
- టీచింగ్ అసోసియేట్ విభాగాలు: ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ అస్యూరెన్స్, బేసిక్ ఇంజనీరింగ్.
- పార్ట్‌టైం టీచర్ విభాగాలు: ఇంజనీరింగ్ మేథమెటిక్స్, స్టాటిస్టికల్ మెథడ్స్, న్యూమరికల్ అనాలిసిస్.
- అర్హత: అసోసియేట్లకు విభాగాన్ని అనుసరించి ఫుడ్ సైన్స్, ఫుడ్ టెక్నాలజీ, న్యూట్రిషన్, బయోకెమిస్ట్రీ, ఫుడ్ కెమిస్ట్రీ, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విభాగాల్లో డిగ్రీ ఉండాలి. ఫుడ్ సైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్, ఫుడ్ టెక్నాలజీ, పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెస్ ఇంజనీరింగ్ విభాగాల్లో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణులై ఉండాలి. టీచర్‌కు మేథమెటిక్స్‌లో ఎంఎస్సీ పూర్తిచేసి ఉండాలి. పీహెచ్‌డీ చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. వీరు బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ) మొదటి సెమిస్టర్‌కు బోధించాలి.
- వేతనం: అసోసియేట్ ఉద్యోగాలకు ఎంపికైన పీజీ అభ్యర్థులకు రూ.35,000; పీహెచ్‌డీ అభ్యర్థులకు రూ.40,000 ఇస్తారు. టీచర్లకు గంటకు రూ.650 ఇస్తారు.
- ఎంపిక: సంబంధిత సబ్జెక్టులోని అంశంపై ఇచ్చిన ప్రెజెంటేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
- ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 9
- వేదిక: డా. ఎన్‌టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, బాపట్ల.
- వెబ్‌సైట్: angrau.ac.in/



నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌పీటీఐ) విద్యుచ్ఛక్తి సంబంధిత విభాగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా, పోస్ట్ డిప్లొమా కోర్సులు అందిస్తోంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆధ్వర్యంలో వీటి సిలబస్ రూపొందించారు. సేఫ్టీ, ఎలక్ట్రిక్ సప్లయ్ తదితర అంశాలు బోధిస్తారు. ఒక్కో కోర్సులో 60 సీట్లు ఉన్నాయి. అకడమిక్ ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. కోర్సులు పూర్తిచేసిన తర్వాత దాదాపు అందరికీ క్యాంపస్ ప్లేస్‌మెంట్ లభించే అవకాశం ఉంది.

కొలువు తెచ్చే పవర్ కోర్సులు

పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా

- విభాగం: ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్
- కోర్సు వ్యవధి: 26 వారాలు
- అర్హత: ఎలక్ట్రికల్, పవర్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాల్లో బీఈ / బీటెక్ పూర్తిచేసి ఉండాలి.
- కౌన్సెలింగ్ తేదీ: అక్టోబరు 16
- కోర్సు ఫీజు: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు రూ.1,45,000; స్పాన్సర్డ్ అభ్యర్థులకు రూ.1,90,000.

పోస్ట్ డిప్లొమా

- విభాగం: థర్మల్ పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్
- కోర్సు వ్యవధి: 52 వారాలు
- అర్హత: మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాల్లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- కౌన్సెలింగ్ తేదీ: అక్టోబరు 15
- కోర్సు ఫీజు: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు రూ.1,45,000; స్పాన్సర్డ్ అభ్యర్థులకు రూ.2,20,000

ప్లేస్‌మెంట్ సౌకర్యం

వివిధ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలు ఏటా ఎన్‌పీటీఐ ట్రైనింగ్ సెంటర్లలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయి. టొరెంటో పవర్, టాటా పవర్, ల్యాంకో, డెలాయిట్, జీఎంఆర్ తదితర సంస్థలు రిక్రూటర్ల జాబితాలో ఉన్నాయి.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.500
- కోర్సుల్లో ఎంపికైన అభ్యర్థులకు వసతి సౌకర్యం ఉంది. భోజన సదుపాయం ఉచితం కాదు.
- కాషన్ మనీ కింద హాస్టల్ అభ్యర్థులు రూ.6000; మిగిలినవారు రూ.4,000 చెల్లించాల్సి ఉంటుంది.
- కోర్సులు ప్రారంభం: అక్టోబరు 19 నుంచి
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 12
- వెబ్‌సైట్: www.npti.gov.in

ఎన్ పి టి ఐ
NPTI
प्राचीन्यं परोपकृतिरत्व

బాల బాలికలకు ఆహ్వానం
చదువు + 'సాయుధ' శిక్షణ

బీబీనగర్ మహిళల డిగ్రీ కాలేజ్

'తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమన్'లో రానున్న విద్యా సంవత్సరంలో బీఏ (హెచ్ఇపి), బికాం (కంప్యూటర్స్), బీఎస్సీ (ఎంపిసి, ఎంఎస్‌సిఎస్, బిజెడ్‌సి, ఎంబిజెడ్‌సి) కోర్సులను ఆఫర్ చేస్తోంది. మొదటి సంవత్సరంలో మొత్తం 87 సీట్లు ఉన్నాయి. 58 ఎస్సీ, 6 మైనార్టీ, 23 ఎస్టీ వర్గాలకు చెందిన బాలికలకు ప్రత్యేకించారు.

- 2019-20 విద్యా సంవత్సరంలో కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణులైన బాలికలు ఇందులో చేరేందుకు అర్హులు. ఈ ఏడాది జూలై 1నాటికి 16 సంవత్సరాలు పూర్తి లేదా అంతకు మించిన వయస్సు ఉండాలి. తల్లిదండ్రుల వార్షికాదాయం పట్టణ ప్రాంతాల్లో రూ.రెండు లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్షన్నరకు మించకూడదు.
- ఇంటర్ అకడమిక్ సబ్జెక్టుల్లోని అంశాలపై రాత పరీక్ష, సైకో అనలిటికల్ టెస్ట్, మెడికల్ టెస్ట్, లెక్చరేట్, ఇంటర్వ్యూ ఆధారంగా బాలికల ఎంపిక ఉంటుంది. రాత పరీక్ష 100 మార్కులకు మల్టిపుల్ ఛాయిస్ తరహాలో ఉంటుంది. ఒక ప్రశ్నకు ఒక మార్కు కేటాయించారు. ఫిజికల్ టెస్ట్‌లో 100 మీటర్ల స్ప్రింట్, 400 మీటర్ల పరుగు, సిట్ అప్స్, షటిల్ రేస్ ఉంటాయి. అబ్‌స్ట్రకిల్ టెస్ట్‌లో ఎత్తు, లోతు, దుమకడం, అస్సలు ఏ మాత్రం తెలియని భయాలను పరీక్షిస్తారు. సైకో అనలిటికల్ టెస్ట్‌లో - థీమాటిక్ అప్రిసియేషన్ టెస్ట్(పిక్చర్), వర్డ్ అసోసియేషన్ టెస్ట్(10 పదాలు), సిట్యుయేషన్ రియాక్షన్ టెస్ట్(అయిదు సిట్యుయేషన్లు) ఉంటాయి. తరువాత ఇచ్చిన టాపిక్‌పై కొద్ది సేపు మాట్లాడాల్సి ఉంటుంది. చివరకు పర్సనాలిటీ టెస్ట్, మెడికల్ టెస్టు నిర్వహించి తుది ఎంపిక జరుపుతారు.

రెగ్యులర్ చదువుతో పాటు సాయుధ దళాల్లో చేరేందుకు అవసరమైన శిక్షణను విద్యార్థులకు అందించే దిశగా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ పనిచేస్తోంది. ఇందులో భాగంగా రెండు కళాశాలలను ఏర్పాటు చేసింది. యాదాద్రి - భువనగిరి జిల్లా బీబీనగర్‌కు సమీపంలోని లక్ష్మీదేవిగూడెంలో మహిళల కోసం ప్రత్యేక డిగ్రీ కళాశాల, బాలుర కోసం కరీంనగర్ జిల్లా రుక్మాపూర్‌లో సైనిక స్కూలును నెలకొల్పింది. 2020-21 విద్యా సంవత్సరానికి గాను వీటి ప్రవేశ నోటిఫికేషన్లు వెలువడ్డాయి.

సైన్యంపై ఆసక్తి ఉన్న బాలురకు శిక్షణ ఇప్పించేందుకు కరీంనగర్ జిల్లా రుక్మాపూర్‌లో సైనిక స్కూలును తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఏర్పాటు చేసింది. ఈ కాలేజీ అందించే మొదటి ఏడాది ఇంటర్మీడియెట్ ఎంపిసి గ్రూపులో 28 సీట్లు ఉన్నాయి.

రుక్మాపూర్ బాలుర సైనిక స్కూల్

- 2019-20 విద్యా సంవత్సరంలో కనీసం 60 శాతం మార్కులతో పదో తరగతి ఉత్తీర్ణులైన బాలురు ఈ కోర్సులో చేరేందుకు అర్హులు. ఈ ఏడాది ఆగస్టు 31నాటికి పదహారు సంవత్సరాలకు మించకూడదు. అంటే 2004 ఆగస్టు 31కి ముందు పుట్టి ఉండాలి. తల్లిదండ్రుల వార్షికాదాయం పట్టణ ప్రాంతాల్లో రూ.రెండు లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్షన్నరకు మించకూడదు. ఎస్సీ 75, బీసీ-సి 2, ఎస్టీ 6, బీసీ 12, మైనార్టీ 3, ఒసి/ఇబిసి 2 శాతం మేర రిజర్వేషన్ ఇక్కడ సీట్ల కేటాయింపులో పాటిస్తారు.
- రాతపరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా విద్యార్థుల ఎంపిక ఉంటుంది.
- ఎంపికలో భాగంగా రాత పరీక్ష 100 మార్కులకు ఉంటుంది. ఇంగ్లీష్ 30, మేథ్స్ 40, ఫిజికల్ సైన్సెస్ 30 మార్కులకు ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు. సమాధానం తప్పుగా గుర్తిస్తే అరమార్కు కట్ చేస్తారు. ఫిజికల్ ఫిట్ నెస్ టెస్ట్‌లో నాలుగు కి.మీ. పరుగు, సిట్ అప్స్, పుష్ అప్స్, చిన్ అప్స్ ఉంటాయి. చివరిగా మెడికల్ టెస్ట్ జరిపి అర్హులను ప్రకటిస్తారు.

సమాచారం

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.100
ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబర్ 30
వెబ్‌సైట్: www.tswreis.in
హెల్ప్‌లైన్ నంబర్: 1800-425-45678.
పరీక్ష తేదీని తరవాత ప్రకటిస్తారు.

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌లో ట్రైనీ ఇంజనీర్లు

హైదరాబాద్‌లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) వివిధ ఉద్యోగాల నియామకానికి ప్రకటన విడుదల చేసింది. మొత్తం 64 ఖాళీలు ఉన్నాయి. ఒప్పంద ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయనుంది.

ఖాళీల వివరాలు

ట్రైనీ ఇంజనీర్ - 33, ట్రైనీ ఆఫీసర్ - 02, ప్రాజెక్ట్ ఇంజనీర్ - 28, ప్రాజెక్ట్ ఆఫీసర్ - 01.

విభాగాలు

ఎలక్ట్రానిక్స్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఫైనాన్స్, హ్యూమన్ రీసోర్స్.

అర్హత

సంబంధిత విభాగాల్లో బీఈ/బీటెక్/బీఎస్సీ(ఇంజనీరింగ్), ఎంబీఏ(ఫైనాన్స్), ఎంబీఏ/ఎంఎస్‌డబ్ల్యూ/ఎంహెచ్‌ఆర్‌ఎం(హెచ్‌ఆర్) ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి.

ఎంపిక

అకడమిక్ మార్కులు, వర్క్ ఎక్స్‌పీరియన్స్, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అకడమిక్ మార్కులకు 75, పని అనుభవానికి 10, ఇంటర్వ్యూకి 15 మార్కులు వెయిటేజీ ఇస్తారు. ఈ ప్రక్రియలో అభ్యర్థి సాధించిన మార్కుల ఆధారంగా ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
- **చివరి తేదీ:** సెప్టెంబరు 22
- **దరఖాస్తు ఫీజు:** ట్రైనీ ఇంజనీర్, ఆఫీసర్ రూ.200; ప్రాజెక్ట్ ఇంజనీర్, ఆఫీసర్ రూ.500. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూ అభ్యర్థులను దరఖాస్తు ఫీజు నుంచి మినహాయించారు.

చిరునామా

Dy. General Manager (HR), Bharat Electronics Limited, I.E.Nacharam, Hyderabad - 500076, Telangana State.
వెబ్‌సైట్: www.bel-india.in

మంచిమాట
మిమ్మల్ని బలవంతులుగా చేసే ప్రతి ఆశయాన్ని స్వీకరించండి. బలహీనపరిచే ప్రతి ఆలోచననూ తిరస్కరించండి.
- స్వామి వివేకానంద.

పట్టు తప్పితే... గల్లంతే!

మీరు చెట్లు ఎక్కగలరేమో కానీ ఈ మెట్లు ఎక్కలేరు. ఎందుకో తెలుసా? ఈ మెట్లు ఎక్కాలంటే బోలెడంత గుండె ధైర్యం కావాలి. పొరపాటున కాలు జారితే గల్లంతు అవడం ఖాయం. వీటిని 'హైకూ మెట్లు' అని పిలుస్తారు. ఇంతకీ ఇవి ఎక్కడున్నాయో తెలుసా?

- అమెరికా హవాయి దీపాల్లో ఒకటైన ఒహాహు ద్వీపంలో ఈ మెట్లు ఉన్నాయి. వీటిని 1942లో అమెరికా నౌకాదళం నిర్మించింది.
- పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న తమ నౌకలకు రేడియో సంకేతాలు అందించడానికి ఎత్తైన ప్రదేశంలో యాంటెన్నా నిర్మించాలని నౌకాదళం భావించింది. అందుకోసం ఈ కొండ ప్రాంతాన్ని ఎంచుకుంది. కొండపైకి చేరుకోవడానికి మెట్లు ఏర్పాటు చేసింది.
- మొత్తం 3922 మెట్లు ఉన్నాయి. కొన్ని చోట్ల మెట్లు కొండపైకి నిట్టనిలువుగా ఉంటాయి.
- ప్రకృతి ప్రేమికులు, సాహసాలను ఇష్టపడే వారు ఈ మెట్లు ఎక్కి కొండపైకి చేరుకునేందుకు ఉత్సాహం చూపుతుంటారు. కొండపై నుంచి చూస్తే ప్రకృతి సౌందర్యం ఆకట్టుకుంటుంది.
- అయితే ఇక్కడ ప్రమాదాలు జరగడంతో సాధారణ ప్రజలు ఈ మెట్లు ఎక్కకుండా నిషేధం విధించారు.

ఏ నీడ దేనిది?



దారి కనుక్కోండి!



జత లేని బొమ్మ ఏది?

డైలీ సుడోకు - 479

				5			7	
			8		2		1	6
4			7			5		2
			1					5
3	2						9	7
9					3			
8		3			7			1
1	6		2		5			
	9			3				

సుడోకు - 478 సమాధానం

9	2	8	4	5	1	7	6	3
3	5	7	2	8	6	1	4	9
1	4	6	3	9	7	2	5	8
2	1	4	8	6	9	5	3	7
7	8	9	5	4	3	6	1	2
5	6	3	1	7	2	9	8	4
8	9	5	6	2	4	3	7	1
6	3	2	7	1	8	4	9	5
4	7	1	9	3	5	8	2	6

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

బుధవారం
9-9-2020



జాబ్ స్కిల్స్

కరోనా కారణంగా ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో మందగమనం! పర్యవసానంగా కొత్త నియామకాల పరంగా సంస్థల వెనకడుగు!పలు రంగాల్లో లే ఆఫ్‌లు! మరికొన్ని రంగాల్లో అరకొర నియామకాలు! క్యాంపస్ ఆఫర్స్ సొంతం చేసుకున్న వారికి సైతం.. జాయినింగ్ లెటర్స్ జాప్యం! ఇలాంటి పరిస్థితుల్లో.. కొలువులు కోల్పోయిన వారితోపాటు జాబ్ మార్కెట్‌లోకి కొత్తగా అడుగుపెడుతున్న ఫ్రెషర్స్.. స్వీయ ఉద్యోగాన్వేషణ సాగించేందుకు అందుబాటులో ఉన్న మార్గాల గురించి తెలుసుకుందాం..

» సోషల్ మీడియా, జాబ్ పోర్టల్స్ ద్వారా అవకాశాలు సొంతం చేసుకునే వీలు
» అలూమ్నీ అసోసియేషన్స్, క్యాంపస్ ప్లేస్‌మెంట్ సెల్స్ సాయం పొందొచ్చు
» ఆన్‌లైన్, ఫ్రీలాన్స్ జాబ్స్ అందిపుచ్చుకోవాలంటున్న నిపుణులు
» రానున్న రోజుల్లో సర్వీస్ సెక్టార్‌లో పెరగనున్న నియామకాలు

కరోనా వేళ.. కొలువుల అన్వేషణ

ప్రస్తుత మందగమన పరిస్థితుల్లో కరోనా కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన సీనియర్స్ నుంచి తాజాగా పట్టాలు అందుకున్న ఫ్రెషర్స్ వరకు.. ఉద్యోగాన్వేషణ సాగించడం సవాలుగా మారింది. అయితే కొలువులు దక్కించుకునేందుకు ఎన్నో మార్గాలు అందుబాటులో ఉన్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకుంటే.. ఉద్యోగ సాధనలో ముందజలో నిలవొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

అందగా.. జాబ్ పోర్టల్స్

- స్వీయ ఉద్యోగాన్వేషణ సాగించే అభ్యర్థులకు చక్కటి మార్గం.. జాబ్ పోర్టల్స్! మాన్‌స్టర్ డాట్ కామ్, ఇండీడ్, నౌకరీ, షైన్ డాట్ కామ్ వంటి ఎన్నో జాబ్ పోర్టల్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిలో ప్రొఫైల్‌ను క్రియేట్ చేసుకొని రెజ్యుమేను అప్‌లోడ్ చేసుకోవాలి. అకడమిక్ అర్హతలు, నైపుణ్యాలు, సరితూగే జాబ్ ప్రొఫైల్స్‌ను పేర్కొనడం ద్వారా.. ఆయా జాబ్ పోర్టల్స్‌లో తమకు నప్పే ఉద్యోగాల సమాచారం పొందొచ్చు.
- లే ఆఫ్‌కు గురైన మిడిల్ లెవల్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా తమ అనుభవం ఆధారంగా ఎలాంటి ఉద్యోగాలు(జాబ్ ప్రొఫైల్స్) సరితూగుతాయో జాబ్ పోర్టల్‌లో పేర్కొంటే.. రిక్రూటర్స్ నుంచి పిలుపు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే ప్రొఫైల్ క్రియేట్ చేసుకునేటప్పుడే 'కీ స్కిల్స్' పేర్కొనడం ద్వారా.. సంబంధిత ఉద్యోగాల సమాచారం పొందొచ్చు. అదేవిధంగా జాబ్ పోర్టల్స్‌లో 'అలర్ట్స్' ఆప్షన్‌ను ఎంచుకుంటే.. పేర్కొన్న స్కిల్స్‌కు సరితూగే కొత్త ఉద్యోగాల సమాచారం ఎప్పటికప్పుడు ఈ-మెయిల్స్, ఎస్ఎంఎస్‌ల రూపంలో అభ్యర్థులకు అందుతుంది.
- జాబ్ పోర్టల్స్‌లో అప్‌లోడ్ చేసే రెజ్యుమే రిక్రూటర్స్‌ను ఆకట్టుకునేలా రూపొందించుకోవాలి. అనుభవం, చేసిన ప్రాజెక్ట్ వర్క్, సాధించిన విజయాలను రెజ్యుమేలో పొందుపర్చాలి. అప్పుడే రిక్రూటర్స్‌కు సదరు అభ్యర్థులను ఎంపిక ప్రక్రియకు పిలుద్దామనే భావన కలుగుతుంది. పలు జాబ్ పోర్టల్స్ రెజ్యుమే సేవలను కూడా అందిస్తున్నాయి. మీరిచ్చే సమాచారం ఆధారంగా రెజ్యుమేను ప్రొఫెషనల్‌గా రూపొందించి ఇస్తారు.

సోషల్ మీడియా.. సో బెటర్

ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ ప్రయత్నాలకు అందుబాటులో ఉన్న మరో మెరుగైన మార్గం.. సోషల్ మీడియా! ముఖ్యంగా లింక్డ్‌ఇన్, ట్విటర్ వంటి ప్రొఫెషనల్ సోషల్ నెట్‌వర్క్ సైట్లలో ప్రొఫైల్‌ను క్రియేట్ చేసుకుంటే.. పలు రంగాలకు చెందిన నిపుణులను అనుసరించే అవకాశం లభిస్తుంది. ఇలా వారితో పరిచయం ఏర్పరుచుకోవడం ద్వారా తమకు నచ్చిన రంగాల్లోని సీనియర్లను ఆన్‌లైన్‌లోనే సంప్రదిస్తూ.. ఉద్యోగావకాశాల గురించి తెలుసుకోవచ్చు. వారిచ్చే సలహాలు సైతం ఉపయోగపడతాయి. ఈ ప్రొఫెషనల్ సోషల్ మీడియా సైట్స్ సైతం మీ ప్రొఫైల్‌కు సరితూగే ఉద్యోగాల సమాచారాన్ని అందిస్తున్నాయి. కాబట్టి సోషల్ మీడియా నెట్‌వర్క్‌ను విస్తృతం చేసుకోవడం ద్వారా ఉద్యోగాన్వేషణలో ముందజలో నిలవొచ్చు.

పూర్వ విద్యార్థులతో సంప్రదింపులు

ఫ్రెషర్స్‌కు ఉద్యోగాన్వేషణలో ఉపయోగపడే మరో మార్గం.. పూర్వ విద్యార్థులు! అప్పటికే తమ ఇన్‌స్టిట్యూట్‌లో చదివి.. ఆయా రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థుల (అలూమ్నీ)ను సంప్రదించడం ద్వారా సదరు కంపెనీల్లోని ఖాళీలు, నియామకాల సమాచారం తెలుసుకోవచ్చు. ఐఐటీలు, ఐఐఎంలు.. పూర్వ విద్యార్థులతో ప్రత్యేకంగా అలూమ్నీ అసోసియేషన్‌లను ఏర్పాటు చేసి.. వాటి ద్వారా తమ విద్యార్థులకు ఉద్యోగ సాధన పరంగా విలువైన సమాచారాన్ని, సలహాలను అందిస్తున్నాయి.

రిఫరల్స్

ఇటీవల కాలంలో పలు సంస్థలు రిఫరల్ ఎంట్రీ పేరుతో నియామకాలు చేపడుతున్నాయి. అంటే.. సంస్థలోని ఖాళీల విషయాన్ని సిబ్బందికి తెలియజేసి.. సదరు ఉద్యోగులకు తెలిసిన నైపుణ్యవంతులైన అభ్యర్థులను సూచించమని కోరుతున్నాయి. ఈ అవకాశాన్ని ఫ్రెషర్స్ వినియోగించుకోవచ్చు. ఆయా కంపెనీల్లో పనిచేస్తున్న పరిచయస్తుల ద్వారా రిఫరల్ ఎంట్రీ విధానంలో అవకాశాలు అందుకోవచ్చు.

ఇంటర్న్‌షిప్ మార్గంగా

- టెక్నికల్, మేనేజ్‌మెంట్, ఇతర ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు కరిక్యులంలో భాగంగా ఇంటర్న్‌షిప్స్ చేయాల్సి ఉంటుంది. అలా ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకున్న విద్యార్థుల.. అప్పటికే సదరు సంస్థలోని సిబ్బంది, ఉన్నతాధికారులతో ఏర్పడిన పరిచయాల ద్వారా అవకాశాలు అందుకోవచ్చు. ఒకవేళ అభ్యర్థులు ఇంటర్న్‌షిప్ సమయంలో మంచి ప్రతిభ కనబరిస్తే.. సదరు సంస్థలోని ఖాళీల్లో నియమించుకునే అవకాశం ఉంటుంది.
- తాజాగా కంపెనీలు ఖాళీల వివరాలను సంస్థ అధికారిక వెబ్‌సైట్స్‌లోనే పొందుపరుస్తున్నాయి. కెరీర్ కాలంలో ఆయా వివరాలు పేర్కొంటున్నాయి. కాబట్టి ఉద్యోగాన్వేషణలో ఉన్న యువత తమ అర్హతలకు సరితూగే సంస్థల వెబ్‌సైట్స్‌ను నిరంతరం పరిశీలిస్తూ ఉండాలి.

ఆన్‌లైన్ నియామకాలు

కొంతకాలంగా ముఖ్యంగా ఐటీ సంస్థలు ఆన్‌లైన్ మార్గంలో నియామకాలు చేపడుతున్నాయి. అందుకోసం హ్యాకథాన్స్, ఆన్‌లైన్ టెస్ట్‌లు నిర్వహిస్తూ.. ప్రతిభావంతులను గుర్తించి.. వారికి ఆఫర్స్ ఇస్తున్నాయి. దీనికి సంబంధించి ఆయా సంస్థలు.. టెస్ట్‌లు, హ్యాకథాన్స్ వివరాలను తమ వెబ్‌సైట్స్‌లో, ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా తెలియజేస్తున్నాయి. వీటిలో పాల్గొని ప్రతిభను నిరూపించుకోవడం ద్వారా అవకాశాలు అందుకోవచ్చు.

ప్లేస్‌మెంట్స్ ప్రతినిధులు

క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ప్రతినిధులకు సంస్థల హెచ్ఆర్ బృందాలతో ఉన్న పరిచయాల ద్వారా ఎలాంటి అవకాశాలున్నాయి.. ఎలాంటి నైపుణ్యాలు అవసరమో తెలుస్తుంది. కాబట్టి ప్లేస్‌మెంట్స్ ప్రతినిధులను సంప్రదించడం ద్వారా ఉద్యోగార్థులు తమకు నచ్చిన సంస్థల్లో అవకాశాల గురించి తెలుసుకోవచ్చు. ఇటీవల కాలంలో కొన్ని ఇన్‌స్టిట్యూట్‌లు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ విభాగాలను కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌గా మార్చాయి. వీటి ద్వారా సంస్థలకు అవసరమైన నైపుణ్యాలపై విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇవ్వడంతోపాటు శిక్షణ సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నాయి. ఎప్పటికప్పుడు ఆయా రంగాల పరిస్థితులను తెలియజేస్తూ.. ఉద్యోగ సాధనలో తోడ్పడుతున్నాయి. ఉద్యోగార్థులు దీన్ని సద్వినియోగం చేసుకోవడం మేలు చేస్తుంది.

ఆన్‌లైన్ జాబ్స్

ప్రస్తుతం నెలకొన్న ఒడిదుడుకుల నేపథ్యంలో పలు రంగాలకు చెందిన సంస్థలు ఆన్‌లైన్ ఉద్యోగాలను కల్పిస్తున్నాయి. ముఖ్యంగా సేవల రంగ సంస్థలుగా పేర్కొనే ఎడ్‌టెక్ కంపెనీల్లో ఈ అవకాశాలు లభిస్తున్నాయి. వీటి ద్వారా ట్యూటర్స్, ఎస్ఎంఈ స్పెషలిస్ట్స్ వంటి ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు.

ఫ్రీలాన్సింగ్

కరోనా నేపథ్యంలో పలు రంగాల్లో ఫ్రీలాన్స్ జాబ్స్ లభిస్తున్నాయి. స్టార్టప్ సంస్థలు కోడింగ్, ప్రోగ్రామింగ్ విభాగాల్లో ఫ్రీలాన్స్ ఉద్యోగాలు కల్పిస్తున్నాయి. సంప్రదాయ డిగ్రీ కోర్సుల విద్యార్థులు.. కస్టమర్ సర్వీస్ సపోర్ట్, డాక్యుమెంటేషన్, ఆన్‌లైన్ మార్కెటింగ్ విభాగాల్లో అవకాశాలు అందుకోవచ్చు. వీటిని సొంతం చేసుకోవాలంటే.. ఇంగ్లిష్ నైపుణ్యాలు అవసరం అవుతున్నాయి.

వర్చువల్ ఇంటర్వ్యూస్

ఇప్పుడు నియామకాల పరంగా అందుబాటులోకి వస్తున్న మరో కొత్త మార్గం.. ఆన్‌లైన్ వర్చువల్ ఇంటర్వ్యూస్. పలు సంస్థలు పోస్టుల భర్తీకి వర్చువల్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాయి. వీటికి సంబంధించిన సమాచారాన్ని తమ కంపెనీ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నాయి. ముఖ్యంగా ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న మిడ్ లెవల్ ఎగ్జిక్యూటివ్స్.. తమకు అనుభవం ఉన్న రంగాల్లోని సంస్థల వెబ్‌సైట్స్‌ను నిరంతరం పరిశీలిస్తూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవచ్చు.

రానున్న రోజుల్లో

కోవిడ్ అనంతర కాలంలో అంటే రానున్న రోజుల్లో ఈ-కామర్స్, ఎడ్-టెక్, హెల్త్‌కేర్, అగ్రి-టెక్ సంస్థల్లో ఎక్కువగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా కస్టమర్ సపోర్ట్, లాజిస్టిక్స్, అనలిటిక్స్ విభాగాల్లో నియామకాలుంటాయని.. దీనికి అనుగుణంగా అభ్యర్థులు సంబంధిత నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచిస్తున్నారు.

సర్వీస్ సెక్టార్‌లో అవకాశాలు

కోవిడ్ అనంతర పరిస్థితుల్లో సర్వీస్ సెక్టార్‌లో నియామకాలు పెరిగే అవకాశాలున్నాయి. అయితే రిక్రూట్‌మెంట్స్ పరంగా కంపెనీల దృక్పథంలో మార్పు కనిపిస్తోంది. ఆన్‌లైన్ ద్వారా అభ్యర్థుల ఎంపికకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని యువత ఆయా కంపెనీల వెబ్‌సైట్స్, జాబ్ పోర్టల్స్ ద్వారా ఉద్యోగాన్వేషణ సాగించడమే కాకుండా.. సదరు సంస్థలకు అవసరమైన నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలి.

– శశి కుమార్, ఎండీ, ఇన్‌డీడ్ ఇండియా

కెరీర్ కౌన్సెలింగ్ Q A

» ప్రస్తుతం డిగ్రీ చదువుతున్నాను. ఆర్‌బీఐలో ఉద్యోగం సాధించడం ఎలా?
– నరేశ్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ)లో గ్రేడ్ ఎ, గ్రేడ్ బి ఉద్యోగాల భర్తీకి ఆర్‌బీఐ సర్వీస్ బోర్డ్ కామన్ బ్యాంకింగ్ ఎగ్జామినేషన్‌ను నిర్వహిస్తోంది. కనీసం అరవై శాతం మార్కులతో బ్యాచిలర్స్ లేదా యాభై ఐదు శాతం మార్కులతో మాస్టర్స్ ఇన్ ఎకనామిక్స్/ఫైనాన్స్/ స్టాటిస్టిక్స్/ మ్యాథమెటిక్స్ తదితర అర్హతలు ఉన్న వారు పరీక్షకు హాజరవ్వొచ్చు. వయసు 21 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎంఫిల్ లేదా పీహెచ్‌డీ అర్హతలు ఉన్న వారికి గరిష్ఠ వయోపరిమితి 33 సంవత్సరాలు. ఆర్‌బీఐ ఎగ్జామినేషన్ రెండు భాగాలుగా ఉంటుంది. ఫేజ్ 1 ఆబ్జెక్టివ్ తరహాలో, ఫేజ్ 2 ఆబ్జెక్టివ్, డిస్క్రిప్టివ్ విధానంలో ఉంటుంది. 3 గంటల వ్యవధిలోని ఫేజ్ 1 పరీక్షలో రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్, జనరల్ అవేర్‌నెస్‌పై ప్రశ్నలు అడుగుతారు. ఫేజ్ 2 పరీక్షలో ఇంగ్లిష్, ఎకనామిక్స్ అండ్ సోషల్ ఇష్యూస్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్ 100 మార్కులకు నిర్వహిస్తారు. అభ్యర్థులు ప్రతి పేపర్లోనూ కనీస కటాఫ్ సాధించాల్సి ఉంటుంది. ఫేజ్ 2 పేపర్లలో పొందిన మార్కుల ఆధారంగా.. అభ్యర్థులను గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలకు ఆహ్వానిస్తారు. వీటిలో ఎంపికైన వారికి ఆర్‌బీఐలో నియామకం లభిస్తుంది.

» వెబ్‌సైట్: https://www.rbi.org.in

ఎంసెట్ ప్రత్యేకం

- స్టడీ మెటీరియల్
- బిట్ బ్యాంక్
- ఆన్‌లైన్ టెస్టులు
- మోడల్ పేపర్స్
- ప్రీవియస్ పేపర్స్

విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM

SAKSHI CURRENT AFFAIRS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

పీఎన్‌బీలో 535 స్పెషలిస్ట్ ఆఫీసర్లు

ప్రభుత్వ రంగ సంస్థ, న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ).. 535 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఆన్‌లైన్ టెస్టు, ఇంటర్వ్యూ ఆధారంగా ఆయా పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తుంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 535
» **పోస్టుల వివరాలు:** మేనేజర్- రిస్క్: 160, మేనేజర్- క్రెడిట్: 200, మేనేజర్-ట్రెజరీ: 30, మేనేజర్- లా: 25, మేనేజర్ -ఆర్కిటెక్ట్: 02, మేనేజర్-సివిల్: 08, మేనేజర్-ఎకనామిక్: 10, మేనేజర్-హెచ్ఆర్: 10, సీనియర్ మేనేజర్- రిస్క్: 40, సీనియర్ మేనేజర్-క్రెడిట్: 50.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, బీఈ/బీటెక్, సీఏ/ఐసీడబ్ల్యూఏ/ఎంబీఏ, పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **వయసు:** 25-35 ఏళ్ల మధ్య ఉండాలి. కొన్ని పోస్టులకు 37 ఏళ్ల వరకూ దరఖాస్తు చేసుకోవచ్చు. గరిష్ఠ వయోపరిమితిలో ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల సడలింపు లభిస్తుంది.
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్టు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. ఆన్‌లైన్ టెస్టు 200 మార్కులకు ఉంటుంది. ఇందులో రీజనింగ్ 50 ప్రశ్నలు-50 మార్కులు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ 50 ప్రశ్నలు-25 మార్కులు, క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ 50 ప్రశ్నలు-50 మార్కులు, ప్రొఫెషనల్ నాలెడ్జ్ 50 ప్రశ్నలు-75 మార్కులకు ఉంటాయి. నెగిటివ్ మార్కుల విధానం అమల్లో ఉంది. ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కుల కోత విధిస్తారు. పరీక్ష సమయం 120 నిమిషాలు. ఇంటర్వ్యూకు 35 మార్కులు కేటాయించారు. ఇందులో కనీసం 40 శాతం మార్కులు సాధించాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 08.09.2020
» **దరఖాస్తులకు చివరి తేది:** 29.09.2020
» **వెబ్‌సైట్: https://www.pnbindia.in/Recruitments.aspx**

ఎన్‌బీటీలో ఎడిటోరియల్ అసిస్టెంట్ ఖాళీలు

న్యూఢిల్లీలోని నేషనల్ బుక్ ట్రస్ట్(ఎన్‌బీటీ), ఇండియా... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** ఎడిటోరియల్ అసిస్టెంట్
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 15
» **అర్హత:** బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, సంబంధిత భాషలో ప్రొఫిషియన్సీ, ఇంగ్లిష్, హిందీ భాషలో పనిచేసిన అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 23.09.2020
» **వెబ్‌సైట్: https://www.nbtindia.gov.in**

సీఎస్ఎంసీఆర్ఐలో ప్రాజెక్టు స్టాఫ్

సీఎస్ఐఆర్-సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎస్ఎంసీఆర్ఐ).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్టు అసోసియేట్
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, ఎమ్మెస్సీ ఉత్తీర్ణత, సీఎస్ఐఆర్-యూజీసీ నెట్/గేట్ అర్హత ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్: pmaiti@csmcri.res.in**
» **దరఖాస్తులకు చివరి తేది:** 25.09.2020
» **వెబ్‌సైట్: www.csmcri.res.in/home**

ఎన్‌సీసీఎఫ్, ఢిల్లీలో ఉద్యోగాలు

నోయిడాలోని బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బీఈసీఐఎల్)..ఢిల్లీలోని నేషనల్ కన్స్యూమర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌సీసీఎఫ్)లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 38
» **పోస్టుల వివరాలు:** డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, అకౌంటెంట్, లోయర్ డివిజన్ క్లర్క్, ఆఫీస్ అటెండెంట్.
» **అర్హత:** పోస్టును అనుసరించి ఏదైనా డిగ్రీ, బీకామ్, ఎంకామ్, సీఏ/ఐసీడబ్ల్యూఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 21.09.2020
» **వెబ్‌సైట్: https://www.becil.com**

జెడ్ఎస్ఐలో జేఆర్ఎఫ్, ఎస్ఆర్ఎఫ్

కోల్‌కతాలోని జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జెడ్ఎస్ఐ)... తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 25
» **ఖాళీల వివరాలు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్), సీనియర్ రీసెర్చ్ ఫెలో(ఎస్ఆర్ఎఫ్)-20, పోస్ట్ డాక్టోరల్ ఫెలోస్-05.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, పరిశోధన అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరితేది:** 30.09.2020
» **వెబ్‌సైట్: https://zsi.gov.in/App/index.aspx**

ఎన్‌వీఎస్, పుణె రీజియన్‌లో ఉద్యోగాలు

భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన నవోదయ విద్యాలయ సమితి (ఎన్‌వీఎస్), పుణె రీజియన్(మహారాష్ట్ర, గుజరాత్, గోవా, డామన్ దయూ, దద్రా నగర్ హవేలి)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 453
» **పోస్టుల వివరాలు:** పీజీటీ-98, టీజీటీ-283,ఎఫ్‌సీఎస్ఏ-73.
» **సబ్జెక్టులు:** హిందీ,ఇంగ్లిష్,మ్యాథమెటిక్స్, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఎకనామిక్స్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, బీఈడీ ఉత్తీర్ణత ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 11.09.2020
» **వెబ్‌సైట్: https://navodaya.gov.in/nvs/en/Home**

డబ్ల్యూడీసీడబ్ల్యూ, రంగారెడ్డిలో ఉద్యోగాలు

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన రంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ విభాగం ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన వివాహిత మహిళల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 232
» **పోస్టుల వివరాలు:** అంగన్‌వాడీ టీచర్-41, అంగన్‌వాడీ ఆయా-174,మినీ అంగన్‌వాడీ టీచర్-17.
» **అర్హత:** పదో తరగతి ఉత్తీర్ణత, స్థానికంగా ఆయా గ్రామ పంచాయతీలో నివశిస్తూ ఉండాలి.
» **వయసు:** 01.07.2020 నాటికి 21-35 ఏళ్ల మధ్య ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 18.09.2020
» **వెబ్‌సైట్: https://mis.tgwdcw.in**

ఐజీఎం ముంబయిలో పోస్టులు

ముంబయిలోని భారత ప్రభుత్వ సంస్థ అయిన ఇండియా గవర్నమెంట్ మింట్(ఐజీఎం).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 30
» **పోస్టుల వివరాలు:** సూపర్‌వైజర్, ఎన్‌గ్రేవర్, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఐటీఐ, బ్యాచిలర్ డిగ్రీ, ఇంజనీరింగ్ డిగ్రీ, డిప్లొమా(ఇంజనీరింగ్) ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 04.10.2020
» **వెబ్‌సైట్: https://igmmumbai.spmcil.com/Interface/Home.aspx**

బీఐఎస్, న్యూఢిల్లీలో 172 ఖాళీలు

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ కన్స్యూమర్ అఫైర్స్ మంత్రిత్వ శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 172
» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ డైరెక్టర్(అడ్మినిస్ట్రేషన్ అండ్ ఫైనాన్స్), అసిస్టెంట్ డైరెక్టర్(మార్కెటింగ్, కన్స్యూమర్ అఫైర్స్), అసిస్టెంట్ డైరెక్టర్ (లైబ్రరీ), అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, పర్సనల్ అసిస్టెంట్, జూనియర్ ట్రాన్స్‌లేటర్ (హిందీ), లైబ్రరీ అసిస్టెంట్, స్టెనో గ్రాఫర్, సీనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ, ఎంబీఏ(మార్కెటింగ్), మాస్టర్స్ డిగ్రీ/పీజీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 26.09.2020
» **వెబ్‌సైట్: https://bis.gov.in**

డీఆర్‌డీవో డిఫెన్స్ ల్యాబొరేటరీలో ఖాళీలు

జోధ్‌పూర్(రాజస్థాన్)లోని డీఆర్‌డీవో డిఫెన్స్ ల్యాబొరేటరీ... వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 10
» **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ అసోసియేట్(ఆర్ఏ)-02, జూనియర్ రీసెర్చ్ ఫెలో(జేఆర్ఎఫ్)-08.
» **విభాగాలు:** ఫిజిక్స్/మెటీరియల్ సైన్స్, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, నెట్/గేట్ అర్హత ఉండాలి.
» **ఎంపిక విధానం:** టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్/ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్: director@dl.drdo.in**
» **దరఖాస్తులకు చివరి తేది:** 19.09.2020
» **వెబ్‌సైట్: https://www.drdo.gov.in**

డీఆర్‌డీవో జోధ్‌పూర్‌లో రీసెర్చ్ ఫెలో

జోధ్‌పూర్‌లోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్‌డీవో).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
» **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ అసోసియేట్-02, జూనియర్ రీసె

బ్రీఫ్ ఇన్ఫో

ఐఐఆర్ఆర్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్

హైదరాబాద్‌లోని ఐకార్ - ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్(ఐఐఆర్ఆర్) ప్రాజెక్ట్ స్టాఫ్ నియామక ప్రకటనను విడుదల చేసింది. తాత్కాలిక ప్రాతిపదికన వీటిని భర్తీ చేయనుంది. రీసెర్చ్ అసోసియేట్, సీనియర్ రీసెర్చ్ ఫెలో, జూనియర్ రీసెర్చ్ ఫెలో, యంగ్ ప్రొఫెషనల్, ప్రాజెక్ట్ అసోసియేట్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ వర్కర్స్‌కు సంబంధించి మొత్తం 22 ఖాళీలు ఉన్నాయి. సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులైనవారు అర్హులు. ఆసక్తిఉన్నవారు ఈ-మెయిల్ iirr.recruitment@gmail.com ద్వారా సెప్టెంబరు 11లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. **వెబ్‌సైట్:** https://www.icar-iirr.org/

సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లు

నోయిడాలోని బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్) ఒప్పంద ప్రాతిపదికన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పిఐబి) ప్రాంతీయ కార్యాలయాల్లో సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 16 పోస్టులు ఉన్నాయి. హైదరాబాద్ సహా 15 ప్రాంతీయ కార్యాలయాల్లో ఒక్కొక్క పోస్టు చొప్పున భర్తీ చేయనున్నారు. మాస్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత, ఇంగ్లీష్, స్థానిక ప్రాంతీయ భాషలో కమ్యూనికేషన్ స్కిల్స్, టైపింగ్, రెండేళ్ల అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ సెప్టెంబరు 14. **వెబ్‌సైట్:** https://www.becil.com/

ఎన్ఐపీహెచ్ఎం పీజీ డిప్లొమా

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్(ఎన్ఐపీహెచ్ఎం) 2020 - 21 విద్యా సంవత్సరానికి పీజీ డిప్లొమా, డిప్లొమా ప్రోగ్రాముల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా 12 నెలల పీజీ డిప్లొమా ఇన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్, 6 నెలల డిప్లొమా ఇన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ కోర్సులను అందిస్తోంది. సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ/బీటెక్/ఎమ్మెస్సీ ఉత్తీర్ణులైనవారు దరఖాస్తుకు అర్హులు. ఆసక్తిగలవారు ఆన్‌లైన్ విధానంలో సెప్టెంబరు 15లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. **వెబ్‌సైట్:** https://niphm.gov.in/

ఎన్ఎఫ్ఆర్‌లో అప్రెంటిస్‌లు

గువాహటిలోని నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే(ఎన్ఎఫ్ఆర్) ఆధ్వర్యంలోని రైల్వే రిక్రూట్‌మెంట్ విభాగం వివిధ డివిజన్లలో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. వెల్డర్, ఫిట్టర్, డీజిల్ మెకానికల్, ఎలక్ట్రీషియన్, లైన్‌మన్ విభాగాల్లో మొత్తంగా 4499 ఖాళీలు ఉన్నాయి. డివిజన్లవారీగా ఉన్న ట్రేడ్ ఖాళీల ఆధారంగా అభ్యర్థి శిక్షణ కేంద్రాన్ని ఎంచుకుని ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులకు ఏడాది కాలం పాటు శిక్షణ ఉంటుంది. ఆ సమయంలో నిబంధన మేరకు స్టయిపెండ్ కూడా చెల్లిస్తారు. 50 శాతం మార్కులతో పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు సంబంధిత విభాగంలో ఐటీఐ పూర్తి చేసినవారు దరఖాస్తుకు అర్హులు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ సెప్టెంబరు 15. **వెబ్‌సైట్:** https://nfr.indianrailways.gov.in

నీట్ ఫైనల్ గేరప్

సందేహాలు, సంచిగ్ధాల నుంచి 'నీట్' పరీక్ష త్వరలో వాస్తవరూపం దాల్చనుంది. ఈ సమయంలో పరీక్షకు ముందు, ఆ రోజున ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చెబుతున్నారు మెడికల్ ఎంట్రెన్స్ కోచింగ్‌లో సుదీర్ఘ అనుభవం ఉన్న సీనియర్ ఫ్యాకల్టీ ధూళిపాళ్ల శ్రీనివాసరావు. చదువుతో పాటు, చుట్టూ ఉన్న అంశాలను కూడా ఒకసారి చెక్ చేసుకుంటే పరీక్ష సమయంలో మానసిక ఆందోళన నుంచి దూరం కావచ్చు అంటున్నారు ఆయన.

పరీక్ష ముందు

అడ్మిట్ కార్డును వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవడమే కాదు, పరీక్ష కేంద్రాన్ని ఒక రోజు ముందే ఎక్కడ ఉందో చూసుకోవడం చాలా మంచిది. కొవిడ్ కారణంగా చాలా మంది విద్యార్థులకు ట్రాన్స్‌పోర్టేషన్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే అలాట్ చేసిన కేంద్రానికి పరీక్ష రోజున కనీసం ఒక గంట ముందే చేరుకునేలా ప్లానింగ్ చేసుకోవాలి. నిర్దేశిత ఐడెంటిటీ కార్డును వెంట తీసుకెళ్లడం మర్చిపోవద్దు. అడ్మిట్ కార్డులో ఇచ్చిన సెల్ఫ్ డిక్లరేషన్‌లో వారు అడిగిన విధంగా వివరాలు నమోదు చేయాలి. ఫొటో పేస్ట్ చేసి సిగ్నేచర్, వేలి ముద్ర వేయాలి.

ఓఎంఆర్

నీట్ పరీక్ష పెన్ మోడ్(ఆఫ్ లైన్)లో జరుగుతుంది. ఓఎంఆర్ షీట్‌లో ఆన్సర్ చేయడం ఇప్పటికే తెలుసు అయితే, పరీక్ష హాలులోనూ సమాధానాన్ని గుర్తించిన వెంటనే ఒఎంఆర్ షీట్‌పై వెంటనే బబుల్ చేస్తూ ముందుకు వెళితే, నిర్దేశిత సమయంలో పరీక్షను పూర్తి చేయవచ్చు. లేకుంటే సమస్యలు తప్పవు. చివర్లో అన్ని ప్రశ్నలకు బబులింగ్ చేసేయవచ్చు అనుకుంటే పొరపాటు. సమయాభావంతో కొన్ని ప్రశ్నలకు సమాధానం తెలిసినా మార్క్ చేయలోకపోవచ్చు. లేదా ఒక దానికి ఒకటి బబుల్ చేస్తే మొదటికే మోసం రావచ్చు.

- పరీక్ష హాలులో కొవిడ్ ప్రొటోకాల్ అమలు చేస్తున్నారు. అందువల్ల కొవిడ్‌పై అనవసరంగా భయాందోళనలకు లోనుకావద్దు. ప్రశ్నపత్రం ఇవ్వగానే 180 బిట్స్ ఉన్నాయా, అన్ని పేజీలు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలి. ఏ ఇబ్బంది ఉన్నా ఇన్విజిలేటర్‌కు తెలియచేయాలి. సొంతంగా శానిటైజర్‌ను వెంట తీసుకుని వెళ్లే విద్యార్థులు పరీక్ష హాలులో చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవాలి. చేతులకు రాసుకున్న శానిటైజర్ తడి ఆరిపోయే వరకు ప్రశ్నపత్రాన్ని ముట్టుకోవద్దు. ఎందుకంటే శానిటైజర్‌లోని కెమికల్ తడి కారణంగా ప్రశ్నపత్రంలోని అక్షరాలు చెరిగిపోయే ప్రమాదం ఉంది. అందుకే శానిటైజర్ తడి ఆరిపోయే వరకు ఆగి అప్పుడు ప్రశ్నపత్రాన్ని ముట్టుకోవాలి.
- నీట్ పరీక్షను ముందుగా బయాలజీతో మొదలు పెడితే మంచిది. చాలా వరకు ప్రశ్నలు విద్యార్థులకు తెలిసినవి, సులభంగా ఉన్నవి వస్తాయి. దాంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. బయాలజీ 90 బిట్స్‌ను ఒక గంటకు లోపే పూర్తి చేయడానికి ప్లాన్ చేసుకోవాలి. ఒకవేళ ప్రశ్నలు సుదీర్ఘంగా ఉంటే మరికొంత సమయాన్ని కేటాయించుకోవాలి.ప్రతి ప్రశ్నను క్షుణ్ణంగా చదివి కోర్ పాయింట్‌ను అర్థం చేసుకొని, ఇచ్చిన నాలుగు ఆప్షన్స్ చదివి సరైన సమాధానాన్ని గుర్తించాలి.

పరీక్ష రోజున

- బయాలజీ తరవాత కెమిస్ట్రీ మొదలుపెట్టడం ఉత్తమం. దీనికి కూడా ఒక గంట లోపు సమయాన్ని కేటాయించుకోవాలి.
- చివరిగా ఫిజిక్స్‌ను మొదలుపెట్టాలి. దీనిలో ప్రాబ్లమ్స్ ఎక్కువగా అడుగుతారు కాబట్టి ఎక్కువ సమయాన్ని కేటాయించుకోవాలి.
- పరీక్షలో మూడంచెల విధానాన్ని అవలంభించాలి. ప్రతి సబ్జెక్టులో మొదటి రౌండ్‌లో మనకు బాగా తెలిసిన వాటిని, రెండో రౌండ్‌లో కొంచెం ఆలోచించి ఆన్సర్ చేసే ప్రశ్నలను మార్క్ చేసుకోవాలి. మూడో రౌండ్‌లో కఠిన ప్రశ్నలపై దృష్టి సారించాలి. గెస్సింగ్ వద్దు. నాలుగైదు కఠిన ప్రశ్నలు రాగానే కంగారుపడి భయంతో మిగిలిన వాటికి కూడా సరిగ్గా సమాధానం గుర్తించరు. కఠిన ప్రశ్నలు అందరికీ ఒకేలా ఉంటాయి.
- చదవకుండా ఏ ప్రశ్న విడిచిపెట్టవద్దు. కొన్ని ప్రశ్నల నిడివి ఎక్కువగా ఉందని వదిలిపెడుతూ ఉంటారు. అవే తేలికపాటి ప్రశ్నలు కావచ్చు కూడా. సమాధానాల గుర్తింపులో మీ జడ్జిమెంట్‌పై మీరు నమ్మకం ఉంచుకోండి. ఆన్సర్స్‌ను పదే పదే వెరిపై చేస్తూ సమయాన్ని వృథా చేసుకో వద్దు.

డాక్టర్ ధూళిపాళ్ల శ్రీనివాసరావు, డైరెక్టర్, శ్రీ వైష్ణవి విద్యా సంస్థలు, విజయవాడ

ఆచార్య రంగా యూనివర్సిటీ కేంద్రాల్లో
కాంట్రాక్టు ఉద్యోగాలు

గుంటూరులోని ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ వివిధ పరిశోధనా కేంద్రాల్లో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగుల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
వెబ్‌సైట్: angrau.ac.in

అమరావతి అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్

- ఉద్యోగాలు: ల్యాబ్ టెక్నీషియన్ 1, సెమీ స్కిల్డ్ వర్కర్స్ 7
- ప్రాజెక్టు: ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫ్ న్యూ బయోఫర్టిలైజర్స్
- ఒప్పంద వ్యవధి: ఆర్నెల్లు
- అర్హత: ల్యాబ్ టెక్నీషియన్‌కు సైన్స్, ఇంజనీరింగ్ విభాగాల్లో డిగ్రీ లేదా పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. బయోఫర్టిలైజర్స్‌కు సంబంధించి అనుభవం అవసరం. వర్కర్లు ఎనిమిదో తరగతి పాసై ఉండాలి.
- వేతనం: టెక్నీషియన్‌కు రూ.11,000; వర్కర్లకు రూ.9,000
- ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 10
- వేదిక: అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్, అమరావతి

అనకాపల్లి అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్

- ఉద్యోగం: రీసెర్చ్ అసోసియేట్
- ప్రాజెక్టు: పోస్ట్ హార్వెస్ట్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ
- విభాగం: బయోకెమిస్ట్రీ
- ఒప్పంద వ్యవధి: 11 నెలలు
- అర్హత: కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీతోపాటు పీజీ (బయోటెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి. మూడేళ్ల పరిశోధన అనుభవం అవసరం. ఎన్ఏఏఎస్ స్థాయి జర్నల్‌లో సైన్స్ రీసెర్చ్ పేపర్ ముద్రితమై ఉండాలి. పీహెచ్‌డీ పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- వయసు: పురుషులకు 40 ఏళ్లు, మహిళలకు 45 ఏళ్లు మించకూడదు.
- వేతనం: పీహెచ్‌డీ అభ్యర్థులకు రూ.54,000; పీజీ అభ్యర్థులకు రూ.49,000
- ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 14
- వేదిక: ఆర్ఏఆర్ఎస్, అనకాపల్లి

నంద్యాల అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్

- ఉద్యోగం: టెక్నికల్ అసిస్టెంట్
- ప్రాజెక్టు: రైస్ బ్రీడింగ్ స్కీమ్
- ఒప్పంద వ్యవధి: ఆర్నెల్లు
- అర్హత: బీఎస్సీ (అగ్రికల్చర్) పూర్తిచేసి ఉండాలి.
- వేతనం: నెలకు రూ.23,000
- ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 16
- వేదిక: రీసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్ వారి కార్యాలయం, ఆర్ఏఆర్ఎస్, నంద్యాల - 518502, కర్నూలు జిల్లా.

అమ్మాయిలకు ఎడోబ్ స్కాలర్‌షిప్స్

సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ విభాగాల్లో మహిళలను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఎడోబ్ ఇండియా విమెన్ ఇన్ టెక్నాలజీ స్కాలర్‌షిప్ నోటిఫికేషన్ వెలువడింది. కంప్యూటర్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాల్లో సాంకేతిక కోర్సులు చేస్తున్న యువతులకు ఇది చక్కని అవకాశం.

అర్హతల వివరాలు:

- కంప్యూటర్ సైన్స్ / ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ సైన్స్, డేటా సైన్స్, ఎలక్ట్రికల్ / ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మేథ్స్ అండ్ కంప్యూటింగ్ విభాగాల్లో నాలుగేళ్ల బీఈ / బీటెక్ కోర్సులు చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఇంటిగ్రేటెడ్ ఎంఈ / ఎంఎస్ / ఎంటెక్ కోర్సుల్లో ప్రవేశం పొందినవారు కూడా దరఖాస్తుకు అర్హులే. కోర్సు 2022 నాటికి పూర్తికావాలి.
- ఎడోబ్ సంస్థ ఉద్యోగుల కుటుంబీకులు, ఇతర సంబంధీకులు దరఖాస్తుకు అనర్హులు.

స్కాలర్‌షిప్ సమాచారం

- ఎంచుకున్న కోర్సు పూర్తయ్యే వరకు ట్యూషన్ ఫీజు మొత్తం చెల్లిస్తారు.
- ఎడోబ్ - ఇండియాలో 2021 సమ్మర్ ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పిస్తారు.
- ఎడోబ్ సంస్థలోని సీనియర్ టెక్నాలజీ లీడర్ మెంటార్‌గా వ్యవహరి స్తారు.
- సంస్థ ఖర్చులతో గ్రాస్‌హాపర్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనే అవకాశం ఇస్తారు.

ఎంపిక

- అకడమిక్ ప్రతిభ ఆధారంగా ఎంపిక ఉంటుంది. దీంతోపాటు సృజనాత్మక నైపుణ్యం, టెక్నికల్ స్కిల్స్, అనలిటికల్ సామర్థ్యం, టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలను పరిగణనలోకి తీసుకుంటారు.

ముఖ్య సమాచారం

- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
- వెబ్‌సైట్: research.adobe.com

విబర్చు

అవునా!
నీటిగుర్రం (హిప్పోపొటామస్) మనిషి కన్నా వేగంగా పరుగెత్తగలదు.

ప్లాస్టిక్ వస్తువులతో రికార్డు!

విశేషం

కొందరి హాబీలు విచిత్రంగా ఉంటాయి. కానీ అవే వారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొస్తాయి. జపాన్‌కు చెందిన అకికో ఒబాటా అనే మహిళ ఆ కోవకు చెందినదే. ఆమె రకరకాల ప్లాస్టిక్ ఐటమ్స్ సేకరించి గిన్నిస్ బుక్ రికార్డుల్లో స్థానం సంపాందించింది.

- అకికో ఒబాటాకు చిన్న వయసు నుంచే ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఫుడ్ ఐటమ్స్‌ను సేకరించడం హాబీగా మొదలయింది. పదేళ్ల వయసులో ఆమె మొదటిసారిగా కొన్ని వస్తువులను సేకరించింది. ఇక అప్పటి నుంచి ఇప్పటి వరకు 8 వేలకు పైగా రకరకాల ఆహారపదార్థాల రూపాల్లో ఉన్న ప్లాస్టిక్ వస్తువులను సేకరించింది.
- ఆ హాబీయే ఆమె పేరు రికార్డుల్లో ఎక్కేలా చేసింది. ప్రపంచంలో ఎక్కువ రకాల ప్లాస్టిక్ ఫుడ్ ఐటమ్స్ సేకరించిన మొదటి మహిళగా అకికో గుర్తింపు పొందారు. ఇడ్లీ, దోశ, పిజ్జా, బర్గర్... ఇలా రకరకాల రూపాల్లో ఉన్న ప్లాస్టిక్ ఫుడ్ ఐటమ్స్ ఆమె దగ్గర ఉన్నాయి.
- రెస్టారెంట్లలో డిషెస్‌ను ప్లాస్టిక్ వస్తువుల రూపంలో తయారుచేయించి డిస్‌ప్లేలో పెడుతుంటారు. జపనీస్ ఫుడ్ కల్చర్‌లో ఇది ఒక భాగం. అ హోటల్‌లో లభించే ఆహారపదార్థాల గురించి వినియోగదారులకు స్పష్టంగా తెలియడం కోసం అలా ప్రదర్శనకు పెడుతుంటారు.

5 తేడాలు గుర్తించండి?

జవాబు

చుక్కలు కలిపి రంగులు వేయండి!

దారి కనుక్కోండి!

ఎటువైపు ఎన్ని?

డైలీ సుడోకు - 480

	7	1		5		3		9
3	9		4				7	
		4				1		5
	3			4				
	1	2	7	6	8	5	9	
				9			2	
5		6				9		
	8				6		5	4
9		3		1		8	6	

సుడోకు - 479 సమాధానం

2	1	6	3	5	4	8	7	9
7	3	5	8	9	2	4	1	6
4	8	9	7	1	6	5	3	2
6	7	4	1	2	9	3	8	5
3	2	1	5	4	8	6	9	7
9	5	8	6	7	3	1	2	4
8	4	3	9	6	7	2	5	1
1	6	7	2	8	5	9	4	3
5	9	2	4	3	1	7	6	8

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

నీట్ ఫైనల్ గేర్‌అప్

సందేహాలు, సంచిగ్ధాల నుంచి 'నీట్' పరీక్ష త్వరలో వాస్తవరూపం దాల్చనుంది. ఈ సమయంలో పరీక్షకు ముందు, ఆ రోజున ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చెబుతున్నారు మెడికల్ ఎంట్రెన్స్ కోచింగ్‌లో సుదీర్ఘ అనుభవం ఉన్న సీనియర్ ఫ్యాకల్టీ ధూళిపాళ్ల శ్రీనివాసరావు. చదువుతో పాటు, చుట్టూ ఉన్న అంశాలను కూడా ఒకసారి చెక్ చేసుకుంటే పరీక్ష సమయంలో మానసిక ఆందోళన నుంచి దూరం కావచ్చు అంటున్నారు ఆయన.

పరీక్ష ముందు

అడ్మిట్ కార్డును వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవడమే కాదు, పరీక్ష కేంద్రాన్ని ఒక రోజు ముందే ఎక్కడ ఉందో చూసుకోవడం చాలా మంచిది. కొవిడ్ కారణంగా చాలా మంది విద్యార్థులకు ట్రాన్స్‌పోర్టేషన్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే అలాట్ చేసిన కేంద్రానికి పరీక్ష రోజున కనీసం ఒక గంట ముందే చేరుకునేలా ప్లానింగ్ చేసుకోవాలి. నిర్దేశిత ఐడెంటిటీ కార్డును వెంట తీసుకెళ్లడం మర్చిపోవద్దు. అడ్మిట్ కార్డులో ఇచ్చిన సెల్ఫ్ డిక్లరేషన్‌లో వారు అడిగిన విధంగా వివరాలు నమోదు చేయాలి. ఫొటో పేస్ట్ చేసి సిగ్నేచర్, వేలి ముద్ర వేయాలి.

◆ పరీక్ష హాలులో కొవిడ్ ప్రొటోకాల్ అమలు చేస్తున్నారు. అందువల్ల కొవిడ్‌పై అనవసరంగా భయాందోళనలకు లోనుకావద్దు. ప్రశ్నపత్రం ఇవ్వగానే 180 బిట్స్ ఉన్నాయా, అన్ని పేజీలు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలి. ఏ ఇబ్బంది ఉన్నా ఇన్విజిలేటర్‌కు తెలియచేయాలి. సొంతంగా శానిటైజర్‌ను వెంట తీసుకుని వెళ్లే విద్యార్థులు పరీక్ష హాలులో చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవాలి. చేతులకు రాసుకున్న శానిటైజర్ తడి ఆరిపోయే వరకు ప్రశ్నపత్రాన్ని ముట్టుకోవద్దు. ఎందుకంటే శానిటైజర్‌లోని కెమికల్ తడి కారణంగా ప్రశ్నపత్రంలోని అక్షరాలు చెరిగిపోయే ప్రమాదం ఉంది. అందుకే శానిటైజర్ తడి ఆరిపోయే వరకు ఆగి అప్పుడు ప్రశ్నపత్రాన్ని ముట్టుకోవాలి.

◆ నీట్ పరీక్షను ముందుగా బయాలజీతో మొదలు పెడితే మంచిది. చాలా వరకు ప్రశ్నలు విద్యార్థులకు తెలిసినవి, సులభంగా ఉన్నవి వస్తాయి. దాంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. బయాలజీ 90 బిట్స్‌ను ఒక గంటకు లోపే పూర్తి చేయడానికి ప్లాన్ చేసుకోవాలి. ఒకవేళ ప్రశ్నలు సుదీర్ఘంగా ఉంటే మరికొంత సమయాన్ని కేటాయించుకోవాలి.ప్రతి ప్రశ్నను క్షుణ్ణంగా చదివి కోర్ పాయింట్‌ను అర్థం చేసుకొని, ఇచ్చిన నాలుగు ఆప్షన్స్ చదివి సరైన సమాధానాన్ని గుర్తించాలి.

◆ బయాలజీ తరవాత కెమిస్ట్రీ మొదలుపెట్టడం ఉత్తమం. దీనికి కూడా ఒక గంట లోపు సమయాన్ని కేటాయించుకోవాలి.

◆ చివరిగా ఫిజిక్స్‌ను మొదలుపెట్టాలి. దీనిలో ప్రాబ్లమ్స్ ఎక్కువగా అడుగుతారు కాబట్టి ఎక్కువ సమయాన్ని కేటాయించుకోవాలి.

◆ పరీక్షలో మూడంచెల విధానాన్ని అవలంభించాలి. ప్రతి సబ్జెక్టులో మొదటి రౌండ్‌లో మనకు బాగా తెలిసిన వాటిని, రెండో రౌండ్‌లో కొంచెం ఆలోచించి ఆన్సర్ చేసే ప్రశ్నలను మార్క్ చేసుకోవాలి. మూడో రౌండ్‌లో కఠిన ప్రశ్నలపై దృష్టి సారించాలి. గెస్సింగ్ వద్దు. నాలుగైదు కఠిన ప్రశ్నలు రాగానే కంగారుపడి భయంతో మిగిలిన వాటికి కూడా సరిగ్గా సమాధానం గుర్తించరు. కఠిన ప్రశ్నలు అందరికీ ఒకేలా ఉంటాయి.

◆ చదవకుండా ఏ ప్రశ్న విడిచిపెట్టవద్దు. కొన్ని ప్రశ్నల నిడివి ఎక్కువగా ఉందని వదిలిపెడుతూ ఉంటారు. అవే తేలికపాటి ప్రశ్నలు కావచ్చు కూడా. సమాధానాల గుర్తింపులో మీ జడ్జిమెంట్‌పై మీరు నమ్మకం ఉంచుకోండి. ఆన్సర్స్‌ను పదే పదే వెరిపై చేస్తూ సమయాన్ని వృథా చేసుకోవద్దు.

ఓఎంఆర్

నీట్ పరీక్ష పెన్ మోడ్(ఆఫ్ లైన్)లో జరుగుతుంది. ఓఎంఆర్ షీట్‌లో ఆన్సర్ చేయడం ఇప్పటికే తెలుసు అయితే, పరీక్ష హాలులోనూ సమాధానాన్ని గుర్తించిన వెంటనే ఒఎంఆర్ షీట్‌పై వెంటనే బబుల్ చేస్తూ ముందుకు వెళితే, నిర్దేశిత సమయంలో పరీక్షను పూర్తి చేయవచ్చు. లేకుంటే సమస్యలు తప్పవు. చివర్లో అన్ని ప్రశ్నలకు బబులింగ్ చేసేయవచ్చు అనుకుంటే పొరపాటు. సమయాభావంతో కొన్ని ప్రశ్నలకు సమాధానం తెలిసినా మార్క్ చేయలోకపోవచ్చు. లేదా ఒక దానికి ఒకటి బబుల్ చేస్తే మొదటికే మోసం రావచ్చు.

పరీక్ష రోజున

డాక్టర్ ధూళిపాళ్ల శ్రీనివాసరావు, డైరెక్టర్, శ్రీ వైష్ణవి విద్యా సంస్థలు, విజయవాడ

బ్రీఫ్ ఇన్ఫో

ఐఐఆర్ఆర్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్

హైదరాబాద్‌లోని ఐకార్ - ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్(ఐఐఆర్ఆర్) ప్రాజెక్ట్ స్టాఫ్ నియామక ప్రకటనను విడుదల చేసింది. తాత్కాలిక ప్రాతిపదికన వీటిని భర్తీ చేయనుంది. రీసెర్చ్ అసోసియేట్, సీనియర్ రీసెర్చ్ ఫెలో, జూనియర్ రీసెర్చ్ ఫెలో, యంగ్ ప్రొఫెషనల్, ప్రాజెక్ట్ అసోసియేట్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ వర్కర్స్‌కు సంబంధించి మొత్తం 22 ఖాళీలు ఉన్నాయి. సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులైనవారు అర్హులు. ఆసక్తిఉన్నవారు ఈ-మెయిల్ iirr.recruitment@gmail.com ద్వారా సెప్టెంబరు 11లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. **వెబ్‌సైట్:** https://www.icar-iirr.org/

సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లు

నోయిడాలోని బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్) ఒప్పంద ప్రాతిపదికన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పిఐబి) ప్రాంతీయ కార్యాలయాల్లో సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 16 పోస్టులు ఉన్నాయి. హైదరాబాద్ సహా 15 ప్రాంతీయ కార్యాలయాల్లో ఒక్కొక్క పోస్టు చొప్పున భర్తీ చేయనున్నారు. మాస్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత, ఇంగ్లీష్, స్థానిక ప్రాంతీయ భాషలో కమ్యూనికేషన్ స్కిల్స్, టైపింగ్, రెండేళ్ల అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ సెప్టెంబరు 14. **వెబ్‌సైట్:** https://www.becil.com/

ఎన్ఐపీహెచ్ఎం పీజీ డిప్లొమా

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్(ఎన్ఐపీహెచ్ఎం) 2020 - 21 విద్యా సంవత్సరానికి పీజీ డిప్లొమా, డిప్లొమా ప్రోగ్రాముల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా 12 నెలల పీజీ డిప్లొమా ఇన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్, 6 నెలల డిప్లొమా ఇన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ కోర్సులను అందిస్తోంది. సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ/బీటెక్/ఎమ్మెస్సీ ఉత్తీర్ణులైనవారు దరఖాస్తుకు అర్హులు. ఆసక్తిగలవారు ఆన్‌లైన్ విధానంలో సెప్టెంబరు 15లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. **వెబ్‌సైట్:** https://niphm.gov.in/

ఎన్ఎఫ్ఆర్‌లో అప్రెంటిస్‌లు

గువాహటిలోని నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే(ఎన్ఎఫ్ఆర్) ఆధ్వర్యంలోని రైల్వే రిక్రూట్‌మెంట్ విభాగం వివిధ డివిజన్లలో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. వెల్డర్, ఫిట్టర్, డీజిల్ మెకానికల్, ఎలక్ట్రీషియన్, లైన్‌మన్ విభాగాల్లో మొత్తంగా 4499 ఖాళీలు ఉన్నాయి. డివిజన్లవారీగా ఉన్న ట్రేడ్ ఖాళీల ఆధారంగా అభ్యర్థి శిక్షణ కేంద్రాన్ని ఎంచుకుని ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులకు ఏడాది కాలం పాటు శిక్షణ ఉంటుంది. ఆ సమయంలో నిబంధన మేరకు స్టయిపెండ్ కూడా చెల్లిస్తారు. 50 శాతం మార్కులతో పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు సంబంధిత విభాగంలో ఐటీఐ పూర్తి చేసినవారు దరఖాస్తుకు అర్హులు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ సెప్టెంబరు 15. **వెబ్‌సైట్:** https://nfr.indianrailways.gov.in

ఆచార్య రంగా యూనివర్సిటీ కేంద్రాల్లో
కాంట్రాక్టు ఉద్యోగాలు

గుంటూరులోని ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ వివిధ పరిశోధనా కేంద్రాల్లో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగుల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
వెబ్‌సైట్: angrau.ac.in

అమరావతి అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్

- ఉద్యోగాలు: ల్యాబ్ టెక్నీషియన్ 1, సెమీ స్కిల్డ్ వర్కర్స్ 7
- ప్రాజెక్టు: ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫ్ న్యూ బయోఫర్టిలైజర్స్
- ఒప్పంద వ్యవధి: ఆర్నెల్లు
- అర్హత: ల్యాబ్ టెక్నీషియన్‌కు సైన్స్, ఇంజనీరింగ్ విభాగాల్లో డిగ్రీ లేదా పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. బయోఫర్టిలైజర్స్‌కు సంబంధించి అనుభవం అవసరం. వర్కర్లు ఎనిమిదో తరగతి పాసై ఉండాలి.
- వేతనం: టెక్నీషియన్‌కు రూ.11,000; వర్కర్లకు రూ.9,000
- ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 10
- వేదిక: అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్, అమరావతి

అనకాపల్లి అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్

- ఉద్యోగం: రీసెర్చ్ అసోసియేట్
- ప్రాజెక్టు: పోస్ట్ హార్వెస్ట్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ
- విభాగం: బయోకెమిస్ట్రీ
- ఒప్పంద వ్యవధి: 11 నెలలు
- అర్హత: కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీతోపాటు పీజీ (బయోటెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి. మూడేళ్ల పరిశోధన అనుభవం అవసరం. ఎన్ఏఏఎస్ స్థాయి జర్నల్‌లో సైన్స్ రీసెర్చ్ పేపర్ ముద్రితమై ఉండాలి. పీహెచ్‌డీ పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- వయసు: పురుషులకు 40 ఏళ్లు, మహిళలకు 45 ఏళ్లు మించకూడదు.
- వేతనం: పీహెచ్‌డీ అభ్యర్థులకు రూ.54,000; పీజీ అభ్యర్థులకు రూ.49,000
- ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 14
- వేదిక: ఆర్ఏఆర్ఎస్, అనకాపల్లి

నంద్యాల అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్

- ఉద్యోగం: టెక్నికల్ అసిస్టెంట్
- ప్రాజెక్టు: రైస్ బ్రీడింగ్ స్కీమ్
- ఒప్పంద వ్యవధి: ఆర్నెల్లు
- అర్హత: బీఎస్సీ (అగ్రికల్చర్) పూర్తిచేసి ఉండాలి.
- వేతనం: నెలకు రూ.23,000
- ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 16
- వేదిక: రీసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్ వారి కార్యాలయం, ఆర్ఏఆర్ఎస్, నంద్యాల - 518502, కర్నూలు జిల్లా.

అమ్మాయిలకు ఎడోబ్ స్కాలర్‌షిప్స్

సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ విభాగాల్లో మహిళలను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఎడోబ్ ఇండియా విమెన్ ఇన్ టెక్నాలజీ స్కాలర్‌షిప్ నోటిఫికేషన్ వెలువడింది. కంప్యూటర్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాల్లో సాంకేతిక కోర్సులు చేస్తున్న యువతులకు ఇది చక్కని అవకాశం.

అర్హతల వివరాలు:

- కంప్యూటర్ సైన్స్ / ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ సైన్స్, డేటా సైన్స్, ఎలక్ట్రికల్ / ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మేథ్స్ అండ్ కంప్యూటింగ్ విభాగాల్లో నాలుగేళ్ల బీఈ / బీటెక్ కోర్సులు చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఇంటిగ్రేటెడ్ ఎంఈ / ఎంఎస్ / ఎంటెక్ కోర్సుల్లో ప్రవేశం పొందినవారు కూడా దరఖాస్తుకు అర్హులే. కోర్సు 2022 నాటికి పూర్తికావాలి.
- ఎడోబ్ సంస్థ ఉద్యోగుల కుటుంబీకులు, ఇతర సంబంధీకులు దరఖాస్తుకు అనర్హులు.

స్కాలర్‌షిప్ సమాచారం

- ఎంచుకున్న కోర్సు పూర్తయ్యే వరకు ట్యూషన్ ఫీజు మొత్తం చెల్లిస్తారు.
- ఎడోబ్ - ఇండియాలో 2021 సమ్మర్ ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పిస్తారు.
- ఎడోబ్ సంస్థలోని సీనియర్ టెక్నాలజీ లీడర్ మెంటార్‌గా వ్యవహరి స్తారు.
- సంస్థ ఖర్చులతో గ్రాస్‌హాపర్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనే అవకాశం ఇస్తారు.

ఎంపిక

- అకడమిక్ ప్రతిభ ఆధారంగా ఎంపిక ఉంటుంది. దీంతోపాటు సృజనాత్మక నైపుణ్యం, టెక్నికల్ స్కిల్స్, అనలిటికల్ సామర్థ్యం, టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలను పరిగణనలోకి తీసుకుంటారు.

ముఖ్య సమాచారం

- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
- వెబ్‌సైట్: research.adobe.com

విబర్చు

అవునా!
నీటిగుర్రం (హిప్పోపొటామస్) మనిషి కన్నా వేగంగా పరుగెత్తగలదు.

ప్లాస్టిక్ వస్తువులతో రికార్డు!

విశేషం

కొందరి హాబీలు విచిత్రంగా ఉంటాయి. కానీ అవే వారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొస్తాయి. జపాన్‌కు చెందిన అకికో ఒబాటా అనే మహిళ ఆ కోవకు చెందినదే. ఆమె రకరకాల ప్లాస్టిక్ ఐటమ్స్ సేకరించి గిన్నిస్ బుక్ రికార్డుల్లో స్థానం సంపాందించింది.

- అకికో ఒబాటాకు చిన్న వయసు నుంచే ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఫుడ్ ఐటమ్స్‌ను సేకరించడం హాబీగా మొదలయింది. పదేళ్ల వయసులో ఆమె మొదటిసారిగా కొన్ని వస్తువులను సేకరించింది. ఇక అప్పటి నుంచి ఇప్పటి వరకు 8 వేలకు పైగా రకరకాల ఆహారపదార్థాల రూపాల్లో ఉన్న ప్లాస్టిక్ వస్తువులను సేకరించింది.
- ఆ హాబీయే ఆమె పేరు రికార్డుల్లో ఎక్కేలా చేసింది. ప్రపంచంలో ఎక్కువ రకాల ప్లాస్టిక్ ఫుడ్ ఐటమ్స్ సేకరించిన మొదటి మహిళగా అకికో గుర్తింపు పొందారు. ఇడ్లీ, దోశ, పిజ్జా, బర్గర్... ఇలా రకరకాల రూపాల్లో ఉన్న ప్లాస్టిక్ ఫుడ్ ఐటమ్స్ ఆమె దగ్గర ఉన్నాయి.
- రెస్టారెంట్లలో డిషెస్‌ను ప్లాస్టిక్ వస్తువుల రూపంలో తయారుచేయించి డిస్‌ప్లేలో పెడుతుంటారు. జపనీస్ ఫుడ్ కల్చర్‌లో ఇది ఒక భాగం. అ హోటల్‌లో లభించే ఆహారపదార్థాల గురించి వినియోగదారులకు స్పష్టంగా తెలియడం కోసం అలా ప్రదర్శనకు పెడుతుంటారు.

5 తేడాలు గుర్తించండి?

చుక్కలు కలిపి రంగులు వేయండి!

దారి కనుక్కోండి!

ఎటువైపు ఎన్ని?



డైలీ సుడోకు - 480

	7	1		5		3		9
3	9		4				7	
		4				1		5
	3			4				
	1	2	7	6	8	5	9	
				9			2	
5		6				9		
	8				6		5	4
9		3		1		8	6	

సుడోకు - 479 సమాధానం

2	1	6	3	5	4	8	7	9
7	3	5	8	9	2	4	1	6
4	8	9	7	1	6	5	3	2
6	7	4	1	2	9	3	8	5
3	2	1	5	4	8	6	9	7
9	5	8	6	7	3	1	2	4
8	4	3	9	6	7	2	5	1
1	6	7	2	8	5	9	4	3
5	9	2	4	3	1	7	6	8

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
గురువారం
10-9-2020

నెస్ట్‌తో ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ

సెప్టెంబర్ 29న నెస్ట్
2020 పరీక్ష నిర్వహణ

నేషనల్ ఎంట్రన్స్ స్క్రీనింగ్ టెస్ట్(నెస్ట్) ర్యాంకు ద్వారా భువనేశ్వర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(నైసర్), యూనివర్సిటీ ఆఫ్ ముంబై-డీఏఈ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ బేసిక్ సైన్సెస్‌లో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ కోర్సుల్లో ప్రవేశం పొందొచ్చు. 10+2 అర్హత ఆధారంగా జరిగే ఈ పరీక్షను సెప్టెంబరు 29న నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో... నెస్ట్‌తో ప్రయోజనాలు, పరీక్ష విధానం గురించిన సమాచారం...

హయ్యర్ ఎడ్యుకేషన్

ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ

నైసర్-భువనేశ్వర్, యూనివర్సిటీ ఆఫ్ ముంబై-డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్.. బయాలజీ, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ స్పెషలైజేషన్స్‌తో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ కోర్సు అందిస్తున్నాయి. 2020 విద్యా సంవత్సరానికి నైసర్‌లో 200 సీట్లు, ముంబై యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీలో 57 సీట్లు అందుబాటులో ఉన్నాయి. దేశవ్యాప్తంగా 90 నగరాల్లో నిర్వహించే నెస్ట్‌లో టాప్ ర్యాంకును సొంతం చేసుకున్న విద్యార్థులకు ప్రవేశాలు లభిస్తాయి.

పరీక్ష స్వరూపం

నెస్ట్‌ను ఆన్‌లైన్‌లో మూడున్నర గంటల వ్యవధిలో నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో మొత్తం ఐదు విభాగాలు ఉంటాయి. అవి..

1. సెక్షన్ 1-జనరల్ ఆప్టిట్యూడ్-30 మార్కులు.
2. సెక్షన్ 2-బయాలజీ-50 మార్కులు.
3. సెక్షన్ 3-కెమిస్ట్రీ-50 మార్కులు.
4. సెక్షన్ 4-మ్యాథమెటిక్స్-50 మార్కులు.
5. సెక్షన్ 5-ఫిజిక్స్-50 మార్కులు.

అభ్యర్థులందరికీ సెక్షన్-1(జనరల్ ఆప్టిట్యూడ్) కామన్‌గా ఉంటుంది. మిగిలిన నాలుగు సెక్షన్లలో అభ్యర్థులు ఆసక్తి మేరకు మూడు సెక్షన్లకు హాజరవుతారు. సెక్షన్ 2, 5లల్లో నెగిటివ్ మార్కింగ్ ఉంటుంది. ప్రశ్నలను జేఈఈ స్థాయిలో అడుగుతారు.

ప్రిపరేషన్

జనరల్ ఆప్టిట్యూడ్ ప్రశ్నలు విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఉన్న ఆసక్తిని పరీక్షిస్తాయి. కాబట్టి అభ్యర్థులు ఇటీవలి కాలంలో సైన్స్‌లో వచ్చిన మార్పులు, అభివృద్ధి గురించి తెలుసుకోవాలి. బయాలజీ, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ విభాగాల్లో విద్యార్థుల్లోని విశ్లేషణాత్మక దృక్పథం, సంగ్రహణ సామర్థ్యం, తులనాత్మక విశ్లేషణలను పరీక్షిస్తారు. కాబట్టి విద్యార్థులు సదరు సబ్జెక్టుల్లోని కాన్సెప్ట్‌లపై పట్టుసాధించాలి. అంతేకాకుండా కాన్సెప్ట్‌లను వాస్తవ పరిస్థితులకు అన్వయించేలా అనువర్తిత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. ప్రిపరేషన్‌లో భాగంగా గత ప్రశ్నపత్రాలను సాధించాలి. ప్రశ్నలను సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా అడుగుతున్నారు. కాబట్టి విద్యార్థులు పది, పదకొండు, పన్నెండు తరగతుల ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలను చదవడం లాభిస్తుంది.

భవిత బంగారం

నైసర్(భువనేశ్వర్), యూనివర్సిటీ ఆఫ్ ముంబై-డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లో ప్రవేశం లభిస్తే భవిష్యత్ బంగారుమయం అవడం ఖాయం. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ కోర్సు ద్వారా పరిశోధనా నైపుణ్యాలు అలవడుతాయి. ఈ కోర్సులో మొత్తం పది సెమిస్టర్లు ఉంటాయి. విద్యార్థులు క్యాంపస్ ఫ్యాకల్టీ చేస్తున్న రీసెర్చ్‌లో పాల్గొనాల్సి ఉంటుంది. ఆ సమయంలో విద్యార్థులు చూపిన ప్రతిభ ఆధారంగా మార్కులు, క్రెడిట్స్ లభిస్తాయి.

స్కాలర్‌షిప్

నెస్ట్ ఉత్తీర్ణులై ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులకు నెలకు రూ.5వేలు స్కాలర్‌షిప్‌గా లభిస్తుంది. ఇన్‌స్పైర్ విజేతలకు నేరుగా స్కాలర్‌షిప్ లభిస్తే..ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్ లేని వారికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రవేశపెట్టిన దిశ ప్రోగ్రామ్ ద్వారా నెలకు రూ.5వేల స్కాలర్‌షిప్ అందుతుంది. అలాగే ఏటా సమ్మర్ ఇంటర్న్‌షిప్‌లో పాల్గొనేందుకు రూ.20వేలు గ్రాంట్‌ను అందిస్తారు.

ఇంటిగ్రేటెడ్‌తో ప్రయోజనాలు

నైసర్-భువనేశ్వర్, యూనివర్సిటీ ఆఫ్ ముంబై-డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌తోపాటు ప్రస్తుతం దేశంలో పలు ఇన్‌స్టిట్యూట్‌లు, యూనివర్సిటీలు ఐదేళ్ల వ్యవధితో ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సులను అందిస్తున్నాయి. ఇంటిగ్రేటెడ్ కోర్సుల ద్వారా విద్యార్థులకు సైన్స్‌పై పరిపూర్ణ అవగాహన, నైపుణ్యాలు లభిస్తాయి. విద్యార్థులు ఇంటర్ స్థాయి నుంచే పరిశోధనల దిశగా అడుగులు వేసేందుకు అవకాశం ఉంటుంది. వీటితోపాటు ఇంటిగ్రేటెడ్ పీజీ పూర్తి చేసిన వారికి పీహెచ్‌డీ ప్రవేశాల్లోనూ ప్రాధాన్యత ఉంటుంది.

ముఖ్యసమాచారం

- పరీక్ష తేదీ: సెప్టెంబరు 29, 2020
- తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్.
- వెబ్‌సైట్: www.nestexam.in

కెరీర్ అవకాశాలు

ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సులు పూర్తిచేసుకున్న వారికి రీసెర్చ్ ల్యాబ్స్, ఆర్ అండ్ డీ సెంటర్లలో ఉద్యోగాలు లభిస్తాయి. అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ అనంతరం పీహెచ్‌డీని పూర్తిచేస్తే యూనివర్సిటీల్లో ఫ్యాకల్టీగా, ప్రముఖ రీసెర్చ్ సంస్థల్లో సైంటిస్ట్‌లుగా రూ.లక్షల వేతనాన్ని అందుకోవచ్చు. ఇంజనీరింగ్‌లో ఉపాధి అవకాశాల పరంగా నెలకొన్న అనిశ్చితి, స్కిల్ గ్యాప్ వంటి సమస్యలు, మెడికల్‌లో పరిమిత సంఖ్యలో సీట్ల అందుబాటు నేపథ్యంలో... విద్యార్థులు సైన్స్ కోర్సులపై దృష్టిసారిస్తే మెరుగైన కెరీర్ సొంతమవుతుంది.

ఫెలోషిప్ ప్రోగ్రామ్

ఎన్‌బీఈ ఎఫ్ఈటీ-2020

- ఫెలోస్ ఆఫ్ నేషనల్ బోర్డ్ కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్ష
- దరఖాస్తులకు చివరి తేది: 17.09.2020

ఫెలోషిప్ ఎంట్రన్స్ టెస్ట్(ఎఫ్ఈటీ) అనేది ఎన్‌బీఈ(నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్) అందించే వివిధ రకాల ఫెలోషిప్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి అర్హత కమ్ ర్యాంకింగ్ పరీక్ష. వృత్తిపరమైన నైపుణ్యాల పెంపును ప్రోత్సహించే ఉద్దేశంతో ఎన్‌బీఈ ఈ ఫెలోస్ ఆఫ్ నేషనల్ బోర్డ్(ఎఫ్ఎన్‌బీ), ఫెలోషిప్ ప్రోగ్రామ్ ఫర్ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్(ఎఫ్‌పీఐఎస్)ను అందిస్తోంది. ఈ కోర్సులను విజయవంతంగా పూర్తిచేసిన అభ్యర్థులకు ఎన్‌బీఈ వార్షిక సమావేశాల్లో ఎన్‌బీఈ ఫెలో అవార్డు ప్రదానం చేస్తారు. వీటిల్లో ప్రవేశాల కోసం ఏటా ఫెలోషిప్ ఎంట్రెన్స్ టెస్ట్(ఎఫ్ఈటీ) నిర్వహిస్తారు. తాజాగా నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో.. ఎన్‌బీఏ ఎఫ్ఈటీ-2020 దరఖాస్తు, పరీక్షా విధానం, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన సమాచారం.

అర్హత

- ఎన్‌బీఈ-ఎఫ్ఈటీ పరీక్షలకు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు ఎన్‌బీఈ నిర్దేశించిన అర్హత ప్రమాణాలను కలిగి ఉండాలి.
- జూలై 15, 2020 నాటికి ఎండీ/ఎంఎస్/డీఎమ్/డీఎన్‌బీ/ఎంసీహెచ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ మెడికల్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ఐఎంసీ యాక్ట్ 1956 ప్రకారం-ఎంబీబీఎస్ విద్యార్హతకు సంబంధించి శాశ్వత రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి.
- వయసు : ఎటువంటి వయోపరిమితి నిబంధన లేదు.

ఫెలోషిప్ ప్రోగ్రామ్స్

- భారతీయ విద్యార్థుల కోసం: ఆర్థోప్లాస్టీ, బ్రెస్ట్ ఇమేజింగ్, హ్యాండ్ అండ్ మైక్రో సర్జరీ, హైరిస్క్ ప్రెగ్నెన్సీ అండ్ పెరినాటాలజీ, ఇన్‌ఫెక్టియస్ డిసీజ్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్, మినిమల్ యాక్సెస్ సర్జరీ, న్యూరో వాస్కులర్ ఇంటర్వెన్షన్, పీడియాట్రిక్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, పీడియాట్రిక్ నెఫ్రాలజీ, పీడియాట్రిక్ హెమటో అంకాలజీ, రీప్రొడక్టివ్ మెడిసిన్, స్పైన్ సర్జరీ, స్పోర్ట్స్ మెడిసిన్, ట్రామా కేర్, విట్రియో రెటినాల్ సర్జరీ.
- అంతర్జాతీయ విద్యార్థుల కోసం: హ్యాండ్ అండ్ మైక్రోసర్జరీ, హైరిస్క్ ప్రెగ్నెన్సీ అండ్ పెరినాటాలజీ, ఇన్‌ఫెక్టియస్ డిసీజ్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ, మినిమల్ యాక్సెస్ సర్జరీ, పీడియాట్రిక్ హెమటో అంకాలజీ, రీ ప్రొడక్టివ్ మెడిసిన్, స్పైన్ సర్జరీ, స్పోర్ట్స్ మెడిసిన్, ట్రామా కేర్.

ఎఫ్ఈటీ పరీక్షా విధానం

- ఎఫ్ఈటీ పరీక్ష రెండు పార్ట్‌లుగా(పార్ట్-ఎ, బి) ఉంటుంది. పేపర్-ఎ..40 ప్రశ్నలకు గాను 45 నిమిషాల కాలవ్యవధితో.. అలాగే పేపర్-బి..60 ప్రశ్నలకు 60 నిమిషాల కాలవ్యవధితో పరీక్షను నిర్వహిస్తారు.
- పార్ట్-ఎ: పార్ట్-ఏ పరీక్షకు సంబంధించి ఫెలోషిప్ కోర్సులు/ క్లబ్బుడ్ గ్రూప్‌కు ఒకే విధమైన మల్టిపుల్ ఛాయిస్ పద్ధతిలో ప్రశ్నలను అడుగుతారు. ఒక వేళ ప్రత్యేకంగా ఏదైనా సింగల్ ఫీడర్ బోర్డ్/సూపర్ స్పెషాలిటీ కోర్సు ఎంపిక చేసుకున్నట్లయితే.. దానినుంచే ప్రశ్నలు ఎదురవుతాయి. క్లబ్బుడ్ గ్రూప్‌నకు సంబంధించి బాడీ ఎమ్మార్ ఇమేజింగ్, క్రాస్ సెక్షనల్ బాడీ ఇమేజింగ్ అండ్ బ్రెస్ట్ ఇమేజింగ్‌ల నుంచి ప్రశ్నలుంటాయి. రేడియో డయాగ్నోసిస్‌కు సంబంధించి పీజీ స్థాయిలో ఉంటాయి.
- పార్ట్-బి: ఈ విభాగంలో 60 ప్రశ్నలు సంబంధిత ఫెలోషిప్ కోర్సు నుంచి అడుగుతారు. ఇందులో క్లినికల్ ప్రాక్టీస్, బేసిక్ సైన్స్ సంబంధిత ఫెలోషిప్ కోర్సుల నుంచి ప్రశ్నలుంటాయి.
- రెండు పార్ట్‌లకు సంబంధించి అడిగే ప్రతీ ప్రశ్నకు సరైన సమాధానానికి 4 మార్కుల చొప్పున.. అలాగే ప్రతీ తప్పు సమాధానానికి -1 మార్కు చొప్పున కోత విధిస్తారు.

కోర్సు ఫీజు, స్టైపెండ్

- ఎఫ్ఎన్‌బీ ప్రోగ్రామ్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ఏడాదికి రూ.లక్షా 25 వేలు కోర్సు ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది.
- ఎఫ్ఎన్‌బీ ట్రైనీ విద్యార్థులకు ఎన్‌బీఈ నిబంధనలకు అనుగుణంగా మొదటి ఏడాది రూ.41 వేలు.. అలాగే రెండో ఏడాది రూ.43 వేల స్టైపెండ్ చెల్లిస్తారు.

ముఖ్యమైన తేదీలు

- దరఖాస్తు విధానం : ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 17.09.2020
- అడ్మిట్ కార్డ్ అందుబాటు : 05.10.2020
- ఎఫ్ఈటీ పరీక్ష తేదీ : 11.10.2020
- ఫలితాల వెల్లడి : 25.10.2020
- తెలుగు రాష్ట్రాల్లో పరీక్షా కేంద్రాలు: హైదరాబాద్, విశాఖపట్నం
- వెబ్‌సైట్: www.nbe.edu.in

ఉద్యోగాలు

విద్యా, ఉద్యోగ సమాచారం

ఎన్ఐడీ అసోంలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు

అసోంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్(ఎన్ఐడీ).. టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 27
- పోస్టుల వివరాలు: సీనియర్ ఫ్యాకల్టీ/డిజైనర్, అసోసియేట్ ఫ్యాకల్టీ/డిజైనర్, ఫ్యాకల్టీ/డిజైనర్, కంట్రోలర్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సీనియర్ అసిస్టెంట్ లైబ్రేరియన్, హెడ్ సెక్యూరిటీ ఆఫీసర్, సూపరింటెండ్, టెక్నికల్ పోస్టులు తదితరాలు.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా(ఇంజనీరింగ్), బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 04.10.2020
- వెబ్‌సైట్: http://nidj.ac.in/

నైపర్, హైదరాబాద్‌లో ఖాళీలు

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(నైపర్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 20
- పోస్టుల వివరాలు: అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- ఎంపిక విధానం: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరితేది: 04.10.2020
- వెబ్‌సైట్: http://www.niperhyd.ac.in/

ఎన్‌బీఎఫ్‌జీఆర్‌లో ఉద్యోగాలు

లక్నో(ఉత్తర ప్రదేశ్) లోని ఐకార్-నేషనల్ బ్యూరో ఆఫ్ ఫిష్ జెనెటిక్ రీసోర్సెస్ (ఎన్‌బీఎఫ్‌జీఆర్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 08
- పోస్టుల వివరాలు: యంగ్ ప్రొఫెషనల్-06, సీనియర్ రీసెర్చ్ ఫెలో(ఎస్ఆర్ఎఫ్)-02.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- ఎంపిక విధానం: ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- ఇంటర్వ్యూ తేది: 18.09.2020
- దరఖాస్తు విధానం: ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- ఈమెయిల్: director.nbfgr@icar.gov.in
- దరఖాస్తులకు చివరి తేది: 11.09.2020
- వెబ్‌సైట్: https://www.nbfgr.res.in/

ఎన్ఎల్‌సీ ఇండియాలో రెసిడెంట్ డాక్టర్లు

ప్రభుత్వ రంగ సంస్థ నవరత్న కంపెనీ తమిళనాడులోని ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్.. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 25
- పోస్టుల వివరాలు: సీనియర్ రెసిడెంట్ డాక్టర్/జూనియర్ రెసిడెంట్ డాక్టర్
- అర్హత: ఎంబీబీఎస్, సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత ఉండాలి.
- ఎంపిక విధానం: పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 16.09.2020
- వెబ్‌సైట్: https://www.nlcindia.com

బెల్, హైదరాబాద్‌లో 64 పోస్టులు

ప్రభుత్వ రంగ సంస్థ, భారత రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన నవ రత్న కంపెనీ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, హైదరాబాద్ యూనిట్ ఒప్పంద ప్రాతిపదిక ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 64
- పోస్టుల వివరాలు: ట్రెయినీ ఇంజనీర్-33, ట్రెయినీ ఆఫీసర్-02, ప్రాజెక్టు ఇంజనీర్-28, ప్రాజెక్ట్ ఆఫీసర్-01.
- విభాగాలు: ఎలక్ట్రానిక్స్, మెకానికల్, కంప్యూటర్‌సైన్స్, ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సెస్.
- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ బీఎస్సీ ఇంజనీరింగ్,ఎంబీఏ ఫైనాన్స్, ఎంబీఏ/ ఎంఎస్‌డబ్ల్యూ/ఎం.హెచ్‌ఆర్ఎం ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- ఎంపిక విధానం: సంబంధిత అకడెమిక్ మార్కులు, గత అనుభవం, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 22.09.2020
- వెబ్‌సైట్: https://www.bel-india.in/

సీఎస్ఎంసీఆర్ఐలో ప్రాజెక్ట్ స్టాఫ్

సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సీఎస్ఎంసీ ఆర్ఐ).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 14
- పోస్టుల వివరాలు: ప్రాజెక్టు అసోసియేట్-13, సీనియర్ ప్రాజెక్టు అసోసియేట్-01.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ఎమ్మెస్సీ ఉత్తీర్ణత, సీఎస్ఐఆర్ -యూజీసీ నెట్/గేట్ అర్హత.
- ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- ఈమెయిల్: msst.csmcri@gmail.com
- దరఖాస్తులకు చివరి తేది: 21.09.2020
- వెబ్‌సైట్: https://www.csmcri.res.in/home

సిపెట్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (సిపెట్)కి చెందిన భువనేశ్వర్(ఒడిషా)లోని స్కూల్ ఫర్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ఇన్ పాలిమర్స్.. ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీల సంఖ్య: 03
- పోస్టుల వివరాలు: ప్రాజెక్టు అసోసియేట్, జూనియర్ రీసెర్చ్ ఫెలో, రీసెర్చ్ అసోసియేట్.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఎంఈ/ఎంటెక్/ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, నెట్/గేట్ అర్హత ఉండాలి.
- ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్, రాత పరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఈమెయిల్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- ఈమెయిల్: larpmadmin@ larpm.in
- దరఖాస్తుకు చివరి తేది: 15.09.2020
- వెబ్‌సైట్: https://www.cipet.gov.in/

ఐఐటీ ఖరగ్‌పూర్‌లో జూనియర్ ప్రాజెక్టు ఆఫీసర్లు

ఖరగ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)... తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీల సంఖ్య: 04
- పోస్టుల వివరాలు: జూనియర్ ప్రాజెక్టు ఆఫీసర్ - రీసెర్చ్
- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ తత్సమాన ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 17.09.2020
- వెబ్‌సైట్: http://www.iitkgp.ac.in/

ఆర్ఆర్‌బీ-2020 ప్రత్యేకం
రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ పరీక్షల సిలబస్ • స్టడీ మెటీరియల్ • మోడల్ పేపర్స్ • ప్రీవియస్ పేపర్స్ • జనరల్ నాలెడ్జ్ ఆన్‌లైన్ టెస్టులు • కరెంట్ అఫైర్స్ • గైడెన్స్ మొదలైనవి.
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

ప్రవేశాలు

జేఎన్‌ఏఎఫ్ఏయూ-ఎఫ్‌ఏడీఈఈ 2020

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (జేఎన్ఏఎఫ్ఏయూ)... 2020-21 విద్యాసంవత్సరానికి నాలుగేళ్ల డిగ్రీ కోర్సుల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు కోరుతోంది.

- ప్రవేశ పరీక్ష: ఫైన్ ఆర్ట్స్ అండ్ డిజైన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ (ఎఫ్ఏడీఈఈ)-2020

కోర్సులు:

- బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్(బీఎఫ్ఏ)-అప్లయిడ్ ఆర్ట్, పెయింటింగ్, స్కల్ప్చర్, యానిమేషన్, ఫొటోగ్రఫీ.
- బ్యాచిలర్ ఆఫ్ డిజైన్-ఇంటీరియర్ డిజైన్
- అర్హత: ఇంటర్మీడియెట్ పూర్తి చేసి ఉండాలి.
- ఎంపిక: ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- పరీక్ష తేది: 2020 అక్టోబర్ 18,19.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 30.10.2020
- వెబ్‌సైట్: https://www.jnafauadmissions.com/

ఎయిమ్స్,రాయ్‌పూర్‌లో పారామెడికల్ కోర్సులు

రాయ్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) జులై 2020 సెషన్‌కు పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

పారామెడికల్ కోర్సులు

- కోర్సుల వివరాలు: బీఎస్సీ (ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ), బీఎస్సీ(మెడికల్ టెక్నాలజీ ఇన్ రేడియోగ్రఫీ), బ్యాచిలర్ ఇన్ ఆడియాలజీ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ, బీఎస్సీ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ డిప్లొమా ఇన్ రేడియోథెరపీ టెక్నాలజీ (ఏడీఆర్‌టీ).
- అర్హత: కోర్సును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియెట్, బీఎస్సీ ఉత్తీర్ణత ఉండాలి.
- ఎంపిక విధానం: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 21.09.2020
- వెబ్‌సైట్: http://www.aiimsraipur.edu.in/

బీఆర్‌ఏఓయూలో యూజీ, పీజీ, పీజీ డిప్లొమా ప్రోగ్రామ్‌లు

హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బీఆర్ఏఓయూ).. 2020-21 విద్యాసంవత్సరానికి వివిధ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

ప్రోగ్రామ్‌ల వివరాలు:

- యూజీ: బీఏ, బీకామ్, బీఎస్సీ
- పీజీ: ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ, ఎంఎల్ఐస్సీ, బీఎల్ఐఎస్సీ
- పీజీ డిప్లొమా: పీజీడీఎంఎం, పీజీడీబీఎఫ్, పీజీడీఈఎస్, పీజీడీడబ్ల్యూఎంఎంటీ, పీజీడీహెచ్ఆర్, పీజీడీసీహెచ్‌టీ, పీజీడీడబ్ల్యూఎస్.
- సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లు : సీపీఎఫ్ఎం, సీపీఎల్‌సీడీ, సీఎన్‌జీహెచ్ఎం, సీపీఈఎసీఈ.
- అర్హత: సంబంధిత ప్రోగ్రామ్‌ను అనుసరించి ఇంటర్మీడియెట్/తత్సమాన,బ్యాచిలర్స్ డిగ్రీ, పీజీ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 10.09.2020
- వెబ్‌సైట్: https://www.braouonline.in/

పార్ట్ టైం పీజీ ప్రోగ్రామ్స్

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టీయూ హెచ్) 2020 - 21 విద్యా సంవత్సరానికి పార్ట్ టైం విధానంలో ఎంటెక్, ఎంబీఏ ప్రోగ్రామ్స్‌ను ఆఫర్ చేస్తోంది. మూడేళ్ల వ్యవధి గల ఈ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఒక్కో కోర్సుల్లో 30 సీట్లు ఉన్నాయి. ప్రవేశ పరీక్ష ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. మొత్తం సీట్లలో మూడో వంతు మహిళలకు ప్రత్యేకించారు. తెలంగాణ ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్లనూ పాటిస్తారు.

ఎంటెక్ కోర్సులు - అర్హతలు

- **ఎలక్ట్రికల్ పవర్ ఇంజనీరింగ్:** బీఈ / బీటెక్ / ఎఎంఐఈ ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లేదా తత్సమానం.
- **థర్మల్ ఇంజనీరింగ్:** బీఈ / బీటెక్ / ఎఎంఐఈ ఇన్ మెకానికల్ / ఆటోమొబైల్ / మెకానికల్(మెకాట్రోనిక్స్) / ఏరోనాటికల్ ఇంజనీరింగ్ లేదా తత్సమానం.
- **ఎనర్జీ సిస్టమ్స్:** బీఈ / బీటెక్ / ఎఎంఐఈ ఇన్ మెకానికల్ / ఈఈఈ / కెమికల్ / ఏరోనాటికల్ / ఆటోమొబైల్ / మెకానికల్ (ప్రొడక్షన్ / మెకాట్రోనిక్స్) / మెటలర్జీ / మెటలర్జీ & మెటల్ టెక్ / అగ్రికల్చర్ ఇంజనీరింగ్ / మైనింగ్ / మైనింగ్ మిషనరీ లేదా తత్సమానం.
- **సిస్టమ్స్ అండ్ సిగ్నల్ ప్రాసెసింగ్:** ఈసీఈలో బీఈ / బీటెక్ /ఎఎంఐఈ ఇన్ ఈసీఈ / ఎలక్ట్రానిక్స్ & టెలీకమ్యూనికేషన్ / ఎ ఎంఐఈటీఈ (ఎలక్ట్రానిక్స్ & టెలీమాట్రిక్స్ ఇంజనీరింగ్. బీఎస్సీ (ఎలక్ట్రానిక్స్) అభ్యర్థులు దరఖాస్తుకు అనర్హులు.
- **కంప్యూటర్ సైన్స్:** బీఈ / బీటెక్ / ఎఎంఐఈ ఇన్ సీఎస్ఈ / సీఎస్ఐటీ / ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్/ఐటీ అండ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిసమ్స్ ఇంజనీరింగ్ లేదా తత్సమానం.
- **ఇండస్ట్రియల్ మెటలర్జీ:** బీఈ / బీటెక్ / ఎఎంఐఈ ఇన్ మెటలర్జీ / మెకానికల్ / ఆటోమొబైల్ / ఇండస్ట్రియల్ / మెకానికల్ (ప్రొడక్షన్) / ప్రొడక్షన్ / ఇండస్ట్రియల్ & ప్రొడక్షన్ / మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ లేదా తత్సమానం.
- **బయోటెక్నాలజీ:** బీఈ / బీటెక్ / ఎఎంఐఈ ఇన్ కెమికల్ ఇంజనీరింగ్ / బయోటెక్నాలజీ / బయోకెమికల్ / బయోఇన్ఫర్మాటిక్స్ / ఇండస్ట్రియల్ బయోటెక్నాలజీ / అగ్రికల్చరల్ / జెనిటిక్ ఇంజనీరింగ్, సంబంధిత సబ్జెక్టులతో ఎమ్మెస్సీ / ఎంబీబీఎస్ / బీడీఎస్ / బీఫార్మసీ / ఫుడ్ టెక్నాలజీ ఉత్తీర్ణత.
- **ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్:** సివిల్ / బయోటెక్నాలజీ / మెకానికల్ / ఎన్విరాన్‌మెంటల్ అండ్ కెమికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్. మెడిసిన్ / అగ్రికల్చర్ / వెటర్నరీ సైన్స్ / ఫార్మసీ / ఫిషరీస్ /యానిమల్ హజ్బెండ్రీ / హార్టికల్చర్ లేదా సంబంధిత సైన్స్ సబ్జెక్ట్‌లలో పీజీ డిగ్రీ.
- **ఎంబీఏ (హెచ్ఆర్ / ఫైనాన్స్ / మార్కెటింగ్ / సిస్టమ్స్ / ఎంట్రప్రెన్యూర్‌షిప్):** ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత.
- అర్హతలకు తోడు రెగ్యులర్ ప్రాతిపదికన ఏదైనా ఉద్యోగం చేస్తూ, అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు.

సమాచారం

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.1000
చివరి తేదీ: సెప్టెంబరు 24
పరీక్ష తేదీ: తరువాత ప్రకటిస్తారు
వెబ్‌సైట్: https://jntuh.ac.in/

ఎంపిక విధానం

జేఎన్‌టీయూహెచ్ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ప్రశ్నపత్రంలో 60 అబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష సమయం 60 నిమిషాలు. ఇందులో అభ్యర్థి చూపిన ప్రతిభ ఆధారంగా మెరిట్ లిస్ట్ తయారు చేస్తారు.

రంగారెడ్డి జిల్లాలో 232 అంగన్‌వాడీ పోస్టులు

రంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ విభాగం ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా, మినీ అంగన్‌వాడీ టీచర్ పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన వివాహిత మహిళల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీల వివరాలు

- జిల్లాలోని ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 232 ఖాళీలు ఉన్నాయి.
- **అంగన్‌వాడీ టీచర్:** మొత్తం 41 పోస్టులు ఉన్నాయి. ఆమన్‌గల్ - 3, చేవెళ్ల - 4, హయత్‌నగర్ - 5, ఇబ్రహీంపట్నం - 4, మహేశ్వరం - 6, శేరిలింగంపల్లి - 11, షాద్‌నగర్ - 8.
- **ఆయా:** మొత్తం 174 ఖాళీలు ఉన్నాయి. ఆమన్‌గల్ - 7, చేవెళ్ల - 35, హయత్‌నగర్ - 26, ఇబ్రహీంపట్నం - 15, మహేశ్వరం - 29, శేరిలింగంపల్లి - 33, షాద్‌నగర్ - 29.
- **మినీ అంగన్‌వాడీ టీచర్:** మొత్తం 17 పోస్టులు ఉన్నాయి. ఆమన్‌గల్ - 8, చేవెళ్ల - 3, ఇబ్రహీంపట్నం - 1, మహేశ్వరం - 1, శేరిలింగంపల్లి - 1, షాద్‌నగర్ - 3.

అర్హతలు

- పదో తరగతి ఉత్తీర్ణురాలై ఉండాలి.
- 2020 జూలై 1 నాటికి 21 - 35 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు అర్హులు. ఎస్సీ, ఎస్టీలు అయితే 18 ఏళ్ల నిండి ఉండాలి.
- అభ్యర్థిని తప్పనిసరిగా ఆ గ్రామ పంచాయతీ/మున్సిపాలిటీ పరిధిలోనే నివసిస్తూ ఉండాలి.
- ఇతరుల సహాయం లేకుండా విధులను నిర్వర్తించగలిగే దివ్యాంగులు కూడా దరఖాస్తుకు అర్హులు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 18
వెబ్‌సైట్: https://mis.tgwdcw.in/, http://wdcw.tg.nic.in

జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ పోస్టులు

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో అమలవుతున్న ఆశా ప్రోగ్రామ్ కోసం డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ మొబిలైజర్ల నియామకానికి దరఖాస్తులు కోరుతున్నారు. స్థానికులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. అకడమిక్ ప్రతిభ, వయసు ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

అనంతపురం

- వయసు: జూలై 1 నాటికి 42 ఏళ్ల మించకూడదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు అయిదేళ్లు; దివ్యాంగులకు ఎనిమిదేళ్ల సడలింపు వర్తిస్తుంది.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
- చిరునామా: వై. కామేశ్వర ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం, అనంతపురం.
- వెబ్‌సైట్: ananthapuramu.ap.gov.in

కృష్ణా

- వయసు: ఆగస్టు 31 నాటికి 30 ఏళ్ల మించకూడదు.
- దరఖాస్తు సమర్పణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 14
- తుది జాబితా విడుదల: సెప్టెంబరు 18
- చిరునామా: జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం, నాయుడు బడ్డీ సెంటరు దగ్గర, పరసు పేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
- వెబ్‌సైట్: krishna.ap.gov.in

అర్హతలు, దరఖాస్తు సమాచారం

- ఒప్పంద వ్యవధి: ఏడాది
- వేతనం: నెలకు రూ.31,500
- అర్హత: ఎంఏ (సోషల్ వర్క్ / సోషియాలజీ) పూర్తిచేసి ఉండాలి. పీజీడీసీఏ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. ఎంఎస్ వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్, డేటా బేస్ మేనేజ్‌మెంట్ పరిజ్ఞానం అవసరం. కమ్యూనిటీ హెల్త్, ఫీల్డ్ హెల్త్ ప్రోగ్రాముల నిర్వహణలో కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి. తెలుగు, ఇంగ్లీషు భాషలు చదవడం, రాయడం తెలిసి ఉండాలి. స్థానికులతో మంచి సంబంధాలు ఉండడం తప్పనిసరి.
- వెయిటేజీ: అకడమిక్ ప్రతిభకు 75 మార్కులు, సీనియారిటీకి గరిష్టంగా 10 మార్కులు, అనుభవానికి 15 మార్కులు కేటాయించారు.
- దరఖాస్తు విధానం: అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని పూర్తిగా నింపాలి. అర్హత, వయసు, కులం, అనుభవం తదితర అంశాల ధృవీకరణ పత్రాలు జతచేసి సంబంధిత జిల్లా వైద్య అధికారి కార్యాలయంలో సమర్పించాలి.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ - బాంబే), ఆస్ట్రేలియాలోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న ఐఐటీబీ - మోనాష్ రీసెర్చ్ అకాడమీ పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఎంపికైన అభ్యర్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం కల్పిస్తుంది. కోర్సు వ్యవధి మూడున్నరేళ్లు. అభ్యర్థులు కనీసం మూడు నెలల నుంచి ఏడాది వరకు మోనాష్ యూనివర్సిటీలో చదవాల్సి ఉంటుంది. అకడమిక్ ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.



ఐఐటీబీ - మోనాష్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్

అర్హత వివరాలు:

- అభ్యర్థులు ఇంజనీరింగ్, సైన్స్ విభాగాల్లో ప్రథమ శ్రేణి మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉండాలి. గేట్ స్కోరు అవసరం. లేదా రెండేళ్ల ఇండస్ట్రియల్ అనుభవం ఉండాలి. జీఆర్ఈ, జామ్, సీఎస్ఐఆర్ నెట్ తదితర జాతీయ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆంగ్ల భాషలో ప్రావీణ్యం తప్పనిసరి.

స్కాలర్‌షిప్ వివరాలు:

- మొదటి రెండేళ్ల ఏడాదికి రూ.4,20,000; తరవాత ఏడాదికి రూ.4,68,000 నగదు ఇస్తారు.
- ఆస్ట్రేలియాలో ఏడాదికి 29,000 ఆస్ట్రేలియన్ డాలర్ల గ్రాంటు ఇస్తారు.
- ఏడాదిపాటు మోనాష్ యూనివర్సిటీలో పరిశోధనలు చేసే అవకాశం కల్పిస్తారు. ఇక్కడ చెల్లించాల్సిన ఇంటర్నేషనల్ స్టూడెంట్ ట్యూషన్ ఫీజు మాఫీ చేస్తారు.
- **ముఖ్య సమాచారం:** దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
- వెబ్‌సైట్: www.iitbmonash.org

విబర్స్

మంచి మాట
చెడు స్నేహం చేయడం కన్నా ఒంటరిగా ఉండటం మంచిది.

వెయ్యేళ్ల నాటి దిగుడు బావి!

ఈ బావిని వెయ్యేళ్ల క్రితం నిర్మించారు. బావిలోకి దిగడానికి నిర్మించిన మెట్లు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. రాజస్థాన్‌లోని అభనేరి గ్రామంలో ఉన్న బావి విశేషాలు ఇవి.

- 8వ శతాబ్దంలో నికుంభ రాజ వంశీయుల పాలనలో ఈ బావి నిర్మాణం జరిగింది. ఈ బావి లోతు ఎంతో తెలుసా? 13 అంతస్థుల భవనాన్ని ఈ బావిలో పెడితే మునిగిపోతుంది. ఈ బావిలోకి దిగడానికి 3500 మెట్లు నిర్మించారు.
- ఈ బావిలోకి దిగడానికి మూడువైపులా మెట్లు నిర్మించారు. నాలుగో వైపు అందమైన మంటపాలు ఉన్నాయి. బావి సమీపంలోని రాజ నివాసం, ప్రదర్శనల కోసం ఏర్పాటు చేసిన వేదిక ఇప్పటికీ ఉన్నాయి.
- బావి సమీపంలోనే హర్షత్ మాత ఆలయం ఉంది. ఇక్కడికి వచ్చే భక్తులు బావిలోని నీటితో కాళ్లు, చేతులు శుభ్రం చేసుకున్నాకే ఆలయంలోకి వెళ్లే వారు. 10వ శతాబ్దంలో మహమ్మద్ గజనీ ఈ ఆలయాన్ని ధ్వంసం చేశారు. ఇప్పటికీ శిథిల ఆలయ ఆనవాళ్లు కనిపిస్తాయి.
- ప్రజలకు నీటి సరఫరా కోసం ఈ బావిని తవ్వించారు. తరువాత కాలంలో ఈ బావి నిరుపయోగంగా మారింది. అయితే ఈ బావిని చూడటం కోసం పర్యాటకులు వస్తుంటారు.

జంతువుల పేర్లు గడుల్లో రాయండి

చుక్కలు కలిపి రంగులు వేయండి!



దారి కనుక్కోండి!

ఎటువైపు ఎన్ని?



డైలీ సుడోకు - 481

4		9	2					
3		2	6			1		
	8		3			6		
7		5			2		1	
	9			7		5		
	5			2	7		9	
				4	5		3	

సుడోకు - 480 సమాధానం

8	7	1	6	5	2	3	4	9
3	9	5	4	8	1	6	7	2
2	6	4	3	7	9	1	8	5
6	3	9	2	4	5	7	1	8
4	1	2	7	6	8	5	9	3
7	5	8	1	9	3	4	2	6
5	4	6	8	2	7	9	3	1
1	8	7	9	3	6	2	5	4
9	2	3	5	1	4	8	6	7

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

జేఎన్‌టీయూహెచ్‌లో పార్ట్ టైం పీజీ ప్రోగ్రామ్స్

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టీయూ హెచ్) 2020 - 21 విద్యా సంవత్సరానికి పార్ట్ టైం విధానంలో ఎంటెక్, ఎంబీఏ ప్రోగ్రామ్స్‌ను ఆఫర్ చేస్తోంది. మూడేళ్ల వ్యవధి గల ఈ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఒక్కో కోర్సుల్లో 30 సీట్లు ఉన్నాయి. ప్రవేశ పరీక్ష ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. మొత్తం సీట్లలో మూడో వంతు మహిళలకు ప్రత్యేకించారు. తెలంగాణ ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్లనూ పాటిస్తారు.

ఎంటెక్ కోర్సులు - అర్హతలు

- **ఎలక్ట్రికల్ పవర్ ఇంజనీరింగ్:** బీఈ / బీటెక్ / ఎఎంఐఈ ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లేదా తత్సమానం.
- **థర్మల్ ఇంజనీరింగ్:** బీఈ / బీటెక్ / ఎఎంఐఈ ఇన్ మెకానికల్ / ఆటోమొబైల్ / మెకానికల్(మెకాట్రోనిక్స్) / ఏరోనాటికల్ ఇంజనీరింగ్ లేదా తత్సమానం.
- **ఎనర్జీ సిస్టమ్స్:** బీఈ / బీటెక్ / ఎఎంఐఈ ఇన్ మెకానికల్ / ఈఈఈ / కెమికల్ / ఏరోనాటికల్ / ఆటోమొబైల్ / మెకానికల్ (ప్రొడక్షన్ / మెకాట్రోనిక్స్) / మెటలర్జీ / మెటలర్జీ & మెటల్ టెక్ / అగ్రికల్చర్ ఇంజనీరింగ్ / మైనింగ్ / మైనింగ్ మిషనరీ లేదా తత్సమానం.
- **సిస్టమ్స్ అండ్ సిగ్నల్ ప్రాసెసింగ్:** ఈసీఈలో బీఈ / బీటెక్ /ఎఎంఐఈ ఇన్ ఈసీఈ / ఎలక్ట్రానిక్స్ & టెలీకమ్యూనికేషన్ / ఎ ఎంఐఈటీఈ (ఎలక్ట్రానిక్స్ & టెలీమాట్రిక్స్ ఇంజనీరింగ్. బీఎస్సీ (ఎలక్ట్రానిక్స్) అభ్యర్థులు దరఖాస్తుకు అనర్హులు.
- **కంప్యూటర్ సైన్స్:** బీఈ / బీటెక్ / ఎఎంఐఈ ఇన్ సీఎస్ఈ / సీఎస్ఐటీ / ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్/ఐటీ అండ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిసమ్స్ ఇంజనీరింగ్ లేదా తత్సమానం.
- **ఇండస్ట్రియల్ మెటలర్జీ:** బీఈ / బీటెక్ / ఎఎంఐఈ ఇన్ మెటలర్జీ / మెకానికల్ / ఆటోమొబైల్ / ఇండస్ట్రియల్ / మెకానికల్ (ప్రొడక్షన్) / ప్రొడక్షన్ / ఇండస్ట్రియల్ & ప్రొడక్షన్ / మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ లేదా తత్సమానం.
- **బయోటెక్నాలజీ:** బీఈ / బీటెక్ / ఎఎంఐఈ ఇన్ కెమికల్ ఇంజనీరింగ్ / బయోటెక్నాలజీ / బయోకెమికల్ / బయోఇన్ఫర్మాటిక్స్ / ఇండస్ట్రియల్ బయోటెక్నాలజీ / అగ్రికల్చరల్ / జెనిటిక్ ఇంజనీరింగ్, సంబంధిత సబ్జెక్టులతో ఎమ్మెస్సీ / ఎంబీబీఎస్ / బీడీఎస్ / బీఫార్మసీ / ఫుడ్ టెక్నాలజీ ఉత్తీర్ణత.
- **ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్:** సివిల్ / బయోటెక్నాలజీ / మెకానికల్ / ఎన్విరాన్‌మెంటల్ అండ్ కెమికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్. మెడిసిన్ / అగ్రికల్చర్ / వెటర్నరీ సైన్స్ / ఫార్మసీ / ఫిషరీస్ /యానిమల్ హజ్బెండ్రీ / హార్టికల్చర్ లేదా సంబంధిత సైన్స్ సబ్జెక్ట్‌లలో పీజీ డిగ్రీ.
- **ఎంబీఏ (హెచ్ఆర్ / ఫైనాన్స్ / మార్కెటింగ్ / సిస్టమ్స్ / ఎంట్రప్రెన్యూర్‌షిప్):** ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత.
- అర్హతలకు తోడు రెగ్యులర్ ప్రాతిపదికన ఏదైనా ఉద్యోగం చేస్తూ, అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు.

సమాచారం

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.1000
చివరి తేదీ: సెప్టెంబరు 24
పరీక్ష తేదీ: తరువాత ప్రకటిస్తారు
వెబ్‌సైట్: https://jntuh.ac.in/

ఎంపిక విధానం

జేఎన్‌టీయూహెచ్ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ప్రశ్నపత్రంలో 60 అబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష సమయం 60 నిమిషాలు. ఇందులో అభ్యర్థి చూపిన ప్రతిభ ఆధారంగా మెరిట్ లిస్ట్ తయారు చేస్తారు.

రంగారెడ్డి జిల్లాలో 232 అంగన్‌వాడీ పోస్టులు

రంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ విభాగం ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా, మినీ అంగన్‌వాడీ టీచర్ పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన వివాహిత మహిళల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీల వివరాలు

- జిల్లాలోని ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 232 ఖాళీలు ఉన్నాయి.
- **అంగన్‌వాడీ టీచర్:** మొత్తం 41 పోస్టులు ఉన్నాయి. ఆమన్‌గల్ - 3, చేవెళ్ల - 4, హయత్‌నగర్ - 5, ఇబ్రహీంపట్నం - 4, మహేశ్వరం - 6, శేరిలింగంపల్లి - 11, షాద్‌నగర్ - 8.
- **ఆయా:** మొత్తం 174 ఖాళీలు ఉన్నాయి. ఆమన్‌గల్ - 7, చేవెళ్ల - 35, హయత్‌నగర్ - 26, ఇబ్రహీంపట్నం - 15, మహేశ్వరం - 29, శేరిలింగంపల్లి - 33, షాద్‌నగర్ - 29.
- **మినీ అంగన్‌వాడీ టీచర్:** మొత్తం 17 పోస్టులు ఉన్నాయి. ఆమన్‌గల్ - 8, చేవెళ్ల - 3, ఇబ్రహీంపట్నం - 1, మహేశ్వరం - 1, శేరిలింగంపల్లి - 1, షాద్‌నగర్ - 3.

అర్హతలు

- పదో తరగతి ఉత్తీర్ణురాలై ఉండాలి.
- 2020 జూలై 1 నాటికి 21 - 35 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు అర్హులు. ఎస్సీ, ఎస్టీలు అయితే 18 ఏళ్ల నిండి ఉండాలి.
- అభ్యర్థిని తప్పనిసరిగా ఆ గ్రామ పంచాయతీ/మున్సిపాలిటీ పరిధిలోనే నివసిస్తూ ఉండాలి.
- ఇతరుల సహాయం లేకుండా విధులను నిర్వర్తించగలిగే దివ్యాంగులు కూడా దరఖాస్తుకు అర్హులు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 18
వెబ్‌సైట్: https://mis.tgwdcw.in/, http://wdcw.tg.nic.in

జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ పోస్టులు

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో అమలవుతున్న ఆశా ప్రోగ్రామ్ కోసం డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ మొబిలైజర్ల నియామకానికి దరఖాస్తులు కోరుతున్నారు. స్థానికులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. అకడమిక్ ప్రతిభ, వయసు ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

అనంతపురం

- వయసు: జూలై 1 నాటికి 42 ఏళ్ల మించకూడదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు అయిదేళ్లు; దివ్యాంగులకు ఎనిమిదేళ్ల సడలింపు వర్తిస్తుంది.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
- చిరునామా: వై. కామేశ్వర ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం, అనంతపురం.
- వెబ్‌సైట్: ananthapuramu.ap.gov.in

కృష్ణా

- వయసు: ఆగస్టు 31 నాటికి 30 ఏళ్ల మించకూడదు.
- దరఖాస్తు సమర్పణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 14
- తుది జాబితా విడుదల: సెప్టెంబరు 18
- చిరునామా: జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం, నాయుడు బడ్డీ సెంటరు దగ్గర, పరసు పేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
- వెబ్‌సైట్: krishna.ap.gov.in

అర్హతలు, దరఖాస్తు సమాచారం

- ఒప్పంద వ్యవధి: ఏడాది
- వేతనం: నెలకు రూ.31,500
- అర్హత: ఎంఏ (సోషల్ వర్క్ / సోషియాలజీ) పూర్తిచేసి ఉండాలి. పీజీడీసీఏ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. ఎంఎస్ వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్, డేటా బేస్ మేనేజ్‌మెంట్ పరిజ్ఞానం అవసరం. కమ్యూనిటీ హెల్త్, ఫీల్డ్ హెల్త్ ప్రోగ్రాముల నిర్వహణలో కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి. తెలుగు, ఇంగ్లీషు భాషలు చదవడం, రాయడం తెలిసి ఉండాలి. స్థానికులతో మంచి సంబంధాలు ఉండడం తప్పనిసరి.
- వెయిటేజీ: అకడమిక్ ప్రతిభకు 75 మార్కులు, సీనియారిటీకి గరిష్టంగా 10 మార్కులు, అనుభవానికి 15 మార్కులు కేటాయించారు.
- దరఖాస్తు విధానం: అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని పూర్తిగా నింపాలి. అర్హత, వయసు, కులం, అనుభవం తదితర అంశాల ధృవీకరణ పత్రాలు జతచేసి సంబంధిత జిల్లా వైద్య అధికారి కార్యాలయంలో సమర్పించాలి.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ - బాంబే), ఆస్ట్రేలియాలోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న ఐఐటీబీ - మోనాష్ రీసెర్చ్ అకాడమీ పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఎంపికైన అభ్యర్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం కల్పిస్తుంది. కోర్సు వ్యవధి మూడున్నరేళ్లు. అభ్యర్థులు కనీసం మూడు నెలల నుంచి ఏడాది వరకు మోనాష్ యూనివర్సిటీలో చదవాల్సి ఉంటుంది. అకడమిక్ ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.



ఐఐటీబీ - మోనాష్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్

అర్హత వివరాలు:

- అభ్యర్థులు ఇంజనీరింగ్, సైన్స్ విభాగాల్లో ప్రథమ శ్రేణి మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉండాలి. గేట్ స్కోరు అవసరం. లేదా రెండేళ్ల ఇండస్ట్రియల్ అనుభవం ఉండాలి. జీఆర్ఈ, జామ్, సీఎస్ఐఆర్ నెట్ తదితర జాతీయ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆంగ్ల భాషలో ప్రావీణ్యం తప్పనిసరి.

స్కాలర్‌షిప్ వివరాలు:

- మొదటి రెండేళ్ల ఏడాదికి రూ.4,20,000; తరవాత ఏడాదికి రూ.4,68,000 నగదు ఇస్తారు.
- ఆస్ట్రేలియాలో ఏడాదికి 29,000 ఆస్ట్రేలియన్ డాలర్ల గ్రాంటు ఇస్తారు.
- ఏడాదిపాటు మోనాష్ యూనివర్సిటీలో పరిశోధనలు చేసే అవకాశం కల్పిస్తారు. ఇక్కడ చెల్లించాల్సిన ఇంటర్నేషనల్ స్టూడెంట్ ట్యూషన్ ఫీజు మాఫీ చేస్తారు.
- **ముఖ్య సమాచారం:** దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
- వెబ్‌సైట్: www.iitbmonash.org

విబర్చు

మంచి మాట
చెడు స్నేహం చేయడం కన్నా ఒంటరిగా ఉండటం మంచిది.

వెయ్యేళ్ల నాటి దిగుడు బావి!

విశేషం

ఈ బావిని వెయ్యేళ్ల క్రితం నిర్మించారు. బావిలోకి దిగడానికి నిర్మించిన మెట్లు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. రాజస్థాన్‌లోని అభనేరి గ్రామంలో ఉన్న బావి విశేషాలు ఇవి.

- 8వ శతాబ్దంలో నికుంభ రాజ వంశీయుల పాలనలో ఈ బావి నిర్మాణం జరిగింది. ఈ బావి లోతు ఎంతో తెలుసా? 13 అంతస్థుల భవనాన్ని ఈ బావిలో పెడితే మునిగిపోతుంది. ఈ బావిలోకి దిగడానికి 3500 మెట్లు నిర్మించారు.
- ఈ బావిలోకి దిగడానికి మూడువైపులా మెట్లు నిర్మించారు. నాలుగో వైపు అందమైన మంటపాలు ఉన్నాయి. బావి సమీపంలోని రాజ నివాసం, ప్రదర్శనల కోసం ఏర్పాటు చేసిన వేదిక ఇప్పటికీ ఉన్నాయి.
- బావి సమీపంలోనే హర్షత్ మాత ఆలయం ఉంది. ఇక్కడికి వచ్చే భక్తులు బావిలోని నీటితో కాళ్లు, చేతులు శుభ్రం చేసుకున్నాకే ఆలయంలోకి వెళ్లే వారు. 10వ శతాబ్దంలో మహమ్మద్ గజనీ ఈ ఆలయాన్ని ధ్వంసం చేశారు. ఇప్పటికీ శిథిల ఆలయ ఆనవాళ్లు కనిపిస్తాయి.
- ప్రజలకు నీటి సరఫరా కోసం ఈ బావిని తవ్వించారు. తరువాత కాలంలో ఈ బావి నిరుపయోగంగా మారింది. అయితే ఈ బావిని చూడటం కోసం పర్యాటకులు వస్తుంటారు.

జంతువుల పేర్లు గడుల్లో రాయండి

చుక్కలు కలిపి రంగులు వేయండి!

దారి కనుక్కోండి!

ఎటువైపు ఎన్ని?



డైలీ సుడోకు - 481

4		9	2					
3		2	6			1		
	8		3			6		
7		5			2		1	
	9			7		5		
	5			2	7		9	
				4	5		3	

సుడోకు - 480 సమాధానం

8	7	1	6	5	2	3	4	9
3	9	5	4	8	1	6	7	2
2	6	4	3	7	9	1	8	5
6	3	9	2	4	5	7	1	8
4	1	2	7	6	8	5	9	3
7	5	8	1	9	3	4	2	6
5	4	6	8	2	7	9	3	1
1	8	7	9	3	6	2	5	4
9	2	3	5	1	4	8	6	7

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

శుక్రవారం
11-9-2020

అడ్మిషన్స్

ఐఐటీ మద్రాస్‌లో ఆన్‌లైన్ బీఎస్సీ ప్రవేశాలు

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ.. ఆన్‌లైన్ బీఎస్సీ డిగ్రీ ఇన్ ప్రోగ్రామింగ్ అండ్ డేటాసైన్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **కోర్సు:** బీఎస్సీ డిగ్రీ ఇన్ ప్రోగ్రామింగ్ అండ్ డేటా సైన్స్.
» **అర్హత:** 10+2/ఇంటర్మీడియెట్, పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. పదో తరగతిలో మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్ చదివి ఉండాలి.
» **ఎంపిక విధానం:** క్వాలిఫయర్ కోర్సు ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 15.09.2020
» **వెబ్‌సైట్:** https://www.iitm.ac.in/

ఎన్ఐపీహెచ్ఎం, హైదరాబాద్‌లో ప్రవేశాలు

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐపీహెచ్ఎం).. 2020-21 విద్యాసంవత్సరానికి వివిధ ప్రోగ్రామ్‌ల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

ప్రోగ్రామ్‌లు వివరాలు:
» పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్(పీజీడీపీహెచ్ఎం)- 12 నెలలు.
» డిప్లొమా ఇన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్-6నెలలు

అర్హతలు: » పీజీడీపీహెచ్ఎం కోర్సులో ప్రవేశాలకు బీఎస్సీ (అగ్రికల్చర్/హార్టికల్చర్)/ బీఎస్సీ ఇన్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డవలప్‌మెంట్/బీటెక్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్/ ఎమ్మెస్సీ ఇన్ లైఫ్ సైన్సెస్.
» డీపీహెచ్ఎం కోర్సులో ప్రవేశాలకు అగ్రికల్చర్/హార్టికల్చర్/లైఫ్‌సైన్సెస్‌లో గ్రాడ్యుయేషన్/బీఎస్సీ ఇన్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డవలప్‌మెంట్/బీటెక్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 15.09.2020
» **వెబ్‌సైట్:** https://niphm.gov.in/

జేఎన్‌టీయూహెచ్‌లో పార్ట్‌టైమ్ పీజీ ప్రోగ్రామ్‌లు

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూహెచ్).. 2020-21 విద్యాసంవత్సరానికి పార్ట్‌టైమ్ పీజీ ప్రోగ్రామ్‌ల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **ప్రోగ్రామ్‌లు:** ఎంటెక్ పార్ట్‌టైమ్, ఎంబీఏ పార్ట్‌టైమ్ ప్రోగ్రామ్‌లు
» **విభాగాలు:** -ఎంటెక్-ఎలక్ట్రికల్ పవర్ ఇంజనీరింగ్, థర్మల్ ఇంజనీరింగ్, ఎనర్జీ సిస్టమ్స్, సిస్టమ్స్ అండ్ సిగ్నల్ ప్రాసెసింగ్, కంప్యూటర్ సైన్స్, ఇండస్ట్రియల్ మెటలర్జి, బయోటెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్.
» ఎంబీఏ-హెచ్ఆర్/ఫైనాన్స్/మార్కెటింగ్/ సిస్టమ్స్/ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, రెగ్యులర్ ప్రాతిపదికన ఏదైనా ఉద్యోగం చేస్తూ ఉండాలి.
» **ఎంపిక విధానం:** ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 24.09.2020
» **వెబ్‌సైట్:** https://jntuh.ac.in/

సీఐటీడీలో పోస్ట్ డిప్లొమా ప్రోగ్రామ్

హైదరాబాద్‌లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్(సీఐటీడీ)... 2020 విద్యాసంవత్సరానికి గాను కింది ప్రోగ్రామ్‌లో ప్రవేశాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **కోర్సు:** పోస్ట్ డిప్లొమా ఇన్ టూల్ డిజైన్ (పీడీటీడీ)
» **కోర్సు వ్యవధి:** సంవత్సరం(రెండు సెమిస్టర్లు) » **సీట్ల సంఖ్య:** 60
» **అర్హత:** డిప్లొమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్/తత్సమాన ఉత్తీర్ణత.
» **వయసు:** 27 ఏళ్ల మించకూడదు.
» **ఎంపిక విధానం:** ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **ప్రవేశ పరీక్ష తేది:** 26.09.2020
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 19.09.2020
» **వెబ్‌సైట్:** https://www.citdindia.org/

సిపెట్-సీఎస్‌టీఎస్ హైదరాబాద్‌లో ప్రవేశాలు

సిపెట్ హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ స్కిల్లింగ్ అండ్ టెక్నికల్ సపోర్ట్(సీఎస్‌టీఎస్).. 2020-21 విద్యాసంవత్సరానికి వివిధ కోర్సుల్లో స్పాట్/డైరెక్ట్ ప్రాతిపదికన ప్రవేశాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సుల వివరాలు:
» పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ప్లాస్టిక్ ప్రాసెసింగ్ అండ్ టెస్టింగ్(పీజీడీ-పీపీటీ)-రెండేళ్లు.
» పోస్ట్ డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ మోల్డ్ డిజైన్ విత్ క్యాడ్/క్యామ్(పీజీడీపీఎండీ విత్ క్యాడ్/క్యామ్)-ఏడాదిన్నర.
» డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ మోల్డ్ టెక్నాలజీ(డీపీఎంటీ)-మూడేళ్లు.
» డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ టెక్నాలజీ (డీపీటీ)-మూడేళ్లు.
» **అర్హత:** కోర్సును అనుసరించి మ్యాథ్స్,సైన్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులతో పదో తరగతి, సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, డిగ్రీ (సైన్స్) ఉత్తీర్ణత.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 11.09.2020
» **వెబ్‌సైట్:** https://www.cipet.gov.in/

అప్రెంటిస్

ఐసీఎఫ్, చెన్నైలో 1000 అప్రెంటిస్ ఖాళీలు

చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ(ఐసీఎఫ్)... అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం అప్రెంటిస్ ఖాళీల సంఖ్య:** 1000
» **ట్రేడులు:** కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెషినిస్ట్, పెయింటర్, వెల్డర్.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో 10+2/ తత్సమాన విధానంలో పదోతరగతి, ఎన్‌సీవీటీ సర్టిఫికెట్ ఉండాలి.
» **ఎంపిక విధానం:** పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా ఎంపిక జరుగుతుంది. ఎంఎల్‌టీకి 10+2/ఇంటర్మీడియెట్ మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 25.09.2020
» **వెబ్‌సైట్:** https://pbicf.in

సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్‌లో 1565 ఖాళీలు

రాంచీలోని సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 1565
» **విభాగాలు:** ఫిట్టర్, వెల్డర్,ఎలక్ట్రీషియన్, మెకానిక్ తదితరాలు.
» **అర్హత:** సంబంధిత ట్రేడును అనుసరించి పదో తరగతి, ఐటీఐ(ఎన్‌సీవీటీ/ఎస్‌సీవీటీ గుర్తింపు) ఉత్తీర్ణత ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 05.10.2020
» **వెబ్‌సైట్:**www.centralcoalfields.in/ind/

ఇఫ్కోలో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్ ఖాళీలు

న్యూఢిల్లీ ప్రధాన కేంద్రంగా ఉన్న ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో)... అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్(జీఈఏ)
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఫుల్‌టైమ్ రెగ్యులర్ ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి. » **వయసు:** 01.08.2020 నాటికి 30 ఏళ్ల మించకూడదు.
» **ఎంపిక విధానం:** ప్రిలిమినరీ ఆన్‌లైన్ టెస్ట్, ఫైనల్ ఆన్‌లైన్ టెస్టు ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 23.09.2020
» **వెబ్‌సైట్:** http://iffco.in/

ఎడ్యుస్యూస్

నవంబర్ 26 నుంచి డిసెంబర్ 6 వరకు ఏఎన్‌టీహెచ్ఈ 2020

ఐఐటీ, నీట్ ఔత్సాహిక విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆకాశ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ప్రతి ఏటా జాతీయ స్థాయిలో నిర్వహించే టాలెంట్ హంట్ ఎగ్జామ్‌ను ఈ ఏడాది నవంబర్ 26 నుంచి డిసెంబర్ ఆరు వరకు నిర్వహించనుంది. ఆకాశ్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్-2020 (ఏఎన్‌టీహెచ్ఈ 2020) పేరిట ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 26 నుంచి డిసెంబర్ 6 వరకు.. ఆఫ్‌లైన్ విధానంలో డిసెంబర్ 6న ఈ టాలెంట్ హంట్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నట్లు ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ డైరెక్టర్ ఆకాశ్ చౌధురి తెలిపారు. 7వ తరగతి నుంచి ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థులందరూ ఈ పరీక్షకు అర్హులు. పరీక్షలో పొందిన స్కోర్ ఆధారంగా రెండు వేలకు పైగా విద్యార్థులకు ఆకాశ్ ఇన్‌స్టిట్యూట్‌లోని కోర్సుల్లో ట్యూషన్ ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది. 700కు పైగా విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తారు. దరఖాస్తు విధానం, పరీక్ష విధానం, తదితర వివరాలకు www.aakash.ac.in చూడొచ్చు.

కెరీర్ గైడెన్స్

ప్రస్తుత కొవిడ్ పరిస్థితుల నేపథ్యంలో.. ప్రతి ఒక్కరిలోనూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే ఆలోచన! చిన్నపాటి అనారోగ్యానికి గురైనా...హాస్పిటల్స్‌కు పరుగులు పెడుతున్నారు! దాంతో డిమాండ్‌కు తగ్గట్టు ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ సంఖ్య కూడా పెరుగుతోంది. మరోవైపు ప్రభుత్వాలు సైతం ఆరోగ్య రంగంపై ప్రత్యేక దృష్టిపెడుతున్నాయి. ఇవే ఇప్పుడు హెల్త్‌కేర్ రంగంలో కొత్త అవకాశాలు అందిస్తున్నాయి. ముఖ్యంగా హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ సరికొత్త కెరీర్‌గా ముందుకొస్తోంది. ప్రస్తుతం జాబ్ మార్కెట్‌లో.. హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ నిపుణులకు మంచి డిమాండ్ నెలకొంది. ఈ నేపథ్యంలో.. ఎమర్జింగ్ సెక్టార్‌గా నిలుస్తున్న హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌లో అవకాశాలు.. రాణించేందుకు అవసరమైన అర్హతలు.. నైపుణ్యాల గురించి తెలుసుకుందాం..

హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్

- మేనేజ్‌మెంట్ ఔత్సాహికుల ముంగిట సరికొత్త కెరీర్
- ఎంబీఏ, పీజీ డిప్లొమా స్థాయిలో హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్
- ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో అవకాశాలు

హెల్త్‌కేర్.. రానున్న రెండేళ్లలో 372 బిలియన్ డాలర్లకు చేరుకోనున్న రంగం! ఈ రంగానికి మరింత ఊపు ఇచ్చే దిశగా ఆయుష్మాన్ భారత్ స్కీమ్‌లో భాగంగా హెల్త్‌కేర్ రంగంపై కేంద్రం భారీగా నిధులు వెచ్చిస్తోంది. మరోవైపు ప్రైవేటు రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరుగుతూ.. ఆసుపత్రులు విస్తరణ బాటపడుతున్నాయి. మన దేశ హెల్త్‌కేర్ రంగం శరవేగంగా పురోగమన బాటలో పయనిస్తుందనడానికి ప్రత్యక్ష నిదర్శనాలివి.

హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ అంటే?

హెల్త్‌కేర్ రంగం అనగానే.. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, దయాగ్నస్టిక్ సేవలే గుర్తొస్తాయి. కాని ఇప్పుడు ఈ రంగంలో హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ అత్యంత కీలకంగా మారుతోంది. భారీగా కార్యకలాపాలు నిర్వహించే కార్పొరేట్ హాస్పిటల్స్ మొదలు మధ్య స్థాయి ఆసుపత్రుల వరకూ... వాటి సమర్థ నిర్వహణకు హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ సేవలు అవసరమవుతున్నాయి. సాధారణంగా ఆయా హాస్పిటల్స్‌ను నెలకొల్పిన వైద్యులు, భాగస్వాములే వాటి నిర్వహణ కార్యకలాపాలు కూడా పర్యవేక్షిస్తుంటారు. కాని ఇటీవల కాలంలో ఆసుపత్రుల్లో విస్తరిస్తున్న కార్యకలాపాల దృష్ట్యా హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ నిపుణులను నియమించుకుంటున్నాయి. అందుకోసం ఈ విభాగంలో మేనేజ్‌మెంట్ డిగ్రీ పూర్తి చేసిన వారికోసం హాస్పిటల్స్ అన్వేషిస్తున్నాయి. డిమాండ్‌కు అనుగుణంగానే ఐఐఎంలు మొదలు ఇతర బీస్కూల్స్ వరకూ.. పీజీ స్థాయిలో రెండేళ్ల వ్యవధిలో హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సును అందిస్తున్నాయి.

హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ విధులివే

హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తిచేసిన వారిని హాస్పిటల్స్.. ఆసుపత్రి నిర్వహణ, ఫైనాన్స్, మార్కెటింగ్, పేషెంట్ కేర్, జనరల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన విభాగాల్లో నియమించుకుంటున్నాయి. హాస్పిటల్‌కు సంబంధించి కీలకమైన బడ్జెట్ అంచనాల నుంచి రోజువారీ నిర్వహణ వరకూ.. హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్స్ కీలక విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. ముఖ్యంగా... ✧ హాస్పిటల్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ ✧ స్టాఫింగ్ ✧ ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్ ✧ ప్లానింగ్ అండ్ పాలసీ మేకింగ్ ✧ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ✧ పబ్లిక్ రిలేషన్స్ వంటి బాధ్యతలు వీరికి అప్పగిస్తున్నారు.

ప్రభుత్వ రంగంలో సైతం

హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు ప్రభుత్వ రంగంలోనూ అవకాశాలు దక్కించుకునే ఆస్కారం ఉంది. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు కార్యక్రమాల పర్యవేక్షణకు సంబంధించి పాలసీ మేకింగ్ ఎగ్జిక్యూటివ్స్, స్టేట్ లెవల్/నేషనల్ లెవల్ ప్రోగ్రామ్ మేనేజర్స్, ప్రాజెక్ట్ మేనేజర్, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ వంటి కొలువులు వీరికి లభిస్తాయి.

అనుబంధ విభాగాల్లోనూ

హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసి.. సంబంధిత నైపుణ్యాలు సొంతం చేసుకున్న వారికి హాస్పిటల్స్‌తోపాటు హెల్త్‌కేర్ అనుబంధ విభాగాలైన ఫార్మాస్యుటికల్ సంస్థలు, మెడికల్ ఎక్విప్‌మెంట్ ప్రొడక్షన్ సంస్థల్లోనూ అవకాశాలు లభిస్తున్నాయి. అదేవిధంగా హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలు, పబ్లిక్ హెల్త్ ఎన్‌జీఓలు(స్వచ్ఛంద సంస్థలు) కూడా హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ నిపుణుల నియామకాలు చేపడుతున్నాయి.

లభిస్తున్న ఉద్యోగాలు

హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ఈ రంగంలో పలు కీలక ఉద్యోగాలు లభిస్తున్నాయి. ముఖ్యంగా హాస్పిటల్ మేనేజర్స్, హెల్త్ మేనేజర్స్, ✧ హెల్త్‌కేర్ డొమైన్ స్పెషలిస్ట్స్, ✧ మేనేజ్‌మెంట్ ట్రైనీ, ✧ హాస్పిటల్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్, ✧ హెల్త్‌కేర్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్, ✧ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్, ✧ ప్రాజెక్ట్ మేనేజర్, ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ వంటివి ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు. అనుభవం, పనితీరు ఆధారంగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ వంటి హోదాలకు చేరుకునే అవకాశం ఉంది.

టాప్ రిక్రూటర్స్

ఆయా ఇన్‌స్టిట్యూట్స్‌లో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ గణాంకాల ప్రకారం-హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ నియామకాల్లో ✧ జాన్సన్ అండ్ జాన్సన్, ✧ సిప్లా, ✧ ఫైజర్,✧ గ్లెన్‌మార్క్,✧ అపోలో వంటి కార్పొరేట్ హాస్పిటల్స్‌తోపాటు- బజాజ్ అలియన్స్, స్టార్ హెల్త్ వంటి హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలు, ✧ డెలాయిట్, కేపీఎంజీ, వంటి కన్సల్టింట్ సంస్థలు టాప్ రిక్రూటర్స్‌గా నిలుస్తున్నాయి.

అవసరమైన నైపుణ్యాలు

హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసుకున్న వారు కెరీర్‌లో రాణించాలంటే.. అకడమిక్ నైపుణ్యాలకు అదనంగా ఇతర స్కిల్స్‌ను కూడా సొంతం చేసుకోవాల్సి ఉంటుంది. వాటిలో ముఖ్యమైనవి.. ✧ కమ్యూనికేషన్ స్కిల్స్, ✧ ప్లానింగ్ స్కిల్స్, ✧ డెసిషన్ మేకింగ్ స్కిల్స్, ✧ ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, ✧ పేషెంట్ కేర్ స్కిల్స్ తదితరాలు.

భారీ స్థాయిలో వేతనాలు

ఎంబీఏ లేదా పీజీడీఎంలో హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌ను పూర్తి చేసుకున్న వారికి కార్పొరేట్ హాస్పిటల్స్, ఇతర హెల్త్‌కేర్ అనుబంధ సంస్థలు ఆకర్షణీయ వేతనాలతో అవకాశాలు అందిస్తున్నాయి. ఈ కోర్సును అందిస్తున్న ప్రముఖ బి-స్కూల్స్ ప్లేస్‌మెంట్స్ గణాంకాలను పరిశీలిస్తే.. సగటున రూ.8లక్షల వార్షిక వేతనం లభిస్తోంది.

అకడమిక్ మార్గాలు

హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ నిపుణులకు పెరుగుతున్న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని.. ఐఐఎంలు (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్స్) వంటి ప్రతిష్టాత్మక మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లు మొదలు ఇతర ప్రముఖ బి-స్కూల్స్ ఎంబీఏ లేదా పీజీడీఎం స్థాయిలో హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ పేరుతో పూర్తి స్థాయి కోర్సును అందిస్తున్నాయి. బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసుకొని, క్యాట్, మ్యాట్, ఎక్స్‌ఏటీ, ఎన్‌మ్యాట్ వంటి ఎంట్రన్స్ టెస్ట్‌ల స్కోర్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తున్నాయి.

అవకాశాలు అపారం

ప్రస్తుత పరిస్థితుల్లో హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ నిపుణులకు అవకాశాలు అపారమని చెప్పొచ్చు. హాస్పిటల్స్ మొదలు యూఎన్ఓ ఆధ్వర్యంలోని యూనిసెఫ్, యూఎన్‌డీపీ వంటి విభాగాల్లోనూ వీరికి కొలువులు లభిస్తున్నాయి. ఈ కోర్సులో చేరే వారికి సబ్జెక్ట్‌పై పట్టుతోపాటు సహనం, పరిశీలన వంటి సహజ నైపుణ్యాలు ఎంతో అవసరం. అంతేకాకుండా క్లినికల్ విభాగాలపైనా అవగాహన పెంచుకొని.. విధుల్లో రాణిస్తే.. వీలైనంత త్వరగా ఉన్నత హోదాలకు చేరుకునే అవకాశం ఉంటుంది.

– ప్రొఫెసర్ రంజిత్ కుమార్,
అసోసియేట్ ప్రొఫెసర్(హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్), హెచ్‌సీయూ

సర్కారీ కొలువే సో బెటరు!

- కొవిడ్-19తో ప్రైవేటు రంగం కుదేలు
- ప్రభుత్వ ఉద్యోగమే మేలంటున్న యువత



సాఫీగా సాగిపోతున్న మానవ జీవనంపై 'కరోనా' కోలుకోలేని దెబ్బ కొట్టింది. టెక్నికల్ చదువులు, అదనంగా మేనేజ్‌మెంట్ పీజీతో కార్పొరేట్ కంపెనీల్లో లక్షల పే ప్యాకేజీలతో ఉద్యోగాలు సొంతం చేసుకోవాలనే ఆశలపై నీళ్లు చల్లింది. దేశంలో ఇప్పటికే లక్షల ఉద్యోగాలు ప్రమాదంలో పడినట్లు తాజా సర్వేల సారాంశం! దాంతో మొన్నటి దాకా డాలర్ డ్రీమ్స్‌లో మునిగిన యువత ఇప్పుడు వేతనం తక్కువైనా సరే.. ఉద్యోగ భద్రత ఉండే సర్కారీ కొలువే సో బెటర్ అంటోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు విడుదల చేసే ప్రతి నోటిఫికేషన్‌ను శ్రద్ధగా పరిశీలించి.. తమ అర్హతలకు తగిన ఉద్యోగాలకు దరఖాస్తులు చేస్తున్నారు. మరికొందరు నోటిఫికేషన్స్ ఎప్పుడు వచ్చినా... పోటీ పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్నారు!!

మార్చిలో మొదలైన కష్టాలు

దేశంలో తొలి కొవిడ్ కేసు జనవరి చివరి వారంలో నమోదైంది. తొలుత వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి ప్రైవేటు కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ అవకాశం కల్పించాయి. కేసుల సంఖ్య పెరగడం, లాక్‌డౌన్ విధించడంతో అన్ని రంగాల్లోనూ ఉత్పత్తి నిలిచిపోయింది. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి రాకపోకలు సైతం ఆగిపోయాయి. ఫలితంగా రెండు నెలలపాటు ఏదోరకంగా వేతనాలు చెల్లించిన కంపెనీలు.. ఆ తర్వాత చేతులెత్తేశాయి. రావాల్సిన ప్రాజెక్టులు ఆగిపోవడంతో ఉద్యోగులకు పనిలేకుండా పోయింది. లాక్‌డౌన్ కాలంలో వ్యాపారం లేకపోవడం.. చాలా కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకోవడం.. కొత్త నియామకాలు చేపట్టకపోవడం.. జీతాలను తగ్గించడం వంటి వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టాయి. సాఫ్ట్‌వేర్, హాస్పిటాలిటీ, పర్యాటకం, టెక్స్‌టైల్స్, రియల్‌ఎస్టేట్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్ తదితర రంగాల పరిశ్రమలపై ఎక్కువగా ప్రతికూల ప్రభావం పడింది. లాక్ డౌన్ అనంతర కాలంలోనూ నేటికీ అనేక రంగాల్లో స్తబ్ధత కొనసాగుతోంది. దాంతో నియామకాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి.

ఐటీపై దెబ్బ

✧ ప్రపంచ వ్యాప్తంగా ఐటీ ఉద్యోగాలకున్న క్రేజ్ అంతాఇంతా కాదు. మన దేశంలో ఇంజనీరింగ్ చేసిన విద్యార్థుల్లో 70 శాతానికి పైగా సాఫ్ట్‌వేర్ కెరీర్‌లో స్థిరపడాలని కోరుకుంటారు. ఆకర్షణీయ వేతనాలు, అలవెన్సులు, విదేశీ అవకాశాలు, వారానికి రెండు రోజుల సెలవులు.. ఇలా ఎన్నో ఆకర్షణలు ఉండటంతో ఇటువైపు వస్తుంటారు. సంప్రదాయ డిగ్రీ చేసిన విద్యార్థులు సైతం డిమాండ్ ఉన్న సాఫ్ట్‌వేర్ కోర్సులు, ప్రోగ్రామింగ్ నేర్చుకొని ఐటీ కొలువులో చేరాలని ప్రయత్నిస్తుంటారు. అలాంటి ఐటీ రంగంపై ఇప్పుడు 'కొవిడ్ ప్రభావం చూపింది. కొత్త నియామకాల గురించి మాట్లాడే ఐటీ కంపెనీలను వేళ్లమీద లెక్కబెట్టొచ్చు.

✧ మన దేశ ఐటీ పరిశ్రమలో ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 45-50 లక్షల మంది పనిచేస్తున్నారు. టాప్-5 ఐటీ కంపెనీల్లోనే 10లక్షల మంది పనిచేస్తున్నారు. మిగతా వారంతా చిన్న, మధ్యస్థ కంపెనీల్లో ఉన్నారు. గత మూడు నెలల కాలంలో ఉద్యోగుల కోత ఎక్కువగా చిన్న, మధ్యస్థ ఐటీ సంస్థల్లోనే జరిగిందని నిపుణులు చెబుతున్నారు. ప్రాజెక్టులు లేక పెద్ద, మధ్య తరహా ఐటీ సంస్థలపైనా ప్రభావం పడుతోంది. దాంతో కొన్ని టాప్ కంపెనీలు మినహా మిగతా సంస్థల్లో ఇప్పట్లో భారీ సంఖ్యలో నియామకాలు ఆశించే పరిస్థితి లేదు.

ఉద్యోగ భద్రత

సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వేతనాలు, ప్యాకేజీలతో పోలిస్తే ప్రభుత్వ రంగ సంస్థల్లో జీతాలు తక్కువగా ఉన్నా.. క్రమం తప్పకుండా పచ్చే పదోన్నతులతో వేతనాలు పెరుగుతుంటాయి. పైగా భవిష్యత్‌కు పూర్తి భరోసా, ఉద్యోగ భద్రత ఉంటుందని ప్రభుత్వ రంగం వైపు ఎక్కువ మంది మొగ్గు చూపుతున్నారు. పదేళ్ల క్రితం ఐటీ రంగంలో ఉద్యోగుల తొలగింపు చర్యలు చేపట్టినప్పుడు కూడా ఇంజనీరింగ్ పట్టభద్రులు, ఉద్యోగాలు కోల్పోయిన వారు క్రమం తప్పకుండా నోటిఫికేషన్లు వచ్చే బ్యాంకింగ్, రైల్వేస్, పోస్టల్ విభాగాల్లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రసుతం కొవిడ్ కారణంగా ప్రభుత్వ ఉద్యోగంలోనే భరోసా ఉంటుందని ఎక్కువ శాతం మంది భావిస్తున్నారు. ఇంజనీరింగ్, డిగ్రీ అభ్యర్థుల్లో అధికశాతం మంది యూపీఎస్సీ, ఎస్ఎస్సీ, రైల్వేలు, బ్యాంకింగ్, ఆర్మీ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు విడుదల చేసే నోటిఫికేషన్‌లకు దరఖాస్తులు చేసుకుంటూ.. ఉద్యోగాల కోసం ప్రిపరేషన్ సాగిస్తున్నారు.

అందుకే సర్కారీ కొలువులవైపు

గతంలోనూ ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల పరంగా విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు.. ఎక్కువ మంది యువత ప్రభుత్వ కొలువుల వైపు వచ్చారు. వాస్తవానికి ఢిల్లీ మినహా మిగిలిన ఉత్తరాది రాష్ట్రాల యువత తమ తొలి ప్రాధాన్యం ప్రభుత్వ ఉద్యోగాలకే ఇస్తారు. దక్షిణాదిలో ప్రైవేటు ఉద్యోగాల పట్ల ఆసక్తి చూపే వారి స

ఆంధ్రజ్యోతి

దిక్సూచి

హైదరాబాద్ ● శుక్రవారం 11 సెప్టెంబరు 2020

diksuchi@andhrajyothy.com

ఆర్ట్స్ అడ్మిషన్స్

జేఎన్ఏఎఫ్ఏయూ నోటిఫికేషన్

స్థానికంగా కళలను ప్రోత్సహించేందుకు ఏర్పాటైన సంస్థ అంచెలంచెలుగా విశ్వవిద్యాలయంగా ఎదిగింది. అదే జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ(జేఎన్ఏఎఫ్ఏయూ). హైదరాబాద్‌లో మసాబ్‌ట్యాంక్ వద్ద ఉన్న ఈ సంస్థ వివిధ కోర్సుల్లో చేరేందుకు ఉద్దేశించిన 'ఫైనార్ట్స్ అండ్ డిజైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

కోర్సులు

- **బీఎఫ్ఏ(అప్లయిడ్ ఆర్ట్, పెయింటింగ్, స్కల్ప చర్, యానిమేషన్):**

అప్లయిడ్ ఆర్ట్(రెగ్యులర్ 35, సెల్ఫ్ సపోర్టింగ్ స్కీమ్ 15 మొత్తం 50 సీట్లు); పెయింటింగ్(రెగ్యులర్ 20, సెల్ఫ్ సపోర్టింగ్ స్కీమ్ 15 మొత్తం 35 సీట్లు); స్కల్పచర్(రెగ్యులర్ 10, సెల్ఫ్ సపోర్టింగ్ స్కీమ్ 10 మొత్తం 20 సీట్లు); యానిమేషన్(సెల్ఫ్ సపోర్టింగ్ స్కీమ్ 60 సీట్లు). రెగ్యులర్ వార్షిక ఫీజు రూ.20,000 కాగా సెల్ఫ్ సపోర్టింగ్ స్కీమ్ కింద రూ.55,000. ఎంట్రెన్స్ టెస్ట్ అక్టోబర్ 18న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతుంది.

- **బీఎఫ్ఏ(ఫొటోగ్రఫీ):** ఈ కోర్సులో రెగ్యులర్ 30, సెల్ఫ్ సపోర్టింగ్ స్కీమ్ కింద 15 మొత్తం 45 సీట్లు ఉన్నాయి. రెగ్యులర్ వార్షిక ఫీజు రూ.20,000 కాగా సెల్ఫ్ సపోర్టింగ్ స్కీమ్ కింద రూ.55,000. ఎంట్రెన్స్ టెస్ట్ అక్టోబర్ 19న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతుంది.

- **బీడిజైన్(ఇంటీరియర్ డిజైన్):** ఇది పూర్తిగా సెల్ఫ్ సపోర్టింగ్ స్కీమ్ కిందే ఉంది. సీట్లు 60 కాగా వార్షిక ఫీజు రూ.60,000. ఎంట్రెన్స్ టెస్ట్ అక్టోబర్ 19న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరుగుతుంది.

అర్హత

ఇవన్నీ నాలుగేళ్ళ వ్యవధి కలిగిన కోర్సులు. ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులు ఈ కోర్సులు చేసేందుకు అర్హులు. సీట్ల కేటాయింపులో నిబంధనల మేరకు రిజర్వేషన్లను పాటిస్తారు. అలాగే మొత్తం సీట్లలో 15% అన్ రిజర్వుడ్. 85% సీట్లను తెలంగాణ, ఏపీ, రాయలసీమకు నిర్దేశిత నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయిస్తారు. ఎంట్రెన్స్ టెస్ట్ వివరాలు, సిలబస్ తదితరాలన్నింటికీ వెబ్‌సైట్ చూసుకోవచ్చు.

సమాచారం

- **పరీక్ష ఫీజు:** రూ.1200(ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.600)
- **ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లింపు, దరఖాస్తు ప్రక్రియ పూర్తికి ఆఖరు తేదీ:** సెప్టెంబర్ 30.
- **ఫోన్ నెం:** 040-23319462
- **వెబ్‌సైట్:** https://jnafauad-missions.com/



పరిశోధనలను ప్రోత్సహించే

కేవీపీవై ఫెలోషిప్స్

పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తి కలిగించి వారిని ఆ దిశగా ప్రోత్సహించే ఉద్దేశంతో ఎన్నో రకాల స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లను డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్‌టీ) అందజేస్తోంది. అటువంటి వాటిల్లో ముఖ్యమైంది కిషోర్ వైజ్ఞానిక్ ప్రోత్సాహన్ యోజన(కేవీపీవై). 2020 సంవత్సరానికి కేవీపీవై నోటిఫికేషన్ వెలువడింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్‌సీ) దీన్ని నిర్వహిస్తోంది.

సైన్స్ సబ్జెక్టుల్లో ప్రావీణ్యం, ఆసక్తి ఉన్న పాఠశాల, కళాశాల విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం కేవీపీవై లక్ష్యం. ఇందులో అర్హతలను బట్టి మూడు స్ట్రీమ్‌లు ఉంటాయి. అవి.. ఎస్ఏ, ఎస్ఎక్స్, ఎస్‌బీ. వాటి ఆధారంగా అర్హులైన విద్యార్థులను ఎంపిక చేస్తారు.

ఎస్ఏ

2020-21 విద్యా సంవత్సరంలో సైన్స్ సబ్జెక్టుల్లో(ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్, బయాలజీ) జూనియర్ ఇంటర్ లేదా 11వ తరగతిలో చేరిన విద్యార్థులు ఈ స్ట్రీమ్‌లోకి వస్తారు. పదో తరగతిలో మేథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో 75 శాతం(ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 65 శాతం) మార్కులు సాధించి ఉండాలి. 2022-23 విద్యా సంవత్సరంలో బేసిక్ సైన్సెస్ (బీఎస్సీ/బీఎస్/బీస్టాట్/బీమేథ్స్/ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ/ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్) కోర్సుల్లో చేరితేనే ఈ ఫెలోషిప్ వర్తిస్తుంది. సైన్స్ సబ్జెక్టుల్లో సీనియర్ ఇంటర్ లేదా 12వ తరగతిలో 60శాతం(ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 50 శాతం) మార్కులు స్కోర్ చేయాలి.

ఎస్ఎక్స్

2020-21 విద్యా సంవత్సరంలో సైన్స్ సబ్జెక్టుల్లో(ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్, బయాలజీ) సీనియర్ ఇంటర్ లేదా 12వ తరగతిలో చేరిన విద్యార్థులు ఈ స్ట్రీమ్‌లోకి వస్తారు. 2021-22లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్, బయాలజీ వంటి సబ్జెక్ట్‌లతో బేసిక్ సైన్సెస్(బీఎస్సీ/బీఎస్/బీస్టాట్/బీమేథ్స్/ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ/ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్) కోర్సుల్లో చేరితేనే ఈ ఫెలోషిప్ వర్తిస్తుంది. టెన్త్ మేథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో 75 శాతం(ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 65 శాతం) మార్కులు సాధించి ఉండాలి. సీనియర్ ఇంటర్ లేదా 12వ తరగతిలో 60 శాతం (ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 50 శాతం) మార్కులు స్కోర్ చేయాలి.

ఎస్‌బీ

2020-21 విద్యా సంవత్సరంలో బీఎస్సీ/బీఎస్/బీస్టాట్/బీమేథ్స్/ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ/ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్ కోర్సులో ప్రథమ సంవత్సరం చదువుతూ ఉండాలి. ఈ కోర్సుల ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షల్లో, సైన్స్ సబ్జెక్టుల్లో సీనియర్ ఇంటర్ లేదా 12వ తరగతిలో 60 శాతం (ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 50 శాతం) మార్కులు స్కోర్ చేస్తేనే ఫెలోషిప్‌ను అందజేస్తారు.

ఎంపిక

వివిధ స్ట్రీమ్‌ల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తారు. అందులో అర్హులైన వారికి కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ నిర్వహిస్తారు. హిందీ, ఇంగ్లీష్ భాషల్లో పరీక్ష ఉంటుంది. ఇందులో ప్రతిభ చూపిన వారిని ఇంటర్వ్యూకు పిలుస్తారు.

ఫెలోషిప్

యూజీ స్థాయిలో నెలకు రూ.అయిదు వేలతో పాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.20,000. పీజీ స్థాయిలో నెలకు రూ.ఏడు వేలు, కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.28,000 చెల్లిస్తారు.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** అక్టోబరు 5
- **దరఖాస్తు ఫీజు:** రూ.1250.(ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.625)
- **పరీక్ష తేదీ:** 2021 జనవరి 31
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** కర్నూలు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్), హైదరాబాద్, కరీంనగర్, వరంగల్(తెలంగాణ).
- **వెబ్‌సైట్:** http://www.kvpy.iisc.ernet.in

ఎడ్యూ ట్రెండ్స్

మేధస్సుకీ.. ఓ లెక్కుంది!

- ఐక్యూ టెస్టులతో తెలివితేటలు అంచనా వేస్తున్న వైనం
- సైకాలజిస్టులను సంప్రదిస్తున్న తల్లిదండ్రులు
- పిల్లల పెంపకంలో కీలక పరిణామం

మన ఇంట్లో పిల్లల తెలివి తేటల గురించి తెలుసుకోవాలంటే.. మార్గం ఏమిటి?! పిల్లలు స్కూల్‌కు వెళుతున్నారు.. టీచర్లు అందరిలాగే పాఠాలు చెబుతున్నారు.. కొందరు టీచర్ చెప్పిందే తడవుగా వెంటనే అర్థం చేసుకుంటున్నారు. వేగంగా నేర్చుకుంటున్నారు.. చదువులో అందరికంటే ముందుంటున్నారు.. కానీ మరికొంతమంది మాత్రం చదువులో వెనుకబడిపోతున్నారు. చెప్పింది వెంటనే మరిచిపోతున్నారు. కొందరిపై 'మొద్దు' అనే ముద్ర వేస్తే.. మరికొందరిని 'ఇంటలిజెంట్, క్లవర్, జీనియస్' అని అంటున్నారు. ఇలా ఎందుకు జరుగుతోంది. తెలివితేటలను కొలిచేందుకు ఏదైనా ప్రమాణం ఉందా?! అంటే.. ఉంది.. అదే ఐక్యూ(ఇంటెలిజెన్స్ కోషెంట్)!! ఇటీవల కాలంలో తల్లిదండ్రులు తమ పిల్లల తెలివితేటలను అంచనావేసేందుకు సైకాలజిస్టులను కలుస్తున్న నేపథ్యంలో.. ఐక్యూ గురించి తెలుసుకుందాం..

ప్రతిదానికి ఓ కొలమానం ఉన్నట్టే మేధాశక్తికీ ఓ కొలమానం ఉంది. మేధోశక్తిని 'ఇంటెలిజెంట్ కోషెంట్' అంటారు. దీనినే సంక్షిప్తంగా 'ఐక్యూ' అంటున్నారు. ఐక్యూను బట్టి ఒక వ్యక్తి శక్తి సామర్థ్యాలు అంచనావేయొచ్చు. ఐక్యూ పరీక్షలు అనేక రూపాల్లో నిర్వహిస్తారు. మన దేశంలో ఇప్పుడిప్పుడే ఐక్యూ గురించి అవగాహన పెరుగుతోంది. కాని అమెరికా, ఐరోపా వంటి దేశాల్లో ఐక్యూ టెస్టుల నిర్వహణ అనేది ఎప్పటి నుంచో ఉంది. ఆయా దేశాల్లో ఫ్యామిలీ డాక్టర్ ఉన్నట్టుగానే.. ఫ్యామిలీ సైకాలజిస్టు ఉంటారు. పిల్లల మానసిక శక్తి సామర్థ్యాలను అంచనా వేసేందుకు.. అక్కడ మానసిక వైద్యులను సంప్రదిస్తారు. ఐక్యూ టెస్టుల ద్వారా ఓ అంచనాకు వస్తారు. అయితే, అధిక ఐక్యూ ఉన్నంత మాత్రానే వారిని తెలివైనవారుగా చెప్పలేమం టున్నారు మరికొందరు నిపుణులు.

ఐక్యూ చరిత్ర ఇదీ

సైకాలజీ సబ్జెక్టు చదివే విద్యార్థులకు, టీచింగ్ కోర్సుల వారికి 'ఐక్యూ' సబ్జెక్టు గురించి తెలిసే ఉంటుంది. ఫ్రెంచ్ మనస్తత్వవేత్త ఆల్ఫ్రెడ్ బినెట్ ప్రపంచంలో మొదటి ఇంటెలిజెన్స్ టెస్ట్‌ను సృష్టించాడు. ఆధునిక ఐక్యూ టెస్ట్‌ను అమెరికాకు చెందిన మనస్తత్వ శాస్త్రవేత్త హెన్రీ హెర్బర్ట్ గొడ్దార్డ్ రూపొందించాడు. అమెరికాలోని పాఠశాల పిల్లల్లో మేధోపరమైన పనితీరును పరీక్షించడంతోపాటు వారి మానసిక ఆరోగ్య పరిస్థితిని ఈ పరీక్ష ద్వారా నిర్ధారించేవారు. ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది మానసిక శాస్త్రవేత్తలు పలు రకాల ఐక్యూ పరీక్షా విధానాలను అందుబాటులోకి తెచ్చారు. పిల్లలు, పెద్దల మానసిక సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఈ టెస్టులు దోహదం చేస్తాయి.

పలు ఐక్యూ టెస్టులు

- స్టాన్‌ఫోర్డ్-బినెట్ ఇంటెలిజెన్స్ స్కేల్
- యూనివర్సల్ నాన్‌వెర్బల్ ఇంటెలిజెన్స్ టెస్ట్
- డిఫరెంటల్ ఎబిలిటీ స్కేల్
- పిబాడీ ఇండివిడ్యువల్ అచీవ్‌మెంట్ టెస్ట్
- వెచ్లర్ ఇండివిడ్యువల్ అచీవ్‌మెంట్ టెస్ట్
- వెచ్లర్ అడల్ట్ ఇంటెలిజెన్స్ స్కేల్
- ఉడ్‌కాక్ జాన్సన్ టెస్ట్ ఆఫ్ కాగ్నిటివ్ ఎబిలిటీస్

స్కోర్‌తో లెక్కింపు

ప్రపంచ వ్యాప్తంగా ఐక్యూను పాయింట్లలో కొలుస్తారు. వాస్తవానికి ఐక్యూను మానసిక వయసు, కాలక్రమానుసారం (IQ = MA / CA x 100) నిష్పత్తిగా లెక్కిస్తారు (MA అంటే మానసిక వయసు, CA కాలక్రమానుసారం). ఆధునిక కాలంలో ఇందులో మరెన్నో మార్పులు వచ్చాయి. ఐక్యూ 80-89 మధ్య ఉంటే.. సాధారణం కంటే తక్కువ మేధాశక్తిగా చెప్పవచ్చు. 90-109 మధ్య ఉంటే సాధారణం.. 110-119 ఉంటే హై యావరేజ్.. 120-129 మధ్య ఉంటే వెరీహై లేదా సుపీరియర్ అంటారు. 130 పాయింట్ల కంటే అధికంగా ఉంటే వెరీ సుపీరియర్ లేదా ఎక్స్‌ట్రీమ్‌లీ హైగా పేర్కొంటారు. 144 స్కేల్ ఉంటే గాడ్ గిఫ్ట్ లేదా వెరీ అడ్వాన్స్‌డ్‌గాను, 145- 160 ఉంటే జీనియస్‌గా పేర్కొంటారు. అయితే, ప్రపంచంలో ఇంతకంటే అధికమైన ఐక్యూ వారు ఉన్నారు. ఏటా కొత్తవాళ్లు వెలుగులోకి వస్తూనే ఉన్నారు.

ప్రపంచ మేధావుల ఐక్యూ

- **స్టీఫెన్ హాకింగ్:** ప్రపంచ ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త. ఈయన ఐక్యూ 160.
- **పాల్ అలెన్-బిల్‌గేట్స్:** ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు. వీరిద్దరి ఐక్యూ 160.
- **అల్బర్ట్ ఐన్‌స్టీన్:** ఈయనను మేధాశక్తి రూపంగా పేర్కొంటారు. ఈ శాస్త్రవేత్త ఐక్యూ 160 - 190.
- **ఫిలిప్ ఎమిగ్వాలి:** నైజీరియాకు చెందిన ఇతను మ్యాథమెటీషియన్, కంప్యూటర్ సైంటిస్ట్, ఇంజనీర్, జియాలజిస్ట్. యుద్ధ పరిస్థితుల్లో స్కూలుకు వెళ్లలేని ఫిలిప్ సొంతంగా తన విద్యను కొనసాగించాడు. ఈయన ఐక్యూ 190.
- **గ్యారీ కాస్పారోవ్:** ప్రపంచ ప్రసిద్ధ చెస్ చాంపియన్. ఈ రష్యన్ చెస్ ఆటగాడి ఐక్యూ 194.
- **క్రిస్టోఫర్ లంగన్:** అమెరికాకు చెందిన ఈయన పుట్టిన 6 నెలలకే మాట్లాడటం,మూడ్నేళ్లకే చదవడం నేర్చుకున్నాడు. అమెరికాలో తెలివైన వ్యక్తిగా గుర్తింపు పొందిన క్రిస్టోఫర్ 'కాగ్నిటివ్-థియోరిటిక్ మోడల్ ఆఫ్ ది యూనివర్స్' సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశాడు. ఈయన ఐక్యూ 190- 210.
- **క్రిస్టాఫర్ హిరాటా:** అమెరికాకు చెందిన ఇతను 1996లో ఇంటర్నేషనల్ ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో బంగారు పతకం సాధించిన అతి పిన్న వయస్కుడి(13 ఏళ్లు)గా గుర్తింపు పొందాడు. 22 ఏళ్లకే ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేశాడు. ఒహియో స్టేట్ యూనివర్సిటీలో ఖగోళ, భౌతికశాస్త్ర విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఉన్న ఈయన ఐక్యూ 225.
- **ఐనాన్ సెలెస్ట్ కాహ్లీ:** 1999లో జన్మించిన ఇతని ఐక్యూ స్కోరు 263గా అంచనా వేశారు. ఏడేళ్ల వయసులో కెమిస్ట్రీ-ఓ లెవెల్‌ను పూర్తిచేసి.. ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడిగా గుర్తింపు పొందాడు. చిన్న వయసులోనే సింగపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా చేరాడు. 'పై' 518 డెసిమల్ స్థానాలను అవలీలగా చెప్పగలడు.
- **కె.వైశాలిని:** తమిళనాడులోని తిరునల్వేలికి చెందిన ఈ బాలిక ఐక్యూ 225 పాయింట్లుగా తేల్చారు. అతి పిన్న వయసులోనే మైక్రోసాఫ్ట్, ఒరాకిల్ సర్టిఫికేషన్ కోర్సు పూర్తిచేసింది. మరెన్నో ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది.



జాబ్ ట్రెండ్స్

ప్రపంచ వ్యాప్తంగా కరోనా కారణంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎక్కువ మంది ఇంటికే పరిమితమై వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కరోనా కాలంలో మన దేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఐటీ రంగంలో గిగ్ కోడర్లకు డిమాండ్ పెరిగింది. ప్రాజెక్టులకు తగ్గట్టు పని ఉన్న కాలానికే గంటల లెక్కన కోడింగ్ నిపుణులను నియమించుకునే ట్రెండ్ పెరుగుతోంది. ఇలాంటి విధానం వల్ల కోడర్‌లు ఏక కాలంలో మూడు నాలుగు కంపెనీలకు పనిచేసే వీలుంటుంది.

గిగ్ కోడర్లకు భలే డిమాండ్

అప్‌కమింగ్ కెరీర్

అవుతారా.. కెరీర్ కౌన్సెలర్

ఇంటర్ పూర్తయింది.. ఆ తర్వాత ఏం చేయాలి.. ఇంజనీరింగ్‌లో చేరాలా.. డిగ్రీని ఎంచుకోవాలా.. లేక ఏదైనా ఉద్యోగం కోసం ప్రయత్నించాలా..? స్వయం ఉపాధి వైపు వెళ్తే ఎలా ఉంటుంది?! ఏ కోర్సులో చేరితే.. ఎలాంటి కెరీర్ అవకాశాలు లభిస్తాయి.. నచ్చిన కోర్సు, మెచ్చిన కాలేజీ కోసం రాయాల్సిన పరీక్షలు ఏమిటి? ప్రస్తుత పరిస్థితుల్లో ఏ కోర్సుకు ఎక్కువ డిమాండ్ ఉంది.. సైన్స్‌లో పరిశోధనలకు ఎలాంటి కోర్సులు, ఇన్‌స్టిట్యూట్స్ ఎంచుకోవాలి.. ఉన్నత విద్యకు స్వదేశమా.. విదేశమా.. ఏ దేశంలో నాణ్యమైన విద్య లభిస్తుంది... ఇలా ఒక్కో విద్యార్థికి ఒక్కోరకమైన సందేహాలు.. వీటికి సరైన సమాధానాలు చెప్పి, ఉజ్వల భవితకు దారి చూపే వాళ్లే కెరీర్ కౌన్సెలర్స్..

పోటీ ప్రపంచంలో, నిత్యం మారిపోతున్న టెక్నాలజీ కారణంగా.. ప్రస్తుతం విద్యార్థుల ముందు ఆప్షన్లు అనేకం. దాంతో ఎలాంటి కెరీర్‌ను ఎంచుకోవాలి.. ఏ కోర్సులో చేరాలి.. కోర్సు పూర్తయ్యాక ఏ కెరీర్‌కు డిమాండ్ ఉంటుంది.. ఇలాంటి అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. మన దేశంలో కెరీర్ ఎంపికలో కుటుంబం, సమాజం నుంచి ఒత్తిళ్లు మనకు తెలిసిందే! అలాగే విద్యార్థులపై రకరకాల పరీక్షల ప్రెజర్ ఉండనే ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇటీవల కాలంలో ఆదరణ పొందుతున్న ప్రొఫెషన్.. కెరీర్ కౌన్సెలర్.

కౌన్సెలర్లకు డిమాండ్

మన దేశంలో కౌన్సెలింగ్‌పై ఆసక్తి ఉన్న కొందరు దీన్ని పార్ట్‌టైమ్ ప్రొఫెషన్‌గా మాత్రమే ఎంచుకుంటున్నారు. నిజానికి భారత్‌లో కెరీర్ కౌన్సెలర్ల అవసరం ఎంతో ఉంది. డిమాండ్‌కు సరిపడా కౌన్సెలర్లు అందుబాటులో లేరు. కెరీర్ పరంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గం చూపించి, భవిష్యత్తువైపు విజయవంతంగా అడుగులేసేందుకు సలహాలు, సూచనలు ఇచ్చే కెరీర్ కౌన్సెలర్లకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది.

మనస్తత్వాలను చదవాలి

కెరీర్ కౌన్సెలర్‌గా వృత్తిలో రాణించాలంటే మానసిక శాస్త్రం(సైకాలజీ)పై గట్టి పట్టు ఉండాలి. విద్యార్థుల ఆసక్తి, ఇష్టాయిష్టాలు, వారి ప్రవర్తనను, శక్తిసామర్థ్యాలను సరిగ్గా అంచనా వేయగలగాలి. అప్పుడే వారికి సరైన సలహాలు ఇచ్చేందుకు వీలుంటుంది. కౌన్సెలర్లకు మంచి పరిశీలనా శక్తి, పరిశోధనా నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలి.

అర్హతలు

ఇంటర్మీడియెట్ పూర్తిచేసిన తర్వాత సైకాలజీ/సోషల్ వర్క్ వంటి సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేయాలి. ఆ తర్వాత పీజీ డిప్లొమా ఇన్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ కోర్సులో చేరొచ్చు. కెరీర్ కౌన్సెలర్లకు సైకాలజీ నేపథ్యం ఉండటం వృత్తిలో ఎదిగేందుకు ఉపయోగపడుతుంది. కెరీర్ కౌన్సిలర్‌కు ఓర్పు, మనస్తత్వాలను అంచనా వేయగలగటం ప్రధాన అర్హతలు. సోషల్‌వర్క్, సైకాలజీ, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తి చేసిన వారికి ఇది కెరీర్‌గా సరిపోతుంది.

కావాల్సిన లక్షణాలు

విద్యార్థులకు మార్గదర్శకుడిగా వ్యవహరించాలనే బలమైన ఆసక్తి, ప్రభావితం చేయగలిగే నైపుణ్యం, ఇతరులతో కలిసి టీమ్‌గా పని చేసే నేర్పు ఉండాలి. అలాగే నిత్యం కొత్త విషయాలు నేర్చుకుంటూ.. కొత్త కోర్సులు, కెరీర్ అవకాశాలు, జాబ్ మార్కెట్ ట్రెండ్స్‌పై అవగాహన పెంచుకుంటూ.. విద్యార్థులకు సరైన సూచనలు, సలహాలు ఇవ్వగలగాలి. విద్యార్థుల మనసు చదివి వారి ఇష్టాయిష్టాలను, నైపుణ్యం, దృక్పథం తదితర వ్యక్తిగత సామర్థ్యాలను అంచనా వేయగలగాలి. రాబోయే 5-10ఏళ్లలో జాబ్‌మార్కెట్ ఎలా ఉంటుందనేది చెప్పగలగాలి.

అవకాశాలు

కెరీర్ కౌన్సెలింగ్ స్కూల్, కాలేజీ స్థాయిల్లో ఉంటుంది. స్కూల్స్, ప్రముఖ కాలేజీల్లో కెరీర్ కౌన్సెలర్స్‌గా అవకాశాలున్నాయి. మరోవైపు సొంతంగా సంస్థను ఏర్పాటుచేసి విద్యార్థులకు దిశానిర్దేశం చేయటం ద్వారా ఉద్యోగ సంతృప్తి లభిస్తుంది. దీన్ని కెరీర్‌గా కాకుండా బాధ్యతగా స్వీకరించాలి.

వేతనాలు

ప్రారంభంలో జూనియర్ కౌన్సెలర్‌కు నెలకు రూ.20వేల నుంచి వేతనం ప్రారంభమవుతుంది. సీనియర్ కౌన్సెలర్ తన అనుభవాన్ని బట్టి ఐదంకెల జీతం సంపాదించుకోవచ్చు.

కోర్సులను అందిస్తున్న పలు సంస్థలు

- ఎన్‌సీఈఆర్‌టీ-న్యూఢిల్లీ, అజ్మీర్, భోపాల్, భువనేశ్వర్, మైసూరు. **వెబ్‌సైట్:** http://www.ncert.nic.in/
- యూనివర్సిటీ ఆఫ్ ముంబై. **వెబ్‌సైట్:**http://www.mu.ac.in/
- పంజాబ్ యూనివర్సిటీ-చండీగఢ్ **వెబ్‌సైట్:** http://puchd.ac.in/
- టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్-ముంబై **వెబ్‌సైట్:** http://www.tiss.edu/

గిగ్ కోడర్లు అంటే

కంప్యూటర్ కోడ్ రాసే వ్యక్తిని కోడర్ అంటారు. గిగ్ అంటే కొద్ది కాలానికి మాత్రమే ఉండే తాత్కాలిక కొలువు వంటిది. గిగ్ కోడర్ అంటే.. సమాచారాన్ని కోడ్‌లోకి మార్చే ఫ్రీలాన్స్ సాఫ్ట్‌వేర్ నిపుణులు. మరో విధంగా చెప్పాలంటే.. ఫ్రీలాన్స్ విధానంలో పనిచేసే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు లేదా సిస్టమ్ ప్రోగ్రామర్లను గిగ్ కోడర్లు అని పిలుస్తారు. కరోనా ప్రభావంతో ఐటీ కంపెనీల్లో ప్రాజెక్టుల సందిగ్ధత నెలకొంది. ఇలాంటి పరిస్థితిలో పూర్తి స్థాయి ఉద్యోగులను నియమించుకోవడం కంటే.. ఫ్రీలాన్స్ విధానంలో కోడింగ్ నిపుణులను హైర్ చేసుకోవడం మేలని కంపెనీలు భావిస్తున్నాయి.

గిగ్ కోడర్ల పని

సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌ల రూపకల్పన, సాఫ్ట్‌వేర్‌లను సమగ్రపరచడం, తుది వినియోగదారులకు శిక్షణ ఇవ్వడం, అల్గారిథమ్‌లను విశ్లేషించడం, సోర్స్ కోడ్‌ను సవరించడం, సిస్టమ్ సూచనలు రాయడం, డీబగ్గింగ్, ఆపరేటింగ్ సిస్టమ్‌లను నిర్వహించడం వంటి బాధ్యతలను గిగ్ కోడర్లు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, ప్రొడక్ట్ ఇంజనీరింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి విభాగాల్లో గిగ్ కోడర్లకు ఎక్కువ డిమాండ్ ఉంది.

ఉద్యోగం తాత్కాలికమే!

ప్రోగ్రామింగ్ వంటి సాంకేతికత ఆధారిత పనిలో గిగ్ కోడర్లు బాగా ప్రాచుర్యం పొందారు. వీరికి ప్రోగ్రామింగ్ ప్రపంచంలో పనికి తగ్గట్టుగా చెల్లింపులు ఉంటాయి. ఇలాంటి ఉద్యోగం చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. వీరు ఇంటి నుంచి ఒకేసారి వివిధ కంపెనీలకు పనిచేసుకోవచ్చు. ఉద్యోగం తాత్కాలికమే అయినా.. ప్రపంచవ్యాప్తంగా పూర్తిస్థాయి ఐటీ ఉద్యోగి కంటే గిగ్ కోడర్లే అధికంగా సంపాదిస్తున్నట్లు అంచనా.

వారివైపే మొగ్గు

గిగ్ కోడర్లు సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు. మన దేశంలో ఐటీ కంపెనీలు ఎక్కువగా ఉన్న బెంగళూరు వంటి నగరాల్లో ఐటీ సంస్థలు ఎక్కువగా గిగ్ కోడర్లనే నియమించుకుంటున్నాయి. గిగ్ నిపుణులకు భవిష్యత్తులో గంటకు లెక్కన చెల్లించేలా కంపెనీలు ఒప్పందం చేసుకునే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. ఇంటి నుంచి పనిచేసే ప్రతిభను పెద్ద ఎత్తున ఉపయోగించుకోవాలని కంపెనీలు ఆలోచిస్తుండటమే ఇందుకు కారణం.

అక్కడ ముఖ్యపాత్ర వారిదే

దేశంలోని ప్రముఖ ఐటీ కంపెనీలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, విప్రో మొదలైన సంస్థల ప్రాజెక్టుల్లోనూ గిగ్ కోడర్‌లకు భవిష్యత్తులో అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు. రిమోట్ డెలివరీనే ఖాతాదారులు ఎక్కువగా ఇష్టపడుతుండటంతో.. ఐటీ సంస్థలు కరోనా వ్యాప్తి అనంతరం గిగ్ కార్మికులవైపు ఎక్కువగా మొగ్గు చూపే అవకాశముంది.

అమెరికాలో గిగ్ ఎకానమీ

అమెరికాలో గిగ్ ఎకానమీ(తాత్కాలిక ఉద్యోగాలు) పెరుగుతోంది. ఆ దేశంలో గిగ్ కోడర్లు 2005లో 10.1 శాతం ఉండగా.. 2015లో 15.8 శాతానికి పెరిగారు. అమెరికాలో గిగ్ ఉద్యోగాలు చేసే వారి సంఖ్య 2016లో 3.9 మిలియన్ల నుంచి 2021లో 9.2 మిలియన్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు.



ఆంధ్రజ్యోతి

దిక్సూచి

విజయవాడ ● శనివారం 12 సెప్టెంబరు 2020

8 diksuchi@andhrajyothy.com

BULLETIN BOARD

◆ Certificate course

Jigsaw Academy in partnership with the Indian Institute of Management, Indore is offering Postgraduate Certificate Programme in Product Management. For more information, log on to www. jigsawacademy. com/program/pgcp-product-management.

◆ Dean's award

Applications are invited for Dean's International Excellence Award for students pursuing postgraduate programme in the Faculty of Humanities and Social Sciences. Apply by September 18. For details, log on to www.strath. ac.uk/studywithus/scholarships/humanitiessocialsciences/deansinternationalexcellenceaward-india/

◆ Contest

TCS iON is conducting Intelligem competition, a national-level contest for students in Classes 5 to 9. Apply by October 15. For more information, log on to intelligem. tcsion.com.

జాబ్స్

హైదరాబాద్ నైపర్‌లో 20 ఖాళీలు

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(నైపర్) అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టుల నియామకానికి ప్రకటన విడుదల చేసింది. మొత్తం 20 ఖాళీలు ఉన్నాయి. పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ, అనుభవం ఉండాలి. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆసక్తిగల వారు ఆన్‌లైన్ విధానంలో అక్టోబరు 4లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. **వెబ్‌సైట్:** http://www.niperhyd.ac.in/

డీఆర్‌డీఓలో ఆఫీసర్లు

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్‌డీఓ) ఆఫీసర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 16 ఖాళీలు ఉండగా అందులో సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు 11, స్టోరు ఆఫీసర్లు 5. డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉన్నవారు అర్హులు. ఆసక్తిఉన్నవారు సెప్టెంబరు 25 లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: www.drdo.gov.in

ఎవర్ గ్రీన్ కెరీర్

జీఎన్ఎం కోర్సుకు నోటిఫికేషన్

తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ నర్సింగ్ స్కూళ్లలో 2020 - 21 విద్యా సంవత్సరానికి జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ (జీఎన్ఎం) కోర్సులో ప్రవేశాలకు రాష్ట్ర వైద్య విద్య డైరెక్టరేట్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సు కాల వ్యవధి మూడేళ్లు. అకడమిక్ ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. జీఎన్ఎం కోర్సు పూర్తి చేసినవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో స్టాఫ్ నర్సులుగా పనిచేయవచ్చు.

గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీలు

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆరు గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీలు ఉన్నాయి. వాటిలో ఉన్న సీట్ల వివరాలు ..

- హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో సీట్ల సంఖ్య 60+2(ఇన్ సర్వీస్)
- సికింద్రాబాద్‌లోని గాంధీ హాస్పిటల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో సీట్ల సంఖ్య 60+2(ఇన్ సర్వీస్)
- వరంగల్‌లోని ఎంజీఎం హాస్పిటల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో సీట్ల సంఖ్య 60+2(ఇన్ సర్వీస్)
- నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో సీట్ల సంఖ్య 25+2(ఇన్ సర్వీస్)
- కరీంనగర్ డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో సీట్ల సంఖ్య 40+2(ఇన్ సర్వీస్)
- నిజామాబాద్‌లోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో సీట్ల సంఖ్య 30+2(ఇన్ సర్వీస్)

అర్హతలు

40 శాతం మార్కులతో ఇంటర్ లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణులై ఉండాలి. సైన్స్(ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ) సబ్జెక్ట్‌ల వారికి ప్రాధాన్యం ఉంటుంది. అదేవిధంగా ఏఎన్ఎం కోర్సు చేసినవారు కూడా దరఖాస్తులకు అర్హులే. అభ్యర్థి వయసు 2020 జూలై 1 నాటికి 16 ఏళ్ల నిండి ఉండాలి. 35 ఏళ్లకు మించకూడదు. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వ్‌డ్ వర్గాలవారికి వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

సమాచారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్/ఆఫ్‌లైన్

చివరి తేదీ: సెప్టెంబరు 24

హార్డు కాపీలను పంపడానికి చివరి తేదీ: గవర్నమెంట్ కళాశాలల దరఖాస్తుకు సెప్టెంబరు 19, ప్రైవేట్ కళాశాలలకు అక్టోబరు 9

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200

తరగతులు ప్రారంభం: అక్టోబరు 26

వెబ్‌సైట్: http://dme.telangana.gov.in/

దరఖాస్తు విధానం - ఎంపిక

ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు ప్రక్రియ ఉంటుంది. తొలుత ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రాసెస్‌ను ముగించాలి. తరువాత పూర్తి చేసిన దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకుని హార్డు కాపీలను సదరు జిల్లాల అభ్యర్థులు సంబంధిత సూపరింటెండెంట్ కార్యాలయానికి పంపాలి. అకడమిక్ ప్రతిభ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. 85 శాతం సీట్లను లోకల్ మిగిలిన 15 శాతం నాన్ లోకల్ కోటా కింద కేటాయిస్తారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్లను కూడా పాటిస్తారు.

సచివాలయ ఉద్యోగ పరీక్షలకు

సిద్ధమవ్వండిలా..



ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో 16వేలకు పైగా ఖాళీల భర్తీకి త్వరలో పరీక్షలు ప్రారంభం కానున్నాయి. సమయం తక్కువగా ఉంది కాబట్టి అభ్యర్థులు ముఖ్యమైన అంశాలు, రివిజన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. మంచి మార్కులు తెచ్చుకోవాలంటే ఏ అంశాలపై పట్టు సాధించాలో తెలుసుకుందాం...

జనరల్ మెంటల్ ఎబిలిటీ - రీజనింగ్

- ఇందులో కోడింగ్ - డీకోడింగ్, బ్లడ్ రిలేషన్స్, ర్యాంకింగ్ - అర్బన్, సిరీస్, అరేంజ్‌మెంట్స్ అంశాలనుంచి ప్రశ్నలు వస్తాయి. నిరంతర సాధనతోనే ఈ అంశాలపై పట్టు సాధ్యమవుతుంది.

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్

- ఈ విభాగంలో ప్రశ్నలన్నీ గణితం ఆధారితంగా ఉంటాయి. ప్రాథమిక సూత్రాలను గుర్తు పెట్టుకుంటే సులభంగా సమాధానాలు గుర్తించవచ్చు.
- పర్సెంటేజెస్, రేషియో- ప్రపోర్షన్, టైమ్ - డిస్టెన్స్, ప్రాఫిట్ - లాస్, కాంపౌండ్ ఇంట్రెస్ట్, క్యాలెండర్, గడియారం సంబంధిత ప్రశ్నలను అడుగుతారు.

జనరల్ ఇంగ్లీష్ - కాంప్రహెన్షన్

- ఇంగ్లీషు అనగానే ఎక్కువమంది అభ్యర్థులు భయపడుతుంటారు. కానీ గ్రామర్ అంశాలపై మరింత దృష్టిపెట్టి అవగాహన చేసుకుంటే మంచి మార్కులు తెచ్చుకోవచ్చు. పదోతరగతి స్థాయిలో ఇంగ్లీషు గ్రామర్‌పై పట్టు సాధించడం ప్రయోజనకరం.
- ఖాళీలు పూరించడం, సమాన - వ్యతిరేకార్థాలు, ఆర్టికల్స్ - ప్రిపోజిషన్స్, స్పీచ్ - వాయిసెస్, టెన్సెస్ - టైప్స్ ఆఫ్ సెంటెన్సెస్ నుంచి ప్రశ్నలు వస్తాయి.

జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్

- ఈ విభాగం చాలా సులభం అనిసిస్తుంది. కానీ అజాగ్రత్తగా వ్యవహరిస్తే మార్కులు కోల్పోయే ప్రమాదముంది. ముఖ్యంగా తేదీలు, అవార్డులు, ఆర్థికాంశాలకు సంబంధించిన వివరాలు సమగ్రంగా తెలుసుకోవాలి.
- ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ ముఖ్యాంశాలపై అవగాహన అవసరం.
- అవార్డులు - వార్తల్లో వ్యక్తులు, క్రీడలు - అవార్డులు, ప్రభుత్వ పథకాలు, సదస్సులు - వేదికలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, అంతరిక్షం, ఐటీ, రక్షణ, కొత్త ఆవిష్కరణలపై పాయింట్లతో నోట్సు రాసుకుంటే మంచిది.
- రోజూ దినపత్రికలు చదివితే కరెంట్ అఫైర్స్‌పై అవగాహన వస్తుంది.

బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్

- కంప్యూటర్ సంబంధిత అబ్రివేషన్స్ గుర్తుంచుకుంటే సులభంగా మార్కులు సాధించవచ్చు.
- లాంగ్వేజెస్, షార్ట్‌కట్స్, ఈ-మెయిల్, ఇంటర్నెట్ అంశాలపై ప్రశ్నలు అడుగుతారు.

జనరల్ సైన్స్

- విటమిన్లు - లోపాలు, కొవిడ్ వంటి ఇటీవల ప్రబలుతున్న వ్యాధుల గురించి తెలుసుకోవాలి.
- హార్మోన్లు - శాస్త్రీయ నామాలు, ఫిజిక్స్‌లో అనువర్తిత ప్రశ్నలు అడగవచ్చు.
- విద్యుత్, ఉష్ణం, కాంతి, ధ్వని, అయస్కాంతం అధ్యాయాలను సమగ్రంగా చదవాలి.
- నిత్య జీవితంలో ఉపయోగించే రసాయనాలు, లోహాలు, ఆమ్లాలు - క్షారాలు, ఆవర్తన పట్టిక, పరమాణు నిర్మాణం గురించి తెలుసుకోవాలి.

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు

- ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాల గురించి సవివరంగా అన్ని అంశాలు తెలుసుకోవాలి.
- రైతు భరోసా, ఆసరా, గృహ వసతి, జగనన్న అమ్మ ఒడి, విద్యా కానుక, ఆరోగ్య శ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలతోపాటు నవరత్నాల గురించి సమగ్రంగా చదవాలి. వీటిపై ఎంత అవగాహన ఉంటే అన్ని ఎక్కువ మార్కులు సాధించే వీలుంటుంది.

ఇవి పాటించండి..

- గతంలో ఏపీపీఎస్సీ నిర్వహించిన పరీక్షల పేపర్లు సేకరించి ప్రాక్టీసు చేయాలి. దీనివల్ల ప్రశ్నల సరళి, ప్రశ్నలు ఏ చాప్టర్‌ల నుంచి ఎక్కువగా వస్తున్నాయనే అంశాలపై అవగాహన ఏర్పడుతుంది.
- ఏ అంశాన్నైనా చదువుతున్నప్పుడే ముఖ్యాంశాలను క్లుప్తంగా నోట్సు రాసుకోవాలి. రోజు దినపత్రికలు చదువుతూ విభాగాలవారీ నోట్సు రాసుకోవాలి.
- నెగిటివ్ మార్కులను దృష్టిలో ఉంచుకొని పట్టు ఉన్న అంశాల్లోని ప్రశ్నలకు వేగంగా సమాధానాలు గుర్తించడం సాధన చేయాలి.
- వీలైనన్ని ఎక్కువ మోడల్ పేపర్లు సాధన చేస్తే వేగం, కచ్చితత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి.
- ఏపీ జాగ్రఫీ, ఏపీ హిస్టరీ, ఇండియన్ జాగ్రఫీ, ఇండియన్ హిస్టరీ అధ్యాయాలు రోజూ చదువుతూ ముఖ్యాంశాలు గుర్తుంచుకోవాలి.

జంగా వంశీ కృష్ణ
సబ్జెక్టు నిపుణులు

విబర్స్

మంచి మాట

మనిషి వ్యక్తిత్వాన్ని వృత్తితో కాకుండా, అతని ప్రవృత్తిని బట్టి అంచనా వేయాలి.

ప్రతిభ

పదేళ్లకే వ్యాపారవేత్తగా రాణిస్తోంది..!

చిన్న వయసులోనే వ్యాపారవేత్తగా రాణిస్తూ అందరి మన్ననలు అందుకుంటోంది చెన్నైకు చెందిన వినూష. 'ఫోర్ సీజన్ పాస్ట్రీ' పేరుతో సొంతంగా బ్రాండ్‌ని క్రియేట్ చేసుకుని రాణిస్తోంది.

- వినూష గత ఏడాది తన పుట్టిన రోజు వేడుకల సమయంలో యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ కేక్ తయారుచేసి వాళ్ల అమ్మను సర్‌ప్రైజ్ చేసింది. తరువాత కప్‌కేక్‌లు తయారుచేయడం ప్రారంభించింది.
- వినూష ఆసక్తిని గమనించిన ఆమె తల్లిదండ్రులు ప్రోత్సహించారు. వారి ప్రోత్సాహంతోనే 'ఫోర్ సీజన్స్ పాస్ట్రీ'ని ప్రారంభించింది. కప్‌కేక్‌లు తయారుచేయడం, అమ్మడం మొదలుపెట్టింది.
- "నేను తయారుచేసి అమ్మే కప్‌కేక్‌లు నాలుగు సీజన్లకు ప్రతీకలుగా ఉంటాయి. నేను కేక్‌ల తయారీలో ఉపయోగించే క్రీమ్ ప్రత్యేకమైనది" అని అంటుంది వినూష.
- వినూష ఇప్పటి వరకు 600 కప్‌కేక్‌లు అమ్మింది. ఫైవ్‌స్టార్ హోటల్‌లో ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేసింది. అంతేకాకుండా బేకింగ్ కిట్‌ను తయారుచేసి ముంబైలో జరిగిన యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఎగ్జిబిషన్‌లో విడుదల చేసింది. 'నా బ్రాండ్‌ను నంబర్ వన్‌గా నిలపాలన్నదే నా లక్ష్యం' అంటున్న వినూషకు ఆల్ ద బెస్ట్ చెబుదాం.

జూలు పట్టుకోవడానికి సహాయపడండి!

సరైన నీడ ఏది?

దారి కనుక్కోండి!

జత ఉన్న బొమ్మను గుర్తించండి

తరువాత వచ్చే బొమ్మ ఏంటి?

డైలీ సుడోకు - 483

5			7		3			1
				9	5	6		
				2	8			3
	5	1					8	
	9					7	2	
6			5	1				
		7	4	8				
4			3		7			8

సుడోకు - 482 సమాధానం

1	9	8	2	7	6	5	4	3
7	2	5	4	8	3	1	6	9
3	4	6	5	1	9	2	7	8
2	6	1	3	5	8	4	9	7
5	3	4	7	9	2	8	1	6
8	7	9	1	6	4	3	5	2
4	8	7	6	2	5	9	3	1
6	5	2	9	3	1	7	8	4
9	1	3	8	4	7	6	2	5

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

జాయింట్ సీట్ అలొకేషన్ అథారిటీ ప్రక్రియ విడుదల

జేఈఈ ఫలితాలు విడుదల చేయడంతో పాటు జాయింట్ సీట్ అలొకేషన్ అథారిటీ (జేఓఎస్ఏ-2020, ఆన్‌లైన్ రిపోర్టింగ్) షెడ్యూల్‌ను ప్రకటించారు. షెడ్యూలు వివరాలు ఇలా ఉన్నాయి.

తేదీ	సమయం	ఈవెంట్
11-09-2020	-	జేఈఈ (మెయిన్స్) 2020 ర్యాంకులు విడుదల చేసిన జాయింట్ ఏపెక్స్ బోర్డు
05-10-2020	-	జేఈఈ (అడ్వాన్స్‌డ్) 2020 ఫలితాలు
06-10-2020	10.00	జేఏఎస్ఏఏలో అకాడెమిక్ ప్రోగ్రామ్ కోసం అభ్యర్థుల రిజిస్ట్రేషన్ / చాయిస్ ప్రారంభం ఏఏటీలో క్వాలిఫై అయిన అభ్యర్థులు ఫలితాలు వచ్చిన తర్వాత (అక్టోబర్ 11) ఫిల్ చేయవచ్చు.
12-10-2020	10.00	అభ్యర్థులు ఇచ్చిన చాయిస్ ఆధారంగా కేటాయించిన మాక్ సీట్ అలోకేషన్-1 (అక్టోబర్ - 11 వరకు) ప్రదర్శన.
14-10-2020	10.00	అభ్యర్థులు ఇచ్చిన చాయిస్ ఆధారంగా కేటాయించిన మాక్ సీట్ అలోకేషన్-2 (అక్టోబర్ - 13 వరకు) ప్రదర్శన.
15-10-2020	17.00	జేఏఎస్ఏఏలో అకాడెమిక్ ప్రోగామ్స్‌లో చాయిస్ ఫిల్లింగ్, రిజిస్ట్రేషన్ సమాప్తం
16-10-2020	-	సీట్లు కేటాయించిన వాటికి సంబంధించిన డేటా పరిశీలన
17-10-2020	10.00	సీట్ల కేటాయింపు (రౌండ్-1)
అక్టోబర్ 17 - 19	17.00	ఆన్‌లైన్ రిపోర్టింగ్, ఫీజుల చెల్లింపు / డాక్యుమెంట్ అప్‌లోడ్ / అభ్యర్థి అభ్యంతరాలు ఏమైనా ఉంటే (రౌండ్-1)
20-10-2020	17.00	అభ్యంతరాలు ఏమైనా ఉంటే చివరి తేది (రౌండ్-1)
21-10-2020	10.00	సీట్ల భర్తీ సమాచారం డిస్‌ప్లే / సీట్ల ఖాళీ పరిస్థితి
21-10-2020	17.00	సీట్ల కేటాయింపు (రౌండ్-2)
అక్టోబర్ 22 - 23	17.00	ఆన్‌లైన్ రిపోర్టింగ్, ఫీజుల చెల్లింపు / డాక్యుమెంట్ అప్‌లోడ్ / అభ్యర్థి అభ్యంతరాలు ఏమైనా ఉంటే (రౌండ్-2)
24-10-2020	17.00	అభ్యంతరాలు ఏమైనా ఉంటే చివరి తేది (రౌండ్-2)
అక్టోబర్ 22 - 24	17.00	సీట్ల విత్‌డ్రాయల్ / సీట్ల కేటాయింపు ప్రక్రియ నుంచి తొలిగిపోవడం (రౌండ్-2)
26-10-2020	10.00	సీట్ల భర్తీ సమాచారం డిస్‌ప్లే / సీట్ల ఖాళీ పరిస్థితి
26-20-2020	17.00	సీట్ల కేటాయింపు (రౌండ్-3)
అక్టోబర్ 27 - 28	17.00	ఆన్‌లైన్ రిపోర్టింగ్, ఫీజుల చెల్లింపు / డాక్యుమెంట్ అప్‌లోడ్ / అభ్యర్థి అభ్యంతరాలు ఏమైనా ఉంటే (రౌండ్-3)
అక్టోబర్ 27 - 29	17.00	సీట్ల విత్‌డ్రాయల్ / సీట్ల కేటాయింపు ప్రక్రియ నుంచి తొలిగిపోవడం (రౌండ్-3)
29-10-2020	17.00	అభ్యంతరాలు ఏమైనా ఉంటే చివరి తేది (రౌండ్-3)
30-10-2020	10.00	సీట్ల భర్తీ సమాచారం డిస్‌ప్లే/ సీట్ల ఖాళీ పరిస్థితి
30-10-2020	17.00	సీట్ల కేటాయింపు (రౌండ్-4)
అక్టోబర్ 31 - నవంబర్ 1	17.00	ఆన్‌లైన్ రిపోర్టింగ్, ఫీజుల చెల్లింపు / డాక్యుమెంట్ అప్‌లోడ్ / అభ్యర్థి అభ్యంతరాలు ఏమైనా ఉంటే (రౌండ్-4)
నవంబర్ 2	17.00	అభ్యంతరాలు ఏమైనా ఉంటే చివరి తేది (రౌండ్-4)
అక్టోబర్ 31 - నవంబర్ 2	17.00	సీట్ల విత్‌డ్రాయల్ / సీట్ల కేటాయింపు ప్రక్రియ నుంచి తొలిగిపోవడం (రౌండ్-4)
నవంబర్ 3	10.00	సీట్ల భర్తీ సమాచారం డిస్‌ప్లే / సీట్ల ఖాళీ పరిస్థితి
నవంబర్ 3	17.00	సీట్ల కేటాయింపు (రౌండ్-5)
నవంబర్ 4 - 5	17.00	ఆన్‌లైన్ రిపోర్టింగ్, ఫీజుల చెల్లింపు / డాక్యుమెంట్ అప్‌లోడ్ / అభ్యర్థి అభ్యంతరాలు ఏమైనా ఉంటే (రౌండ్-5)
నవంబర్ - 6	17.00	అభ్యంతరాలు ఏమైనా ఉంటే చివరి తేది (రౌండ్-5)
నవంబర్ - 6	20.00	రౌండ్-5కు సంబంధించి సీట్ కన్ఫర్మేషన్ నిర్ణయంపై నోటిఫికేషన్
నవంబర్ 4 - 6	24.00	సీట్ల విత్‌డ్రాయల్ / సీట్ల కేటాయింపు ప్రక్రియ నుంచి తొలిగిపోవడం - సీట్ విత్‌డ్రాయల్‌కు చివరి రౌండ్ / తొలగిపోయే ప్రక్రియ (రౌండ్-5)
నవంబర్ - 7	10.00	సీట్ల భర్తీ సమాచారం డిస్‌ప్లే / సీట్ల ఖాళీ పరిస్థితి
నవంబర్ - 7	17.00	సీట్ల కేటాయింపు (రౌండ్-6- ఐఐటీలకు ఫైనల్ రౌండ్)
నవంబర్ - 8	17.00	ఆన్‌లైన్ రిపోర్టింగ్, ఫీజుల చెల్లింపు / డాక్యుమెంట్ అప్‌లోడ్ / అభ్యర్థి అభ్యంతరాలు ఏమైనా ఉంటే (రౌండ్- 6 - ఐఐటీలకు మాత్రమే)
నవంబర్ - 9	17.00	అభ్యంతరాలు ఏమైనా ఉంటే చివరి తేది (రౌండ్ - 6 - ఐఐటీలకు ఫైనల్ రౌండ్)
నవంబర్ 9 - 13	17.00	అడ్మిషన్ ప్రక్రియ, సీటు కేటాయింపు, లేక తొలగింపు సంబంధించిన డాక్యుమెంట్ వెరిఫికేషన్. (ఎన్ఐటీ ప్లస్ సిస్టమ్) అభ్యర్థుల సమక్షంలో ఇనిస్టిట్యూట్‌లలో అడ్మిషన్ / అలాట్‌మెంట్ (రౌండ్ - 6).

★ ఒకవేళ అభ్యర్థులు హాజరయ్యే పరిస్థితి లేకుంటే ప్రక్రియ ఆన్‌లైన్‌లో సాగుతుంది.

నోట్: డాక్యుమెంట్ వెరిఫికేషన్, రిసొల్యూషన్‌ల ప్రక్రియ ప్రతిరౌండ్‌లో ఐఐటీ / ఎన్ఐటీ ప్లస్ ఇనిస్టిట్యూట్‌ల సమక్షంలో జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి

దిక్సూచి

విజయవాడ ● ఆదివారం 13 సెప్టెంబరు 2020

8

diksuchi@andhrajyothy.com

జేఈఈ మెయిన్

100 పర్సంటైల్ ర్యాంకర్స్ వాయిస్

మిస్టేక్స్ రిపీట్ కానివ్వను

తడవర్తి విష్ణు శ్రీసాయి శంకర్

మా ఇన్‌స్టిట్యూట్ ఇచ్చిన టైమ్ టేబుల్ ప్రకారం చదువుకుంటాను. ఉదయం ఆరున్నర నుంచి రాత్రి పదిన్నర వరకు మధ్యలో గంటన్నర బ్రేక్‌తో స్టడీ షెడ్యూల్ ఉంటుంది. సబ్జెక్టులకు అనుగుణంగానే అది పెట్టుకున్నాను. కాన్సెప్ట్‌లపై ఎక్కువగా దృష్టిసారించాను. అలాగే థియరీ కూడా చదివి, తదుపరి ప్రాబ్లెమ్స్ చేస్తాను. నా వరకు మూడు సబ్జెక్టుల్లో రెలిటివ్‌గా మేథ్స్ కొద్దిగా సులువు అనిపిస్తుంది. వాస్తవానికి మూడింటిపై పట్టు ఉంటేనే మంచి ర్యాంకు వస్తుంది. అందుకు తగ్గట్టే నా ప్రిపరేషన్ కూడా ఉంది. మాక్ టెస్టులు రాసిన తరవాత అనాల్సిస్ ఉంటుంది. అలాగే సొంతంగా అనలైజ్ చేసుకోవడం నాకు అలవాటు. చేసిన తప్పులు మళ్ళీ జరగకుండా చూసుకుంటాను. ప్రాబ్లెమ్స్‌కు కాలిక్యులేషన్స్‌లో ఏదైనా తప్పు జరిగిందా అన్నది చూస్తాను. అదే కాన్సెప్ట్‌పరంగా జరిగితే మొదటి నుంచి చివర వరకు మళ్ళీ నేర్చుకుంటాను. కాన్సెప్ట్‌ను క్రిస్టల్ క్లియర్‌గా నేర్చుకుంటాను. ఏది ఏమైనప్పటికీ కాన్సెప్ట్ బేస్డ్‌గానే నా ప్రిపరేషన్ అంతా ఉంటుంది. సందేహాలను ఎప్పటికప్పుడు తీర్చేసుకుంటాను. ముందు మాత్రం నేను ప్రయత్నిస్తాను అనుకోండి. ఏదీ పెండింగ్‌లో ఉంచుకోను. ఎప్పుడైనా ఒత్తిడి అనిపిస్తే మా ఇంట్లో వాళ్ళందరితో మాట్లాడతాను. హాస్టల్‌లో ఉన్న ఫ్రెండ్స్‌తో కూడా కొద్ది సేపు మాట్లాడితే ఒత్తిడి పోతుంది. మళ్ళీ మామూలు అవుతాను.

బేసిక్స్‌ను పట్టు పట్టాలి

చాగరి కౌశల్ కుమార్ రెడ్డి

నేను హైదరాబాద్‌లో ఇంటిదగ్గర ఉండే చదువుకుంటున్నా. ఆదివారం ఖాళీ దొరికితే బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్ ఆడతాను. రిలాక్స్‌డ్‌గానే ఉంటాను. ఏ విషయంలో ఒత్తిడి ఎదురైతే అదే పూర్తిగా మర్చిపోతాను. నా వరకు కెమిస్ట్రీ, మేథ్స్, ఫిజిక్స్ వరుసగా సులువుగా అనిపిస్తాయి. పరీక్ష కూడా ఇదే వరుసలో అటెంప్ట్ చేశాను. రాసిన మాక్ టెస్టుల్లో ఎక్కడ తప్పు జరిగిందో చూసుకుని అది రెక్టిఫై చేసుకుంటాను. మళ్ళీ ఆ తప్పు జరగకుండా జాగ్రత్త పడతాను. నేను తొమ్మిదో తరగతి నుంచి జెఇఇ మెయిన్‌పై దృష్టి పెట్టాను. ఇందుకోసం ట్యుటోరియల్స్ కూడా తీసుకున్నాను. రోజూ తొమ్మిది గంటలు కష్టపడేవాడిని. ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాలతో ప్రిపేరయ్యాను. మొదట బేసిక్స్‌పై పట్టు సాధించాను. ఫిజిక్స్ - హెచ్‌సివర్మ, మేథ్స్ - కాలేజీ మెటీరియల్, ఎన్‌సిఇఆర్‌టి మెటీరియల్, ఆర్గానిక్ కెమిస్ట్రీ- చిత్తరంజన్ భక్త, ప్రభాత్ కుమార్ ఫాలో అయ్యాను. ఏదో ఒక ఐఐటిలో చేరాలన్నది నా కోరిక. తదుపరి డెవలప్‌మెంట్ టెక్నాలజీలపై పరిశోధన కూడా చేయాలని అనుకుంటున్నాను. జెఇఇ మెయిన్ రాయాలంటే మొదట ఒత్తిడి నుంచి బైట పడాలి. బేసిక్స్‌తో మొదలుపెట్టాలి. ఇప్పుడు రెండు అటెంప్ట్‌లకు అవకాశం ఉన్నందున మొదటి యత్నంలో మంచి స్కోర్ రాకుంటే దిగాలుపడకూడదు. మళ్ళీ మొదటి నుంచి ప్రయత్నించి రెండో యత్నంలో మంచి స్కోర్ సాధించాలి. ఆ రకంగా మన మైండ్ సెట్ చేసుకుంటే లక్ష్యం చేరుకోవచ్చన్నది నా భావన

ఆన్‌లైన్‌లో ఆటోక్యాడ్

నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డేటా సైన్స్, మార్కెటింగ్ కోర్సులు

గ్రామీణ యువతలో నైపుణ్యాలను పెంపొందించే దిశగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉచితంగా పలు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆన్‌లైన్ విధానంలో అందించే ఈ స్వల్పకాలిక కోర్సులు నిరుద్యోగులకు, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటున్నాయి. తాజాగా ఫైనాన్షియల్ మార్కెటింగ్, డేటా సైన్స్, ఆటో క్యాడ్ కోర్సులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించింది. ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: apssdc.in

ఆటోక్యాడ్

- ఆటోక్యాడ్ అనేది డిజైనింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్. దీన్ని ప్రాజెక్టు మేనేజర్లు, ఆర్కిటెక్టులు, ఇంజనీర్లు, గ్రాఫిక్ డిజైనర్లు, సిటీ ప్లానర్లు వినియోగిస్తారు.
- కోర్సు వ్యవధి నెల రోజులు. శిక్షణలో భాగంగా మెనూ ఆప్షన్స్, టూల్‌బార్స్, ఆపరేషనల్ కమాండ్స్, డ్రాఫ్టింగ్, 2డీ డిజైన్స్, 3డీ డిజైన్స్, ఇతర డ్రాయింగ్ స్కిల్స్, గ్రాఫిక్స్ నేర్పిస్తారు.
- సెప్టెంబరు 15 నుంచి కోర్సు ప్రారంభమవుతుంది. ప్రతి రోజు మధ్యాహ్నం 11 నుంచి 12 గంటల వరకు తరగతులు ఉంటాయి. కోర్సు పూర్తిచేసినవారికి ఏపీఎన్ఆర్‌టీతో కలసి సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
- అర్హత: ఐటీఐ, ఇంజనీరింగ్ డిప్లొమా, బీటెక్ పూర్తిచేసినవారు రిజిస్టరు చేసుకోవచ్చు.
- రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15

డేటా సైన్స్

- ఈ ఆన్‌లైన్ ట్రైనింగ్‌కి జీఎన్‌వీ ఐటీ సొల్యూషన్స్ సహకారం అందిస్తోంది. ఇందులో పైథాన్, ఆర్ ప్రోగ్రామింగ్, మెథడాలజీ, స్టాటిస్టికల్ అనాలిసిస్, ఫ్యూచర్ ఇంజనీరింగ్, హైపోథీసిస్ టెస్టింగ్, లీనియర్ రిగ్రెషన్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, మెషీన్ లెర్నింగ్ క్లాసిఫయర్స్, బ్లాక్‌బాక్స్ టెక్నిక్స్, డేటా మైనింగ్, ఫోర్‌క్యాస్టింగ్ అంశాలు బోధిస్తారు. కోర్సు వ్యవధి 80 గంటలు. సెప్టెంబరు 14 నుంచి నవంబరు 5 వరకు నిర్వహిస్తారు. ప్రతి రోజు సాయంత్రం గం. 6 నుంచి గం. 8 వరకు తరగతులు ఉంటాయి.
- అర్హత: పాఠశాలలు, కాలేజీల్లో బోధనా సిబ్బందిగా పనిచేస్తున్నవారు, ఇంజనీరింగ్ సహా ఇతర డిగ్రీ కోర్సుల్లో మూడు, నాలుగు సంవత్సరాలు చదువుతున్నవారు రిజిస్టరు చేసుకోవచ్చు.
- రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 13

ఫైనాన్షియల్ మార్కెటింగ్

- ఈ ఆన్‌లైన్ కోర్సుకు జేఐఎఫ్ స్కిల్స్ సహకారం అందిస్తోంది. కొవిడ్-19 పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ కోర్సును రూపొందించారు.
- ఇందులో మార్కెట్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్ట్రుమెంట్స్, ప్రైమరీ మార్కెట్, సెకండరీ మార్కెట్, డెరివేటివ్స్, ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ అనాలిసిస్ అంశాలు బోధిస్తారు. లైవ్ వీడియో ద్వారా ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తారు. సెల్ఫ్ అనాలిసిస్, పర్సనాలిటీ టెస్ట్ ఉంటాయి.
- కోర్సు పూర్తిచేసిన వారికి హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఏంజెల్ బ్రోకింగ్, మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీస్ వంటి సంస్థలు ఉద్యోగావకాశాలు కల్పిస్తాయి.
- అర్హత: ఏదైనా డిగ్రీ.
- రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15

లండ జితేంద్ర

నాకు పేరెంట్స్ సపోర్ట్ ఎక్కువ

నా పేరెంట్స్ నాకు బాగా సపోర్ట్ ఇచ్చారు. అందువల్లే మొదట్లో నెర్వస్ అనిపించిన, కొద్ది రోజుల్లోనే బాగా ప్రిపేర్ కాగలిగాను. ఈ స్కోర్ సాధించగలిగాను.

అడ్వాన్స్‌డ్ కూడా రాయాల్సి ఉన్నందున రోజూ ఇప్పుడు 14 గంటల సేపు చదువుతున్నాను. బాడీ ఫిట్‌గా ఉండేందుకు మంచి ఆహారానికి తోడు ఎక్కువగా మంచి నీళ్ళు తాగుతాను. తద్వారా నా శరీరం డీహైడ్రేట్ కాకుండా చూసుకుంటున్నాను. జెఇఇ రాయాలనుకున్న నేను హైస్కూలు స్థాయిలోనే చిన్నగా ప్రిపరేషన్ మొదలుపెట్టాను. మొదట స్కూల్ సిలబస్ సంపూర్ణంగా కంప్లీట్ చేశాను. తద్వారా బేసిక్స్‌పై పట్టు సాధించాను. జెఇఇ మెయిన్‌తో పోల్చుకుంటే అడ్వాన్స్‌డ్‌లో అడిగే ప్రాబ్లమ్స్ డిఫికల్టీ స్థాయి ఎక్కువగా ఉంటుంది. అదే రెంటికి తేడా. మంచి ర్యాంక్ సాధించి బాంబే ఐఐటిలో సిఎస్ఇలో చేరాలన్నది నా ఆకాంక్ష.

ఈ జర్నీ నాకో మారథాన్

పార్థ్ ద్వివేది

రాత్రి పదిన్నరకు నాకు తెలిసింది. ఒక్కసారి షాక్ అయ్యాను. మంచి స్కోర్ సాధిస్తానని తెలుసు. అయితే హండ్రడ్ పర్సంటైల్ రావడంతో షాక్ అయ్యాను. మా నాన్నగారు ఐఐటియన్. ఆయనే నాకు ఇన్స్పిరేషన్. పదకొండో తరగతి నుంచే ప్రిపరేషన్ మొదలుపెట్టాను. ఫిజిక్స్‌కు హెచ్‌సి వర్మ, కెమిస్ట్రీకి ఎన్‌సిఇఆర్‌టి, మేథ్స్‌కు ఐ.ఇ.ఇరోడొవ్ పుస్తకాలు ఫాలో అయ్యాను. ఈ జర్నీ నాకు ఒక మారథాన్‌ను తలపించింది. ఏదైనా ఒక సబ్జెక్టు విషయంలో నిర్లక్ష్యం వహిస్తేనే మనం ఆత్మవిశ్వాసం కోల్పోతామని గ్రహించాను. అందుకే అన్ని సబ్జెక్టుల్లో పర్‌ఫెక్ట్ అయ్యేందుకు కృషి చేశాను. ఒత్తిడిని అధిగమించేందుకు మధ్యలో బ్రేక్ తీసుకునేవాడిని. అలాగే నాకు ఇష్టమైన టెన్నిస్ ఆడుకునేవాడిని. లక్ష్యం పెట్టుకుని ముందుకు వెళితే విజయం సాధించవచ్చని నాకు అర్థమైంది.

విబర్స్

మంచి మాట

జీవితంలో ఏదీ సులభంగా దొరకదు. కానీ ప్రయత్నిస్తే ఏదీ కష్టం కాదు.

యోగాటైమ్

పొట్ట కండరాల బలోపేతానికి...

చూడటానికి సులభంగా అనిపించే ఈ యోగాసనంతో కలిగే ప్రయోజనాలు ఎక్కువే. నావ ఆకారంలో శరీరాన్ని ఉంచడం వల్ల ఈ ఆసనానికి నౌకాసనం (బోట్ పోజ్) అని పిలుస్తారు.

ఎలా వేయాలంటే...

- కాళ్లు నిటారుగా చాచి నేలపై కూర్చోవాలి. తరువాత కాళ్లు మడిచి పాదాలు పూర్తిగా నేలపై ఆనించాలి.
- ఇప్పుడు కొద్దిగా వెనక్కి వంగాలి. మీకు ఎంత వీలైతే అంత వరకు వంగాలి.
- తరువాత కాళ్లు మెల్లగా పైకి ఎత్తాలి. మోకాళ్లను తాకుతున్నట్టుగా చేతులు పెట్టాలి.
- ఈ భంగిమలో ఎంత సేపు వీలైతే అంతసేపు ఉండాలి.
- ఈ ఆసనాన్ని నేలపై పడుకుని కాళ్లు, అదే సమయంలో తల, వీపు భాగం ఒకేసారి నెమ్మదిగా పైకి ఎత్తడం ద్వారా కూడా వేయవచ్చు.
- ఈ ఆసనం వేయడం వల్ల పొట్ట కండరాలు బలోపేతం అవుతాయి. జీర్ణసమస్యలు తగ్గిపోతాయి.



డైలీ సుడోకు - 484

1	4				7	6		2
		2			6			1
						9	8	
	7	3		1	9			
				3				
			6	5		7	4	
	9	5						
6			9			1		
3		4	8				9	7

సుడోకు - 483 సమాధానం

5	6	2	7	4	3	8	9	1
8	7	3	1	9	5	6	4	2
9	1	4	6	2	8	5	7	3
2	5	1	9	7	4	3	8	6
7	4	8	2	3	6	1	5	9
3	9	6	8	5	1	7	2	4
6	8	9	5	1	2	4	3	7
1	3	7	4	8	9	2	6	5
4	2	5	3	6	7	9	1	8

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్ఫూర్తియా వర్ధతే విద్య
సోమవారం
14-9-2020

ఇంటర్.. గ్రూప్ ఎంపిక ఎలా?!

ఇంటర్మీడియెట్.. విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశ! ఇంటర్‌లో చేరిన గ్రూప్.. ఉన్నత విద్యతోపాటు భవిష్యత్తు కెరీర్ అవకాశాలను నిర్దేశిస్తుంది. పదో తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులకు.. ఇంటర్మీడియెట్‌లో ఏ గ్రూప్ తీసుకుంటే మంచిది?! ఆయా గ్రూప్‌లో చేరితే భవిష్యత్తు ఎలా ఉంటుంది? అనే సందేహాలు సహజం!! ట్రెండ్‌కు అనుగుణంగా గ్రూప్‌ను ఎంపిక చేసుకోవడం కాకుండా.. ఆసక్తికి, అవకాశాలకు పెద్దపీట వేయాలన్నది నిపుణుల సలహా!! మరికొద్ది రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ 2020-21 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియెట్ ప్రవేశాలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో.. పదోతరగతి పూర్తి చేసుకొని ఇంటర్‌వైపు అడుగులు వేస్తున్న విద్యార్థులు.. గ్రూప్, కాలేజ్ ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం...



- 'మా అబ్బాయిని ఇంజనీరింగ్ చదివించాలని ఉంది. అందుకోసం ఎంపీసీ గ్రూప్ తీసుకోమంటున్నాం. జేఈఈలో టాప్ ర్యాంక్ సాధించేలా చూడాలి. అందుకే మంచి కాలేజ్ కోసం అన్వేషిస్తున్నాం' - తల్లిదండ్రుల ఆశలు.
- 'నాకు కామర్స్ అంటే ఆసక్తి. ఇంట్లో వాళ్లు ఎంపీసీలో చేరమంటున్నారు. ఎంపీసీలో చేరితే ఇంజనీరింగ్ చదివేందుకు వీలుంటుందని చెబుతున్నారు. కానీ నాకు మ్యాథ్స్ అంటే భయం' - విద్యార్థి మనోగతం.

మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్న ఇంటర్మీడియెట్ ప్రవేశాలు

గ్రూప్ ఎంపికలో ఆసక్తి, అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వాలంటున్న నిపుణులు

గ్రూప్ ఎంపిక విషయంలో.. తల్లిదండ్రులు, పిల్లల మధ్య ఇలాంటివెన్నో చూస్తుంటాం! ఇంటర్మీడియెట్‌లో ప్రధానంగా ఎంపీసీ, బైపీసీ, సీఈసీ/ఎంఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులు ఉంటాయి. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఎంపీసీలో చేరుతుంటారు. ఆ తర్వాత బైపీసీ, సీఈసీ ఉంటాయి. పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పరిణితితో ఆలోచించలేరనే ఉద్దేశంతో తల్లిదండ్రులే నిర్ణయాలు తీసుకుంటుంటారు. కొంతమంది తల్లిదండ్రులు తమ కలల్ని పిల్లల మీద రుద్దుతూ.. వారికి ఇష్టంలేని గ్రూప్‌లో చేర్పిస్తారు. తమకు ఆసక్తి ఉన్న సబ్జెక్టుల గురించి తల్లిదండ్రులకు చెప్పలేక.. ఇష్టం లేకపోయినా ఏదో ఒక గ్రూప్‌లో చేరిపోయి.. ఆ తర్వాత అందులో రాణించలేక ఇబ్బంది పడుతుంటారు. ఇంటర్మీడియెట్ గ్రూప్ ఎంపిక విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటే.. ఏ గ్రూప్‌లో చేరినా.. ఉజ్వల భవిష్యత్తు సొంతం చేసుకునేందుకు అవకాశాలు అనేకం అంటున్నారు నిపుణులు.

ఆసక్తి ముఖ్యం

ఏ రంగంలోనైనా రాణించేందుకు ప్రధాన సాధనం ఇష్టం. ఇంటర్మీడియెట్‌లో గ్రూప్‌ను ఎంపిక చేసుకునే విషయంలో విద్యార్థి ఆసక్తికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఇష్టం లేకుండా ఎంపీసీలో అడుగుపెట్టిన విద్యార్థి.. అందులో రాణించడం కష్టమే. తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా చదవలేకపోవచ్చు. ఎంట్రన్స్ పరీక్షల్లో నిరాశాజనక ఫలితాలతో భవిష్యత్తు గురించి ఒత్తిడికి గురయ్యే పరిస్థితి ఉంటుంది. కాబట్టి గ్రూప్ ఎంపిక విషయంలో ఆసక్తికి ప్రాధాన్యం ఇవ్వడం ముఖ్యం. ప్రస్తుతం ఆర్ట్స్ నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకూ.. ఏ రంగం చూసినా.. నైపుణ్యాలుంటే అవకాశాలకు కొదవేలేదు. కాబట్టి విద్యార్థులు తమ ఆసక్తి మేరకు గ్రూప్‌ను ఎంచుకోవచ్చు. ఇష్టంగా కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించొచ్చు. ఉదాహరణకు సంగీతం అంటే ఆసక్తి ఉన్న విద్యార్థులకు ప్రస్తుత టెక్నాలజీ యుగంలో మ్యూజిక్ కాగ్నిషన్, ఆడియో ఇంజనీరింగ్ వంటి కొత్త కోర్సులు అందుబాటులోకి వస్తున్నాయి.

అప్టిట్యూడ్

ఇంటర్‌లో గ్రూప్ ఎంపిక పరంగా విద్యార్థులు అప్టిట్యూడ్‌ను పరిగణనలోకి తీసుకోవాలి. కొందరు విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే వారి దృక్పథం వారి చర్యల ద్వారా తెలుస్తుంది. కొంతమంది విద్యార్థులకు చిన్నప్పటి నుంచే కొన్ని విషయాలపై బాగా ఆసక్తి ఉంటుంది. ఉదాహరణకు సదరు విద్యార్థి ఇంట్లోని పరికరాలు రిపేర్ చేయడం, వాహనాలు, మెషిన్‌లు, కంప్యూటర్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరిశీలిస్తుండటం వంటివి చేస్తుంటే.. అతన్ని ఇంజనీరింగ్ వైపు ప్రోత్సహించొచ్చు. అంతేకాకుండా కొంతమంది విద్యార్థుల్లో పదోతరగతి స్థాయికి వచ్చేసరికి ఇంజనీరింగ్ చదవాలి లేదా డాక్టర్ కావాలి అనే స్పష్టమైన దృక్పథం ఉంటుంది. అలాంటి వారి విషయంలో ఆందోళన చెందక్కర్లేదు. కానీ దృక్పథం బహిర్గతం చేయలేని విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి. ఇప్పుడు సైకోమెట్రిక్ టెస్ట్‌లు, కెరీర్ కౌన్సెలింగ్ వంటి ఎన్నో మార్గాలు అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా విద్యార్థుల అప్టిట్యూడ్‌ను తెలుసుకోవచ్చు.

అభ్యసన సామర్థ్యం

అభ్యసన సామర్థ్యం.. ఇది గ్రూప్ ఎంపికలో పరిగణనలోకి తీసుకోవాల్సిన మరో కీలకాంశం! ఇందుకోసం విద్యార్థుల్లోని థియరీ ఓరియెంటేషన్, ప్రాక్టికల్ అప్రోచ్ అనే రెండు కోణాలను గమనించాలి. మ్యాథమెటిక్స్, సైన్స్ వంటి కోర్సుల్లో ప్రాక్టికల్ అప్రోచ్‌దే ప్రాధాన్యం. హిస్టరీ, ఎకనామిక్స్, ఇతర సోషల్ సైన్సెస్ విషయంలో థియరీ నైపుణ్యాలు లభిస్తాయి. విద్యార్థులు తమకు ఈ రెండింటిలో దేనిలో ఎక్కువ నైపుణ్యం ఉందో గుర్తించి.. ఆ మేరకు ఇంటర్మీడియెట్‌లో గ్రూప్‌ను ఎంచుకోవడం మేలు చేస్తుంది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుసుకునేందుకు హైస్కూల్ స్థాయిలో ఆయా సబ్జెక్ట్‌ల్లో చూపిన ప్రతిభను ప్రామాణికంగా తీసుకోవచ్చు. ఉపాధ్యాయులతో మాట్లాడి తమ పిల్లల అభ్యసన నైపుణ్యం తెలుసుకోవడం ఉపకరిస్తుంది. పాఠశాల స్థాయిలో నిర్వహించే ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌లో వేటిలో ముందంజలో ఉంటున్నారు.. వేటిపై ఆసక్తి చూపారు.. ఒలింపియాడ్స్, సైన్స్ ఎగ్జిబిషన్స్ వంటి విషయాల్లో చూపిన ప్రతిభ?! వంటి వాటిని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా కూడా గ్రూప్ ఎంపికలో ఒక నిర్ణయానికి రావొచ్చు.

ఉన్నత విద్య

గ్రూప్ ఎంపికలో పరిగణనలోకి తీసుకోవాల్సిన మరో ప్రధానమైన అంశం.. ఉన్నత విద్య అవకాశాలు!! వాస్తవానికి ప్రస్తుతం అన్ని గ్రూప్‌లకు ఉన్నత విద్య అవకాశాలు మెరుగ్గానే ఉన్నాయి. కానీ వాటిని అందించే ఇన్‌స్టిట్యూట్‌లు, సీట్ల సంఖ్య ప్రధానంగా మారింది. ఇటీవల కాలంలో ఎన్నో కొత్త కోర్సులు అందుబాటులోకి వస్తున్నాయి. ఉదాహరణకు బీకాం, బీఎస్సీలో డేటాఅనలిటిక్స్, డేటాసైన్స్ వంటి కోర్సులు. అలాగే హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్‌లోనూ ఎన్నో జాబ్ మార్కెట్ కోర్సులు ప్రవేశ పెడుతున్నారు. వీటి గురించి ముందుగానే తెలుసుకోవాలి.

హాబీలు కూడా!

హాబీలు.. ఇష్టంగా, వ్యాపకంగా నేర్చుకునే, చేసే పనులు! ఈ హాబీలు కూడా కెరీర్ పరంగా ఇప్పుడు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నాయి. ఉదాహరణకు క్రీడలంటే ఆసక్తి చూపే విద్యార్థులకు కూడా ప్రస్తుతం అనేక అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. దీనికి అనుగుణంగా ఇంటర్మీడియెట్‌లో గ్రూప్‌ను ఎంచుకోవచ్చు. ఇదే కోవలో గ్రాఫిక్ డిజైనింగ్, పెయింటింగ్, ఫొటోగ్రఫీ, ఫైన్ ఆర్ట్స్ కోర్సులు కూడా వస్తాయి. వీటిల్లోకి ఏ గ్రూప్ విద్యార్థులైనా అడుగుపెట్టే అవకాశముంది. ఆర్ట్స్, హ్యూమానిటీస్ సబ్జెక్ట్‌లు ఉండే హెచ్‌ఈసీని ఎంపిక చేసుకున్నా.. వీటిలో రాణించొచ్చు.

దీర్ఘకాలిక లక్ష్యాలు

గ్రూప్ ఎంపికలో విద్యార్థులు దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో పెట్టుకోవాలి. ఒక విద్యార్థి నిర్దిష్టంగా ఒక రంగంలో స్థిరపడాలనుకుంటే.. దానికి ఫునాదిగా నిలిచే గ్రూప్‌ను గుర్తించి దాన్ని ఎంచుకోవాలి. ఉన్నత విద్య పరంగా అందుబాటులో ఉన్న అవకాశాలు; కెరీర్ పరంగా దీర్ఘకాలిక లక్ష్యాలు.. అందుకోసం అభ్యసించాల్సిన ఉన్నత చదువులు; తమ సామర్థ్య స్థాయిలను తెలుసుకోవాలి. ఉదాహరణకు సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నత శిఖరాలు లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులు.. ఆ మేరకు డిగ్రీ, పీజీ స్థాయిలో అందుబాటులో ఉన్న కోర్సుల గురించి సమగ్రంగా తెలుసుకోవాలి. లక్ష్యానికి అనుగుణంగా మెరుగుపరచుకోవాల్సిన నైపుణ్యాల గురించి అవగాహన పెంచుకోవాలి. అలా చేస్తే.. లక్ష్యాన్ని త్వరగా చేరుకునే అవకాశం ఉంటుంది.

ప్రత్యామ్నాయ మార్గాలు

నిర్దిష్ట లక్ష్యంతో గ్రూప్‌ను ఎంచుకునే విద్యార్థులు.. ఒకవేళ తమ లక్ష్యం నెరవేరకుంటే.. అందుబాటులో ఉండే ప్రత్యామ్నాయ కోర్సుల గురించి ముందుగానే అవగాహన ఏర్పరచుకోవాలి. ఉదాహరణకు ఇంటర్మీడియెట్ బైపీసీ విద్యార్థుల్లో అధిక శాతం మంది ఎంబీబీఎస్‌లో చేరాలని లక్ష్యంగా పెట్టుకుంటారు. కానీ పోటీ కారణంగా విజయం సాధించలేకపోవచ్చు. ఇలాంటి సందర్భంలో ఎంబీబీఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఉన్న ఇతర వైద్య సంబంధ కోర్సులు(వెటర్నరీ సైన్స్, హోమియోపతి, ఆయుర్వేద, ఫిజియో థెరపీ) గురించి తెలుసుకోవాలి. వాటికి కూడా ఇప్పుడు ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఇలా గ్రూప్ ఎంపిక విషయంలో వ్యక్తిగత ఆసక్తి మొదలు ప్రత్యామ్నాయ మార్గాల వరకూ.. నిర్దిష్ట వ్యూహంతో నిర్ణయం తీసుకుంటే.. మెరుగైన భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చు.

కాలేజ్ ఎంపిక ఎంతో కీలకం

- గ్రూప్ ఎంపిక విషయంలో స్పష్టత వచ్చిన విద్యార్థులు.. కాలేజ్ ఎంపిక విషయంలో నూ జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఇంజనీరింగ్, మెడిసిన్ లక్ష్యంగా ఎంపీసీ/బైపీసీలో చేరాలనుకుంటున్న విద్యార్థులు.. కాలేజ్ ఎంపికలో మరింత అప్రమత్తంగా ఉండాలి.
- ఇంజనీరింగ్, ఎంబీబీఎస్ లక్ష్యంగా చాలా మంది తల్లిదండ్రులు తమ విద్యార్థులను కార్పొరేట్ కళాశాలల్లో చేర్చడానికి మొగ్గు చూపుతున్నారు. ఇదే సమయంలో ఇతర విషయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అవి..
- అకడమిక్ బోధనతోపాటు ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌కు సదరు కళాశాల ఇస్తున్న ప్రాధాన్యం.
- విద్యార్థులు మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు అమలు చేస్తున్న చర్యలు.
- హాస్టల్ సదుపాయాలు, అకడమిక్‌గా మూలిక వసతులు.
- ప్రస్తుతం కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో ఆన్‌లైన్ తరగతుల పరంగా ఆయా కళాశాలలు చేపడుతున్న చర్యలు వంటివి.

ఫెలోషిప్స్

ఐఐటీ-రూర్కీ ఫెలోషిప్

రూర్కీ(ఉత్తరఖండ్)లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ..మ్యాథమెటిక్స్ విభాగం.. పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్‌లకు దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 15 వరకు తమ దరఖాస్తులను పంపించాల్సి ఉంటుంది.

అర్హతలు

» ఈ ఫెలోషిప్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు మ్యాథమెటిక్స్‌లో పీహెచ్‌డీ చేసినవారై ఉండాలి. అలాగే ఆడిటివ్ కాంబినేటరిక్స్, కాంబినేటోరియల్ నెంబర్ థియరీపై మంచి అవగాహన కలిగి ఉండాలి.

» నెంబర్ థియరీ కాంబినేటరిక్స్ సంబంధించిన రంగాల్లో 1 లేదా 2 ఏళ్ల పరిశోధన అనుభవం ఉండాలి. అలాగే ఎస్‌సీఎల్ /ఎస్‌ఐఈ బేస్డ్ పత్రికల్లో కనీసం రెండు మంచి పబ్లికేషన్స్ అయినా ఉండాలి.
» ప్రస్తుతం పీహెచ్‌డీ పూర్తిచేసిన అభ్యర్థులు కూడా ఈ ఫెలోషిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్వ్యూ సమయంలో పీహెచ్‌డీ పొందినట్లు తమ అవార్డును చూపించాల్సి ఉంటుంది.
» **ఫెలోషిప్:** ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 55 వేలు ఫెలోషిప్‌గా అందిస్తారు. దీనితో పాటు కాంటిన్‌జెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.50 వేలు ఇస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్, పోస్ట్ ద్వారా అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపించాల్సి ఉంటుంది. పోస్ట్ ద్వారా పంపేవారు కవర్ లెటర్‌తో అప్లై చేయాలి..అభ్యర్థి కరికులమ్ వీటే, పబ్లికేషన్స్ లిస్ట్, ఇంతకు ముందు చేసిన రీసెర్చ్ ప్రోగ్రామ్స్, ఇక ముందు చేయాలనుకుంటున్న రీసెర్చ్ ప్రోగ్రామ్స్ సంబంధించిన క్లుప్తమైన వివరణలను జత చేయాలి.
» **దరఖాస్తు చివరి తేదీ:**సెప్టెంబర్15, 2020
» **వెబ్‌సైట్: https://www.iitr.ac.in**

ఐసీఏఐ డాక్టోరల్ స్కాలర్‌షిప్ స్కీమ్

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) డాక్టోరల్ స్కాలర్‌షిప్స్ స్కీమ్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఐసీఏఐలో సభ్యులుగా ఉన్న అభ్యర్థులు మాత్రమే ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

అర్హతలు

» ఈ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు 10వ తరగతి, 10+2లో 75 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించినవారై ఉండాలి.
» యూజీసీ గుర్తింపు పొందిన యూనివర్సిటీ /డీమ్డ్ యూనివర్సిటీ/కళాశాలలో పీహెచ్‌డీ చేస్తున్న వారికి మాత్రమే ఈ స్కాలర్‌షిప్‌ను అందిస్తారు. ఆడిటింగ్, టాక్సేషన్, కామర్స్, మేనేజ్‌మెంట్, అకౌంటింగ్‌లలో డాక్టోరల్ రీసెర్చ్‌ను కొనసాగించడానికి లేదా పూర్తిచేయడానికి ఈ స్కాలర్‌షిప్ ఇస్తారు.
» **వయసు:** దరఖాస్తు ఆఖరు తేదీ నాటికి 40 ఏళ్లకు మించకుండా ఉండాలి.
» **స్కాలర్‌షిప్:** ఈ డాక్టోరల్ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.50 వేలు ఇస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేదీ:** సెప్టెంబర్ 15, 2020
» **వెబ్‌సైట్: https://www.icai.org**

ఎన్‌సీఈఆర్‌టీ జేఆర్ఎఫ్/జేపీఎఫ్

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ).. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ లాంగ్వేజ్‌లో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్(జేఆర్ఎఫ్) /జూనియర్ ప్రాజెక్ట్ ఫెలోషిప్ (జేపీఎఫ్)ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.

అర్హతలు

» ఈ ప్రోగ్రామ్‌లకు దరఖాస్తు చేయాలనుకునే విద్యార్థులు 55 శాతం (ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ వారు 50శాతం) మార్కులతో హిందీలో మాస్టర్ డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారై ఉండాలి. ప్రస్తుతం అవసరాలకు అనుగుణంగా కంప్యూటర్‌లోని డేటాను అనలైజ్ చేసే విధంగా ఉండాలి.
» **వయసు:** 40 ఏళ్లకు మించకుండా ఉండాలి.
» **ప్రయోజనాలు:** ఎంపికైన జేఆర్ఎఫ్/జేపీఎఫ్ అభ్యర్థులకు నెలకు రూ. 25 వేల వరకు అందిస్తారు.
» **ఎంపిక ప్రక్రియ:** డైరెక్ట్ వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తులకు చివరి తేదీ:** సెప్టెంబర్ 16, 2020
» **వెబ్‌సైట్: https://ncert.nic.in**

అందుకోండి.. ఐఐటీ ఆన్‌లైన్ డిగ్రీ!

ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఐఐటీ మద్రాస్.. ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్‌లో డిగ్రీ కోర్సు పూర్తిచేసే అవకాశం కల్పిస్తోంది. దేశంలోనే తొలిసారిగా ఇంటర్ పాసైన విద్యార్థులకు ఆన్‌లైన్ వేదికగా ప్రోగ్రామింగ్,డేటాసైన్స్‌లో శిక్షణను ఇచ్చి.. డిగ్రీని అందిస్తోంది. ప్రస్తుతం దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. మొదటి 2,50,000 దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో ఐఐటీ మద్రాస్ అందించే ఆన్‌లైన్ డిగ్రీ ప్రోగ్రామ్ ప్రత్యేకత, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియపై సమగ్ర సమాచారం..



ఐఐటీ మద్రాస్‌లో ఆన్‌లైన్ డిగ్రీ ప్రోగ్రామ్ ప్రవేశాలు

మొదటి 2,50,000 దరఖాస్తులు మాత్రమే స్వీకరణ

దరఖాస్తులకు చివరి తేదీ సెప్టెంబర్ 15

ఈ లెర్నింగ్

ఐఐటీ మద్రాస్.. ప్రోగ్రామింగ్ అండ్ డేటాసైన్స్‌లో బీఎస్సీ డిగ్రీ కోర్సుకు రూపకల్పన చేసింది. మొత్తంగా ఆన్‌లైన్ విధానంలో డిప్లొమా ఇన్ ప్రోగ్రామింగ్, డిప్లొమా ఇన్ డేటా సైన్స్, బీఎస్సీ డిగ్రీ ఇన్ ప్రోగ్రామింగ్ అండ్ డేటాసైన్స్‌ను అందిస్తుంది. వయసు, విద్యానేపథ్యంతో సంబంధం లేకుండా.. పూర్తిగా ఆన్‌లైన్ వేదికగా ఎవరైనా ఎక్కడినుంచైనా ఈ కోర్సులను పూర్తిచేసే అవకాశం ఐఐటీ మద్రాస్ కల్పిస్తోంది.

కోర్సు పూర్తి స్వరూపం

విద్యార్థులు ప్రోగ్రామింగ్, డేటా సైన్స్‌లో కోర్సు పూర్తిచేసి బీఎస్సీ డిగ్రీ సర్టిఫికేట్ పొందాలంటే.. ఇందులోని మూడు లెవల్స్ దాటాల్సి ఉంటుంది. అవి ఫొండేషన్, డిప్లొమా, డిగ్రీ. కావాలనుకుంటే ఈ మూడు లెవల్స్‌లో ఏ దశలోనైనా అది పూర్తికాగానే.. ఆ లెవల్ ప్రోగ్రామ్ సర్టిఫికేట్‌తో బయటకు వెళ్లిపోవచ్చు.

- మూడు దశలకు సంబంధించి మొత్తం 31 కోర్సులుంటాయి. ఫొండేషనల్ లెవెల్ 8 కోర్సులు, డిప్లొమా లెవెల్ 12 కోర్సులు (6 ప్రోగ్రామింగ్ కోర్సులు+ 6 డేటా సైన్స్ కోర్సులు), డిగ్రీ లెవెల్ 11 కోర్సులు పూర్తిచేయాల్సి ఉంటుంది. వీటికి 116 క్రెడిట్స్ ఇస్తారు. విద్యార్థులు ఎంపిక, చూపించే ప్రతిభను బట్టి కోర్సు పూర్తిచేయడానికి 3-6 ఏళ్ల సమయం పడుతుంది.
- ఒక లెవల్ నుంచి ఇంకో లెవల్‌కు వెళ్లాలంటే.. ఆ లెవల్‌లో ఉన్న ఆన్ని కోర్సులు పూర్తిచేయాలి. ఫొండేషన్ నుంచి డిప్లొమా, డిప్లొమా నుంచి డిగ్రీ వంటి అన్ని దశల్లో పాసవ్వాలి.
- ఏటా జనవరి, మే, సెప్టెంబర్ అని మూడు టెర్మ్‌లుగా కోర్సుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహిస్తారు. ఒక టర్మ్‌కు సంబంధించి గరిష్టంగా నాలుగు కోర్సులను రిజిస్టర్ చేసేకునే అవకాశం ఉంటుంది. ప్రతీ కోర్సు కాలవ్యవధి 12వారాలు. అలాగే ప్రతీ మూడు వారాలకు..మూడు క్విజ్‌లు నిర్వహిస్తారు. 12 వారాలకు 12 అసైన్‌మెంట్స్ ఉంటాయి. వీటితోపాటు ఒక ఎండ్ టర్మ్ ఎగ్జామ్ ఉంటుంది. ఈ పరీక్షను రాయాలంటే.. అసైన్‌మెంట్ ఎగ్జామ్‌లో 100కి కనీసం 40 మార్కులు సాధించాల్సి ఉంటుంది.

ఫొండేషనల్ లెవల్

ఇందులో కోర్సులు-8.. 32 క్రెడిట్స్ ఉంటాయి. ఇందులో మ్యాథమెటిక్స్ ఫర్ డేటా సైన్స్-1, మ్యాథమెటిక్స్ ఫర్ డేటా సైన్స్-2, స్టాటిస్టిక్స్ ఫర్ డేటా సైన్స్-1, స్టాటిస్టిక్స్ ఫర్ డేటా సైన్స్-2, కంప్యూటేషనల్ థింకింగ్, ప్రోగ్రామ్ ఇన్ పైథాన్, ఇంగ్లిష్-1, ఇంగ్లిష్-2 పూర్తి చేయాలి. ఫొండేషనల్ లెవెల్ కాల వ్యవధి 1-3 ఏళ్లు. దీనికి ఫీజు రూ. 32,000. ఈ లెవల్ పూర్తిచేసిన విద్యార్థి ఫొండేషన్ సర్టిఫికేట్‌తో బయటికి వెళ్లవచ్చు. తర్వాతి లెవల్ చదవాలనుకుంటే.. డిప్లొమా లెవల్‌లో చేరొచ్చు.

డిప్లొమా లెవల్

- డిప్లొమా లెవల్‌లో రెండు విభాగాల కోర్సులు ఉంటాయి. అవి.. డిప్లొమా ఇన్ ప్రోగ్రామింగ్, డిప్లొమా ఇన్ డేటాసైన్స్. వీటిల్లో ప్రతిదాంట్లో ఐదు కోర్ కోర్సులు, ఒకస్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ కోర్సు ఉంటాయి. అలా మొత్తం 12 కోర్సులు.. 44 క్రెడిట్స్ పూర్తిచేయాల్సి ఉంటుంది.
- డిప్లొమా ఇన్ ప్రోగ్రామింగ్‌లో.. డేటా బేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, ప్రోగ్రామింగ్, డేటా స్ట్రక్చర్స్, అండ్ అల్గారిథమ్స్ యూజింగ్ పైథాన్, ప్రోగ్రామింగ్ కాన్సెప్ట్ యూజింగ్ జావా, మోడ్రన్ అప్లికేషన్ డెవలప్‌మెంట్-1, మోడ్రన్ అప్లికేషన్ డెవలప్‌మెంట్-2, స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్-1. దీనికాల వ్యవధి 1-2 ఏళ్లు. కోర్సు ఫీజు రూ.55,000.
- డిప్లొమా ఇన్ డేటాసైన్స్‌లో.. మెషిన్ లెర్నింగ్ ఫొండేషన్స్, మెషిన్ లెర్నింగ్ థియరీ, మెషిన్ లెర్నింగ్ ప్రాక్టీస్, బిజినెస్ డేటా మేనేజ్‌మెంట్, బిజినెస్ అనలిటిక్స్, స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్-2 ఉంటాయి. ఈ కోర్సు కాల వ్యవధి 1-2 ఏళ్లు. కోర్సు ఫీజు రూ.55,000.
- విద్యార్థి డిప్లొమా ఇన్ ప్రోగ్రామింగ్ పూర్తికాగానే ఆ సర్టిఫికెట్‌తో బయటకు వెళ్లిపోవచ్చు. అలాగే డిప్లొమా ఇన్ డేటాసైన్స్ సర్టిఫికెట్‌తో ఆగిపోవచ్చు. లేదా రెండింటిని పూర్తిచేసుకొని.. రెండు సర్టిఫికెట్లతో బయటకు వెళ్లిపోవచ్చు. అలాకాకుండా డిగ్రీలో చేరాలనుకుంటే.. తర్వాతి లెవల్‌లో కొనసాగవచ్చు.

డిగ్రీ లెవల్

- ఫొండేషన్, డిప్లొమా లెవల్స్‌ను పూర్తిచేసిన వారు డిగ్రీ లెవల్‌లో ప్రవేశానికి అర్హత సాధిస్తారు. డిగ్రీ లెవెల్‌లో 11 కోర్సులు 40 క్రెడిట్స్ ఉంటాయి. ఈ కోర్సు కాల వ్యవధి 1-3 ఏళ్లు. ఫీజు రూ.1,00,000. కంప్యూటర్ సిస్టమ్, కంప్యూటర్ అప్లికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అండ్ మెషిన్ లెర్నింగ్ అనే అనుబంధ విభాగాలూ ఉంటాయి. దీంట్లో ఏదో ఒకదాన్ని ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.
- కోర్సులు.. అల్లయిడ్ ఏరియా కోర్-1, అల్లయిడ్ ఏరియా కోర్-2, అల్లయిడ్ ఏరియా ప్రాజెక్ట్-1, అల్లయిడ్ ఏరియా ప్రాజెక్ట్-2, అల్లయిడ్ ఏరియా ఎలక్టివ్-1, అల్లయిడ్ ఏరియా ఎలక్టివ్ -2, అల్లయిడ్ ఏరియా ఎలక్టివ్ -3, అల్లయిడ్ ఏరియా ఎలక్టివ్ -4, అల్లయిడ్ ఏరియా ఎలక్టివ్ -5, స్ట్రాటెజిక్ ఆఫ్ ప్రొఫెషనల్ గ్రోత్, స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్-3, ఎన్‌హాన్స్‌మెంట్-4.
- **అల్లయిడ్ ఏరియా:** కంప్యూటర్ సిస్టమ్ , కంప్యూటర్ అప్లికేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్.
- **కోర్-1 కోర్స్:** ఆపరేటింగ్ సిస్టమ్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, ఏఐ: సెర్చ్ మెథడ్ ఫర్ ప్రాబ్లమ్ సాల్వింగ్.
- **కోర్-2 కోర్స్:** కంప్యూటర్ ఆర్కిటెక్చర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, డీప్ లెర్నింగ్

ప్రవేశం ఇలా

- దీంట్లో రెగ్యులర్ ఎంట్రీ, డిప్లొమా ఓన్లీ ఎంట్రీ అని రెండు రకాలుగా అడ్మిషన్స్ కల్పిస్తారు.
- **రెగ్యులర్ ఎంట్రీ:** రెగ్యులర్ ఎంట్రీ విధానంలో.. ఫొండేషనల్ లెవల్‌లో ప్రవేశం పొందుతారు. ఈ లెవల్‌లో మ్యాథ్స్, కంప్యూటేషన్ థింకింగ్, స్టాటిస్టిక్స్, ప్రైథాన్ ప్రోగ్రామింగ్, ఇంగ్లిష్ వంటి సబ్జెక్టుల్లో బేసిక్స్‌తోపాటు ప్లామా, డిగ్రీ లెవల్‌కి వెళ్లేలా శిక్షణను ఇస్తారు.
- **డిప్లొమా ఓన్లీ ఎంట్రీ:** ఫొండేషనల్ లెవల్ ఉన్న వారు, వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం ఉద్దేశించిన విధానం ఇది. ఈ లెవల్‌లో చేరిన వారు డిప్లొమా కోర్సు చేయడానికి మాత్రమే అర్హులు. వీరు బీఎస్సీ డిగ

అద్భుతాలు, ఆశ్చర్యాలకు దూరంగా, సాఫీగా నీట్ పేపర్ ఉంది. ఎంతో కొంత టఫ్ అనిపించే ఫిజిక్స్ లోనూ పెద్దగా మెరుపులేవీ ఈసారి లేవు. ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాలను ఫాలో అయిన విద్యార్థులు సమాధానాల గుర్తింపులో ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కోలేదు. గత ఏడాది నీట్‌తో పోల్చుకుంటే ఏ రకంగా చూసుకున్నప్పటికీ సులువుగానే ఉంది.



సాఫీగా నీట్ ప్రశ్నపత్రం!

ఎన్‌సిఇఆర్‌టి పరిధిలోనే మెజారిటీ ప్రశ్నలు

- **ఫిజిక్స్** రెగ్యులర్‌గా జరిగే ఎంసెట్‌తో పోల్చుకుంటే ఈ ఏడాది నీట్‌లో ఆ సబ్జెక్టు చాలా సులువుగా ఉందని సీనియర్ అకడమీషియన్ ముప్పూరి శ్రీనివాసులు నాయుడు అభిప్రాయపడ్డారు. ఫిజిక్స్‌ను అంతో ఇంతో చదువుకుని, నీట్‌లో కనీస స్థాయిలో తన ప్రతిభను కనబర్చాలనుకునే విద్యార్థి 45 ప్రశ్నలకు గాను 25 కరెక్ట్‌గా ఆన్సర్ చేయగలడని, ఇందులో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఫిజిక్స్‌లో థియరీ నుంచి 10 ప్రశ్నలు వచ్చాయి ఫార్ములాను అప్లయ్ చేసి 19 ప్రశ్నలకు సమాధానాలు రాబట్టవచ్చు. 14 వరకు ప్రశ్నలు మీడియంగా ఉన్నాయి. మూడు ప్రశ్నలు మాత్రమే ట్రిక్కీగా ఉన్నాయి. ఒకటి రెండు స్టెప్పుల్లో సమాధానం రాబట్టే ప్రశ్నలు కూడా ఈసారి కనిపించాయి.
- **కెమిస్ట్రీ**లో మూడింటిలో అంటే ఆర్గానిక్ 12, ఇనార్గానిక్ 16, ఫిజికల్ 17 ప్రశ్నలు అడిగారు. ఇందులో 30 డైరెక్ట్ ప్రశ్నలు. 8 ప్రాబ్లెమ్స్, మూడు మ్యాచ్ ద ఫాలోయింగ్ కాగా మిగిలినవి స్టేట్‌మెంట్ ఆధారిత ప్రశ్నలు. కెమిస్ట్రీలోని ప్రశ్నలను 45 నిమిషాల్లో పూర్తిచేయవచ్చని ఆకాంక్ష ఎడ్యుకేషనల్ సర్వీసెస్, సేషనల్ అకడమిక్ డైరెక్టర్ (మెడికల్) అనురాగ్ తివారీ అభిప్రాయపడ్డారు. కెమిస్ట్రీపై వ్యాఖ్యానించేందుకు ఏమీ లేదన్నట్టుగా మెజారిటీ విద్యార్థులు ఉన్నారు.
- **బయాలజీ**లో అన్ని చాప్టర్ల నుంచి ప్రశ్నలు అడిగారని, ఎన్‌సిఇఆర్‌టి బుక్స్‌తో ప్రిపేరైన విద్యార్థికి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని మరో నిపుణుడు డాక్టర్ దూళిపాళ్ల శ్రీనివాసరావు వెల్లడించారు. 54 ప్రశ్నలు నేరుగా అడిగారు. వీటికి సమాధానం ఇవ్వడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. మేచ్‌ద ఫాలోయింగ్ 16, రాంగ్ - రైట్ 15, మల్టిపుల్ జవాబుల నుంచి ఆప్షన్లు అడిగిన 5 ప్రశ్నలు కొద్దిగా విద్యార్థి బుర్రకు పనిపెట్టేలా ఉన్నాయి. కొద్దిగా లాజిక్ ఉపయోగిస్తే సమాధానం లభ్యమవుతుంది. అలాగే సమయం ఎక్కువ తీసుకుంటుంది. అంతకుమించి ఏ కష్టం లేదు. ఈ సబ్జెక్టులో నూటికి నూరు అంటే 360 మార్కులు తెచ్చుకునే విద్యార్థులు ఈసారి ఎక్కువమంది ఉండవచ్చని అంటున్నారు.
- సాపేక్షంగా ఫిజిక్స్ కష్టం అని చెప్పడమే తప్ప, ఈసారి నీట్ పేపర్ సులువు నుంచి మోడరేట్ అని మెజారిటీ విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూసుకున్నప్పుడు క్వాలిఫయింగ్ నుంచి అత్యధిక మార్కుల వరకు అన్నీ ఎక్కువగానే ఉంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. అలాగే వివిధ కాలేజీల్లో సీటు పొందేందుకు అవసరమైన ర్యాంకు విషయంలోనూ గత ఏడాదితో పోల్చుకుంటే తేడా భారీగా కనిపించవచ్చు.

SCHOLARSHIP ALERT

L'Oréal India For Young Women In Science Scholarship 2020

- **Description:** L'Oréal India provides educational scholarships to young women who wish to pursue their graduation in any field of science, from a recognized institute in India. The aim of this scholarship is to encourage young women to pursue their education & careers in science and empower them with financial aid.
- **Eligibility:** Female candidates who have passed class 12 with 85% in PCB/PCM/PCMB in the academic year (2019-20) are eligible to apply. Annual family income of the applicant should be less than INR 4 Lakhs. The applicant must not be more than 19 years in age when applying for this scholarship.
- **Prizes & Rewards:** Selected women scholars will be provided up to INR 2, 50,000 in instalments, towards their tuition fees and academic expenses for pursuing graduation in science.
- **Last Date to Apply:** 15-10-2020
- **Application mode:** Applications are accepted online only
- **Short Url:** www.b4s.in/aj/LIF2

Nikon Scholarship Program 2020

Description: Nikon India Private Limited invites scholarship applications from students (Class 12 passed onwards) pursuing photography courses. The scholarship program is meant to support students facing financial problems in pursuing their programme.

Eligibility: The scholarship is open for Class 12 passed onwards students pursuing photography courses with a duration of 3 months or more. The annual income of the family should be less than INR 6 lakhs per annum.
Prizes & Rewards: Selected students will get award up to INR 1 lakh.
Last Date to Apply: 30-09-2020
Application mode: Online application only
Short Url: www.b4s.in/aj/NSP3

Legrand Scholarship Program 2020-21

- **Description:** Legrand invites scholarship applications from Class 12 passed girl students to provide them with financial support for B.E./B.Tech/B.Arch programme. The scholarship aims to support meritorious girl students and help them pursue a career in Engineering and Architecture.
- **Eligibility:** The scholarship is open for Indian girls who have passed Class 12 in the year 2020. The applicants must have scored minimum 75% marks in Class 10 and Class 12 board exams. Also, the applicants must be willing to pursue a B.E./B.Tech/B.Arch programme in the academic year 2020-21 at a recognized college/university in India. The annual family income of the applicants should be less than INR 5 lakh.
- **Prizes & Rewards:** 60% of tuition fees or INR 60,000 per annum (whichever is less)
- **Last Date to Apply:** 30-10-2020
- **Application mode:** Online applications only
- **Short Url:** www.b4s.in/aj/LFL4

Courtesy: www.buddy4study.com

ఏపీ సెట్ తెలుగులో విజయం సాధించాలంటే...



ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ సెట్) డిసెంబరు 6న జరగనుంది. ఇంకా రెండు నెలలకుపైగా సమయం ఉంది. సిలబస్‌ను అనుసరిస్తూ ప్రణాళిక ప్రకారం చదివితే మంచి మార్కులతో అర్హత సాధించవచ్చు. తెలుగు సబ్జెక్టులో విజయానికి పాటించాల్సిన మెలకువలు తెలుసుకుందాం..

సెట్ వివరాలు

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. పేపర్ - 1 అందరికీ కామన్‌గా ఉంటుంది. పేపర్ - 2 అభ్యర్థి ఎంచుకొన్న సబ్జెక్టుకు సంబంధించింది.
- పేపర్ - 1లో మొత్తం 50 ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 2 మార్కులు కేటాయించారు. మొత్తం మార్కులు 100. పరీక్ష సమయం గంట. దీన్ని ఉదయం గం. 9.30ని. నుంచి గం. 10.30ని. వరకు నిర్వహిస్తారు.
- పేపర్ - 2లో మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 2 మార్కులు. మొత్తం మార్కులు 200. పరీక్ష సమయం 2 గంటలు. దీనిని ఉదయం గం. 10.30ని నుంచి గం. 12.30ని వరకు నిర్వహిస్తారు.

మరింత సమయం

- ఏపీసెట్‌కు ప్రిపేర్ కావడానికి గతంలోకంటే మరింత సమయం అందుబాటులో ఉంది. కాలేజీల్లో పనిచేస్తున్నవారు కూడా ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని అర్హత పరీక్షలో విజయం సాధించవచ్చు.
- తెలుగు పేపరుకు ఎక్కువ సమయం కేటాయించుకుంటూ సిలబస్‌లోని అంశాలన్నింటిపై దృష్టి పెట్టాలి.
- ప్రాచీన, ఆధునిక సాహిత్యాంశాలపై పట్టు సాధించాలి.
- శ్రమించే లక్షణం విజయానికి చేరువ చేస్తుంది.

ముఖ్య సూచనలు

- పరీక్షలో ఇచ్చిన ప్రశ్నలు బాగా చదివి వాటి సమాధానాన్ని ముందుగా నిర్ణయించుకొని ఆ తరవాతే గుర్తించాలి.
- ప్రశ్నలు తికమకపెట్టేలా అడుగుతారు. అందుకే ప్రశ్నను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి.
- ఒక్కోసారి రెండు సమాధానాలు సరైనవే అనిపిస్తాయి. ఈ సమయంలో ఏది సరైనదో ఆలోచించి దాన్ని మాత్రమే గుర్తించాలి.
- గత పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నలు కూడా అడిగే అవకాశం ఉంది. అందుకే పాత ప్రశ్నాపత్రాలను ఎక్కువగా సాధన చేయడం వల్ల అవగాహన పెరుగుతుంది.

తెలుగు సాహిత్యం - ప్రక్రియలు

- ప్రాచీన సాహిత్యంలో ముఖ్యంగా నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథ యుగం, ప్రబంధ యుగం, దక్షిణాంధ్ర యుగం, క్షీణ యుగం, తెలుగు కవయిత్రుల గురించి వివరణాత్మకంగా చదవాలి.
- సాహిత్య ప్రక్రియల్లో యక్షగానం, శతకం, పురాణం, ఇతిహాసం వంటి ప్రక్రియల్లో అవగాహన పెంచుకోవాలి.
- ఆధునిక సాహిత్యంలో నవల, నాటకం, కథ, కథానిక, స్వీయ చరిత్ర, విమర్శ, సాహిత్య విమర్శ సంబంధిత అంశాలను సమగ్రంగా చదవాలి.
- ప్రాచీన, ఆధునిక కవులు; అర్థ విపరిణామం గురించి అధ్యయనం చేయాలి.
- అలంకార శాస్త్రం, జానపద సాహిత్యం, ఆధునిక కవిత్వోద్యమాలు, ముఖ్యంగా భావ, అభ్యుదయ కవిత్వం గురించి విశ్లేషణాత్మకంగా చదవాలి. దిగంబర, విప్లవ, స్త్రీవాద, దళితవాద కవిత్వాలపై అవగాహన పెంచుకోవాలి.
- తెలుగు మాండలికాలను క్షుణ్ణంగా చదవాలి.
- వ్యవహారిక భాషోద్యమంలోని ముఖ్యాంశాలు తెలుసుకోవాలి.
- ద్రావిడ భాషలు, ధ్వని పరిణామం, శాసన భాష, వాక్యం, వాక్య నిర్మాణ రీతులపై అవగాహన ఉండాలి.
- ఆధునిక కవుల గురించి తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. గురజాడ అప్పారావు, రాయప్రోలు, కందుకూరి వీరేశలింగం పంతులు, చిలకమర్తి, పానుగంటి, విశ్వనాథ, దేవులపల్లి, దువ్వూరి, పుట్టపర్తి, శ్రీశ్రీ, కాళోజీ, ఆరుద్ర, తిలక్, దాశరథి, డా. సి. నారాయణ రెడ్డి, రావూరి భరద్వాజ, బోయి భీమన్న, బోయ జంగయ్య, గుంటూరు శేషేంద్ర శర్మ వంటి కవుల రచనలు చదవాలి.

నల్లా నరసింహమూర్తి
సబ్జెక్టు నిపుణులు

ఉద్యోగాలు

తిరుపతి ఐఐటీలో ఖాళీలు

తిరుపతిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 2
- ఉద్యోగాలు: జూనియర్ రీసెర్చ్ ఫెలో, ప్రాజెక్ట్ సైంటిస్టు
- డిపార్టుమెంట్: సివిల్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్
- అర్హత: జేఆర్ఎఫ్‌కు సివిల్ ఇంజనీరింగ్‌లో 70 శాతం మార్కులతో ఎంఎస్ / ఎంఈ / ఎంటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్ అర్హత పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుంది. సైంటిస్టుకు సైన్స్‌లో డాక్టోరల్ డిగ్రీ లేదా ఇంజనీరింగ్ / టెక్నాలజీలో పీజీ ఉండాలి. రీసెర్చ్ & డెవలప్‌మెంట్ విభాగంలో కనీసం ఆరేళ్ల అనుభవం అవసరం.
- వేతనం: జేఆర్ఎఫ్‌లకు రూ.31,000; సైంటిస్టుకు రూ.78,000, హెచ్ఆర్ఏ ఇస్తారు.
- ఒప్పంద వ్యవధి: ఏడాది
- ఎంపిక: షార్టిలిస్ట్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ద్వారా
- ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 24
- ఈ మెయిల్: bkp@iittp.ac.in
- వెబ్‌సైట్: www.iittp.ac.in

भारतीय प्रौद्योगिकी संस्थान तिरुपति
TIRUPATI

టీచింగ్ అసోసియేట్

ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ నిర్వహిస్తున్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రిబిజినెస్ మేనేజ్‌మెంట్ (తిరుపతి) టీచింగ్ అసోసియేట్ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- ఖాళీలు: 2
- అర్హత: ఎస్ఏయూ లేదా ఐకార్ డీమ్డ్ యూనివర్సిటీల్లో నాలుగేళ్ల డిగ్రీ తోపాటు పీజీ (అగ్రిబిజినెస్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. నెట్ అర్హత ఉన్నవారికి, పీహెచ్‌డీ చేసినవారికి ప్రాధాన్యమిస్తారు.
- వేతనం: పీజీ అభ్యర్థులకు రూ.35,000; పీహెచ్‌డీ అభ్యర్థులకు రూ.40,000
- ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 21
- వేదిక: ఎస్.వి. అగ్రికల్చరల్ కాలేజ్ క్యాంపస్, తిరుపతి
- వెబ్‌సైట్: angrau.ac.in

విబర్చ్

మంచి మాట
గెలవకపోవడం ఓటమి కాదు. మళ్లీ ప్రయత్నించకపోవడమే ఓటమి.

విశేషం

చెక్కుచెదరని టవర్!

ఏండేళ్ల క్రితం నిర్మించిన పద్నాలుగు అంతస్థుల టవర్ ఇప్పటికీ చెక్కు చెదరలేదు. లండన్‌లోని స్వే అనే గ్రామంలో ఉన్న ఈ టవర్ నిర్మాణం వెనక అనేక విశేషాలున్నాయి.

- ఆండ్రూ థామస్ అనే వ్యక్తి ఈ టవర్ నిర్మించాడు. 1879లో మొదలెట్టి 1985లో పూర్తిచేశారు. ఈ కట్టడానికి 40 మంది కూలీలు ఆరేళ్లపాటు శ్రమించారు.
- ఈ టవర్ 216 అడుగుల ఎత్తు, 18 అడుగుల వ్యాసార్ధంతో ఉంటుంది. ఈ టవర్ ప్రత్యేకత ఏమిటంటే దీని నిర్మాణంలో స్టీల్ ఉపయోగించలేదు. స్టీల్ వాడకుండా నిర్మించిన అతి ఎత్తైన నిర్మాణంగా ఈ టవర్ గుర్తింపు పొందింది.
- నిర్మాణం పూర్తయ్యాక చాలా ఏళ్ల వరకు నిరుపయోగంగానే ఉంది. 45 ఏళ్ల క్రితం దీన్ని నివాస గృహంగా మార్చారు.
- టవర్ పై భాగం విశాలంగా ఉంటుంది. వస్తువులన్నీ అమర్చుకోవడానికి కావలసినంత స్థలం ఉంటుంది.

ఏ నీడ దేనిది?

సరైన నీడ ఏది?

డైలీ సుడోకు - 485

	9			8		1		2
7		2	4					8
1				9				
				1			2	
		3	9		8	5		
	5			6				
				2				1
9					5	2		7
6		8		3			4	

సుడోకు - 484 సమాధానం

1	4	9	5	8	7	6	3	2
8	5	2	3	9	6	4	7	1
7	3	6	2	4	1	9	8	5
5	7	3	4	1	9	8	2	6
4	6	8	7	3	2	5	1	9
9	2	1	6	5	8	7	4	3
2	9	5	1	7	4	3	6	8
6	8	7	9	2	3	1	5	4
3	1	4	8	6	5	2	9	7

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

మంగళవారం
15-9-2020

వీసా ఇంటర్వ్యూ.. నెగ్గేదిలా!

- యూఎస్‌లో చదువుకు ప్రయత్నాలు
- ఎఫ్-1 వీసాలకు భారీగా పోటీ
- చిన్న పొరపాటుతో తిరస్కరణకు ఆస్కారం
- నిజాలు దాస్తే దొరికిపోవడం ఖాయం
- జవాబులు చెప్పేటప్పుడు జాగ్రత్త అవసరం
- జనవరిలో కొత్త సెషన్ మొదలు

వివేక్..హైదరాబాద్‌లో పేరున్న ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ పూర్తిచేశాడు. అమెరికాలో ఎంఎస్ చేయడం అతని లక్ష్యం. ఇంజనీరింగ్ సబ్జెక్టులపై, ఇంగ్లిష్ భాషపైనా బాగానే పట్టుంది. ఎఫ్-1 వీసాకు దరఖాస్తు చేసుకుంటే ఇంటర్వ్యూకు రమ్మని పిలిచారు. ఎందుకైనా మంచిదని వీసా ఇంటర్వ్యూకు శిక్షణ కూడా తీసుకున్నాడు. తనకు వీసా రావడం గ్యారంటీ అనుకుంటే పాస్‌పోర్టు చేతికిచ్చి వెళ్లమన్నారు. పొరపాటు ఎక్కడ జరిగిందో అర్థంకాక వివేక్ దిగులు పడ్డాడు. స్టూడెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకునే ప్రతి విద్యార్థి ఎన్నో జాగ్రత్తలు తీసుకొని.. ప్రత్యేక శిక్షణ పొంది మరీ వీసా కోసం వెళితే అక్కడ పరిస్థితులు భిన్నంగా ఉంటున్నాయి. అమెరికా యూనివర్సిటీల్లో జనవరిలో ప్రారంభమయ్యే సెషన్‌లో ప్రవేశం పొందేందుకు విద్యార్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో.. అసలు ఎఫ్-1 వీసా అంటే ఏమిటి... ఎలా దరఖాస్తు చేయాలి.. ఇంటర్వ్యూలో నెగ్గుకురావడం ఎలాగో తెలుసుకుందాం..

ఎఫ్-1 వీసా అర్హతలు

- అమెరికాలోని యూనివర్సిటీల్లో చదువుకునేందుకు అంతర్జాతీయ విద్యార్థులకు అక్కడి ప్రభుత్వం జారీ చేసే అనుమతి పత్రమే.. ఎఫ్-1 వీసా! విదేశీ విద్యార్థులు అమెరికాలో అడుగుపెట్టాలంటే.. ఎఫ్-1 వీసా పొందడం తప్పనిసరి. ఈ వీసా పొందేందుకు స్టూడెంట్ అండ్ ఎక్స్చేంజ్ విజిటర్ ప్రోగ్రాం(ఎస్ఈవీపీ) ఆమోదించిన విద్యాసంస్థలో ప్రవేశం పొందాలి. ఆ వివరాలు వీసా దరఖాస్తులో పొందుపరచాలి.
- ఇది స్టూడెంట్ వీసా. కాబట్టి అక్కడ విద్యార్థి చదువుకునేందుకు అవసరమైన ఖర్చుల కోసం తగినన్ని ఆర్థిక వనరులు ఉన్నట్టు రుజువు చేయాలి. బ్యాంక్ బ్యాలెన్స్, ఎడ్యుకేషన్ లోన్స్, స్కాలర్‌షిప్ ఆఫర్ వంటివి ఉండాలి. యూఎస్‌లో విదేశీ విద్యార్థులు వారానికి కొన్ని గంటలు పనిచేసే అవకాశం ఇస్తారు. అయినా చదువుకు, అవసరాలకు సరిపడ డబ్బు ఉన్నట్లు చూపాల్సి ఉంటుంది.
- ఎఫ్-1 వీసా తాత్కాలికంగా అమెరికాలో ఉండేందుకు ఇచ్చే అనుమతి. అంటే.. విద్యార్థి ఎంచుకున్న కోర్సు పూర్తి కాగానే.. తిరిగి స్వదేశానికి వచ్చేయాలి. అందుకు అభ్యర్థికి స్వదేశంలో నివాసం తప్పనిసరిగా ఉండాలి.
- విద్యార్థి వీసా(ఎఫ్-1) పొందాలనుకునేవారికి తమ స్వదేశంలో బలమైన సత్సంబంధాలు ఉన్నాయని రుజువు చేసుకోవాలి. కోర్సు పూర్తికాగానే స్వదేశానికి తిరిగి వచ్చే ఆలోచన లేదని ఇంటర్వ్యూయర్‌కు అనిపిస్తే.. వీసా దరఖాస్తును తిరస్కరించే ఆస్కారముంది. కాబట్టి స్వదేశంలో కుటుంబ సభ్యులు, బంధువులు, వ్యాపారం, ఇక్కడ మీకున్న అవకాశాలను చూపించాలి. ఇలాంటివి లేకుంటే.. యూఎస్‌లో చదువుకునే విద్యను స్వదేశంలో ఎలా ఉపయోగించాలను కుంటున్నారో చెప్పవచ్చు.

ముఖ్యమైన డాక్యుమెంట్లు

- స్టూడెంట్ వీసా(ఎఫ్-1) ప్రక్రియలో అత్యంత కీలకమైనది వీసా ఇంటర్వ్యూ. ఇంటర్వ్యూకు వెళ్లేవారు సంబంధిత డాక్యుమెంట్స్ తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలి. అవి.. ● పాందే వీసా కాలానికి మరో ఆరు నెలలు అదనంగా చెల్లే పాస్‌పోర్టు. ● నాన్ ఇమ్మిగ్రేషన్ వీసా అప్లికేషన్ (ఫారం డిఎస్-160).
- వీసా అప్లికేషన్ ఫీజు రశీదు; ● పాస్‌పోర్టు సైజ్ ఫొటో.
- నాన్ ఇమ్మిగ్రేషన్ స్టూడెంట్ ఎలిజిబిలిటీ స్టేటస్ సర్టిఫికెట్(ఫారం ఐ-20).
- అకడమిక్ ట్రాన్స్‌క్రిప్ట్స్, డిప్లొమాస్, టెస్ట్ స్కోర్లు (టోఫెల్/జీఆర్ఈ), ఫైనాన్షియల్ డాక్యుమెంట్స్, స్టడీ ప్లాన్స్ వంటివి.

కీలక దశ.. ఇంటర్వ్యూ

వీసా పొందడంలో అతి ముఖ్యమైనది.. ఇంటర్వ్యూ. ఈ ప్రక్రియలో విజయం సాధిస్తేనే వీసా చేతికి వస్తుంది. అమెరికా చట్టం ప్రకారం- తప్పనిసరిగా ఈ దశను పూర్తి చేయాలి. వీసా ఇంటర్వ్యూ.. ఇతర ఇంటర్వ్యూలకు భిన్నంగా ఉంటుంది. ఏ ఇద్దరు అభ్యర్థులకు ఒకేలాంటి ప్రశ్నలు ఉండవు. ప్రధానంగా రెండు కోణాల్లో ప్రశ్నలు ఎదురవుతుంటాయి. అవి... ● అమెరికా నిజంగా చదువుకోసమే వెళ్తున్నారా?; ● అమెరికాలో ఉండేందుకు అయ్యే ఖర్చు భరించగలరా? అని!! వీసా గడువు ముగిసిన తర్వాత అమెరికాలో ఉండే ఆలోచన మీకు లేదని.. అక్కడ చదువుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయం స్వదేశం నుంచి లభిస్తుందని ఇంటర్వ్యూయర్ నమ్మాలి.

అడిగే కొన్ని ప్రశ్నలు

- ఈ కోర్సును ఎందుకు ఎంచుకున్నారు? • యూఎస్‌లోనే ఈ ప్రోగ్రామ్ చేయాలని ఎందుకు అనుకుంటున్నారు? • మీ ప్రోగ్రామ్ పూర్తి చేసిన తర్వాత మీ భవిష్యత్ ప్రణాళిక ఏంటి? • అమెరికాలో మీ చదువుకు అయ్యే ఖర్చులు ఎవరు చెల్లిస్తున్నారు? • యూఎస్‌లో చదువుకుంటూనే జాబ్ చేయాలని భావిస్తున్నారా? • సెలవుల్లో ఇంటికి తిరిగి రావాలనుకుంటారా?

ఈ పొరపాట్లు చేయొద్దు

- వీసా ఇంటర్వ్యూలో విద్యార్థులు తరచుగా కొన్ని పొరపాట్లు చేస్తుంటారు. దాంతో వారి అవకాశాలు చేజారిపోతుంటాయి. ముఖ్యంగా ఇంటర్వ్యూ చేసే అధికారి వద్ద మనకు సంబంధించిన అన్ని వివరాలు ఉంటాయన్న విషయం మరిచిపోతుంటారు. ఇంటర్వ్యూ దాదాపు 10 నుంచి 15 నిమిషాలు జరుగుతుంది. ఈ సమయంలోనే కీలకమైన కొన్ని ప్రశ్నలు సంధిస్తారు. అవి.. చదువు, ఆర్థిక స్తోమత, నివాసం వంటివి. విద్యార్థి చెప్పే సమాధానాలను బట్టి వీసా ఇవ్వాలా.. వద్దా అనేది నిర్ణయిస్తారు.
- ఏ యూనివర్సిటీకి దరఖాస్తు చేస్తున్నారో దాని గురించి పూర్తిగా తెలిసి ఉండాలి. 'ఈ యూనివర్సిటీనే ఎందుకు ఎంచుకుంటున్నార'ని అడిగినప్పుడు.. భారతీయులు అధికంగా ఉంటారనో, అక్కడి వాతావరణం సరిపోతుందనో వంటి జవాబులు చెప్పొద్దు. మీరు చదవాలనుకుంటున్న కోర్సును అందించడంలో సదరు యూనివర్సిటీకి ఉన్న పేరు.. అది కెరీర్‌కు ఎలా ఉపయోగపడుతుందో చెప్పాలి. అందులో మీ లక్ష్యం కనిపించాలి.
- అమెరికాలో చదువుకు అయ్యే ఖర్చుల ఆరా తీసినప్పుడు.. మీ బ్యాంక్ స్టేట్‌మెంట్ చూస్తారు. చాలామంది తాత్కాలికంగా అకౌంట్ ఓపెన్ చేసి.. పెద్ద మొత్తంలో డబ్బును తెచ్చి అకౌంట్‌లో జమచేస్తారు. అధికారికి అనుమానం వచ్చిందంటే బ్యాంక్‌ను ఆరా తీసే అవకాశం ఉంది. అలాకాకుండా కనీసం నాలుగు నెలల ముందు నుంచే పలు దఫాలుగా జమ చేసినట్టు, తీసినట్టు చూపించాలి. ఒకవేళ ఏమైనా ఆస్తులు అమ్మినప్పుడు ఆ డబ్బు వచ్చి ఉంటే.. దానికి సంబంధించిన వివరాలు చూపించాలి.
- ఎడ్యుకేషన్ లోన్స్ తీసుకున్నవారు అప్రూవల్ లోన్ పత్రాలు వెంట తీసుకెళ్లాలి. దాంతోపాటు మీ పర్సనల్ అకౌంట్‌లో ఉన్న నగదు పత్రాలను కూడా చూపించాలి.
- చదువు పూర్తయి.. కెరీర్ గ్యాప్ వస్తే దానికి సరైన సమాధానం చెప్పాలి. గ్యాప్‌లో ఏం చేశారో చెప్పాలి. 'ఖాళీ' అన్న సమాధానం చెబితే దరఖాస్తును తిరస్కరించే అవకాశం ఉంటుంది.
- బ్యాక్‌లాగ్స్ ఉన్నాయా!.. చాలామంది విద్యార్థులను ఇలాంటి ప్రశ్న అడిగినప్పుడు.. ఉన్నవారు 'ఎస్' అని సమాధానం చెప్పి ఊరుకుంటున్నారు. దానివల్ల వీసా రిజెక్ట్ అవుతుంది. అలాకాకుండా సమాధానాన్ని పొడిగించాలి. బ్యాక్‌లాగ్స్‌కు కారణాలు వివరించి.. తర్వాత ఎలా పరిష్కరించుకున్నారో కూడా చెప్పాలి.
- సోషల్ మీడియా సమాచారం అడిగినప్పుడు చాలామంది కేవలం 'ఫేస్‌బుక్' అకౌంట్ ఒక్కటే ఇచ్చి ఊరుకుంటున్నారు. మీకు ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ మంటి ఇతర అకౌంట్లు ఉంటే.. ఆ వివరాలు కూడా ఇవ్వాలి. ఉద్యోగం మానేస్తే ఆ సమాచారం పొందుపరచాలి.
- భవిష్యత్ లక్ష్యం గురించి అడిగినప్పుడు.. సదరు కోర్సు పూర్తిచేస్తే మీ కెరీర్ ఎంత ఉన్నతంగా ఉంటుందో చెప్పగలగాలి.
- 'అమెరికాలో అవకాశం వస్తే ఉద్యోగం చేస్తారా'.. అన్న ప్రశ్న వస్తుంది. ఇక్కడ 'ఎస్.. చేస్తాను' అని సమాధానం చెబితే.. మీరు అమెరికాలో స్థిరపడటానికే వెళుతున్నట్టు భావిస్తారు. అలాకాకుండా.. అక్కడ కోర్సు పూర్తి చేసి తిరిగి వచ్చి.. స్వదేశంలో సంబంధిత కెరీర్‌లో రాణించాలనుకుంటున్నట్లు చెప్పాలి. ఒకవేళ పెద్ద కంపెనీలో అవకాశం ఇస్తే.. మీ కోర్సుకు తగిన ఆఫర్ అయితే మాత్రం ప్రాక్టికల్ స్కిల్స్ పెంచుకోవడానికి ఉపయోగించుకుంటానని చెప్పొచ్చు. ఆ అనుభవం స్వదేశంలో మీకు ఎలా ఉపయోగపడుతుందో చెప్పాలి.
- ఆర్థిక సామర్థ్యం గురించి సరిగ్గా చెప్పకపోయినా వీసా రాదు. ముఖ్యంగా అగ్రికల్చర్ నేపథ్యం ఉన్నవారు దానిపై వచ్చే ఆదాయంతోపాటు వ్యాపారం, ఉద్యోగం ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా తెలియజేయాలి. లేకుంటే మీకు సరైన స్పాన్సర్ లేరని వీసా తిరస్కరించే అవకాశం ఉంది.
- మీరు చదువుకున్న సబ్జెక్టులపైనా ప్రశ్నలు అడిగే ఆస్కారముంది. అంటే.. ఇంజనీరింగ్‌లో కొన్ని ఫార్ములాలు వంటివి. ఇలాంటి ప్రశ్నలకు కూడా సమాధానాలు చెప్పడానికి సిద్ధంగా ఉండాలి. బీటెక్‌లో చేసిన మినీ ప్రాజెక్టుపైనా ప్రశ్నలు అడగవచ్చు. అందులో మీ పాత్ర ఏంటి, ఏం చేశారో చెప్పకుంటే.. మీకు సరైన విజ్ఞానం లేదని భావించి రిజెక్ట్ చేసే అవకాశం ఉంది.
- ప్రతి సమాధానం సహేతుకంగా ఉండాలి. మొదట అడిగిన ప్రశ్నే చివరిలో మరోసారి అడగవచ్చు. అలాంటప్పుడు మొదట చెప్పిన సమాధానమే చెప్పగలగాలి. ఏమాత్రం సమాధానం మారినా మీకు స్పష్టత లేదని దరఖాస్తు తిరస్కరించే అవకాశం ఉంది.

ఉద్యోగాలు

నిట్, ఉత్తరాఖండ్‌లో టీచింగ్ పోస్టులు

ఉత్తరాఖండ్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)..టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 09
- » పోస్టుల వివరాలు: ప్రొఫెసర్-05, అసోసియేట్ ప్రొఫెసర్-04.
- » విభాగాలు: ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, సోషల్ సైన్సెస్.
- » అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది: 30.09.2020
- » దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరితేది: 15.10.2020
- » వెబ్‌సైట్: http://nituk.ac.in/

ఐఐటీ, ఖరగ్‌పూర్‌లో నాన్ టీచింగ్ పోస్టులు

ఖరగ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ).. నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » మొత్తం పోస్టుల సంఖ్య: 12
- » పోస్టుల వివరాలు: డిప్యూటీ చీఫ్ సిస్టమ్ మేనేజర్, సూపరింటెండింగ్ ఇంజనీర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్, సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ తదితరాలు.
- » అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, పని అనుభవం ఉండాలి.
- » ఎంపిక విధానం: స్క్రీనింగ్ టెస్ట్/రాత పరీక్ష/సెమినార్ ప్రజెంటేషన్/గ్రూప్ డిస్కషన్/పర్సనల్ ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్/ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది: 21.09.2020
- » దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరి తేది: 30.09.2020
- » వెబ్‌సైట్: http://www.iitkgp.ac.in/

మిధాని, హైదరాబాద్‌లో జూనియర్ అర్టిజన్

హైదరాబాద్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » పోస్టుల వివరాలు: జూనియర్ ఆర్టిజన్ (ప్రొడక్షన్) » మొత్తం పోస్టుల సంఖ్య: 04
- » అర్హత: పదో తరగతి, సంబంధిత సబ్జెక్టుల్లో ఐటీఐ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » వయసు: 30 ఏళ్లకు మించకూడదు.
- » ఎంపిక విధానం: రాత పరీక్ష, ప్రాక్టికల్/ట్రేడ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేది: 26.09.2020
- » వెబ్‌సైట్: https://midhani-india.in/

అడ్మిషన్స్

అగ్రిసెట్, అగ్రి ఇంజనీరింగ్ సెట్ 2020

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 2020-21 విద్యా సంవత్సరానికి వివిధ ప్రోగ్రామ్‌ల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- » అగ్రిసెట్, అగ్రిఇంజనీరింగ్ సెట్ 2020
- » కోర్సులు: బీఎస్సీ హానర్స్ అగ్రికల్చర్, బీటెక్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్
- » అర్హత: డిప్లొమా ఇన్ అగ్రికల్చర్/సీడ్ టెక్నాలజీ/ఆర్గానిక్ అగ్రికల్చర్; డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్. ఫైనల్ ఇయర్ విద్యార్థులూ అర్హులే.
- » విధానం: ఆన్‌లైన్ కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » ఆన్‌లైన్ టెస్ట్ తేది: 13.10.2020
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » దరఖాస్తులకు చివరి తేది: 04.10.2020
- » వెబ్‌సైట్: www.pjtsau.edu.in/

ఆర్‌జీయూకేటీ, బాసరలో ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రవేశాలు

తెలంగాణ రాష్ట్రం నిర్మల్ జిల్లా బాసరలోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాల జీస్ (ఆర్‌జీయూకేటీ).. 2020-21 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- » కోర్సు: ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రోగ్రామ్
- » అర్హత: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులు. 2020 పరీక్షల్లో మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణులై ఉండాలి.
- » వయసు: 18ఏళ్లకు మించకూడదు.
- » ఎంపిక విధానం: అకడెమిక్ మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. » ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: 16.09.2020
- » దరఖాస్తులకు చివరి తేది: 03.10.2020
- » వెబ్‌సైట్: admissions.rgukt.ac.in/adm

పల్లె కొలువు.. గెలుపు సూత్రం

ఈ నెల 20వ తేదీ నుంచి ఏపీ గ్రామ సచివాలయ పరీక్షలు ప్రారంభం ● ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జనరల్ స్టడీస్‌పై దృష్టిపెట్టాలంటున్న నిపుణులు

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ, వార్డు సచివాలయాలు సుపరిపాలనకు నిదర్శనంగా.. ఉద్యోగాల కల్పనకూ కేంద్ర బిందువులుగా నిలుస్తున్నాయి. ఇప్పటికే కనీవినీ ఎరుగని రీతిలో గ్రామ సచివాలయాల్లో లక్షల సంఖ్యలో కొలువుల భర్తీ జరగ్గా..మరొకసారి పల్లె కొలువుల పరీక్షలకు సర్వం సిద్ధమైంది. ఈనెల 20 నుంచి పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో.. పరీక్షార్థులకు ఉపయోగపడేలా, పరీక్షలో విజయానికి దోహదపడేలా వివిధ సిలబస్ అంశాల ప్రిపరేషన్ గైడెన్స్..

కరెంట్ అఫైర్స్

పోటీ పరీక్షల్లో కరెంట్ అఫైర్స్‌ది కీలక భూమిక. గ్రామ, వార్డు సచివాలయాల్లోని పోస్టులకు పోటీ పడే అభ్యర్థులంతా కరెంట్ అఫైర్స్‌కు గరిష్ఠ ప్రాధాన్యం ఇవ్వాలి. పరీక్షలో కరెంట్ అఫైర్స్‌పై 10 నుంచి 15 ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి జనవరి నుంచి ఆగస్టు వరకు జరిగిన కరెంట్ ఈవెంట్స్‌ను క్షుణ్నంగా చదవాలి. ఏపీ దిశ చట్టం-2019, దిశ పోలీస్ స్టేషన్, దిశ యాప్, ఒకేసారి 1088 అంబులెన్స్‌లను(104, 108) ప్రారంభించడం, కొవిడ్-19 సమాచారం, రష్యా తీసుకొచ్చిన కొవిడ్-19 వ్యాక్సిన్, 370, 35ఏ ఆర్టికల్స్ రద్దు, బడ్జెట్ ప్రధానాంశాలు, వార్తల్లో వ్యక్తులు, అవార్డులు-విజేతలు తదితరాలను అప్‌డేట్ చేసుకోవాలి. అలానే సబ్జెక్టులను సమకాలీన అంశాలతో కలిపి చదవాలి. జాతీయ,రాష్ట్రీయ ప్రాముఖ్య అంశాలపై దృష్టిసారించాలి. జనరల్ సైన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎకానమీ, పాలిటీ తదితర సబ్జెక్టుల్లో ఈ తరహా ప్రిపరేషన్‌ను అనుసరించాలి.

సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు పరీక్ష కోణంలో అత్యంత కీలకం. కాబట్టి అభ్యర్థులు జగనన్న అమ్మ ఒడి, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన్, 108, 104 సేవలు, మధ్యాహ్న భోజన పథకం, వైఎస్సార్ గృహ నిర్మాణ పథకం, వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ సున్నా వడ్డీ, వైఎస్సార్ పెన్షన్ కానుక, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కాపు, బ్రాహ్మణ సంక్షేమ కార్యక్రమాలపై దృష్టిపెట్టాలి.

గ్రామీణాభివృద్ధి

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగాలన్నీ క్షేత్రస్థాయికి సంబంధించినవి. కాబట్టి గ్రామాలు, అక్కడి సమస్యలు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ పథకాలు, వాటి లక్ష్యాల గురించి తెలుసుకోవాలి. అలాగే గ్రామీణాభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న చర్యల గురించి అవగాహన ఏర్పర్చుకోవాలి. దీనికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సర్వేలను అధ్యయనం చేయాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. నవరత్నాలను పెద్ద ఎత్తున అమలు చేస్తోంది. అలాగే నీటిపారుదల, విద్యా, వైద్య రంగాల్లో రాష్ట్రం చేపడుతున్న కార్యక్రమాలపైనా అవగాహన పెంచుకోవాలి. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులు, రూపొందించిన చట్టాల గురించి తెలుసుకోవాలి.

జనరల్ స్టడీస్

ఇది విస్తృతమైన సబ్జెక్టు. దీన్ని కింది భాగాలుగా విభజించుకొని చదవాలి.

జనరల్ సైన్స్

- జనరల్ సైన్స్.. బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల మేళవింపుగా ఉంటుంది. సజీవులు, జీవశాస్త్రం, జంతుశాస్త్రం, మైక్రోబయాలజీ, ప్రోటీన్స్, విటమిన్స్, కండరాలు, రక్తప్రసరణ వ్యవస్థ, శ్వాస వ్యవస్థ, విసర్జక వ్యవస్థ, అంతఃస్రావక వ్యవస్థ, నాడీ వ్యవస్థ, జ్ఞానేంద్రియాలు, సూక్ష్మజీవ ప్రపంచం, వ్యాధిశాస్త్రం, జన్యుసంబంధ వ్యాధులు, ప్రత్యుత్పత్తి వ్యవస్థ, మొక్కలు-వర్గీకరణ చాప్టర్లు బయాలజీలో ముఖ్యమైనవి. ఫిజిక్స్‌లో కాంతి, కొలతలు, ప్రమాణాలు, లేజర్ కిరణాలు, ధ్వని, ఉష్ణం, అయస్కాంతత్వం, విద్యుత్, యాంత్రిక శాస్త్రం, ద్రవపదార్థాలు, ఆధునిక భౌతిక శాస్త్రం కీలకమైనవి.
- కెమిస్ట్రీలో పరమాణు నిర్మాణం, రసాయన బంధం, మూలకాల వర్గీకరణ, ఆమ్లాలు- క్షారాలు, లోహశాస్త్రం, మిశ్రమాలు- ఉపయోగాలు వంటి అంశాలను దైనందిన జీవితానికి ముడిపెడుతూ ప్రశ్నలు అడిగే అవకాశముంది. అలాగే ఎపికల్చర్-తేనెటీగల పెంపకం, అక్వాకల్చర్-చేపలు, రొయ్యలు పెంచడం); రెవల్యూషన్స్(ఉదాహరణకు నీలి విప్లవం(బ్లూ రెవల్యూషన్- చేపల ఉత్పత్తిని పెంచడం), పరికరాలు-ఉపయోగాలు (ఉదాహరణకు అమ్మీటర్-విద్యుత్ ప్రవాహ బలాన్ని కొలిచే పరికరం) వంటి వివరాలు సేకరించుకోవాలి.

క్యూప, డీఐ

- గణితంపై పట్టున్న అభ్యర్థులకు క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, డేటా ఇంటర్‌ప్రిటేషన్, మెంటల్ ఎబిలిటీ, రీజనింగ్ తేలిగ్గా ఉంటాయి. హైస్కూల్ స్థాయి మ్యాథమెటిక్స్‌లోని ప్రాథమిక అంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఈ విభాగాల్లో మంచి మార్కులు పొందొచ్చు. అర్థ మెటిక్‌కు సంబంధించి పర్సంటేజెస్, యావరేజెస్, రేషియో-ప్రపోర్షన్, ప్రాఫిట్-లాస్, సింపుల్-కాంపౌండ్ ఇంట్రెస్ట్, టైమ్-వర్క్, టైమ్-డిస్టెన్స్, పర్ముటేషన్స్- కాంబినేషన్స్, ప్రాబబిలిటీ, మిక్షర్ అండ్ అలిగేషన్స్, పార్టనర్‌షిప్‌పై దృష్టిపెట్టాలి. జామెట్రీ, ఆల్జీబ్రా, ట్రిగనోమెట్రీ, కోఆర్డినేట్ జామెట్రీ, మెన్సురేషన్ టాపిక్స్‌లో ప్రాథమిక సూత్రాల ద్వారా సదరు అంశాల నుంచి వచ్చే ప్రశ్నలకు సమాధానాలు గుర్తించే వీలుంది.
- డేటాఇంటర్‌ప్రిటేషన్(డీఐ)లో పట్టికలు, గ్రాఫ్‌ల రూపంలో ఉండే సమాచారాన్ని క్రోడీకరించి.. ఆయా గ్రాఫ్‌ల కింద ఇచ్చే ప్రశ్నలను పరిష్కరించాలి. డీఐ ప్రశ్నలు పర్సంటేజెస్, యావరేజెస్, రేషియో ప్రపోర్షన్ వంటి అర్థమెటిక్ చాప్టర్ల మేళవింపుగా ఉంటాయి. డేటా ఇంటర్‌ప్రిటేషన్‌లో పట్టు కోసం టేబుల్స్, బార్ చార్టులు, పై చార్టులు మొదలైన వాటిని విస్తృతంగా ప్రాక్టీస్ చేయాలి.

మెంటల్ ఎబిలిటీ, రీజనింగ్

కోడింగ్, డీ-కోడింగ్, నంబర్ సిరీస్, పోలికలు, ర్యాంకింగ్, రక్త సంబంధాలు, సీటింగ్ అరేంజ్‌మెంట్స్, వెన్ చిత్రాలు, పజిల్స్, క్యాలెండర్, గడియారాలు, రేఖాచిత్రాల గణన, తీర్మానాలు(సిలాయిజమ్స్), దిక్కులు, పాచికలు, దీర్ఘఘనం, చిహ్నాలు, వర్డ్ ఫార్మేషన్, గణిత గుర్తులు, దత్తాంశ విశ్లేషణలను బాగా ప్రాక్టీస్ చేయాలి.

జనరల్ ఇంగ్లిష్

రీడింగ్ కాంప్రెహెన్షన్, యాంటానిమ్స్, సినానిమ్స్, స్పాటింగ్ ద ఎర్రర్స్‌పై దృష్టిపెట్టాలి. వీటితోపాటు స్పెల్లింగ్స్, కరెక్షన్ ఆఫ్ సెంటెన్సెస్, టెన్సెస్, ప్రిపోజిషన్స్, యాక్టివ్ అండ్ పాసివ్ వాయిస్, వొకాబ్యులరీ, రీ రైటింగ్ ద సెంటెన్స్, రీ అరెంజ్ ది సెంటెన్స్, ఆల్ఫాబెటికల్ ఆర్డర్, బేసిక్ ఇంగ్లిష్ గ్రామర్ నిబంధనలు ప్రాక్టీస్ చేయాలి. టెన్సెస్, సెంటెన్స్ ఫార్మేషన్, యాక్టివ్-పాసివ్ వాయిస్, కాంప్లెక్స్ సెంటెన్సెస్ వంటి ముఖ్యాంశాలపై ఎక్కువగా దృష్టిసారించాలి. రీడింగ్ కాంప్రెహెన్షన్, వొకాబ్యుల రీల్లోనూ పూర్తిస్థాయిలో నైపుణ్యం పొందాలి.

ఆర్థిక అంశాలు

- భారత, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సర్వేలు, కేంద్ర బడ్జెట్, ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లను కీలకంగా భావించాలి. జాతీయాదాయం, దాని ముఖ్య భావనలను అర్థం చేసుకోవాలి. స్థూల దేశీయ ఉత్పత్తి, స్థూల జాతీయోత్పత్తి, నికర దేశీయ ఉత్పత్తి, నికర జాతీ యోత్పత్తి భావనల గురించి తెలుసుకోవాలి. జాతీయ ఆదాయ ధోరణులు, ఆదాయాన్ని ఎలా లెక్కిస్తారు?, రంగాలు ఏంటి, మానవాభివృద్ధి సూచీ, పేదరికం, నిరుద్యోగం- ప్రభుత్వ పథకాలు, భారత దేశ ప్రణాళికలు, ప్రణాళిక రచనలు - సంబంధించిన సంస్థలు, ప్రణాళిక సంఘం, జాతీయాభివృద్ధి మండలి, పంచవర్ష ప్రణాళికలు-వ్యూహాలు-కాలం- ప్రత్యేకతలు, నీతి ఆయోగ్ వంటి ముఖ్యమైన అంశాలను చదువుకోవాలి.
- ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక వ్యవస్థకు సంబంధించి లోతైన అధ్యయనం అవసరం. వ్యవసాయ రంగం, సేవారంగం, పారిశ్రామిక రంగ

జాబ్స్

సీఐటీడీ

హైదరాబాద్‌లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్(సీఐటీడీ) కింది పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. సీనియర్ ఇంజనీర్ ఒకటి, ఇంజనీర్ ఏడు, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఒకటి మొత్తంగా తొమ్మిది ఖాళీలు ఉన్నాయి. ఒప్పంద ప్రాతిపదిక వీటిని భర్తీ చేయనుంది. పోస్టును అనుసరించి సంబంధిత ఇంజనీరింగ్ డిగ్రీ(ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్/మెకానికల్/ప్రొడక్షన్/మాన్యుఫాక్చరింగ్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆసక్తి ఉన్నవారు ఆఫ్‌లైన్ ద్వారా ప్రకటన వెలువడిన 60 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

చిరునామా: The Principal Director, C.I.T.D., Hyderabad - 500037. **వెబ్‌సైట్:** https://www.citdindia.org/

ఎన్ఎఫ్ఎల్

నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఇంజనీర్లు, మేనేజర్ల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రొడక్షన్, మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సివిల్, ఫైర్ అండ్ సేఫ్టీ విభాగాల్లో మొత్తం 40 ఖాళీలు ఉన్నా యి. సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో బీఈ/బీటెక్/బీఎస్సీ(ఇంజనీరింగ్) పూర్తిచేసినవారు దరఖాస్తు కు అర్హులు. ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారం గా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఆసక్తిఉన్నవారు సెప్టెంబరు 25లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

చిరునామా: చీఫ్ మేనేజర్(హెచ్ఆర్), నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్, ఎ-11, సెక్టార్ 24, గౌతమ్ బుద్ధా నగర్, నోయిడా - 201301.

వెబ్‌సైట్: www.nationalfertilizers.com

సీసీఐలో 25న వాక్ ఇన్ ఇంటర్వ్యూ

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) వరంగల్ బ్రాంచ్ సెప్టెంబర్ 25న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది. సెమి స్కిల్డ్/ అన్ స్కిల్డ్ సిబ్బందిని రోజువారి వేతనంపై తాత్కాలిక ప్రాతిపదికన నియమించేందుకు ఈ నోటిఫికేషన్‌ను ఉద్దేశించారు. పదో తరగతి ఉత్తీర్ణులు సెమి స్కిల్డ్, ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులు అన్ స్కిల్డ్ పోస్టులకు అర్హులు. అవసరాన్ని అనుసరించి సిబ్బందిని తీసుకుంటారు. ఆ రోజున ఉదయం పది నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు డౌన్‌లోడు చేసుకొని వివరాలను నింపాలి. దానికితోడు నిర్దేశిత సర్టిఫికెట్లను కూడా తీసుకుని ఇంటర్వ్యూకు హాజరుకావాలి. తెలంగాణలోని జిల్లాల పరిధిలోని జిపి ఫ్యాక్టరీల్లో నియామకానికి ఈ ప్రకటనను ఉద్దేశించారు. వివరాలకు జిల్లాల వారీగా వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, మహబూబాబాద్ (ఫోన్ నెం: 9494240229), జనగామ (9441082744), ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట(9437201950), కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల (7972947457), సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి (9960916704), ములుగు, భూపాలపల్లి, పెద్దపల్లి (9490916779) నంబర్లలో సంప్రదించవచ్చు.

వెబ్‌సైట్:https://cotcorp.org.in/WriteReadData /PDF/35%2042%206048Temp.staff%20walk%20in%20interview%202020-21%20application-converted.pdf

గ్రామీణ విద్యార్థులకు అత్యున్నత స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలనే ఉన్నత ఆశయంతో ఏర్పాటైన విద్యాసంస్థ రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్(ఆర్‌జీకేయూటీ). తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ జిల్లా బాసరలో ఇది ఉంది. ఈ సంస్థ ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన అడ్మిషన్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

గ్రామీణ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ బీటెక్

కోర్సు వివరాలు

ఆర్‌జియుకెటి అందిస్తున్న ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ కోర్సు రెండు కేటగిరీలుగా ఉంటుంది. మొదటిది ప్రీ యూనివర్సిటీ కోర్సు, రెండోది బీటెక్.

- **ప్రీ యూనివర్సిటీ కోర్సు:** ఇది రెండేళ్ల ఎంపీసీ కోర్సు. ఇందులో మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, తెలుగు/సంస్కృతం సబ్జెక్టులు ఉంటాయి. తెలుగేతర విద్యార్థులకు మాత్రమే సంస్కృతం బోధిస్తారు.
- **బీటెక్:** నాలుగేళ్ల ఇంజనీరింగ్ కోర్సులో కెమికల్ ఇంజనీరింగ్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్, మెకానికల్ ఇంజనీరింగ్ డిసిప్లిన్‌లను ఆఫర్ చేస్తోంది.

అర్హతలు - ఎంపిక

- పదో తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైనవారు దరఖాస్తుకు అర్హులు. అయితే విద్యార్థి మొదటి యత్నంలోనే టెన్త్ పాసై ఉండాలి. 2020 డిసెంబర్ 31 నాటికి 18 సంవత్సరాలు నిండి ఉండకూడదు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 21 సంవత్సరాలు నిండి ఉండరాదు.
- టెన్త్‌లో సాధించిన మెరిట్ అంటే గ్రేడ్ పాయింట్ యావరేజ్(జిపిఎ) అలాగే ప్రతి సబ్జెక్టులో పొందిన గ్రేడ్ ఆధారంగా కోర్సులోకి విద్యార్థుల ఎంపిక ఉంటుంది. మొత్తం సీట్లలో 85 శాతం సీట్లను లోకల్ అభ్యర్థులకు మిగిలిన 15 శాతం సీట్లను నాన్ లోకల్ విద్యార్థులకు కేటాయిస్తారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్లను కూడా పాటిస్తారు.

వార్షిక ఫీజు

కోర్సు వార్షిక ఫీజు రూ.37,000. ఇందులోనే ప్రతి సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజు రూ.500 కూడా కలిసి ఉంటుంది. తెలంగాణ, ఏపీ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ఈ ఫీజు వర్తిస్తుంది. అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్యూషన్ ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు పొందిన వర్గాల విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. అంతేకాకుండా అడ్మిషన్ సమయంలో ప్రతి విద్యార్థి రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.1000 (ఎస్సీ / ఎస్టీలు రూ.500), రిఫండ్‌బుల్ కాషన్ డిపాజిట్ రూ.2000, మెడికల్ ఇన్సూరెన్స్ రూ.500 చెల్లించాల్సి ఉంటుంది.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాలు జతచేసి స్పీడ్ పోస్ట్ / రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి.
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** సెప్టెంబరు 16
- **చివరి తేదీ:** అక్టోబరు 3
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేదీ:** అక్టోబరు 6
- **దరఖాస్తు ఫీజు:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓసీ, బీసీ అభ్యర్థులకు రూ.200. (ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150).
- **చిరునామా:** The Convener, Rajiv Gandhi University of Knowledge Technologies, Basar, Nirmal District, Telangana State - 504107.
- **వెబ్‌సైట్:** www.admissions.rgukt.ac.in/ www.rgukt.ac.in

IIIT BASARA

పదోతరగతి, ఇంటర్ కోర్సుల్లో ఓపెన్ స్కూల్ ప్రవేశాలు

ముఖ్య సమాచారం

- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 10
- అడ్మిషన్ ఫీజు చెల్లించేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 15
- దరఖాస్తు కాపీ సమర్పణకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
- వెబ్‌సైట్: apopenschool.org



ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ నోటిఫికేషన్ - 2020 విడుదల చేసింది. పదోతరగతి, ఇంటర్మీడియెట్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. దూర విద్యా విధానంలో తరగతులు ఉంటాయి. ఈ కోర్సులు పూర్తిచేసినవారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు అవుతారు. ఇంజనీరింగ్, మెడిసిన్, అగ్రికల్చర్, లా కోర్సులూ చదువుకోవచ్చు. చిన్న ఉద్యోగం చేసుకుంటూ ప్రమోషన్ కోసం ప్రయత్నిస్తున్నవారికి, చదువు మధ్యలో ఆపేసి మళ్లీ చదవాలనుకొనే వారికి ఇది చక్కని అవకాశం.

పదోతరగతి

- అర్హత: నిర్దిష్ట విద్యార్హత ఏమీ అవసరం లేదు. ఆగస్టు 31 నాటికి 14 ఏళ్ల వయసు ఉండాలి.
- ఏ పాఠశాలలో చదవని అభ్యర్థులు మున్సిపల్ అథారిటీ / తహసీల్దార్ / సంబంధిత జిల్లా అధికారి జారీచేసిన జనన ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలి. పదోతరగతి చదవగలమనే స్వీయ ధృవీకరణ పత్రాన్ని కూడా దరఖాస్తుకు జతచేయాలి. కొంతకాలం పాఠశాలకు వెళ్లినవారు మాత్రం సంబంధిత టీసీ / రికార్డు షీట్ పత్రాలు దాఖలు చేయాల్సి ఉంటుంది.
- జిల్లా పరిషత్ / మునిసిపల్ / గుర్తింపు పొందిన ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన స్టడీ కేంద్రాల్లో ప్రవేశం కల్పిస్తారు.
- సైచదువులు చదవాలనుకొనేవారు మేథ్స్, సైన్స్, సోషల్, ఇంగ్లీష్, ఏదైనా ఒక లాంగ్వేజ్ ఎంచుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.
- రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.100
- అడ్మిషన్ ఫీజు: జనరల్ అభ్యర్థులకు రూ.1300; ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, దివ్యాంగులు, మహిళలకు రూ.900

ఇంటర్మీడియెట్

- అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. రెగ్యులర్ ఇంటర్మీడియెట్, పన్నెండో తరగతి ఫెయిల్ అయినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆగస్టు 31 నాటికి 15 ఏళ్ల వయసు ఉండాలి.
- పదోతరగతి / మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్ కాపీలు రెండింటిని దరఖాస్తుకు జతచేయాలి.
- సైన్స్ అభ్యర్థులకు జూనియర్ కాలేజీల్లో ప్రవేశం కల్పిస్తారు. మిగిలినవారందరూ ప్రభుత్వ / గుర్తింపు పొందిన కళాశాలల్లో ఏర్పాటు చేసిన అధ్యయన కేంద్రాల్లో చేరాల్సి ఉంటుంది.
- ద్వితీయ శ్రేణి మార్కులతో ఈ కోర్సు పూర్తిచేసినవారు డీఈఈసెట్ రాసుకోవచ్చు.
- అధ్యయన ప్రణాళికలో ఇచ్చిన సబ్జెక్టుల నుంచి కనీసం అయిదింటిని ఎంచుకోవాలి.
- రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200
- అడ్మిషన్ ఫీజు: జనరల్ అభ్యర్థులకు రూ.1400; ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, దివ్యాంగులు, మహిళలకు రూ.1100

అనంతపురంలో సీనియర్ రెసిడెంట్ పోస్టులు

అనంతపురం జిల్లా సర్వజన ఆసుపత్రి ఆధ్వర్యంలోని వైద్య కళాశాల స్పెషలిస్టుల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. వివిధ వైద్య విభాగాల్లో సీనియర్ రెసిడెంట్ల ఖాళీలు భర్తీ చేయనున్నారు. అకడమిక్ ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

అర్హతలు

- అభ్యర్థులు సంబంధిత స్పెషలైజేషన్‌లో ఎంఎస్ / ఎండీ పూర్తిచేసి ఉండాలి. డీఎన్‌బీ అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు విధానం

- అర్హులైన అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకొని పూర్తిగా నింపాలి.
- విద్యార్హతలు, ఇతర టెక్నికల్ అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు ఒక్కోదానికి మూడు కాపీలు దరఖాస్తుకు జతచేసి ఇంటర్వ్యూకి తీసుకువెళ్లాలి.
- సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ థియరీ పరీక్షలో సాధించిన స్కోరు ఆధారంగా పోస్టింగు ఖరారు చేస్తారు.

ఖాళీల వివరాలు

- మొత్తం 34 పోస్టులు ప్రకటించారు. వీటిలో జనరల్ మెడిసిన్ 6, పీడియాట్రిక్స్ 4, అనెస్థీషియా 4, టీబీ సీడీ 1, రేడియాలజీ 4, జనరల్ సర్జరీ 4, ఆర్థోపెడిక్స్ 1, ఆప్తల్మాలజీ 2, ఈఎన్‌టీ 1, సైకియాట్రీ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 6 ఖాళీలు ఉన్నాయి.

ముఖ్య సమాచారం

- ఇంటర్వ్యూలు ప్రారంభం: సెప్టెంబరు 15
- ఇంటర్వ్యూలకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
- వేదిక: ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల, అనంతపురం
- వెబ్‌సైట్: ananthapuramu.ap.gov.in

విబర్స్

మంచి మాట
నీకు చదవడం తెలిస్తే ప్రతి మనిషీ ఒక పుస్తకమే.

ప్రతిభ

శభాష్ విజయ్!

ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే పిల్లలు అద్భుతాలు సృష్టిస్తారు. ఇందుకు మంచి ఉదాహరణ కర్ణాటకలోని ధార్వాడ్‌కు చెందిన చిన్మయ్ విజయ్‌కుమార్ కిట్టూర్.

- ఈ తొమ్మిదేళ్ల బాలుడు 9 నిమిషాల 10 సెకన్ల సమయంలో 2 నుంచి 50 వరకు మ్యాథ్స్ టేబుల్స్‌ను గడగడా చెప్పేశాడు. ఎక్కడా తడుముకోకుండా, తప్పులు చెప్పకుండా ఆ సమయంలో పూర్తి చేశాడు.
- ఆ చిన్నారి తన ప్రతిభతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులోనూ స్థానం సంపాదించాడు.
- ఐదేళ్ల వయసు నుంచే ప్రాక్టీస్ చేయడం మొదలుపెట్టిన విజయ్ అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తానని అంటున్న విజయ్‌కి మనమూ ఆల్ ద బెస్ట్ చెబుదామా!

ఏ భాగం ఎక్కడ?



దారి కనుక్కోండి?

బొమ్మ గీయండి!



డైలీ సుడోకు - 486

		1		4				
			3				6	
	4		5			9	8	2
	5	8	1					9
	7			3			2	
1					2	7	5	
3	8	4			9		7	
7					3			
				5		8		

సుడోకు - 485 సమాధానం

3	9	4	7	8	6	1	5	2
7	6	2	4	5	1	3	9	8
1	8	5	3	9	2	4	7	6
4	7	6	5	1	3	8	2	9
2	1	3	9	7	8	5	6	4
8	5	9	2	6	4	7	1	3
5	4	7	8	2	9	6	3	1
9	3	1	6	4	5	2	8	7
6	2	8	1	3	7	9	4	5

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
బుధవారం
16-9-2020

క్లర్క్ కొలువుల పిలుపు

లక్షలాది మంది ఆసక్తిగా ఎదురుచూసిన నోటిఫికేషన్ విడుదలైంది. ఇటీవల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ పర్సనల్ సెలక్షన్(ఐబీపీఎస్). 1557 క్లర్క్ కొలువుల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. తాజాగా పోస్టుల సంఖ్యను 2557కు పెంచింది. ఈ నేపథ్యంలో అభ్యర్థులకు ఉపయోగపడేలా ఐబీపీఎస్ క్లర్క్ పోస్టుల ఎంపిక ప్రక్రియ, పరీక్ష విధానం, సిలబస్, ప్రిపరేషన్ గైడెన్స్...



బ్యాంక్ జాబ్స్

- 2557 క్లర్క్ పోస్టులను భర్తీ చేయనున్న ఐబీపీఎస్
- రెండంచెల్లో ప్రిలిమ్స్, మెయిన్ ద్వారా ఎంపిక ప్రక్రియ
- దరఖాస్తులకు చివరి తేదీ: 23.09.2020

ప్రతి విభాగానికి కేటాయించిన సమయం 20 నిమిషాలు. అంటే.. మొత్తంగా ప్రిలిమ్స్ పరీక్ష 100 ప్రశ్నలు-100 మార్కులకు గంట వ్యవధిలో నిర్వహిస్తారు. నెగిటివ్ మార్కుల విధానం ఉంది. ప్రతి పొరపాటు సమాధానానికి 0.25 మార్కుల కోత విధిస్తారు. అభ్యర్థి ప్రతి విభాగంలో అర్హత సాధించాల్సి ఉంటుంది. ఐబీపీఎస్ నిర్దేశించిన కటాఫ్ స్కోర్ దాటిన అభ్యర్థులను మాత్రమే భాళీలకు అనుగుణంగా షార్ట్‌లిస్ట్ చేసి మెయిన్ పరీక్షకు అనుమతిస్తారు.

- **మెయిన్ పరీక్ష:** మెయిన్ పరీక్షలో నాలుగు విభాగాలు ఉంటాయి. జనరల్/ఫైనాన్షియల్ అవేర్‌నెస్ 50 ప్రశ్నలు-50 మార్కులకు 35 నిమిషాల వ్యవధి; జనరల్ ఇంగ్లిష్ 40 ప్రశ్నలు-40 మార్కులు 35 నిమిషాల వ్యవధి;రీజనింగ్ ఎబిలిటీ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ 50 ప్రశ్నలు-60 మార్కులు 45 నిమిషాల వ్యవధి; క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ 50 ప్రశ్నలు-50 మార్కులు 45 నిమిషాల వ్యవ ధిలో.. అంటే మొత్తంగా మెయిన్ పరీక్ష 190 ప్రశ్నలు-200 మార్కులకు 160 నిమిషాల వ్యవధిలో జరుగుతుంది. నెగిటివ్ మార్కుల విధానం ఉంది. ప్రతి పొరపాటు సమాధానానికి 0.25 మార్కుల కోత విధిస్తారు.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 2557
- **తెలుగు రాష్ట్రాల్లో భాళీలు:** ఆంధ్రప్రదేశ్-85, తెలంగాణ-62.
- **అర్హత:** ఏదైనా బ్యాచిలర్ డిగ్రీతో దరఖాస్తు చేసుకోవచ్చు.
- **వయసు:** కనీస వయసు 20 సంవత్సరాలు కాగా, గరిష్ట వయసు 28 ఏళ్లు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీ(నాన్ క్రీమిలేయర్)లకు మూడేళ్లు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పదేళ్ల వయోసడలింపు ఉంటుంది.
- **భాగస్వామ్య బ్యాంకులు:** బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, యూకో బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

పోటీ ఎక్కువే

అత్యధిక మంది పోటీ పడే పరీక్షల్లో ఐబీపీఎస్ క్లర్క్ ఎగ్జామినేషన్ ఒకటి. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కొలువే లక్ష్యంగా ఏటా లక్షల మంది ప్రిపరేషన్ సాగిస్తున్నారు. ఎస్‌బీఐ, ఐబీపీఎస్ పీవో తదితర పోస్టుల కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు సైతం ఐబీపీఎస్ క్లర్క్ పోస్టులకు దరఖాస్తు చేసుకుంటారు. కాబట్టి పోటీ గట్టిగా ఉండే అవకాశముంది.అభ్యర్థులు అందుకుతగ్గట్టు ప్రిపరేషన్ సాగించాలి.

ఎంపిక ప్రక్రియ

ఐబీపీఎస్ క్లర్క్ పోస్టులకు ఎంపిక ప్రక్రియలో రెండు దశలు.. ఆన్‌లైన్ ప్రిలిమినరీ పరీక్ష, ఆన్‌లైన్ మెయిన్ పరీక్ష ఉంటాయి. ఆన్‌లైన్ ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులను మెయిన్ పరీక్షకు అనుమతిస్తారు. మెయిన్‌లో సాధించిన ప్రతిభ ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది. ఈ సంవత్సరం ప్రిలిమినరీ పరీక్షను మూడు రోజుల్లో నిర్వహించనుండగా.. మెయిన్ మాత్రం ఒకే రోజులో జరుగుతుంది.

పరీక్ష విధానం

- **ప్రిలిమినరీ పరీక్ష:** ఆబ్జెక్టివ్ తరహాలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షలో మూడు విభాగాలు ఉంటాయి. ఇంగ్లిష్ లాంగ్వేజ్ 30 ప్రశ్నలు-30 మార్కులకు; న్యూమరికల్ ఎబిలిటీ 35 ప్రశ్నలు-35 మార్కులకు; రీజనింగ్ ఎబిలిటీ 35 ప్రశ్నలు- 35 మార్కులకు జరుగుతుంది.

కీలక సూచనలు

- పరీక్ష విధానం, సిలబస్‌పై అవగాహనతో ప్రణాళికబద్ధంగా ప్రిపేరవ్వాలి.
- సెక్షనల్ కటాఫ్‌ను దృష్టిలో పెట్టుకొని.. ప్రతి విభాగానికీ ప్రాధాన్యం ఇవ్వాలి.
- రోజూ షెడ్యూల్ ప్రకారం ప్రిపరేషన్ సాగించాలి. అప్పుడే సన్నద్ధతపై విశ్లేషణకు అవసరమైన సమయం దొరుకుతుంది.
- టైమ్ మేనేజ్‌మెంట్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. బ్యాంకు పరీక్షల్లో కచ్చితత్వం, వేగం కీలకంగా నిలుస్తాయి. పరీక్షలో సెక్షనల్ టైమింగ్ ఉంది. కాబట్టి అభ్యర్థులు స్టాప్ వాచ్ పెట్టుకొని ప్రాక్టీస్ చేయడం లాభిస్తుంది.
- ప్రతి ఛాప్టర్ పూర్తయిన తర్వాత రివిజన్ చేయాలి.
- గత ప్రశ్నపత్రాల సాధనతోపాటు మాక్‌టెస్టులకు హాజరవ్వాలి.
- ప్రామాణిక పుస్తకాలు, మెటీరియల్‌ను ప్రిపరేషన్‌కు వినియోగించాలి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 23,2020
- **ప్రిలిమినరీ పరీక్ష హాల్ టిక్కెట్ల డౌన్‌లోడ్ ప్రారంభం:** నవంబరు 18
- **ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామ్:** డిసెంబరు 5, 12, 13 తేదీలు
- **ఫలితాల వెల్లడి:** డిసెంబరు 31,2020
- **మెయిన్ హాల్ టిక్కెట్ల జారీ:** జనవరి 12, 2021
- **మెయిన్ ఎగ్జామినేషన్:** జనవరి 24, 2021
- **ప్రొవిజనల్ అలాట్‌మెంట్:** ఏప్రిల్ 1, 2021.
- **ఫీజు:** రూ.850; ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ: రూ.175
- **వెబ్‌సైట్:** https://www.ibps.in

బెల్‌లో ఉద్యోగాలు

- **దరఖాస్తులకు చివరి తేది:** సెప్టెంబర్ 27

ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బెల్).. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ పరిధిలోని 'బెల్' దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న తమ యూనిట్లలో భాళీల భర్తీకి ఎంపిక ప్రక్రియకు చేపడుతుంది. ఇందులో భాగంగా ట్రైనీ ఇంజనీర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 147
- **పోస్టుల వివరాలు:** » ఇంజనీరింగ్ సర్వీస్ డివిజన్-37 » సాఫ్ట్‌వేర్ డివిజన్-108 పోస్టులు.
- **ప్రాంతాల వారీగా పోస్టుల సంఖ్య:** » ట్రైనీ ఇంజనీర్-54 పోస్టులు (బెంగుళూరు) » ప్రాజెక్ట్‌ఇంజనీర్-33 పోస్టులు(బెంగళూరు/హైదరాబాద్) » ప్రాజెక్ట్ ఇంజనీర్-22పోస్టులు(బెంగళూరు/చాందీపూర్) » ప్రాజెక్ట్‌ఇంజనీర్(1)-37 (హైదరాబాద్, వైజాగ్, చెన్నై, పుదుచ్చేరీ, కొచ్చి, కోల్‌కత్తా, ముంబై, న్యూఢిల్లీ, లక్షద్వీప్ అండమాన్ నికోబార్ తదితర).

ఇంజనీరింగ్ జాబ్స్

అర్హతలు

- ట్రైనీ ఇంజనీర్-ఎస్‌డీ-బీఈతో దరఖాస్తు చేసుకోవాలనుకునే జనరల్ అభ్యర్థులు కంప్యూటర్ సైన్స్‌లో బీఈ/బీటెక్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/ దివ్యాంగులు ఉత్తీర్ణులైతే సరిపోతుంది.
- ప్రాజెక్ట్ ఇంజనీర్-ఎస్-బీఈతో దరఖాస్తు చేసుకునే వారు మెకానికల్/కంప్యూటర్ సైన్స్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్/ఎలక్ట్రానిక్ అండ్ టెలి కమ్యునికేషన్)లో ప్రథమ శ్రేణిలో బీఈ/బీటెక్ పూర్తిచేసి ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/ దివ్యాంగులు ఉత్తీర్ణులైతే సరిపోతుంది.
- ప్రాజెక్ట్ ఇంజనీర్(1)-ఈ పోస్టుకు దరఖాస్తుకు చేసుకునే వారు సివిల్/ఈఈఈ /మెకానికల్ బీఈ/బీటెక్ ఇంజనీరింగ్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు ఉత్తీర్ణులైతే సరిపోతుంది.
- గేట్ స్కోర్ లేని ఇంజనీరింగ్ విద్యార్థులు కూడా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

వయసు

ట్రైనీ ఇంజనీర్‌కు 25ఏళ్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్ పోస్టుకు 28ఏళ్లకు మించకుండా ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు 10ఏళ్ల వయోపరిమితిలో సడలింపు ఇస్తారు.

వేతనాలు

ట్రైనీ ఇంజనీర్ అభ్యర్థులకు మొదటి ఏడాది రూ.25 వేలు, రెండో ఏడాది రూ.28 వేలు, మూడో ఏడాది రూ.31వేలు వేతనంగా చెల్లిస్తారు. అలాగే ప్రాజెక్ట్ ఇంజనీర్‌కు మొదటి ఏడాది రూ.35 వేలు, రెండో ఏడాది రూ.40 వేలు, మూడో ఏడాది రూ.45 వేలు, నాల్గో ఏడాది రూ.50 వేలు వేతనంగా చెల్లిస్తారు.

దరఖాస్తు ఫీజు

ట్రైనీ ఇంజనీర్ పోస్టుకు రూ.200; అలాగే ప్రాజెక్ట్ ఇంజనీర్ పోస్టులకు రూ.500 దరఖాస్తు ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ

అకడమిక్‌గా సాధించిన మెరిట్, పని అనుభవం, ఇంటర్వ్యూల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ముఖ్యమైన సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరితేదీ:** 27.09.2020
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** https://bel-india.in

ప్రిపరేషన్ ఇలా

క్లర్క్ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులు రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లను స్కోరింగ్ సెక్షన్లుగా పరిగణించాలి. క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేయాలి. ఇంగ్లిష్, జనరల్ అవేర్‌నెస్,కంప్యూటర్ నాలెడ్జ్ విభాగాల కోసం ప్రాక్టీస్‌తోపాటు న్యూస్ పేపర్లు, జర్నల్స్, మ్యాగజీన్‌లను చదవాలి. కరెంట్ అఫైర్స్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలి.

రీజనింగ్ ఎబిలిటీ

ఇది కీలక విభాగం. అభ్యర్థులు దీన్ని క్రమపద్ధతిలో ప్రాక్టీస్ చేయాలి. ప్రిపరేషన్ పరంగా లాజికల్ రీజనింగ్‌తో పోల్చితే అనలిటికల్ రీజనింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రాక్టీస్‌తోపాటు సరైన స్పీడ్‌తో చేయగలిగినప్పుడే రీజనింగ్ ప్రశ్నలను సాధించగలం. కాబట్టి రోజూ నిర్దిష్ట సమయాన్ని రీజనింగ్ ప్రాక్టీస్ కోసం కేటాయించాలి. అలాగే మాక్ టెస్టులకు హాజరవ్వడం, బ్యాంకు పరీక్షల్లో అడిగిన గత ప్రశ్నలను సాధించడం చేయాలి.

- **కీలక టాపిక్స్:** » ప్రాబ్లమ్ సాల్వింగ్ » బ్లడ్ రిలేషన్స్ » కోడింగ్ అండ్ డీకోడింగ్ » లెటర్ అండ్ సింబల్ సిరీస్ » సిలాజిమ్స్ » డైరెక్షన్స్ తదితరాలు.

జనరల్ అవేర్‌నెస్

- బ్యాంకు పరీక్షల్లోనే అత్యధిక స్కోరింగ్ విభాగం ఇది. ఇతర సెక్షన్లతో పోల్చితే సులభంగానూ ఉంటుంది. ఇందులో అధిక మార్కులు సాధించాలంటే మాత్రం అంతర్జాతీయ, జాతీయ సమకాలీన అంశాలపై పట్టు సాధించడం తప్పనిసరి. దీనికోసం న్యూస్ పేపర్లు, టెలివిజన్ ఛానెళ్లు, సోషల్ మీడియాను అనుసరించాలి. భారత్‌కు సంబంధించిన కరెంట్ అఫైర్స్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ విభాగాలకు సంబంధించిన వార్తలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి.
- **కీలక టాపిక్స్:** » ఇండియన్ ఎకానమీ » ఫైనాన్స్ » ప్రిన్సిపుల్స్ ఆఫ్ ఇన్సూరెన్స్ » కరెంట్ అఫైర్స్ » బ్యాంకింగ్ పదాలు, నిర్వచనాలు » మార్కెటింగ్ వంటివి.

ఇంగ్లిష్ లాంగ్వేజ్

- ఇంగ్లిష్‌పై ప్రాథమిక పట్టుతో ఈ విభాగంలో రాణించవచ్చు. అభ్యర్థులు సెంటెన్స్ అరేంజ్‌మెంట్స్, వర్డ్స్ రీ అరేంజ్‌మెంట్ ఇన్ సెంటెన్సెస్ తదితర నైపుణ్యాలతో ఈ విభాగంలో మంచి మార్కులు పొందవచ్చు. అలాగే గ్రామర్ నైపుణ్యాలు తప్పనిసరి. ప్రాక్టీస్ ద్వారా గ్రామర్‌పై పట్టు సాధించొచ్చు. క్రమం తప్పకుండా రాయడం, చదవడం చేస్తే ఇంగ్లిష్‌పై ప్రాథమిక అవగాహన లభిస్తుంది.
- **కీలక టాపిక్స్:** » వొకాబ్యులరీ » సినానిమ్స్ » ఆంటోనిమ్స్ » స్పెల్లింగ్స్ » వర్డ్ ఫార్మేషన్ » గ్రామర్ » టెన్సెస్ రూల్స్ తదితరాలు.

క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్

- ఈ విభాగం అభ్యర్థి న్యూమరికల్ సామర్థ్యాన్ని పరీక్షిస్తుంది. వాస్తవ పరిస్థితులకు సంబంధించిన ప్రాబ్లమ్ సాల్వింగ్ ప్రశ్నలు ఇందులో అడుగుతారు. క్యాల్కులేషన్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ నైపుణ్యాలను పరీక్షించేలా ప్రశ్నలు వస్తాయి. క్రమంతప్పకుండా ఆన్‌లైన్ క్విజ్‌లకు హాజరవ్వడం ద్వారా ఈ విభాగానికి అవసరమైన సన్నద్ధత లభిస్తుంది. ■ **ముఖ్య టాపిక్స్:** » రేషియో అండ్ ప్రపోర్షన్ » డేటాఇంటర్‌ప్రిటేషన్ » పర్సంటేజెస్ » యావరేజెస్ » క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్ వంటివి.

కంప్యూటర్ నాలెడ్జ్

- సిలబస్ పరంగా ఇది స్కోరింగ్ విభాగం. అభ్యర్థులు కంప్యూటర్‌కు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానంతో ఈ సెక్షన్‌లో మంచి స్కోరు సాధించొచ్చు.
- **ముఖ్య టాపిక్స్:** » కంప్యూటర్ బేసిక్స్ » నెట్‌వర్క్ బేసిక్స్ » ఎంఎస్ వర్డ్ » ఎంఎస్ ఎక్సెల్ » జనరేషన్స్ ఆఫ్ కంప్యూటర్స్, ఇంటర్నెట్ తదితరాలు.

జాబ్ పాయింట్

ఐఐఐఎం, జమ్మూలో సైంటిస్ట్

జమ్మూలోని సీఎస్ఐఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్ (ఐఐఐఎం).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం భాళీల సంఖ్య:** 04
» **పోస్టుల వివరాలు:** సీనియర్ సైంటిస్ట్-03, సైంటిస్ట్-01. » **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఎంఈ/ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.10.2020
» **వెబ్‌సైట్:** https://www.iiim.res.in

దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్‌లో ప్రొఫిషియన్సీ ట్రెయినీ నర్సులు

మహారత్న కంపెనీ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా(సెయిల్)కు చెందిన దుర్గాపూర్‌లోని దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్.. కింది భాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టులు:** నర్సులకు ప్రొఫిషియన్సీ ట్రెయినింగ్
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 82
» **అర్హత:** బీఎస్సీ(నర్సింగ్)/డిప్లొమా(జీఎన్ఎం) ఉత్తీర్ణత, ఇంటర్న్ సర్టిఫికెట్.
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** dspintake@saildsp.co.in
» **దరఖాస్తులకు చివరి తేది:** 26.09.2020
» **వెబ్‌సైట్:** https://www.sail.co.in

ఐఐసీబీలో ప్రాజెక్ట్ స్టాఫ్

సీఎస్ఐఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ బయాలజీ(ఐఐసీబీ).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 19
» **పోస్టుల వివరాలు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో, సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసోసియేట్, రీసెర్చ్ అసోసియేట్, సీనియర్ రీసెర్చ్ ఫెలో తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ, మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, నెట్/గేట్ అర్హత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్,ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 25.09.2020
» **వెబ్‌సైట్:** http://www.career.iicb.res.in

పాన్ హాన్స్ లిమిటెడ్‌లో ఉద్యోగాలు

నోయిడాలోని పాన్‌హాన్స్ లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
» **పోస్టుల వివరాలు:** డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఫ్లైట్ సేఫ్టీ-02, సేఫ్టీ మేనేజర్-04, మేనేజర్(ఎఫ్ఓక్యూఏ)-01.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత, టెక్నికల్ లైసెన్సులు, పని అనుభవం ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:**head.hr@pawanhans.co.in
» **దరఖాస్తులకు చివరి తేది:** 25.09.2020
» **వెబ్‌సైట్:** www.pawanhans.co.in

సీసీఆర్‌హెచ్‌లో రీసెర్చ్ పర్సనల్

భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన న్యూఢిల్లీలోని సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి(సీసీఆర్‌హెచ్)..ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
» **పోస్టుల వివరాలు:** జూనియర్/సీనియర్ రీసెర్చ్ ఫెలో, రీసెర్చ్ అసోసియేట్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీహెచ్ఎంఎస్, మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 19.09.2020
» **వెబ్‌సైట్:** https://www.ccrhindia.nic.in

హెచ్‌పీసీఎల్‌లో కంపెనీ సెక్రటరీ

హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(హెచ్‌పీసీఎల్)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. » **పోస్టులు:** కంపెనీ సెక్రటరీ

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 02
» **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ)లో అసోసియేట్ మెంబర్‌షిప్, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** విద్యార్హత, అకడెమిక్ మార్కులు, అనుభవం, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 16.10.2020
» **వెబ్‌సైట్:** www.hindustanpetroleum.com

సీఆర్ రావు ఏఐఎంసీఎస్, హైదరాబాద్‌లో ఖాళీలు

హైదరాబాద్‌లోని సీఆర్ రావు అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్(ఏఐఎంసీఎస్).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్, సీనియర్ రీసెర్చ్ సైంటిస్ట్, రీసెర్చ్ సైంటిస్ట్.
» **విభాగాలు:** క్రిప్టోగ్రఫీ, క్రిప్టాఅనాలసిస్, హైపర్ ఫార్మెన్స్ కంప్యూటింగ్ అండ్ క్రిప్టాలజీ,క్వాంటమ్ క్రిప్టాఅనాలసిస్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, గేట్/నెట్ అర్హత ఉండాలి.
» **ఎంపిక విధానం:** పర్సనల్ ఇంటరాక్షన్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** dsttdf473@gmail.com
» **దరఖాస్తులకు చివరి తేది:** 29.09.2020
» **వెబ్‌సైట్:** https://www.iitp.ac.in/index.php/en-us

ఎన్ఐపీజీఆర్‌లో రీసెర్చ్ అసోసియేట్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జీనోమ్ రీసెర్చ్(ఎన్ఐపీజీఆర్).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 03
» **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ అసోసియేట్-02, సీనియర్ రీసెర్చ్ ఫెలో-01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి. » **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** jgk@nipgr.ac.in
» **దరఖాస్తులకు చివరి తేది:** 18.09.2020
» **వెబ్‌సైట్:** http://www.nipgr.ac.in/home/home.php

ఐఐటీ పాట్నాలో రీసెర్చ్ అసోసియేట్

పాట్నాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
» **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ అసోసియేట్-02, ఎస్ఆర్ఎఫ్/జేఆర్ఎఫ్-02, ప్రాజెక్ట్ అసోసియేట్/అసిస్టెంట్-01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, గేట్/నెట్ అర్హత ఉండాలి.
» **ఎంపిక విధానం:** పర్సనల్ ఇంటరాక్షన్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** dsttdf473@gmail.com
» **దరఖాస్తులకు చివరి తేది:** 29.09.2020
» **వెబ్‌సైట్:** https://www.iitp.ac.in/index.php/en-us

ఐజీఎన్‌టీయూలో టీచింగ్ పోస్టులు

అమర్‌కంటక్ (మధ్యప్రదేశ్)లోని ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజీఎన్‌టీయూ).. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 103
» **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్-22, అసోసియేట్ ప్రొఫెసర్-41, అసిస్టెంట్ ప్రొఫెసర్-40.
» **విభాగాలు:** ఇండియన్ హిస్టరీ,బయోటెక్నాలజీ, బిజినెస్ మేనేజ్‌మెంట్,కెమిస్ట్రీ,కామర్స్, కంప్యూటర్‌సైన్స్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్ తదితరాలు.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్/ ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 06.10.2020
» **దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరితేది:** 15.10.2020
» **వెబ్‌సైట్:** http://www.igntu.ac.in

ఐసర్, మొహాలీలో ప్రాజెక్ట్ అసోసియేట్

మొహాలీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐసర్)..తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
» **పోస్టుల వివరాలు:** సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్-02, ప్రాజెక్ట్ అసోసియేట్-04.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** covid19labr@iisermohali.ac.in
» **దరఖాస్తులకు చివరి తేది:** 19.09.2020
» **వెబ్

హైదరాబాద్‌లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్'(సీఐటీడీ) మొదట అయిదేళ్ళకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీనియర్ ఇంజనీర్ (ట్రైనింగ్): ఒక పోస్టు
ఇంజనీర్ (ప్రొడక్షన్/డిజైన్/ ట్రైనింగ్/ మార్కెటింగ్): ఏడు పోస్టులు
పిఎస్ టు ప్రిన్సిపల్ డైరెక్టర్: ఒక పోస్టు

సీఐటీడీ

(టైపింగ్ ఎర్రర్ కారణంగా ఈ రోజు పిఎస్ టు ప్రిన్సిపల్ డైరెక్టర్ అని కాకుండా, ప్రిన్సిపల్ డైరెక్టర్ అని పొరపాటున పబ్లిష్ అయింది)
మొత్తంగా తొమ్మిది ఖాళీలు ఉన్నాయి. పోస్టులన్నింటినీ ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు. పోస్టును అనుసరించి సంబంధిత ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక జరుగుతుంది. ఆసక్తి ఉన్నవారు 2020 సెప్టెంబర్ 28లోపు దరఖాస్తు చేసుకోవాలి.

చిరునామా: The Principal Director,
C.I.T.D., Hyderabad - 500037.
వెబ్‌సైట్: https://www.citdindia.org/

'మహీంద్రా'లో బీటెక్‌కు 18 వరకు గడువు

మహీంద్రా యూనివర్సిటీకి చెందిన ఎకోలే సెంట్రలే స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్(ఎంఇసి) ఆఫర్ చేసే నాలుగేళ్ళ బీటెక్‌లో చేరేందుకు ఈ నెల 18 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఏడు డిసిప్లిన్‌లలో కలిపి మొత్తం 400 సీట్లు ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్, కంప్యూటింగ్ అండ్ మేథమెటిక్స్ డిసిప్లిన్‌లు ఉన్నాయి. అర్హులైన విద్యార్థులకు ఆన్‌లైన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించి అందుబాటులో ఉన్న బ్రాంచీల్లో చేరేందుకు అవకాశం కల్పించనున్నారు. జెఇఇలో మెయిన్‌లో క్వాలిఫై అంటే జెఇఇ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత సాధించి ఉండాలి. లేదా వ్యాలిడ్ ఎస్ఎటి/ ఎసిటి స్కోర్ ఉండాలి. లేదా ఇంటర్‌లో 80 శాతం/ తత్సమాన గ్రేడ్ మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలో సాధించి ఉండాలి.

వెబ్‌సైట్: www.mechyd.ac.in

బిఇ ఫైర్ ఇంజనీరింగ్

నాగపూర్‌లోని ఫైర్ సర్వీస్ కాలేజీ - బిఇ ఫైర్ ఇంజనీరింగ్ ఆరో బ్యాచ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. కనీసం 50 శాతం(ఎస్సీ, ఎస్టీ, ఒబిసి 45 శాతం) మార్కులతో ఇంగ్లీష్, మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులుగా ఇంటర్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణులు అర్హులు. ఈ కోర్సులో 60 సీట్లు ఉన్నాయి. జెఇఇ మెయిన్‌లో సాధించిన ర్యాంకు ఆధారంగా ప్రవేశం లభిస్తుంది.

వెబ్‌సైట్: www.nfscnagpur.nic.in/

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అగ్రిసెట్, అగ్రి ఇంజనీరింగ్ సెట్‌కు నోటిఫికేషన్ విడుదల చేసింది. సంబంధిత డిప్లొమా ఉత్తీర్ణులు యూనివర్సిటీ అందించే బిఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్, బిటెక్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేందుకు ఈ రెండు సెట్‌లను ఉద్దేశించారు.

అగ్రిసెట్, అగ్రి ఇంజనీరింగ్ సెట్ డిప్లొమా హోల్డర్లకు డిగ్రీ

అగ్రి సెట్

తెలంగాణ, ఏపీలోని అగ్రికల్చరల్ యూనివర్సిటీలు అందించే డిప్లొమా ఇన్ అగ్రికల్చర్, డిప్లొమా ఇన్ సీడ్ టెక్నాలజీ, తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆఫర్ చేస్తున్న డిప్లొమా ఇన్ ఆర్గానిక్ ఫార్మింగ్/ఏపీ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆఫర్ చేస్తున్న డిప్లొమా ఇన్ ఆర్గానిక్ ఫార్మింగ్ కోర్సును గడచిన విద్యా సంవత్సరంలో చేసిన విద్యార్థులు ఈ టెస్ట్ రాసేందుకు అర్హులు. ఈ టెస్ట్‌లో సాధించిన ర్యాంక్ ఆధారంగా బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో చేరేందుకు అవకాశం కల్పిస్తారు. ఈ కోర్సులో మొత్తం 65 సీట్లు ఉన్నాయి. వీటిలో అగ్రికల్చరల్ డిప్లొమా విద్యార్థులకు 53, సీడ్ టెక్నాలజీ 7, ఆర్గానిక్ ఫార్మింగ్ 5 సీట్లను ప్రత్యేకించారు. వయసు 17-22 సంవత్సరాల మధ్య ఉండాలి. రిజర్వుడు వర్గాలకు నిబంధనల మేరకు సడలింపు ఉంటుంది. టెస్ట్ తెలుగు మీడియంలో జరుగుతుంది.

అగ్రి ఇంజనీరింగ్ సెట్

తెలంగాణ, ఏపీలోని అగ్రికల్చరల్ యూనివర్సిటీలు అందించే డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సును గడచిన విద్యా సంవత్సరంలో చేసిన విద్యార్థులు ఈ టెస్ట్ రాసేందుకు అర్హులు. ఈ టెస్ట్‌లో సాధించిన ర్యాంక్ ఆధారంగా బీటెక్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్‌లో చేరేందుకు అవకాశం కల్పిస్తారు. ఈ కోర్సులో మొత్తం 7 సీట్లు ఉన్నాయి. వయసు 18 - 23 సంవత్సరాల మధ్య ఉండాలి.
రిజర్వుడు వర్గాలకు నిబంధనల మేరకు సడలింపు ఉంటుంది. ఎంట్రెన్స్ టెస్ట్ ఇంగ్లీష్ మీడియంలో జరుగుతుంది.

ముఖ్య సమాచారం

- **ఆన్‌లైన్ టెస్ట్ తేదీ:** అక్టోబర్ 13(మధ్యాహ్నం మూడు నుంచి అయిదు గంటల వరకు)
- **పరీక్ష విధానం:** 100 మల్టిపుల్ ఛాయిస్ ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నలు
- **టెస్ట్ సెంటర్లు:** హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్
- **పరీక్ష ఫీజు:** రూ.1200(ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.600)
- **ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఆఖరు తేదీ:** అక్టోబర్ 4.
- **మొబైల్ నం:** 9154998819.
- **వెబ్‌సైట్:** www.pjtsau.edu.in

ఐసీఎంఆర్ కేంద్రాల్లో సైంటిస్ట్ పోస్టులు

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) దేశవ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో గ్రేడ్-బి సైంటిస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మెడికల్, నాన్ మెడికల్ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి. ఈ నియామక ప్రక్రియకు పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీజీఐఎంఈఆర్) సహకారం అందిస్తోంది.

ఖాళీల వివరాలు

- మొత్తం 141 పోస్టులు ప్రకటించారు. వీటిలో 16 బ్యాక్‌లాగ్ ఖాళీలు ఉన్నాయి. ఎస్సీలకు 10 (మెడికల్ 5, నాన్ మెడికల్ 5), ఎస్టీలకు 6 (మెడికల్ 3, నాన్ మెడికల్ 3) పోస్టులు ప్రత్యేకించారు. వీటిని స్పెషల్ డ్రైవ్ ద్వారా భర్తీ చేస్తారు.
- మిగిలిన వాటిలో మెడికల్ 64, నాన్ మెడికల్ 61 ఖాళీలు ఉన్నాయి. వీటిలో జనరల్ అభ్యర్థులకు 51, ఎస్సీలకు 19, ఎస్టీలకు 9, ఓబీసీలకు 34, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 12 పోస్టులు కేటాయించారు. ఈ పోస్టులను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా భర్తీ చేస్తారు.

అర్హత సమాచారం

- మెడికల్ పోస్టులకు ఎంసీఐ / ఎన్ఎంసీ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎంబీబీఎస్ ఉండాలి.
- నాన్ మెడికల్ పోస్టులకు బయో కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, వైరాలజీ, బయోటెక్నాలజీ, మాలెక్యులర్ బయాలజీ, బయాలజీ / బయోసైన్స్, జువాలజీ, సోషియాలజీ, సోషల్ వర్క్, ఫుడ్ అండ్ న్యూట్రిషన్, బయోస్టాటిస్టిక్స్ / స్టాటిస్టిక్స్, బయోఇన్ఫర్మాటిక్స్ విభాగాల్లో ప్రథమ శ్రేణి మార్కులతో పీజీ పూర్తిచేసి ఉండాలి. లేదా ద్వితీయ శ్రేణి మార్కులతో పీజీతోపాటు పీహెచ్‌డీ చేసి ఉండాలి. అన్ని పోస్టులకు 35 ఏళ్ల మించకూడదు.

కంప్యూటర్ టెస్ట్ విధానం

- ఇందులో 80 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. వీటిలో 60 ప్రశ్నలను పోస్టులకు సంబంధించిన విభాగం నుంచి ఇస్తారు. ఇవి ఎంబీబీఎస్ / ఎంఎస్సీ స్థాయిలో ఉంటాయి. మిగిలిన 20 ప్రశ్నలు బయోస్టాటిస్టిక్స్, కంప్యూటింగ్ స్కిల్స్, జనరల్ / సైంటిఫిక్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, డెవలప్‌మెంట్స్ ఇన్ బయోమెడికల్ సైన్సెస్, కామన్ సెన్స్, అనలిటికల్ స్కిల్స్, స్టాటిస్టిక్స్, జనరల్ అవేర్‌నెస్ అంశాల నుంచి వస్తాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు కేటాయించారు. మొత్తం మార్కులు 80. ప్రశ్నలు ఇంగ్లీష్ మాధ్యమంలో ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్కో నిమిషం చొప్పున 80 నిమిషాల పరీక్ష సమయం ఇస్తారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కోత విధిస్తారు.
- సీబీటీలో అర్హత సాధించాలంటే జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 50 శాతం; ఓబీసీలకు 45 శాతం; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 40 శాతం మార్కులు రావాలి.
- ఇందులో సాధించిన స్కోరు ద్వారా అభ్యర్థులను ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు. ఖాళీలకు 5 రెట్లమందిని ఇంటర్వ్యూకి పిలుస్తారు. ఇంటర్వ్యూకి 20 మార్కులు ఉంటాయి. ఇందులో నెగ్గినవారి జాబితాను ఐసీఎంఆర్ వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.2,000 (ఎస్సీ, ఎస్టీ, మహిళలకు రూ.1500; దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది).
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 2
- అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్: అక్టోబరు 20
- కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ తేదీ: నవంబరు 1
- సీబీటీ ఫలితాలు: నవంబరు 20
- వెబ్‌సైట్: www.icmr.nic.in

నవోదయ విద్యాలయాల్లో టీచర్లు

నవోదయ విద్యాలయ సమితి (హైదరాబాద్ రీజియన్) టీచర్ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. తాత్కాలిక ప్రాతిపదికన పీజీటీ, టీజీటీ, క్రియేటివ్ టీచర్ల నియామకాలు చేపట్టనున్నారు. తెలుగు రాష్ట్రాలు సహా యానాం అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్వ్యూ ద్వారా పోస్టింగ్ ఇస్తారు. ఎంపికైన అభ్యర్థులు 2020 - 21 విద్యా సంవత్సరానికి పని చేయాలి.

ఖాళీల వివరాలు

- మొత్తం 166 ఖాళీలు ప్రకటించారు. వీటిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు 52, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు 62, క్రియేటివ్ టీచర్లు 27, ఫ్యాకల్టీ కం సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్స్ 25 ఖాళీలు ఉన్నాయి.
- పీజీటీ ఖాళీలు: హిందీ 9, ఇంగ్లీషు 6, మేథ్స్ 1, ఫిజిక్స్ 9, కెమిస్ట్రీ 8, కామర్స్ 3, జాగ్రఫీ 4, హిస్టరీ 5, ఎకనామిక్స్ 2, కంప్యూటర్ సైన్స్ 5.
- టీజీటీ ఖాళీలు: హిందీ 23, ఇంగ్లీషు 18, మేథ్స్ 6, సైన్స్ 3, సోషల్ 12, తెలుగు 6.
- క్రియేటివ్ ఖాళీలు: ఆర్ట్ 4, మ్యూజిక్ 7, పీఈటీ మేల్ 8, పీఈటీ ఫీమేల్ 5, లైబ్రేరియన్ 3.

అర్హత వివరాలు

- పీజీటీలకు బీఎడ్‌తోపాటు 50 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ ఉత్తీర్ణులై ఉండాలి.
- టీజీటీలు, క్రియేటివ్ టీచర్లకు 50 శాతం మార్కులతో సంబంధిత డిగ్రీతోపాటు బీఎడ్ పూర్తిచేసి ఉండాలి. సీటెట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- ఎఫ్‌సీఎస్ఏలకు కంప్యూటర్ అప్లికేషన్స్‌లో గ్రాడ్యుయేట్ డిప్లొమా ఉండాలి. కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగాల్లో బీఈ, బీటెక్, బీఎస్సీ చేసినవారు; బీసీఏ, ఎంసీఏ అభ్యర్థులు కూడా అర్హులే.
- ఇంగ్లీషు, హిందీతోపాటు ప్రాంతీయ భాషలు తెలిసి ఉండాలి.
- ఆగస్టు 31 నాటికి 65 ఏళ్లలోపు ఉండాలి.

ముఖ్య సమాచారం

- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 17
- వెబ్‌సైట్: navodaya.gov.in

విబర్చ్

మంచి మాట
గెలుపు గురించి అతిగా ఆలోచించకు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకో చాలు!

వయసులో చిన్న... ప్రతిభలో మిన్న!

ఈ చిన్నారికి రెండేళ్ల కూడా నిండలేదు. కానీ తన ప్రతిభతో 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో' స్థానం సంపాదించాడు. పుణేకు చెందిన నభా అనంత్ నెర్కర్ వయస్సు 20 నెలలు. కానీ ఇతడి జ్ఞాపకశక్తి మాత్రం చాలా ఘనం.

- ఇంకో నాలుగు నెలలు గడిస్తే రెండో పుట్టిన రోజు జరుపుకొనే ఈ బుడతడు తన అద్భుతమైన ప్రతిభతో ఆకట్టుకుంటున్నాడు. 20 నెలల వయసంటే బుడి బుడి అడుగులు వేస్తూ, చిన్నచిన్న మాటలు మాట్లాడతారు. ఈ చిన్నారి మాత్రం 14 రకాల కూరగాయలను గుర్తుపడతాడు.
- 10 రకాల పండ్లు, శరీరంలోని 15 రకాల అవయవాలు, ఇంట్లో 40 రకాల వస్తువులు, 16 రకాల ఆహారపదార్థాలు, కుటుంబ సభ్యుల నిక్‌నేమ్స్‌ను టకా టకా చెప్పేస్తాడు. అంతేకాదు, ఎనిమిది రకాల జంతువులు, పక్షుల అరుపులను అనుకరిస్తాడు.
- ఈ చిన్నారి ప్రతిభను చూసి 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్' ప్రతినిధులు ముగ్ధులవడమే కాదు ఇతడి పేరును రికార్డుల్లోకి ఎక్కించారు.

పదాలను పట్టికలో గుర్తించండి

k	t	u	r	k	e	y	g	g	i	c	h	i	c	k	e	n
a	y	j	f	u	x	l	o	w	t	c	v	v	x	h	l	s
n	y				i	a	o	g	e	r	j	t	o	a	h	
x	o				y	t	q	z	e	l	f	p	r	m	e	
g	p				r	o	o	s	t	e	r	k	s	b	n	
v	g				j	g	s	z	p	z	e	t	e	d	c	
g	d	o	n	k	e	y	o	b	r	h	k	r	u	c	p	a
i	c	y	d	u	c	k	o	u	q	c	s	h	e	e	p	t
m	m	q	p	y	b	y	s	l	o	b	r	x	q	d	l	m
i	h	u	v	t	h	i	e	l	p	i	g	m	c	c	o	w

bull, cat, chicken, cow, donkey, duck, goat, goose, hen, horse, lamb, pig, rooster, sheep, turkey

చుక్కలు కలిపి రంగులు వేయండి

దారి కనుక్కోండి?

జతపరచండి

3.30, 6.40, 5.00, 11.40, 2.45

బొమ్మ గీయండి!



డైలీ సుడోకు - 487

5	4	1			7			2
	2			3				1
				6				5
	3	8						
			6		3			
						9	8	
1				2				
9				4			5	
4			9			1	3	8

సుడోకు - 486 సమాధానం

8	2	1	9	4	6	5	3	7
5	9	7	3	2	8	4	1	6
6	4	3	5	7	1	9	8	2
2	5	8	1	6	7	3	4	9
4	7	9	8	3	5	6	2	1
1	3	6	4	9	2	7	5	8
3	8	4	6	1	9	2	7	5
7	6	5	2	8	3	1	9	4
9	1	2	7	5	4	8	6	3

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

గురువారం
17-9-2020

కెరీర్ కౌన్సెలింగ్

■ ఫ్యాషన్ స్టైలిస్ట్ అవ్వాలనుకుంటున్నాను? చదవాల్సిన కోర్సులు ఏమిటి? శ్రావణి

» ప్రస్తుత జాబ్ మార్కెట్‌లో ఎంచుకోదగ్గ కెరీర్స్‌లో ఫ్యాషన్ స్టైలిస్ట్ ముందువరుసలో నిలుస్తోంది. దుస్తులు, హ్యాండ్ బ్యాగులు, పాదరక్షలు.. ఇలా అన్నింటా కొత్త ఫ్యాషన్‌లు వెలుగులోకి వస్తున్నాయి. కాబట్టి విలక్షణ ఆలోచనలు కలిగి... విభిన్న ఆకృతులు, రంగులపై ఆసక్తి ఉన్న వారు ఫ్యాషన్ స్టైలింగ్‌ను కెరీర్‌గా ఎంచుకోవచ్చు. ఈ దిశగా అభ్యర్థులకు బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ ఇన్ ఫ్యాషన్, బ్యాచిలర్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్, బీఎస్సీ ఇన్ ఫ్యాషన్ అండ్ డిజైన్, బీఏ ఇన్ ఫ్యాషన్ డిజైన్, బీఎస్సీ ఇన్ ఫ్యాషన్ అండ్ ఆపెరల్ డిజైనింగ్ వంటి బ్యాచిలర్స్ స్థాయి కోర్సులు... అలాగే మాస్టర్ ఆఫ్ డిజైన్ ఇన్ ఫ్యాషన్ అండ్ టెక్స్‌టైల్స్, ఎంఎస్సీ ఇన్ ఫ్యాషన్ డిజైనింగ్, ఎంఏ ఇన్ ఫ్యాషన్ డిజైన్, మాస్టర్ ఆఫ్ ఫ్యాషన్ మేనేజ్‌మెంట్ వంటి మాస్టర్స్ స్థాయి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటు డిప్లొమా ఇన్ ఫ్యాషన్ డిజైన్, కంప్యూటర్ ఎయిడెడ్ డిప్లొమా ఇన్ ఫ్యాషన్ డిజైనింగ్, అడ్వాన్స్‌డ్ డిప్లొమా ఇన్ ఫ్యాషన్ డిజైన్ అండ్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొమా ఇన్ ఫ్యాషన్ డిజైన్ కోర్సుల్లోనూ చేరే వీలుంది. తక్కువ వ్యవధిలో కెరీర్‌ను ప్రారంభించాలనుకుంటే సర్టిఫికెట్ కోర్సులను సైతం ఎంచుకోవచ్చు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్(ఎన్ఐడీ), పలు ఐఐటీలు, ఇతర యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూట్‌లు.. కోర్సులను అందిస్తున్నాయి. నిఫ్ట్ ఎంట్రన్స్ టెస్టు, యూసీడ్, సీడ్ వంటి ప్రవేశ పరీక్షల ద్వారా ఆయా కోర్సుల్లో ప్రవేశం పొందొచ్చు.

■ ఎంఏ జాగ్రఫీతో ఎలాంటి ఉద్యోగాలు లభిస్తాయో చెప్పండి? రవి

» ఎంఏ జాగ్రఫీ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు... యూజీసీ నిర్వహిస్తున్న నేషనల్ ఎలిజిబిలిటీ టెస్టు(నెట్)లో అర్హత సాధించడం ద్వారా దేశంలోని విశ్వవిద్యాలయాల్లో టీచింగ్ కొలువులకు పోటీ పడొచ్చు. జేఆర్ఎఫ్‌కు ఎంపికైతే పీహెచ్‌డీ చేసే అవకాశం దక్కుతుంది. అలాగే రాష్ట్ర స్థాయిలో నిర్వహించే స్టేట్ ఎలిజిబిలిటీ టెస్టు(సెట్)లో అర్హత సాధిస్తే... రాష్ట్ర స్థాయి వర్సిటీలు, కాలేజీల్లో లెక్చరర్‌షిప్ అవకాశం దక్కించుకోవచ్చు. యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రాష్ట్ర స్థాయిల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు నిర్వహించే పరీక్షలకు హాజరవ్వడం ద్వారా ఆఫీసర్ కొలువులను దక్కించుకోవచ్చు. బీఈడీ చేసి డీఎస్సీలో ప్రతిభ చూపితే ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్‌గా స్థిరపడొచ్చు.

అడ్మిషన్స్

ఐఐఎం, అహ్మదాబాద్‌లో పీహెచ్‌డీ

అహ్మదాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)... పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **మేనేజ్‌మెంట్‌లో పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లు**
విభాగాలు: అగ్రికల్చర్, ఎకనామిక్స్, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, మార్కెటింగ్, ఇన్నోవేషన్ అండ్ మేనేజ్‌మెంట్ ఇన్ ఎడ్యుకేషన్, మార్కెటింగ్, ఆర్గనైజేషనల్ బిహేవియర్, ప్రొడక్షన్ అండ్ క్వాంటిటేటివ్ మెథడ్స్, పబ్లిక్ సిస్టమ్స్, స్ట్రాటజీ.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 21.01.2021
» **వెబ్‌సైట్:** https://www.iima.ac.in

ఐఐటీ బాంబే-సీడ్, యూసీడ్ 2021

దేశంలోని ఐఐటీలు, జాతీయ స్థాయిలోని ఇతర ప్రముఖ విద్యాసంస్థల్లో డిజైన్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే 'సీడ్' ప్రకటన విడుదలైంది. ఐఐటీ బాంబే ఈ పరీక్షను నిర్వహించనుంది.

» **టెస్ట్:** అండర్‌గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఫర్ డిజైన్(యుసీడ్)-2021
» **కోర్సు :** బ్యాచిలర్ ఆఫ్ డిజైన్(బీ డిజైన్)
» **కోర్సు కాల వ్యవధి:** నాలుగేళ్లు
» **ప్రవేశం కల్పించే ఇన్‌స్టిట్యూట్స్:** ఐఐటీ బాంబే, ఐఐటీ గువహటి, ఐఐటీ హైదరాబాద్, ఐఐఐటీడీఎం జబల్‌పూర్.
» **అర్హత:** 2020లో ఇంటర్ పూర్తయిన విద్యార్థులు, లేదా 2021లో ఇంటర్ పూర్తిచేసుకోనున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
» **టెస్ట్:** కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఫర్ డిజైన్(సీడ్)-2021
» **కోర్సు:** మాస్టర్ ఆఫ్ డిజైన్(ఎం డిజైన్), పీహెచ్‌డీ
» **ప్రవేశం కల్పించే ఇన్‌స్టిట్యూట్స్:** ఐఐఎస్సీ బెంగళూరు, ఐఐటీ బాంబే, ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ గువహటి, ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ కాన్పూర్, ఐఐఐటీడీఎం జబల్‌పూర్.
» **అర్హత:** ఇంటర్ తర్వాత సంబంధిత సబ్జెక్టులో మూడేళ్ల డిగ్రీ లేదా డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి. 2021 జులైలో సంబంధిత కోర్సు ఫైనల్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కూడా దరఖాస్తుకు అర్హులే.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.10.2020
» **వెబ్‌సైట్:** http://www.uceed.iitb.ac.in/2021/a

ఐఐఐటీ, హైదరాబాద్‌లో యూజీ ప్రవేశాలు

హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐఐఐటీ)... జెండర్ డైవర్సిటీ పూల్ కింద బీటెక్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **కోర్సులు:** బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, బీటెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్.
» **అర్హత:** జేఈఈ మెయిన్(జనవరి 2020, జులై 2020)లో మంచి పర్సంటైల్ వచ్చిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. 10+2/ఇంటర్ మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలో 60 శాతం మార్కులు రావాలి.
» **ప్రవేశ విధానం:** జేఈఈ మెయిన్‌లో ర్యాంకు ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 30.09.2020
» **వెబ్‌సైట్:** ugadmissions.iiit.ac.in/

బీహెచ్‌యూలో ఎంబీఏ

బెనారస్ హిందూ యూనివర్సిటీ (బీహెచ్‌యూ).. 2021-23 విద్యాసంవత్సరానికి ఎంబీఏ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **కోర్సుల వివరాలు:** ఎంబీఏ, ఎంబీఏ-ఐబీ
» **ఎంపిక విధానం:** క్యాట్ 2020 స్కోర్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 01.10.2020
» **దరఖాస్తులకు చివరి తేది:** 03.01.2021
» **వెబ్‌సైట్:** http://bhuonline.in/

నిట్, మిజోరాంలో ఎంటెక్

మిజోరాంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)... 2020-21 విద్యాసంవత్సరానికి ఎంటెక్ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **కోర్సు:** ఎంటెక్ ఫుల్‌టైమ్
» **విభాగాలు:** కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్.
» **అర్హత:** సంబంధిత విభాగంలో 60 శాతం మార్కులతో ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుకు చివరి తేది:** 25.09.2020
» **వెబ్‌సైట్:** https://nitmz.ac.in/

ఎంసెట్ ప్రత్యేకం

✦ స్టడీమెటీరియల్ ✦ ఆన్‌లైన్ టెస్టులు ✦ ప్రీవియస్ పేపర్స్
✦ బిట్ బ్యాంక్ ✦ మోడల్ పేపర్స్

విద్య, ఉద్యోగ సమాచారం కోసం WWW.SAKSHIEDUCATION.COM

SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి



సేవతో ఉపాధికి బాట!

సమాజ శ్రేయస్సు కోసం పనిచేయడమే.. సోషల్ వర్క్..! సోషల్ వర్క్ ఇప్పుడొక క్రేజీ కెరీర్‌గా మారింది. సేవ ద్వారా సంతృప్తితోపాటు ఉపాధికి మార్గం.. సోషల్ వర్క్. ప్రభుత్వం, ప్రైవేట్.. పల్లె, పట్నం...వ్యక్తులు, వ్యవస్థ అనే తేడా లేకుండా.. సామాజిక అభివృద్ధి, బాధ్యతలపై అవగాహన పెరుగుతోంది. సమాజ సేవపై దృష్టిసారిస్తున్న సంస్థలు, వ్యక్తుల సంఖ్య ఎక్కువగానే ఉంది. అదే సమయంలో యువతకు సోషల్ వర్క్ కోర్సుల పట్ల మక్కువ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో.. విద్యార్థులకు అందుబాటులో ఉన్న సోషల్ వర్క్ కోర్సులు, అవి అందిస్తున్న ఉపాధి అవకాశాలపై ప్రత్యేక కథనం...

ప్రస్తుతం సోషల్ వర్క్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులను నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్లు (ఎన్‌జీవోలు) పెద్ద సంఖ్యలో నియమించుకుంటున్నాయి. కేంద్ర, రాష్ట్ర, అంతర్జాతీయ ఆర్గనైజే షన్ల నుంచి నిధులు పొందుతూ.. ఎన్‌జీవోలు సామాజిక ప్రగతికి కృషి చేస్తుంటాయి. వీటిల్లో పనిచేయడం ద్వారా జీతంతోపాటు ఆత్మసంతృప్తి, సంఘంలో గౌరవం లభిస్తాయి. సోషల్‌వర్క్‌లో విశేష కృషి చేసిన వారికి అవార్డులు సైతం వరిస్తాయి.

కోర్సులు

✧ బ్యాచిలర్ ఆఫ్ సోషల్ వర్క్. ✧ మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్. ✧ సర్టిఫికెట్ ఇన్ సోషల్ వర్క్, ✧ పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఎన్‌జీవో మేనేజ్‌మెంట్, ✧ ఎంఫిల్ ఇన్ సోషల్ వర్క్, ✧ పీహెచ్‌డీ ఇన్ సోషల్ వర్క్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

ప్రవేశం

ఇంటర్ అర్హతతో సోషల్ వర్క్ బ్యాచిలర్ డిగ్రీలో ప్రవేశం పొందవచ్చు. గ్రాడ్యుయేషన్ అర్హతతో ఎంఏ సోషల్ వర్క్ కోర్సును పూర్తి చేయొచ్చు. అనంతరం ఆసక్తి మేరకు ఎంఫిల్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశించొచ్చు. వీటితోపాటు ఏడాది వ్యవధిలో సర్టిఫికెట్, పీజీ డిప్లొమా కోర్సులు సైతం అందుబాటులో ఉన్నాయి.

స్పెషలైజేషన్స్

సోషల్ వర్క్‌కు సంబంధించి మాస్టర్స్ స్థాయిలో పలు స్పెషలైజేషన్లు ఎంచుకునే అవకాశం ఉంది. వాటిలో కొన్ని.. ✧ పబ్లిక్ హెల్త్ ✧ అర్బన్ పాలసీ అండ్ గవర్నెన్స్ ✧ మెంటల్ హెల్త్ ✧ క్రిమినాలజీ అండ్ జస్టిస్ ✧ ఉమెన్ సెంటర్డ్ ప్రాక్టీస్ ✧ లైఫ్‌హుడ్స్ అండ్ సోషల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ ✧ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ అండ్ డెవలప్‌మెంట్ ప్రాక్టీస్ ✧ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీస్ ✧ దళిత్-ట్రైబల్ స్టడీస్ అండ్ యాక్షన్ ✧ డిజేబిలిటీ స్టడీస్ అండ్ యాక్షన్ ✧ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ ✧ పర్సనల్ మేనేజ్‌మెంట్ ✧ ఫ్యామిలీ అండ్ చైల్డ్ వెల్ఫేర్, ✧ అర్బన్ అండ్ రూరల్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్, ✧ ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ లేబర్ వెల్ఫేర్, ✧ రూరల్ మేనేజ్‌మెంట్, ✧ సోషల్ ఇన్నోవేషన్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ వంటివి.

కెరీర్ అవకాశాలు

సోషల్ వర్క్ కోర్సుల్లో భాగంగా విద్యార్థులు కమ్యూనిటీ ఆర్గనైజేషన్, సోషల్ పాలసీ అండ్ ప్లానింగ్, ఎకాలజీ, పొలిటికల్ సైన్స్, హెల్త్, సోషల్ ప్రాబ్లమ్స్, ఉమెన్ స్టడీస్, చైల్డ్ కేర్, ఫ్యామిలీ సర్వీస్, మెడికల్ అండ్ సైకాలజీల గురించి నేర్చుకుంటారు. వీరికి కోర్సుల అనంతరం కౌన్సెలింగ్ సెంటర్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లు, ప్రైవేట్ క్లినిక్స్, ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్, జెండర్ ఇష్యూస్ అసోసియేషన్స్, హెల్త్ ఇండస్ట్రీ, హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్స్, హ్యూమన్ రైట్స్ ఏజెన్సీలు, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ కంపెనీలు, హాస్పిటల్స్, ఎన్‌జీవోలు, ఓల్డేజ్ హోమ్స్, జైళ్ల వంటి వాటిల్లో ఉపాధి అవకాశాలు ఉంటాయి.

నైపుణ్యాలు

సోషల్ వర్క్ కెరీర్‌లో రాణించాలనుకునే వారికి సేవా దృక్పథం✧ కమ్యూనికేషన్ స్కిల్స్ ✧ సహనం ✧ అంకితభావం ✧ మానసిక దృఢత్వం ✧ సరైన నిర్ణయాలు తీసుకోగలగడం వంటి నైపుణ్యాలు ఉండాలి.

జాబ్ ప్రొఫైల్స్

కన్సల్టెంట్, టీచర్, పర్సనల్ మేనేజర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, వెల్ఫేర్ ఆఫీసర్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, ప్రాజెక్ట్ డైరెక్టర్, లేబర్ వెల్ఫేర్ ఆఫీసర్, మెడికల్ సోషల్ వర్కర్, ప్రాక్టీస్ హెడ్, సీనియర్ మేనేజర్, జూనియర్ రీసెర్చ్ ఫెలో వంటి జాబ్ ప్రొఫైల్స్ లభిస్తాయి.

టాప్ రిక్రూటర్స్

✧ చిల్డ్రన్ ఇంటర్నేషనల్ ✧ రిలయన్స్ ఫౌండేషన్, ✧ అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్,✧ సేవ్ లైఫ్ ఫౌండేషన్ ✧ టాటా పవర్ ✧ గెయిల్ ఇండియా,✧ హెచ్‌సీఎల్ ఫౌండేషన్ ✧ ఫిన్నోవేషన్ ✧ హీరో మోటో కార్ప్, ✧ సామ్‌సంగ్,✧ మారుతీ సుజికి తదితర సంస్థల్లో సోషల్ వర్క్ కోర్సులు పూర్తి చేసిన వారికి అవకాశాలు దక్కుతాయి.

పలు ఇన్‌స్టిట్యూట్స్

✧ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ వర్క్ అండ్ సోషల్ సైన్సెస్ ✧ టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ✧ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ వర్క్, ఢిల్లీ యూనివర్సిటీ ✧ మద్రాస్ స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్ ✧ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ✧ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్.

సీఎస్ఆర్‌తో అవకాశాలు

సోషల్ వర్క్ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులకు అవకాశాలకు కొదవ లేదు. రూ.5 కోట్ల నికర లాభం ఆర్జించే కంపెనీలన్నీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలీ(సీఎస్ఆర్)లో భాగంగా 2 శాతం(లాభాల్లో) నిధులను వెచ్చించాల్సి ఉంటుంది. దాంతో దేశంలో ఏటా సీఎస్ఆర్ కింది ఖర్చు చేసే నిధుల మొత్తం పెరుగుతోంది. కంపెనీలు సైతం సీఎస్ఆర్ వ్యయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయి. నిధులు సక్రమ మార్గంలో, సద్వినియోగం అయ్యేలా చూసేందుకు వీలుగా సోషల్ వర్క్, ఎంబీఏ సోషల్ వర్క్ మేనేజ్‌మెంట్ తదితర కోర్సులు పూర్తిచేసిన వారిని నియమించుకుంటున్నాయి. వేతనాలు సైతం కార్పొరేట్ కొలువులకు దీటుగా అందిస్తున్నాయి. కాబట్టి ఆసక్తి మేరకు సోషల్ వర్క్ కోర్సులను ఎంచుకోవచ్చు.

– డా.నమ్మి నాయక్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ వర్క్ అండ్ సోషల్ సైన్సెస్, భువనేశ్వర్.

లాజిస్టిక్స్, మెడికల్ కేర్.. షైనింగ్

కరోనా అన్ని సెక్టార్లను కుదేలు చేసింది. కానీ, మెడికల్ కేర్, లాజిస్టిక్ రంగాలు మాత్రం పెద్దగా ప్రభావితం కాలేదు. ఈ రంగాల్లో నియమాకాలు తగ్గలేదు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్టు కొత్త నియామకాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో... మెడికల్ కేర్, లాజిస్టిక్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు, కోర్సులు, జాబ్ ప్రొఫైల్స్ గురించి తెలుసుకుందాం..

లాజిస్టిక్స్

భారత ఆర్థిక అభివృద్ధిలో లాజిస్టిక్స్ రంగం కీలకమైంది. ఈ రంగ ప్రగతి దేశ అభివృద్ధితో నేరుగా ముడిపడి ఉంటుంది. లాజిస్టిక్ రంగంలో పెట్టుబడులు 2025 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేరతాయని అంచనా. దాంతో ఉద్యోగావకాశాలు సైతం అదే స్థాయిలో పెరగనున్నాయి.

5 లక్షల కొలువులు

లాజిస్టిక్స్ రంగాన్ని గతంలో తక్కువ నైపుణ్యం కలిగిన పరిశ్రమగా పరిగణించేవారు. కానీ, డిజిటలైజేషన్, ఆధునిక పద్ధతులు, శరవేగంగా పెరుగుతున్న ఆర్థిక కార్యకలాపాల ఫలితంగా లాజిస్టిక్ సెక్టార్ చక్కటి అవకాశాలను అందిస్తోంది. లాజిస్టిక్స్, అనుబంధ రంగాల్లో కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు లభించనున్నాయని అంచనా. ఈ రంగంలో అనుభవజ్ఞులతోపాటు ఫ్రెషర్స్‌కి సైతం కొలువులు లభిస్తున్నాయి.

కోర్సులు

- బీబీఏ ఇన్ లాజిస్టిక్స్ అండ్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్
- బీబీఏ ఇన్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్
- ఎంబీఏ ఇన్ ఇంటర్నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్
- ఎంబీఏ ఇన్ లాజిస్టిక్స్ అండ్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్
- ఎంఎస్సీ ఇన్ మారిటైమ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ లాజిస్టిక్స్
- ఎంఎస్సీ ఇంటర్నేషనల్ ట్రేడ్
- ఎంఎస్సీ ఇన్ పోర్ట్ మేనేజ్‌మెంట్
- పీజీ డిప్లొమా ఇన్ సప్లయ్ చైన్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్

అర్హత

డిప్లొమా, బ్యాచిలర్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ, ఇతర పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ తప్పనిసరి.

కెరీర్స్

లాజిస్టిక్, సప్లయ్‌చైన్‌లల్లో కోర్సులు పూర్తి చేసిన, శిక్షణ పొందిన విద్యార్థులకు పలు విభాగాల్లో ఉద్యోగాలు లభిస్తాయి. అవి.. ఇ కామర్స్; గిడ్డంగులు; షిప్పింగ్ లైన్లు; ఏవియేషన్(కార్గో); ఫ్రైట్ ఫార్వార్డింగ్; తయారీ; కార్గో టెర్మినల్ ఆపరేషన్స్; పోర్ట్ ఆపరేషన్స్; రోడ్డు రవాణా తదితరాలు.

జాబ్ ప్రొఫైల్స్

- సప్లయ్ చైన్ అనలిస్టు
- లాజిస్టిక్స్ అనలిస్టు,
- కన్సల్టెంట్,
- కస్టమర్ సర్వీస్,
- ప్రొడక్షన్ ప్లానర్,
- మాస్టర్ షెడ్యూలర్,
- సేల్స్ అండ్ ఆర్డర్ ప్లానర్,
- లాజిస్టిక్స్ మేనేజర్,
- సప్లయ్ చైన్ మేనేజర్ వంటి జాబ్ ప్రొఫైల్స్‌లో చేరొచ్చు.

మెడికల్ కేర్

ఉద్యోగాల కల్పనలో మెడికల్ కేర్ రంగం ముందుంటోంది. మెడికల్ కేర్ అనగానే చాలా మందికి ఎంబీబీఎస్, డెంటల్ మెడిసిన్, హోమియోపతిక్ మెడిసిన్ అండ్ సర్జరీ, ఆయుర్వేదిక్ మెడిసిన్ అండ్ సర్జరీలే గుర్తొస్తాయి. అయితే వీటితోపాటు మరికొన్ని కోర్సులు ఉజ్వల కెరీర్‌ను అందిస్తున్నాయి. వాటి వివరాలు...

మెడికల్ టెక్నాలజీ

మెడికల్ కేర్ కెరీర్ పరంగా బీఎస్సీ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ కోర్సు చక్కటి అవకాశాలు కల్పిస్తుంది. వ్యాధుల నిర్ధారణ-కట్టడి, చికిత్సలకు ఉపయోగించే లేబొరేటరీ పరికరాల గురించి ఈ కోర్సులో నేర్చుకుంటారు. మైక్రోబయాలజీ, హెమటాలజీ, ఇమ్యునాలజీ, సెరోలజీల గురించి అధ్యయనం చేస్తారు. కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులకు మైక్రోస్కోపిక్ పరీక్ష, బ్లడ్ బ్యాంకింగ్, యూరినాలిసిస్, బాడీ ఫ్లూయిడ్ అనాలిసిస్‌లకు సంబంధించిన నైపుణ్యాలు అలవడుతాయి.

- **కోర్సు:** బీఎస్సీ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ; **వ్యవధి:** మూడేళ్లు.
- **అర్హత:** సైన్స్ సబ్జెక్టులతో ఇంటర్/10+2 ఉత్తీర్ణత.
- **కొలువులు:** ల్యాబొరేటరీ టెక్నీషియన్, ల్యాబొరేటరీ మేనేజర్, మెడికల్ ఆఫీసర్, రీసెర్చ్ ఆసోసియేట్, మెడికల్ రికార్డ్ టెక్నీషియన్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్, ల్యాబ్ అసిస్టెంట్, ల్యాబొరేటరీ టెస్టింగ్ మేనేజర్ తదితరం.

నర్సింగ్

బీఎస్సీ నర్సింగ్ కోర్సు మహిళా విద్యార్థులకు చక్కగా సరిపోతుంది. సేవాదృక్పథం, కమ్యూనికేషన్ స్కిల్స్, నిర్వహణ నైపుణ్యాలు కలిగిన వారు ఈ కోర్సును ఎంచుకోవచ్చు. ఇందులో రోగులకు నాణ్యమైన నర్సింగ్ సేవలను అందించడం గురించి నేర్చుకుంటారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ కోర్సులకు డిమాండ్ నెలకొంది.

- **కోర్సు:** బీఎస్సీ నర్సింగ్; **వ్యవధి:** నాలుగేళ్లు; **అర్హత:** ఇంటర్.
- **కొలువులు:** నర్స్, నర్స్ సూపర్‌వైజర్, నర్సింగ్ ఎడ్యుకేటర్,

సైకాలజిస్టు, మేనేజర్ తదితరం.

డయాగ్నోస్టిక్ మెడికల్ సోనోగ్రఫీ(డీఎంఎస్)

డీఎంఎస్ బ్యాచిలర్ డిగ్రీ ప్రోగ్రామ్‌లో అధిక ఫ్రీక్వెన్సీ సౌండ్ తరంగాలను ఉపయోగించి.. శరీరంలోని అంతర్గత అవయవాలు లేదా నిర్మాణాల నాన్-ఇన్‌వాయిస్ ఇమేజింగ్ చేయడం నేర్చుకుంటారు. స్త్రీల గర్భాశయం, జననేంద్రియాలు, హృదయనాళ వ్యవస్థలకు సంబంధించి కచ్చితమైన సోనోగ్రాఫిక్ చిత్రాల గురించి అధ్యయనం చేస్తారు. సోనోగ్రాఫిక్ ద్వారా సేకరించిన సమాచారం వ్యాధులు, ఇతర రుగ్మతల చికిత్సలో వైద్యులకు ఉపయోగపడుతుంది.

- **కోర్సు:** బీఎస్సీ ఇన్ డయాగ్నోస్టిక్ మెడికల్ సోనోగ్రఫీ; **వ్యవధి:** నాలుగేళ్లు; **అర్హత:** ఇంటర్.
- **కొలువులు:** బ్రెస్ట్ సోనోగ్రాఫర్, అబ్డామినల్ సోనోగ్రాఫర్, న్యూరోసోనోగ్రాఫర్, గైనకాలజికల్ అండ్ అబ్స్టెట్రిక్ సోనోగ్రాఫర్.

రేడియోగ్రఫీ

ఈ కోర్సు ద్వారా కేన్సర్ చికిత్సలో ఉపయోగించే రేడియేషన్, సాఫ్ట్‌వేర్ పరికరాలపై శిక్షణ లభిస్తుంది. ప్రస్తుతం రెడియోగ్రఫీ నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత ఎక్కువగా ఉంది. కాబట్టి రేడియోగ్రఫీ కోర్సు పూర్తి చే సిన వారికి వెంటనే ఉద్యోగాలు లభిస్తాయనడంలో సందేహం లేదు. కేన్సర్ చికిత్స అందించే ఆసుపత్రుల్లో రేడియో థెరపీ నిపుణులకు కొలువులు లభిస్తాయి.

- **కోర్సు:** బీఎస్సీ రేడియోగ్రఫీ; **వ్యవధి:** మూడేళ్లు;
- **అర్హత:** ఇంటర్. **కొలువులు:** ఎక్స్‌రే టెక్నీషియన్, థెరపీ రేడియోగ్రాఫర్, రేడియేషన్ ప్రొటెక్షన్ స్పెషలిస్టు, డయగ్నోస్టిక్ రేడియోగ్రాఫర్ తదితరం.

ఫిజియోథెరపీ

శరీరంలోని కీళ్ల నొప్పుల నివారణ, కీళ్ల కదలికలను సాధారణ స్థితికి తీసుకురావడానికి ఫిజియోథెరపీ ఉపయోగపడుతుంది. ప్రస్తుతం ఫిజియోథెరపీ సేవలకు మంచి డిమాండ్ ఉంది. ఫిజియోథెరపీ.. గాయాలు, వయసు సంబంధిత రుగ్మతల నుంచి కోలుకోవడానికి, శస్త్రచికిత్స, న్యూరాలజీ, ఆర్థోపెడిక్స్, కార్డియోథొరాసిక్, వాస్కులర్ సర్జరీ, పీడియాట్రిక్స్, రిహాబిలిటేషన్, స్పోర్ట్స్ గైనకాలజీ, ప్రసూతి, ఈఎన్‌టీ విభాగాలకు సంబంధించిన వైద్యసేవల్లో ఫిజియోథెరపీ కీలకంగా వ్యవహరిస్తుంది.

- **కోర్సు:** బీఎస్సీ ఫిజియోథెరపీ; **వ్యవధి:** మూడేళ్లు;
- **అర్హత:** ఇంట

ఆంధ్రజ్యోతి

దిక్సూచి

విజయవాడ ● గురువారం 17 సెప్టెంబరు 2020

8

diksuchi@andhrajyothy.com



బీఓఐలో 214 పోస్టులు

బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ విభాగాల్లో స్కేల్ - IV ఆఫీసర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

అర్హత వివరాలు

- ఎకానమిస్ట్, స్టాటిస్టీషియన్ విభాగాలకు సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ ఉత్తీర్ణులై ఉండాలి.
- రిస్క్ మేనేజర్లకు ఫైనాన్షియల్ లేదా ప్రొఫెషనల్ రిస్క్ మేనేజ్‌మెంట్‌లో సర్టిఫికెట్ కోర్సు చేసి ఉండాలి. సీఏఫ్ఏ / సీఏ / ఐసీడబ్ల్యూఏ కోర్సులు చేసినవారూ అర్హులే.
- క్రెడిట్ అనలిస్టులకు ఎంబీఏ / సీఏ / ఐసీడబ్ల్యూఏ పూర్తిచేసి ఉండాలి.
- క్రెడిట్ ఆఫీసర్లకు 60 శాతం మార్కులతో డిగ్రీతోపాటు ఎంబీఏ / పీజీడీబీఏం / పీజీడీఎం / పీజీబీఏం / పీజీడీబీఏ ఉత్తీర్ణులై ఉండాలి. కామర్స్, సైన్స్, ఎకనామిక్స్ విభాగాల్లో పీజీ చేసినవారూ దరఖాస్తు చేసుకోవచ్చు. సీఏ / సీఎస్ / ఐసీడబ్ల్యూఏ ఉత్తీర్ణులూ అర్హులే.
- ఐటీ ఆఫీసర్లు, టెక్నికల్ అప్రయిజల్స్‌కు నిర్దేశించిన ఇంజనీరింగ్ విభాగాల్లో బీఈ / బీటెక్‌తోపాటు పీజీ / పీజీ డిప్లొమా ఉండాలి.
- అన్ని పోస్టులకు అనుభవం అవసరం.
- వయసు: సెప్టెంబరు 1 నాటికి అన్ని పోస్టులకు కనిష్ఠంగా 20 ఏళ్లు; ఉద్యోగాన్ని అనుసరించి గరిష్ఠంగా 30 నుంచి 38 ఏళ్ల ఉండాలి.

ఖాళీల వివరాలు

- మొత్తం 214 పోస్టులు ప్రకటించారు. వీటిలో ఎకానమిస్టులు 4, స్టాటిస్టీషియన్లు 2, రిస్క్ మేనేజర్లు 9, క్రెడిట్ అనలిస్టులు 60, క్రెడిట్ ఆఫీసర్లు 79, ఐటీ ఆఫీసర్లు 50 (ఫిన్‌టెక్ 30, డేటా సైంటిస్టులు 3, డేటా అనలిస్టులు 9, ఇన్‌ఫో సెక్యూరిటీ 8), టెక్నికల్ అప్రయిజల్స్ 10 ఖాళీలు ఉన్నాయి.

ఆన్‌లైన్ ఎగ్జామ్

- పరీక్ష 175 మార్కులకు ఉంటుంది. ఇందులో మూడు టెస్టులు ఉంటాయి. ఇంగ్లీష్ లాంగ్వేజ్ 50, ప్రొఫెషనల్ నాలెడ్జ్ 75, జనరల్ అవేర్‌నెస్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు బ్యాంకింగ్ ఇండస్ట్రీ 50 మార్కులకు ఉంటాయి. మొత్తం 150 నిమిషాల పరీక్ష సమయం ఇస్తారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కోత విధిస్తారు. ఇంగ్లీష్ టెస్ట్ క్వాలిఫై అయితే చాలు. దీనిలో వచ్చిన మార్కులను మెరిట్ జాబితాకు పరిగణించరు.
- అన్‌లైన్ టెస్టులో సాధించిన స్కోరు ఆధారంగా 3:1 నిష్పత్తిలో అభ్యర్థులను ఇంటర్వ్యూకి అనుమతిస్తారు.

ముఖ్య సమాచారం

- ఫీజు: జనరల్ అభ్యర్థులకు రూ.850; ఎస్సీ / ఎస్టీ / దివ్యాంగులకు రూ.175
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30
- వెబ్‌సైట్: www.bankofindia.co.in

ఆర్థిక మంత్రిత్వశాఖ

భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ, ఎకనమిక్ అఫైర్స్ విభాగానికి చెందిన ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ (ఐఎఫ్ఎస్‌సీఏ) 41 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. దీనిలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, మేనేజర్ పోస్టులున్నాయి.

పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, సీఏ, సీఎఫ్ఏ, సీఎస్, ఐసీడబ్ల్యూఏఐ, మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి. అప్లికేషన్ స్క్రూటిని, ప్రిలిమినరీ - ఫైనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉం టుంది. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబరు 7.

వెబ్‌సైట్: http://npti.gov.in

పీఎన్‌బీలో 535 ఖాళీలు

దేశంలోనే రెండో అతి పెద్ద బ్యాంక్‌గా పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ)కి పేరుంది. దేశవ్యాప్తంగా నెట్‌వర్క్‌తో న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ఈ బ్యాంక్‌ను 1894లో ఆరంభించారు. ప్రస్తుతం ఈ బ్యాంక్ 535 మేనేజర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

అర్హతలు - వేతనం

- పోస్టులను అనుసరించి అకడమిక్ అర్హతలు, అవసరమైన అనుభవాన్ని నిర్దేశించారు.
- మేనేజర్ పోస్టులకు రూ.31705 - రూ. 45950 స్కేలు వర్తింపజేస్తారు. వయస్సు ఈ ఏడాది జూలై 1 నాటికి మేనేజర్ పోస్టులకు 25 - 35 సంవత్సరాల మధ్య ఉండాలి. పోస్టుకు ఎంపికైతే మూడేళ్ళ కాలానికి రూ.రెండు లక్షలకు బాండ్ సమర్పించాలి.
- సీనియర్ మేనేజర్ పోస్టులకు రూ.42020 - రూ.51490 స్కేలు వర్తింపజేస్తారు. వయస్సు సీనియర్ మేనేజర్ పోస్టులకు 25 - 37 సంవత్సరాల మధ్య ఉండాలి. పోస్టుకు ఎంపికైతే మూడేళ్ళ కాలానికి రూ.మూడు లక్షలకు బాండ్ సమర్పించాలి.
- ఆరు నెలల లోపు అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోరు. అదేవిధంగా రిజర్వుడు వర్గాలకు నిబంధనల మేరకు వయస్సులో సడలింపు ఉంటుంది. ఇడబ్ల్యూఎస్ కోటా కూడా ఉంది.

ఎంపిక

ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుంది. రెండు గంటల సేపు జరిగే టెస్ట్‌లో 200 మార్కులకు 200 ప్రశ్నలు నాలుగు టాపిక్స్ నుంచి అడుగుతారు. రీజనింగ్ (50 ప్రశ్నలు, 50 మార్కులు), ఇంగ్లీష్ లాంగ్వేజ్ (50 ప్రశ్నలు, 25 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (50 ప్రశ్నలు, 50 మార్కులు), పోస్టును అనుసరించి ప్రొఫెషనల్ నాలెడ్జ్ (50 ప్రశ్నలు, 75 మార్కులు) ఉంటాయి. నెగెటివ్ మార్కింగ్ ఉంది. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే నిర్దేశిత మార్కులో నాలుగో వంతు కట్ చేస్తారు. ఇంటర్వ్యూ 35 మార్కులకు ఉంటుంది.

ఖాళీల వివరాలు

మేనేజర్(రిస్క్): పోస్టులు	160
మేనేజర్(క్రెడిట్): పోస్టులు	200
మేనేజర్(ట్రెజరీ): పోస్టులు	30
మేనేజర్(లా): పోస్టులు	25
మేనేజర్(ఆర్కిటెక్ట్): పోస్టులు	2
మేనేజర్(సివిల్): పోస్టులు	8
మేనేజర్(ఎకనామిక్): పోస్టులు	10
మేనేజర్(హెచ్ఆర్): పోస్టులు	10
సీనియర్ మేనేజర్(రిస్క్): పోస్టులు	40
సీనియర్ మేనేజర్(క్రెడిట్): పోస్టులు	50

సమాచారం

- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** ఏపీలో చీరాల, గుంటూరు, ఏలూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమం డ్రి, తిరుపతి, విశాఖపట్టణం, విజయవాడ, విజయనగరం; తెలంగాణలో హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ (ఆన్‌లైన్ టెస్ట్ అక్టోబర్/ నవంబర్‌లో నిర్వహించాలని తాత్కాలికంగా నిర్ణయించారు.
- **పరీక్ష ఫీజు:** రూ.850(ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.175)
- **ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 29
- **వెబ్‌సైట్:** www.pnbindia.in

కర్నూలు జిల్లాలో గ్రామ వలంటీర్ పోస్టులు

రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లాలో గ్రామ, వార్డు వాలంటీర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 298 ఖాళీలు ప్రకటించారు. ఈ సంఖ్య పెరగవచ్చు. ఆయా పంచాయతీల్లో పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన స్థానిక అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. సెలెక్షన్ కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

- **అర్హతలు:** తెలుగులో అనర్గళంగా మాట్లాడడంతోపాటు చదవడం, రాయడం తెలిసి ఉండాలి. జనవరి 1 నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసున్న యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామాభివృద్ధిపై ఆసక్తితోపాటు అక్కడి ప్రజలతో సత్సంబంధాలు ఉండడం అవసరం. ప్రజలకోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ రైతు భరోసా, పేదలందరికీ ఇళ్ల వంటి నవరత్న పథకాల గురించి అవగాహన ఉండాలి. వీటి గురించి ప్రజలకు వివరించే నేర్పు ఉండాలి. కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌లో ప్రావీణ్యం అవసరం.
- **ఇంటర్వ్యూ వివరాలు:** ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహనకు 25 మార్కులు; ప్రభుత్వ సంక్షేమ విభాగాలు, ఇతర సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న అనుభవానికి 25 మార్కులు; నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్‌కు 25 మార్కులు; సాఫ్ట్ స్కిల్స్‌కు 25 మార్కులు కేటాయించారు.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 17
- వెబ్‌సైట్: gswsvolunteer.apcfss.in

జాబ్స్

ఆదిలాబాద్ రిమ్స్

ఆదిలాబాద్ రిమ్స్ (రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో 41 అధ్యాపక పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ వెలువడింది. మొత్తం 18 విభాగాల్లో ఈ పోస్టులు ఉన్నాయి. 7 ప్రొఫెసర్, 7 అసోసియేట్ ప్రొఫెసర్, 9 అసిస్టెంట్ ప్రొఫెసర్, 5 ట్యూటర్, 13 సీనియర్ రెసిడెంట్ పోస్టులు ఉన్నాయి. వీటి భర్తీ కోసం ఈ నెల 22న ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నారు. మెరిట్, రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ఉంటుంది. పోస్టుల సంఖ్య తగ్గే లేదంటే పెరిగే అవకాశమూ ఉంది.

డీజీసీఏ

భారత పౌర విమానయాన మంత్రిత్వ శాఖ చెందిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఫ్లయిట్ ఆపరేషన్స్‌కు సంబంధించి ఒప్పంద ప్రాతిపదికన నియామకానికి 40 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. డెప్యూటీ చీఫ్ ఫ్లయిట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ (ఏరోప్లేన్) 3, సీనియర్ ఫ్లయిట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ (ఏరోప్లేన్) 5, ఫ్లయిట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ (ఏరోప్లేన్) 29, ఫ్లయిట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ (హెలికాప్టర్) 3 పోస్టులు ఉన్నాయి. అర్హతలు, అనుభవం ఉన్న వ్యక్తులు నిర్దేశిత ప్రొఫార్మాలో నింపిన దరఖాస్తుకు సెల్ఫ్ అటెస్టెడ్ సర్టిఫికెట్ కాపీలు జత చేసి సెప్టెంబర్ 25లోగా పంపుకోవాలి. **వెబ్‌సైట్:** https://govtjobguru.in

విబర్స్

మంచి మాట

దేవుడు మనకు విజయాలను అందివ్వడు. విజయం సాధించడానికి కావలసిన శక్తిని మాత్రమే ఇస్తాడు.

కథ

దొంగ ఎవరు?

ఒకరోజు ఒక వ్యాపారస్థుని ఇంట్లో దొంగతనం జరిగింది. ఇంట్లో పనివాళ్లే ఆ పని చేసి ఉంటారని వ్యాపారస్థుడు ఊహించాడు. బీర్బల్‌ను కలిసి జరిగిన విషయం చెప్పాడు. బీర్బల్ వ్యాపారస్థుని ఇంటికి వచ్చి పనివాళ్లందరినీ పిలిచాడు. దొంగతనం ఎవరు చేశారని ప్రశ్నించాడు. అందరూ "మాకు తెలియదు" అని సమాధానమిచ్చారు. బీర్బల్ కొద్దిసేపు ఆలోచించి ఒకే పొడవున్న కొన్ని కర్రపుల్లలు తెప్పించి పనివాళ్లందరికీ ఇచ్చాడు. "ఎవరైతే దొంగతనం చేశారో వాళ్ల కర్ర ఉదయానికల్లా రెండు ఇంచులు పొడవు పెరుగుతుంది. ఎవరి కర్ర పొడవు పెరుగుతుందో వాళ్లే దొంగతనం చేసినట్టు" అని వాళ్లందరికీ చెప్పి ఇంటికి పంపించాడు బీర్బల్. మరుసటి రోజు పనివాళ్లందరూ వచ్చారు. బీర్బల్ అందరి దగ్గరా కర్రలు సేకరించాడు. ఒక పనివాడి కర్ర రెండు ఇంచులు చిన్నగా ఉండటం గమనించాడు. అది చూసి "ఇతనే దొంగ" అని అన్నాడు. వ్యాపారస్థుడు ఆశ్చర్యపోయి "అతనే దొంగ అని ఎలా చెబుతున్నారు" అన్నాడు. "దొంగతనం చేశాడు కాబట్టి కర్ర రెండు ఇంచులు పెరుగుతుందన్న భయంతో, రెండు ఇంచులు కత్తిరించి తీసుకొచ్చాడు. అలా దొరికిపోయాడు" అని చెప్పాడు బీర్బల్.

ఏ భాగం ఎక్కడ?

జంతువుల పేర్లు గడుల్లో రాయండి



డైలీ సుడోకు - 488

4			9		3		5	
		6		5		4		
	3							
8	9				1	7		
	4		8		7		1	
		7	3				4	8
							6	
		9		4		2		
	6		1		2			5

సుడోకు - 487 సమాధానం

5	4	1	8	9	7	3	6	2
8	2	6	5	3	4	7	9	1
3	9	7	2	6	1	8	4	5
2	3	8	4	5	9	6	1	7
7	1	9	6	8	3	5	2	4
6	5	4	7	1	2	9	8	3
1	8	5	3	2	6	4	7	9
9	7	3	1	4	8	2	5	6
4	6	2	9	7	5	1	3	8

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

శుక్రవారం
18-9-2020

సాగు వైపు.. యువత చూపు!

కెరీర్ గైడెన్స్

ఐఐఎం పట్టాలు, కార్పొరేట్ కొలువులు వదులుకుని పాలం బాట పట్టిన యువత!

ఆర్గానిక్ ఫార్మింగ్ వైపు దృష్టిసారిస్తున్న బీటెక్, ఎంబీఏ విద్యార్థులు!!

ప్రొఫెషనల్ డిగ్రీలున్నా.. అగ్రికల్చర్ స్టార్టప్స్ ఏర్పాటుకు యువతరం ఆసక్తి!!!

...ఇటీవల కాలంలో మీడియాలో తరచుగా వినిపిస్తున్న మాటలివి!! యువత కార్పొరేట్ కొలువులను సైతం వదులుకొని.. పల్లె బాట పడుతున్న మాట వాస్తవం. వీరు ఆధునిక సాంకేతికతలతో వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు సృష్టించుకుంటున్నారు. ప్రొఫెషనల్ పట్టాలు పొంది.. కార్పొరేట్ కొలువులు సొంతం చేసుకున్న యువత సైతం.. వ్యవసాయ రంగం వైపు దృష్టిసారించడం నయా ట్రెండ్‌గా చెప్పొచ్చు! ఈ నేపథ్యంలో.. వ్యవసాయ రంగంలో తాజా ట్రెండ్స్.. యువత సాగువైపు ఆసక్తి చూపడానికి కారణాలు... అగ్రి స్టార్టప్స్.. లభిస్తున్న ఉద్యోగాల గురించి తెలుసుకుందాం...

రూపు మారుతున్న సాగు

వ్యవసాయం అంటే ఒకప్పుడు పంట పొలాల్లో నాగలి పట్టి దుక్కిదున్నడం.. దమ్ముచేయడం.. నాటు వేయడం.. పంట కోయడం. కానీ నేటి టెక్నాలజీ యుగంలో సాగు ఆధునిక రూపం సంతరించుకుంటోంది. నారుమళ్ల నుంచి పంట నూర్పిళ్ల వరకూ.. అంతా యంత్రాలతోనే సాగుతోంది. డ్రిప్, మల్చింగ్, ఆన్‌లైన్ మార్కెటింగ్ వంటి సాంకేతికత అందుబాటులోకి వస్తోంది. ఫలితంగా వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలను అందుకునే దిశగా యువతరం ప్రయత్నాలు చేస్తోంది.

అగ్రి స్టార్టప్స్

వ్యవసాయ రంగంలో ఇటీవల కాలంలో స్టార్టప్ సంస్కృతి కూడా పెరుగుతోంది. ముఖ్యంగా ఆర్గానిక్ ఫార్మింగ్, పంటల మార్కెటింగ్‌లో ఆన్‌లైన్ టెక్నాలజీ వినియోగం పెరుగుతోంది. ఈ దిశగా స్టార్టప్ సంస్థలు ఏర్పాటవుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రిమోట్ సెన్సింగ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతలతో రైతులు తమ పంటలను సాగు చేసేలా.. అదే విధంగా వాటికి మార్కెట్‌లో సరైన ధర లభించేలా.. ప్రస్తుతం అగ్రి బజార్, క్రోఫార్మ్, ఉన్నతి వంటి పలు స్టార్టప్ సంస్థలు పని చేస్తున్నాయి.

ఉద్యోగావకాశాలు

వ్యవసాయ రంగానికి ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల నుంచి ప్రోత్సాహకాలు లభిస్తున్నాయి. దాంతో ఉద్యోగావకాశాలు కూడా విస్తృతమవుతున్నాయి. వాస్తవానికి ఫిక్కీ, సీఐఐ, అసోచామ్, ఎస్ఎస్‌డీసీ, వంటి సంస్థల గణాంకాల ప్రకారం– జాతీయ స్థాయిలో దాదాపు 40 శాతం మందికి వ్యవసాయం, అనుబంధ రంగాల్లోనే ఉపాధి లభిస్తోంది. వీరిలో 70 శాతం మంది అసంఘటిత కార్మికులుగా పని చేస్తుండగా.. 30 శాతం మంది ఈ రంగంలో నైపుణ్యాలు అందించే కోర్సులు చదివి.. పలు వ్యవసాయ అనుబంధ సంస్థల్లో కొలువులు సొంతం చేసుకుంటున్నారు.

అనుబంధ విభాగాల్లో సైతం

వ్యవసాయం రంగంతోపాటు దీనికి అనుబంధ విభాగాలుగా పిలిచే హార్టికల్చర్ (ఉద్యాన), పౌల్ట్రీ, డైరీ రంగాల్లోనూ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. మిల్క్ కలెక్షన్ ఏజెంట్స్, బల్క్ మిల్క్ చిల్లర్ ఆపరేటర్, డైరీ ఫార్మర్/ ఎంట్రప్రెన్యూర్, ఫార్మ్ సూపర్‌వైజర్, వెటర్నరీ వైద్యులు, హ్యూబరీ ప్రొడక్షన్ వర్కర్ (ఫిషరీస్) వంటి ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు.

అకడమిక్ కోర్సులు

వ్యవసాయం, అనుబంధ విభాగాల్లో కొలువులు దక్కించుకోవడానికి.. అందుకు అవసరమైన నైపుణ్యాలు పొందడానికి అకడమిక్ స్థాయిలో పలు కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అగ్రికల్చర్ విభాగంలో డిప్లొమా, బీఎస్సీ అగ్రికల్చర్, బీటెక్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్, డెయిరీ టెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ, బీవీఎస్సీ అండ్ ఏహెచ్, బీఎస్సీ ఫిషరీ సైన్స్ వంటి కోర్సుల్లో చేరొచ్చు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో సంబంధిత స్పెషలైజేషన్లను ఎంచుకోవచ్చు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఐసీఏఆర్, ఐఏఆర్‌ఐ వంటి ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌లలో వీటిని అభ్యసించొచ్చు.

వ్యవసాయ రంగం.. ముఖ్యాంశాలు

- సీడ్ ప్రొడక్షన్, ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ సంస్థల్లో కొలువులు
- పెరుగుతున్న అగ్రి స్టార్టప్ కల్చర్
- జాతీయ స్థాయిలో 150కు పైగా అగ్రి స్టార్టప్ సంస్థలు
- సర్టిఫైడ్ ప్రొఫెషనల్స్‌కు ఆకర్షణీయ వేతనాలు.

సాగు రంగ జాబ్ ప్రొఫైల్స్

- **మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్:** ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలకు సాగు నీరు అందించే నైపుణ్యాలు, సాగునీటి పారుదల పద్ధతుల ఏర్పాటు, ఆ విధానాలను పరీక్షించడం వంటి విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.
- **అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ ప్రొవైడర్:** వ్యవసాయానికి సంబంధించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు తెలియజేయడం.. ఇదే రం గంలోని నిపుణులతో కలిసి పని చేయడం.. పంట ఉత్పత్తులు వేగవం తం చేసే విధంగా కొత్త పద్ధతులపై నైపుణ్యాలు పొందడం అవసరం.
- **హార్వెస్టింగ్ మెషీన్ ఆపరేటర్:** సంప్రదాయ పద్ధతిలో పంట నూర్చిడి యంత్రంగా పేరొందిన హార్వెస్టింగ్ మెషీన్‌ను సమర్థంగా నిర్వహించ డం వ్యవసాయ రంగంలో ఎంతో అవసరం. సదరు మెషీన్‌కు ఎదుర య్యే చిన్నపాటి మరమ్మతులు చేయగలగడం.. పంట స్థాయిని బట్టి మెషీన్‌ను నియంత్రించే విధంగా నైపుణ్యాలు సొంతం చేసుకోవాలి.
- **సప్లయ్ చైన్ ఫీల్డ్ అసిస్టెంట్:** కొనుగోలు దారుల అవసరాలను నిరంతరం గుర్తిస్తూ.. అందుకు అనుగుణంగా ఎలాంటి అవాంతరాలు లేకుండా.. ఉత్పత్తులు సరఫరా చేసే విధంగా పనిచేయాలి. ఇందుకు సంబంధించి అవసరమైన సేకరణ, నిల్వ, ప్యాకింగ్, రవాణా పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి.
- **వేర్‌హౌస్(గోడౌన్) వర్కర్:** డాక్యుమెంటేషన్, ఫిజికల్ వర్క్ రెండూ సమ్మిళితంగా ఉండే జాబ్ ప్రొఫైల్ ఇది. గోడౌన్‌కు చేరుకున్న సరకును సరైన పద్ధతిలో నిల్వ చేయించడం.. ఆ సరకుకు సంబంధించిన వివరాలను రికార్డుల్లో నమోదు చేయడం.. అదే విధంగా వినియోగదారులు/మార్కెట్ ప్రదేశాలకు ఎలాంటి డ్యామేజ్ లేకుండా పంపేలా ట్రాన్స్‌పోర్ట్ వ్యవహారాలను పర్యవేక్షించడం వంటి నైపుణ్యాలు ఉండాలి. దీనికి సంబంధించి ఒక ఉత్పత్తి విలువను, దానికి మార్కెట్లో ఉన్న డిమాండ్‌ను గుర్తించే క్షేత్ర స్థాయి అవగాహన ఎంతో అవసరం.
- **అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఎగ్జిక్యూటివ్:** రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తనాలు, ఇతర వ్యవసాయ పద్ధతుల ఆవిష్కరణలు చేసే లేబొరేటరీల్లో ఆర్ అండ్ డీ బృందాలతో కలసి పనిచేయాల్సి ఉంటుంది. మార్కెట్లో అందుబాటులోకి వస్తున్న కొత్త టెక్నాలజీపై అవగాహన పెంచుకోవడం, ఆ టెక్నాలజీని రైతులకు వివరించగలిగే నైపుణ్యాలు ఉండాలి.
- **అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్స్:** రైతులతో నేరుగా మమేకమయ్యే ఉద్యోగం.. అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్. ముఖ్యంగా రైతుల ఆర్థిక అవసరాలకు సంబంధించి రుణ మంజూరులో సహకరించడం, సాగుకు ఉపక్రమించిన పంటలకు మార్కెట్లో ఉన్న డిమాండ్, తద్వారా లోన్ రీపేమెంట్ సామర్థ్యాలను అంచనా వేయడం వంటి పరిశీలనాత్మక నైపుణ్యాలు సొంతం చేసుకోవాలి.

ప్రాధాన్యం, ఆసక్తి

వ్యవసాయ రంగంపై యువతలో ఆసక్తి పెరుగుతోంది. ఇటీవల కాలంలో ఉద్యోగావకాశాల పరంగా ఈ రంగం ప్రాధాన్యం సంతరించుకుంది. అందుకు అనుగుణంగానే పలు కొత్త కోర్సులు, నైపుణ్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. వీటిని సొంతం చేసుకున్న వారికి కంపెనీల నుంచి ఆకర్షణీయమైన ఆఫర్లు లభిస్తున్నాయి. ప్రభుత్వాలు సాగు రంగానికి ఇస్తున్న ప్రోత్సాహకాలు కూడా కొలువుల కల్పనకు దోహదం చేస్తున్నాయి.

–డాక్టర్ ప్రవీణ్‌రావు, వైస్ ఛాన్స్‌లర్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ

ఉద్యోగ సమాచారం

ఆయుష్ మంత్రిత్వ శాఖలో యంగ్ ప్రొఫెషనల్స్

భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ..ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** యంగ్ ప్రొఫెషనల్
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, బీటెక్, ఎంబీఏ/తత్సమాన ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 01.07.2020 నాటికి 32 ఏళ్లు మించకూడదు. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 19.09.2020
- **వెబ్‌సైట్:** https://main.ayush.gov.in/

ఇఫ్కోలో అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్ ట్రెయినీ ఇంజనీర్‌లు

న్యూఢిల్లీ ప్రధాన కేంద్రంగా ఉన్న ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్(ఇఫ్కో).. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల యూనిట్లలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్ ట్రెయినీ(ఏజీటీ)**
- **అర్హత:** బీఎస్సీ అగ్రికల్చర్ ఉత్తీర్ణత ఉండాలి.
- **వయసు:** 01.08.2020 నాటికి 30ఏళ్ల మించకూడదు.
- **ఎంపిక విధానం:** ప్రిలిమినరీ ఆన్‌లైన్ టెస్ట్, ఫైనల్ ఆన్‌లైన్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 23.09.2020
- **వెబ్‌సైట్:** http://iffco.in/

ఆర్ఎఫ్‌సీఎల్‌లో ప్రొఫెషనల్ పోస్టులు

న్యూఢిల్లీలోని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
- **పోస్టుల వివరాలు:** డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, మేనేజర్, ఆఫీసర్ తదితరాలు.
- **విభాగాలు:** కెమికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సేఫ్టీ, హెచ్ఆర్, వెల్ఫేర్, మెడికల్, లీగల్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ, బీఈ/బీటెక్/బీఎస్సీ ఇంజనీరింగ్/ఎంబీఏ, ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 08.10.2020
- **వెబ్‌సైట్:** www.nationalfertilizers.com/

యూపీఎస్సీలో 204 పోస్టులు

న్యూఢిల్లీలోని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ).. వివిధ మంత్రిత్వ శాఖల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 204
- **పోస్టుల వివరాలు:** లైవ్ స్టాక్ ఆఫీసర్-03, స్పెషలిస్ట్ గ్రేడ్ 3- అసిస్టెంట్ ప్రొఫెసర్-175, అసిస్టెంట్ డైరెక్టర్-25, అసిస్టెంట్ ఇంజనీర్-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీబీఎస్, పీజీ/డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 01.10.2020
- **వెబ్‌సైట్:** https://www.upsc.gov.in/

ఎయిమ్స్, రిషికేశ్‌లో వివిధ ఖాళీలు

రిషికేశ్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ సైంటిస్ట్, రీసెర్చ్ అసిస్టెంట్, ల్యాబొరేటరీ టెక్నీషియన్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ, మాస్టర్స్ డిగ్రీ, ఎంబీబీఎస్, పీహెచ్‌డీ, పీజీ డిగ్రీ(ఎండీ/ఎంఎస్/డీఎన్‌బీ)ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్/ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 23.09.2020
- **వెబ్‌సైట్:** aiimsrishikesh.edu.in/aiims/

సీపఎన్ఎస్ఆర్‌యూల్లో ప్రాజెక్ట్ ఆఫీసర్ పోస్టులు

కొచ్చిన్‌షిప్‌యార్డ్ లిమిటెడ్‌కు చెందిన సీఎస్ఎల్ అండమాన్ షిప్ రిపెయిర్ యూనిట్ (సీఏఎన్ఎస్ఆర్‌యూ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 08
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ ఆఫీసర్
- **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సివిల్, సేఫ్టీ.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 25.09.2020 నాటికి 35 ఏళ్లు మించకూడదు.
- **ఎంపిక విధానం:** పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 25.09.2020
- **వెబ్‌సైట్:** https://cochinshipyard.com/

ఐసీఎంఆర్‌లో సైంటిస్ట్‌లు

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ సంస్థ.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), చండీగఢ్‌లోని పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(పీజీఐఎంఈఆర్) సంయుక్తంగా పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్ బి(మెడికల్/ నాన్ మెడికల్)
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 146
- **అర్హతలు:** పోస్టును అనుసరించి ఎంబీబీఎస్, సంబంధిత సబ్జెక్టులో పీజీ ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లకు మించరాదు. రిజర్వేషన్ వర్గాలకు వయో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(80 మార్కులు), ఇంటర్వ్యూ(20 మార్కులు) ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **కంప్యూటర్ ఆధారిత పరీక్ష తేది:** 01.11.2020
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 02.10.2020
- **వెబ్‌సైట్:** https://pgimer.edu.ina

ఐహెచ్‌బీటీ పలంపూర్‌లో ఖాళీలు

పలంపూర్(హిమాచల్ ప్రదేశ్)లోని భారత ప్రభుత్వ సీఎస్ఐఆర్ విభాగానికి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ బయోరిసోర్స్ టెక్నాలజీ(ఐహెచ్‌బీటీ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 39
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ సైంటిస్ట్, ప్రాజెక్ట్ అసోసియేట్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ, బీటెక్(లైఫ్ సైన్సెస్), ఎంఎస్సీ(లైఫ్‌సైన్సెస్/అగ్రికల్చర్/బయోకెమిస్ట్రీ/ఎంటమాలజీ/జువాలజీ/మైక్రోబయాలజీ/బోటనీ/ప్లాంట్ సైన్సెస్/ఫెర్మెంటేషన్ టెక్నాలజీ),ఎంటెక్/పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** recruitment@ihbt.res.in-
- **దరఖాస్తులకు చివరి తేది:** 03.10.2020
- **వెబ్‌సైట్:** https://www.ihbt.res.in/en/

స్కాలర్‌షిప్‌లు

ఐఐటీబీ మోనాష్ రీసెర్చ్ అకాడమీ పీహెచ్‌డీ స్కాలర్‌షిప్స్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) బాంబే, మోనాష్ యూనివర్సిటీ(ఆస్ట్రేలియా) సంయుక్తంగా 2020 విద్యాసంవత్సరానికి పీహెచ్‌డీ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తులు కోరుతున్నాయి.

- **ఐఐటీ బీ-మోనాష్ రీసెర్చ్ అకాడమీ పీహెచ్‌డీ స్కాలర్‌షిప్స్**
- **విభాగాలు:** సైన్స్, టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, ఐటీ, ఇంజనీరింగ్, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్, డిజైన్ అండ్ మ్యాథమెటిక్స్.
- **అర్హత:** మాస్టర్స్ డిగ్రీ/ఇంజనీరింగ్/సైన్స్ సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 25.09.2020
- **వెబ్‌సైట్:** www.iitbmonash.org/

ఎస్ఎల్ఐఈటీలో ఏఐసీటీఈ డాక్టోరల్ ఫెలోషిప్

భారత ప్రభుత్వానికి చెందిన పంజాబ్‌లోని సంత్ లోంగోవాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(ఎస్ఎల్ఐఈటీ)... 2020-21 విద్యాసంవత్సరానికి ఫెలోషిప్‌లో ప్రవేశాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ఏఐసీటీఈ డాక్టోరల్ ఫెలోషిప్**
- **ఫెలోషిప్‌ల సంఖ్య:** 08(మెకానికల్-02, ఫుడ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ-02,ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్‌ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్-02, కెమికల్ టెక్నాలజీ-02)
- **అర్హత:** ఇంజనీరింగ్/టెక్నాలజీలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 30.09.2020
- **వెబ్‌సైట్:** http://sliet.ac.in/

పల్లె ప్రతిభకు పిలుపు

ఆర్జీయూకేటీ, బాసర 2020 నోటిఫికేషన్ విడుదల ● దరఖాస్తులకు చివరి తేది: 03.10.2020

పల్లె విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో ఏర్పాటైనవే.. రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్(ఆర్జీయూకేటీ)!! ఉన్నత స్థాయి సాంకేతిక విద్యను గ్రామీణ పేద విద్యార్థులకు అందించి.. వారి ఉజ్వల భవితకు పునాది వేయాలనే ఉన్నత ఆశయంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ట్రిపుల్ ఐటీలకు శ్రీకారం చుట్టారు. ఈ విధానంలో పదోతరగతిలో ప్రతిభ చూపిన పల్లె విద్యార్థులకు ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సులో ప్రవేశం కల్పించి అన్ని విధాలుగా తీర్చిదిద్దుతారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ప్రస్తుతం తెలంగాణలో నిర్మల్ జిల్లా బాసరలోని ఆర్జీయూకేటీ-2020 ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో... ఆర్జీయూకేటీ, బాసర అందిస్తున్న కోర్సు వివరాలు.. అర్హతలు.. ప్రవేశ ప్రక్రియపై సమగ్ర సమాచారం...

ఆర్జీయూకేటీ- బాసర

ఆర్జీయూకేటీ, బాసరలో అందుబాటులో ఉన్న మొత్తం సీట్ల సంఖ్యలో 85 శాతం సీట్లను స్థానిక కోటాలో తెలంగాణ ప్రాంత విద్యార్థులకు; అలాగే మిగతా 15 శాతం సీట్లను ఓపెన్ కోటాలో మెరిట్ ప్రాతిపదికన తెలంగాణ/ఏపీ ప్రాంత విద్యార్థులతో భర్తీ చేస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందని విద్యార్థులకు, గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న భారతీయుల పిల్లలు, ఎన్ఆర్ఐల పిల్లలు, విదేశీ విద్యార్థులకు సూపర్ న్యూమరరీ సీట్లలో ప్రవేశాలను కల్పిస్తారు.

అర్హతలు

- 2020లో పదోతరగతి పరీక్షల్లో మొదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.
- **వయసు:** 31.12.2020 నాటికి 18ఏళ్ల లోపు ఉం డాలి. ఎస్సీ/ఎస్టీ విద్యార్థులు 21లోపు ఉండాలి.

ఎంపిక ఇలా

- పదోతరగతిలో సాధించిన జీపీఏ(గ్రేడ్ పాయింట్ యావరేజ్) ఆధారంగా.. ప్రతి సబ్జెక్టులోనూ విద్యార్థి పొందిన గ్రేడు ప్రతిభ ఆధారంగా.. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పరిగణనలోకి తీసుకొని ప్రవేశాలు కల్పిస్తారు.
- ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు వారు సాధించిన మార్కులకు అదనంగా 0.4 జీపీఏను కలుపుతారు.
- ఆర్జీయూకేటీలో విద్యాసంస్థలో రిజర్వేషన్ల ప్రకారం సీట్ల కేటాయింపు ఉంటుంది.

విద్యావిధానం

- **పీయూసీ:** ప్రీ యూనివర్సిటీ కోర్సు(2ఏళ్లు). పీయూసీ కింద రెండేళ్ల ఎంపీసీ కోర్సును ఆఫర్ చేస్తారు. ఇందులో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, తెలుగు /సంస్కృతం సబ్జెక్టులుగా ఉంటాయి.
- **నాలుగేళ్ల బీటెక్:** ఈ నాలుగేళ్ల ఇంజనీరింగ్ విద్యలో.. కెమికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లు అందుబాటులో ఉన్నాయి.

కోర్సు ఫీజు

- ఆర్జీయూకేటీలో ప్రవేశం పొందిన, అర్హత కలిగిన విద్యార్థులు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఉచిత విద్యను పొందవచ్చు. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్‌లో భాగంగా మొదటి రెండేళ్ల పీయూసీ కోర్సు ఉంటుంది. ఈ కోర్సుకు ట్యూషన్ ఫీజు ఏటా రూ.37వేలు(సెమిస్టర్ ఎగ్జామినేషన్ ఫీజు కలుపుకొని)గా ఉంటుంది. ఆ తర్వాత నాలుగేళ్ల బీటెక్ విద్యకు ఏటా రూ.40వేలు చెల్లించాలి. లక్షలోపు వార్షికాదాయం కలిగిన జనరల్ అభ్యర్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్ వర్తిస్తుంది. ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకైతే కుటుంబ వార్షికాదాయం 2 లక్షల లోపు ఉండాలి.
- వీటితోపాటు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు 500), రిఫండబుల్ డిపాజిట్ రూ.2000, మెడికల్ ఇన్సూరెన్స్ రూ.500.. చెల్లించాల్సి ఉంటుంది.

దరఖాస్తు విధానం

- ఆర్జీయూకేటీకి దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు టీఎస్ ఆన్‌లైన్ సర్వీస్ ద్వారా మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది.
- ఏపీ/తెలంగాణ రాష్ట్రాలకు చెందిన జనరల్/ బీసీ అభ్యర్థులు రూ.200.. అలాగే ఎస్సీ/ఎస్టీ విద్యార్థులు రూ.150 దరఖాస్తు ఫీజు చెల్లించాలి. ఇతర రాష్ట్రాల వారు రూ.1000, ఎన్ఆర్ఐ/అంతర్జాతీయ విద్యార్థులు 25 యూఎస్ డాలర్లను ఫీజుగా చెల్లించాలి. వీటితోపాటు అదనంగా రూ.25 టీఎస్ ఆన్‌లైన్ సర్వీస్ చార్జీల కింద చెల్లించాలి. అనంతరం సంబంధిత రశీదు ప్రింట్ తీసుకొని ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తిచేయాలి. తర్వాత దాన్ని ప్రింటౌట్, రశీదు జిరాక్స్‌తో పాటు పదోతరగతి హాల్ టికెట్, నాలుగో తరగతి నుంచి పది వరకు స్టడీ సర్టిఫికేట్లు, కుల ధృవీకరణ పత్రం, ఇతర వర్తించే సర్టిఫికేట్ల (పీహెచ్, ఎన్‌సీసీ,సీఏపీ,స్పోర్ట్స్) జిరాక్స్‌లను జతచేసి "The Director, Rajiv Gandhi University of Knowledge Technologies, Basar, Nirmal District, Telangana State -504107'కు స్పీడ్ పోస్ట్/రిజిస్టర్ పోస్టులో పంపించాలి. అలాగే ఆ కవర్‌పై "Application for Admissions

పీజీటీఎస్ఏయూ
అగ్రి పాలిటెక్నిక్స్

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ పాలిటెక్నిక్‌లు నాలుగు డిప్లొమా కోర్సులను అందిస్తున్నాయి. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ఆ కోర్సుల్లో ప్రవేశానికి యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది.

యూనివర్సిటీ నాలుగు డిప్లొమాలను ఆఫర్ చేస్తోంది. డిప్లొమా ఇన్ అగ్రికల్చర్, డిప్లొమా ఇన్ సీడ్ టెక్నాలజీ, డిప్లొమా ఇన్ ఆర్గానిక్ అగ్రికల్చర్(ఈ మూడూ రెండేళ్ళ కాలవ్యవధి కలిగిన కోర్సులు), డిప్లొమా ఇన్ అగ్రికల్చర్(మూడేళ్ళ కోర్సు). యూనివర్సిటీ పాలిటెక్నిక్స్‌కు తోడు అనుబంధంగా ప్రైవేటు పాలిటెక్నిక్‌లు కూడా ఈ కోర్సులను ఆఫర్ చేస్తున్నాయి. ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉంటుంది.

• డిప్లొమా ఇన్ అగ్రికల్చర్

యూనివర్సిటీ పాలిటెక్నిక్స్ - పాలెం(నాగరకర్నూలు జిల్లా), పొలాస (జగిత్యాల), కంపసాగర్(నల్లగొండ), బసంతపూర్, జోగిపేట(సంగారెడ్డి), మధిర(ఖమ్మం), తోర్నాల(సిద్ధిపేట), జమ్మికుంట(కరీంనగర్), మాల్‌తుమ్మెద(కామారెడ్డి)
అఫిలియేటెడ్ పాలిటెక్నిక్స్ - తునికి(మెదక్), చేవెళ్ళ(రంగారెడ్డి), నారాయణఖేడ్, తురకల ఖానాపూర్(సంగారెడ్డి), సత్తుపల్లి(ఖమ్మం), పోలేనిగూడెం(సూర్యాపేట), అశ్వారావుపేట(కొత్తగూడెం)

• డిప్లొమా ఇన్ సీడ్ టెక్నాలజీ

యూనివర్సిటీ పాలిటెక్నిక్- రుద్రూర్ (నిజామాబాద్)
అఫిలియేటెడ్ పాలిటెక్నిక్ - తునికి(మెదక్)

• డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్

యూనివర్సిటీ పాలిటెక్నిక్ - రాజేంద్రనగర్(హైదరాబాద్)
అఫిలియేటెడ్ పాలిటెక్నిక్ - తునికి(మెదక్), సత్తుపల్లి(ఖమ్మం), తుర్కుల ఖానాపూర్ (సంగారెడ్డి)

• డిప్లొమా ఇన్ ఆర్గానిక్ ఫార్మింగ్

అనుబంధ పాలిటెక్నిక్ - గింగుర్తి(వికారాబాద్)
యూనివర్సిటీ, ప్రైవేటు పాలిటెక్నిక్స్ అందించే నాలుగు కోర్సుల్లో కలిపి 870 సీట్లు ఉన్నాయి.

సమాచారం

దరఖాస్తు ఫీజు: రూ.1100 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.600)
ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబర్ 16
వెబ్‌సైట్: www.pjtsau.edu.in

అర్హత

కనీసం 35 శాతం మార్కులతో టెన్త్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులు. ఒకటి నుంచి పదోతరగతి లోపు నాలుగేళ్ళు కనీసం నాన్ మున్సిపల్ ప్రాంతంలోని పాఠశాలలో చదివి ఉండాలి. ఆ మేరకు స్టడీ సర్టిఫికెట్లు సమర్పించాలి. టెన్త్‌లో సాధించిన మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుంది.

విద్యార్థి వయస్సు ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి 15 సంవత్సరాలు నిండి ఉండాలి. 1999 జనవరి 1 - 2005 డిసెంబర్ 31 మధ్య జన్మించి ఉండాలి. సీట్ల కేటాయింపులో నిబంధనల మేరకు రిజర్వేషన్లు పాటిస్తారు.

వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు
బిట్స్ ఎంటెక్

బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(బిట్స్), పిలానీ వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం ఎంటెక్‌లో పలు కోర్సులను అందిస్తోంది. విద్యార్హతలకు తోడు కనీసం ఒక ఏడాది అనుభవం ఉన్న వ్యక్తులు ఈ కోర్సుల్లో చేరవచ్చు.

ఎంటెక్ కోర్సులు

- డేటా సైన్స్ అండ్ ఇంజనీరింగ్
- బిజినెస్ అనలిటిక్స్
- ఫిన్‌టెక్
- ఫుల్ స్టేక్ ఇంజనీరింగ్
- ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్

ఇవన్నీ నాలుగు సెమిస్టర్ల కోర్సులు. కెరీర్‌కు ఎలాంటి బ్రేక్ లేకుండా ఈ కోర్సులు చేయవచ్చు. వీకెండ్స్ లేదంటే పనివేళల అనంతరం ఆన్‌లైన్ లెక్చర్లకు హాజరైతే సరిపోతుంది. లైవ్లీ



వీక్లీ ఆన్‌లైన్ లెక్చర్లు, అనుబంధంగా ఆన్‌లైన్ కాంటాక్ట్ సెషన్ల ద్వారా సందేహ నివృత్తి, ట్యుటోరియల్, ఇండస్ట్రీ టాక్స్ వంటివి ఉంటాయి. పూర్తిగా సురక్షిత వ్యవస్థ కింద ఆన్‌లైన్ ఎగ్జామ్ సదుపాయం కూడా ఉంది. ప్రతి సెమిస్టర్‌లో మిడ్, కాంప్రహెన్సివ్ పరీక్షలు ఉంటాయి. ఆన్‌లైన్ లేదంటే పరీక్ష కేంద్రంలో రాసుకోవచ్చు. హైదరాబాద్ సహా దేశంలో పలు పట్టణాల్లో పరీక్ష రాసుకునే వెసులుబాటు ఉంది. ఫైనల్ సెమిస్టర్‌లో డిజర్టేషన్(ప్రాజెక్ట్ వర్క్) ఉంటుంది. ఫీజును సులభంగా వాయిదాల పద్ధతిలో చెల్లించుకోవచ్చు.

కనీసం 60 శాతం అగ్రిగేట్ మార్కులతో బీఈ/ బీటెక్/ ఎంసిఎ/ ఎమ్మెస్సీ ఉత్తీర్ణతకు తోడు కనీసం ఒక ఏడాది పాటు సంబంధిత అనుభవం ఉండాలి. అదేవిధంగా లెక్కల్లో సరిపోయేంత బ్యాక్‌గ్రౌండ్‌కు తోడు బేసిక్ ప్రోగ్రామ్ నాలెడ్జ్ తెలిసి ఉండాలి. ఈ కోర్సుల్లో కొత్తగా చేరే విద్యార్థులకోసం లెర్నింగ్ కంటిన్యూటి అస్యూరెన్స్ ఫెసిలిటీని బిట్స్ కల్పిస్తోంది. దీనికింద మెడికల్, వృత్తిపరంగా లేదంటే మరేదైనా కారణంతో మధ్యలో చదువు ఆపేయాల్సి వస్తే వీలున్న సమయంలో నిబంధనలకు లోబడి కోర్సును కొనసాగించే వెసులుబాటు ఉంటుంది. కోర్సులు, ఫీజులు సహా పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.

- **దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబర్ 21
- **వెబ్‌సైట్:** https://bits-pilani-wilp.ac.in/

తిరుపతి స్విమ్స్‌లో
ఫెలోషిప్ ప్రోగ్రామ్స్

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) - మెడికల్ అభ్యర్థుల కోసం ఫెలోషిప్ ప్రోగ్రామ్‌లు ప్రకటించింది. పీజీ పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశాల్లో తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తారు. సెలెక్షన్ కమిటీ నిర్ణయం మేరకు అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
వెబ్‌సైట్: http://svimstpt.ap.nic.in

పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్

- కోర్సు వ్యవధి ఏడాది
- ఇందులో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, కార్డియాక్ అనెస్థీషియా, న్యూరో అనెస్థీషియా, క్రిటికల్ కేర్, నెఫ్రాలజీ, సీటీ సర్జరీ విభాగాలు ఉన్నాయి.
- అర్హత: సంబంధిత మెడికల్ విభాగంలో ఎంఎస్ / ఎండీ / డీఎన్‌బీ పూర్తిచేసి ఉండాలి.
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ, వైవా, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- ప్రవేశం పొందిన అభ్యర్థులు ట్యూషన్, లైబ్రరీ, రిజిస్ట్రేషన్, మెడికల్ ఎగ్జామినేషన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్ ఫీజులు సహా మెడికల్ ఎక్స్‌పెన్సెస్ కింద రూ.95,000 నాన్ రిఫండబుల్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. అభ్యర్థులు తమ ప్రవేశాన్ని రద్దు చేసుకున్న సందర్భంలో కూడా ఈ మొత్తాన్ని తిరిగి ఇవ్వరు.
- కాషన్ డిపాజిట్, హాస్టల్ డిపాజిట్, హాస్టల్ కార్పస్ ఫండ్ కూడా ప్రవేశ సమయంలోనే చెల్లించాలి.
- ఈ ప్రోగ్రామ్‌లో ఎటువంటి పరీక్షలు నిర్వహించరు. అభ్యర్థులు పది కేసులకు సంబంధించిన డిజర్టేషన్ వర్క్‌ని హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ చేత సర్టిఫై చేయించుకోవాలి. కనీసం ఒక కాన్ఫరెన్సుకు హాజరుకావాలి. నిబంధనల ప్రకారం డాక్యుమెంట్లు సమర్పిస్తేనే ఫెలోషిప్ సర్టిఫికెట్ ఇస్తారు.

ముఖ్య సమాచారం:

- దరఖాస్తు ఫీజు: రూ.750
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 5
- చిరునామా: రిజిస్ట్రార్, శ్రీ వేంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, అలిపిరి రోడ్, తిరుపతి - 517507.
- ఈ - మెయిల్: svimsadmissions@gmail.com

ఎన్.సీ. గుప్తా పల్మనరీ ఫెలో ప్రోగ్రామ్

- ఈ ప్రోగ్రామ్ పూర్తిగా ఉచితం. పల్మనరీ అండ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ విభాగాల్లో బోధన, పరిశోధన విధానాలపై శిక్షణ ఇస్తారు. ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులపై ప్రత్యేక తరగతులు ఉంటాయి. పల్మనరీ కేర్‌కు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలతో కలసి పనిచేసే అవకాశం ఉంటుంది.
- ప్రోగ్రామ్ వ్యవధి ఆరు నెలలు. ఇందులో నాలుగు వారాలపాటు విదేశాల్లో శిక్షణ ఉంటుంది.
- అర్హత: మెడిసిన్, టీబీ అండ్ ఆర్‌డీ విభాగాల్లో ఎండీ పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. డీటీసీడీ, డీఎం (పల్మనాలజీ) ఉత్తీర్ణులూ అర్హులే. చివరి సంవత్సర పరీక్షలు రాసి ఫలితాల కోసం చూస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- వయసు: 45 ఏళ్ల మించకూడదు.
- ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్ లేదా ఇంటర్వ్యూ ద్వారా.

ముఖ్య సమాచారం

- దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 5
- దరఖాస్తుల స్క్రీనింగ్: అక్టోబరు 12
- కౌన్సిలింగ్: అక్టోబరు 19
- ప్రోగ్రామ్ ప్రారంభం: నవంబరు 2

సర్టిఫికెట్ కోర్సులు

- కోర్సు వ్యవధి ఏడాది
- ఇందులో ఎమర్జెన్సీ మెడిసిన్, బేసిక్స్ ఆఫ్ డయాలిసిస్ మేనేజ్‌మెంట్ విభాగాలు ఉన్నాయి.
- అర్హత: ఎంసీఐ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎంబీబీఎస్ కోర్సు పూర్తిచేసి మెడికల్ కౌన్సిల్‌లో నమోదై ఉండాలి.
- ఎంపిక: వైవా, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- ప్రవేశం పొందిన అభ్యర్థులు కోర్సు ఫీజు కింద మొత్తం రూ.30,700 చెల్లించాల్సి ఉంటుంది. ఒరిజినల్ సర్టిఫికెట్లు, బాండ్ కూడా సమర్పించాలి.
- ఈ కోర్సులకు సంబంధిత విభాగాధిపతులతో శిక్షణ ఇప్పిస్తారు.
- శిక్షణ ప్రారంభమైన నాటి నుంచి అభ్యర్థులు లాగ్ బుక్ (రికార్డు బుక్) పెట్టుకోవాలి. దీనితోపాటు కోర్సు పూర్తయినట్లు తెలిపే సర్టిఫికెట్‌ను సంబంధిత డిపార్టుమెంట్ హెడ్ ద్వారా కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌కు పంపాలి.

అవునా!
కంగారూలు వెనక్కి నడవలేవు.

ప్రతిభ

అబ్బురపరుస్తున్న మూడేళ్ల బుడతడు!

స్కూల్‌కు వెళ్లే వయస్సు కాదు. అయితేనేం ఇంట్లో మమ్మీ, డాడీ నేర్పించిన వాటిని గుక్కతిప్పుకోకుండా అప్పచెబుతూ తన ప్రతిభతో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు చెన్నైకి చెందిన సాయి శ్రవణ్.

- మూడేళ్ల వయసున్న ఈ బుడతడు 37 రకాల జంతువులను గుర్తిస్తాడు. 18 రకాల పక్షులు, 24 రకాల పండ్ల పేర్లు గడగడా చెబుతాడు. అంతేకాదు 31 స్మారక కట్టడాలు, 38 మంది ప్రముఖ వ్యక్తులు, 12 రకాల సముద్ర జీవులు ఇలా ఒక్కటేమిటి ఏది అడిగినా చెబుతాడు.
- 21 రకాల వాహనాలను గుర్తిస్తాడు. 21 దేశాల జాతీయ చిహ్నాలు కూడా అడిగిందే తడవుగా చెప్పేస్తాడు. మన దేశంలోని రాష్ట్రాల రాజధానుల పేర్లు కొట్టిన పిండి.
- ఈ చిన్నారి తన ప్రతిభతో 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లోనూ స్థానం సంపాదించాడు. మరి సాయి శ్రవణ్‌ను మనమూ అభినందిద్దాం!

సుడోకూ రంగులు కనుక్కోండి!

B	X	H	P	B	L	A	C	K
B	G	O	I	E	F	W	F	I
N	Y	Q	N	P	D	H	A	Q
Q	G	T	K	G	R	E	E	N
W	H	I	T	E	B	L	U	E
O	R	A	N	G	E	G	U	X
U	B	L	Y	E	L	L	O	W
K	X	M	G	Z	P	D	R	R
B	R	O	W	N	T	R	E	D

BLACK
BLUE
BROWN
GREEN
ORANGE

PINK
RED
WHITE
YELLOW

పదాలు పూరించండి

సరైన నీడ ఏది?

దారి కనుక్కోండి!

డైలీ సుడోకు - 489

3				9		2		
			5		2		8	
6					7		3	
	8			4	5		9	
7								5
	3		1	6			2	
	6		2					8
	5		3		4			
		3		7				1

సుడోకు - 488 సమాధానం

4	7	2	9	1	3	8	5	6
9	1	6	2	5	8	4	3	7
5	3	8	6	7	4	1	9	2
8	9	5	4	6	1	7	2	3
6	4	3	8	2	7	5	1	9
1	2	7	3	9	5	6	4	8
2	5	1	7	8	9	3	6	4
3	8	9	5	4	6	2	7	1
7	6	4	1	3	2	9	8	5

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

జాబ్ ట్రెండ్స్

ఆఫర్ లెటర్.. భద్రం బ్రో..!

బీటెక్ పూర్తి చేసిన వివేక్ ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకు వెళ్లాడు. తర్వాత ప్యాకేజీ మాట్లాడుకోవడం.. కంపెనీ ఆఫర్ చేసిన వేతనం.. డొమైన్ నచ్చడంతో ఓకే చేప్పాడు. ఆఫర్ లెటర్ ఇచ్చిన కంపెనీ జాయినింగ్ రిపోర్టు కూడా తీసుకుంది. కంపెనీ ప్రతినిధులు వివేక్‌ను ముందుగా ఆఫర్ చేసిన డొమైన్‌లో కాకుండా.. వేరే విభాగంలో నియమించారు. దాంతో ఆ పని నచ్చలేదని, ముందుగా చెప్పిన దాంట్లోనే అవకాశం కల్పించని అడిగితే.. అందుకు అంగీకరించలేదు. దాంతో వివేక్ రిజైన్ లెటర్ ఇచ్చాడు. మరుసటిరోజే అతడికి కంపెనీ నుంచి నోటీస్ వచ్చింది. రెండేళ్లు కంపెనీలో పనిచేస్తానని అగ్రిమెంట్ చేశావని.. ఉద్యోగం మానేస్తే ఐదు లక్షలు పరిహారం చెల్లించాలన్నది అందులోని ప్రధానాంశం. హెచ్‌ఆర్‌లో సంప్రదిస్తే.. జాబ్‌లో చేరేముందే వివేక్ సంతకం చేసిన అపాయింట్‌మెంట్ లెటర్‌తోపాటు ఇచ్చిన కొన్ని పత్రాలను చూపించారు. ఇప్పుడు అతడు నష్టపరిహారం చెల్లించాలి.. లేదా ఇష్టం లేకపోయినా ఉద్యోగంలో కొనసాగాలి. లేదంటే అతని సర్టిఫికెట్లు తిరిగి ఇవ్వకపోగా.. న్యాయపరంగా చిక్కులు ఎదుర్కోక తప్పని పరిస్థితి..

జాబ్ అగ్రిమెంట్.. ఆఫర్ లెటర్.. అపాయింట్‌మెంట్ లెటర్.. పేరు ఏదైనా సరే ఉద్యోగం వచ్చిన సంతోషంలో వాటిని తేలిగ్గా తీసుకోకూడదు అంటున్నారు నిపుణులు! వాటిల్లో పొందుపరిచిన నిబంధనలు అర్థం చేసుకోవడానికి కష్టంగా అనిపించవచ్చు. కానీ అందులోనే భవిష్యత్ దాగి ఉందన్న విషయం విస్మరించరాదు. ఒకవేళ తేలిగ్గా తీసుకుంటే.. ఉద్యోగం నచ్చనప్పుడు, మరో కంపెనీకి మారాలనుకున్నప్పుడు ఎన్నో సమస్యలు ఎదురయ్యే ఆస్కారముంది. అపాయింట్‌మెంట్ లెటర్‌లో చూడాల్సిన ప్రధాన అంశాలపై ప్రత్యేక కథనం...



నిబంధనలు చదవాలి

ఒక ఉద్యోగిని తీసుకునేటప్పుడు కంపెనీలు ప్రామాణికంగా, చట్టబద్ధంగా అపాయింట్‌మెంట్ లెటర్‌ను తయారు చేస్తాయి. అందులో అనేక నిబంధనలు పొందుపరుస్తాయి. ఉద్యోగం వచ్చిందన్న ఆనందంలోనో.. ప్యాకేజీ నచ్చడంతోనే.. ఆ నిబంధనలను చదవకుండానే చాలామంది సంతకం చేసేస్తుంటారు. ఒకవేళ ఉద్యోగులు వాటిని ఉల్లంఘిస్తే సంస్థలు వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాయి. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే.. ఒప్పందంపై సంతకం చేసేటప్పుడే కంపెనీ పెట్టిన నిబంధనలను పూర్తిగా చదవాలి. కంపెనీ హెచ్‌ఆర్ విభాగం అపాయింట్‌మెంట్ లెటర్‌ను ఇచ్చినప్పుడు వాటిలోని నిబంధనలను పూర్తిగా చదివి అవగాహన చేసుకోవాలి అంటున్నారు నిపుణులు.

ఉద్యోగం.. మీ వర్క్

మీకు అపాయింట్‌మెంట్ లెటర్ వచ్చినప్పుడు.. మీరు ఇంటర్వ్యూ చేసిన ఉద్యోగం కోసమే మిమ్మల్ని తీసుకుంటున్నట్టు అందులో ఉందో లేదో నిర్ధారించుకోవాలి. ఉదాహరణకు, మిమ్మల్ని ''సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజనీర్''గా తీసుకుంటున్నట్టు చెప్పి.. ఆర్డర్ కాపీలో టెస్టింగ్ అబ్జర్వర్‌గా నియమిస్తే.. హెచ్‌ఆర్‌లో అడిగేందుకు ఆస్కారం ఉంటుంది. మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసిన ఉద్యోగంలో కాకుండా.. మరో దాంట్లో ఎందుకు నియమిస్తున్నారో.. మొదట్లోనే అడిగితే మార్చే అవకాశం ఉంటుంది. ఆఫర్ లెటర్ చూడకుండా ఆర్డర్‌పై సంతకం చేస్తే... అందులో పేర్కొన్న దాని ప్రకారం అదే ఉద్యోగంలో పనిచేసేందుకు ఒప్పుకున్నట్టు అవుతుంది. ఒకసారి సంతకం చేశాక కంపెనీ నిబంధనల ప్రకారం పనిచేయాల్సి ఉంటుంది. .

ఒప్పంద కాలం

అపాయింట్‌మెంట్ లెటర్ పై ఉద్యోగంలో ఎప్పటి నుంచి చేరాలో ఉండాలి. ఒకవేళ అది ఇన్నేళ్ల వరకు అనుకుంటే.. ఆ అంశాన్నీ.. అందులో ప్రారంభ, చివరి తేదీని కూడా స్పష్టంగా పేర్కొనాలి. మీరు ఆ కాల వ్యవధిలో ఉద్యోగం చేయబోతున్నారని దీని అర్థం. కాల వ్యవధిని స్పష్టంగా పేర్కొంటే.. కంపెనీ ఇష్టానుసారం మిమ్మల్ని ఉద్యోగం నుంచి తొలగించేందుకు ఆస్కారం ఉండదు. ఒప్పంద తేదీ కంటే ముందే తొలగిస్తున్నట్టయితే.. అందుకు బలమైన కారణం చూపించాల్సి ఉంటుంది. మీ అవసరం కంపెనీకి ఉన్నట్టయితే.. మరోసారి ఒప్పందం పొడిగిస్తుంది. అప్పుడు కూడా మీ అనుమతితోనే జరుగుతుంది. లేదంటే.. మీరు మరో ఉద్యోగం చూసుకునేందుకు సమయం లభిస్తుంది. కాంట్రాక్ట్ పిరియడ్ ఆఫర్ లెటర్‌లో పేర్కొనకుంటే.. ఎప్పుడైనా ఉద్యోగం నుంచి తొలగించే ఆస్కారం ఉంటుంది.

నోటీస్ పిరియడ్

కార్పొరేట్ రంగంలో నోటీస్ పిరియడ్ అనేది చాలా ప్రధానం. ఓ కంపెనీలో పనిచేస్తున్నప్పుడు మరో కంపెనీ నుంచి అధిక వేతనం, ప్రయోజనాలతో ఆఫర్ వస్తే.. అక్కడ చేరేందుకు ఆసక్తి చూపుతారు. ప్రస్తుతం పనిచేస్తున్న కంపెనీలో ఉద్యోగం మానేయాలంటే.. ముందుగానే చెప్పాలి. దాన్నే 'నోటీస్ పిరియడ్' అంటారు. ఇది ఎంత వ్యవధి అనేది అపాయింట్‌మెంట్ లెటర్‌లో స్పష్టంగా పేర్కొనాలి. కొన్ని కంపెనీలు నోటీస్ పిరియడ్‌ను నెల నుంచి మూడు నెలలుగా పేర్కొంటే.. మరికొన్ని ఆరు నెలలు విధిస్తాయి. మరికొన్ని కంపెనీలు వారం రోజులు నోటీస్ పిరియడ్ పెడుతుంటాయి. నోటీస్ కాలం ఎక్కువగా ఉంటే.. కొత్త కంపెనీలో చేరడం కష్టమవుతుంది. కాబట్టి ఉద్యోగంలో చేరేటప్పుడే నోటీస్ పిరియడ్ గురించి కూడా తెలుసుకోవాలి. కొన్ని కంపెనీలు తమ పద్ద ఉద్యోగం రాజీనామా చేశాక.. కొన్ని నెలల పాటు మరో కంపెనీలో చేరేందుకు వీలు లేదంటూ నిబంధన విధిస్తాయి. దీన్నే ''నాన్ కంపెట్ పీరియడ్'' అంటారు. దీనివల్ల తమ పోటీ కంపెనీ మీ ద్వారా ఎలాంటి లాభం పొందరాదని అలా చేస్తాయి. ఇలాంటి క్లాజ్ అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లో ఉందో లేదో చూడాలి.

అపాయింట్‌మెంట్ లెటర్‌లో నిబంధనలు ఏమిటి?

సంస్థలో చేరేటప్పడే ఉద్యోగి వివరంగా తెలుసుకోవాలి

లేకుంటే చిక్కులు కొని తెచ్చుకున్నట్లే అంటున్న నిపుణులు

పూర్తి సమయం కంపెనీకేనా

కొందరు ఒక కంపెనీలో తమకు ఇచ్చిన టైమ్ ప్రకారం-ఉద్యోగం చేస్తూ, మిగిలిన సమయంలో మరో కంపెనీ కోసం పనిచేస్తుంటారు. దానివల్ల అదనపు ఆదాయం సమకూరుతుందని భావిస్తారు. కాని చాలా కంపెనీలు రెండు చోట్ల పనిచేసేందుకు అంగీకరించవు. అపాయింట్‌మెంట్ లెటర్‌లో మరెక్కడా ఉద్యోగం చేయరాదన్న నిబంధన ఏమైనా ఉందా అని పరిశీలించాలి. ఒప్పందం ప్రకారం-''తమ కంపెనీకి మాత్రమే'' (exclusively) పనిచేయాలని ఉంటే.. అలాగే నడుచుకోవాల్సి ఉంటుంది. అలాకాకుండా మీరు మరోచోట కూడా పనిచేస్తున్నట్టు తెలిస్తే చట్టపరంగా చిక్కులు తప్పవు. మీ వ్యక్తిగత సమయంలో మీకు ఆదాయం వచ్చే పని చేసుకునే స్వేచ్ఛకు విరుద్ధంగా నిబంధనలు లేవని నిర్ధారించుకోవడం మంచిది అంటున్నారు నిపుణులు.

పని గంటలు ఎన్ని

ప్రతి ఒక్కరికి వ్యక్తిగత పనులు ఉంటాయి. అందుకోసం కొంత సమయం కేటాయించుకోవాలి. అలాంటప్పుడు ఉద్యోగి కంపెనీ కోసం ఎన్ని గంటల సమయం పనిచేయాలో చెబుతుంది. వారంలో ఎన్ని రోజులు ఎన్ని గంటలు పనిచేయాలని లెటర్‌లో ఉందో చూడాలి. లేదా వర్క్ ఫ్రమ్ హోమ్‌లో పనిచేయాలా! అన్నది తెలుసుకోవాలి. అదనపు పని గంటలకు బెనిఫిట్స్ ఇస్తారా! షిఫ్ట్ ప్రకారం చేయాలా.. సెలవులు ఎన్ని.. వంటి నిబంధనలు పరిశీలించాలి. పనిగంటలు చూడకపోతే అర్ధరాత్రి కూడా పనిచేయమనే అవకాశం ఉంటుంది.

వేతనం, వైద్యం, బెనిఫిట్స్

ఎవరు ఏ ఉద్యోగం చేసినా వేతనం కోసమే. ఇంటర్వ్యూలో చెప్పినదాని ప్రకారం- అపాయింట్‌మెంట్ లెటర్‌లో మీకు చెల్లిస్తానన్న వేతనం వివరంగా ఉందో లేదో చూడాలి. అందులో మూలవేతనం, హెచ్‌ఆర్ఏ, టీఏ, డీఏ ఎంత ఉందో పరిశీలించుకోవాలి. వేతన పెంపు, బోనస్ చెల్లింపు వంటి అంశాలతోపాటు వైద్య ప్రయోజనాలను స్పష్టంగా పేర్కొన్నారా? లేదా పరిశీలించాలి. కొన్నిసార్లు కంపెనీ ఇచ్చే అపాయింట్‌మెంట్ లెటర్‌లో మూలవేతనం మాత్రమే పేర్కొని.. ఇతర అంశాలు పొందుపరచరు. అలాంటప్పుడు ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు కంపెనీ నుంచి మీకు ఎలాంటి సాయం అందదు. అనారోగ్యం కారణంగా తీసుకున్న సెలవులకు కూడా మీ వేతనం నుంచి తగ్గించే ఆస్కారం ఉంటుంది.

సొంత ప్రతిభకు చోటు

మీరు సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను రూపొందించగల సామర్థ్యం ఉన్నవారు. మీలాంటి వారు ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తూనే.. కొత్త ఆవిష్కరణలు చేయాలని తపన పడుతుంటారు. ఒకవేళ మీరు అలాంటి అద్భుతాలు చేసినా.. అది మీ సొంత ఆవిష్కరణగా కాకుండా.. కంపెనీకి చెందేలా ఒప్పందంలో పేర్కొంటాయి. మీరు చేసిన ఆవిష్కరణపై మీకు పేటెంట్ పొందే అవకాశం ఉండదు. ఆ మొత్తం క్రెడిట్ కంపెనీకే చెందేలా నిబంధనలు ఉంటాయి. కాబట్టి ఆఫర్ లెటర్‌లో పేర్కొన్న ప్రతి నిబంధన చదవడంతోపాటు హెచ్‌ఆర్‌లో మరోసారి మీ అనుమానాలు నివృత్తి చేసుకోవడం మేలు!!

ప్రస్తుతం అంతర్జాతీయంగా వస్తున్న సామాజిక, ఆర్థిక, సాంకేతిక మార్పులను పరిగణనలోకి తీసుకుంటే.. టెక్నికల్ కోర్సుల విద్యార్థులకు ఇంటర్‌డిసిప్లినరీ అప్రోచ్ చాలా అవసరం. ఇందుకోసం టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్స్ చర్యలు తీసుకోవాలి. ఇంటర్‌డిసిప్లినరీ విధానాన్ని అమలు చేయాలనే ఉద్దేశంతోనే.. గేట్-2021లో హ్యుమానిటీస్ అభ్యర్థులకూ అవకాశం కల్పించాం.. అంటున్నారు.. ఐఐటీ-ముంబై డైరెక్టర్ ప్రొఫెసర్ శుభాశిష్ చౌధురి. గేట్‌లో పలు మార్పులు చేపట్టిన తరుణంలో గేట్ నిర్వాహక ఇన్‌స్టిట్యూట్ ఐఐటీ ముంబై డైరెక్టర్ ప్రొఫెసర్ శుభాశిష్ చౌధురితో ఈ వారం గెస్ట్ కాలం..

- ఇంజనీరింగ్ విద్యార్థులు కోర్‌తోపాటు ఇతర సబ్జెక్ట్‌లపై అవగాహన పెంచుకోవాలి
- అందుకే గేట్‌లో హ్యుమానిటీస్ పేపర్ ప్రవేశ పెట్టాం
- గేట్-2021 నిర్వాహక ఇన్‌స్టిట్యూట్ ఐఐటీ-బాంబే డైరెక్టర్ ప్రొఫెసర్ శుభాశిష్ చౌదురి

గెస్ట్ కాలం

ఇంటర్‌డిసిప్లినరీ అప్రోచ్‌కు ప్రాధాన్యం

ఇప్పటికే పలు కోర్సులు

గేట్-2021లో హ్యుమానిటీస్ పేపర్‌ను ప్రవేశ పెట్టడం కొత్తగా కనిపిస్తున్నప్పటికీ.. వాస్తవానికి ఐఐటీల్లో ఇప్పటికే ఈ విభాగాల్లో పరిశోధనలు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి పీజీ, పీహెచ్‌డీ స్థాయి కోర్సుల్లో ప్రవేశాలు కూడా కల్పిస్తున్నాం. ఇప్పటివరకు ఆయా కోర్సుల్లో ప్రవేశాలకు సదరు ఇన్‌స్టిట్యూట్‌లు వేర్వేరుగా ఎంపిక ప్రక్రియ చేపట్టేవి. వీటిని ఒకే గొడుగు కిందకి తీసుకువచ్చేలా గేట్‌లో హ్యుమానిటీస్ పేపర్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. ఇక నుంచి ఐఐటీలు ఆ స్కోర్‌ను ప్రామాణికంగా తీసుకొని.. హ్యుమానిటీస్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నాయి.

ఇంటర్ డిసిప్లినరీ

ఇంజనీరింగ్, టెక్నాలజీ విద్యార్థులకు ఇంటర్ డిసిప్లినరీ అప్రోచ్ ఉండాలనే అభిప్రాయం ఎప్పటి నుంచో వినిపిస్తోంది. ఇప్పటివరకు ఐఐటీలు, ఎన్‌ఐటీల్లో కోర్ సబ్జెక్ట్‌లోనే కోర్సు పూర్తి చేసే విధంగా కరిక్యులం అమలవుతోంది. అందుకే ఇంటర్‌డిసిప్లినరీ అప్రోచ్‌ను అకడమిక్ స్థాయిలోనే పెంచాలనే ఉద్దేశంతోనే రెండు పేపర్ల విధానానికి శ్రీకారం చుట్టాం. ఇప్పటికే కొన్ని ఐఐటీలు, ఎన్‌ఐటీలు.. మేజర్ సబ్జెక్ట్‌గా కోర్‌తోపాటు ఇతర సబ్జెక్ట్‌ను మైనర్‌గా ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నాయి. ఇక నుంచి పూర్తి స్థాయిలో అభ్యర్థులు తమకు ఆసక్తి ఉన్న ఇతర సబ్జెక్ట్‌ను అభ్యసించే వీలు కల్పిస్తూ తాజా నిర్ణయం తీసుకున్నాం. అంతేకాకుండా వీటికి క్రెడిట్స్ ఇచ్చే విధానం కూడా ఉంటుంది.

రెండు కీలకమే

టెక్నికల్ అభ్యర్థుల్లో సామాజిక దృక్పథం పెరగాలి. ఎందుకంటే.. సాంకేతికత ఆధారంగా సామాజిక అభివృద్ధికి దోహదపడే అంశాలపై పరిశోధనలు, ఆవిష్కరణలు జరగాలి. కేవలం తమ డొమైన్ ఏరియాకే పరిమితమైతే..అది వారి వ్యక్తిగత అభివృద్ధికి మాత్రమే ఉపయోగపడుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో స్వీయ అభివృద్ధితోపాటు సామాజిక ప్రగతి కూడా ఎంతో ముఖ్యం. దీన్ని దృష్టిలో పెట్టుకునే పలు అంశాల్లో ఔట్‌రీచ్ కార్యకలాపాలు నిర్వహిస్తూ.. విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే పరిశోధనలు చేసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం.

వైవిధ్యం దిశగా ఐఐటీలు

ఐఐటీలు..ఇంజనీరింగ్ బోధన, పరిశోధనలకే పరిమితం కాకుండా.. వైవిధ్యం దిశగా అడుగులు వేస్తున్నాయి. అందుకే ఐఐటీల్లో మేనేజ్‌మెంట్ కోర్సులను అందించడం మొదలుపెట్టాం. భవిష్యత్తులో లా, ఎంబీబీఎస్ వంటి కోర్సులను కూడా ప్రవేశపెట్టే అవకాశాలపై చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఐఐటీ ఖరగ్‌పూర్ ఎంబీబీఎస్ కోర్సును అందించాలని యోచిస్తున్న విషయం తెలిసిందే. భవిష్యత్తులో ఇతర ఐఐటీలు కూడా ఈ విధానాన్ని అనుసరించే అవకాశముంది.

మూడేళ్ల బీఎస్సీ

ఐఐటీల్లో బీటెక్‌లో చేరి అకడమిక్‌గా రాణించలేకపోతున్న విద్యార్థులకు మూడో సంవత్సరంలోనే ఎగ్జిట్ పేరుతో అవకాశం కల్పిస్తూ.. వారికి బీఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలనే విషయంపై చర్చ జరుగుతోంది. దీనిపై త్వరలోనే స్పష్టత వస్తుంది.

ఒత్తిడి వద్దు

ఐఐటీల్లో చేరే విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారన్న మాట వాస్తవమే. దీనికి ఐఐటీలు సమస్య కాదు. ఇంటర్ వరకు చదివిన వాతావరణానికి భిన్నంగా ఐఐటీల్లో పరిస్థితులు, కరిక్యులం ఉండడమే ఇందుకు ప్రధాన కారణం. దీనివల్లే విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. కేవలం ఒత్తిడి కారణంగా డ్రాప్ అవుట్స్ పెరుగుతున్నాయనడం సరికాదు ఇటీవల కాలంలో ఐఐటీలు విద్యార్థులకు అందిస్తున్న కౌన్సెలింగ్ సదుపాయం ఫలితంగా డ్రాప్ అవుట్స్ సంఖ్య తగ్గుతోంది.

గేట్ అభ్యర్థులకు సలహా

గేట్ ద్వారా ఐఐటీల్లో ఎంటెక్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లలో చేరే అవకాశం లభిస్తుందనే ఆలోచన చేస్తున్న విద్యార్థులు.. తమ ఉన్నత చదువులు సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రయత్నంచేయాలి. ముఖ్యంగా పీహెచ్‌డీ స్థాయి అభ్యర్థులు తమ పరిశోధనలు సామాజిక ప్రగతికి దోహదపడేలా కృషిచేయాలి.

కోవిడ్ ఈ ఏడాది ఎన్నో కొత్త పాఠాలు నేర్పింది. ముఖ్యంగా విద్యా విధానాన్ని సమూలంగా మార్చేసింది. ఇంజనీరింగ్ విద్యార్థులు..ఇంటర్న్‌షిప్‌ను సైతం వర్చువల్‌గా చేయాల్సి వచ్చింది. తానూ వర్చువల్‌లోనే ఇంటర్న్‌షిప్ చేసినట్టు ఐఐటీ గౌహతికి చెందిన కంప్యూటర్ సైన్స్ విద్యార్థి 'వినీత్ మాలిక్' చెప్పాడు. తన వర్చువల్ ఇంటర్న్‌షిప్ అనుభవాలను 'సాక్షి'తో ప్రత్యేకంగా పంచుకున్నాడు. భవిష్యత్‌లోనూ ఈ విధానం కొనసాగవచ్చని నిపుణులు చెబుతున్న నేపథ్యంలో .. వినీత్ వర్చువల్ ఇంటర్న్‌షిప్ అనుభవాలు తన మాటల్లోనే..

భవిష్యత్.. రీసెర్చ్‌దే!

అడోబ్‌లో ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన ఐఐటీ గౌహతి విద్యార్థి వినీత్

మాది హర్యానాలోని మధ్యతరగతి కుటుంబం. అమ్మానాన్న ప్రభుత్వ ఉద్యోగులు. హైస్కూల్ విద్యను డీపీఎస్ ఆర్.కె.పురం, న్యూఢిల్లీలో పూర్తి చేశాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 486 ర్యాంక్ సాధించి.. ఐఐటీ-గౌహతిలో బీటెక్ కంప్యూటర్ సైన్స్‌లో సీటు సాధించా. ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్నా. నాకు ఈ ఏడాది వేసవిలో ప్రతిష్టాత్మక ఐటీ సంస్థ అడోబ్‌లో రీసెర్చ్ ఇంటర్న్‌షిప్‌కు అవకాశం లభించింది. వర్చువల్ విధానంలో పూర్తి చేశా.

ఎంపిక ప్రక్రియ

ఇంజనీరింగ్ మూడో సంవత్సరం ప్రారంభంలో కంపెనీలు ఇంటర్న్‌షిప్‌కు విద్యార్థులను ఎంపిక చేసేందుకు క్యాంపస్‌కు వస్తాయి. విద్యార్థులు తాము కోరుకునే సంస్థలకు క్యాంపస్‌లోని సెంటర్ ఫర్ కెరీర్ డెవలప్‌మెంట్(సీసీడీ) పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకుంటారు. ఇంటర్న్‌షిప్ ఎంపిక ప్రక్రియలో మూడు స్థాయిల్లో స్క్రీనింగ్ జరుగుతుంది. మొదట సంస్థ నిర్ణయించిన నిర్దిష్ట స్థాయికి మించి గ్రేడ్ పాయింట్స్ ఉన్న విద్యార్థులు మాత్రమే దీనికి దరఖాస్తు చేసుకోవాలి. అప్పుడు, కంపెనీలు షార్ట్ లిస్ట్ చేసి విద్యార్థులకు ప్రత్యేక కోడింగ్ పరీక్షలను నిర్వహిస్తాయి. చివరిగా పలు దఫాలుగా ఇంటర్వ్యూలు నిర్వహించి.. తమ ప్రాజెక్టులకు అనువైన విద్యార్థులను ఎంపిక చేస్తారు.

అంత తేలిక కాదు

ఇంటర్న్‌షిప్ ఎంపిక ప్రక్రియ అంత సులువు కాదు. ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. విద్యార్థులు వారమంతా ప్రతిరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లాసులకు వెళ్లాలి. సాయంత్రం, వారాంతాల్లో పరీక్షలు, ఇంటర్వ్యూలు ఉంటాయి. ఎంత జాగ్రత్తగా ఉన్నా కొన్నిసార్లు చివరి ఇంటర్వ్యూ రౌండ్‌లో అవకాశం చేజారిపోయి..ఇంటర్న్‌షిప్ దక్కకపోవచ్చు. నాతోపాటు దేశంలోని వివిధ ఐఐటీల నుంచి దాదాపు 90 మంది రీసెర్చ్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారు.

రీసెర్చ్‌పైనే దృష్టి

మా అందరినీ నలుగురు సభ్యుల టీమ్‌గా విభజించి.. ప్రతి బృందానికి ఇద్దరు మెంటార్స్, ఒక రీసెర్చ్ సైంటిస్ట్, రీసెర్చ్ అసిస్టెంట్‌ను కేటాయించారు. మా బృందం మెంటార్స్‌తో వారానికి నాలుగుసార్లు సమావేశమై.. అక్కడ మేము చేస్తున్న రీసెర్చ్ పురోగతిని వివరించేవాళ్లం. వారిచ్చే విలువైన సూచనలు,అభిప్రాయాలను స్వీకరించి.. మా ప్రాజెక్టును మరింత మెరుగ్గా చేశాం. అడోబ్‌లో పని వాతావరణం అద్భుతంగా ఉంటుంది. ఇక్కడి సిబ్బంది రీసెర్చ్‌పై ఎక్కువగా దృష్టిపెడతారు. మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ వంటి తాజా టెక్నాలజీ విభాగాల్లో పనిచేశాను. దీనిద్వారా టెక్నాలజీ రీసెర్చ్ అంశాల్లో నైపుణ్యాలను సంపాదించాను. టీమ్ వర్క్ ప్రాధాన్యత తెలిసింది. ఇంటర్న్‌షిప్ వర్చువల్ అయినప్పటికీ.. మా బృందం ప్రతిరోజూ కొత్త టెక్నాలజీపై చర్చించేవాళ్లం.

రీసెర్చ్ సైంటిస్ట్

ఇంటర్న్‌షిప్ నాకు చాలా కొత్త విషయాలు నేర్పించింది. అంతకుముందు నేను సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా పనిచేయాలని అనుకునేవాడిని. కానీ ఇప్పుడు భవిష్యత్ అంతా రీసెర్చ్‌పైనే ఆధారపడి ఉంటుందని అర్థమైంది. భవిష్యత్‌లో కంప్యూటర్ సైన్స్‌లో ఎంఎస్ చేసి రీసెర్చ్ సైంటిస్ట్‌గా పనిచేస్తాను. ప్రజల అవసరాలను సులభతరం చేసే సాఫ్ట్‌వేర్ టెక్నాలజీని అభివృద్ధి చేయడం నా లక్ష్యం!!

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
మంగళవారం 22-9-2020

» జేఎన్ఏఎఫ్ ఎఫ్ఏడీఈఈ-2020 నోటిఫికేషన్ విడుదల
» జీఎఫ్ఏ, జీడిజైన్ కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్ష

నోటిఫికేషన్

ఫైన్ ఆర్ట్స్... కెరీర్ షైనింగ్!

జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ (జేఎన్‌ఏఎఫ్ ఏయూ).. ఫైన్ ఆర్ట్స్ అండ్ డిజైన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(ఎఫ్‌ఏడీఈఈ)-2020 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ పరీక్ష ద్వారా జేఎన్ఏఎఫ్‌ఏయూ అనుబంధ కళాశాలల్లో నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఫైనార్ట్స్, బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ కోర్సుల్లో ప్రవేశాలు పొందొచ్చు. ఈ నేపథ్యంలో.. అభ్యర్థులకు ఉపయోగపడేలా ప్రవేశ పరీక్ష విధానం, ప్రవేశ ప్రక్రియ, ఆయా కోర్సులతో ఉద్యోగ అవకాశాలపై కథనం...

కోర్సులు

- బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ (అప్లయిడ్ ఆర్ట్స్, పెయింటింగ్, స్కల్పచర్ అండ్ యానిమేషన్); కోర్సు కాల వ్యవధి.. నాలుగేళ్లు.
- బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ (ఫోటోగ్రఫీ); కోర్సు కాల వ్యవధి.. నాలుగేళ్లు.
- బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ (ఇంటీరియర్ డిజైన్); కోర్సు కాల వ్యవధి.. నాలుగేళ్లు.
- **అర్హత:** ఇంటర్మీడియెట్/ తత్సమాన కోర్సు ఉత్తీర్ణత.

పరీక్ష తేదీలు

- **బీఎఫ్ఏ:** అక్టోబరు 18, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు.
- **బీఎఫ్ఏ(ఫోటోగ్రఫీ):** అక్టోబరు 19, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు.
- **బ్యాచిలర్ ఆఫ్ డిజైన్:** అక్టోబరు 19, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు.

పరీక్ష విధానం

బీఎఫ్ఏ (అప్లయిడ్ ఆర్ట్, పెయింటింగ్, స్కల్పచర్ అండ్ యానిమేషన్)

పేపర్	మార్కులు	వ్యవధి
పేపర్ ఎ- మెమొరీ డ్రాయింగ్ అండ్ కలరింగ్	100	90 ని.
పేపర్ బి- ఆబ్జెక్టివ్ టైప్	50	50 ని.
పేపర్ సి- ఆబ్జెక్ట్ డ్రాయింగ్	100	90 ని.

బీఎఫ్ఏ ఫోటోగ్రఫీ

పేపర్	మార్కులు	వ్యవధి
పేపర్ డి- కంపోజిషన్ అండ్ విజువల్ కమ్యూనికేషన్	100	90 ని.
పేపర్ ఇ- ఆబ్జెక్టివ్ టైప్ పేపర్	50	50 ని.

బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ (ఇంటీరియర్ డిజైన్)

పేపర్	మార్కులు	వ్యవధి
పేపర్-ఎఫ్	200	3 గం.

కెరీర్ మార్గాలు

స్కల్ప్చర్ అండ్ యానిమేషన్

- శిల్పకళ (స్కల్పచర్) అతి ప్రాచీనమైంది. ఆకారం, విలువ లేని సామగ్రికి శిల్పకారుడు రూపం ఇస్తాడు. ప్రస్తుతం బీఎఫ్ఏ స్కల్పచర్ కోర్సు చేసిన యువతకు ఉపాధి అవకాశాలకు అనుకూల పరిస్థితి ఉంది. కోర్సుల అనంతరం కొంతమంది ఇళ్లవద్దే శిల్పాలు రూపొందిస్తుంటే.. మరికొందరు ప్రత్యేకంగా హోంస్టూడియోలు నిర్వహిస్తున్నారు. వీరంతా వ్యాపార సంస్థలు, ప్రభుత్వ ఏజెన్సీలు, వ్యక్తులకు శిల్పాలను సరఫరా చేస్తున్నారు. చక్కటి పరిశీలనా నైపుణ్యం, భావోద్వేగాలు, ఆలోచనలకు సమర్థ రూపం ఇవ్వగలిగే నేర్పు ఉన్న వారికి ఈ కోర్సు చక్కగా సరితూగుతుంది.
- ప్రస్తుతం యానిమేషన్ రంగం వేగంగా విస్తరిస్తోంది. ఎంటర్‌టైన్‌మెంట్, గేమింగ్ రంగాలు విస్తరిస్తుండటంతో యానిమేషన్ కోర్సులు చేసిన వారికి కెరీర్ అవకాశాలకు కొదవే లేదు. యానిమేషన్‌కు సంబంధించి మూవీస్, టెలివిజన్, అడ్వర్టైజింగ్ విభాగాలు ప్రధాన ఉపాధి వేదికలు. కోర్సు పూర్తి చేసుకున్న వారికి ప్రారంభంలోనే రూ.30 వేల నుంచి రూ.40 వేలు వేతనంగా లభిస్తోంది.

పెయింటింగ్

చిత్రలేఖనం(పెయింటింగ్) పురాతన కళ. చిత్రకారుడు ప్రకృతి అందాలను మనసులో నిక్షిప్తం చేసుకుని, సృజనాత్మకతను జోడించి కుంచెతో అద్భుతంగా ఆవిష్కరిస్తాడు. ప్రస్తుత సమాజంలో కళాభిలాష పెరిగిన నేపథ్యంలో పెయింటింగ్ యువతకు మంచి కెరీర్ మార్గంగా నిలుస్తోంది. పెయింటింగ్‌లో ఆయిల్ పెయింట్, వాటర్ కలర్ పెయింట్, ఆక్రిలిక్ పెయింట్, టెంపెరా పెయింట్ వంటి రకాలు ప్రాచుర్యం పొందుతున్నాయి.

ఇంటీరియర్ డిజైన్

ప్రస్తుతం నగరాల్లోని ప్రజలు నాణ్యమైన, ఆహ్లాదకర జీవితం గడిపేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందులో భాగంగా ఇంటీరియర్ డిజైనింగ్‌పై దృష్టిపెడుతున్నారు. డిమాండ్‌కు తగిన స్థాయిలో ఇంటీరియర్ డిజైనింగ్ నిపుణులు అందుబాటులో లేరు. దేశంలో ప్రస్తుతం లక్ష మందికిపైగా ఇంటీరియర్ డిజైనింగ్ నిపుణుల కొరత ఉందని అంచనా. కాబట్టి ఆసక్తి ఉంటే ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సులను ఎంచుకోవడం లాభిస్తుందని చెప్పొచ్చు. కోర్సుల అనంతరం ఫర్నిచర్ డిజైనింగ్, ఎగ్జిబిషన్ డిజైనర్, లైటింగ్ డిజైనర్, కిచెన్ డిజైనర్, ఆర్కిటెక్ట్, ఆర్కిటెక్చరల్ టెక్నాలజిస్టు, ప్రొడక్ట్ డిజైనర్, టెక్స్‌టైల్ డిజైనర్ వంటి కొలువుల్లో స్థిరపడొచ్చు.

ముఖ్యసమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపునకు చివరితేదీ:** సెప్టెంబరు 30
- **దరఖాస్తు ఫీజు:** రూ.1200, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు రూ.600.
- **వెబ్‌సైట్: https://www.jnafauadmissions.com**

ఫుడ్ ప్రాసెసింగ్.. ఎవర్‌గ్రీన్!

ఇప్పటికిప్పుడు కెరీర్ అవకాశాలు అందించే రంగాలేంటి? అనే శోధన! ఇలాంటి వారికి.. ఇప్పుడు అత్యుత్తమ ఉపాధి వేదికగా నిలుస్తోంది.. ఫుడ్ ప్రాసెసింగ్ రంగం! దీనికి ప్రధాన కారణం.. నాణ్యమైన ఆహార ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణ.. దానికి అనుగుణంగా ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో వస్తున్న టెక్నాలజీ!! ఏ రకంగా చూసినా.. ప్రతి ఒక్కరికి ఆహారం నిత్యావసరం! వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెస్ చేసి... నాణ్యమైన ఆహారాన్ని అందించాలనే సంస్థల దృక్పథం ఫుడ్‌ప్రాసెసింగ్ రంగంలో యువతకు కొలువుల పరంగా కలిసొస్తోంది.

కెరీర్ గైడెన్స్

ఫుడ్ ప్రాసెసింగ్.. వ్యవసాయ ఉత్పత్తుల నుంచి ఆహార ఉత్పత్తుల తయారీ ప్రక్రియ! పిల్లలు లైనే చాక్లెట్లు మొదలు.. రెడీ ఈట్ ప్రొడక్ట్స్ వరకూ.. ముడి పదార్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేసి.. రూపొందించే క్రమంలో అత్యంత కీలకమైన దశ.. ఫుడ్ ప్రాసెసింగ్. 2019-20లో మొత్తం వ్యవసాయ ఉత్పత్తుల విభాగంలో పది శాతం ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తులవే కావడం.. ఈ రంగం పురోగమన బాటలో పయనిస్తోందనడానికి నిదర్శనం. మరోవైపు దేశంలో ప్రజలు ప్యాకేజ్డ్ ఫుడ్స్‌పై ఆసక్తి చూపడం, నాణ్యతను కోరుకోవడం ఫుడ్ ప్రాసెసింగ్ రంగ కార్యకలాపాల విస్తరణకు దోహదం చేస్తోంది. దీంతో అమూల్, నెస్లే, ఐటీసీ వంటి పెద్ద సంస్థలే కాకుండా.. మరెన్నో చిన్న, మధ్య తరహా సంస్థలు ఏర్పాటవుతూ.. ప్యాకేజ్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ విభాగంలో దూసుకుపోతున్నాయి.

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అవకాశాలు మెరుగు

అకడమిక్ అర్హతలు, నైపుణ్యాలతో ఉజ్వల కెరీర్

నీర్స్ అండ్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ వంటి ఉద్యోగాలు లభిస్తాయి. ప్రారంభంలో నెలకు రూ.20వేల నుంచి రూ.30 వేల వేతనం లభిస్తోంది. ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులు పూర్తి చేసిన వారికి లైవ్‌స్టాక్(జీవ సంపద) పరిశ్రమల్లో సైతం అవకాశాలు దక్కుతాయి. దీనికి సంబంధించి ప్రస్తుతం పౌల్ట్రీ, డైరీ రంగాలు ముందువరుసలో నిలుస్తున్నాయి.

టాప్ రిక్రూటర్స్

అమూల్, డాబర్ ఇండియా; నెస్లే ఇండియా; బ్రిటానియా ఇండస్ట్రీస్; ఐటీసీ లిమిటెడ్; క్యాడ్‌బరీ ఇండియా; ఎంటీఆర్ ఫుడ్స్ లిమిటెడ్, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్‌ల్లో అవకాశాలు దక్కించుకోవచ్చు.

అకడమిక్ కోర్సులు

అకడమిక్ స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ పేరుతో ప్రత్యేక కోర్సులు లేనప్పటికీ.. బ్యాచిలర్ డిగ్రీ స్థాయిలో హోంసైన్స్; బీఎస్సీ/బీటెక్(ఫుడ్ టెక్నాలజీ) కోర్సులు అందుబాటులో ఉన్నాయి. గ్రాడ్యుయేషన్ స్థాయిలో ఎమ్మెస్సీ/ఎంటెక్(ఫుడ్ టెక్నాలజీ), న్యూట్రిషన్, ఫుడ్ సైన్స్ స్పెషలైజేషన్లు ఉన్నాయి. వీటిని పూర్తిచేసిన వారికి క్యాంపస్‌లోనే కంపెనీలు ఆఫర్ లెటర్స్ అందిస్తున్నాయి. వీటితోపాటు న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్; అప్లయిడ్ న్యూట్రిషన్ వంటి సర్టిఫికేషన్ కోర్సులు కూడా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల్లో అడుగుపెట్టేందుకు దోహదపడతాయి. ఎంట్రీ లెవల్ ఉద్యోగాల కోసం డిప్లొమా ఇన్ ఫుడ్ టెక్నాలజీ కోర్సులు ఉపయోగపడతాయి. వీటితోపాటు ప్రభుత్వం కూడా ఫుడ్ ప్రాసెస్ విభాగంలో ప్రత్యేక శిక్షణనందించేందుకు అన్ని రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ ట్రైనింగ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసింది.

ప్రత్యేక విధానం

నేషనల్ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ ప్రకారం-2025 నాటికి ఫుడ్ ప్రాసెస్ ఇండస్ట్రీ వృద్ధి రేటు లక్ష్యం 25 శాతంగా నిర్ణయించింది. 2011 మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ.. ఈ రంగాన్ని ప్రాధాన్యత రంగం గల పరిశ్రమల జాబితాలో చేర్చింది. నేషనల్ మిషన్ ఆన్ ఫుడ్ ప్రాసెసింగ్ పేరుతో ప్రత్యేక పథకాన్ని సైతం అమల్లోకి తెచ్చింది. వీటన్నింటి కంటే ముఖ్యంగా చెప్పుకోదగిన అంశం.. ఫుడ్ పార్క్స్. నిర్దేశిత ప్రాంతంలో ఆహార ఉత్పత్తుల సంస్థలన్నింటినీ నెలకొల్పేలా ప్రోత్సహించేందుకు ఫుడ్ పార్క్స్ విధానానికి ప్రభుత్వం రూపకల్పన చేసింది. దేశ వ్యాప్తంగా ఫుడ్ పార్కులను, మెగా ఫుడ్ పార్కుల ఏర్పాటు, విస్తరణ దిశగా ప్రణాళికలు రూపొందిస్తోంది.

ఉద్యోగాలు ఇవిగో

ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు.. ఆయా ఆహార ఉత్పత్తుల సంస్థల్లో రా మెటీరియల్స్ డిపార్ట్‌మెంట్ నుంచి సేల్స్ విభాగం వరకు.. ఎన్నో అవకాశాలు లభిస్తాయి. అనలిటికల్ కెమిస్ట్; బయో కెమిస్ట్, ఆర్గానిక్ కెమిస్ట్; ఫుడ్ టెక్నాలజిస్ట్; రీసెర్చ్ సైంటిస్ట్; ఫుడ్ ప్రాసెసింగ్ ఇంజనీర్ వంటి ఉద్యోగాలు ఆకర్షణీయ వేతనాలతో లభిస్తాయి.

ప్రత్యేక ఇన్‌స్టిట్యూట్‌లు

ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించి బ్యాచిలర్ డిగ్రీ స్థాయిలో ఫుడ్ టెక్నాలజీ/ఫుడ్ సైన్స్/హోంసైన్స్ మేజర్ సబ్జెక్ట్‌గా దాదాపు అన్ని యూనివర్సిటీల్లో బీఎస్సీ కోర్సు అందుబాటులో ఉంది. పీజీ స్థాయిలోనూ అన్ని యూనివర్సిటీల్లో ఆయా స్పెషలైజేషన్లు లభిస్తున్నాయి. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో సైతం ఫుడ్ ప్రాసెసింగ్ అనుబంధ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. వీటితోపాటు ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించి పలు ఇన్‌స్టిట్యూట్‌లకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అవి..

- సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్; మైసూర్
- నేషనల్ డైరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, కర్నాల్
- గోవింద్ వల్లభ్‌పంత్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ
- నేషనల్ షుగర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ - కాన్పూర్
- ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ - హైదరాబాద్

నిఫ్టెమ్ కోర్సులు

కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హర్యాణాలో ఏర్పాటైన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐఎఫ్‌టీఈఎం-నిఫ్టెమ్).. బీటెక్ ఫుడ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్; ఎంటెక్‌లో ఫుడ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెస్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ మేనేజ్‌మెంట్, ఫుడ్ సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్లాంట్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ తదితర స్పెషలైజేషన్స్; ఫుడ్ అండ్ అగ్రిబిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ; పీహెచ్‌డీ కోర్సులను అందిస్తోంది. నిఫ్టెమ్ ఆహార ప్రాసెసింగ్ కోర్సులను అందించడంలో దేశంలోనే ముందు వరుసలో నిలుస్తోంది. ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించిన బోధన, పరిశోధన, నైపుణ్యాలను అందిస్తోంది. వ్యవసాయం నుంచి వచ్చే పంటలను ప్రాసెస్ చేసి.. రెడీ టు ఈట్‌గా మార్చడం.. నిల్వ, ప్యాకేజింగ్, మార్కెటింగ్ వంటి నైపుణ్యాలను నేర్పిస్తోంది. ఈ సంస్థ ప్రతి ఏటా నోటిఫికేషన్ విడుదల చేసి.. ప్రవేశాలు కల్పిస్తుంది. యూజీ స్థాయి కోర్సుల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత తోపాటు జేఈఈ మెయిన్‌లో ర్యాంకు ఆధారంగా అడ్మిషన్ లభిస్తుంది. అలాగే పీజీ స్థాయి కోర్సుల్లో ప్రవేశం కోసం గేట్/నిఫ్టెమ్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపాల్సి ఉంటుంది.

ఫుడ్ ప్రాసెసింగ్ రంగం... ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్

- ప్రపంచంలోనే ఫుడ్ అండ్ గ్రాసరీ రంగంలో టాప్-5 జాబితాలో నిలిచిన భారత్.
- ఈ ఏడాది చివరి నాటికి 482 బిలియన్ డాలర్ల వృద్ధి సాధిస్తుందని అంచనా.
- 2018-20లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 1.8 మిలియన్ల ప్రత్యక్ష ఉద్యోగాలు.
- అసంఘటిత విభాగంలో అయిదు మిలియన్ల మందికి పైగా ఉపాధి అవకాశాలు.

విద్య, ఉద్యోగ సమాచారం

ఐసీఎఫ్ఆర్ఈ, డెహ్రాడూన్‌లో ఉద్యోగాలు

డెహ్రాడూన్‌లోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్(ఐసీఎఫ్ఆర్ఈ)... తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
» **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ అసోసియేట్-04, సీనియర్ ప్రాజెక్ట్ ఫెలోస్-02.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఎంఈ/ఎంటెక్/తత్సమాన అర్హత, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 22.09.2020
» **వెబ్‌సైట్: https://www.icfre.org**

సీఎస్ఐఆర్-ఐఎంఎంటీలో ప్రాజెక్ట్ స్టాఫ్

భువనేశ్వర్‌లోని సీఎస్ఐఆర్ -ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ(ఐఎంఎంటీ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 55
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ స్టాఫ్
» **అర్హత:** బీఈ/బీటెక్, బీఎస్సీ/ఎంఎస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత. గేట్‌లో అర్హత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్: rdpd@immt.res.in**
» **దరఖాస్తులకు చివరి తేది:** 28.09.2020
» **వెబ్‌సైట్: https://www.immt.res.in**

ఏఐ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్‌లో ఉద్యోగాలు

ఏఐ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్(గతంలో ఎయిర్ ఇండియా ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 16
» **పోస్టుల వివరాలు:** పారామెడికల్ ఏజెంట్ కమ్ క్యాబిన్ సర్వీస్ ఏజెంట్, కస్టమర్ ఏజెంట్.
» **అర్హత:** పోస్టును అనుసరించి గ్రాడ్యుయేషన్/బీఎస్సీ నర్సింగ్ ఉత్తీర్ణత, కంప్యూటర్‌నాలెడ్జ్, టెక్నికల్ స్కిల్స్ ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, స్క్రీనింగ్/పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్: hrhq.aiasl@airindia.in**
» **దరఖాస్తులకు చివరి తేది:** 02.10.2020
» **వెబ్‌సైట్: http://www.airindia.in**

ఆర్ఐఈ, భోపాల్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్

భోపాల్‌లోని ఎన్‌సీఈఆర్‌టీ రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్(ఆర్ఐఈ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 25
» **పోస్టుల వివరాలు:** జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో-18, విజువల్ అనలైజర్-01, ల్యాబ్ అసిస్టెంట్-06.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టులో బ్యాచిలర్ డిగ్రీ, పీజీ డిగ్రీ ఉత్తీర్ణత, నెట్ అర్హత, కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 28.09.2020
» **వెబ్‌సైట్: http://riebhopal.nic.in**

సీఎస్ఎంసీఆర్ఐలో ప్రాజెక్ట్ అసోసియేట్

సీఎస్ఐఆర్-సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎస్ఎంసీఆర్ఐ)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసోసియేట్-04, ఫీల్డ్ అసిస్టెంట్-05.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ, పీజీ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్: seaweedandaman@gmail.com**
» **దరఖాస్తులకు చివరి తేది:** 09.10.2020
» **వెబ్‌సైట్: https://www.csmcri.res.in/home**

ఈసీఐఎల్‌లో టెక్నికల్ ఆఫీసర్ పోస్టులు

హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉన్న ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 17
» **పోస్టుల వివరాలు:** టెక్నికల్ ఆఫీసర్
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత,అనుభవం ఉండాలి.
» **వయసు:** 31.08.2020 నాటికి 30 ఏళ్ల మించకూడదు.
» **ఎంపిక విధానం:** అకడమిక్ మెరిట్, అనుభవం, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 30.09.2020
» **వెబ్‌సైట్: http://www.ecil.co.in**

ఓయూ,సీపీజీఈటీ 2020

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ(ఓయూ).. 2020-21 విద్యా సంవత్సరానికి కామన్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2020కి నోటిఫికేషన్ విడుదల చేసింది.

» **ప్రవేశం కల్పించే యూనివర్సిటీలు:** ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, మహాత్మాగాంధీ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టీయూ)లు సీపీజీఈటీ 2020 ఆధారంగా క్యాంపస్, అనుబంధ కళాశాల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తాయి.
» **కోర్సులు:** ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంసీజే, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, ఎంఈడీ, ఎంపీఈడీ, పీజీ డిప్లొమా కోర్సులు, ఇంటిగ్రేటెడ్ కోర్సులు.
» **అర్హత:** డిగ్రీ/ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత/ ఫైనల్ ఇయర్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
» **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **పరీక్ష తేదీలు:** 31.10.2020 నుంచి ప్రారంభమవుతాయి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 19.10.2020
» **వెబ్‌సైట్: https://www.osmania.ac.in**

అడ్మిషన్స్

ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూలో ఉద్యాన డిప్లొమా కోర్సు

సిద్దిపేట(తెలంగాణ) జిల్లాలోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం(ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ).. 2020-21 విద్యాసంవత్సరానికి సంబంధించి ఉద్యాన డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **కోర్సు:** ఉద్యాన పాలిటెక్నిక్
» **మొత్తం సీట్ల సంఖ్య:** 50 దసనాపూర్ (ఆదిలాబాద్ జిల్లా)-25 సీట్లు; రామగిరి ఖిల్లా (కరీంనగర్)-25 సీట్లు).
» **అర్హత:** ఐదు గ్రేడ్ పాయింట్ యావరేజ్ (హిందీతో కలిపి)తో పదో తరగతి/తత్సమాన ఉత్తీర్ణత ఉండాలి. కంపార్ట్‌మెంట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. పది సంవత్సరాల చదువు కాలంలో నాలుగు సంవత్సరాలు తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతాలలోని(నాన్ మున్సిపల్‌పరిధి) పాఠశాలలో చదివి ఉండాలి.
» **వయసు:** 15-25 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** గ్రేడ్ పాయింట్ యావరేజ్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తు ఫీజు:** రూ.1100
» **దరఖాస్తులకు చివరి తేది:** 12.10.2020
» **వెబ్‌సైట్: http://skltshu.ac.in**

కరెంట్ అఫైర్స్ (TM & EM) ప్రాక్టీస్ టెస్టులు
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
బుధవారం
23-9-2020
బ్యాంక్ జాబ్స్

బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆఫీసర్

బ్యాంకు కొలువుల కోసం ఎదురుచూస్తున్న యువతకు ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్.. బ్యాంక్ ఆఫ్ ఇండియా తీపి కబురు చెప్పింది. మొత్తం 214 ఆఫీసర్ స్థాయి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో భాగంగా వివిధ విభాగాల్లో స్కేల్-4 వరకు ఆఫీసర్ స్థాయి ఉద్యోగాలను భర్తీ చేయనుంది. ఈ నేపథ్యంలో.. పోస్టుల వివరాలు,అర్హతలు, దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియ గురించి తెలుసుకుందాం..

- మొత్తం పోస్టుల సంఖ్య: 214
- పోస్టుల వారిగా వివరాలు: » ఎకనామిస్ట్ ఎస్ఎమ్‌జీఎస్(IV)-02 పోస్టులు » ఎకనామిస్ట్ ఎమ్ఎమ్‌జీఎస్(II)-02 పోస్టులు » స్టాటిస్టిషియన్ఎమ్ఎమ్‌జీఎస్(II)-02 పోస్టులు » రిస్క్ మేనేజర్ ఎస్ఎమ్‌జీఎస్ (IV)-03 పోస్టులు » రిస్క్ మేనేజర్ ఎమ్ఎమ్‌జీఎస్ (III)-06 పోస్టులు » క్రెడిట్ అనలిస్ట్ ఎస్ఎమ్‌జీఎస్ (IV)-60 పోస్టులు » క్రెడిట్ ఆఫీసర్స్ జేఎమ్‌జీఎస్(I)-79 పోస్టులు » ఐటీ(ఫిన్‌టెక్)ఎస్ఎమ్‌జీఎస్(IV)-07 » ఐటీ(ఫిన్‌టెక్) ఎమ్ఎమ్‌జీఎస్ (III)-10 పోస్టులు » ఐటీ(ఫిన్‌టెక్) ఎమ్ఎమ్‌జీఎస్ (II)-13 పోస్టులు » ఐటీ(డేటా సైంటిస్ట్) ఎస్ఎమ్‌జీఎస్(IV)-03 » ఐటీ(డేటా అనలిస్ట్)ఎమ్ఎమ్‌జీఎస్(III)-03పోస్టులు»ఐటీ(డేటా అనలిస్ట్) ఎమ్ఎమ్‌జీఎస్(II)-06 పోస్టులు » ఐటీ(ఇన్ఫో సెక్యూరిటీ)ఎస్ఎమ్‌జీఎస్(IV)-02 పోస్టులు » ఐటీ (ఇన్ఫో సెక్యూరిటీ) ఎమ్ఎమ్‌జీఎస్(III)-02 పోస్టులు » టెక్ అప్రిషియల్ ఎమ్ఎమ్‌జీఎస్(II)-10 పోస్టులు.

అర్హతలు

- **ఎకనామిస్ట్-ఎస్ఎమ్‌జీఎస్ స్కేల్-IV**.. ఈ పోస్టుకు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు 28-38 ఏళ్ల మధ్య ఉండి.. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్/ఎకనామెట్రిక్స్‌లో పీహెచ్‌డీ చేసి ఉండాలి. అలాగే ఐదేళ్లపాటు ఏదైనా ఫైనాన్షియల్ సంస్థలో పనిచేసిన అనుభవం ఉండాలి (లేదా)ఎకనామిక్స్/ఎకనామెట్రిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయాలి. అలాగే ఏడేళ్ల పాటు ఏదైనా ఫైనాన్షియల్ సంస్థలో పనిచేసిన అనుభవం ఉండాలి .
- **ఎకనామిస్ట్ ఎమ్ఎమ్‌జీఎస్ స్కేల్-II**.. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 20-35 ఏళ్ల మధ్య ఉండాలి. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్/ఎకనామెట్రిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయాలి. అలాగే నాలుగేళ్లపాటు ఏదైనా ఫైనాన్షియల్ సంస్థలో పనిచేసిన అనుభవం ఉండాలి.
- **స్టాటిస్టిషియన్ ఎమ్ఎమ్‌జీఎస్-II**.. ఈ పోస్టుకు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు స్టాటిస్టిక్స్/ అప్లైడ్ స్టాటిస్టిక్స్‌లో ఫుల్ టైం పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా మాస్టర్స్ పూర్తి చేసి ఉండాలి.
- **రిస్క్ మేనేజర్ ఎస్ఎమ్‌జీఎస్-IV**.. ఈ పోస్టుకు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు 28-38 ఏళ్ల మధ్య ఉండి.. గ్లోబల్ అసోషియేషన్ ఆఫ్ రిస్క్ (జీఏఆర్‌పీ) నుంచి ఫైనాన్షియల్ రిస్క్ మేనేజ్‌మెంట్‌లో సర్టిఫికేట్ పొంది ఉండాలి. లేదా సీఏఫ్ఏ హోల్డర్ సర్టిఫికేట్ పొందాలి. అలాగే ఐదేళ్ల పాటు ఏదైనా ఫైనాన్షియల్ సంస్థలో పనిచేసిన అనుభవం ఉండాలి.
- **రిస్క్ మేనేజర్ ఎమ్ఎమ్‌జీఎస్ స్కేల్-III**.. ఈ పోస్టుకు దరఖాస్తు చేయాలనుకునే వారు 20-35 మధ్య వారై ఉండాలి. గ్లోబల్ అసోషియేషన్ ఆఫ్ రిస్క్(జీఏఆర్‌పీ) నుంచి ఫైనాన్షియల్ రిస్క్ మేనేజ్‌మెంట్‌లో సర్టిఫికేట్ పొంది ఉండాలి. లేదా సీఏఫ్ఏ హోల్డర్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి. అలాగే మూడేళ్ల పాటు ఏదైనా ఫైనాన్షియల్ సంస్థలో పనిచేసిన అనుభవం ఉండాలి
- **క్రెడిట్ అనలిస్ట్ ఎస్ఎమ్‌జీఎస్ స్కేల్-IV**.. ఈ పోస్టుకు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు ఫైనాన్స్ స్ట్రీములో రెండేళ్ల ఫుల్ టైం ఎంబీఏ చేసినవారై ఉండాలి. లేదా పీజీడీఎమ్‌లో ఫైనాన్స్/సీఏ/సీడబ్ల్యూఏ చేసినవారై ఉండాలి.
- **జేఎమ్‌జీఎస్ స్కేల్-I** పోస్టుకు దరఖాస్తు చేయాలనుకునే వారు 20-30 ఏళ్ల మధ్య ఉండాలి. ప్రభుత్వ గుర్తింపు కలిగిన యూనివర్సిటీ/ఇన్‌స్టిట్యూషన్ నుంచి 60 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ కలిగిన వారై ఎంబీఏ/పీజీడీబీఎం/పీజీబీఎమ్/పీజీడీబీఏ రెండేళ్ల లేదా మూడేళ్ల ప్రోగ్రాం పూర్తి చేయాలి. లేదా చివరి ఏడాది చదువుతున్న వారు కూడా దరఖాస్తుకు అర్హులే.
- పైన పేర్కొన్న ఇతర పోస్టులకు విద్యార్హతలు వేర్వేరుగా ఉన్నాయి. వీటికి ఆయా పోస్టును అనుసరించి బీఈ/బీటెక్/పీహెచ్‌డీ/పీజీ/ఎంబీఏ/సీఏ/సీడబ్ల్యూఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.

వయోపరిమితి సడలింపు

ప్రభుత్వ రిజర్వేషన్లను అనుసరించి ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీ(నాన్ క్రిమిలేయర్) వారికి మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల పాటు వయోపరిమితిలో సడలింపు లభిస్తుంది.

ఎంపిక ప్రక్రియ

- ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఆన్‌లైన్ ఎగ్జామినేషన్(ఆబ్జెక్టివ్ విధానంలో),గ్రూప్ డిస్కషన్(జీడీ), ఇంటర్వ్యూలు నిర్వహించి.. ప్రతిభ చూపిన అభ్యర్థులను తుది ఎంపిక చేసి ఉద్యోగావకాశాలు కల్పిస్తారు.
- ఒకే వేళ ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించకుంటే.. గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూల ఆధారంగా ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు.

ఆన్‌లైన్ ఎగ్జామినేషన్

ఈ పరీక్ష మొత్తం 175 మార్కులకు ఉంటుంది. ఇందులో ఇంగ్లిష్ లాంగ్వేజ్ 50 మార్కులకు, ప్రొఫెషనల్ నాలెడ్జ్ 75 మార్కులకు, జనరల్ అవేర్‌నెస్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు బ్యాంకింగ్ ఇండస్ట్రీపై 50 మార్కులకు ప్రశ్నలు అడుగుతారు. పరీక్ష వ్యవధి 150 నిమిషాలు. ఈ పరీక్షలో నెగిటివ్ మార్కింగ్ విధానం అమల్లో ఉంటుంది. ప్రతీ తప్పు సమాధానానికి అభ్యర్థికి వచ్చిన మార్కులోంచి నాల్గో వంతు(0.25) మార్కుల కోత విధిస్తారు.

ఇంటర్వ్యూ

ఆన్‌లైన్ పరీక్షలో ప్రతిభ చూపిన అభ్యర్థులను గ్రూప్ డిస్కషన్,పర్సనల్ ఇంటర్వ్యూలకు పిలుస్తారు. మొత్తం 100 మార్కులు ఇంటర్వ్యూకు కేటాయిస్తారు. దీంట్లో జనరల్ అభ్యర్థులు 40 శాతం, ఎస్సీ/ఎస్టీ/ దివ్యాంగులు 35 శాతం మార్కులు సాధిస్తే సరిపోతుంది. సాధించిన మెరిట్, రిజర్వేషన్లు, వయసు పరిగణనలోకి తీసుకొని.. అభ్యర్థులను ఎంపిక చేస్తారు. 3:1 నిష్పత్తిలో అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలుస్తారు.

ముఖ్యమైన సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులు రూ.850, ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు రూ.175 దరఖాస్తుఫీజుగా చెల్లించాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 30.09.2020
- **వెబ్‌సైట్:** https://bankofindia.co.in/Career

నయా కొలువు... సీఐఎస్‌వో!

కోవిడ్ కారణంగా వర్క్ ఫ్రమ్ హోమ్.. ఆన్‌లైన్ టీచింగ్.. వర్చువల్ కాన్ఫరెన్సెస్‌కు పెరిగిన ప్రాధాన్యం! అన్ని రంగాల్లోనూ కనిపిస్తున్న రిమోట్ వర్కింగ్ కల్చర్! క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించాల్సిన.. సేల్స్ విభాగం మొదలు.. ఐటీ కంపెనీల్లో కోర్ ప్రాజెక్ట్స్ వరకు.. అంతా ఆన్‌లైన్ విధానం లోనే!! ఇదే అవకాశంగా.. సైబర్ దాడులు పెరుగుతున్న వైనం!గతేడాదితో పోల్చితే సైబర్ నేరాలు ఆరింతలు పెరిగినట్లు అంచనా!! దీంతో.. సైబర్ సెక్యూరిటీనే ప్రధాన లక్ష్యంగా.. సంస్థలు కొత్తగా చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఐఎస్‌ఓ) నియామకాలు చేపడుతున్నాయి. వాస్తవానికి విదేశాల్లో గత అయిదారేళ్లుగా సీఐఎస్‌ఓ నియామకాలు జరుగుతుండగా.. మన దేశంలో కోవిడ్ పరిస్థితుల దృష్ట్యా.. సరికొత్త జాబ్ ప్రొఫైల్‌గా తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో.. చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ విధులు, అవసరమైన అర్హతలు, అందుకునేందుకు మార్గాల గురించి తెలుసుకుందాం...

» కోవిడ్ నేపథ్యంలో తెరపైకి సరికొత్త జాబ్ ప్రొఫైల్!
» లాక్‌డౌన్, వర్క్ ఫ్రమ్ హోమ్ కారణాలతో డిమాండ్
» సైబర్ సెక్యూరిటీనే ప్రధాన లక్ష్యంగా నియామకం

కోవిడ్.. లాక్‌డౌన్ కాలంలో అన్ని రంగాల్లో కార్యకలాపాలు దాదాపుగా స్తంభించాయి. చిన్న తరహా కంపెనీలు మొదలు బహుళజాతి సంస్థల వరకూ.. తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ వెసులుబాటును కల్పించాయి. విద్యాసంస్థలు బంద్ కాగా.. ఆన్‌లైన్ క్లాసుల ట్రెండ్ మొదలైంది. కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ విభాగాల్లో సైతం జూమ్, గూగుల్ మీట్ వంటి మార్గాల ద్వారా..ఆన్‌లైన్ విధానంలో చర్చలు, కాన్ఫరెన్స్‌లు సర్వసాధారణంగా మారాయి. ఇదే సమయంలో సైబర్ అటాక్స్, ఫిషింగ్స్ విపరీతంగా పెరిగిపోయాయి. కీలకమైన ప్రభుత్వ శాఖలు మొదలు సంస్థలు, వ్యక్తులు సైతం సైబర్ బాధితులుగా మారుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా.. డిజిటల్ సెక్యూరిటీ, సైబర్ సేఫ్టీలే ప్రధాన లక్ష్యంగా.. ఐటీ సంస్థలు అందుబాటులోకి తెచ్చిన సరికొత్త జాబ్ ప్రొఫైల్.. చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్!!

సీఐఎస్‌ఓలు ఎందుకు!

వాస్తవానికి సైబర్ సెక్యూరిటీ, సైబర్ సేఫ్టీ వంటి విభాగాల పర్యవేక్షణకు గత దశాబ్ద కాలంగా సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్స్, ఎథికల్ హ్యాకర్స్, ఆర్కిటెక్ట్స్ వంటి హోదాల్లో సంస్థలు నియామకాలు చేపడుతున్నాయి. ఇలాంటి యంత్రాంగం ఉన్నప్పుడు సీఐఎస్‌ఓల నియామకాలు ఎందుకు?! వారు నిర్వర్తించే ప్రత్యేక విధులు ఏమిటి అనే సందేహం కలగడం సహజం. సీఐఎస్‌ఓలు.. సంస్థల్లో సైబర్ సెక్యూరిటీకి సంబంధించి పూర్తి పర్యవేక్షణ చేస్తారు.

వీరి విధులేంటి!

- చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్లు... ఒక ప్రొడక్ట్ లేదా సర్వీస్‌కు సంబంధించిన సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్ మొదలు లక్షిత వినియోగదారులు సదరు సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను సురక్షితంగా వినియోగించే వరకూ.. పూర్తి పర్యవేక్షణ కొనసాగిస్తారు. సంస్థ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ విధానాలను రూపొందించడం.. సెక్యూరిటీకి ముప్పును ముందుగానే గుర్తించి.. ప్రోగ్రామ్/సాఫ్ట్‌వేర్ రూపకల్పనలో భద్రత పరమైన వ్యూహాలను సిద్ధం చేయడం సీఐఎస్‌ఓల ముఖ్య విధులు.
- సైబర్ దాడులకు సంబంధించి హ్యాకర్స్ అనుసరిస్తున్న కొత్త పద్ధతులను పరిశీలిస్తూ.. వాటికి పరిష్కారం కనుగొనడం కూడా వీరి బాధ్యతే!.
- సీఐఎస్‌ఓలు ఇప్పటికే సదరు సంస్థ అనుసరిస్తున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలను, ప్రోగ్రామ్‌లను పరిశీలించి.. వాటిలోని లోపాలను గుర్తించి పరిష్కారాలు సూచిస్తారు.
- సైబర్ రిస్క్ మేనేజ్‌మెంట్ స్ట్రాటజీస్, రిస్క్ అసెస్‌మెంట్/ఆడిట్ వంటి విధులు నిర్వహించడంతోపాటు.. ప్రభుత్వ స్థాయిలో రూపొందించిన సైబర్ చట్టాలు, నిబంధనలు సంస్థలో సమర్థవంతంగా అమలయ్యేలా చూస్తారు.
- సీఎస్ఐఓలు... తమ సంస్థల్లోని సాంకేతిక సిబ్బందికి, క్లయింట్ సంస్థలకు.. నూతన టెక్నాలజీలు, సైబర్ సెక్యూరిటీ అంశాలపై శిక్షణనివ్వడం వంటి విధులు కూడా నిర్వర్తించాల్సి ఉంటుంది.

ఏ రంగాల్లో డిమాండ్

- ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో ఐటీ సంస్థలు.. బీఎఫ్ఎస్ఐ కంపెనీలు.. ఎడ్ టెక్ సంస్థలు.. ఫిన్‌టెక్ కంపెనీలు.. సీఎస్ఐఓల నియామకాలను చేపడుతున్నాయి. ఇన్ఫోసిస్, టీసీఎస్, ఐబీఎం వంటి దిగ్గజ సాఫ్ట్‌వేర్ సంస్థలు ప్రత్యేకంగా సైబర్ భద్రత బృందాల పేరిట.. సైబర్, ఐటీ నిపుణులతో కొత్తగా టీమ్‌లను ఏర్పాటుచేస్తూ.. ఈ బృందాలను పర్యవేక్షించేందుకు చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్స్‌ను నియమిస్తున్నాయి.

అనుభవానికి పెద్దపీట

- సైబర్ సెక్యూరిటీ, డేటా సెక్యూరిటీ వంటి విభాగాల్లో అనుభవం ఉన్న వారికే ప్రస్తుతం సంస్థలు సీఐఎస్‌ఓగా అవకాశం ఇస్తున్నాయి. ఇప్పటికే సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్స్, సిస్టమ్స్ ఆడిటర్స్, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్స్, ఎథికల్ హ్యాకర్స్‌గా విధులు నిర్వహించిన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం లభిస్తోంది.
- వాస్తవానికి చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ అనే హోదా గత రెండు, మూడేళ్లుగా విదేశాలతోపాటు మన దేశంలోనూ ప్రముఖ ఐటీ సంస్థల్లో కనిపిస్తోంది. కోవిడ్ ముందు కాలం వరకు దీని గురించి ఇతర సంస్థలు పెద్దగా ఆలోచించలేదు. కానీ.. కోవిడ్, లాక్‌డౌన్ నేపథ్యంలో సీఐఎస్‌ఓల నియామకాలు పుంజుకున్నాయి. కోవిడ్ ముందు కాలంతో పోల్చితే లాక్‌డౌన్ సమయంలో సీఐఎస్‌ఓల నియామకాలు ఆరింతలు పెరిగాయని పలు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.
- సీఐఎస్‌ఓలకు కొవిడ్ అనంతర పరిస్థితుల్లోనూ డిమాండ్ కొనసాగనుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అన్‌లాక్ ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ.. సంస్థలు డిజిటల్ కార్యకలాపాలకే మొగ్గు చూపుతున్నాయి. దాదాపు అన్ని రంగాల్లోని కంపెనీలు ఆన్‌లైన్ కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. వినియోగదారులు కూడా తమ అవసరాలకు ఆన్‌లైన్ మార్గాలను అన్వేషిస్తున్నారు. కాబట్టి భవిష్యత్‌లోనూ సీఐఎస్‌ఓ సేవలకు డిమాండ్ ఉంటుందని అంచనా.

సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలు

సీఐఎస్‌ఓగా కొలువుదీరాలంటే.. అభ్యర్థులు ముందుగా సైబర్ సెక్యూరిటీ విభాగంలో ఎంట్రీ, మిడ్ లెవల్ హోదాల్లో కొలువులు సొంతం చేసుకోవాలి. అందుకోసం సైబర్‌సెక్యూరిటీ, డేటాసెక్యూరిటీ నైపుణ్యాలు పెంపొందించుకోవాలి. అకడెమిక్‌గా బీటెక్/ఎంటెక్‌లోనే ఇలాంటి కోర్సులు బోధిస్తున్నారు. అలాగే ఇప్పుడు పలు ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. వీటిద్వారా ముందుగా సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలు సొంతం చేసుకొని.. సంస్థల్లో సైబర్ సెక్యూరిటీ విభాగాల్లో ఎంట్రీ, మిడ్ లెవల్ హోదాల్లో కొలువుదీరాలి. ఆ తర్వాత చక్కటి పనితీరు, ప్రతిభతో చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ స్థాయికి చేరుకోవచ్చు.

సీఎస్ఈ విద్యార్థులకు సువర్ణావకాశం

సీఐఎస్‌ఓల నియామకాలు పెరుగుతుండటం.. బీటెక్, ఎంటెక్ స్థాయిలో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు సువర్ణావకాశంగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సీఐఎస్‌ఓలు నిర్వర్తించాల్సిన విధులన్నీ సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్, అప్లికేషన్, ఆర్కిటెక్చర్ వంటి వాటికి సంబంధించినవే! ఈ నైపుణ్యాలు కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు అకడమిక్‌గానే లభిస్తున్నాయనేది నిపుణుల అభిప్రాయం.

ఆకర్షణీయ వేతనం

చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ హోదాలో కొలువు సొంతం చేసుకుంటే లక్షల్లో వేతనం భాయం అని చెప్పొచ్చు. సీఐఎస్ఓ ప్లాట్‌ఫామ్-ఇండియా, ఇతర సంస్థల సర్వేల ప్రకారం-ప్రస్తుతం కోర్ ఐటీ సెక్టార్‌లో కనిష్ఠంగా రూ.20 లక్షలు, గరిష్ఠంగా రూ.30 లక్షల వార్షిక వేతనం లభిస్తోంది. ఇతర సంస్థల్లో రూ.15 లక్షల సగటు వేతనం అందుతోంది.

సీఐఎస్ఓ... ముఖ్యాంశాలు

- కోవిడ్ కాలంలో విస్తృతంగా సీఐఎస్ఓ నియామకాలు.
- కోవిడ్ అనంతర కాలంలోనూ కొనసాగనున్న నియామకాల హవా
- సైబర్ సెక్యూరిటీ, డేటా సెక్యూరిటీ నైపుణ్యాలతో కొలువు దీరే అవకాశం
- వార్షికంగా రూ.20లక్షల నుంచి రూ.30 లక్షల వరకు వేతనం.
- బీటెక్ సీఎస్ఈ విద్యార్థులకు సువర్ణావకాశంగా సీఐఎస్ఓ హోదా

ఏఆర్ఐలో ప్రాజెక్ట్ స్టాఫ్

పుణెలోని అగార్కర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఏఆర్ఐ).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్.
» **అర్హత:** గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **వయసు:** 50 ఏళ్ల మించకూడదు.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 27.09.2020
» **వెబ్‌సైట్:** http://aripune.org

సెబీలో సెక్యూరిటీ మార్కెట్ ట్రైనీ పోస్టులు

ముంబయిలోని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
» **పోస్టుల వివరాలు:** సెక్యూరిటీస్ మార్కెట్ ట్రైనీ
» **అర్హత:** 50 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటరాక్షన్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 16.10.2020
» **వెబ్‌సైట్:** https://investor.sebi.gov.in

ఐఎస్ఆర్‌లో జేఆర్ఎఫ్, జియోఫిజిసిస్ట్

భారత ప్రభుత్వ ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖకు చెందిన గుజరాత్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెస్మలాజికల్ రీసెర్చ్(ఐఎస్ఆర్)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
» **పోస్టుల వివరాలు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్)-04, జియోఫిజిసిస్ట్-05.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ/ఎమ్మెస్సీ (టెక్నాలజీ)/ఎంటెక్ ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 08.10.2020
» **వెబ్‌సైట్:** https://isr.gujarat.gov.in

ఎస్‌బీఐలో స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ పోస్టులు

ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ)...ఒప్పంద/రెగ్యులర్ ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 87
» **పోస్టుల వివరాలు:** డేటా ప్రొటెక్షన్ ఆఫీసర్, రిస్క్ స్పెషలిస్ట్, డిప్యూటీ మేనేజర్, మేనేజర్, డేటా ట్రైనర్, సీనియర్ కన్సల్టెంట్ అనలిస్ట్, ఏజీఎం తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, బీఈ/బీటెక్/ఎంటెక్, సీఏ/సీఎఫ్ఏ/ఎంబీఏ/పీజీడీఎం ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 08.10.2020
» **వెబ్‌సైట్:** https://www.sbi.co.in

ఎయిమ్స్, రాయ్‌పూర్‌లో సీనియర్ రెసిడెంట్ పోస్టులు

రాయ్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 147
» **పోస్టుల వివరాలు:** సీనియర్ రెసిడెంట్
» **విభాగాలు:** అనెస్థీషియాలజీ, అనాటమీ, బయోకెమిస్ట్రీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, మెడికల్ అంకాలజీ తదితరాలు.
» **అర్హత:** సంబంధిత స్పెషలైజేషన్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ డిగ్రీ (ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ/ డిప్లొమా) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 30.09.2020
» **వెబ్‌సైట్:** http://www.aiimsraipur.edu.in

ఎయిమ్స్, న్యూఢిల్లీలో ఖాళీలు

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) బయోకెమిస్ట్రీ విభాగం... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
» **పోస్టుల వివరాలు:** కంప్యూటర్ ప్రోగ్రామర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ల్యాబ్ అటెండెంట్, సైంటిస్ట్(బీ), సీనియర్ రీసెర్చ్ ఫెలో.
» **అర్హత:** పోస్టును అనుసరించి ఎంబీబీఎస్/బీడీఎస్, గ్రాడ్యుయేషన్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్, ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** aioncoaiims@gmail.com
» **దరఖాస్తులకు చివరి తేది:** 01.10.2020
» **వెబ్‌సైట్:** https://www.aiims.edu/en.html

హెచ్ఐఎల్, న్యూఢిల్లీలో ఉద్యోగాలు

భారత ప్రభుత్వ రంగ సంస్థ, న్యూఢిల్లీలోని హిందుస్థాన్ ఇన్‌సెక్టిసైడ్ లిమిటెడ్ (హెచ్ఐఎల్).. రెగ్యులర్, ఫిక్స్‌డ్ టెన్యూర్ ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
» **పోస్టుల వివరాలు:** డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్ అండ్ ఏ, టెక్నికల్), అసిస్టెంట్ మేనేజర్ (రాజ్‌భాష), అసిస్టెంట్ మేనేజర్ (సివిల్), ఆఫీసర్ (రాజ్‌భాష).
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, పీజీ డిగ్రీ/ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 05.10.2020
» **వెబ్‌సైట్:** http://hil.gov.in/HomePage.aspx

నేషనల్ ఈ గవర్నెన్స్ డివిజన్‌లో యంగ్ ప్రొఫెషనల్స్

భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ ఈ గవర్నెన్స్ డివిజన్.. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
» **పోస్టుల వివరాలు:** యంగ్ ప్రొఫెషనల్స్
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 25
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/మాస్టర్స్ డిగ్రీ/పీజీ డిప్లొమా (మేనేజ్‌మెంట్)/ఎల్ఎల్‌బీ/సీఏ/ఐస

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్

మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్వర్ధయా వర్ధతే విద్య

గురువారం 24-9-2020

స్కాలర్‌షిప్స్

ఏఐసీటీఈ పీజీ స్కాలర్‌షిప్-2020

సాంకేతిక విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేషన్(పీజీ) కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థుల కోసం ఏఐసీటీఈ అందించే స్కాలర్‌షిప్ నోటిఫికేషన్ విడుదలైంది. ఉన్నత విద్యను చదవాలనుకునే ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించే ఉద్దేశంతో ఏఐసీటీఈ స్కాలర్‌షిప్స్‌ను అందిస్తోంది. ఎంపికైన అభ్యర్థులకు 2 ఏళ్లపాటు నెలకు రూ.12,400 చొప్పున స్కాలర్‌షిప్ లభిస్తుంది.

» **అర్హతలు:** గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్(గేట్) లేదా గ్రాడ్యుయేట్ ఫార్మసీ ఆప్టిట్యూడ్(జీప్యాట్) ద్వారా ఏఐసీటీఈ గుర్తింపు ఉన్న ఇన్‌స్టిట్యూట్స్‌లో చదువుతున్న విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

» **స్కాలర్‌షిప్:** ఈ ప్రోగ్రామ్‌కు ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12,400 చొప్పున రెండేళ్ల పాటు స్కాలర్‌షిప్ అందుతుంది.

ముఖ్యమైన సమాచారం :

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

» **స్టుడెంట్ డేటా వెరిఫికేషన్ :** డిసెంబర్ 31, 2020

» **వెబ్‌సైట్ :** https://aicte-india.org/

ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్- సోషల్ ఎంపవర్‌మెంట్ ఫెలోషిప్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన సాంఘిక సంక్షేమ విభాగం 2020-21 విద్యా సంవత్సరానికి సోషల్ ఎంపవర్‌మెంట్ ఫెలోషిప్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **సోషల్ ఎంపవర్‌మెంట్ ఫెలోషిప్ -2021**

» **విభాగాలు:** కెరీర్ కౌన్సెలింగ్, పర్సనాలిటీ అండ్ ప్రొఫెషనల్ డవలప్‌మెంట్, ఐటీ అండ్ ఐటీఈఎస్.

» **అర్హత :** సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.

» **ఎంపిక విధానం:** అప్లికేషన్ స్క్రీనింగ్, షార్ట్‌లిస్టింగ్, ప్యానల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 25.09.2020

» **వెబ్‌సైట్:** https://jnanabhumi.ap.gov.in

ఎస్‌బీఐలో పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ ఫెలోషిప్

ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. రెండేళ్ల పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ ఫెలోషిప్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ ఫెలోషిప్**

» **కాల వ్యవధి:** రెండేళ్ల

» **ఖాళీల సంఖ్య:** 5

» **అర్హత:** పీహెచ్‌డీ(బ్యాంకింగ్/ఫైనాన్స్/ బీఎఫ్‌ఎస్‌ఐ రంగ సంబంధిత ఎకనామిక్స్) ఉత్తీర్ణత, సంబంధిత అనుభవం ఉండాలి.

» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ, ప్రజంటేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 08.10.2020

» **దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరి తేది:** 15.10.2020

» **వెబ్‌సైట్:** https://www.sbi.co.in/

ప్రవేశాలు

నిమ్స్, హైదరాబాద్‌లో ఎమ్మెస్సీ

హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్)... ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **కోర్సు:** ఎమ్మెస్సీ ప్రోగ్రామ్ ఇన్ జెనిటిక్స్

» **కోర్సు వ్యవధి:** రెండేళ్లు

» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ/బీటెక్/ఎంబీబీఎస్/బీడీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.

» **వయసు:** 31.12.2020 నాటికి 45 ఏళ్ల మించకూడదు.

» **ఎంపిక విధానం:** ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **పరీక్ష తేది:** 09.10.2020

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 30.09.2020

» **వెబ్‌సైట్:** https://nims.edu.in/



కొన్ని వస్తువులను చూడగానే ఆకర్షితులవుతాం. చూడముచ్చటైన ఆ వస్తువులను సొంతం చేసుకోవాలని కోరుకుంటాం. రకరకాల అందమైన వస్తువుల రూపకల్పన వెనుక డిజైన్ నిపుణుల కృషి ఉంటుంది. ప్రస్తుతం డిజైనింగ్ రంగం విస్తరిస్తోంది. వినియోగదారుల ఆసక్తులకు తగ్గట్టు వస్తువులను డిజైన్ చేసే నిపుణులకు డిమాండ్ పెరుగుతోంది. ఫలితంగా డిజైనింగ్ కోర్సులు పూర్తిచేసిన వారికి ఉద్యోగ అవకాశాలు మెరుగవుతున్నాయి. తాజాగా దేశంలోని టాప్ ఇన్‌స్టిట్యూట్స్ ఐఐటీల్లో యూజీ, పీజీ స్థాయి డిజైనింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే యూసీడ్, సీడ్-2021కు నోటిఫికేషన్ వెలువడింది. ఈ నేపథ్యంలో.. యూసీడ్, సీడ్ పరీక్ష విధానం, ఎంపిక ప్రక్రియ, కెరీర్ అవకాశాలపై కథనం...

ఐఐటీలకు మరోదారి.. యుసీడ్

- యూసీడ్-2021 నోటిఫికేషన్ విడుదల
- ఇంటర్‌తో బీడీఈఎస్‌లో ప్రవేశాలు

అర్హతలు

యూసీడ్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఇంటర్/10+2ఉత్తీర్ణత ఉండాలి. సైన్స్, కామర్స్, ఆర్ట్స్ అండ్ హ్యుమానిటీస్ గ్రూపుల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. మూడేళ్ల డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన వారు సైతం దరఖాస్తుకు అర్హులే.

వయసు

1996,అక్టోబరు 1న లేదా ఆ తర్వాత జన్మించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు ఐదేళ్ల వయోసడలింపు లభిస్తుంది.

ఇన్‌స్టిట్యూట్‌లు

ఐఐటీ బాంబే.. యూసీడ్ 2021 నిర్వహణ, జాయింట్ సీట్ అలొకేషన్ ప్రక్రియను చేపడుతుంది. యూసీడ్ ద్వారా నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించే ఇన్‌స్టిట్యూట్స్: ● ఐడీసీ స్కూల్ ఆఫ్ డిజైన్, ఐఐటీ బాంబే; ● డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిజైన్,ఐఐటీ గువహాటి; ● డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిజైన్, ఐఐటీ హైదరాబాద్; ● ఐఐఐటీడీఎం, జబల్‌పూర్.

సీట్ల వివరాలు

ఐఐటీ బాంబే-37; ఐఐటీ గువహాటి-56; ఐఐటీ హైదరాబాద్-20; ఐఐటీడీఎం జబల్‌పూర్-66; మొత్తం సీట్ల సంఖ్య:- 179.

పరీక్ష విధానం

- ప్రశ్నపత్రం 300 మార్కులకు ఉంటుంది. ఈ పేపర్‌లో పార్ట్ ఏ, పార్ట్ బీ ఉంటాయి. పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు జరుగుతుంది.
- **పార్ట్ ఎ:** 240 మార్కులకు ఆన్‌లైన్ ఆధారితంగా ఉంటుంది. వ్యవధి రెండున్నర గంటలు. ఇందులో మూడు ఉప సెక్షన్లు ఉంటాయి.
- **సెక్షన్ 1:** న్యూమరికల్ ఆన్సర్ టైప్(ఎన్‌ఏటీ) ప్రశ్నలు 18 అడుగుతారు. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు కేటాయిస్తారు. వీటికి అంకెలు సమాధానాలుగా ఉంటాయి. ప్రశ్నకు ఎలాంటి ఛాయిస్‌లు ఉండవు. సమాధానాన్ని వర్చువల్ కీ బోర్డు ద్వారా ఎంటర్ చేయాల్సి ఉంటుంది.
- **సెక్షన్ 2:** మల్టిపుల్ సెలెక్ట్ ప్రశ్నలు(ఎంఎస్‌క్యూ) 18 అడుగుతారు. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు ఉంటాయి. తప్పు సమాధానానికి 0.19 మార్కు కోత విధిస్తారు.
- **సెక్షన్ 3:** మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు 32 అడుగుతారు. ప్రతి ప్రశ్నకు మూడు మార్కులు కేటాయిస్తారు. తప్పు సమాధానానికి 0.71 మార్కు కోత విధిస్తారు.
- **పార్ట్ బీ :** 60 మార్కులకు ఒక ప్రశ్న ఉంటుంది. వ్యవధి 30 నిమిషాలు. ప్రశ్న కంప్యూటర్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. సమాధానాన్ని ఆన్సర్ బుక్‌లెట్‌లో రాయాల్సి ఉంటుంది. ఇందులో అభ్యర్థి డ్రాయింగ్ స్కిల్స్‌ను పరీక్షిస్తారు.

సిలబస్

- పార్ట్ ఎలో డిజైన్ ఆప్టిట్యూడ్‌కి సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు. విజువల్, స్పేషియల్ సామర్థ్యం, అబ్జర్వేషన్, డిజైన్ అండ్ సెన్సిటివిటీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ సోషల్ అవేర్‌నెస్, అనలిటికల్ అండ్ లాజికల్ రీజనింగ్, లాంగ్వేజ్ అండ్ క్రియేటివిటీ, డిజైన్ థింకింగ్ అండ్ ప్రాబ్లమ్ సాల్వింగ్ టాపిక్స్‌ను ప్రిపేరవ్వాల్సి ఉంటుంది.
- పార్ట్ బీలో డ్రాయింగ్ సామర్థ్యాన్ని పరీక్షిస్తారు. ఇందులో భాగంగా అభ్యర్థులు మంచి క్వాలిటీతో ప్రొడక్ట్స్, వ్యక్తులు, సన్నివేశాలను చిత్రీకరించాల్సి ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ

యూసీడ్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు భాగస్వామ్య ఇన్‌స్టిట్యూట్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ డిజైన్(బీడీఈఎస్) కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన కామన్ ఆప్లికేషన్ ఫారం యూసీడ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. అభ్యర్థులు పర్సనల్ వివరాలు, ఇన్‌స్టిట్యూట్ ప్రాధాన్యతలను ఆప్లికేషన్‌లో పేర్కొనాల్సి ఉంటుంది. అనంతరం ఆప్లికేషన్ కౌన్సెలింగ్ ప్రాసెసింగ్ ఫీజు రూ.2,000 చెల్లించి దరఖాస్తును అప్‌లోడ్ చేయాలి. యూసీడ్ పరీక్షలో అభ్యర్థులు సాధించిన ర్యాంకు, కేటగిరీ, ప్రాధమ్య ఇన్‌స్టిట్యూట్‌ల ఆధారంగా ప్రవేశాలను ఖరారు చేస్తారు.

ఫీజు/పేహెచ్‌డీలు

- డిజైన్‌లో యూజీ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎండిజైన్ వంటి పీజీ కోర్సుల్లో, పీహెచ్‌డీలో చేరేందుకు మార్గం.. సీడ్(కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఫర్ డిజైన్). ఐఐఎస్సీ బెంగళూరు, ఐఐటీ బాంబే, ఢిల్లీ, గువహాటి, హైదరాబాద్, కాన్పూర్, ఐఐఐటీడీఎం జబల్‌పూర్ ఈ కోర్సులు అందిస్తున్నాయి. సీడ్ పరీక్ష 200 మార్కులకు జరుగుతుంది. ఇందులో పార్ట్ ఏ 100 మార్కులకు, పార్ట్ బీ 100 మార్కులకు నిర్వహిస్తారు.

విదేశాల్లో డిమాండ్

డిజైన్ ఇప్పుడు అత్యంత ఆకర్షణీయమైన కెరీర్. ఆలోచనలను విలక్షణంగా చెప్పగలగడం, సాంకేతికతపై పట్టు, పరిశీలనా నైపుణ్యాలు, హార్డ్‌వర్క్ చేయగలిగే అభ్యర్థులు డిజైనింగ్ రంగాన్ని ఎంచుకుంటే..గొప్పగా రాణించగలుగుతారు. బీడీఈఎస్ కోర్సు ఫ్యాషన్ అండ్ డిజైన్ విభాగంలో చక్కటి కెరీర్‌కు నాంది పలుకుతోంది. ప్రైవేటుతోపాటు ప్రభుత్వరంగంలోనూ అవకాశాలను అందుకోవచ్చు. బీడీఈఎస్ గ్రాడ్యుయేట్లకు కెనడా,ఆస్ట్రేలియా, యూఎస్‌ఏల్లో మంచి డిమాండ్ ఉంది. కోర్సు అనంతరం ప్రారంభంలో రూ.2లక్షల నుంచి రూ.3లక్షల వరకు.. అనుభవంతో రూ.6 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు వార్షిక వేతనాలు లభిస్తాయి.

ఉపాధి వేదికలు

ఫ్యాషన్ మార్కెటింగ్, డిజైన్ అండ్ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్, కార్పొరేట్ హౌజ్‌లు, హోమ్స్, ఆఫీస్‌లు, ఫర్నిచర్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లు అండ్ యాక్ససరీలు, ఫ్యాషన్ మీడియా, బొటిక్స్, ఫ్యాషన్ యాక్ససరీ డిజైన్, ఫ్యాషన్ షో మేనేజ్‌మెంట్, గార్మెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్, షాపింగ్ మాల్స్ వంటి వాటిల్లో ఉద్యోగావకాశాలు అందుకోవచ్చు.

జాబ్ ప్రొఫైల్స్

- గ్రాఫిక్ డిజైనర్, డిజైన్ మేనేజర్స్, టెక్స్‌టైల్ డిజైనర్, టీచర్స్, కాస్ట్యూమ్ డిజైనర్, ఫ్యాషన్ స్టైలిస్ట్, ఫ్యాషన్ ఫోర్‌కాస్టర్, ఫ్యాషన్ మర్చండైజర్, ఇంటీరియర్ డిజైనర్ ఎంట్రప్రెన్యూర్, ఇండస్ట్రియల్ డిజైనర్ తదితర జాబ్ ప్రొఫైల్స్ లభిస్తాయి.

యూసీడ్, సీడ్ ముఖ్యసమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- **ఫీజు:** మహిళా,ఎస్సీ,ఎస్టీ,పీడబ్ల్యూడీ కేటగిరీల అభ్యర్థులకు రూ.1750, ఇతరులకు రూ.3500.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ:** అక్టోబరు 10,2020
- **హాల్ టిక్కెట్ల డౌన్‌లోడ్ ప్రారంభం:** జనవరి 1, 2021
- **యూసీడ్, సీడ్ -2021 ఎగ్జామినేషన్:** జనవరి 17, 2021
- **యూసీడ్ ఫలితాల వెల్లడి:** మార్చి 10 ● **సీడ్ ఫలితాలు:** మార్చి 8; **బీడీఈఎస్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తు తేదీలు:** మార్చి 11-31
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, విశాఖపట్నం.
- **వెబ్‌సైట్:** www.uceed.iitb.ac.in/2021/

అవుతారా.. జియాలజిస్ట్!

యూపీఎస్సీ భర్తీచేసే ఉద్యోగాల్లో జియోసైంటిస్ట్, జియాలజిస్ట్ పోస్టులు ప్రాధాన్యత కలిగినవి. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు గ్రూప్-ఏ హోదాతో జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ), మినిస్ట్రీ ఆఫ్ మైన్స్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు, మినిస్ట్రీ ఆఫ్ రిసోర్సెస్ సహా వివిధ విభాగాల్లో పనిచేసే అవకాశం లభిస్తుంది. యూపీఎస్సీ రిక్రూట్‌మెంట్ క్యాలెండర్ 2021 ప్రకటించిన నేపథ్యంలో.. కంబైన్డ్ జియోసైంటిస్ట్ పరీక్షపై ప్రత్యేక కథనం...

అర్హతలు

- జియాలజిస్ట్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు జియాలజీ లేదా దాని అనుబంధ విభాగాల్లో పీజీ కోర్సులు పూర్తిచేసి ఉండాలి. అలాగే కెమిస్ట్ పోస్టులకు కెమిస్ట్రీ పీజీ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. జియో ఫిజిసిస్ట్ పోస్టులకు ఫిజిక్స్/అప్లయిడ్ ఫిజిక్స్‌లో పీజీ చదివిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.
- ప్రస్తుతం పీజీ ఆఖరు సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు.
- **వయోపరిమితి:** 32ఏళ్లకు మించకుండా ఉండాలి. రిజర్వేషన్ అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వయోపరిమితిలో సడలింపు లభిస్తుంది.

ఎంపిక విధానం

ఈ పోస్టుల భర్తీ కోసం కంబైన్డ్ జియో సైంటిస్ట్ పరీక్షను మూడు దశల్లో నిర్వహిస్తారు. ప్రిలిమ్స్, మెయిన్, ఇంటర్వ్యూల్లో అభ్యర్థులు చూపిన ప్రతిభ ఆధారంగా తుది ఎంపిక చేస్తారు.

ప్రిలిమ్స్

- ప్రిలిమినరీ పరీక్ష రెండు పేపర్లుగా(పేపర్-1,పేపర్-2) ఉంటుంది. ఈ పరీక్షను మొత్తం 400 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు.
- పేపర్-1లో జనరల్ స్టడీస్ 100 మార్కులకు ఉంటుంది.
- పేపర్-2 పరీక్ష 300 మార్కులకు జరుగుతుంది. ఇందులో అభ్యర్థి దరఖాస్తు చేసుకున్న సంబంధిత విభాగం నుంచి ప్రశ్నలు అడుగుతారు.
- ఈ పరీక్షల్లో నెగిటివ్ మార్కుల విధానం అమల్లో ఉంది. ప్రతీ తప్పు సమాధానానికి మూడో వంతు మార్కుల కోత విధిస్తారు.

మెయిన్

- ఈ పరీక్ష మొత్తం డిస్క్రిప్టివ్ విధానంలో ఉంటుంది. ఇందులో అభ్యర్థి దరఖాస్తు చేసుకున్న విభాగం(జియాలజీ/జియోఫిజిక్స్/కెమిస్ట్రీ) నుంచి మూడు పేపర్లు ఉంటాయి.
- ప్రతి పేపర్‌కు 200 మార్కుల చొప్పున మూడు పేపర్లకు కలిపి మొత్తం 600 మార్కులకు పరీక్షను నిర్వహిస్తారు.

ఇంటర్వ్యూ

ఇంటర్వ్యూకు మొత్తం 200 మార్కులు కేటాయించారు. ఇందులో అభ్యర్థుల శక్తి,సామర్థ్యాలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పరిశీలిస్తారు.

కంబైన్డ్ జియో సైంటిస్ట్ 2021 ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- **నోటిఫికేషన్ విడుదల తేది:** 07.10.2020
- **దరఖాస్తుల ప్రారంభ తేదీ :** 07.10.2020
- **దరఖాస్తులకు చివరి తేది :** 27.10.2020
- **ప్రిలిమ్స్ పరీక్ష తేదీ :** 21.02.2021 ● **మెయిన్ పరీక్ష తేది :** 17.07.2021
- **వెబ్‌సైట్:** https://www.upsc.gov.in/

ఆంధ్రప్రదేశ్ గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగాలు-2020

❖ గ్రామ/వార్డు సచివాలయ రాత పరీక్షలు-2020 ప్రశ్నా పత్రాలు &కీ

❖ స్టడీ మెటీరియల్, బిట్‌బ్యాంక్, జీకే, మాక్ టెస్టులు, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స్, వీడియో గైడెన్స్ మొదలైనవి.

విద్య, ఉద్యోగ సమాచారం కోసం

WWW.SAKSHIEDUCATION.COM

SAKSHI CURRENT AFFAIRS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

నర్సింగ్‌కు మార్గం.. జీఎన్ఎం

రోగులకు సేవలు అందిస్తూ సమాజంలో తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు కలిగి.. కరోనా కాలంలో ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా మెప్పు పొందిన వృత్తి.. నర్సింగ్! రోగులకు, డాక్టర్లకు మధ్య వారధిగా సేవలు అందించే నర్సులకు అవకాశాలకు కొదవలేదు. సేవ చేయాలనే ఆసక్తితో నర్సింగ్ కోర్సుల్లో చేరితే.. చదువు పూర్తికాగానే కొలువు దక్కడం ఖాయం! ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ నర్సింగ్ స్కూళ్లలో 2020-21 విద్యాసంవత్సరానికి జీఎన్ఎం,పోస్టు బేసిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఏపీ వైద్య విద్యా డైరెక్టరేట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

జీఎన్ఎం

జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ(జీఎన్ఎం) అనేది మూడేళ్ల కోర్సు. ఇందులో ఆరు నెలల ఇంటర్నషిప్ కూడా ఉంటుంది. అలాగే పోస్ట్ బేసిక్ డిప్లొమా కోర్సు కాల వ్యవధి ఒక సంవత్సరం.

అర్హతలు

- జీఎన్ఎం కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఇంగ్లిష్ సబ్జెక్టుతో 40శాతం మార్కులతో ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యార్హతను పూర్తిచేసి ఉండాలి.
- ఏఎన్ఎం కోర్సు 40 శాతం మార్కులతో పూర్తిచేసిన విద్యార్థులు కూడా జీఎన్ఎం కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చు.
- **వయసు:** 16 ఏళ్ల నిండినవారై 35 ఏళ్లకు మించకుండా ఉండాలి. ఏఎన్ఎం అభ్యర్థులకు ఎలాంటి వయోపరిమితి నిబంధన లేదు. ఎస్సీ/ఎస్టీ/ బీసీ అభ్యర్థులకు మూడేళ్లపాటు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- పోస్ట్ బేసిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు రిజిస్టర్డ్ నర్స్, రిజిస్టర్డ్ మిడ్‌వైఫ్ అయి ఉండాలి. కనీసం ఒక సంవత్సరం నర్స్‌గా అనుభవం పొంది ఉండాలి. వీరికి వయసు 35 ఏళ్ల లోపు ఉండాలి.

ఎంపిక ప్రక్రియ

అకడమిక్‌గా సాధించిన మెరిట్ లేదా మార్కులను పరిగణనలోకి తీసుకొని ప్రవేశాలను కల్పిస్తారు.

కెరీర్

జీఎన్ఎం కోర్సును పూర్తిచేసిన అభ్యర్థులు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఆసుపత్రుల్లో విస్తృత అవకాశాలను సొంతం చేసుకోవచ్చు. సైన్యంలోనూ వీరికి ఉద్యోగాలు లభిస్తాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ప్రభుత్వ ఆసుపత్రులు, హెల్త్ సెంటర్లు, సంక్షేమ వసతి గృహాలు నర్సింగ్ సేవలను ఉపయోగించుకోవడానికి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు నియామక ప్రక్రియలను చేపడుతున్నాయి. నర్సింగ్ కోర్సులు పూర్తిచేసుకొని నైపుణ్యాలు సొంతం చేసుకున్న వారికి విదేశాల్లోనూ అవకాశాలు లభిస్తున్నాయి.

ముఖ్యమైన సమాచారం

- **దరఖాస్తు విధానం :** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- **దరఖాస్తులకు చివరి తేదీ :** 15.10.2020
- **దరఖాస్తు ఫీజు చెల్లింపునకు ఆఖరు తేదీ :** 10.10.2020
- **డౌన్‌లోడ్ చేసుకున్న అప్లికేషన్ పంపించాల్సిన తేదీ :** 20.10.2020
- **ఎంపిక ప్రక్రియ :** 09.11.2020 లోపు పూర్తవుతుంది
- **తరగతులు ప్రారంభం:** 16.11.2020
- **వెబ్‌సైట్ :** http://dme.ap.nic.in.

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

శుక్రవారం
25-9-2020

ఉద్యోగాలు

పీజీఐఈఎంఆర్, చండీగఢ్‌లో ఫ్యాకల్టీ పోస్టులు

చండీగఢ్‌లోని పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(పీజీఐఈఎంఆర్)... ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ప్రొఫెసర్
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 81
» **విభాగాలు:** అనెస్థీషియా, కార్డియాలజీ, గ్యాస్ట్రోఎంటిరాలజీ, ఎండో క్రైనాలజీ, హెమటాలజీ, హెపటాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ తదితరాలు.
» **అర్హత:** సంబంధిత స్పెషలైజేషన్లలో పీజీ డిగ్రీ(ఎండీ, డీఎం, ఎంసీఎహెచ్,ఎంఎస్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 07.10.2020
» **దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరి తేది:** 17.10.2020
» **వెబ్‌సైట్:** https://pgimer.edu.in

ఎయిమ్స్, న్యూఢిల్లీలో సైంటిస్ట్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)... తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 04
» **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్-02, సీనియర్ రీసెర్చ్ ఫెలో-01, కన్సల్టెంట్-01.
» **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, సంబంధిత టీచింగ్/పరిశోధన అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 06.10.2020
» **వెబ్‌సైట్:** www.aiims.edu/en.html

డ్రెడ్జింగ్ కార్పొరేషన్, విశాఖపట్నంలో ఉద్యోగాలు

విశాఖపట్నంలోని డ్రెడ్జింగ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** డ్రెడ్జ్ క్యాడెట్స్, ట్రైనీ మేనేజ్‌మెంట్ ఇంజనీర్, ట్రైనీ ఎలక్ట్రికల్ ఆఫీసర్, ఎన్‌సీవీ ట్రైనీలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, సంబంధిత సబ్జెక్టులో డిప్లొమా, ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడమిక్ మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 03.10.2020
» **వెబ్‌సైట్:** http://dredge-india.com/

సాహా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ప్రాజెక్ట్ అసిస్టెంట్‌లు

కోల్‌కతాలోని సాహా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ ఫిజిక్స్ తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్‌లు
» **అర్హత:** ఎమ్మెస్సీ (ఫిజిక్స్)/సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత ఉండాలి.
» **వయసు:** 30 ఏళ్ల మించకూడదు.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 30.09.2020
» **వెబ్‌సైట్:** http://www.saha.ac.in

రైట్స్ లిమిటెడ్‌లో ఉద్యోగాలు

భారత ప్రభుత్వ రంగ సంస్థ గురుగావ్‌లోని రైట్స్ లిమిటెడ్.. రెగ్యులర్/ ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 13
» **పోస్టుల వివరాలు:** మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఫుల్‌టైమ్ బీఈ/బీటెక్/బీఎస్సీ (ఇంజనీరింగ్) ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, అనుభవం, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ ఈమెయిల్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుకు చివరి తేది:** 13.10.2020
» **వెబ్‌సైట్:** https://rites.com/vacancy/

ఐఓసీఎల్ ఆర్ అండ్ డీ సెంటర్‌లో ఆఫీసర్ పోస్టులు

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసీఎల్)... ఆర్ అండ్ డీ సెంటర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** చీఫ్ రీసెర్చ్ మేనేజర్, సీనియర్ రీసెర్చ్ మేనేజర్, రీసెర్చ్ ఆఫీసర్.
» **విభాగాలు:** బయోటెక్నాలజీ, కెమికల్, మెకానికల్, క్యాటలిస్ట్.
» **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 25.09.2020
» **దరఖాస్తులకు చివరి తేది:** 23.10.2020
» **వెబ్‌సైట్:** https://iocl.com/

అడ్మిషన్స్

ఢిల్లీ, జాయింట్ అడ్మిషన్ కౌన్సిలింగ్-2020

ఢిల్లీలోని టెక్నలాజికల్ యూనివర్సిటీ (డీటీయూ), ఇందిరా గాంధీ ఢిల్లీ టెక్నికల్ యూనివర్సిటీ ఫర్ ఉమెన్(ఐజీడీటీయూడబ్ల్యూ), నేతాజీ సుభాష్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, ఢిల్లీ(ఐఎన్‌టీడీ).. 2020-21 విద్యా సంవత్సరానికి సంయుక్తంగా వివిధ ప్రోగ్రామ్‌ల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి »

ప్రోగ్రామ్‌లు: బీటెక్, బీఆర్క్, డ్యుయల్ డిగ్రీ బీటెక్+ఎంబీఏ

» **అర్హత:** 10+2/ ఇంటర్మీడియెట్
» **ఎంపిక విధానం :** జేఈఈ మెయిన్ 2020లో మెరిట్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తు ప్రారంభం తేది:** 21.09.2020
» **దరఖాస్తులకు చివరి తేది:** 09.10.2020
» **వెబ్‌సైట్:** https://jacdelhi.nic.in

నిక్‌మార్, పుణెలో వివిధ పీజీ ప్రోగ్రామ్‌లు

పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్(నిక్‌మార్).. 2021 విద్యా సంవత్సరానికి వివిధ పీజీ ప్రోగ్రామ్‌ల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **ప్రవేశం కల్పించనున్న క్యాంపస్‌లు:** పుణె, హైదరాబాద్, గోవా, ఢిల్లీ ఎన్‌సీఆర్.
» **కాల వ్యవధి:** రెండేళ్లు/ఏడాది.
» **విభాగాలు:** అడ్వాన్స్‌డ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్, రియల్ ఎస్టేట్ అండ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్, డవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్, మేనేజ్‌మెంట్ ఆఫ్ ఫ్యామిలీ ఓన్డ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్, క్వాంటిటీ సర్వేయింగ్ అండ్ కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్; హెల్త్, సేఫ్టీ అండ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టులు /బ్రాంచ్‌ల్లో ఇంజనీరింగ్ డిగ్రీ, బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక:** నిక్‌మార్ కామన్ అడ్మిషన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **పరీక్ష తేది:** 2021 జనవరి 9,10,11
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 27.12.2020
» **వెబ్‌సైట్:** https://nicmar.ac.in/

ఐబీపీబీ, బెంగళూరులో పీజీ డిప్లొమా

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, బయోటెక్నాలజీ విభాగానికి చెందిన బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయోఇన్ఫర్మాటిక్స్ అండ్ అప్లయిడ్ బయోటెక్నాలజీ (ఐబీఏబీ).. 2020 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **కోర్సు:** పీజీ డిప్లొమా ఇన్ బిగ్ డేటా టెక్నాలజీ
» **కోర్సు వ్యవధి:** సంవత్సరం
» **సీట్ల సంఖ్య:** 25
» **అర్హత:** 60 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/తత్సమాన/ఎమ్మెస్సీ ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** జాతీయ స్థాయి ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **పరీక్ష తేది:** 22.11.2020
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.11.2020
» **వెబ్‌సైట్:** https://www.ibab.ac.in/

ఆర్ఆర్‌బీ-2020 ప్రత్యేకం

✦ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ పరీక్షల సిలబస్ ✦ స్టడీ మెటీరియల్ ✦ మోడల్ పేపర్స్ ✦ ప్రీవియస్ పేపర్స్ ✦ జనరల్ నాలెడ్జ్ ఆన్‌లైన్ టెస్టులు ✦ కరెంట్ అఫైర్స్ మొదలైనవి.

విద్య, ఉద్యోగ సమాచారం కోసం WWW.SAKSHIEDUCATION.COM

SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

దివ్యాంగులకు ఉపకారం



దరఖాస్తు చేసుకోవడానికి చివరితేది: 31.10.2020

దివ్యాంగులకు ఆర్థిక చేయూత అందించి నాణ్యమైన విద్యతోపాటు ఉన్నత చదువుల దిశగా వారిని ప్రోత్సహించి, సమాజంలో మంచి గుర్తింపు పొందేలా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబిలిటీస్ పలు రకాల స్కాలర్‌షిప్‌లను అందిస్తోంది. తొమ్మిది, పదోతరగతి నుంచి పీహెచ్‌డీ స్థాయి కోర్సులతోపాటు విదేశీ విశ్వవిద్యాలయాల్లో మాస్టర్ డిగ్రీ, పీహెచ్‌డీ కోర్సులు చదివే దివ్యాంగ విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్స్ అందుకోవచ్చు. పోటీ పరీక్షలతోపాటు సాంకేతిక, వృత్తి విద్యా కోర్సుల ప్రవేశ పరీక్షలకు ఉచిత కోచింగ్, స్టైపెండ్ పొందొచ్చు. ఈ నేపథ్యంలో.. ఆయా స్కాలర్‌షిప్‌ల వివరాలు..

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజబిలిటీస్.. దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రీమెట్రిక్, పోస్టు మెట్రిక్, టాప్‌క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్స్, నేషనల్ ఫెలోషిప్స్, నేషనల్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్, ప్రీ కోచింగ్ స్కాలర్‌షిప్‌లను అందిస్తోంది. 40 శాతానికి పైగా డిజబిలిటీ ఉన్న విద్యార్థులు దరఖాస్తుకు అర్హులు. అర్హత, మెరిట్ ,అందుబాటులో ఉన్న స్లాట్లు తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు.

ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్

- **అర్హత:** 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు అర్హులు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.రెండున్నర లక్షలలోపు ఉండాలి.
- **ఏడాదికి స్కాలర్‌షిప్‌ల సంఖ్య:** 20,000తోపాటు రెన్యువల్ చేసుకునే స్కాలర్‌షిప్స్.
- **స్కాలర్‌షిప్ మొత్తం:** ఈ స్కాలర్‌షిప్ కింద ప్రతి నెలా డేస్కాలర్స్‌కు రూ.500లు, హాస్టల్స్‌లో ఉండేవారికి రూ.800 చొప్పున మెయింటనెన్స్ అలవెన్స్ ఇస్తారు. బుక్ గ్రాంట్ కింద ఏడాదికి రూ.1000లు, అలాగే డిజబిలిటీ అలవెన్స్ కింద ఏడాదికి డిజబిలిటీ రకాన్ని బట్టి రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు అందుతుంది

పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్

- **అర్హత:** ఇంటర్మీడియెట్, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ, యూజీసీ/ఏఐసీటీఈ గుర్తింపు పొందిన డిప్లొమా కోర్సులు చదువుతున్న విద్యార్థులు అర్హులు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.రెండున్నర లక్షలలోపు ఉండాలి.
- **ఏడాదికి స్కాలర్‌షిప్‌ల సంఖ్య:** 17,000తోపాటు రెన్యువల్ చేసుకునే స్కాలర్‌షిప్స్.
- **స్కాలర్‌షిప్ మొత్తం:** విద్యార్థులను కోర్సుల ఆధారంగా నాలుగు గ్రూపులుగా విభజించి డేస్కాలర్స్‌కు రూ.550 నుంచి రూ.750 వరకు; హాస్టల్స్‌లో ఉండేవారికి రూ.900 నుంచి రూ.1600 చొప్పున ప్రతి నెలా ఇస్తారు. బుక్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.1500లు, అలాగే డిజబిలిటీ అలవెన్స్ కింద ఏడాదికి డిజబిలిటీ రకాన్ని బట్టి రూ.2వేల నుంచి రూ.4 వేల వరకు లభిస్తుంది.

టాప్ క్లాస్ ఎడ్యుకేషన్‌స్కాలర్‌షిప్‌లు

- **అర్హత:** డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజబిలిటీస్ గుర్తించిన అత్యుత్తమ విద్యాసంస్థ(ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్)ల్లో గ్రాడ్యుయేట్ డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ, డిప్లొమా కోర్సులు చదువుతున్న విద్యార్థులు అర్హులు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.ఆరు లక్షలలోపు ఉండాలి.
- **ఏడాదికి స్కాలర్‌షిప్‌ల సంఖ్య:** 300
- **స్కాలర్‌షిప్ మొత్తం:** ఈ స్కాలర్‌షిప్ కింద డేస్కాలర్స్‌కు రూ.1500లు, హాస్టల్‌లో ఉండేవారికి రూ.3000ల చొప్పున మెయింటనెన్స్ అలవెన్స్‌ను ప్రతి నెల ఇస్తారు. దీంతోపాటు ప్రతి నెలా రూ.2 వేలు స్పెషల్ అలవెన్స్ లభిస్తుంది. బుక్స్ అండ్ స్టేషనరీ కింద ఏడాదికి రూ.5 వేలు అందిస్తారు. వీటితోపాటు ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.2లక్షల వరకు ఇస్తారు. కంప్యూటర్-దాని పరికరాలు, డిజబిలిటీకి సంబంధించిన సహాయక పరికరాల రీయింబర్స్‌మెంట్ కింద రూ. 30,000 చొప్పున అందుతుంది.

నేషనల్ ఫెలోషిప్

- **అర్హత:** దేశంలోని యూనివర్సిటీల్లో ఎంఫిల్/పీహెచ్‌డీ చదువుతున్న విద్యార్థులు అర్హులు. ఈ స్కాలర్‌షిప్‌నకు తల్లిదండ్రుల వార్షికాదాయం పరంగా ఎటువంటి పరిమితి లేదు.
- **ఏడాదికి ఫెలోషిప్‌ల సంఖ్య:** 200(జూనియర్ రీసెర్చ్ ఫెలోస్ (జేఆర్ఎఫ్))
- **ఫెలోషిప్ మొత్తం:** మొదటి రెండేళ్లు జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్ఎఫ్) కింద ప్రతి నెలా రూ.25,000, తర్వాత కాలవ్యవధిలో సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్(ఎస్ఆర్ఎఫ్) కింద ప్రతి నెలా రూ.28,000లు ఇస్తారు. వీటితోపాటు కంటింజెన్సీ, డిపార్ట్‌మెంటల్ అసిస్టెన్స్, రీడర్ అసిస్టెన్స్ కింద ఫెలోషిప్ అందిస్తారు.

నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు

- **అర్హత:** విదేశీ విశ్వవిద్యాలయాల్లో మాస్టర్ డిగ్రీ, పీహెచ్‌డీ చదువుతున్న భారతీయ విద్యార్థులు అర్హులు. మాస్టర్స్ డిగ్రీ చదివే వారు బ్యాచిలర్ డిగ్రీలో 55శాతం మార్కులు, పీహెచ్‌డీ విద్యార్థులు మాస్టర్స్ డిగ్రీలో 55శాతం మార్కులు సాధించాలి. వయసు 35 ఏళ్ల లోపు ఉండాలి. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.ఆరు లక్షలలోపు ఉండాలి.
- **స్కాలర్‌షిప్‌ల సంఖ్య:** 20
- **స్కాలర్‌షిప్ మొత్తం:** ఆయా దేశాలను బట్టి వార్షిక మెయింటనెన్స్ అలవెన్స్, కంటింజెన్సీ అలవెన్స్, ఇన్సిడెంటల్ జర్నీ అలవెన్స్, ఎక్విప్‌మెంట్ అలవెన్స్, పోల్ టాక్స్, వీసా ఫీజు, ట్యూషన్ ఫీజు, మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం తదితర మొత్తాన్ని అందిస్తారు.

ఫ్రీ కోచింగ్ స్కాలర్‌షిప్

- **అర్హత:** ఎంపిక చేసిన కోచింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ), ఎస్ఎస్‌సీ, ఐబీపీఎస్ పరీక్షలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల పరీక్షలు, ప్రభుత్వ బీమా కంపెనీలు, ప్రభుత్వ రంగ సంస్థలు(పీఎస్‌యూ), రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలు; టెక్నికల్, ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశ పరీక్షలకు శిక్షణ తీసుకునే వారు అర్హులు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.ఆరు లక్షల లోపు ఉండాలి.
- **ఏడాదికి స్కాలర్‌షిప్‌ల సంఖ్య:** 2000
- **స్కాలర్‌షిప్ మొత్తం:** స్థానికులకు రూ. 2,500, స్థానికేతరులకు రూ.5,000ల చొప్పున ప్రతి నెలా ఇస్తారు. దీంతోపాటు ప్రతినెలా రూ.2,000లు స్పెషల్ అలవెన్స్ కూడా లభిస్తుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్, టాప్ క్లాస్ స్కాలర్‌షిప్స్ దరఖాస్తులకు చివరి తేది:** 2020, అక్టోబర్ 31
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** https://scholarships.gov.in/

కోస్ట్ గార్డ్ .. కొలువులెన్నో..!

దాదాపు 7,516.6 కిలో మీటర్ల సముద్ర తీరం.. సముద్ర సరిహద్దుల కోణంలో చూస్తే 3,14,400 చదరపు కిలో మీటర్ల మేర సముద్ర ప్రాంతం.. ఆరు దేశాలతో సరిహద్దులు.. సముద్ర తీరం నుంచి దేశంలోకి చొరబడేందుకు యత్నించే శత్రు మూకలను నిరోధించడం.. వారిని సముద్ర సరిహద్దుల్లోనే అడ్డుకోవడం.. అత్యంత క్లిష్టమైన సాహసంతో కూడిన బృహత్తర బాధ్యత! ఇంతటి క్లిష్టమైన విధులను నిర్వహిస్తూ.. నిరంతరం సముద్ర తీరంలో.. సముద్రం లోపల సరిహద్దుల వెంబడి.. పహారా కాస్తూ.. దేశ భద్రతకు ముప్పు వాటిల్లకుండా చూసే విభాగమే.. కోస్ట్ గార్డ్స్!! నావికా దళానికి సంబంధించి.. ఇండియన్ కోస్ట్ గార్డ్‌గా పిలిచే ఈ విభాగంలో నిత్యం నియామకాలు జరుగుతుంటాయి. ఇంటర్ నుంచి టెక్నికల్ డిగ్రీ వరకు.. అర్హతలకు అనుగుణంగా కొలువులు దక్కించుకోవచ్చు. ఇండియన్ కోస్ట్‌గార్డ్స్‌లో అందుబాటులో ఉన్న ఉద్యోగాలు, అర్హతలు, కెరీర్ అవకాశాల గురించి తెలుసుకుందాం...

ఆఫీసర్ ఎంట్రీ

ఆఫీసర్ ఎంట్రీ విభాగంలో.. జనరల్ డ్యూటీ, జనరల్ డ్యూటీ(ఉమెన్-షార్ట్ సర్వీస్ కమిషన్), జనరల్ డ్యూటీ/పైలట్ నేవిగేటర్ ఎంట్రీ, కమర్షియల్ పైలట్ లైసెన్స్(షార్ట్ సర్వీస్ కమిషన్), కమర్షి యల్ పైలట్ లైసెన్స్(షార్ట్ సర్వీస్ కమిషన్-ఫిమేల్), టెక్నికల్ ఎంట్రీ, లా ఎంట్రీ పేరుతో.. ఆఫీసర్ స్థాయిలో అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

విభాగాలు.. అర్హతలు

- **జనరల్ డ్యూటీ:** ఇంటర్మీడియెట్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ చదివి బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- **జనరల్ డ్యూటీ(ఉమెన్-షార్ట్ సర్వీస్ కమిషన్):** ఇంటర్మీడియెట్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ చదివి బ్యాచిలర్ డిగ్రీ పూర్తయి ఉండాలి.
- **వయో పరిమితి:** ఈ రెండు విభాగాలకు వయసు 21-25 ఏళ్ల మధ్యలో ఉండాలి.
- **శిక్షణ:** జనరల్ డ్యూటీ బ్రాంచ్‌కు ఎంపికైన అభ్యర్థులకు ఎజిమలలోని ఇండియన్ నేవల్ అకాడమీలో 22వారాలు శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఫేజ్-1లో 24 వారాలు, ఫేజ్-2లో 16 వారాలపాటు కోస్ట్‌గార్డ్ షిప్స్‌లో శిక్షణ ఉంటుంది. ఆ తర్వాత అభ్యర్థులు సీమెన్‌షిప్ బోర్డ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి. అన్నీ పూర్తి చేసుకున్న వారికి ముందుగా కోస్ట్‌గార్డ్ షిప్స్‌లో ఆరు నెలలు ఆఫీసర్ హోదాలో విధులు కేటాయిస్తారు.
- షార్ట్ సర్వీస్ కమిషన్(ఉమెన్) ఎంట్రీ స్కీమ్‌లో ఎంపికైన మహిళా అభ్యర్థులకు ఐఎన్ఏ ఎజిమలలో ఓరియెంటేషన్ కోర్సు.. ఆ తర్వాత 70 వారాల వ్యవధిలో కోస్ట్ గార్డ్ షిప్స్ లేదా నేవల్ ట్రైనింగ్ సంస్థల్లో మూడు దశల్లో శిక్షణ ఉంటుంది.

జనరల్ డ్యూటీ/పైలట్ నేవిగేటర్ ఎంట్రీ

- ఇంటర్మీడియెట్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్‌తోపాటు బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి. **వయో పరిమితి:** 19-25 ఏళ్లు.
- **శిక్షణ:** ఈ విభాగంలో ఆఫీసర్ హోదా అందుకోవాలంటే.. వాచ్ కీపింగ్ సర్టిఫికెట్ సొంతం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ వాచ్ కీపింగ్ సర్టిఫికెట్ దక్కించుకున్న వారికి ఎయిర్‌ఫోర్స్ అకాడమీ లేదా సివిల్ ఫ్లయింగ్ అకాడమీలలో ఫేజ్-1 కింద ఆరు నెలలు శిక్షణనిస్తారు. ఆ తర్వాత దశలో కోస్ట్‌గార్డ్ ఫ్లయింగ్ స్క్వాడ్రన్(డామన్) లేదా హెలికాప్టర్ ట్రైనింగ్ స్కూల్ రాజాలిలో శిక్షణ ఉంటుంది. వీటిని విజయవంతంగా పూర్తి చేసుకుంటే వింగ్ ఆఫీసర్స్‌గా నియామకం ఖరారు చేస్తారు.

కమర్షియల్ పైలట్ లైసెన్స్

- ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణతతోపాటు డీజీసీఏ గుర్తింపుపొందిన సంస్థ నుంచి కమర్షియల్ పైలట్ లైసెన్స్ కలిగుండాలి. వయో పరిమితి: 19-25 ఏళ్లు.
- **శిక్షణ:** ఈ విభాగం అభ్యర్థులు ముందుగా ఐఎన్ఏ ఎజిమలలో నావెల్ ఓరియెంటేషన్ కోర్సును పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత కోస్ట్‌గార్డ్ ఫ్లయింగ్ స్క్వాడ్రన్(డామన్) లేదా హెలికాప్టర్ ట్రైనింగ్ స్కూల్ రాజాలిలో ఆరు నెలల వ్యవధిలో శిక్షణ పూర్తి చేసుకోవాలి.

టెక్నికల్ ఎంట్రీ

- పూర్తిగా సాంకేతిక విభాగానికి సంబంధించిన విధులు నిర్వహించాల్సిన ఈ స్కీమ్‌కు నిర్దేశిత బ్రాంచ్‌లతో బీటెక్/బీఈ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులు.
- **ఇంజనీరింగ్ బ్రాంచ్:** నావెల్ ఆర్కిటెక్చర్/ మెకానికల్/మెరైన్ ఇంజనీరింగ్/ ఆటోమోటివ్ ఇంజనీరింగ్/ మెకట్రానిక్స్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/మెటలర్జీ/డిజైన్/ ఏరోనాటికల్/ ఏరోస్పేస్ బ్రాంచ్‌లతో బీటెక్/బీఈ ఉత్తీర్ణత.
- **ఎలక్ట్రికల్ బ్రాంచ్:** ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్/ టెలికమ్యూనికేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్/ఈసీఈ/ పవర్ ఇంజనీరింగ్/పవర్ ఎలక్ట్రానిక్స్ బ్రాంచ్‌లతో బీటెక్/బీఈ ఉత్తీర్ణత. ✧ **వయో పరిమితి:** 21-25 ఏళ్లు.
- **శిక్షణ:** టెక్నికల్ బ్రాంచ్‌కు ఎంపికైన అభ్యర్థులు ముందుగా ఐఎన్ఏ ఎజిమలలో నేవల్ ఓరియెంటేషన్ కోర్సును పూర్తిచేసుకోవాలి.ఆ తర్వాత వారిని ఐఎన్ఎస్-శివాజీ లేదా ఐఎన్ఎస్-వల్సూరాలలో ఇంజనీరింగ్ లేదా ఎలక్ట్రికల్ బ్రాంచ్‌లలో ప్రత్యేక శిక్షణకు పంపుతారు. ఈ శిక్షణ 105 నుంచి 110 వారాల మధ్యలో ఉంటుంది. శిక్షణ సమయంలోనే 24 వారాలపాటు వాచ్ కీపింగ్ లేదా కాంపిటెన్సీ సర్టిఫికెట్ ట్రైనింగ్ కూడా ఇస్తారు. ఇవన్నీ పూర్తి చేసుకున్న వారికి టెక్నికల్ ఆఫీసర్‌గా నియామకం ఖరారు చేస్తారు.

లా ఎంట్రీ

న్యాయ శాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ(ఎల్ఎల్‌బీ) ఉత్తీర్ణత ఉండాలి. వయో పరిమితి: 21-30 ఏళ్లు

సెయిలర్ ఎంట్రీ

- ✧ ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో.. పదో తరగతి అర్హతతోనే అడుగుపెట్టే అవకాశం సెయిలర్ ఎంట్రీ ద్వారా లభిస్తుంది. ఈ సెయిలర్ ఎంట్రీలోనూ మూడు విభాగాలు ఉన్నాయి. అవి.. ✧ యాంత్రిక్ (మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ (పవర్); ✧ నావిక్(జనరల్ డ్యూటీ); ✧ నావిక్(డొమెస్టిక్ బ్రాంచ్).
- ✧ **ఆయా విభాగాలు..** అర్హతలు, విధులు:
- ✧ **యాంత్రిక్:** మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో మూడేళ్ల డిప్లొమా ఉత్తీర్ణత. ✧ **వయో పరిమితి:** 18-22 ఏళ్లు.
- ✧ **శిక్షణ:** వీరికి ఐఎన్ఎస్-చిల్కాలో 9 వారాల శిక్షణ ఉంటుంది. ఆ తర్వాత కోస్ట్‌గార్డ్ షిప్స్‌

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

సోమవారం
28-9-2020

జేఈఈ అడ్వాన్స్‌డ్, జేఈఈ-మెయిన్‌లో ఉత్తీర్ణత సాధించి.. ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, సీఎఫ్‌టీఐల్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులకు ఉమ్మడి వేదిక.. జాయింట్ సీట్ అలొకేషన్ అథారిటీ (జోసా)! ఈ ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ప్రక్రియలో పాల్గొని..కోర్సు, కాలేజ్ పరంగా తమ ప్రాధమ్యాలను పేర్కొంటూ..ఛాయిస్ ఫిల్లింగ్ చేసి.. నచ్చిన కోర్సు, కాలేజీలో అడ్మిషన్ ఖాయం చేసుకోవచ్చు!! జోసా-2020 షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో..కౌన్సెలింగ్ ప్రక్రియ..పాల్గొనే ఇన్‌స్టిట్యూట్స్.. అందుబాటులో ఉన్న సీట్లు.. ఆన్‌లైన్ ఛాయిస్ ఫిల్లింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం...

6 నుంచి జోసా-2020

అక్టోబర్ 6 నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

మెయిన్‌తో 32 ఎన్ఐటీలు, 26 ట్రిపుల్ ఐటీలు, 30 సీఎఫ్‌టీఐల్లో ప్రవేశాలు

అడ్వాన్స్‌డ్‌తో ఐఐటీలు సహా అన్నింటికీ అర్హులే

జాయింట్ సీట్ అలొకేషన్ అథారిటీ

గత ఐదేళ్లుగా జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్ స్కోర్ల ఆధారంగా.. ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, సీఎఫ్‌టీఐల్లో ప్రవేశానికి.. ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కౌన్సెలింగ్ ప్రక్రియ.. జోసా! జోసా-2020 కౌన్సెలింగ్ ద్వారా 23ఐఐటీలు, 32 ఎన్ఐటీలు, 26 ట్రిపుల్ ఐటీలు, 30 సీఎఫ్‌టీఐలు.. ఇలా మొత్తం 111 ఇన్‌స్టిట్యూట్స్‌లో ప్రవేశాలు పొందొచ్చు. జేఈఈ మెయిన్ ఉత్తీర్ణులు ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, సీఎఫ్‌టీఐల్లో కౌన్సెలింగ్, ఛాయిస్ ఫిల్లింగ్‌కు అర్హులు. కాగా, జేఈఈ అడ్వాన్స్‌డ్ అభ్యర్థులు ఐఐటీలు సహా అన్ని ఇన్‌స్టిట్యూట్‌లకు అర్హులే. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు అక్టోబర్ 5న వెలువడనున్నాయి. అక్టోబర్ 6వ తేదీ నుంచి జోసా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది.

ఆరు రౌండ్లు

- జోసా-2020 ఆన్‌లైన్ ఛాయిస్ ఫిల్లింగ్‌ను ఈ ఏడాది ఆరు రౌండ్లలో నిర్వహించనున్నారు. అక్టోబర్ ఆరు నుంచి మొదలయ్యే ఈ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఛాయిస్ ఫిల్లింగ్ ప్రక్రియ.. నవంబర్ 9 వరకు కొనసాగనుంది. రిజిస్ట్రేషన్ నుంచి సీట్ అలాట్‌మెంట్,రిపోర్టింగ్ వరకూ.. అంతా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది.
- జేఈఈ-మెయిన్, అడ్వాన్స్‌డ్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు.. 'జోసా' వెబ్‌సైట్‌లో తమ వివరాలతో లాగిన్ ఐడీ క్రియేట్ చేసుకొని.. అందుబాటులో ఉన్న ఇన్‌స్టిట్యూట్‌లు, కోర్సుల ఆధారంగా ఆసక్తి మేరకు ప్రాధమ్యాలు ఇవ్వాలి. ఇలా ప్రాధమ్యాలు ఇచ్చిన అభ్యర్థుల ర్యాంకు,వారు పేర్కొన్న బ్రాంచ్, ఇన్‌స్టిట్యూట్ ఆధారంగా సీట్ అలాట్‌మెంట్ జరుగుతుంది.

ముందుగా రిజిస్ట్రేషన్

జోసా వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత విద్యార్థులు.. అదే రోజు నుంచి 'ఛాయిస్ ఫిల్లింగ్' ఆప్షన్‌ను వినియోగించుకుని.. తమ ప్రాధమ్యాలను (ఆసక్తి ఉన్న ఇన్‌స్టిట్యూట్, బ్రాంచ్ వివరాలు) ఆన్‌లైన్‌లో పేర్కొనాలి. ఇలా ఆన్‌లైన్‌లో నిర్దేశిత గడువు తేదీలోగా ఛాయిస్ ఫిల్లింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు.. ముందుగా వారిచ్చిన ప్రాధమ్యాల ఆధారంగా మాక్ సీట్ అలొకేషన్(నమూనా సీటు కేటాయింపు) వివరాలను అందుబాటులో ఉంచుతారు. అంటే.. అభ్యర్థులు ఇచ్చిన ఆప్షన్ల ఆధారంగా సీటు వచ్చే అవకాశం ఉన్న ఇన్‌స్టిట్యూట్‌లు, బ్రాంచ్‌ల వివరాలు తెలుస్తాయి. మాక్ సీట్ అలొకేషన్ జాబితాను బేరీజు వేసుకున్న విద్యార్థులు.. తమ ర్యాంకుకు ఇంకా మంచి ఇన్‌స్టిట్యూట్‌లో సీటు వస్తుందనుకుంటే.. తమ ఆప్షన్లను మార్చుకునే వెసులుబాటు కూడా కల్పిస్తారు. ఇలా.. ఈ ఏడాది రెండుసార్లు మాక్ సీట్ అలొకేషన్ జాబితాను అందుబాటులో ఉంచనున్నారు. మాక్‌సీట్ అలొకేషన్ చూసుకొని.. విద్యార్థులు తమ ఆప్షన్లను మార్చుకునే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత సీట్ల కేటాయింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది.

ఆరు రౌండ్లలో సీట్ల కేటాయింపు

- జోసా-2020లో ఆరు రౌండ్లలో సీట్ అలొకేషన్ జరగనుంది. ప్రతి రౌండ్ సీట్ అలొకేషన్ తర్వాత నిర్దిష్ట గడువు తేదీలోగా అభ్యర్థులు తమకు సీటు లభించిన ఇన్‌స్టిట్యూట్‌కు సంబంధించి పేర్కొన్న రిపోర్టింగ్ సెంటర్‌లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఇలా రిపోర్ట్ చేయకపోతే.. సీటు రద్దవుతుంది. విద్యార్థులు ఆసక్తి లేని ఇన్‌స్టిట్యూట్‌లో చేరాల్సి వస్తుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఒక రౌండ్‌లో నచ్చిన ఇన్‌స్టిట్యూట్‌లో లేదా నచ్చిన బ్రాంచ్‌లో సీటు రాకపోయినా.. మిగతా రౌండ్లకు తమ ఆప్షన్లను పరిగణనలోకి తీసుకునే విధంగానూ సరళీకృత విధానం అమల్లో ఉంది. ఆ మేరకు విద్యార్థులకు ఫ్లోటింగ్, స్లైడింగ్, ఫ్రీజింగ్ అనే ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి.
- **ఫ్లోటింగ్:** మొదటి రౌండ్(దశ)లో వచ్చిన సీటు నచ్చకపోతే.. మరింత మంచి ఇన్‌స్టిట్యూట్ లేదా బ్రాంచ్ కోసం ప్రయత్నించాలనుకుంటే.. ఫ్లోటింగ్ ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవచ్చు. ఫలితంగా ఆ విద్యార్థి ప్రాధమ్యాలను తదుపరి రౌండ్లకు పరిగణనలోకి తీసుకుంటారు.
- **స్లైడింగ్:** మొదటి రౌండ్‌లోనే నిర్దిష్టంగా ఒక ఇన్‌స్టిట్యూట్‌లో ఒక బ్రాంచ్‌లో సీటు వచ్చిన విద్యార్థి.. అదే ఇన్‌స్టిట్యూట్‌లో మరో బ్రాంచ్‌లో సీటు కోరుకుంటే.. స్లైడింగ్ ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలి. ఇలా ఫ్లోటింగ్, స్లైడింగ్ ఆప్షన్‌లు పేర్కొనడం వల్ల అభ్యర్థులకు చివరగా కేటాయించిన సీట్లే ఖరారవుతాయి. తొలిదశలో లేదా అంతకు ముందు దశల్లో వచ్చిన సీట్లు రద్దవుతాయి.
- **ఫ్రీజ్:** మొదటి రౌండ్‌లోనే తమకు సీటు లభించిన ఇన్‌స్టిట్యూట్, ప్రోగ్రామ్‌తో సంతృప్తి చెందితే.. ఫ్రీజ్ ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలి. దీంతో తదుపరి రౌండ్లకు విద్యార్థుల ఛాయిస్‌లను పరిగణనలోకి తీసుకోరు. తొలిదశలో సీటు లభించిన ఇన్‌స్టిట్యూట్‌లోనే జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వాల్సి ఉంటుంది.

ఆమోదం లేదా ఉపసంహరణ

- జోసా ఆన్‌లైన్ ఛాయిస్ ఫిల్లింగ్ ప్రాధమ్యాల ప్రకారం- సీట్లు లభించిన విద్యార్థులు.. ప్రతి రౌండ్ తర్వాత సీటు యాక్సెప్టెన్స్ లేదా ఉపసంహరణ విషయాన్ని స్పష్టం చేయాలి. ఉపసంహరణ పరంగా మొత్తం ఆరు రౌండ్ల కౌన్సెలింగ్‌లో అయిదో రౌండ్ వరకే అవకాశం ఉంటుంది.
- లభించిన సీటుతో సంతృప్తి చెందితే.. ఆన్‌లైన్‌లోనే జోసా వెబ్‌సైట్ ద్వారా యాక్సెప్టెన్స్ ఇవ్వాలి. అప్పుడు సీట్ అలాట్‌మెంట్ లెటర్ అందుతుంది. విద్యార్థులు తమకు సీటు లభించిన ఇన్‌స్టిట్యూట్ ఆధారంగా.. నిర్దేశించిన రిపోర్టింగ్ సెంటర్లలో నిర్దిష్ట తేదీల్లోపు నమోదు చేయాలి. రిపోర్ట్ చేసేటప్పుడు విద్యార్హతలు, జేఈఈ ర్యాంకు కార్డ్‌లు, హాల్ టికెట్లు, రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులు సంబంధిత ధ్రువ పత్రాలు అన్నింటినీ ఒరిజినల్ సర్టిఫికెట్లుతో సహా వీసుకెళ్లాలి.

అవసరమైన ధ్రువపత్రాలు

- పదో తరగతి, ఇంటర్మీడియెట్ తత్సమాన సర్టిఫికెట్లు » జేఈఈ అడ్వాన్స్‌డ్ హాల్ టికెట్ » జేఈఈ అడ్వాన్స్‌డ్ స్కోర్ కార్డ్ » జేఈఈ-మెయిన్ హాల్ టికెట్ » జేఈఈ-మెయిన్ స్కోర్ కార్డ్ » రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులు సంబంధిత కుల ధ్రువీకరణ పత్రం » ఎకనామికల్లీ వీకర్ సెక్షన్ (ఈడబ్ల్యూఎస్) సర్టిఫికెట్-అగ్రవర్ణ పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు » ఆదాయ ధ్రువపత్రం.

యాక్సెప్టెన్స్ ఫీజు

మొదటి రౌండ్‌లోనే సీటు లభించి.. తదుపరి రౌండ్ల కౌన్సెలింగ్‌కు హాజరవ్వాలనుకున్న విద్యార్థులు.. మొదటి రౌండ్‌లో సీటు అలాట్‌మెంట్ పొందిన తర్వాత నిర్దిష్ట యాక్సెప్టెన్స్ ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలి. ఇలా యాక్సెప్టెన్స్ ఫీజు చెల్లించకపోతే తదుపరి రౌండ్లకు అనుమతి లభించదు. ఒకవేళ తదుపరి రౌండ్లలో సీటు లభించిన ఇన్‌స్టిట్యూట్‌లో చేరాలనుకుంటే.. అప్పటికే ముందు రౌండ్‌లో చెల్లించిన యాక్సెప్టెన్స్ ఫీజు, తాజాగా సీటు లభించిన ఇన్‌స్టిట్యూట్‌కు బదిలీ అవుతుంది.

ఆన్‌లైన్ ఛాయిస్ ఫిల్లింగ్‌లో అప్రమత్తత

"జోసా ఆన్‌లైన్ ఛాయిస్ ఫిల్లింగ్ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. బ్రాంచ్, ఇన్‌స్టిట్యూట్‌ల విషయంలో ముందుగా స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలి. బ్రాంచ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటే.. ఛాయిస్ ఫిల్లింగ్ సమయంలో ముందుగా అన్ని ఇన్‌స్టిట్యూట్‌లలో సదరు బ్రాంచ్‌ను తొలి ప్రాధమ్యంగా పేర్కొనాలి. ఒకవేళ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రాధమ్యంగా భావిస్తే.. తమకు సరితూగుతాయనుకున్న ఇన్‌స్టిట్యూట్‌లను ప్రాధమ్యత క్రమంలో పేర్కొనాలి. ఇన్‌స్టిట్యూట్‌ను ప్రాధమ్యంగా ఎంపిక చేసుకునే విద్యార్థులు.. సదరు ఇన్‌స్టిట్యూట్ ప్రొఫైల్ గురించి ముందుగానే తెలుసుకోవాలి. అక్కడ మౌలిక సదుపాయాలు, బోధన, రవాణా సౌకర్యాలు వంటి అంశాలను తెలుసుకోవాలి.

– ప్రొఫెసర్ ఎన్.వి.రమణరావు,
డైరెక్టర్, నిట్-వరంగల్

జోసా-2020 షెడ్యూల్

- **అక్టోబర్ 6-15:** జోసా వెబ్‌సైట్‌లో అభ్యర్థుల రిజిస్ట్రేషన్, ఛాయిస్ ఫిల్లింగ్ ప్రక్రియ ప్రారంభం.
- **అక్టోబర్12:** మాక్ సీట్ అలొకేషన్(సీట్ల కేటాయింపు నమూనా జాబితా)-1 విడుదల.
- **అక్టోబర్14:** మాక్ సీట్ అలొకేషన్(సీట్ల కేటాయింపు నమూనా జాబితా)-2 విడుదల.
- **అక్టోబర్16:** మాక్ సీట్ అలొకేషన్ ఆధారంగా ఇన్‌స్టిట్యూట్, బ్రాంచ్, ఇతర వివరాలను మార్చుకునే అవకాశం.
- **అక్టోబర్ 17:** మొదటి దశ సీట్ల కేటాయింపు.
- **అక్టోబర్ 17-19:** మొదటి దశలో సీట్లు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.
- **అక్టోబర్ 21:** భర్తీ అయిన సీట్లు, ఇంకా అందుబాటులో ఉన్న సీట్లు వివరాలు వెల్లడి.
- అక్టోబర్ 21 సాయంత్రం 5 గంటలకు రెండో దశ సీట్ల కేటాయింపు.
- **అక్టోబర్ 22-23:** రెండో దశలో సీట్లు పొందిన విద్యార్థుల ఆన్‌లైన్ రిపోర్టింగ్.
- **అక్టోబర్ 22- 24:** రెండో దశ అలొకేషన్ ఉపసంహరణ.
- **అక్టోబర్ 26:** రెండో దశ తర్వాత అందుబాటులో ఉన్న సీట్ల వివరాల వెల్లడి. అదే రోజు సాయంత్రం మూడో దశ సీట్ల కేటాయింపు.
- **అక్టోబర్ 27-28:** మూడోదశ సీట్ల కేటాయింపు పొందిన విద్యార్థుల ఆన్‌లైన్ రిపోర్టింగ్.
- **అక్టోబర్ 27-29:** మూడో దశ నుంచి ఉపసంహరణ
- **అక్టోబర్ 30:** నాలుగో దశ సీట్ల కేటాయింపు. (మూడో దశలో భర్తీ అయిన సీట్లు, అందుబాటులో ఉన్న సీట్ల వివరాల వెల్లడి)
- **అక్టోబర్ 31-నవంబర్ 1:** నాలుగో దశ సీట్ల కేటాయింపునకు సంబంధించి ఆన్‌లైన్ రిపోర్టింగ్.
- **అక్టోబర్ 31-నవంబర్ 2:** నాలుగో దశ కేటాయింపుల ఉపసంహరణ.
- **నవంబర్ 3:** అయిదో దశ సీట్ల కేటాయింపు.
- **నవంబర్ 4-5:** అయిదో దశ ఆన్‌లైన్ రిపోర్టింగ్
- **నవంబర్ 4-6:** సీట్ ఉపసంహరణ, ఎగ్జిట్ ఆప్షన్‌కు చివరి అవకాశం.
- **నవంబర్ 7:** ఆరో దశ (ఐఐటీలకు చివరి దశ) సీట్ల కేటాయింపు.
- **నవంబర్ 9-13:** ఎన్ఐటీ ప్లస్ సిస్టమ్ విధానంలో సీట్లు పొందిన విద్యార్థులు ఆయా ఇన్‌స్టిట్యూట్‌లలో వ్యక్తిగతంగా హాజరై డాక్యుమెంట్ వెరిఫికేషన్ చేయించుకోవాలి.
- **జోసా వెబ్‌సైట్:** http://josaa.nic.in

మేనేజ్‌మెంట్ మాస్టర్స్ కోర్సుల్లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించే మరో ఎంట్రన్స్ టెస్ట్.. జేవియర్ అప్టిట్యూడ్ టెస్ట్(ఎక్స్‌ఏటీ). తాజాగా ఎక్స్‌ఏటీ-2021కు నోటిఫికేషన్ విడుదలైంది. ఏదైనా డిగ్రీ అర్హతతో ఎక్స్‌ఏటీకి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో.. ఎక్స్‌ఏటీ ప్రత్యేకతలు, భాగస్వామ్య ఇన్‌స్టిట్యూట్‌లు, పరీక్ష విధానం, సిలబస్ విశ్లేషణ, ప్రిపరేషన్ గురించి తెలుసుకుందాం..

ఎక్స్‌ఏటీ-2021

కోర్సులు- కాల వ్యవధి

దీని ద్వారా ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐలో పీజీడీఎం బిజినెస్ మేనేజ్‌మెంట్; పీజీడీఎం హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్. ఈ రెండు కోర్సుల కాల వ్యవధి: రెండేళ్లు. అలాగే మరో కోర్సు.. పీజీడీఎం-జనరల్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్. దీని కాల వ్యవధి 15 నెలలు. దీంతోపాటు ఎఫ్‌పీఎం- నాలుగేళ్ల ఫెలో ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్‌లోనూ ప్రవేశం పొందొచ్చు.

భాగస్వామ్య ఇన్‌స్టిట్యూట్‌లు

దేశంలోని 78 ఇన్‌స్టిట్యూట్‌లు ఎక్స్‌ఏటీకి భాగస్వామ్యంగా ఉన్నాయి. వీటితోపాటు మరో 11 ఇన్‌స్టిట్యూట్‌లు ఎక్స్‌ఏఎమ్ఐ మెంబర్స్‌గా ఉన్నాయి. ఎక్స్‌ఏటీ ద్వారా ప్రవేశం కల్పిస్తున్న పలు ఇన్‌స్టిట్యూట్స్.. » గ్లేవియర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్, ముంబై » సెయింట్ ఫ్రాన్సిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్, ముంబై » అమృత స్కూల్ ఆఫ్ బిజినెస్ » ఏషియా పసిఫిక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, న్యూఢిల్లీ » ఏషియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, భువనేశ్వర్ » బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ, గ్రేటర్ నోయిడా » బీఎంఎల్ ముంజల్ యూనివర్సిటీ, గుర్‌గావ్ » సీఎంఎస్ బిజినెస్ స్కూల్ » ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, పుణె తదితరాలు.

పరీక్ష విధానం

ఎక్స్‌ఏటీ-2021లో నాలుగు విభాగాలు ఉంటాయి. పరీక్ష ఆబ్జెక్టివ్ తరహాలో జరుగుతుంది. వెర్బల్ ఎబిలిటీ అండ్ లాజికల్ రీజనింగ్ 26 ప్రశ్నలు -26 మార్కులు; డెసిషన్ మేకింగ్ 21 ప్రశ్నలు-21 మార్కులు; క్వాంటిటేటివ్ ఎబిలిటీ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్ 28 ప్రశ్నలు-28 మార్కులు; జనరల్ నాలెడ్జ్ 100 ప్రశ్నలు-100 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష సమయం మూడు గంటలు.

ప్రిపరేషన్ గైడెన్స్

అభ్యర్థులు ముందుగా ఎక్స్‌ఏటీ ఎగ్జామ్ ప్యాట్రన్, సిలబస్ గురించి తెలుసుకోవాలి. ఆ తర్వాత ప్రామాణిక పుస్తకాలు, మెటీరియలను సేకరించాలి. ఎప్పటికప్పుడు మాక్‌టెస్టులు రాయాలి. » విభాగాల వారీగా ప్రిపేరవ్వాలి, డెసిషన్ మేకింగ్ విభాగంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి.

వెర్బల్ ఎబిలిటీ అండ్ లాజికల్ రీజనింగ్

- ఈ విభాగంలో మంచి మార్కులు సాధించాలంటే.. లాంగ్వేజ్ ప్రాఫిషియెన్సీ తప్పనిసరి. ఈ దిశగా అభ్యర్థులు పత్రికల్లో వచ్చే సైకాలజీ, టెక్నాలజీ, సోషియాలజీలకు సంబంధించిన వ్యాసాలను చదవడం లాభిస్తుంది. అలాగే వేగంగా చదవడం, కాంప్రహెన్షన్ స్కిల్స్‌ను మెరుగుపరుచుకోవాలి.
- రీడింగ్ కాంప్రహెన్షన్స్‌ను ప్రాక్టీస్ చేయాలి. వీటికి సంబంధించి హ్యూమర్, సర్కాస్టిక్, ఐరానికల్, నోస్టాల్జిక్ శైలికి చెందిన రీడింగ్ కాంప్రహెన్షన్స్‌ను ప్రాక్టీస్ చేయాలి.
- గత ప్రశ్నపత్రాలను సాధించడంతోపాటు వర్డ్ ఆఫ్ ది డే, వర్డ్స్ యూసేజ్ వంటి ఆన్‌లైన్ వర్డ్ ఎన్‌హ్యాన్సర్ల సేవలను వినియోగించుకోవాలి. యాంటోనిమ్స్, సినానిమ్స్, ప్రిఫిక్స్, సఫిక్స్‌ల గురించి తెలుసుకోవాలి. వీటితోపాటు సాధ్యమైనన్ని మాక్ టెస్టులకు హాజరవ్వాలి.

క్వాంటిటేటివ్ ఎబిలిటీ అండ్ డేటా ఎంటర్‌ప్రిటేషన్

- ఈ విభాగానికి సంబంధించి జామెట్రి, మెన్సురేషన్, క్యాల్కులేషన్స్‌లోపాటు డేటా ఇంటర్‌ప్రిటేషన్‌పై పట్టు సాధించాలి.
- క్యాల్కులేషన్, అప్రాక్సిమేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలి.
- లైన్ గ్రాఫ్స్, పై చార్ట్స్, ట్యాబ్యులర్ గ్రాఫ్స్, ఫ్రాక్షన్ వ్యాల్యూస్‌ను ప్రాక్టీస్ చేయాలి.
- డేటా ఇంటర్‌ప్రిటేషన్ సెట్స్‌ను ప్రాక్టీస్ చేయాలి.
- మ్యాథమెటికల్ థింకింగ్‌ను పెంపొందించుకోవాలి. పేపర్‌లెస్ క్యాల్కులేషన్స్ చేయాలి.
- జామెట్రి, ప్రాఫిట్ అండ్ లాస్, స్పీడ్ అండ్ డిస్టెన్స్, పర్సంటేజ్, రేషియో అండ్ ప్రపోర్షన్స్‌పై అధిక దృష్టిపెట్టాలి.
- ప్రతి వారం రెండు లేదా మూడు మాక్ టెస్టులకు హాజరవ్వాలి.

డెసిషన్ మేకింగ్ అండ్ అనలిటికల్ స్కిల్స్

ఇది పరీక్షలోనే అత్యంత క్లిష్టమైన విభాగం. ఇందులో ఎక్కువ మార్కులు సాధించాలంటే.. గరిష్ట ప్రాక్టీస్ అవసరం. ఇందులో ప్రశ్నలను సాధించే సమయంలో వివక్షకు తావులేని, విలువలతో కూడిన నిర్ణయాలు తీసుకునే తరహాలో వ్యవహరించాలి. ప్రాక్టీస్, విశ్లేషణలతోనే ఇది సాధ్యమౌతుంది.

ప్రశ్నల రకాలు

- ఎథికల్ డైలమా » మేనేజ్‌మెంట్ ఇష్యూ » క్రిటికల్ రీజనింగ్ » సిట్యుయేషనల్ » కేస్ సెట్స్ » డేటా అరేంజ్‌మెంట్ సెట్స్ » అనలిటికల్ అండ్ లాజికల్ రీజనింగ్.
- డెసిషన్ మేకింగ్ ప్రశ్నలను సాధించే సమయంలో.. ప్రశ్నలను సమగ్రంగా చదవాలి » స్వీయ నమ్మకాన్ని ప్రదర్శించాలి » ఇచ్చిన సమాచారం ఆధారంగా ఊహించగలగాలి » డేటాలోనే సమాధానం ఉంటుంది. కాబట్టి డేటాను సమగ్రంగా చదవాలి.

జనరల్ అవేర్‌నెస్

చరిత్ర-ముఖ్య సంఘటనలను అధ్యయనం చేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై థియరిటికల్, ప్రాక్టికల్ అవగాహనను పెంపొందించుకోవాలి. పాలిటీ, భారత రాజ్యాంగం, సైన్స్ అండ్ టెక్నాలజీ, స్పోర్ట్స్, ప్రభుత్వ వ్యవస్థలకు సంబంధించిన అంశాలపై పట్టుసాధించాలి. ఆ దిశగా హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఎకనామిక్ టైమ్స్, బిజినెస్ స్టాండర్డ్, బిజినెస్ లైన్, లైవ్‌మింట్ తదితర దినపత్రికలను చదవడం లాభిస్తుంది.

ముఖ్యసమాచారం

- **దరఖాస్తుకు చివరి తేదీ:** నవంబరు 30
- **అడ్మిట్ కార్డులు జారీ ప్రారంభం:** డిసెంబరు 20
- **ఎక్స్‌ఏటీ నిర్వహణ తేదీ:** జనవరి 3, 2021
- **పరీక్ష విధానం:** ఆన్‌లైన్
- **దరఖాస్తు ఫీజు:** రూ.1750.
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, వరంగల్.
- **వెబ్‌సైట్:** https://xatonline.in

ఒకే పరీక్ష.. ఏడు యూనివర్సిటీలు

తెలంగాణలోని యూనివర్సిటీల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ (పీజీ), ఇంటిగ్రేటెడ్ పోస్టు గ్రాడ్యుయేషన్ (ఇంటిగ్రేటెడ్ పీజీ) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ పోస్టు గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ (సీపీజీఈటీ)-2020కు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నేపథ్యంలో.. సీపీజీఈటీ ద్వారా ప్రవేశం కల్పించే కోర్సులు, అర్హతలు, పరీక్ష విధానం తదితర వివరాలు...



ప్రవేశాలు కల్పించే విశ్వవిద్యాలయాలు

- ఉస్మానియా విశ్వవిద్యాలయం » కాకతీయ విశ్వవిద్యాలయం » తెలంగాణ విశ్వవిద్యాలయం » మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం » పాలమూరు విశ్వవిద్యాలయం » శాతవాహన విశ్వవిద్యాలయం » జేఎన్‌టీయూహెచ్.

కోర్సులు

- **సైన్స్:** ఎంఎస్సీ-బోటనీ, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, జాగ్రఫీ, జియోఇన్ఫర్మాటిక్స్, జియాలజీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, జువాలజీ, బయోకెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, ఫోరెన్సిక్ సైన్స్, జెనిటిక్స్, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, న్యూట్రిషన్ అండ్ డైటిక్స్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, సైకాలజీ.
- **ఆర్ట్స్:** ఎంఏ-ఏన్షియంట్ ఇండియన్ హిస్టరీ కల్చర్ అండ్ ఆర్కియాలజీ (ఏఐహెచ్‌సీఏ), అరబిక్, ఇంగ్లిష్, హిందీ, కన్నడ, మరాఠి, పర్షియన్, సంస్కృతం, తెలుగు, ఉర్దూ, ఇస్లామిక్ స్టడీస్, లింగ్విస్టిక్స్, ఫిలాసఫీ, థియేటర్ ఆర్ట్స్.
- **సోషల్ సైన్సెస్:** ఎంఏ-ఎకనామిక్స్, జనరల్ స్టడీస్, హిస్టరీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్(రెండేళ్లు)/బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్(సంవత్సరం), మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్(సంవత్సరం), మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్(ఎంఎస్‌డబ్ల్యూ), మాస్టర్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎంహెచ్ఆర్ఎం), మాస్టర్ ఆఫ్ టూరిజం మేనేజ్‌మెంట్ (ఎంటీఎం).
- కామర్స్: ఎంకాం
- ఎడ్యుకేషన్: ఎంఈడీ, ఎంపీఈడీ.
- పీజీ డిప్లొమా కోర్సులు: చైల్డ్ సైకాలజీ, జియోగ్రాఫికల్ కార్టోగ్రఫీ, సైకలాజికల్ కౌన్సెలింగ్, సెరికల్చర్.
- ఇంటిగ్రేటెడ్ కోర్సులు: బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఎకనామిక్స్, ఎంబీఏ.

అర్హతలు

పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు డిగ్రీ సబ్జెక్టుల్లో కనీసం 40 శాతం మార్కులతో ఉత్తీర్ణత ఉండాలి. ఎంఈడీ కోర్సుకు బీఈడీలో 55 శాతం, ఎంపీఈడీ కోర్సుకు బీపీఈడీ లేదా బీపీఈ కోర్సుకు 55 శాతం ఉత్తీర్ణత ఉండాలి. వీటికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 శాతం ఉత్తీర్ణత ఉంటే సరిపోతుంది.

- పీజీ డిప్లొమా ఇన్ చైల్డ్ సైకాలజీ కోర్సుకు డిగ్రీ ఉత్తీర్ణులైన మహిళా అభ్యర్థులు; పీజీ డిప్లొమా ఇన్ జియోగ్రాఫికల్ కార్టోగ్రఫీ కోర్సుకు బీఏ, బీఎస్సీ, ఎంఏ, ఎంఎస్సీ, ఐదేళ్ల డిప్లొమా ఇన్ ఫైనార్ట్స్, ఆర్కిటెక్చర్ విద్యార్థులు; పీజీ డిప్లొమా ఇన్ సైకలాజికల్ కౌన్సెలింగ్ కోర్సుకు బీఏ సైకాలజీ, బీఈడీ, డిగ్రీ లేదా డిప్లొమా ఇన్ రిహాబిలిటేషన్ సైకాలజీ, బీఏస్సీ నర్సింగ్, బ్యాచిలర్ డిగ్రీ ఇన్ ఫిజియోథెరపీ, బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్, పీజీ డిప్లొమా ఇన్ చైల్డ్ సైకాలజీ, పీజీ డిప్లొమా ఇన్ పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోర్సుల విద్యార్థులు; పోస్టు గ్రాడ్యుయేట్ డిప

ఐఐటీల్లో 'డిజైన్' టెస్ట్

● 2021 యూసీడ్, సీడ్ నోటిఫికేషన్

ప్రస్తుత విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. ఒకవైపు జోరుగా ప్రవేశ పరీక్షలు జరుగుతున్నాయి. విచిత్రంగా మరో వైపు వచ్చే ఏడాది ప్రవేశాలకు ఉద్దేశించిన టెస్టులకు నోటిఫికేషన్లు ఆనవాయితీ ప్రకారం విడుదలవుతున్నాయి. క్యాట్, గేట్ కోవలోనే మరో టెస్ట్ - దేశంలోని వివిధ ఐఐటీలు, బెంగళూరులోని ఐఐఎస్సీ ఆఫర్ చేసే డిజైన్ అండర్ గ్రాడ్యుయేట్, పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి బాంబే ఐఐటీ వేర్వేరుగా నోటిపికేషన్లను విడుదల చేసింది.

యూసీడ్

- అండర్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఫర్ డిజైన్ దీని పూర్తి స్వరూపం. బాంబే, గువాహతి, హైదరాబాద్ ఐఐటీలకు తోడు జబల్పూర్‌లోని ఐఐటీ డీఎం ఆఫర్ చేసే బి.డిజైన్ కోర్సులో చేరేందుకు ఈ టెస్ట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ నాలుగింటిలో కలిపి బి.డిజైన్ కోర్సులో 179 సీట్లు ఉన్నాయి.
- ఏ గ్రూప్‌తోనైనా ఈ ఏడాది ఇంటర్ పాసైన లేదా వచ్చే ఏడాది సదరు పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఈ టెస్ట్ రాసేందుకు అర్హులు. 1996 అక్టోబర్ 1న లేదా ఆ తరవాత విద్యార్థి జన్మించి ఉండాలి. అదే ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల కేటగిరికి చెంది ఉంటే 1991 అక్టోబర్ 1న లేదా ఆ తరవాత జన్మించి ఉండవచ్చు.
- కేవలం ఈ టెస్ట్‌లో సాధించిన ర్యాంకుతోనే ఆ సంస్థల్లో సీటు లభించదు. అయితే ఈ టెస్టులో క్వాలిఫై అయిన అభ్యర్థులు వేరుగా సీటు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రత్యేకించి ఆ సంస్థలు నిర్దేశించుకున్న నిబంధనలకు లోబడి సీటు ఇస్తాయని విద్యార్థులు గ్రహించాలి.
- టెస్ట్ ఉదయం 9 గంటలు నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుంది.
- **పరీక్ష విధానం:** ప్రశ్నపత్రం ఇంగ్లీష్‌లో ఉంటుంది. పరీక్ష కాలవ్యవధి మూడు గంటలు కాగా మార్కులు 300. పేపర్ రెండు పార్టులుగా ఉంటుంది. మొదటి పార్ట్‌కు 240 మార్కులు కేటాయించారు. కాలవ్యవధి రెండున్నర గంటలు. ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్. పార్ట్-ఎలో మూడు విభాగాలు ఉంటాయి. మొదటి విభాగంలో 18 ప్రశ్నలు అడుగుతారు. న్యూమరికల్ ఆన్సర్ టైప్ ప్రశ్నలు ఉంటాయి. కరెక్ట్‌గా గుర్తిస్తే 4 మార్కులు. తప్పుగా గుర్తిస్తే 1 మార్కు కట్ చేస్తారు. వర్చ్యువల్ కీబోర్డ్ ఉపయోగించి స్క్రీన్‌పై సమాధానాన్ని టైప్ చేయాలి. రెండో విభాగంలో 18 మల్టిపుల్ సెలెక్ట్ ప్రశ్నలు అడుగుతారు. ఇందులో ఒకటికి మించి కరెక్ట్ సమాధానాలు ఉంటాయి. కరెక్ట్‌గా గుర్తిస్తే 1 మార్కు ఇస్తారు. తప్పుగా గుర్తిస్తే 0.19 కట్ చేస్తారు. మూడో విభాగంలో 32 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు అడుగుతారు. ఒకటే సమాధానం కరెక్ట్. కరెక్ట్‌గా గుర్తిస్తే 3 మార్కులు. తప్పుగా గుర్తిస్తే 0.71 మార్కు కట్ చేస్తారు. పార్ట్-బి తప్పనిసరి. ఈ టెస్ట్‌లో విద్యార్థికి ఉన్న డ్రాయింగ్ నైపుణ్యాన్ని పరీక్షిస్తారు. 30 నిమిషాలు, 60 మార్కులు కాగా ప్రశ్నను కంప్యూటర్ స్క్రీన్‌పై చూపిస్తారు. మొత్త మీద రెంటినీ మూడు గంటల సమయంలో పూర్తి చేయాల్సి ఉంటుంది.

ముఖ్య సమాచారం

- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబర్ 10
- టెస్ట్ తేదీ: 2021 జనవరి 17
- పరీక్ష ఫీజు: సీడ్ - రూ.3200 (మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.1600) యూసీడ్ - రూ.3500 (బాలికలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.1750)
- పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విశాఖపట్టణం
- వెబ్‌సైట్: https://www.uceed.iitb.ac.in, https://www.ceed.iitb.ac.in

సీడ్

- కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ ఫర్ డిజైన్(సీడ్)ని పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి ఉద్దేశించారు. డిజైన్‌లో బెంగళూరులోని ఐఐఎస్సీ, ఐఐటీడీఎం జబల్పూర్‌కి తోడు బాంబే, ఢిల్లీ, గువాహతి, హైదరాబాద్, కాన్పూర్ ఐఐటీల్లో పీజీ; బెంగళూరులోని ఐఐఎస్సీ, బాంబే, గువాహతి, హైదరాబాద్, కాన్పూర్ ఐఐటీల్లో పీహెచ్‌డీలో చేరేందుకు ఈ టెస్ట్ రాయాల్సి ఉంటుంది. అయితే, కేవలం ఈ స్కోర్‌తో మాత్రమే సీటు రాదు. సదరు సంస్థల నిబంధనలకు లోబడి సీటు ఇస్తాయి. అలాగే ఈ టెస్ట్ ఫలితాలు వెలువడిన తరవాత ఒక ఏడాది వరకు స్కోర్‌కు విలువ ఉంటుంది.
- ఇంటర్ తరవాత కనీసం మూడేళ్ళ డిప్లొమా / డిగ్రీ లేదా పీజీ లేదా పది తరవాత అయిదేళ్ళ జిడి ఆర్ట్ డిప్లొమా ఉత్తీర్ణులు ఈ టెస్ట్ రాయవచ్చు. అయితే ఇన్‌స్టిట్యూట్‌ను బట్టి విద్యార్హతల్లో తేడా ఉందని గుర్తించాలి.
- **పరీక్ష విధానం:** పరీక్ష రెండు పార్టులుగా ఉంటుంది. మొదటి పార్టులో అడిగే ప్రశ్నలు న్యూమరికల్ ఆన్సర్ టైప్, మల్టిపుల్ ఛాయిస్, మల్టిపుల్ సెలెక్ట్ తరహాలో ఉంటాయి. రెండో పార్ట్ 100 మార్కులకు ఉంటుంది. డిజైన్, డ్రాయింగ్ నైపుణ్యాలను పరీక్షించే విధంగా అయిదు ప్రశ్నలు అడుగుతారు. ఇందులో ఆప్షన్ అంటూ ఏమీ ఉండదు. అయితే పార్ట్-ఎలో షార్ట్‌లిస్ట్ అయిన అభ్యర్థుల పార్ట్-బి మాత్రమే ఎవాల్యుయేట్ చేస్తారు. అయితే ఫైనల్ స్కోర్‌కు మాత్రం పార్ట్ 'ఎ'కు 25 శాతం, 'బి'కి 75 శాతం వెయిటేజ్ ఇచ్చి సీడ్ స్కోర్‌ను లెక్కిస్తారు.

అమెరికాలో చదువులపై వర్చ్యువల్ ఫెయిర్

అమెరికాలో చదువులపై అవగాహన కోసం యూఎస్ యూనివర్సిటీ వర్చ్యువల్ ఫెయిర్‌ను నిర్వహిస్తున్నారు. అమెరికాలోని కాలేజీలు, యూనివర్సిటీలకు సంబంధించి వందకు మించి ప్రతినిధులు ఈ ఫెయిర్ పాల్గొంటున్నారు.

- పీజీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌ల కోసం అక్టోబర్ 2, 3 తేదీల్లో సాయంత్రం అయిదున్నర నుంచి రాత్రి పదిన్నర వరకు యుఎస్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ వర్చ్యువల్ ఫెయిర్ జరుగుతుంది.
- **రిజిస్ట్రేషన్ లింక్:** bit.ly/EdUSAFair20EmbWeb
- యూజీ ప్రోగ్రామ్‌ల కోసం అక్టోబర్ 9, 10 తేదీల్లో సాయంత్రం అయిదున్నర నుంచి రాత్రి పదిన్నర వరకు హైస్కూల్ విద్యార్థులకు యుఎస్ యూనివర్సిటీ అండర్‌గ్రాడ్యుయేట్ వర్చ్యువల్ ఫెయిర్ జరుగుతుంది.
- **రిజిస్ట్రేషన్ లింక్:** http://bit.ly/UGEdUSAFair20EmbWeb

ఉయ్-హబ్ గ్రాడ్యుయేట్స్

చెన్నైలోని ఆస్ట్రేలియన్ కాన్సులేట్ - జనరల్ సహకారంతో సోషల్ ఎంట్రప్రైజ్‌లకు నేతృత్వం వహిస్తున్న అయిదుగురు మహిళలు ఉయ్-హబ్ నుంచి గ్రాడ్యుయేషన్ పొందారు. అడిరో ల్యాబ్స్, సెల్లిరైట్, రేడియస్, ఊర్వి, క్యాబ్‌డోస్ట్ కోసం ఉద్దేశించిన మెంటార్‌షిప్ ప్రోగ్రామ్‌నకు సుమారు 30 లక్షల రూపాయలను ఆస్ట్రేలియన్ కాన్సులేట్-జనరల్ అందించింది. వెబినార్ ప్రక్రియలో సంబంధిత గ్రాడ్యుయేట్ ఉత్సవం జరిగింది. ఆస్ట్రేలియన్ కాన్సులేట్-జనరల్ సుసాన్ గ్రేస్, ఉయ్-హబ్ సీఈఓ దీప్తి రావుల, తెలంగాణ ప్రభుత్వ ఐటీ కార్యదర్శి జయేష్ రంజన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కమ్యూనిటీ స్లేట్ కింది ఈ అయిదు స్టార్టప్‌లు మెంటారింగ్‌ను పొందాయి. తెలంగాణ ప్రభుత్వ చొరవతో రెండేళ్ళ క్రితం ఆరంభమైన ఉయ్-హబ్ ప్రత్యేకించి ఉమన్ ఎంట్రప్రెన్యూర్ల కోసం పనిచేస్తోంది.

ఐఐఎస్‌టీలో బీటెక్

తిరువనంతపురంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ టెక్నాలజీ (ఐఐఎస్‌టి) 2007లో డీమ్డ్ యూనివర్సిటీగా ఏర్పాటైంది. ఇస్రోకు సుశిక్షితులైన మానవ వనరులను అందించాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వానికి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ దీన్ని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఈ సంస్థ బీటెక్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- ఐఐఎస్‌టిలో వందకు పైగా అర్హులైన వ్యక్తులతో ఫ్యాకల్టీ ఉంది. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ ప్రకారం మొదటి 35 ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్‌లో ఇది కూడా ఒకటి. బీటెక్, డ్యూయల్ బీటెక్‌కు తోడు పదిహేను ఎంటెక్ ప్రోగ్రామ్‌లు, పీహెచ్‌డీని కూడా అందిస్తోంది.
- విలక్షణంగా ఉండే బీటెక్ ప్రోగ్రామ్‌లో చేరేందుకు దేశంలోని ఐఐటీల్లో ప్రవేశానికి ఉద్దేశించిన జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో క్వాలిఫై అయి ఉండాలి.

కోర్సులు

- నాలుగేళ్ళ బీటెక్ (ఏరోస్పేస్ ఇంజనీరింగ్): ఈ కోర్సులో 60 సీట్లు ఉన్నాయి. ఈడబ్ల్యూఎస్ కోటా కింద అదనంగా ఆరు సీట్లు ఉన్నాయి.
- నాలుగేళ్ళ బీటెక్ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఏవియానిక్స్)): ఈ కోర్సులో 60 సీట్లు ఉన్నాయి. ఈడబ్ల్యూఎస్ కోటా కింద అదనంగా ఆరు సీట్లు ఉన్నాయి.
- అయిదేళ్ళ డ్యూయల్ డిగ్రీ (బీటెక్ ఇన్ ఇంజనీరింగ్ ఫిజిక్స్ + మాస్టర్ ఆఫ్ సైన్స్ / మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ): ఈ కోర్సులో 20 సీట్లు ఉన్నాయి. ఈడబ్ల్యూఎస్ కోటా కింద అదనంగా రెండు సీట్లు ఉన్నాయి. మాస్టర్ ఆఫ్ సైన్స్ కింద ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్, సాలిడ్ స్టేట్ ఫిజిక్స్ అలాగే మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ కింద ఎర్త్ సిస్టమ్ సైన్స్, ఆప్టికల్ ఇంజనీరింగ్ ఆఫర్ చేస్తున్నారు.
- విద్యార్థుల అకడమిక్ పర్ఫార్మెన్స్‌ను పరిశీలించి ఆరో సెమిస్టర్ అనంతరం పీజీ స్ట్రీమ్‌లను ప్రకటిస్తారు. అలాగే అడ్మిషన్ ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్లను పాటిస్తారు.
- ఈ కోర్సులో చేరాలనుకునే విద్యార్థులు 1995 అక్టోబర్ 1న లేదా ఆ తరవాత జన్మించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 1990 అక్టోబర్ 1న లేదా ఆ తరవాత జన్మించి ఉండాలి. 2020లో ఇంటర్ లేదా తత్సమాన పరీక్ష పాసై ఉండాలి. కొవిడ్‌తో మార్కులకు సంబంధించి సడలింపు ఇచ్చారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మాత్రం 20 శాతం అగ్రిగేట్ అలాగే ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్ ఒక్కో దానిలో అయిదే శాతం అగ్రిగేట్ మార్కులు పొంది ఉండాలి. ఈడబ్ల్యూఎస్, ఓబీసీ ఎన్‌సిఎల్ పరిధిలోకి వచ్చే విద్యార్థులు వరుసగా 18%, 4.5% సాధించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 10%, 2.5% మార్కులు సాధించి ఉండాలి.
- అలాగే బీటెక్, డ్యూయల్ డిగ్రీ పొందిన విద్యార్థులు అందరూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అందించే ఆర్థిక సహాయానికి అర్హులు. సెమిస్టర్‌లో నిర్దేశిత మార్కులు సాధించినవారికి అందుకు అనుగుణంగా ఈ సహాయం ఉంటుంది. ఆ కారణంగా సెమిస్టర్ ఫలితాలు వెల్లడైన తరవాతే ఆర్థిక సహాయాన్ని ప్రకటిస్తారు.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
- చివరి తేదీ: అక్టోబరు 7
- రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.600. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాగులకు రూ.300.
- వెబ్‌సైట్: https://www.iist.ac.in/admissions/ undergraduate

నేవీలో 10+2(బీటెక్) కేడెట్ ఎంట్రీ స్కీమ్

- మొత్తం ఖాళీలు: 34
- ఎడ్యుకేషన్ బ్రాంచ్ - 5
- ఎగ్జిక్యూటివ్ అండ్ టెక్నికల్ బ్రాంచి - 29

దేశ రక్షణలో నేవీ పాత్ర కీలకం. సవాళ్లను ఇష్టపడే వారికి ఇండియన్ నేవీ అవకాశాలు కల్పిస్తోంది. తాజాగా 10+2(బీటెక్) కేడెట్ ఎంట్రీ స్కీమ్ (పర్మినెంట్ కమిషన్) కింద కేరళలోని ఎజిమల నేవల్ అకాడమీ అవివాహిత పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఎంపికైన అభ్యర్థులకు బీటెక్ డిగ్రీతో పాటు ఉద్యోగ అవకాశాన్ని ఇస్తోంది. ఇండియన్ నేవీ అందిస్తున్న ఈ ఎంట్రీ స్కీమ్‌లో చేరిన వారికి కెరీర్‌లో ఎదుగుదలకు మంచి అవకాశాలు ఉంటాయి. కేడెట్ ఎంట్రీ స్కీమ్ ద్వారా ఎంపికైన వారికి పర్మినెంట్ కమిషన్ హోదా ఇస్తారు.

సమాచారం

- ★ దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
- ★ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: అక్టోబరు 6
- ★ చివరి తేదీ: అక్టోబరు 20
- ★ వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

అర్హతలు

- 70 శాతం మార్కులతో 10+2 / ఇంటర్(మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ) ఉత్తీర్ణత. దీంతోపాటు పదో తరగతి లేదా ఇంటర్ ఇంగ్లీష్‌లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. అభ్యర్థి 2001 జూలై 2 - 2004 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి. ఎత్తు కనీసం 157 సెం.మీ. ఉండాలి. ఎత్తుకు తగ్గ బరువు తప్పనిసరి.

ఎంపిక విధానం

- ఇండియన్ నేవీ ఎంపిక ప్రక్రియ చాలా సంక్లిష్టంగా ఉంటుంది. ఇందులో రెండు దశలు ఉంటాయి. మొదటి దశలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను జేఈఈ - 2020 మెయిన్ ర్యాంక్ ఆధారంగా షార్ట్‌లిస్టు చేస్తారు. వీరికి రెండో దశలో సర్వీసెస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్‌బీ) ఇంటర్వ్యూలు ఉంటాయి.
- ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూలను 2020 నవంబరు - 2021 జనవరి మధ్య బెంగళూరు, భోపాల్, కోయంబతూర్, విశాఖపట్నంలలో నిర్వహిస్తారు. ఇందులో స్టేజ్-1, స్టేజ్-2 అనే రెండు దశలు ఉంటాయి. స్టేజ్-1లో అర్హత సాధిస్తేనే స్టేజ్-2కు అనుమతిస్తారు. ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ కాల్ లెటర్ అందగానే నిర్దేశించిన సమయం, ప్రదేశంలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. మొదటి రోజు డాక్యుమెంటేషన్ చెక్, కొన్ని దరఖాస్తులను పూరించడం వంటివి ఉంటాయి.
- రెండు దశల్లో అర్హత సాధించిన వారికి చివరగా ఫిజికల్ టెస్ట్, మెడికల్ టెస్టులు నిర్వహించి తుది నియామకాలు చేపడతారు.

కేరళలో శిక్షణ

ఎంపికైన వారికి శిక్షణ తరగతులు జనవరి 2020 నుంచి ప్రారంభవుతాయి. అభ్యర్థులు ఇంటర్వ్యూలో సాధించిన మార్కులు, ఖాళీలకు అనుగుణంగా ఇండియన్ నేవల్ అకాడెమీ, ఎజిమల (కేరళ)లో శిక్షణ ఉంటుంది. నాలుగేళ్ల బీటెక్‌లో భాగంగా అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ లేదా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో ప్రవేశం కల్పిస్తారు. కోర్సు పూర్తిచేసిన వారికి న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఇంజనీరింగ్ డిగ్రీని ప్రదానం చేస్తారు. కోర్సు ఫీజు, భోజనం, వసతి, దుస్తులు, ఇతర ఖర్చులన్నీ నేవీ భరిస్తుంది.

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
మంగళవారం
29-9-2020

క్యాట్.. ఇక రెండు గంటలే!

కామన్ అడ్మిషన్ టెస్ట్.. సంక్షిప్తంగా క్యాట్! ప్రతిష్టాత్మక బీస్కూల్స్.. ఐఐఎంల్లో ప్రవేశానికి తొలి మెట్టు!! ఇందుకోసం ఏటా లక్షల మంది పోటీ పడుతుంటారు. క్యాట్ అభ్యర్థులు.. ఈ ఏడాది పరీక్షలో విజయానికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఏర్పడింది! క్యాట్-2020లో తాజాగా జరిగిన పలు కీలక మార్పులే ఇందుకు కారణం!! వాస్తవానికి గత నాలుగేళ్లుగా క్యాట్‌లో ఎలాంటి మార్పులు లేవు. ఈ ఏడాది కూడా మార్పులు ఉండకపోవచ్చు అనే అభిప్రాయం నోటిఫికేషన్ వెలువడిన సమయంలో వ్యక్తమైంది. కాని దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో.. క్యాట్-2020 నిర్వాహక ఇన్‌స్టిట్యూట్.. ఐఐఎం-ఇండోర్ అకస్మాత్తుగా మార్పులు ప్రకటించి.. అభ్యర్థులను ఆశ్చర్యానికి, ఒకింత ఆందోళనకు గురిచేసింది. ఇంతకీ ఆ మార్పులు ఏంటి..! సదరు మార్పుల ప్రభావం ఏ మేరకు ఉంటుంది.. మార్పులకు తగ్గట్టు ప్రిపరేషన్ మార్చుకోవడం ఎలాగో తెలుసుకుందాం..

- పరీక్ష వ్యవధి మూడు నుంచి రెండు గంటలకు తగ్గింపు
- ఈ ఏడాది మూడు సెషన్లలో ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహణ
- క్యాట్ 2020లో కీలక మార్పులు

ఎంబీఏ స్పెషల్

పరీక్ష వ్యవధి రెండు గంటలే!

క్యాట్-2020లో అత్యంత కీలకమైన మార్పు..పరీక్ష వ్యవధిలో మార్పు. ఆన్‌లైన్ విధానంలో సీబీటీ(కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)గా జరిగే ఈ పరీక్ష సమయం రెండు గంటలకు కుదించారు. గత నాలుగేళ్లుగా 3 గంటల వ్యవధిలో ఈ పరీక్ష జరుగుతోంది. కాని ఈ ఏడాది మాత్రం పరీక్ష సమయం రెండు గంటలేనని ఐఐఎం-ఇండోర్ వర్గాలు పేర్కొన్నాయి.

ఒక్కో సెక్షన్‌కు 40 నిమిషాలు

క్యాట్ పరీక్ష వ్యవధిని రెండు గంటలకు తగ్గించిన నేపథ్యంలో.. పరీక్షలో అడిగే మూడు సెక్షన్లకు సంబంధించి సమయాన్ని కూడా తగ్గించారు. ఒక్కో సెక్షన్‌కు 40 నిమిషాలు కేటాయించారు. అవి.. » వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్-40 నిమిషాలు » డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్-40 నిమిషాలు » క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్-40 నిమిషాలు.

ఒక సెక్షన్ పూర్తయ్యాకే.. మరో సెక్షన్‌కు

క్యాట్-2020లో మరో ముఖ్యమైన మార్పు.. అభ్యర్థులు ఒక సెక్షన్‌లోని ప్రశ్నలన్నింటినీ పూర్తిచేశాకే.. తదుపరి సెక్షన్‌కు వెళ్లాల్సి ఉంటుంది. ఒక సెక్షన్ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ.. మధ్యలో వేరే సెక్షన్‌కు వెళ్లడం ఇకపై సాధ్యం కాదు. ఒక వేళ ఒక సెక్షన్ మధ్యలో వేరే సెక్షన్ ప్రశ్నలకు వెళితే.. అంతకు ముందు సెక్షన్‌కు వెళ్లడం సాధ్యం కాదు. ఈ విషయంపై విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రశ్నల సంఖ్యపై అస్పష్టత

పరీక్షలో అడిగే ప్రశ్నల సంఖ్య, మొత్తం పరీక్ష మార్కుల విషయంలో మాత్రం స్పష్టత లేదు. ఇది కూడా అభ్యర్థులను ఆందోళనకు గురి చేస్తోంది. ఐఐఎం-బెంగళూరుకు చెందిన ఓ ప్రొఫెసర్ అభిప్రాయం ప్రకారం- మొత్తంగా ప్రశ్నల సంఖ్య పది నుంచి 15 వరకు తగ్గే అవకాశం ఉంది. వాస్తవానికి గతేడాది వరకు.. వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్ విభాగం నుంచి 34 ప్రశ్నలు; డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్ నుంచి 32 ప్రశ్నలు; క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి 32 ప్రశ్నలు అడిగారు. ఈ ఏడాది పరీక్ష సమయాన్ని రెండు గంటలకు కుదించినందున ప్రతి సెక్షన్‌లోనూ ప్రశ్నల సంఖ్య మూడు నుంచి అయిదు వరకు తగ్గే అవకాశముందని.. మొత్తంగా మూడు సెక్షన్లకు కలిపి కనిష్టంగా పది ప్రశ్నలు, గరిష్టంగా 15 ప్రశ్నల వరకు తగ్గొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అదేవిధంగా మొత్తం మార్కుల సంఖ్య 300 నుంచి 250కు తగ్గే అవకాశం ఉంది.

నాన్-ఎంసీక్యూలు

పరీక్ష వ్యవధిని, సెక్షన్‌ల వారీగా సమయాన్ని తగ్గించిన నేపథ్యంలో.. ప్రధానంగా నాన్-ఎంసీక్యూ ప్రశ్నల సంఖ్య తగ్గే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది. వాస్తవానికి నాన్-ఎంసీక్యూలకు నెగెటివ్ మార్కింగ్ లేదు. కాబట్టి నాన్- ఎంసీక్యూలను తగ్గించడానికే ఎక్కువ ఆస్కారముంది. ఒక్కో ప్రశ్నకు కేటాయించే మార్కుల సంఖ్యలో మార్పు ఉండకపోవచ్చు. గతంలో మాదిరిగానే ఒక్కో ప్రశ్నకు మూడు మార్కులు కేటాయించొచ్చు.

పరీక్ష సెషన్ల సంఖ్య పెంపు

క్యాట్-2020లో మరో ప్రధాన మార్పు.. క్యాట్ ఆన్‌లైన్ టెస్ట్ సెషన్లను మూడుకు పెంచడం! గతేడాది వరకు ఒకేరోజు రెండు సెషన్లలో.. ఒక్కో సెషన్‌కు మూడు గంటల వ్యవధిలో పరీక్ష నిర్వహించారు. పరీక్ష సమయం తగ్గింపు, కోవిడ్ నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని.. ఒకే రోజు మూడు సెషన్లలో ఒక్కో సెషన్‌కు రెండు గంటల వ్యవధిలో పరీక్ష నిర్వహించనున్నట్లు ఐఐఎం-ఇండోర్ వర్గాలు తెలిపాయి.

విజయానికి 60 శాతం పైగా మార్కులు

పరీక్ష సమయం తగ్గింది. ప్రశ్నలు కూడా తగ్గే అవకాశం ఉంది. అయినా అభ్యర్థులు మంచి పర్సంటైల్ సాధించాలంటే.. 60 శాతంపైగా మార్కులు సాధించాల్సిందే అంటున్నారు నిపుణులు. అప్పుడే 90 పర్సంటైల్‌పైగా స్కోర్ సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. ఫలితంగా ఐఐఎంలు వేర్వేరుగా ప్రకటించే దరఖాస్తు ప్రక్రియకు అర్హత లభిస్తుంది.

ప్రిపరేషన్ శైలి మార్చుకోవాలి

"తాజాగా క్యాట్ మార్పులను పరిగణనలోకి తీసుకుంటే.. అభ్యర్థులు తమ ప్రిపరేషన్ శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు ప్రశ్నల సంఖ్యపై స్పష్టత ఇవ్వలేదు. కానీ సమయం విషయంలో స్పష్టత లభించింది. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే అభ్యర్థులు ప్రతి టాపిక్‌లోనూ తక్కువ సమయంలో పూర్తి అవగాహన పొందాల్సి ఉంది. అందుకోసం బేసిక్స్, కాన్సెప్ట్స్‌పై పట్టు సాధించేందుకు కృషి చేయాలి.

-రామ్‌నాథ్ ఎస్.కనకదండి,
క్యాట్ కోర్స్ డైరెక్టర్, టైమ్ ఇన్‌స్టిట్యూట్

ప్రిపరేషన్ పక్కాగా

క్యాట్-2020లో మార్పుల నేపథ్యంలో.. అభ్యర్థులు మంచి స్కోర్ సాధించాలంటే.. నవంబర్ 29న జరిగే పరీక్ష కోసం కసరత్తును తీవ్రం చేయాలి. సెక్షన్‌ల వారీగా ఆయా అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలి.

మార్పులకు అనుగుణంగా

ఇప్పటికే ప్రిపరేషన్‌ను ప్రారంభించాల్సిన అభ్యర్థులు.. తమ ప్రిపరేషన్‌ను తాజా మార్పులకు అనుగుణంగా మార్చుకోవాల్సిన అవసరం నెలకొంది. అభ్యర్థులు ఎక్కువ వెయిటేజీ ఉన్న అంశాలను పరిశీలించి.. వాటిపై ఎక్కువ దృష్టి సారించాలి. ఆయా టాపిక్‌కు సంబంధించి ప్రామాణిక మెటీరియల్‌ను సేకరించి.. వాటిలోని అంశాలను ప్రాక్టీస్ చేస్తూ.. ప్రతి యూనిట్ తర్వాత ఉండే మోడల్ కొశ్చన్స్‌ను సాధన చేయాలి. ఆన్‌లైన్ విధానంలోనూ ఇప్పుడు అనేక మార్గాలు అందుబాటులోకి వచ్చాయి.

వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్

ఈ విభాగంలో ప్రధానంగా రీడింగ్ కాంప్రహెన్షన్‌పై దృష్టి సారించాలి. ప్యాసేజ్ ఆధారిత ప్రశ్నలను బాగా ప్రాక్టీస్ చేయాలి. ప్యాసేజ్ ఆధారిత ప్రశ్నల్లో మంచి మార్కులు సొంతం చేసుకోవాలంటే.. స్టేట్‌మెంట్స్, అసెంప్షన్స్.. వంటి వాటిపై ఎక్కువగా దృష్టిపెట్టాలి. అదే విధంగా ఫ్యాక్ట్స్,ఇన్ఫరెన్సెస్,జంబుల్డ్ పారాగ్రాఫ్‌లను ప్రాక్టీస్ చేయడం మేలు చేస్తుంది.

- **డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్:** ఈ సెక్షన్‌లో మెరుగైన స్కోర్ కోసం టేబుల్స్, గ్రాఫ్స్, చార్ట్స్ ఆధారిత ప్రాబ్లమ్స్‌ను ప్రాక్టీస్ చేయాలి. లాజికల్ రీజనింగ్ విషయంలో క్యూబ్స్, క్లాక్స్, నంబర్ సిరీస్, లెటర్ సిరీస్, సీటింగ్ అరేంజ్‌మెంట్ వంటి అంశాలను అధ్యయనం చేయాలి.
- **క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్:** ఇందులో అర్థమెటిక్‌కు సంబంధించి పర్సంటేజెస్, రేషియోస్, డిస్టెన్స్-టైం వంటి అంశాలపై పట్టు సాధించాలి. మ్యాథమెటిక్స్‌కు సంబంధించి అల్‌జీబ్రా, మోడ్రన్ మ్యాథ్స్, జామెట్రీ అంశాలపై అవగాహన పెంచుకోవాలి.

కాన్సెప్ట్స్.. ప్రాక్టీస్

ప్రతి సెక్షన్ కీలకంగా నిలిచే క్యాట్‌లో విజయం సాధించాలంటే.. అభ్యర్థులు వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. ముందుగా సిలబస్‌ను పరిశీలించి.. అందులోని అంశాలు వాటికి సంబంధించిన కాన్సెప్ట్‌లపై అవగాహన ఏర్పరచుకోవాలి. ఆ తర్వాత ప్రామాణిక మెటీరియల్ ఆధారంగా ప్రిపరేషన్ సాగించాలి. దీంతోపాటు ప్రతి టాపిక్ పూర్తయిన తర్వాత ప్రాక్టీస్ చేయడం ఎంతో మేలు చేస్తుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమయంలో అభ్యర్థులు ప్రతిరోజు ప్రాక్టీస్‌కు కనీసం ఎనిమిది గంటల సమయం కేటాయించాలి. తాము చదివిన టాపిక్‌లో పొందిన పరిజ్ఞానాన్ని పరీక్షించుకునేలా సెల్ఫ్ అసైన్‌మెంట్స్ రాయాలి.

మాక్ టెస్ట్‌లతో మేలు

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమయం, క్యాట్-2020 మార్పుల దృష్ట్యా అభ్యర్థులు మాక్ టెస్ట్‌లకు హాజరు కావడం మేలు చేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటి నుంచి కనీసం ఏడెనిమిది మాక్ టెస్ట్‌లకు హాజరయ్యేలా ప్లాన్ చేసుకోవాలి. దీనివల్ల ఆయా సబ్జెక్ట్‌లలో తమ సామర్థ్య స్థాయి.. మెరుగవ్వాల్సిన టాపిక్స్‌పై అవగాహన ఏర్పడుతుంది.

క్యాట్-2020 ముఖ్య సమాచారం

- **పరీక్ష తేదీ:** నవంబర్ 29, 2020
- **అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్:** అక్టోబర్ 28, 2020
- **ఫలితాల వెల్లడి:** జనవరి, 2021 రెండో వారం
- **వివరాలకు వెబ్‌సైట్:** iimcat.ac.in

విద్య, ఉద్యోగ సమాచారం

నాబ్‌కాన్స్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్

నాబార్డ్ సబ్సిడరీ సంస్థ అయిన నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ (నాబ్‌కాన్స్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
- **పోస్టుల వివరాలు:** టీం లీడర్, సిస్టం అడ్మిని స్ట్రేటర్,ప్రాజెక్ట్ అసోసియేట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్ అనలిస్ట్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్/మాస్టర్స్ డిగ్రీ, ఎమ్మెస్సీ/ఎంఈ/ఎంటెక్, పీజీ/పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 01.10.2020
- **వెబ్‌సైట్:** http://nabcons.com

విజ్ఞాన్ ప్రసార్‌లో వివిధ ఖాళీలు

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి చెందిన నోయిడాలోని విజ్ఞాన్ ప్రసార్ ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 17
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ కన్సల్టెంట్, ప్రాజెక్ట్ మేనేజర్, ప్రాజెక్ట్ అసిస్టెంట్ మేనేజర్, సీనియర్ ప్రాజెక్ట్ టెక్నికల్ ఆఫీసర్, సీనియర్ ప్రాజెక్ట్ టెక్నికల్ అసోసియేట్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి గ్రాడ్యుయేషన్, బీఈ/బీటెక్ ఉత్తీర్ణతతోపాటు మాస్ కమ్యూనికేషన్/ తత్సమాన సబ్జెక్టుల్లో పీజీ డిప్లొమా ఉత్తీర్ణత, సంబంధిత అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** అర్హతలు, అనుభవం, ఇంటర్వ్యూలో ప్రతిభ, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 07.10.2020
- **వెబ్‌సైట్:**https://vigyanprasar.gov.in

ఎన్‌పీటీఐలో అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పీటీఐ)... పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ డైరెక్టర్(టెక్నాలజీ/ఫ్యాకల్టీ)
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిగ్రీ/ తత్సమాన ఉత్తీర్ణత, థర్మల్ పవర్ స్టేషన్‌లో అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 17.11.2020
- **వెబ్‌సైట్:** http://npti.gov.in

ఎయిమ్స్, రిషికేశ్‌లో ఉద్యోగాలు

రిషికేశ్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 36
- **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ఇంజనీర్, జూనియర్ ఇంజనీర్, సీనియర్ మెకానిక్, మెకానిక్.
- **విభాగాలు:** సివిల్, ఎలక్ట్రికల్, ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజరేషన్.
- **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి/ తత్సమాన అర్హత, సంబంధిత సబ్జెక్టుల్లో ఐటీఐ/డిప్లొమా, ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 17.10.2020
- **వెబ్‌సైట్:** http://aiimsrishikesh.edu.in/aiims

బీఈసీఐఎల్, ఎంపెడాలో పోస్టులు

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బీఈసీఐఎల్).. కొచ్చి (కేరళ)లోని ది మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంపెడా)లో... ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 17
- **పోస్టుల వివరాలు:** అనలిస్ట్-08,శాంపిల్ కలెక్టర్-07,ల్యాబ్ అటెండెంట్-02.
- **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, ఎమ్మెస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 28 ఏళ్ల మించరాదు.
- **ఎంపిక విధానం:** టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 06.10.2020
- **వెబ్‌సైట్:** https://www.becil.com

ఎన్‌డీఆర్‌ఐ, బెంగళూరులో వివిధ ఖాళీలు

బెంగళూరులోని ఐకార్- నేషనల్ డైరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌డీఆర్‌ఐ)... వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 04
- **పోస్టుల వివరాలు:** చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, బిజినెస్ మేనేజర్, బిజినెస్ డవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ,బీటెక్, ఎంబీఏ/ పీజీడీఎం ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్/ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 10.10.2020
- **వెబ్‌సైట్:** www.ndri.res.in/ndri/Design/Index.html

టీఎస్‌డబ్ల్యూఆర్‌ఐఈఎస్-పీజీ కోచింగ్ ఎంట్రెన్స్ టెస్ట్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ(టీఎస్‌డబ్ల్యూఆర్‌ఐఈఎస్)..తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో ఎంబీబీఎస్ చదువుతున్న, పూర్తిచేసిన ఎస్సీ విద్యార్థులకు మెడికల్ పోస్టు గ్రాడ్యుయేట్ కోచింగ్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

- **ఎస్సీ విద్యార్థులకు మెడికల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోచింగ్ ప్రవేశాలు**
- **మొత్తం సీట్లు:** 250(ఎంబీబీఎస్ మూడో ఏడాది పూర్తి చేసిన విద్యార్థులకు-100 సీట్లు, నాలుగో ఏడాది పూర్తి చేసిన విద్యార్థులకు -100 సీట్లు,ఐదో ఏడాది విద్యార్థులకు -50 సీట్లు).
- **అర్హత:** ప్రస్తుతం ఎంబీబీఎస్ మూడు, నాలుగో ఏడాది చదువుతున్న విద్యార్థులు, ఐదేళ్ల ఎంబీబీఎస్ పూర్తిచేసిన విద్యార్థులు అర్హులు.
- **ఎంపిక విధానం:** ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **పరీక్ష తేది:** 10.10.2020
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 30.09.2020
- **వెబ్‌సైట్:** https://www.tswreis.in

పీజీటీఎస్‌పయూ-బీఎస్సీ ఎన్‌ఆర్‌ఐ కోటా సీట్లు

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్‌యూనివర్సిటీ (పీజేటీఎస్‌ఏయూ).. ఎన్‌ఆర్‌ఐ/ ఎన్‌ఆర్‌ఐ స్పాన్సర్డ్ కోటా కింద 2020-21 విద్యా సంవత్సరానికి గాను బీఎస్సీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **కోర్సు:** బీఎస్సీ (ఆనర్స్)కమ్యూనిటీ సైన్స్
- **కాల వ్యవధి:** నాలుగేళ్ల
- **సీట్ల సంఖ్య:** 25
- **అర్హత:** ఎంపీసీ/బైపీసీ /ఎంబైపీసీ గ్రూపులతో ఇంటర్ ఉత్తీర్ణత.
- **వయసు:** 17-25 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్ గ్రూప్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 31.10.2020
- **వెబ్‌సైట్:** https://www.pjtsau.edu.in

సివిల్స్ ప్రత్యేకం
ఇలా చదివితే సివిల్స్‌లో విజయం మీదే..
గ్రూప్స్ ప్రత్యేకం
గ్రూప్ 1-2 లో ఉద్యోగం సాధించడం ఎలా..?
GET IT ON Google Play
Available on the App Store
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

కొలువు ప్లస్ ఇంజనీరింగ్ పట్టా

నేవీ జాబ్స్

10+2(బీటెక్) క్యాడెట్ ఎంట్రీ స్కీమ్ నోటిఫికేషన్ విడుదల

ఇంటర్ ఎంపీసీతోపాటు జేఈఈ మెయిన్ అభ్యర్థులు అర్హులు

త్రివిధ దళాల్లో కీలకమైన ఇండియన్ నేవీ.. ఎగ్జిక్యూటివ్ అండ్ టెక్నికల్ బ్రాంచ్, ఎడ్యుకేషన్ బ్రాంచ్‌లలో పోస్టులను భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. పర్మనెంట్ కమిషన్(పీసీ)10+2 క్యాడెట్(బీటెక్) ఎంట్రీ స్కీమ్ కింద ఎజిమళ(కేరళ)లోని నేవల్ అకాడెమీ ఈ ఉద్యోగావకాశాలను కల్పిస్తోంది. జేఈఈ మెయిన్ రాసిన అవివాహిత పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఎంపికైన వారికి ఉచిత భోజనం, వసతితో ఇంజనీరింగ్ విద్యను అందిస్తారు. ఆ తర్వాత సబ్ లెఫ్టినెంట్ హోదాతో నేవీలో ఉద్యోగంలోకి తీసుకుంటారు.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 34(ఎడ్యుకేషన్ బ్రాంచ్-05;ఎగ్జిక్యూటివ్ అండ్ టెక్నికల్ బ్రాంచ్-29)

అర్హతలు

- పీసీఎమ్(ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్) సబ్జెక్టులతో ఇంటర్ లేదా తత్సమాన విద్యలో 70 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించినవారై ఉండాలి. అలాగే 10వ తరగతి లేదా 12వ తరగతి స్థాయిలో ఇంగ్లిష్ సబ్జెక్టులో కనీసం 50శాతం మార్కులను సాధించి ఉండాలి. దీంతోపాటు జేఈఈ మెయిన్ 2020కి హాజరై ఉండాలి.

వయసు

- 02 జూలై 2001 నుంచి 01 జనవరి 2004 మధ్య జన్మించి ఉండాలి. వయసు 17½ నుంచి 19½ సంవత్సరాల మధ్య ఉండాలి. ఎత్తు కనీసం 157 సెంటీమీటర్లు. నిబంధనలకు అనుగుణంగా దేహదారుఢ్య ప్రమాణాలను నిర్దేశిస్తారు.

ఎంపిక ప్రక్రియ

- జేఈఈ మెయిన్ ఆల్ ఇండియా ర్యాంక్ ఆధారంగా ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూలకు పిలుస్తారు. షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు మెయిల్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందిస్తారు. వీరికి బెంగళూర్/భోపాల్/కోల్‌కత్తా/విశాఖపట్నంలలో నవంబర్ నుంచి జనవరి మధ్య ఇంటర్వ్యూలను నిర్వహిస్తారు. ఇంటర్వ్యూ రెండు దశల్లో ఉంటుంది.
- **స్టేజ్-1:** ఇంటెలిజెన్స్ టెస్ట్, పిక్చర్ పర్సెప్షన్, గ్రూప్ డిస్కషన్ వంటివి అన్ని ఈ విభాగంలో ఒకే రోజు నిర్వహిస్తారు.
- **స్టేజ్-2:** నాలుగు రోజుల పాటు ఈ ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. స్టేజ్-1లో అర్హత సాధించిన వారికి మాత్రమే స్టేజ్-2కి పిలుస్తారు. స్టేజ్-2లో సైకాలజీ టెస్ట్, గ్రూప్ టెస్టింగ్, ఇంటర్వ్యూలు ఉంటాయి. రెండు దశల ఎంపిక ప్రక్రియలో ప్రతిభ చూపిన అభ్యర్థులను తుది ఎంపిక చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు.

శిక్షణ

- అన్ని దశలు విజయవంతంగా పూర్తిచేసుకొని ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ 2021 జనవరిలో ప్రారంభం అవుతుంది. ఎజిమళ(కేరళ)లోని ఇండియన్ నేవల్ అకాడెమీలో నాలుగేళ్ల బీటెక్(అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్/ మెకానికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్) కోర్సుల్లో శిక్షణను ఇస్తారు.
- ఈ పోస్టులకు ఎంపికైన వారికి శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి సౌకర్యాలతోపాటు కోర్సులో భాగంగా అవసరమయ్యే బుక్స్, మెటీరియల్, దుస్తులను కూడా అందిస్తారు.
- కోర్సును విజయవంతంగా పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ బీటెక్ డిగ్రీని ప్రదానం చేస్తుంది. శిక్షణను పూర్తిచేసుకున్న వారిని నేవీ ఎగ్జిక్యూటివ్, ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రికల్ బ్రాంచీ (టెక్నికల్ బ్రాంచీ)లలో ఉద్యోగం ఖాయం అవుతుంది.

ఆకర్షణీయ వేతనాలు

- సబ్ లెఫ్టినెంట్ హోదాతో కొలువులో చేరిన వారికి ప్రారంభంలో మూలవేతనం రూ.56,100 అందుతుంది. దీంతోపాటు మిలటరీ సర్వీస్ పే, డీఏ, హెచ్ఆర్ఏ ఇతర అలవెన్సులు అందుతాయి.
- నేవీలో ప్రవేశం పొందిన వారికి సబ్ లెఫ్టినెంట్ నుంచి కమాండర్ వరకు పదోన్నతికి అవకాశం ఉంటుంది. అదే స్థాయిలో వేతనాలు ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. ఇవేకాకుండా బేసిక్ ఇన్సూరెన్స్ రూ.కోటి వరకు (కంట్రిబ్యూట్ చేసే దాన్ని బట్టి), నిబంధనలకు అనుగుణంగా గ్రాట్యుటీ పొందుతారు.అంతేకాకుండా వార్షిక సెలవులు,సాధారణ సెలవులు పొందే వీలుంటుంది.

ముఖ్యమైన సమాచారం

- **దరఖాస్తు:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి
- **దరఖాస్తులు ప్రారంభతేదీ:** 06.10.2020
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 20.10.2020
- **వెబ్‌సైట్:** www.joinindiannavy.gov.in

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
బుధవారం
30-9-2020

ఏఐపై పట్టు.. కొలువులు అదిరేట్టు!!



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్...సంక్షిప్తంగా ఏఐ!!జాబ్ మార్కెట్‌లో ఇప్పుడు దీనికేపెద్దపీట! ఏఐ, ఎంఎల్(మెషిన్ లెర్నింగ్) స్కిల్స్ ఉంటేనే.. సంస్థలు అభ్యర్థుల వైపు చూస్తున్న పరిస్థితి! యువత కూడా ఈ ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకుంటూ.. జాబ్ మార్కెట్‌లో పోటీకి 'సై' అంటోంది! ఏఐ సంబంధిత ఉద్యోగాల కోసం అన్వేషణ సాగించిన అభ్యర్థుల సంఖ్య ఏకంగా 106 శాతం పెరిగిందని తాజా సర్వేలో వెల్లడవడమే ఇందుకు నిదర్శనం!! కోవిడ్, లాక్‌డౌన్ సమయంలోనూ ఏఐ సంబంధ ఉద్యోగాన్వేషణ 20 శాతం పెరిగిందని సర్వే గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. ఏఐ ఉద్యోగాలు.. డిమాండ్‌కు కారణాలు.. అవసరమైన స్కిల్స్ గురించి తెలుసుకుందాం..

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో లక్షల ఉద్యోగాలకు ముప్పు వాటిల్లుతుంది..
- ఏఐలో కొత్త కొలువులు వస్తున్నా.. వాటికి అనుగుణమైన నైపుణ్యాలను యువత సొంతం చేసుకోలేకపోతోంది..
- ఏఐ స్కిల్స్ అందించే వేదికలు మరింత పెరగాల్సిన అవసరం ఉంది - ఐబీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధ ఉద్యోగాలు.. యువతలో నైపుణ్యాల లేమి గురించి ఇంతకాలం వినిపిస్తున్న వ్యాఖ్యలివి!! ఈ అభిప్రాయాలకు భిన్నంగా.. యువత ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు సొంతం చేసుకుంటూ.. ముందుకు సాగుతోందని.. దానికి అనుగుణంగా ఉద్యోగాన్వేషణ చేస్తున్నట్లు తాజా సర్వేలో వెల్లడైంది.

» ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగాలపై యువత ఆసక్తి
» ఏడాది వ్యవధిలో 106 శాతం పెరిగిన జాబ్ సెర్చ్‌లు
» కోవిడ్ సమయంలోనూ 20 శాతం పెరిగిన ఫైనం
» ఫైథాన్, ఎన్ఎల్‌పీ, మెషీన్ లెర్నింగ్ స్కిల్స్‌కు డిమాండ్

106 శాతం పెరిగిన జాబ్ సెర్చ్

ఇండీడ్ సర్వే ప్రకారం-ఏఐ అనుబంధ ఉద్యోగాల కోసం అన్వేషణ ఏడాది వ్యవధిలో ఏకంగా 106 శాతం పెరగడం విశేషం. 2019 జూన్ నుంచి 2020 జూన్ మధ్య కాలంలో ఇది నమోదైంది. కోవిడ్, లాక్‌డౌన్ అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న సమయంలోనూ ఏఐ అనుబంధ జాబ్ సెర్చ్‌ల సంఖ్య పెరిగింది. ఈ ఏడాది మార్చి నుంచి జూలై మధ్య కాలంలో ఈ అన్వేషణ 20 శాతం పెరిగింది. అదేవిధంగా 2019 ఆగస్ట్ నుంచి 2020 ఆగస్ట్ మధ్య కాలంలో... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుబంధ ఉద్యోగాల జాబ్ సెర్చింగ్ 28 శాతం మేర పెరిగింది.

పెరుగుతున్న ఏఐ పాత్ర

అంతర్జాతీయంగా అన్ని వ్యవస్థలను కుదేలు చేసిన కోవిడ్ కారణంగా.. ఆయా రంగాల్లో మందగమనం కొనసాగుతోంది. కోవిడ్ అనంతర కాలంలో ఏఐ ఆధారిత సాంకేతికత వినియోగం శరవేగంగా పెరుగుతుందని అంచనా. సంస్థలు తమ వ్యాపారాలను నిరంతరాయంగా కొనసాగించడానికి ఏఐ సాంకేతికతలను వినియోగిస్తున్నాయని.. సంస్థల్లో ఆటోమేషన్ ఆధారితంగా సాగుతున్న కార్యకలాపాల్లోనూ వృద్ధి కనిపిస్తోందని.. ఫలితంగా ఆయా విభాగాల్లో సాంకేతికంగా నిపుణులైన వారికి డిమాండ్ పెరిగిందని తాజా సర్వే పేర్కొంది.

జాబ్ పోస్టింగ్స్‌లోనూ వృద్ధి

సంస్థల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఉద్యోగాల పోస్టింగ్స్‌లోనూ గత రెండేళ్లలో గణనీయమైన వృద్ధి నమోదైంది. 2018 జూన్ నుంచి 2019 జూన్ మధ్య కాలంలో.. 46 శాతంగా ఉన్న జాబ్ పోస్టింగ్స్ సంఖ్య.. 2019 జూన్ నుంచి 2020 జూన్ మధ్య కాలంలో 51 శాతానికి పెరిగాయి. అంటే.. సంస్థల్లో ఏఐ జాబ్ రోల్స్‌లో నియామకాలు పెరుగుతున్నాయని స్పష్టమవుతోంది. కోవిడ్, లాక్‌డౌన్ సమయం మార్చి 2020 నుంచి జూలై 2020 మధ్య కాలంలోనూ.. జాబ్ పోస్టింగ్స్ 17 శాతం పెరిగాయి.

మెషీన్ లెర్నింగ్

- ఇటీవల కాలంలో కొలువుల పరంగా తప్పనిసరి నైపుణ్యంగా మారింది..మెషీన్ లెర్నింగ్. వాస్తవానికి మెషీన్ లెర్నింగ్ అనేది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు అనుసంధాన విభాగం. డేటాను విశ్లేషించడం, దాని ఆధారంగా ఆటోమేషన్ ఆధారిత సేవలందించే విధంగా కంప్యూటర్స్‌లో ముందస్తు ప్రోగ్రామింగ్ రూపొందించడం మెషీన్ లెర్నింగ్ ప్రత్యేకతగా పేర్కొనొచ్చు. మెషీన్ లెర్నింగ్‌లో మరో ప్రత్యేకత ప్రోగ్రామ్‌లను కంప్యూటర్లే స్వయంగా రాసుకునే సామర్థ్యం కలిగి ఉండటం. దీనికి ఆరంభ దశలో మానవ ప్రమేయం అవసరం. మెషీన్ లెర్నింగ్‌కు అవసరమైన ప్రత్యేక అల్గారిథమ్స్‌ను రూపొందించి సిస్టమ్స్‌లో నిక్షిప్తం చేస్తారు. ఈ కార్యకలాపాలను నిర్వహించే నిపుణులకు కూడా ఇప్పుడు డిమాండ్ నెలకొంది.
- ప్రస్తుత పరిస్థితుల్లో హెల్త్‌కేర్, డిజిటల్ ఫైనాన్స్, లాజిస్టిక్స్ మొదలు అన్ని రంగాల్లోనూ మెషీన్ లెర్నింగ్ అప్లికేషన్స్ వినియోగం పెరిగింది. దాంతో ఈ స్కిల్స్ పెంచుకున్న వారికి విస్తృత అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఉద్యోగార్థులకు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా అప్-స్కిల్లింగ్ కోర్సులు అందిస్తున్న ఎడ్యుకేషన్ టెక్నాలజీ(ఎడ్‌టెక్) సంస్థల్లోనూ మెషీన్ లెర్నింగ్ కొలువులు పెరుగుతున్నాయి.

పైథాన్‌కు ప్రాధాన్యం

ఇంతకాలం జావా స్క్రిప్ట్, సీఎస్ఎస్, హెచ్‌టీఎంఎల్‌ల ప్రాధాన్యం గురించి తెలిసిందే. ఇటీవల కాలంలో జనరల్ పర్పస్ కోడింగ్ లాంగ్వేజ్‌గా పేర్కొనే పైథాన్ లాంగ్వేజ్ నిపుణులకు డిమాండ్ పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం.. కోడింగ్‌తో పాటు ఇతర ప్రోగ్రామింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ పరంగా ఇది సులభంగా ఉండటమే. ముఖ్యంగా బ్యాక్ ఎండ్ డెవలప్‌మెంట్, డేటా సైన్స్, సిస్టమ్ స్క్రిప్ట్ రైటింగ్ విషయాల్లో పైథాన్ ఉపయుక్తంగా మారింది.

ఎన్ఎల్‌పీ.. ఎమర్జింగ్ స్కిల్

మరో ఎమర్జింగ్ స్కిల్.. నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్(ఎన్ఎల్‌పీ). ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంటే.. మానవ ప్రమేయం లేకుండా మెషీన్లే స్వయంగా పనిచేసేలా చేయడం! ఈ మెషీన్లు స్వయంగా పనిచేయాలంటే.. అందుకు సంబంధించిన నిపుణులు ఇచ్చే కమాండ్స్‌ను అర్థం చేసుకోవాలి. ఇలాంటి పరిస్థితిలో కంప్యూటర్స్, సాంకేతిక సిబ్బంది మధ్య ఇంటరాక్టివ్ టూల్‌గా ఉండే ఎన్ఎల్‌పీకి ప్రాధాన్యం పెరుగుతోంది. ఉదాహరణకు గూగుల్ ట్రాన్స్‌లేట్, ఓకే గూగుల్, ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ విధానంలో ఆన్‌లైన్ ద్వారానే మనకు సమాచారం లభిస్తోంది. మైక్రోసాఫ్ట్ వర్డ్ ప్రాసెసర్‌లో ఒక డాక్యుమెంట్‌కు సంబంధించి ఏదైనా ఒక వాక్యాన్ని రూపొందిస్తున్నప్పుడు.. మనం స్పెల్లింగ్ తప్పుగా టైప్ చేసినా లేదా ఒక వాక్యంలో గ్రామర్ పొరపాటు ఉన్నా.. వాటం తటవే సరైనవిగా మారేలా వర్డ్ ప్రాసెసర్ ఉపయోగపడుతోంది. ఇది కూడా నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్‌గానే నిలుస్తోంది. దీంతో సంస్థలు ఈ ఎన్ఎల్‌పీ వినియోగంపై ఆసక్తి చూపుతున్నాయి. దాన్ని తమ కార్యకలాపాల్లో వినియోగిస్తున్నాయి.

టెన్సార్ ఫ్లో

ఏఐలో భాగంగా కంపెనీలు వినియోగిస్తున్న మరో టూల్.. టెన్సార్స్ ఫ్లో! పైథాన్ కోడింగ్ ద్వారా రూపొందించిన ప్రోగ్రామ్స్, సాఫ్ట్‌వేర్స్‌కు సంబంధించి న్యూమరికల్ కంప్యూటేషన్‌ను సులభంగా పూర్తి చేసి.. మెషీన్ లెర్నింగ్ ప్రక్రియను పైథాన్ ఫ్రెండ్లీగా మార్చేందుకు గూగుల్ రూపొందించిన టెన్సార్‌ఫ్లో వైపు కంపెనీలు దృష్టి సారిస్తున్నాయి.

ఏఐ ఉద్యోగాన్వేషణ ఇలా

జూన్ 2016-జూన్ 2017	53 శాతం
జూన్ 2017-జూన్ 2018	82 శాతం
జూన్ 2018-జూన్ 2019	80 శాతం
జూన్ 2019-జూన్ 2020	106 శాతం

రెండింతలయ్యే అవకాశం

"కోవిడ్ అనంతర కాలంలో ఏఐ ఆధారిత ఉద్యోగాలు రెండింతలు పెరిగే అవకాశం కనిపిస్తోంది. సోషల్ డిస్టెన్సింగ్, ఇతర కరోనా నియంత్రణ చర్యల నేపథ్యంలో.. సంస్థలూ ప్రస్తుతం వినియోగిస్తున్న సాంకేతికతను మరింత విస్తరిస్తున్నాయి. కాబట్టి ఈ రంగంలో ఉద్యోగాల కోసం యువత ఏఐ ఆధారిత స్కిల్స్‌ను పెంచుకోవడానికి కృషి చేయాలి.

- వెంకట మాచవరపు, సైట్ డైరెక్టర్, ఇంజనీరింగ్ హెడ్-ఇండియా (ఇండీడ్ ఇండియా)

కెరీర్ కౌన్సెలింగ్ Q A

■ బీటెక్ పూర్తయింది. విదేశాల్లో పీజీ చేయాలనుకుంటున్నాను. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్‌లో అందుబాటులో ఉన్న స్కాలర్‌షిప్‌ల గురించి తెలపండి?

- శ్రీనిధి

❖ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌కు విదేశాల్లో పలు స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉన్నాయి. స్కాలర్‌షిప్స్ కింద ట్యూషన్ ఫీజు, రోజు వారీ ఖర్చులు, అలవెన్స్, సిక్‌నెస్ అండ్ యాక్సిడెంట్ కవరేజ్ తదితరాలు లభిస్తాయి.

అమెరికా

- ఫుల్‌బ్రైట్-నెహ్రూ ఫెలోషిప్స్(గవర్నమెంట్), యూఆర్‌వెల్కమ్‌హియర్ స్కాలర్‌షిప్, అగాఖాన్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్స్, జనరేషన్ గూగుల్ స్కాలర్‌షిప్స్, ఏఏయూడబ్ల్యూ ఇంటర్నేషనల్ ఫెలోషిప్స్ (మహిళలు), గ్లోబల్ స్టడీ అవార్డు, నరోటం సెక్సారియా స్కాలర్‌షిప్స్.
- **వర్సిటీ స్కాలర్‌షిప్స్:** ఇల్లినాయిస్ స్టేట్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ ఓరెగావ్, న్యూయార్క్ యూనివర్సిటీ వ్యాగనర్ స్కాలర్‌షిప్స్.

యూకే

- కామన్‌వెల్త్ స్కాలర్‌షిప్ అండ్ ఫెలోషిప్, గ్రేట్ స్కాలర్‌షిప్స్, గ్లోబల్ స్టడీ అవార్డ్స్, బ్రిటిష్ కౌన్సిల్ గ్రేట్ స్కాలర్‌షిప్స్, ఇన్‌లాక్స్ స్కాలర్‌షిప్స్, ఫెలిక్స్ స్కాలర్‌షిప్స్.
- **వర్సిటీ స్కాలర్‌షిప్:** కోవెంట్రీ స్కాలర్‌షిప్స్, రోడ్స్ స్కాలర్‌షిప్స్(ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ), క్వీన్ మేరీ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ హెర్ట్‌ఫోర్డ్‌షైర్, యూనివర్సిటీ ఆఫ్ ససెక్స్ చాన్సలర్స్ ఇంటర్నేషనల్ స్కాలర్‌షిప్స్, యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్ లండన్ ఇంటర్నేషనల్ అంబాసిడర్ స్కాలర్‌షిప్స్.

కెనడా

- కెనడియన్ కామన్వెల్త్ స్కాలర్‌షిప్ అండ్ ఫెలోషిప్ ప్లాన్, ఇంటర్నేషనల్ లీడర్స్ ఆఫ్ టుమారో స్కాలర్‌షిప్(యూనివర్సిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియా), లెస్టన్ బి.పియర్సన్ ఇంటర్నేషనల్ స్కాలర్‌షిప్(యూనివర్సిటీ ఆఫ్ టొరొంటో), యూనివర్సిటీ ఆఫ్ వాటర్లూ ఇంటర్నేషనల్ మాస్టర్స్ అండ్ డాక్టోరల్ అవార్డ్స్, కెనడా గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్స్-మాస్టర్స్ ప్రోగ్రామ్, ఎన్ఎస్ఈఆర్‌సీ పోస్టు గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్స్, క్వీన్స్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ స్కాలర్‌షిప్స్.

ఆస్ట్రేలియా

- ఆస్ట్రేలియా అవార్డ్స్, ఎండీవర్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్, డా.అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ పోస్టు గ్రాడ్యుయేషన్ స్కాలర్‌షిప్(యూనివర్సిటీ ఆఫ్ సిడ్నీ), పోస్టు గ్రాడ్యుయేట్ అకడెమిక్ ఎక్సలెన్స్ స్కాలర్‌షిప్స్(యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, సిడ్నీ), ఇంటర్నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్, కర్టిన్ ఇంటర్నేషనల్ స్కాలర్‌షిప్స్-మెరిట్ స్కాలర్‌షిప్స్.

జర్మనీ

- డీఏఏడీ స్కాలర్‌షిప్స్, హెన్రిచ్ బాల్ స్కాలర్‌షిప్స్, కేఏఎస్ స్కాలర్‌షిప్స్, జాకబ్స్ యూనివర్సిటీ స్కాలర్‌షిప్స్.

జపాన్

- యంగ్ లీడర్స్ ప్రోగ్రామ్ స్టూడెంట్స్.

ఐఐటీ, కాన్పూర్‌లో వివిధ పోస్టులు

కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 11
» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్-04, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్-03, ప్రాజెక్ట్ మేనేజర్-04.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టులో గ్రాడ్యుయేషన్ /పోస్ట్‌గ్రాడ్యుయేషన్, సీఏ /ఐసీడబ్ల్యూఏ/సీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్: ar_acct2@iitk.ac.in**
» **దరఖాస్తులకు చివరి తేది:** 30.09.2020
» **వెబ్‌సైట్: https://www.iitk.ac.in**

సదరన్ రైల్వేలో మెడికల్ ప్రాక్టిషనర్ పోస్టులు

చెన్నై ప్రధాన కేంద్రంగా ఉన్న సదరన్ రైల్వే.. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 32
» **పోస్టుల వివరాలు:** ఇంటెన్సివిస్ట్-08, డయాగ్నస్టిక్ రేడియాలజిస్ట్- 04, ఫిజిషియన్-06, జీడీఎంఓ-14.
» **అర్హత:** పోస్టును అనుసరించి ఎంబీబీఎస్, సంబంధిత స్పెషలైజేషన్‌లో ఎండీ/డీఎన్‌బీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్: covid19cmp20@gmail.com**
» **దరఖాస్తులకు చివరి తేది:** 06.10.2020
» **వెబ్‌సైట్: https://sr.indianrailways.gov.in**

పీఎన్‌బీలో వివిధ ఖాళీలు

పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ).. ఒప్పంద ప్రాతిపదికన వివిధ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
» **పోస్టుల వివరాలు:** ఫ్యాకల్టీ, ఆఫీస్ అసిస్టెంట్, అటెండెంట్.
» **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, స్థానిక భాష, కంప్యూటర్ నాలెడ్జ్, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష, కంప్యూటర్ క్యాప బిలిటీస్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 07.10.2020
» **వెబ్‌సైట్: https://www.pnbindia.in**

ఐఐఎంఎంటీలో ప్రాజెక్ట్ స్టాఫ్

భువనేశ్వర్‌లోని సీఎస్ఐఆర్-ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఐఎంఎంటీ).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 08
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా (ఇంజనీరింగ్), బీఎస్సీ, బీఈ/బీటెక్, ఎమ్మెస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్: spdas@immt.res.in**
» **దరఖాస్తులకు చివరి తేది:** 05.10.2020
» **వెబ్‌సైట్: https://www.immt.res.in**

సీ డ్యాక్, పుణెలో కన్సల్టెంట్ పోస్టులు

పుణెలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్(సీడ్యాక్).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** కన్సల్టెంట్
» **మొత్తం ఖాళీల సంఖ్య:** 06
» **విభాగాలు:** యూఐ/యూఎక్స్ డిజైనింగ్, ఎలక్ట్రికల్ అండ్ కూలింగ్, కంటెంట్ అండ్ బిజినెస్ డవలప్‌మెంట్.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ ఎంఈ/ ఎంటెక్/ఎంసీఏ ఉత్తీర్ణత, సంబంధిత అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 09.10.2020
» **వెబ్‌సైట్: https://cdac.in**

బీఈసీఐఎల్-పాన్ హాన్స్ లిమిటెడ్‌లో ఖాళీలు

నోయిడాలోని బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బీఈసీఐఎల్)... ఒప్పంద ప్రాతిపదికన పాన్ హాన్స్ లిమిటెడ్‌లో పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 08
» **పోస్టుల వివరాలు:** బేస్ అసిస్టెంట్-04, బేస్ హెల్పర్-04.
» **అర్హత:** పోస్టును అనుసరించి ఎనిమిదో తరగతి, గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, సంబంధిత అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 08.10.2020
» **వెబ్‌సైట్: https://www.becil.com**

సీఎన్‌సీఐ, కోల్‌కతాలో ఉద్యోగాలు

కోల్‌కతాలోని చిత్తరంజన్ నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్(సీఎన్‌సీఐ).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 12
» **పోస్టుల వివరాలు:** స్టెనోగ్రాఫర్-02, మెయింటెనెన్స్ సూపర్‌వైజర్-02, హెడ్ క్లర్క్-01, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్-01, స్పెషలిస్ట్ డాక్టర్-06.
» **అర్హత:** పోస్టును అనుసరించి ఇంటర్మీడియేట్, గ్రాడ్యుయేషన్, సంబంధిత స్పెషలైజేషన్లలో మెడికల్ పీజీ డిగ్రీ(ఎండీ/ఎంఎస్/డీఎన్‌బీ) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 31.10.2020
» **వెబ్‌సైట్: https://cnci.ac.in**

ఐఐఎం, జమ్ముాలో నాన్ టీచింగ్ పోస్టులు

జమ్ముాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూ ట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం).. రెగ్యులర్/ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 14
» **పోస్టుల వివరాలు:** అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అసిస్టెంట్ సిస్టం మేనేజర్, అసిస్టెంట్ లైబ్రేరియన్, వెబ్ డిజైనర్, జూనియర్ ఇంజనీర్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, బీఈ/బీటెక్, పీజీ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:**రాత పరీక్ష/పర్సనల్ ఇంటర్వ్యూ / స్కిల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 19.10.2020
» **వెబ్‌సైట్: http://www.iimj.ac.in**

ఎన్ఐఎస్, చెన్నైలో వివిధ ఖాళీలు

భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిద్ధా (ఎన్ఐఎస్)... ఒప్పంద ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
» **పోస్టుల వివరాలు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో-04, ఫీల్డ్ అసిస్టెంట్-02.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టులో ఇంటర్మీడియెట్, ఎమ్మెస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **వయసు:** 28 ఏళ్లకు మించకూడదు.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 13.10.2020
» **వెబ్‌సైట్: http://nischennai.org**

సీడీఎఫ్‌డీ-హైదరాబాద్‌లో ఖాళీలు

హైదరాబాద్‌లోని భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్(సీడీఎఫ్‌డీ).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. » **మొత్తం పోస్టుల సంఖ్య:** 13

» **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ అసోసియేట్,సీనియర్ రీసెర్చ్ ఫెలో, ప్రాజెక్ట్ సైంటిస్ట్, ల్యాబొరేటరీ టెక్నీషియన్,డేటా ఎంట్రీ ఆపరేటర్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ/డీఎంఎల్‌టీ/ ఎంఎల్‌టీ/ బీసీఏ /బీటెక్/పీహెచ్‌డీ/ ఎంవీఎస్సీ/ ఎంఫార్మా/ ఎంఈ / ఎంటెక్/మాస్టర్స్ డిగ్రీ/పీజీ ఉత్తీర్ణత, సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 23.10.2020
» **వెబ్‌సైట్: http://www.cdfd.org.in**

సీడ్యాక్‌లో 139 ప్రాజెక్ట్ ఇంజనీర్ పోస్టులు

భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన పుణెలోని సెంటర్ ఫర్ డవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్(సీ డ్యాక్).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ ఇంజనీర్
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 139
» **విభాగాలు:** సాఫ్ట్‌వేర్ డవలప్‌మెంట్, మల్టీ మీడియా డెవలప్‌మెంట్, డెవప్స్ డెవలప్‌మెంట్, ఫ్రంట్ ఎండ్ డెవలప్‌మెంట్, సిస్టం అడ్మినిస్ట్రేషన్, క్యూఏ టెస్టింగ్ తదితరాలు.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ ఎమ్మెస్సీ/ఎంసీఏ ఉత్తీర్ణత, టెక్నికల్ స్కిల్స్, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష/స్కిల్ టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 09.10.2020
» **వెబ్‌సైట్: https://www.cdac.in**

ఎంఎన్‌జే క్యాన్సర్ సెంటర్, హైదరాబాద్‌లో ఉద్యోగాలు

తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎంహెచ్ఎస్ఆర్‌బీ).. హైదరాబాద్‌లోని మెహదీ నవాజ్ జంగ్(ఎంఎన్‌జే) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ అండ్ రీజనల్ క్యాన్సర్ సెంటర్‌లో రెగ్యులర్/ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. » **మొత్తం పోస్టుల సంఖ్య:** 36

» **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్-04, అసోసియేట్ ప్రొఫెసర్-03, అసిస్టెంట్ ప్రొఫెసర్-20,మెడికల్ ఆఫీసర్-02,లెక్చరర్-01,సీనియర్ రెసిడెంట్-06.
» **విభాగాలు:** న్యూక్లియర్ మెడిసిన్, మాలిక్యులర్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ, పాథాలజీ, బయోకెమిస్ట్రీ, అనెస్థీషియా తదితరాలు.
» **అర్హత:** సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ డిగ్రీ, ఎండీ/ఎంఎస్/ఎంసీహెచ్/డీఎం/డీఎన్‌బీ డిగ్రీ/ డి